|| ఓం శ్రీ పరమాత్మనే నమః ||

1921

నిత్యకర్మ-పూజా ప్రకాశిక

(नित्यकर्म-पूजाप्रकाश-तेलुगु)



గీతాప్రెస్, గోరఖ్‌పూర్.

1921

॥ ఓం శ్రీ పరమాత్మనే నమః ॥

నిత్యకర్మ-పూజా ప్రకాశిక

(नित्यकर्म - पूजा प्रकाश - तेलुगु)

సంకలనాత్మక వివరణము

మదునూరి వెంకటరామశర్మ

గీతాప్రెస్, గోరఖ్‌పూర్.

॥ శ్రీహరిః ॥

ఆప్త వాక్యం

శ్లో॥ వేదోదితం స్వకం కర్మ నిత్యం కుర్యాదతంద్రితః ।
తద్ధి కుర్వన్ యథాశక్తి ప్రాప్నోతి పరమాంగతిమ్ ॥ (వ్యాసః)

వైదికము, సనాతనము, ధర్మశాస్త్ర సమ్మతము అగు స్వధర్మమును అనుష్ఠించుటయే సర్వేశ్వరుడు, సర్వశక్తిమంతుడు అగు భగవంతుని మహత్తరమైన సపర్య అనగా అతని పూజయే అగును. అది మానవునికి శ్రేయమును అనగా మేలును, శుభమును చేకూర్చును. అందుకే గీతలో భగవానుడు స్వయంగా అంటాడు – 'స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః । (18-46) (తన స్వధర్మాచరణముద్వారా పరమేశ్వరుని పూజించుటవలన మానవుడు పరమసిద్ధిని పొందును.) ఇందువల్లనే నిత్యములు, నైమిత్తికములు అనెడు కర్మలను ఆచరించుట ప్రతివ్యక్తికి పరమధర్మమనియు, ముఖ్యకర్తవ్యమనియు వేదాది సమస్త శాస్త్రములయందు చెప్పబడియున్నది. ప్రతి వ్యక్తికి మూడు విధములగు ఋణములు ఉండును – 1. దేవఋణము 2. ఋషిఋణము 3. పితృఋణము 'యత్కృత్వాఽనృణ్యమాప్నోతి దైవాత్ పైత్ర్యాచ్చ మానుషాత్ ।' అని చెప్పినట్లుగా నిత్యకర్మలను చక్కగా ఆచరించుటవలన మానవుడు ఈ త్రివిధ ఋణములనుండి విముక్తుడైపోవును.

తమ జీవితపర్యంతము అత్యంతశ్రద్ధాభక్తులతో ప్రతినిత్యము యథాధికారముగా స్నానము, సంధ్యా, గాయత్రీజపము, దేవతార్చనము, వైశ్వదేవ-బలి, స్వాధ్యాయము ఇత్యాది నిత్యకర్మలను ఎవరు ఆచరించెదరో, వారి బుద్ధి ఆత్మయందు నిశ్చలమగును. బుద్ధి ఆత్మనిష్ఠమైనమీదట నెమ్మది – నెమ్మదిగా మనిషి బుద్ధిలోగల భ్రాంతి, జడత్వము, వివేకహీనత, అహంకారము, సంకోచము మరియు భేదభావము నశించిపోవును. అప్పుడు ఆ వ్యక్తి పరమాత్మచింతనలో నిమగ్నుడగును. తదనంతరము అతడు అహర్నిశములు పరబ్రహ్మయగు పరమేశ్వరుని సాక్షాత్కారమును పొందుటకై ప్రయత్నము చేయుచుండును. తద్వారా అతనికి పరమానందముయొక్క అనుభూతి కలుగుచుండును. పరమానందముయొక్క అనుభూతి లభించినమీదట ఆ వ్యక్తికి పరమాత్మయొక్క వాస్తవికమైన తత్త్వజ్ఞానముయొక్క పరిజ్ఞానము అనుభవమునకు వచ్చును. అప్పుడతడు శాశ్వతమైన

జీవన్ముక్తస్థితిని చేరుకొనును. చివరగా, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ'లో పరినిష్ఠితుడై ఆత్మోద్ధరణము గావించుకొనును. ఇదియే విశిష్టమైన మానవజీవితమునకు సర్వోత్కృష్టమగు సార్థకత. కావున మానవజన్మమును సఫలమొనర్చుటకొరకై మానవమాత్రుడైన ప్రతివ్యక్తి నిత్యకర్మలను నియమానుసారముగా ఆచరింపవలయును.

నిత్యకర్మలలో కొన్నింటిని ప్రతివ్యక్తి సంతోషపూర్వకంగా నియమితరూపంగా చేయవలసివచ్చును. ఉదా: శౌచాదిక్రియలు, స్నానము, భోజనము, శయనము మున్నగునవి. అయితే ఈ కర్మలన్నియును శాస్త్రమర్యాదను అనుసరించి జరుగవలయును. అప్పుడే అవి ధర్మాచరణముగా రూపాంతరమునొందును. జీవితంలోని అతిసామాన్యమైన, సర్వసాధారణమైన క్రియా-కలాపములనుగూర్చి కూడా శాస్త్రములు చక్కగా వివేచనము చేసి, ఒక నియతముగా తమ సమ్మతిని ప్రకటించినవి. ఉదయము నిద్రనుండి మేల్కొనుట ఎప్పుడు? మేల్కొనిన తర్వాత మొట్టమొదటగా ఏమి చేయాలి? ఇందుకుగాను శౌచము, దంతధావనము, క్షౌరము, తైలాభ్యంగము, స్నానము, వస్త్రధారణము, భోజనము, శయనము మొదలగు వాటినన్నింటిని గూర్చిన విధి-నిషేధములను తెలియజేసినవి. కావున శాస్త్రమర్యాదను అనుసరించి జీవనమును కొనసాగించుటయే శ్రేయపథమునకు దిక్సూచియగును.

ప్రస్తుత పుస్తకమునందు ప్రాతఃకాలమునందు మేల్కొనిన పిమ్మట ప్రాతః స్మరణమునుండి మొదలుకొని భోజన, శయనవిధివరకుగల అంశములన్నీ వేరు-వేరు ప్రకరణములుగా సవివరంగా చేర్చబడినవి. ఋగ్వేదీయ, యజుర్వేదీయ ప్రయోగవిధానములు వేరు-వేరుగా సస్వరముగా పేర్కొనబడినవి. ఇందుకుగాను ముఖ్యంగా ఆశ్వలాయన-ఆపస్తంబ సూత్రములు అనుసరింపబడినవి. విశిష్ట పూజాప్రకరణాంతర్గతంగా దీక్షాపరంగా నిర్వహింపబడు ఏకాహ, త్రిరాత్ర, నవరాత్ర, వార్షిక ఉత్సవాదులవంటి వివిధ కార్యక్రమములకు ఉపయోగపడుటకుగాను - స్వస్తివాచనము, గణేశ-గౌరీపూజనుండి మొదలుకొని ప్రాణప్రతిష్ఠాపనము వరకు మరియు మహాన్యాసము, రుద్రాభిషేకపూజావిధి, దేవీపూజా, గురుపూజావిధానములు కూడా ఇందులో పేర్కొనబడినవి.

ఇంతేగాక, ప్రకీర్ణప్రకరణమునందు పంచదేవ- అథర్వశీర్షములు, నమక, చమక, పురుషసూక్తాదులు, ఆశీర్వచనమంత్రములు మరియు చివరగా వివిధ దేవీ-దేవతా

పూజలకు విహిత-నిషిద్ధ పత్ర-పుష్పములను గురించిన వివరములు కూడా ఇందులో పొందుపరచనైనది.

"నిత్యకర్మ-పూజాప్రకాశిక' అను పేరుతో వెలువరింపబడిన ఈ పుస్తకమును ఎంతో చక్కగా సంకలనముచేసి, అవసరమగుచోట్ల వివరముగా తెలుగుభాషలో విశదీకరించి బహుజనోపయోగముగా సిద్ధపరచిన మదునూరి వెంకటరామశర్మగారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

మా తెలుగు ప్రచురణలను విరివిగా ఆదరించుచున్న తెలుగు పాఠకలోకమునకు ప్రస్తుతము అందించుచున్న ఈ పుస్తకముకూడా అత్యధిక ఉపయోగకరముగా నిలిచి, ఇతోధికలాభమును చేకూర్చగలదని ఆశించుచున్నాము. శేషము భగవత్కృప.

సత్‌గ్రంథములను అందించుట మా పని

సత్‌ఫలితములను సాధించుట మీ పని

వికృతి సం॥ రాఖీపౌర్ణిమ **ప్రకాశకులు**

దివి: 24.08.2010 **గీతాప్రెస్, గోరఖ్‌పూర్**

మలికూర్పు విన్నపము

'నిత్యకర్మ - పూజాప్రకాశిక' అను ఈ పుస్తకము కొద్దికాలములోనే అత్యధిక పాఠకుల ఆదరమును పొందినందులకు మేమెంతో సంతసించుచున్నాము. కొందరు వేదపండితులు, పురోహితులు తెల్పిన సూచనలు, సలహాలమేరకు కొన్ని మార్పులు - చేర్పులు చేయబడినవి. ముఖ్యంగా షట్పాత్రప్రయోగము, జయాదులు, పూర్ణాహుతి మొదలగు వాటిని చేర్చనైనది. అన్నింటి లక్షణప్రమాణాదులు గ్రంథవిస్తరభీతిచే చేర్చబడలేదని మా విన్నపము. మలికూర్పును సిద్ధపరచిన ఆత్మీయులు మదునూరి వెంకటరామశర్మగారికి ధన్యవాదములు. అట్లే తమ సూచనలు తెల్పి, ఇందుకు సహకరించిన వారికి మా కృతజ్ఞతలు. మలికూర్పుతో అందించిన ఈ పుస్తకము తెలుగు పఠితలకు మరింత ఉపయోగకరముగా ఉండగలదని ఆశించుచున్నాము. శేషము భగవత్కృప.

విజయ-వైశాఖ శు.పంచమి **ప్రకాశకులు**

శ్రీశంకరజయంతి

దివి: 15.05.2013

॥ శ్రీహరిః ॥

-: విషయానుక్రమణిక :-

విశిష్ట పూజాప్రకరణము

ప్రకీర్ణ ప్రకరణము



॥శ్రీహరిః॥
॥ శ్రీగణేశ శారదా గురుభ్యో నమః ॥
॥ మాతా పితృభ్యాం నమః ॥

నిత్యకర్మ - పూజా ప్రకాశిక

శ్లో॥ లంబోదరం పరమసుందరమేకదంతం
రక్తాంబరం త్రిణయనం పరమం పవిత్రమ్ ।
ఉద్యద్దివాకరనిభోజ్జ్వలకాంతికాంతం
విఘ్నేశ్వరం సకలవిఘ్నహరం నమామి ॥

నిత్యకర్మ అనుష్ఠాన ఫలము

అథోచ్యతే గృహస్థస్య నిత్యకర్మ యథావిధి ।
యత్కృత్వాఽనృణ్యమాప్నోతి దైవాత్ పైత్ర్యాచ్చ మానుషాత్ ॥

(ఆశ్వలాయనః)

గృహస్థుడైన వ్యక్తికి విధింపబడిన నిత్యకర్మలను గూర్చి శాస్త్రములయందు చెప్పబడినట్లుగా నిరూపింపబడును. ఇట్టి నిత్యకర్మలను యథావిధిగా శ్రద్ధతో ఆచరించిన వ్యక్తి దేవసంబంధమైన, పితృసంబంధమైన, మనుష్యసంబంధమైన త్రివిధరూపములగు ఋణములనుండి విముక్తుడగును.

'జాయమానో వై బ్రాహ్మణస్త్రిభిర్ఋణవాన్ జాయతే' (తై.సం. 6-3-10-5) అనగా పుట్టిన ప్రతివ్యక్తి తన జన్మతోబాటు త్రివిధ **ఋణములతో** జన్మించును. అట్టి ఋణములను తీర్చుకొనుటకై శాస్త్రములు నిత్యకర్మలను విధించినవి. నిత్యకర్మలలో శారీరకశుద్ధి అనగా స్నానము, సంధ్యావందనము, తర్పణము, దేవపూజనము మొదలగు శాస్త్ర నిర్దిష్టమగు కర్మలు పేర్కొనబడినవి. ఇందులో ముఖ్యంగా ఆరువిధములైన షట్-కర్మలు చెప్పబడినవి -

సంధ్యాస్నానం[1] జపశ్చైవ దేవతానాం చ పూజనమ్ ।
వైశ్వదేవం తథాఽఽతిథ్యం షట్కర్మాణి దినే దినే ॥

(బృహత్ పరాశర స్మృతి. 1/39)

సంధ్యాస్నానం జపో హోమో దేవతానాం చ పూజనమ్ ।
ఆతిథ్యం వైశ్వదేవం చ షట్కర్మాణి దినే దినే ॥

(పరాశర స్మృతి. 1/39)

ప్రతిదినము స్నానము చేయవలెను. తర్వాత సంధ్యావందనము ఆచరించుట, జపము (బ్రహ్మయజ్ఞము) చేయుట, నిత్యాగ్నిహోత్రమును ఆచరించుట, దేవతాపూజను, బలి-వైశ్వదేవమును నిర్వహించుట, అతిథిపూజనము చేయుట అనునవి షట్కర్మలు. వీటిని ప్రతినిత్యము ఆచరింపవలెను.

అర్థజ్ఞానము లేని కర్మాచరణము వ్యర్థము

స్థాణురయం భారహారః కిలాభూత్, అధీత్యవేదం న విజానాతి యోఽర్థం, యోఽర్థవి త్సకలం భద్రమశ్నుతే, నాకమేతి చ జ్ఞాన విధూత పాప్మా॥ *(నిరుక్తము)*

వేదమును చదివి, దాని అర్థమును తెలిసికొనకుండా ఉండేవాడు మోడు లేదా మొద్దువంటివాడు అగును. కాని, వేదమును చక్కగా చదివి, దాని అర్థమును తెలిసికొనినవాడు అన్నివిధాలుగా శ్రేయస్సును, శుభములను పొందగలడు. అర్థజ్ఞానముచేత పాపరహితుడై స్వర్గసుఖములను పొందగలడు. అంతేగాక, అతడు సాక్షాత్తు శివస్వరూపుడై జనుల పాపభారమును తొలగించగలడు అని నిరుక్తమునందు పేర్కొనబడినది. వేదాధ్యయనము చేసినవారికంటే అర్థజ్ఞానము కలిగినవాడు ఉత్తముడు. అర్థజ్ఞానమును కలిగి సమన్వయాత్మకమగు వివరణతో సంశయరాహిత్యమును చేయువాడు ఉత్తమోత్తముడు అనబడును.

---

1. ఇచ్చట 'స్నాన' శబ్దము స్నాన పూర్వకముగా అన్ని కార్యములను చేయవలెను అనెడు ఉపలక్షక రూపములో నిర్దిష్టము చేయుచున్నది. 'పాఠక్రమాదర్థక్రమో బలీయాన్' అను సూత్రమును అనుసరించి ముందుగా స్నానము తదుపరి సంధ్యా అని గ్రహింపవలెను.

కావున చక్కగా అర్థమును తెలిసి కర్మను అనుష్ఠించిన యెడల సమస్త శుభములు కలుగునని తెలియవలెను. అందుకే 'జ్ఞాత్వా కుర్వీత కర్మాణి' - శాస్త్రోక్తముగా మంత్ర, అనుష్ఠాన విధులను గూర్చియు మరియు వాటి అర్థజ్ఞానమును గూర్చియు చక్కగా తెలిసికొని శ్రద్ధగా కర్మలను ఆచరించుటవలన సత్ఫలితములను పొందగలము.

ప్రాతఃకాల కృత్యములు

ప్రాతఃకాలమునందు మేల్కొనిన మీదట స్నానమునకు ముందే తప్పనిసరిగా మనము చేయవలసిన వేరు-వేరు కృత్యములు గలవు. వాటిని ఆచరించుటకు తగిన విధివిధానములను గూర్చి శాస్త్రములయందు ఎంతో వివరముగా చెప్పబడినది. ప్రతి గృహస్థుడు తన నిత్యకర్మలలో చేర్చబడిన స్నానమునకు ముందుగల కృత్యములను కూడా శాస్త్రములు నిర్దేశించిన విధముగనే ఆచరింపవలెను. ఇట్లు ఆచరించుటవల్లనే అతనికి మిగిలిన షట్కర్మలను చేయుటకు తగిన యోగ్యత లభింపగలదు. కనుక ఇక్కడ వరుసగా ప్రాతః కాలమునందు స్నానము చేయుటకు ముందు చేయవలసిన కృత్యములను గూర్చి వివరింపబడును.

బ్రాహ్మ ముహూర్తమునందు మేల్కొనుట

సూర్యోదయమునకు ముందు - కనీసము నాలుగు గడియలకు అనగా తొంబది ఆరు నిముషములు (96 ని॥ల)కు ముందే బ్రాహ్మముహూర్తమునందు నిద్రనుండి మేల్కొనవలెను. ఇట్టి పవిత్రమైన సమయమునందు నిద్రించుటను శాస్త్రములు నిషేధించినవి.

బ్రాహ్మే ముహూర్త ఉత్తిష్ఠేత్ స్వస్థో రక్షార్థమాయుషః ।
శరీరం చింతాం నిర్వర్త్య కృత శౌచ విధిస్తతః ॥

(చారుచర్య)

ఆరోగ్యవంతుడు తన ఆయువును కాపాడుకొనుటకై బ్రాహ్మముహూర్తము నందే నిద్రను వదలిపెట్టి పడకనుండి లేవవలయును. అనంతరము శరీరబాధను తొలగించుకొనుటకుగాను నియమముతో కూడిన శౌచవిధిని ఆచరింపవలయును.

అనగా పూర్తిగా, చక్కని ఆరోగ్యవంతునిగా ఉండుటకై ప్రకృతి నియమావళిని తప్పకుండా అనుసరింపవలెను.

బ్రాహ్మేముహూర్తే యా నిద్రా సా పుణ్యక్షయకారిణీ ।
తాం కరోతి ద్విజో మోహాత్ పాదకృచ్ఛ్రేణ శుద్ధ్యతి ॥

(ఆచారేందు పుట సంఖ్య 17 నందు స్మృతి రత్నావళి వచనము)

బ్రాహ్మముహూర్తమునందలి నిద్ర పుణ్యమును నశింపచేయును. అట్టి సమయమునందు నిద్రించినవాడు పాపమునుండి విముక్తుడగుటకుగాను పాదకృచ్ఛ్రమనెడు (వ్రతము) ప్రాయశ్చిత్తమును చేసికొనవలయును.[1]

కరావలోకనము

నిద్రనుండి మేల్కొని కళ్ళు తెరిచిన వెంటనే తమయొక్క రెండు అరచేతులను చూస్తూ కరాగ్రే వసతే.... అను శ్లోకమును పఠింపవలెను-

శ్లో॥ కరాగ్రే వసతే లక్ష్మీః కరమధ్యే సరస్వతీ ।
కరమూలే స్థితో బ్రహ్మ[2] ప్రభాతే కరదర్శనమ్ ॥

(ఆచార ప్రదీపము)

చేతి అగ్రభాగము - ముందుభాగమునందు లక్ష్మీదేవి వసించియున్నది. చేతి మధ్యభాగమునందు చదువులతల్లి సరస్వతీదేవి విరాజిల్లుచున్నది. చేతిమూలమునందు బ్రహ్మదేవుడు నివసించియున్నాడు. కావున ప్రాతః కాలమునందు ఇట్టి దివ్యమైన భావముతో రెండు చేతులను దర్శించవలయును.'

భూమి వందనము


పడకమీదినుండి లేచి భూమిమీద కాలును ఉంచుటకు ముందే భూమాతకు వందనము చేయవలయును. పుణ్యధరిత్రిపై పాదమును మోపకుండా ఉండలేము.

---

1. అవ్యాధితం చేత్ స్వపంతం ..... విహితకర్మశ్రాంతే తు న ॥
(ఆచారేందు పు.సం.17)
వ్యాధిగ్రస్తులైనవారు, సంకీర్తన, హరికథ ఇత్యాది శాస్త్ర విహితకర్మలను ఆచరించిన వారలు ఇట్టి సమయమునందు నిద్రించినయెడల వారికి ప్రాయశ్చిత్తము అక్కరలేదు.

2. కరమూలే తు గోవిందో..... । అను పాఠాంతరము గలదు.


తూర్పు



ప

సర్వతోభద్ర మండలమ్

(सर्वतोभद्र मण्डलम्)



विष्णु पञ्चायतन



वेदमाता गायत्री



गायत्रीदेवी—प्रात:काल बाला हंसवाहिनी ब्रह्मारूपा



मध्याह्नकाल युवती गरुडवाहिनी विष्णुरूपा



सायंकाल वृद्धा वृषभवाहिनी शिवरूपा

కనుక, భూమాతపై కాలు మోపకుండా ఉండలేక పోతున్నందులకు క్షమించమని కోరుతూ క్రింద చూపిన శ్లోకమును పఠించవలెను-

శ్లో॥ సముద్రవసనే దేవి! పర్వతస్తనమండలే ।
విష్ణుపత్ని నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వ మే ॥

"సముద్రమువంటి వస్త్రములను ధరించినట్టి, పర్వతరూప స్తనములతో శోభిల్లుచున్నట్టి, శ్రీవిష్ణుభగవానుని పత్నియగు ఓ పృథ్వీదేవి! నీవు దయతో నా పాదస్పర్శను క్షమింపుము, తల్లీ!" అని భూమాతను క్షమాపణపూర్వకముగా ప్రార్థింపవలెను.

మంగళద్రవ్యములను దర్శించుట

రోచనం చందనం హేమం మృదంగం దర్పణం మణిమ్ ।
గురుమగ్నిం రవిం పశ్యేన్నమస్యేత్ ప్రాతరేవ హి ॥

(ఆచారమయూఖము-పుట-9, కాత్యాయనుని వచనము)

అటుపిమ్మట గోరోజనము, చందనము, సువర్ణము, శంఖము, మృదంగము, దర్పణము, మణి మొదలగు మంగళప్రదమగు వస్తువులను దర్శించవలెను. అనంతరము గురువునకు, అగ్నికి, సూర్యనారాయణునకు నమస్కరింపవలెను.

మాతాపితృ గురుజన వందనము

అనంతరము కాళ్ళు, చేతులు, ముఖము శుభ్రపరచుకొనవలెను. అటుపిమ్మట రాత్రి ధరించిన వస్త్రములను మార్చుకొని శుభ్రవస్త్రములను ధరించి, ఆచమనము చేయవలయును.[1] తదుపరి క్రింద పేర్కొనబడిన శ్లోకములను

1. ఉత్థాయ పశ్చిమే యామే రాత్రివాసః పరిత్యజేత్ ।
ప్రక్షాళ్య హస్తపాదాస్యాన్యుపస్పృశ్య హరిం స్మరేత్ ॥

(ఆచారరత్నమ్ పుట-8, అంగిర వచనం)

తమ తమ అభ్యాసమును అనుసరించి శౌచాదికృత్యములు నెరవేర్చుకొన్న తర్వాత కూడా శుభ్రమైన వస్త్రములను మార్చుకొనిన మీదట, అనంతరము చెప్పబడిన కార్యక్రమములను నెరవేర్చుకొనవచ్చును.

పఠించి శరీర అంగములపైన జలమును చల్లుకొనవలయును. ఈవిధముగా చేయుటవలన 'మానసికస్నానము' పూర్తి అగును.

మానసిక శుద్ధికి మంత్రము -

ఓమ్ అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోపి వా ।
యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరః శుచిః ॥

అతినీలఘనశ్యామం నళినాయతలోచనమ్ ।
స్మరామి పుండరీకాక్షం తేన స్నాతో భవామ్యహమ్ ॥

(ఆచారభూషణమ్ పుట-4 వామనపురాణ వచనము)

గోవిందేతి సదా స్నానం గోవిందేతి సదా జపమ్ ।
గోవిందేతి సదా ధ్యానం సదా గోవింద కీర్తనమ్ ॥

తదుపరి భగవత్స్వరూపులగు తల్లికి, తండ్రికి, గురుజనులకు ఇంటిలోగల పెద్దలందరికి వందనము చేయవలయును[1]. పిమ్మట మనందరికి తండ్రియగు పరమాత్మను కొంతతడవు ధ్యానింపవలెను.

కర్మ-ఉపాసనా సముచ్చయము (తన్మూలక సంకల్పము)

కొంత సమయము పరమాత్మను ధ్యానించిన పిదప ఈవిధంగా పరమాత్మను ప్రార్థింపవలెను - "ఓ పరమాత్మా! నీ ఆజ్ఞలరూపములే శ్రుతులు. స్మృతులు.[2] ఇట్టి మీ ఆదేశములను ఆచరించుటకై నేను నిద్రనుండి మేల్కొని

---

1. (క) ఉత్థాయ మాతాపితరౌ పూర్వమేవాభివాదయేత్ ।
ఆచార్యశ్చ తతో నిత్యమభివాద్యో విజానతా ॥
(ఖ) మాతా పితృ సమందైవం న దైవం పితృమర్చయేత్ ।
సర్వతీర్థఫలం జ్ఞేయం మాతా వందనమాచరేత్ ॥

2. శ్రుతిస్మృతీ మమైవాజ్ఞే...
(వాధూలస్మృతి పుట-189; బ్రహ్మపురాణం; ఆచారేందు పుట-22)

నప్పటినుండి మొదలుకొని తిరిగి నిద్రించువరకు సమస్త కర్తవ్యములను చక్కగా నిర్వహించెదను గాక! యజమాని మెప్పు పొందుటకై ఆతని ఆజ్ఞలను శిరోధార్యములని భావించి మిగుల ప్రసన్న భావముతో వాటిని నెరవేర్చుటకంటే గొప్పదైన సేవాకార్యము వేరొకటి ఉండబోదు కదా! కావున, వినయంతో శిరసువంచి నీ ఆజ్ఞలనే కర్తవ్యములుగా తలంచి నిర్వహించెదు, ఈ బుడుతనిపట్ల మిగుల ప్రసన్నుడవై నన్ను దయతో అనుగ్రహించెదవుగాక! ఇంతేగాక, **తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ।** (గీత. 8.7) అని చెప్పినట్లుగా,[1] నిరంతరము నిన్ను స్మరింపుచూ మా కర్తవ్యమును మేము నిర్వహింపవలెనని కదా! నీ ఆజ్ఞ. ఇట్టి ఆజ్ఞను అనుసరించి నిన్ను మరువకుండా ఉంటూ, యథాసంభవంగా నీ నామస్మరణ చేస్తూ, నా కర్తవ్య కర్మలను నీకు సమర్పింపుచు నేను చక్కగా నిర్వహించెదనుగాక! ఓ ప్రభూ! ఈవిధమైన కర్మరూప పూజతో నీవు మిక్కిలి సంతసించెదవుగాక! అట్లే నిర్హేతుకమైన నీ కృపతో నన్ను అనుగ్రహింపుము అని త్రికరణశుద్ధిగా నిన్ను ప్రార్థింతును".

త్రైలోక్య చైతన్యమనాదిదేవ! శ్రీనాథ! విష్ణో! భవదాజ్ఞయైవ।
ప్రాతః సముత్థాయ తవ ప్రియార్థం సంసారయాత్రామనువర్తయిష్యే॥

సుప్తః ప్రబోధితో విష్ణో! హృషీకేశేన యత్ త్వయా।
యద్యత్కారయసే కార్యం తత్కరోమి త్వదాజ్ఞయా॥

(వ్యాసప్రోక్తం)



1. కర్మకాలేపి సర్వత్ర స్మరేద్ విష్ణుం హవిర్భుజమ్।
తేన స్యాత్ కర్మ సంపూర్ణం తస్మై సర్వం నివేదయేత్॥ *(ఆశ్వలాయనః)*

అజపాజపము[1]

మానవశరీరము అత్యంత మహత్త్వపూర్ణమైనది. మిక్కిలి దుర్లభమైనది. ఒకవేళ శాస్త్రములయందు పేర్కొనబడినట్లుగా ఈ దేహమును ఉపయోగించుకొనిన యెడల మనుష్యుడు బ్రహ్మమును కూడా పొందగలడు. ఇందులకై శాస్త్రములయందు అనేక సాధనములు పేర్కొనబడినవి. వాటిలో అన్నింటికంటే మీదుమిక్కిలి సులభమైన, సుగమమైన సాధనము - 'అజపాజపము'. భగవంతునికి జీవులపట్ల ఎంతటి అంతులేని, అపారమైన కరుణ గలదో, ఈ సాధనమువలన మనకు బోధపడగలదు. అజపాజపమును గూర్చి సంకల్పము చేసినమీదట ఇరువది నాలుగు గంటలలో ఒక క్షణకాలము కూడా వ్యర్థము కాజాలదు. మనము మేలుకొని ఉన్నా సరే, స్వప్నంలో ఉన్నాసరే లేక సుషుప్తిలో ఉన్నా సరే, ప్రతి ఒక స్థితిలోనూ 'హంస'[2] అనెడు జపము శ్వాసక్రియద్వారా మిక్కిలి సహజముగా, అనాయాసముగా అంటే ఎటువంటి ప్రయత్నము లేకుండా

---

1. (క) 'న జప్యతే, నోచ్చార్యతే (అపితు శ్వాస ప్రశ్వాస యోర్గమనా గమనాభ్యాం సంపాద్యతే) ఇతి అజపా ।'
   అనగా-జపించకుండా, ఉచ్చరించకుండా కేవలము ఉచ్ఛ్వాస నిశ్వాసములద్వారా (పీల్చి విడిచెడు శ్వాసద్వారా) జరుగునట్టి జపమును 'అజపా' అని అందురు.
   (ఖ) తన శరీరమునందు నిలిచియున్న శివుడే స్వయంగా (ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా సోఽహం, హంసః అని) ఉచ్చరించుచుండును. అట్టి ఉచ్చారణమునే తత్త్వవేత్తలైనవారు 'జపము' అని పేర్కొందురని అగ్నిపురాణము తెలుపుచున్నది.
   ఉచ్చరతి స్వయం యస్మాత్ స్వదేహావస్థితః శివః ।
   తస్మాత్ తత్త్వవిదాం చైవ స ఏవ జప ఉచ్యతే ॥ *(అగ్నిపురాణం-214-24)*
2. (క) ఉచ్ఛ్వాసశ్చైవ నిఃశ్వాసో హంస ఇత్యక్షరద్వయమ్ ।
   తస్మాత్ ప్రాణస్థహంసాఖ్య ఆత్మాకారేణ సంస్థితః ॥
   (ఖ) 'హంతి జీవసంసారమితి హంసః' (ఉత్తరగీత 1-5 గౌడపాదాచార్యులు) (జీవులను సంసారమునుండి ఉద్ధరించుటవలన పరమాత్మ 'హంస'గా పిలువబడినాడు.)
   (గ) భగవంతుడు హంసావతారమును ధరించిన ఘట్టమును శ్రీమద్భాగవతం 11వ స్కంధం, 10 అధ్యాయం, 13వ శ్లోకంలో చూడుము.

జరుగుచునే ఉండును. ఇందలి మరొక విశేషమేమనగా - సంకల్పము చేసినంతలోనే ఈ జపము ఆ వ్యక్తిద్వారా చేయబడినట్లుగా అంగీకరింపబడును. లేదా ఆమోదింపబడును.[1]

1. చేయబడిన అజపాజపమును సమర్పించెడు సంకల్పము:

ఓం గోవింద గోవింద గోవింద[2] అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్రీశ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే అష్టావింశతితమే కలియుగే కలి ప్రథమచరణే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య వాయవ్య (ఆగ్నేయ) ప్రదేశే, శ్రీకృష్ణా గోదావర్యోర్ మధ్యదేశే (శ్రీకృష్ణాకావేర్యోర్ మధ్యదేశే) లక్ష్మీనివాసగృహే సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిధౌ। అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే ..... నామ సంవత్సరే ... అయనే...... ఋతౌ ..... మాసే .... పక్షే ..... తిథౌ .... వాసరే ప్రాతఃకాలే .... గోత్రః .... శర్మా (వర్మా, గుప్తః) అహం హ్యస్తన సూర్యోదయాదారభ్య అద్యతన సూర్యోదయ పర్యంతం శ్వాసక్రియయా భగవతా కారితం 'అజపాగాయత్రీ జపకర్మ' భగవతే సమర్పయే॥

॥ ఓం తత్సత్ సర్వం శ్రీ పరబ్రహ్మార్పణమస్తు ॥

2. వర్తమాన దినమునందు అజపాజపము చేయుట గురించిన సంకల్పము :

నిన్నటి దినమునందు చేయబడిన అజపాజపమును భగవదర్పితము చేసిన పిదప నేటి దినము సూర్యోదయము నుండి మొదలుకొని మరుసటి దినము సూర్యోదయమయ్యేవరకు జరుగవలసిన అజపాజపమును గురించిన సంకల్పమును ఈ విధముగా చెప్పవలెను -

---

1. అజపా నామ గాయత్రీ యోగినాం మోక్షదాయినీ ।
తస్యాః సంకల్పమాత్రేణ జీవన్ముక్తో న సంశయః ॥
(ఆచారభూషణం పుట-2, ఆచారరత్నమునందు అంగిరుని వచనము)

2. ఓం విష్ణుర్విష్ణు ర్విష్ణుః - అని కూడా చెప్పవచ్చును.

ఓం గోవింద..... నుండి ...... అహం వరకు పూర్వమువలెనే చెప్పిన పిదప నాటి సంకల్పమును ఇట్లు చెప్పవలెను -

అద్య సూర్యోదయాదారభ్య శ్వస్తన సూర్యోదయ పర్యంతం షట్ శతాధికైక వింశతి సహస్ర (21,600) సంఖ్యాకోచ్ఛ్వాస నిఃశ్వాసాభ్యాం హంసః సోహం రూపాభ్యాం గణేశ బ్రహ్మ విష్ణు మహేశ జీవాత్మ పరమాత్మ గురు ప్రీత్యర్థం అజపా గాయత్రీజపం కరిష్యే ॥

అటు తర్వాత కొంతతడవు భగవన్నామ సంకీర్తనము చేయవలెను. అనంతరము ప్రాతఃస్మరణీయ శ్లోకములను పఠించవలెను.

అజపాజపము - విశేషవిధానము

(హిందీమూలము - బ్రహ్మలీనులు శ్రీవాసుదేవానంద సరస్వతీ స్వామి (టెంబేస్వామి) వారు అనుగ్రహించిన అజపాజపము యొక్క విశేష అనుష్ఠాన విధానము, సాధకులకు మరింత సహకరింపగలదని చేర్చనైనది)

సర్వకార్యములను దక్షతతో నిర్వహింపగల ఈ మానవదేహమును మనకు ప్రసాదించినవాడే చక్కగా ఆలోచించి అవగాహన చేసికొని నిశ్చయింపగల సద్బుద్ధిని కూడా అతడే అనుగ్రహించెను. ఇంతేగాక, జనన-మరణ చక్రమునందు బంధించునట్టి, అనేక ఆపద చిక్కులలో పడద్రోయునట్టి మాయయొక్క సంకెళ్ల నుండి సంరక్షించుకొనుటకుగాను, ఒక సులభమైన, సరళతమమైన సాధనను కూడా అతడే దయతో ప్రసాదించెను. అట్టి సాధనము పేరే 'అజపాజపము'. దీనిని జపించవలసిన పనిలేదు; ఉచ్చరించుట కూడా అక్కరలేదు. అయితే మనము నిత్యము పీల్చి - విడిచెడు (గాలి) శ్వాసోచ్ఛ్వాసలద్వారానే సహజముగా ఈ జపము జరిగిపోవును - 'న జప్యతే నోచ్చార్యతే శ్వాస ప్రశ్వాసయోర్గమనాగమనాభ్యాం సంపద్యతే ఇతి అజపా ॥' అని చెప్పబడినది.

శతానిషట్ దివారాత్రం సహస్రాణ్యేకవింశతిః ।
ఏతత్సంఖ్యాన్వితం మంత్రం జీవో జపతి సర్వదా ॥

(ధ్యానబిందూపనిషత్తు. 62-63)

దివారాత్రములందు అనగా (24) ఇరువదినాలుగు గంటలలో మానవుడు ఇరువదిఒక్కవేయి ఆరువందల పర్యాయములు శ్వాసించును. ఇట్టి శ్వాస-ప్రశ్వాసల

ద్వారా 'హంసః - హంసః' అని నిరంతరము జపించుచుండునని ధ్యానబిందూపనిషత్తు నందు వక్కాణింపబడినది.

హకారేణ బహిర్యాతి సకారేణ విశేత్పునః ।
హం స హం సేత్యముం మంత్రం జీవో జపతి సర్వదా ।
అజపా నామ గాయత్రీ యోగినాం మోక్షదాం సదా ॥

మనిషి శ్వాసను పీల్చినప్పుడు 'సః' అనియు; తిరిగి శ్వాసను వదలినప్పుడు 'హ' అనియు ధ్వనించును. (గాఢనిద్రలో ఉన్నప్పుడు ఈ ధ్వని మరింత బిగ్గరగా వినవచ్చును.) ఈవిధంగా జీవుడు 'హంస-హంస' అను మంత్రమును నిరంతరము జపించును. ఇట్టి అజపాగాయత్రి యోగులకు మోక్షప్రదమైనదని యోగ చూడామణి ఉపనిషత్తు (31)నందు మరియు ధ్యానబిందూపనిషత్తు నందు (61-73) పేర్కొనబడినది. ఇంతేగాక, అజపాజపము వంటి అత్యుత్తమమైన జపము కానీ, సర్వోత్తమ విద్యకానీ వేరొకటి లేదు. దీనిని మించినట్టి మరొక పుణ్యకార్యము ఇంతవరకు లేదు; ఇకముందు ఉండబోదు అని అజపాయొక్క ఫలశ్రుతియందు స్పష్టముగా చెప్పబడినది.

అనయా సదృశీ విద్యా అనయా సదృశో జపః ।
అనయా సదృశం పుణ్యం న భూతం న భవిష్యతి ॥

మరొక్క ముఖ్యమైన మాట ఏమన, మొట్టమొదట ఈ మంత్రమును ఏదేని ఒక గురువుద్వారా దీక్షను స్వీకరింపవలెను. ఆ తర్వాతనే జపింపవలెను. ఏలనన, వాస్తవమునకు 'సోఽహమ్, సోఽహమ్' అనియే మంత్రయోగము చెప్పబడినది. కాని సుషుమ్నాయందు ఇది విపరీతముగా అంటే 'హంసః హంసః' అని జపింపబడును అను ఒక విశేషమైన మాటను గూర్చి యోగబీజోపనిషత్తు (135) నందు మరియు యోగశిఖోపనిషత్తు (1-132, 133) నందు ఉల్లేఖింపబడినది. 'సోఽహమ్' అనగా - 'ఆ పరబ్రహ్మ పరమాత్మను నేనే' అని అర్థము. అయినప్పటికినీ 'అస్యాః సంకల్పమాత్రేణ నరః పాపైః ప్రముచ్యతే' - అనగా ఇట్టి అజపా గాయత్రిని గూర్చిన సంకల్పమాత్రం చేతనే మానవుడు పాపములనుండి ముక్తుడై పోవునని ధ్యానబిందూపనిషత్తు (64) నందు వచింపబడినది.

ఈ మాటవలన గురువుద్వారా ప్రప్రథమంగా దీక్ష తీసికొనుట అంతగా అనివార్యము కాదని బోధపడుచున్నది. ఒకవేళ గురుదీక్షద్వారా స్వీకరించినచో జపము మరింత వీర్యవంతమగును అని గమనింపవలెను. సాధకుడు 'హం సః హం సః' అనిగానీ, లేదా 'సోऽహమ్, సోऽహమ్' అనిగానీ, ఈ రెంటిలో ఏవిధంగా జపించినప్పటికినీ దాని ఫలితము మాత్రము సమానముగనే లభించునని స్పష్టమగుచున్నది. అంతేగాక, హంసః, హంసః, అని చెప్పినప్పుడు రెండవమారుగా అది 'సోऽహమ్' (హంసః సో హం సః)గా సహజముగనే మారిపోవును అని గ్రహింపవచ్చును.

ఇప్పుడిక అజపా గాయత్రీ ఉపాసనావిధానమును పరిశీలించెదము. ఎటువంటి సత్కార్యమునకునూ అన్నింటికంటే ముందుగా స్నానము చేయుట తప్పనిసరి. కాని, అజపాగాయత్రీ అనుష్ఠానార్థముగా మానసిక స్నానము చేసికూడా జపమును అనుష్ఠింపవచ్చును. ఏలనన, మొదటగా నిన్నటి సూర్యోదయమునుండి నేటి సూర్యోదయము వరకు చేయబడిన అజపాజపమును సమర్పించుటకుగాను మరియు నేటినుండి రేపటి సూర్యోదయ పర్యంతము చేయబోవు జపమును గూర్చిన సంకల్పము చేయుటకుగాను మానస-సరోవరము (మానసిక తీర్థము) నందు స్నానమాడుటయే సౌకర్యముగా నుండును. మానసిక సరోవరమునందు స్నానము చేయుట ఎంతో ప్రశస్తమైనదని పలు శాస్త్రగ్రంథముల యందు పేర్కొనబడినది.

ఇడా భగవతీగంగా పింగళా యమునానదీ ।
తయోర్మధ్యగతా నాడీ సుషుమ్నాఖ్యా సరస్వతీ ॥
యః స్నాతి మానసేతీర్థే స వై ముక్తో న సంశయః ॥

'ఇడా నాడి సాక్షాత్తు గంగాదేవి వంటిదని అట్లే పింగళా నాడి యమునానది వంటిదని చెప్పబడినది. ఈ రెండింటి మధ్యన ఉండునట్టి సుషుమ్నా నాడియే సరస్వతీనదిగా పేర్కొనబడినది. ఈ త్రివిధ నాడులకు చెప్పబడిన త్రివిధ నదుల త్రివేణీసంగమ స్థలమగు మానసతీర్థమునందు స్నానము చేసినవారు సకలపాపములనుండి నిస్సంశయముగా ముక్తులయ్యెదరు' అని తాత్పర్యము.

కావున ప్రాతఃకాలమునందు నిద్రనుండి మేల్కొని, పడకపై నుండి లేచి కాళ్లు-చేతులు శుభ్రముగా కడుగుకొని, బాగుగా నీటితో నోటిని పుక్కిలించి ఉమ్మివేయవలెను. తదుపరి రాత్రికి ధరించిన వస్త్రములను విడిచి, శుభ్రవస్త్రములను ధరించవలెను. అనంతరము ఆసనముపై కూర్చొని ఆచమనీయ ప్రాణాయామములను ముగించవలెను. పిమ్మట భగవంతుని ధ్యానింపవలెను.

జపానుష్ఠాన విధానము

ఓం అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపి వా ।
యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరః శుచిః ॥

అను మంత్రముతో వివిధ అంగములపై జలమును ప్రోక్షించుకొనవలెను. తదనంతరము చేతిలో ఉదకమును తీసికొని (లేక మానసికముగను) అజపాజపమును గూర్చి సంకల్పము చేయవలెను.

ముందుగా నిన్నటి అరుణోదయము నుండి మొదలుకొని నేటి సూర్యోదయము వరకు చేయబడిన జపమును సమర్పించుటను గూర్చిన సంకల్పము దిగువవిధముగా నుండును.

అద్యేత్యాది...... సంవత్సరే .... అయనే .... ఋతౌ .... మాసే .... పక్షే .... తిథౌ .... వాసరే .... గోత్రః .... నామాఽహం గతదినే సూర్యోదయాదారభ్య అద్య సూర్యోదయపర్యంతం జాగ్రదాద్యవస్థాసు శ్వాసోచ్ఛ్వాస జాత షట్ శతాధికైక వింశతి సహస్ర సంఖ్యాక మజపాజపం - మూలాధారాది చక్రగత గణపత్యాది దేవతారూపి శ్రీ పరమేశ్వరాయ నివేదయామి ॥ ఓం తత్సద్ బ్రహ్మార్పణమస్తు ॥

అను సంకల్పముద్వారా చేతిలో జలమును పాత్రలో విడిచి సమర్పింపవలెను. పునః ఆచమన ప్రాణాయామములను ముగించి నేటి సూర్యోదయాది నుండి ప్రారంభమై రేపటి సూర్యోదయ పర్యంతము చేయబడునట్టి అజపాజపమును గూర్చి మరొక విధముగా సంకల్పము చేయవలెను.

అద్యేత్యాది ... (పూర్వోచ్చరిత ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ.... గోత్రః....... నామాఽహమ్ అద్య సూర్యోదయాదారభ్య శ్వస్తన సూర్యోదయపర్యంతం జాగ్రత్స్వప్నసుషుప్త్యాద్యవస్థాసు శ్వాసోచ్ఛ్వాసరూపేణ జాయమానం షట్శతాధికైకవింశతిసహస్రసంఖ్యాకమజపాజపం శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం కరిష్యే॥

తదనంతరము దిగువవిధముగా వినియోగపూర్వక న్యాసాదులను చేయవలెను.

వినియోగః

అస్యశ్రీ అజపాగాయత్రీ మహామంత్రస్య । పరమహంస ఋషిః । పరమాత్మా దేవతా । అవ్యక్త గాయత్రీ చ్ఛందః । హం బీజమ్ । సః శక్తిః । సోఽహమ్ కీలకమ్ । అజపాగాయత్రీ జపే వినియోగః ॥

కరన్యాసః

ఓం హం సాం గణేశాయ అంగుష్ఠాభ్యాం నమః ।
ఓం హం సీం బ్రహ్మణే తర్జనీభ్యాం నమః ।
ఓం హం సూం విష్ణవే మధ్యమాభ్యాం నమః ।
ఓం హం సైం శంభవే అనామికాభ్యాం నమః ।
ఓం హం సౌం జీవాత్మనే కనిష్ఠికాభ్యాం నమః ।
ఓం హం సః పరమాత్మనే కరతలకరపృష్ఠాభ్యాం నమః ॥

హృదయాదిన్యాసః

ఓం హం సాం గణేశాయ హృదయాయ నమః ।
ఓం హం సీం బ్రహ్మణే శిరసే స్వాహా ।
ఓం హం సూం విష్ణవే శిఖాయై వషట్ ।
ఓం హం సైం శంభవే కవచాయ హుమ్ ।
ఓం హం సౌం జీవాత్మనే నేత్రత్రయాయ వౌషట్ ।
ఓం హం సః పరమాత్మనే అస్త్రాయఫట్ ॥

॥ భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥

ధ్యానమ్

గమాగమస్థం గమనాది శూన్యం
చిద్రూపదీపం తిమిరాపహారమ్ ।
పశ్యామి తే సర్వజనాంతరస్థం
నమామి హం సం పరమాత్మరూపమ్ ॥

ఆధారే లింగనాభౌ ప్రకటితహృదయే తాలుమూలే లలాటే
ద్వేపత్రే షోడశారే ద్విదశదలదలే ద్వాదశార్ధే చతుష్కే ।
వాసాంతే బాలమధ్యే (డఫ) గళసహితే కంఠదేశే స్వరాణాం
హం క్షం తత్త్వార్థయుక్తం సకలదలగతం వర్ణరూపం నమామి ॥

మానసపూజా

ఓం లం పృథ్వ్యాత్మకం గంధం పరమేశ్వరాయ పరికల్పయామి ।
ఓం హం ఆకాశాత్మకం పుష్పం పరమేశ్వరాయ పరికల్పయామి ।
ఓం యం వాయ్వ్యాత్మకం ధూపం పరమేశ్వరాయ పరికల్పయామి ।
ఓం రం తేజసాత్మకం దీపం పరమేశ్వరాయ పరికల్పయామి ।
ఓం వం అమృతాత్మకం నైవేద్యం పరమేశ్వరాయ పరికల్పయామి ।
ఓం సం సర్వాత్మకం తాంబూలాదిం పరమేశ్వరాయ పరికల్పయామి ।

(చివరగా దిగువమంత్రము చెప్పి జలమును విడువవలెను -)

షట్శతం గణనాథాయ బ్రహ్మణే షట్సహస్రకమ్ ।
విష్ణవే షట్సహస్రం చ షట్సహస్రం చ శంభవే ॥
జీవాత్మనే సహస్రం చ సహస్రం గురవే తథా ।
పరమాత్మనే సహస్రం చ జపసంఖ్యాం నివేదయేత్ ॥

అజపా శక్తి - స్తుతి

శివోఽపి శక్తియుక్తశ్చేత్ ప్రభుః కార్యాయ నాన్యథా ।
స్వమాయయా వినేశస్య పరస్యానుభవాత్మనః ॥

న ఘటేతార్థ సంబంధస్తతో మాయా పరావరా ।
యస్యాః ప్రభావం ప్రవక్తుం బ్రహ్మాద్యా అప్యలం బలమ్ ॥

వైష్ణవీయం మహామాయా సురాసుర మునిస్తుతా ।
శయ్యాం దేవమయీం కృత్వా శేతేఽసావితి గీయతే ॥

సర్వే దేవాశ్చ మునయో విషయే యాం స్తువంతి హి ।
సృష్టిస్థితి వినాశానాం హేతురేకా సనాతనీ ॥

విదుషోఽపి హఠాచ్చేతో మహామోహాయ యచ్ఛతి ।
అభక్తానాం బంధహేతుర్ భక్తానాం ముక్తిదా చ సా ॥

సర్వేష్వపి హి భూతేషు చేతనేత్యుచ్యతే తతః ।
స్వాత్మారామః శివోఽప్యత్రతరత్యర్థమనుధావతి ॥

మాయా చతుష్కపర్దాసౌ యువతిర్నిత్యనూతనా ।
మహేశా చ ధృతాస్యాదౌ వస్తేఽస్య వయునావ్యపి ॥

భక్తిశ్రద్ధాధృతిర్హ్రీః శ్రీర్ధీర్మేధాద్యైశ్చ సత్సు యా ।
తృష్ణా లజ్జాల్యఽఽర్తిభీర్నిద్రాతంద్రా రూపైరసత్సు చ ॥

క్షణే క్షణే విముహ్యంతి వశినోఽప్యత్ర యోగినః ।
సైషానిర్వచనీయార్యా యా హ్యనాదిరజా శ్రుతా ॥

॥ ఇతి అజపా శక్తి స్తుతిః ॥

॥ ఇతి అజపా జపమ్ ॥



అటు తర్వాత కొంతతడవు భగవన్నామసంకీర్తనము చేయవలెను. అనంతరము ప్రాతఃస్మరణీయ శ్లోకములను పఠించవలెను.

ప్రాతఃస్మరణము

ప్రాతఃకాలమునందు ఈ శ్లోకములు పఠించుటవలన మనకు ఎంతో మేలు కలుగును. 1. దినమంతా శుభంగా గడచును. 2. దుఃస్వప్నముల భయము తొలగిపోవును. 3. కలిదోషము హరించును. 4. శత్రుభయము ఉండదు. 5. పాపభయము తొలగిపోవును. 6. భవభయము సమసిపోవును. 7. విషభయము ఉండదు. 8. ధర్మము వృద్ధినొందును. 9. అజ్ఞానికి జ్ఞానము లభించును. 10. రోగములు రాకుండును. 11. సంపూర్ణమైన ఆయువు లభించును. 12. విజయము లభించును. 13. నిర్ధనులకు, దరిద్రులకు ధనము లభించును. 14. ఆకలిదప్పులు మరియు కోరికలు బాధింపవు. 15. సకలబాధలనుండి విముక్తి లభించును. 16. ఇంకను ఎన్నియో లాభములు లెక్కకు మిక్కిలిగా లభింపగలవు.

గమనిక : నిష్కామకర్మను ఆచరించెడువారలు కూడా భగవత్ ప్రీత్యర్థముగా ఈ శ్లోకములను పఠింపవలయును -

గణేశ స్మరణము

ప్రాతః స్మరామి గణనాథమనాథబంధుం
సిందూరపూర పరిశోభిత గండయుగ్మమ్ ।
ఉద్దండ విఘ్నపరిఖండన చండదండ -
మాఖండలాది సురనాయక బృందవంద్యమ్ ॥

విష్ణు స్మరణము

ప్రాతః స్మరామి భవభీతి మహార్తినాశం
నారాయణం గరుడవాహనమబ్జనాభమ్ ।
గ్రాహాభిభూత వరవారణ ముక్తిహేతుం
చక్రాయుధం తరుణవారిజపత్రనేత్రమ్ ॥

శివ స్మరణము

ప్రాతః స్మరామి భవభీతిహరం సురేశం
గంగాధరంవృషభవాహనమంబికేశమ్ ।
ఖట్వాంగ శూల వరదాభయహస్తమీశం
సంసారరోగహరమౌషధ మద్వితీయమ్ ॥

దేవీ స్మరణము

ప్రాతః స్మరామి శరదిందు కరోజ్జ్వలాభాం
సద్రత్నవన్మకరకుండలహారభూషామ్ ।
దివ్యాయుధోర్జిత సునీల సహస్రహస్తాం
రక్తోత్పలాభచరణాం భవతీం పరేశీమ్ ॥

సూర్య స్మరణము

ప్రాతః స్మరామి ఖలు తత్సవితుర్వరేణ్యం
రూపం హి మండలమృచోఽథ తనుర్యజూంషి ।
సామాని యస్య కిరణాః ప్రభవాదిహేతుం
బ్రహ్మాహరాత్మకమలక్ష్యమచింత్యరూపమ్ ॥

త్రిమూర్తులతోపాటు నవగ్రహ స్మరణము

బ్రహ్మా మురారిస్త్రిపురాంతకారీ
భానుః శశీ భూమిసుతో బుధశ్చ ।
గురుశ్చ శుక్రః శనిరాహుకేతవః
కుర్వంతు సర్వే మమ సుప్రభాతమ్ ॥
(మార్క. స్మృ.పుట. 32)

ఋషి స్మరణము

భృగుర్వసిష్ఠః క్రతురంగిరాశ్చ
మనుః పులస్త్యః పులహాశ్చ గౌతమః ।
రైభ్యో మరీచిశ్చ్యవనశ్చ దక్షః
కుర్వంతు సర్వే మమ సుప్రభాతమ్ ॥
(వామన పురా. 14-33)

సనత్కుమారః సనకః సనందనః
సనాతనోఽప్యాసురిపింగళౌ చ ।
సప్త స్వరాః సప్త రసాతలాని
కుర్వంతు సర్వే మమ సుప్రభాతమ్ ॥

సప్తార్ణవాః సప్త కులాచలాశ్చ
సప్తర్షయో ద్వీపవనానిసప్త ।
భూరాదికృత్వా భువనాని సప్త
కుర్వంతు సర్వే మమ సుప్రభాతమ్ ॥
(వామన పురా. 14-24, 27)

ప్రకృతి స్మరణము

పృథ్వీ సగంధా సరసాస్తథాపః
స్పర్శీ చ వాయుర్జ్వలితం చ తేజః ।
నభః సశబ్దం మహతా సహైవ
కుర్వంతు సర్వే మమ సుప్రభాతమ్ ॥
(వామన పురా. 14-26)

ఇత్థం ప్రభాతే పరమం పవిత్రం
పఠేత్ స్మరేద్వా శృణుయాచ్చ భక్త్యా ।
దుఃస్వప్ననాశస్త్విహ సుప్రభాతం
భవేచ్చ నిత్యం భగవత్ ప్రసాదాత్ ॥
(వామన పురా. 14-28)

పుణ్యశ్లోకుల స్మరణము

1. పుణ్యశ్లోకో నలో రాజా పుణ్యశ్లోకో జనార్దనః ।
పుణ్యశ్లోకా చ వైదేహీ పుణ్యశ్లోకో యుధిష్ఠిరః ॥

2. అశ్వత్థామా బలిర్వ్యాసో హనూమాంశ్చ విభీషణః ।
కృపః పరశురామశ్చ సప్తైతే చిరజీవినః ॥

(పద్మ పురా. 51-6,7)

3. సప్తైతాన్ సంస్మరేన్నిత్యం మార్కండేయమథాష్టమమ్ ।
జీవేద్ వర్షశతం సాగ్రమపమృత్యువివర్జితః ॥

(ఆచారేందు పు.22)

4. కర్కోటకస్య నాగస్య దమయంత్యా నలస్య చ ।
ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్ ॥

(మార్క. స్మృ. పుట-32)

5. ప్రహ్లాద నారద పరాశర పుండరీక
వ్యాసాంబరీష శుకశౌనక భీష్మదాల్భ్యాన్ ।
రుక్మాంగదార్జున వసిష్ఠ విభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమభాగవతాన్ నమామి ॥

6. ధర్మో వివర్ధతి యుధిష్ఠిరకీర్తనేన
పాపం ప్రణశ్యతి వృకోదర కీర్తనేన ।
శత్రుర్వినశ్యతి ధనంజయ కీర్తనేన
మాద్రీసుతౌ కథయతాం న భవంతి రోగాః ॥

సర్వదేవ స్మరణము

7. వారాణస్యాం భైరవో దేవః సంసారభయనాశనః ।
బహుజన్మకృతం పాపం స్మరణేన వినశ్యతి ॥

8. వారాణస్యాం పూర్వభాగే వ్యాసో నారాయణః స్వయమ్ ।
తస్య స్మరణమాత్రేణ అజ్ఞానీ జ్ఞానవాన్ భవేత్ ॥

9. కాశ్యాంతు పశ్చిమేభాగే భీమచండీ మహాసతీ ।
తస్యాః స్మరణమాత్రేణ సర్వదా విజయీ భవేత్ ॥

10. వారాణస్యాముదగ్‌భాగే సుమంతుర్నామ వై ద్విజః ।
తస్య స్మరణమాత్రేణ నిర్ధనో ధనవాన్ భవేత్ ॥

11. వారాణస్యాం యామ్యభాగే కుక్కుటోనామ బ్రాహ్మణః ।
తస్య స్మరణమాత్రేణ నశ్యేద్దుస్వప్నజం భయమ్ ॥

12. ఉమా ఉషా చ వైదేహీ రమా గంగేతి పంచకమ్ ।
ప్రాతరేవ పఠేన్నిత్యం సౌభాగ్యం వర్ధతే సదా ॥

13. సోమనాథో వైద్యనాథో ధన్వంతరిరథాశ్వినౌ ।
పంచైతాన్ యః స్మరేన్నిత్యం వ్యాధిస్తస్య న జాయతే ॥

14. కపిలా కాళియోఽనంతో వాసుకిస్తక్షకస్తథా ।
పంచైతాన్ స్మరతో నిత్యం విషబాధా న జాయతే ॥

15. హరం హరిం హరిశ్చంద్రం హనూమంతం హలాయుధమ్ ।
పంచకం వై స్మరేన్నిత్యం ఘోరసంకటనాశనమ్ ॥

16. ఆదిత్యశ్చ ఉపేంద్రశ్చ చక్రపాణిర్మహేశ్వరః ।
దండపాణిః ప్రతాపీ స్యాత్ క్షుత్తృడ్‌బాధా న బాధ(జాయ)తే ॥

17. వసుర్వరుణసోమౌ చ సరస్వతీ చ సాగరః ।
పంచైతాన్ సంస్మరేద్యస్తు తృషా తస్య న బాధతే ॥

18. సనత్కుమార దేవర్షి శుకభీష్మ ప్లవంగమాః ।
పంచైతాన్ స్మరతో నిత్యం కామస్తస్య న బాధతే ॥

19. రామలక్ష్మణసీతాశ్చ సుగ్రీవో హనుమాన్ కపిః ।
పంచైతాన్ స్మరతో నిత్యం మహాబాధాత్ ప్రముచ్యతే ॥

20. అహల్యా ద్రౌపదీ సీతా తారా మండోదరీ తథా ।
పంచకం నా: (సం) స్మరేన్నిత్యం మహాపాతక నాశనమ్ ॥
21. విశ్వేశం మాధవం ఢుణ్ఢిం దండపాణిం చ భైరవమ్ ।
వందే కాశీం గుహాం గంగాం భవానీం మణికర్ణికామ్ ॥
(పద్మపురాణం)

22. మహర్షిర్ భగవాన్ వ్యాస: కృత్వేమాం సంహితాం పురా ।
శ్లోకైశ్చతుర్భిర్ధర్మాత్మా పుత్రమధ్యాపయచ్ఛుకమ్ ॥
23. మాతాపితృ సహస్రాణి పుత్రదారాశతాని చ ।
సంసారేష్వనుభూతాని యాంతి యాస్యంతి చాపరే ॥
24. హర్షస్థాన సహస్రాణి భయస్థానశతాని చ ।
దివసే దివసే మూఢమావిశంతి న పండితమ్ ॥
25. ఊర్ధ్వబాహుర్విరౌమ్యేష న చ కశ్చిచ్ఛృణోతి మే ।
ధర్మాదర్థశ్చ కామశ్చ స కిమర్థం న సేవ్యతే ॥
26. న జాతు కామాన్న భయాన్నలోభాత్
ధర్మం త్యజేజ్జీవితస్యాపి హేతో: ।
ధర్మో నిత్య: సుఖదు:ఖే త్వనిత్యే
జీవో నిత్యో హేతురస్య త్వనిత్య: ॥
27. ఇమాం భారతసావిత్రీం ప్రాతరుత్థాయ య: పఠేత్ ।
స భారతఫలం ప్రాప్య పరం బ్రహ్మాధిగచ్ఛతి ॥
(ఆచారేందు పుట-22లో వ్యాసవచనం)

28. సౌరాష్ట్రే సోమనాథం చ శ్రీశైలే మల్లికార్జునమ్ ।
ఉజ్జయిన్యాం మహాకాలమోంకార మమలేశ్వరమ్ ॥
పరల్యాం వైద్యనాథం చ డాకిన్యాం భీమశంకరమ్ ।
సేతుబంధే తు రామేశం నాగేశం దారుకావనే ॥

వారాణస్యాం చ విశ్వేశం త్ర్యంబకం గౌతమీతటే ।
హిమాలయే తు కేదారం ఘుశ్మేశం[1] చ శివాలయే ॥

ఏతాని జ్యోతిర్లింగాని సాయం ప్రాతః పఠేన్నరః ।
సప్తజన్మకృతం పాపం స్మరణేన వినశ్యతి ॥

(శివపురాణం-ఆచారభూషణం)

29. కం॥ నీ పాదకమలసేవయు
నీపాదార్చకులతోడి నెయ్యమును, నితాం
తాపార భూతదయయును
తాపసమందార! నాకు దయసేయఁగదే॥

(పోతనభాగవతము - 10-41-1268)

30. సీ॥ స్వామి! నామనమెందు సంచరించిన నీవు
ప్రేమతో నచట గన్పింపుమయ్య,
కరము నా కరములేకార్యముల్ జేసిన
నదియె నీవయి పూజలందుమయ్య,
చిత్తమెద్దానిని చింతించినన్ దయ
నది నీవుగా మారి యలరుమయ్య,
విమల! నా సకలేంద్రియములేవిగ్రహియించు
నవియె నీవయి వాటికందుమయ్య,
గీ॥ అన్నివేళల నంతట ననవరతము
భావమందున సకలము నీవయగుచు,
సేవ యొసగుము కృపతోడ చిద్విలాస!
పరమ కరుణాంతరంగ! శ్రీపాండురంగ!!

(శ్రీపాండురంగశతకము - 5)

॥ ప్రాతఃస్మరణము సమాప్తము ॥



1. ఘృష్ణేశం - పాఠాంతరం.

ప్రజ్ఞా వివర్ధన స్తోత్రము

స్కంద ఉవాచ-

యోగీశ్వరో మహాసేనః కార్తికేయోఽగ్నినందనః ।
స్కందః కుమారః సేనానీ స్వామీ శంకరసంభవః ॥ 1

గాంగేయస్తామ్రచూడశ్చ బ్రహ్మచారీ శిఖిధ్వజః ।
తారకారిరుమాపుత్రః క్రౌంచారిశ్చ షడాననః ॥ 2

శబ్దబ్రహ్మ సముద్రశ్చ సిద్ధసారస్వతో గుహః ।
సనత్కుమారో భగవాన్ భోగమోక్షఫలప్రదః ॥ 3

శరజన్మా గణాధీశపూర్వజో ముక్తిమార్గకృత్ ।
సర్వాగమప్రణేతా చ వాంఛితార్థ ప్రదర్శనః ॥ 4

అష్టావింశతినామాని మదీయానీతి యః పఠేత్ ।
ప్రత్యూషే శ్రద్ధయాయుక్తో మూకోవాచస్పతిర్భవేత్ ॥ 5

మహామంత్ర మయానీతి మమనామానుకీర్తనమ్ ।
మహాప్రజ్ఞామవాప్నోతి నాత్రకార్యావిచారణా ॥ 6

॥ ఇతి శ్రీ రుద్రయామళే ప్రజ్ఞా వివర్ధన స్తోత్రం సంపూర్ణమ్ ॥

ప్రజ్ఞాకరం హయగ్రీవ స్తోత్రమ్

ప్రాచీసంధ్యా కాచి దంతర్నిశాయాః, ప్రజ్ఞాదృష్టేరంజన శ్రీరపూర్వా ।
వక్త్రీవేదాన్ పాతు మే వాజివక్త్రా, వాగీశాఖ్యా వాసుదేవాస్యమూర్తిః ॥ 1

ప్రణతా జ్ఞాన సందోహధ్వాంత ధ్వంసనకర్మఠమ్ ।
నమామి తురగగ్రీవం హరిం సారస్వతప్రదమ్ ॥ 2

శ్లోకద్వయమిదం ప్రాతరష్టావింశతివారకమ్ ।
ప్రయతః పఠతేనిత్యం కృత్స్నా విద్యాప్రసిద్ధ్యతి ॥ 3

॥ ఇతి ప్రజ్ఞాకరం హయగ్రీవస్తోత్రం సంపూర్ణమ్ ॥



శౌచాచార ప్రకరణము

శౌచే యత్నః సదా కార్యః శౌచమూలో ద్విజః స్మృతః ।
శౌచాచారవిహీనస్య సమస్తా నిష్ఫలాః క్రియాః ॥

(దక్షస్మృతి - 5-2 వాధూలస్మృతి. 20)

'ద్విజులైనవారందరకు అనగా - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యుల కెల్లరకు శౌచాచారము[1] ఎంతో ముఖ్యమైనది. కావున వీరందరును శౌచాచారమును ఎల్లప్పుడు తప్పక ప్రయత్నపూర్వకముగా ఆచరింపవలయును. శౌచాచారమును పాటించనియెడల చేసిన సమస్తకర్మలు నిష్ఫలములు అగును'.

శౌచ విధి

గ్రామములయందు లేదా పల్లెటూళ్ళలో నివసించెడువారికి మలమూత్ర విసర్జనకై అక్కడ ఏదేని విశాలమైన ఖాళీస్థలము లభించిన యెడల సూర్యోదయమునకు ముందే తమ గ్రామము నుండి నైర్ృతిదిక్కుగా (దక్షిణ - పడమరదిక్కులు కలిసే కోణము వైపునకు) కొంతదూరము వెళ్ళవలెను.[2] చీకటిగా ఉండుటవలన ఎక్కువదూరము వెళ్ళకూడదు. నగరవాసులు మరియు బయట ఖాళీస్థలములేని గ్రామవాసులు కూడా తమ గృహమునందుగల శౌచాలయము (మరుగుదొడ్డి)లో మలమూత్రములను విసర్జింపవలెను. మట్టి లేదా సబ్బు మరియు నీటిపాత్ర వెంట ఉండవలెను. వీటిని శుభ్రమైన ప్రదేశమునందు ఉంచవలెను. నీటిపాత్రను చేతితో పట్టుకొనియుండుట పనికిరాదు - నిషిద్ధము. శిరస్సును, శరీరమును వస్త్రముతో కప్పుకొనవలెను. యజ్ఞోపవీతమును కుడిచెవికి తగిలించుకొనవలెను. లేదా జందెమును కుడిచేతి నుండి తీసివేసి (కంఠమాలగా

---

1. శౌచాచారము అనగా - శౌచ + ఆచారము - శౌచము అనగా శుచిగా లేక శుభ్రముగా ఉండుట. ఆచారము అనగా నడత, సంప్రదాయము అని అర్థము. శుచిగా లేక శుభ్రముగా ఉండునట్టి నడత లేదా ప్రవర్తనమునే శౌచాచారము అని అందురు.
2. నైర్ృత్యామిషువిక్షేపమతీత్యాభ్యధికం భువః । (పరాశరం)

చేసికొని) ముందుగా కుడిచెవికి చుట్టుకొనవలెను. పిమ్మట దానిని నెత్తిపై నుండి తీసి ఎడమచెవికి కూడా చుట్టవలెను.[1] శౌచమునకై కూర్చుండునప్పుడు ఉదయం, సాయంత్రం మరియు దినమునందు ఉత్తరదిక్కునకు ముఖమును ఉంచవలెను. రాత్రికి దక్షిణ దిక్కునకు ముఖము నుంచవలయును.[2] యజ్ఞమునకు పనికిరాని తృణమును (గడ్డిని) నేలపై పరువవలెను. అనంతరము మౌనముగా శౌచక్రియను చేయవలెను. ఇట్టి సమయమునందు శ్వాసక్రియ వేగముగా, గట్టిగా ఉండకూడదు. అట్లే ఉమ్మివేయుట కూడ పనికిరాదు.[3]

శౌచక్రియానంతరము ముందుగా మట్టితో మరియు నీటితో లింగమును ఒకమారు శుభ్రపరుచవలెను.[4] తర్వాత మలద్వారమును మూడుమార్లు మట్టితో, నీటితో కడుగవలెను. పిమ్మట ఎడమచేతిని పది పర్యాయములు శుభ్రపరచు కొనవలెను. అనంతరము రెండు చేతులను ఏడుమార్లు మట్టితో, నీటితో శుభ్రముగా కడుగవలెను.[5] మట్టిని తీసికొని ప్రతిసారి పచ్చి ఉసిరికాయ పరిమాణముతో గ్రహింపవలెను.[6] తర్వాత ఎడమచేతిని ఒకమారు మట్టితో కడుగవలెను. అటుమీదట ఎడమచేతితో దేనిని ముట్టకూడదు. దీనికంటె

---

1. జందెమును ఇట్లు చేయుటవలన శిరము వస్త్రముతో కప్పుకొనెడు పని పూర్తియగును- 'శిరోవేష్టనస్య తు తదా తేనైవ సిద్ధేః ।' *(ఆచారభూషణం. పుట.14)*
2. దివాసంధ్యాసు కర్ణస్థ బ్రహ్మసూత్ర ఉదఙ్ముఖః ।
   కుర్యాన్ మూత్రపురీషే తు రాత్రౌ చ దక్షిణాముఖః ॥
   (యాజ్ఞ 1-16, వాధూలస్మృతి.8)
3. అంతర్ధాయ తృణైర్భూమిం శిరః ప్రావృత్య వాససా ।
   వాచం నియమ్య యత్నేన ష్ఠీవనోచ్ఛ్వాస వర్జితః ॥ *(దే.భాగ.11-2-9)*
4. లింగశౌచం పురా కృత్వా గుదశౌచం తతః పరమ్ ।
   (ఆశ్వలాయన, ఆచారేందు - పుట.24)
5. ఏకా లింగే గుదే తిస్రస్తథా వామకరే దశ ।
   ఉభయోః సప్తదాతవ్యా మృదః శుద్ధిమభీప్సతా ॥ *(మనుస్మృతి 5-136)*
6. ఆర్ద్రామలకమాత్రాస్తు గ్రాసా ఇందువ్రతే స్మృతాః ।
   తథైవాహుతయః సర్వాః శౌచే దేయాశ్చ మృత్తికాః ॥ *(వాధూలస్మృతి.18)*

ముందుగా అవసరమగుచో ఎడమచేతితో నాభికి క్రిందుగాగల అవయువములను ముట్టుకొనవచ్చును. కాని ఎడమచేతిని శుభ్రపరచిన పిమ్మట కూడదని చెప్పబడినది. నాభికి పైనగల స్థానములను ఎప్పుడైననుకుడిచేతనే స్పృశింపవలయును.[1] నీటిపాత్రనుగాని, వస్త్రమునుగాని కుడిచేతనే తాకవలెను. మొట్టమొదటనే కొంతదూరంగా శుభ్రపరచుకొనుటకై మట్టిని మూడుభాగములుగా చేసి నియమితమైన స్థానమునందు ఉంచవలెను. మట్టియొక్క ఈ మూడు భాగములను చేతులను శుభ్రపరచుటకు, నోటిని పుక్కిలించి శుభ్రపరచుకొనుటకు వాడుకొనవలెను. పడమరదిక్కునకు కూర్చొని మట్టిలోని మొదటిభాగమును గ్రహించి ఎడమచేతిని పదిమార్లు, రెండవభాగముతో రెండు చేతులను మణికట్టువరకు ఏడుమార్లు కడుగవలెను. జలపాత్రను మూడుపర్యాయములను కడుగవలెను. చివరి మూడవభాగముతో మొదట కుడికాలును, తరువాత ఎడమకాలును మూడేసిమార్లుగా[2] మట్టిని, నీటిని తీసికొని చీలమండలవరకు కడుగవలెను. అటు తర్వాత ఎడమవైపునకు[3] పంద్రెండు[4] (12) పర్యాయములు

1. ధర్మవిద్ దక్షిణం హస్తమధః శౌచే న యోజయేత్ ।
తథా చ వామహస్తేన నాభేరూర్ధ్వం న శోధయేత్ ॥
(ఆచారభూషణం పుట-18లో దేవలుని వచనం)

2. తిసృభిశ్చాతలాత్ పాదౌ శోధ్యౌ గుల్ఫాత్ తథైవ చ ।
హస్తౌ త్వామణిబంధాచ్చ లేపగంధాపకర్షణే ॥ (మరీచి)

3. పురతః సర్వదేవాశ్చ దక్షిణే పితరస్తథా ।
ఋషయః పృష్ఠతః సర్వే వామే గండూషమాచరేత్ ॥ *(ఆచారరత్నము.పు.15)*
(మనకు ఎదురుగా సకలదేవతలు ఉండెదరు. దక్షిణమున పితృదేవతలు ఉందురు. వెనకవైపున సమస్త ఋషులు ఉండెదరు. కావున ఎప్పుడైనా సరే ఎడమవైపునకే పుక్కిలించి ఉమ్మివేయవలెను.)

4. కుర్యాద్ ద్వాదశ గండూషాన్ పురీషోత్సర్జనే ద్విజః ।
మూత్రే చత్వార ఏవ స్యుర్భోజనాంతే తు షోడశ ॥
(ఆశ్వలాయనం-ఆచారేందు.పు.24)
(ద్విజులెల్లరును మలమును విసర్జించిన పిమ్మట పంద్రెండుమార్లు పుక్కిలించవలెను. మూత్రమును విసర్జించిన మీదట నాలుగుమార్లు, భోజనమైనమీదట పదునారుసార్లు పుక్కిలించవలెను.)

పుక్కిలించవలెను. ఏలనన మనకు ఎదురుగా సకలదేవతలు ఉండెదరు. దక్షిణదిక్కుగా పితృదేవతలు ఉందురు. వెనకవైపున సమస్తఋషులు ఉండెదరు. కావున ఎప్పుడైననూ ఎడమవైపునకే పుక్కిలించి ఉమ్మివేయవలెను. మిగిలిన మట్టిని నీటితో కడిగి శుభ్రపరచవలెను. నీటిపాత్రను మట్టిని, నీటిని ఉపయోగించి శుభ్రపరచిన పిదప విష్ణువును స్మరింపవలెను. తదుపరి జుట్టు ముడివేసి యజ్ఞోపవీతమును తిరిగి 'ఉపవీతము'గా[1] చేసికొనవలెను. అనగా - జందెమును ఎడమభుజముపైన ఉంచి, కుడిచేతి క్రిందుగా (ఎప్పటివలె) మార్చుకొనవలెను. అటుమీదట రెండు పర్యాయములు ఆచమనము చేయవలెను.

మూత్ర - శౌచవిధి

లఘుశంక నివృత్తి అనగా మూత్రమును విసర్జించినప్పుడు చేయవలసిన శౌచవిధి (శుద్ధికార్యక్రమము) కొంత వేరుగా ఉండును. లఘుశంక నివృత్తి అనంతరము శుద్ధిని గూర్చి చెప్పబడిన విధిని ఆచరించని యెడల ప్రాయశ్చిత్తము చేసికొనవలసియుండును.[2] కావున దీనిని ఉపేక్షింపకూడదు.

శౌచవిధానము : మూత్రమును విసర్జించిన పిమ్మట ఒకమారు లింగమును, మూడుమార్లు ఎడమచేతిని తర్వాత రెండుమార్లు రెండు చేతులను మట్టితో రుద్ది నీటితో కడుగవలయును.[3] ఒక్కొక్క పర్యాయము చొప్పున రెండుకాళ్ళను చీలమండల వరకు మట్టిని రుద్ది జలముతో శుభ్రపరుచవలెను. తదనంతరము

---

1. దక్షిణం బాహుముత్ప్రుజ్య వామస్కంధే నివేశితమ్ ।
   యజ్ఞోపవీతమిత్యుక్తం దేవకార్యేషు శస్యతే ॥
2. మూత్రోత్సర్గం ద్విజః కృత్వా న కుర్యాచ్ఛౌచమాత్మనః ।
   మోహాద్ భుంక్తే త్రిరాత్రేణ జలం పీత్వా విశుద్ధ్యతి ॥ *(అంగిరాస్మృతి)*
3. ఏకాలింగే తు సవ్యే త్రిరుభయోర్ మృద్ద్వయం స్మృతమ్ ।
   మూత్రశౌచం సమాఖ్యాతం మైథునే ద్విగుణం స్మృతమ్ ॥
   (దక్షస్మృతి - 5-5)

చేతిని చక్కగా కడిగి నాలుగుమార్లు పుక్కిలించవలెను. తర్వాత ఆచమనము చేయవలెను. మట్టిని పూర్తిగా తొలగించి, స్థలమును శుద్ధిపరుచవలెను. తొందరగా ఉన్నప్పుడు లేదా ప్రయాణాదులయందు జలముతో లింగమును ప్రక్షాళనము చేయుటవలన చేతులను, కాళ్ళను కడుగుకొనుటవలన, పుక్కిలించుట వలన సామాన్యశుద్ధి కాగలదు. కనుక శుద్ధికొరకై ఇంతమాత్రము తప్పనిసరిగా చేయవలెను.

పరిస్థితి భేదముతో శౌచభేదములు

పరిస్థితులమార్పిడి వలన శౌచము లేదా శుద్ధియొక్క ప్రక్రియ మారిపోవును. స్త్రీలకొరకు, శూద్రులకు మరియు రాత్రులయందు ఇతరులకొరకు కూడా ఈవిధానము సగము లేదా అర్ధభాగము తగ్గిపోవును. యాత్రప్రయాణము చేయునప్పుడు చతుర్థాంశము ఆచరించిన సరిపోవును. వ్యాధిగ్రస్తులకు ఈ ప్రక్రియ వారి శక్తిపై ఆధారపడియుండును. అయితే ఇంతకుపూర్వము పేర్కొనబడిన విధానము అంతయును ఆరోగ్యవంతులైన గృహస్థులకొరకే అని గమనింపవలెను. అయితే బ్రహ్మచారులు రెండురెట్లుగా, వానప్రస్థులు మూడురెట్లుగా, సన్న్యాసులు నాలుగు రెట్లుగా శౌచవిధిని ఆచరించుట విహితము[1].

అభ్యంతర శౌచము[2]

మట్టి మరియు జలముతో చేయబడు ఈ శౌచక్రియ బాహ్యమైనది. ఆక్షేపణ లేకుండా దీనిని తప్పనిసరిగా ఆచరింపవలసినదే. కాని, అభ్యంతర శుచిత్వము

1. స్త్రీ శూద్రయోరర్ధమానం శౌచం ప్రోక్తం మనీషిభిః ।
దివా శౌచస్య నిశ్యర్ధం పథి పాదో విధీయతే ॥
ఆర్తః కుర్యాద్ యథాశక్తి శక్తః కుర్యాద్ యథోదితమ్ ॥
(ఆచారభూషణము - ఆదిత్యపురాణము, దక్షస్మృతి 5-11 నుండి 13)

2. శౌచం తు ద్వివిధం ప్రోక్తం బాహ్యమాభ్యంతరం తథా ।
మృజ్జలాభ్యాం స్మృతం బాహ్యం భావశుద్ధిస్తథాంతరమ్ ॥ *(వాధూలస్మృతి-19)*

లేకుండా బాహ్యశుచి స్థిరపడదు. మనోభావమును శుద్ధముగా నుంచుటయే అభ్యంతర శౌచమనబడును. ఈర్ష్య, ద్వేషము, క్రోధము, లోభము, మోహము, అసహ్యము మొదలగు భావములు ఎవరిపట్లనూ కలుగకుండుటయే అభ్యంతర శౌచము అగును. ఒక పర్వతమంతటి మట్టిని మరియు గంగానదిలోని సమస్త జలమును ఉపయోగించి ఒక వ్యక్తి తన జీవితకాల పర్యంతము బాహ్యశుద్ధి కార్యక్రమమును నిర్వహించె ననుకొందము. ఐతే ఇదే వ్యక్తి ఒకవేళ 'ఆంతరిక శౌచము'ను అనగా భావశుద్ధి లేనట్టి అంతరంగమును కలిగియుండినచో, అతడు పవిత్రుడు - శుద్ధికాలేడు అని శ్రీవ్యాఘ్రపాదుల వారి కథనము[1]. అంతేగాక, **భావ సంశుద్ధి రిత్యేతత్ తపోమానసముచ్యతే ॥** *(గీత.17/13)* భావసంశుద్ధి అనగా అంతఃకరణశుద్ధిని కలిగియుండుటయే మానసిక తపస్సు అని భగవద్గీతలో స్వయంగా భగవానుడే చెప్పియున్నాడు.

కావున ఆభ్యంతర శౌచము అత్యంతావశ్యకమైనది. భగవంతుడు అందరిలో ఉన్నాడు. అందువలన ఎవరిపట్లనూ క్రోధము, ద్వేషాదులు ఎందుకు? అందరిలో భగవంతుని దర్శిస్తూ, పరిస్థితులనన్నింటినీ భగవానుని పరంగా భావిస్తూ, అందరితో మైత్రీభావమును కలిగియుండవలెను.[2] దీనితోబాటుగా ప్రతిక్షణము భగవంతుని స్మరణ చేయుచు, ఆయన అనుజ్ఞగా తలంచి శాస్త్రవిహితములైన సమస్త కార్యములను చక్కగా చేయుచుండవలెను.



1. గంగాతోయేన కృత్స్నేన మృద్భారైశ్చ నగోపమైః ।
ఆమృత్యోశ్చాచరన్ శౌచం భావదుష్టో న శుధ్యతి ॥
(ఆచారేందులో వ్యాఘ్రపాదవచనం - దక్షస్మృతి 5-2-10 యందు కూడ ఇదే భావము కలదు.)

2. అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ ॥ *(గీత.12/13)*

దంతధావన విధి

ముఖశుద్ధి లేకుండా పూజా-పారాయణములు, మంత్ర-జపాదులు నిష్ఫలములగును. కావున ప్రతిదినము ముఖశుద్ధ్యర్థమై దంతధావనము తప్పక చేయవలయును.(1) ఎల్లప్పుడు తూర్పుదిక్కునకు, ఉత్తరదిక్కునకు మరియు ఈశాన్యకోణము వైపునకు ముఖము చేసి కూర్చుండి దంతధావనము చేయవలయును. తద్వారా మంచి ఆరోగ్యము, సౌఖ్యము చేకూరునని చెప్పబడినది.(2) ఐతే దక్షిణ, పశ్చిమములవైపు దంతధావనము చేయకూడదు.(3) బ్రాహ్మణునకు పలుగఱ్ఱ(4) ప్రమాణము పండ్రెండు అంగుళములు ఉండవలెను. క్షత్రియులకు తొమ్మిది అంగుళములు, వైశ్యులకు ఆరు అంగుళములు, శూద్రులు మరియు స్త్రీలకు నాలుగు అంగుళముల ప్రమాణములుగా పలుగఱ్ఱలు ఉండవలెను.(5) పండ్లు దోముకొను పుల్ల దాదాపు కనిష్ఠిక - చిటికెన వ్రేలు ఉన్నంత దొడ్డుగా ఉండవలెను.

---

1. ముఖే పర్యుషితే నిత్యం భవత్యప్రయతో నరః ।
దంతధావనముద్దిష్టం జిహ్వోల్లేఖనికా తథా ॥
అతో ముఖవిశుద్ధ్యర్థం గృహ్ణీయాద్ దంతధావనమ్ ।
ఆచాంతోఽప్య శుచిర్నిత్య మకృత్వా దంతధావనమ్ ॥ *(ఆ.సూత్రా.)*

2. (క) ప్రాఙ్ముఖోదఙ్ముఖోవాపి । *(వృద్ధహారీత స్మృతి 4-24; బృహత్సంహిత 85-8)*
(ఖ) ఈశానాభిముఖః కుర్యాద్ వాగ్యతో దంతధావనమ్ । *(జాతుకర్ణ్య.)*
(గ) ప్రాఙ్ముఖస్య ధృతిః సౌఖ్యం శరీరారోగ్యమేవ చ । *(గర్గ)*

3. పశ్చిమే దక్షిణే చైవ న కుర్యాద్దంత ధావనమ్ । *(పద్మపురాణం-సృష్టి-51-125)*

4. పలుగఱ్ఱ అనగా పండ్లు కడుగుకొను పుల్ల

5. ద్వాదశాంగులికం విప్రే కాష్ఠమాహుర్మనీషిణః ।
క్షత్రవిట్ శూద్రజాతీనాం నవషట్ చతురంగుళమ్ ॥ (ఆచారభూషణం)

ఒకవైపుగల చివరను మెత్తగా నలగగొట్టి కుంచె (కుచ్చు-బ్రష్) వలె తయారు చేయవలెను.[1] దంతధావనము చేయునప్పుడు చేతులు మోకాళ్ళలోపలికి ఉండవలెను.[2] పలుగట్టి (బ్రష్)ను నీటితో కడిగి దిగువన పేర్కొనబడిన మంత్రమును ఉచ్చరింపుచు అభిమంత్రించవలెను-

శ్లో॥ ఆయుర్బలం యశో వర్చః ప్రజాః పశువసూని చ ।
బ్రహ్మప్రజ్ఞాం చ మేధాం చ త్వం నో దేహి వనస్పతే ॥

(కాత్యాయనస్మృతి 10-4; గర్గసంహిత, విజ్ఞానఖండము-అ.7)

తదనంతరము మౌనము వహించి[3] చిగుళ్ళకు[4] తగులకుండా మరియు బాధ కలుగకుండా పలుగట్టి (బ్రష్)తో దంతములను శుభ్రపరచవలెను. దంతములు చక్కగా శుభ్రమైన పిమ్మట పండ్లు దోముకొను పుల్లను మరల కడిగి త్రుంచివైచి[5] నైఋతివైపున[6] మంచి ప్రదేశమునందు పారవేయవలెను. తదుపరి నాలుకను శుభ్రపరచు పుల్లతో జిహ్వను శుభ్రపరచి పంద్రెండు పర్యాయములు పుక్కిలించవలెను.

---

1. (క) కనిష్ఠికాంగుళివత్ స్థూలం పూర్వార్ధ కృత కూర్చకమ్ । *(విష్ణు.)*

(ఖ) దంతములు చాల చిన్నగా ఉన్నవారు సన్నని పలుగట్టి (బ్రష్)ను వాడవలెను. పెద్ద పెద్ద దంతములను కలిగియున్నవారు దొడ్డ పలుగట్టిను వాడవలెను. మధ్యమంగా దంతములను కలిగియున్నవారు మధ్యమంగా (మీడియం) ఉండే పలుగట్టిను వాడవలెను.

సుసూక్ష్మం సూక్ష్మ దంతస్య సమదంతస్య మధ్యమమ్ ।
స్థూలం విషమదంతస్య త్రివిధం దంతధావనమ్ ॥ *(ఆచారభూషణమ్)*

2. కృత్వా జాన్వంతరా తతః । *(ఆచార భూ.)*

(క) దక్షిణం బాహుముద్ధృత్య హ్యంతర్జానూపవేశ్య చ । *(గౌతమః)*

3,4. వాగ్యతో విమృజేద్ దంతాన్ మాంసం నైవ తు పీడయేత్ ॥ *(ఆశ్వలాయన)*

5. ప్రక్షాళ్య భంక్త్వా శుచౌ దేశే త్యక్త్వా తదాచామేత్ ॥

(ఆచారరత్నము-అంగిరవచనం)

6. రాక్షస్యాముత్సృజేత్ కాష్ఠమ్ । *(ఆశ్వలాయన)*

పనికివచ్చెడు పండ్లపుల్లలు : చంద్ర, కానుగ, కదంబ (కడిమి) మర్రి, చింత, వెదురు, మామిడి, వేప, ఉత్తరేణి, మారేడు, జిల్లేడు, మేడి, రేగు, తుమికి మొదలగు మొక్కలు, చెట్లయొక్క పుల్లలు దంతధావనమునకు ఉత్తమములని చెప్పబడినది.(1) పాలు గారునవి, ముండ్లను గలిగిన వృక్షములు, పండ్ల పుల్లలకొరకు పవిత్రములని పేర్కొనబడినవి.(2) ఇట్టి దంతకాష్ఠములు చక్కగా ఉండవలెను. ఆర్ద్రత (పచ్చిదనము)ను కలిగి, ఛిద్రహీనములు (రంధ్రములు) లేని పుల్లలను ఉపయోగించవలెను. ఎండిపోయినవి, పురుగుపట్టినవి, వంకర, టింకరగా ఉండునవి, పై బెరడు లేనివి అగు పండ్లపుల్లలను ఎప్పుడూ ఉపయోగించకూడదు. మోదుగచెట్టు పుల్లను ఎప్పుడు కూడా వాడకూడదు.(3)

పనికిరాని పండ్లపుల్లలు : మోదుగ, మునగ, ప్రత్తి, దర్భ, గడ్డి, కుంకుడు మొదలగు వృక్షముల కాష్ఠములు దంతధావనమునకు పనికిరావు.(4)

---

1. ఖదిరశ్చ కరంజశ్చ కదంబశ్చ వటస్తథా ।
తింత్రిణీ వేణుపృష్ఠం చ ఆమ్రనింబౌ తథైవ చ ॥
అపామార్గశ్చ బిల్వశ్చ అర్కశ్చోదుంబరస్తథా ।
బదరీ తిందుకాస్త్వేతే ప్రశస్తా దంతధావనే ॥ *(ఆచారేందు)*

2. సర్వే కంటకినః పుణ్యాః క్షీరిణశ్చ యశస్వినః । *(లఘుహారీతస్మృతి 4-9)*

3. న పాటితం సమశ్నీయాత్ దంతకాష్ఠం న సవ్రణమ్ ।
న చోర్ధ్వశుష్కం వక్రం వా నైవ చ త్వక్ వివర్జితమ్ ॥
పాలాశం దంతధావనం నాద్యాత్ ।
(విష్ణుస్మృతి) (స్కందపురాణం, బ్రహ్మ, ధర్మాం 5-59)

4. కుశం కాసం పలాశం చ శింశపం యస్తుభక్షయేత్ ।
తావద్భవతి చాండాలో యావద్ గంగాం నపశ్యతి ॥
(ఆచారమయూఖం (పు-29)

న భక్షయేచ్చ పాలాశం కార్పాసం శాకమేవ వా ।
దక్షిణాభిముఖో వాద్యాన్నీలం ధవకదంబకమ్ ॥ *(ఉశనా)*

నిషిద్ధకాలము : ప్రతిపద, షష్ఠి, అష్టమి, నవమి, చతుర్దశి, అమావాస్య, పూర్ణిమా తిథులయందు, రవి సంక్రమణములయందు, జన్మదినము, వివాహము, ఉపవాసదినము, శ్రాద్ధదినములయందు, గ్రహణ కాలమునందు, సూర్యాస్తమయ సమయమునందు దంతధావనము పనికిరాదు. రజస్వలా మరియు ప్రసూతి కాలమునందు కూడా దంతధావనము నిషేధింపబడినది. కావున పైన పేర్కొనబడిన సమయములయందు పండ్లపుల్లను ఉపయోగించకూడదు.[1]

నిషిద్ధకాలమునందు దంతధావన విధానము: ఏయే సమయముల యందు దంతధావనము నిషేధింపబడినదో, ఆయా కాలములయందు పనికివచ్చెడు వృక్షములయొక్క ఆకులతో లేదా మంచి దంతచూర్ణము (దంతమంజన్)తో దంతములను శుభ్రపరచుకొనవలెను. లేదా పదునారు లేక పండ్రెండు పర్యాయములు నీటితో బాగుగా పుక్కిలించి దంతములను కడుగుకొనవలెను.[2] అనామికా (ఉంగరపువ్రేలు) మరియు అంగుష్ఠము

1. ప్రతిపద్దర్శ షష్ఠీషు చతుర్దశ్యష్టమీషు చ ।
నవమ్యాం భానువారే చ దంతకాష్ఠం వివర్జయేత్ ॥
(క) చతుర్దశ్యష్టమీ దర్శః పూర్ణిమా సంక్రమో రవేః ।
ఏషు స్త్రీ తైలమాంసాని దంతకాష్ఠం చ వర్జయేత్ ॥
శ్రాద్ధే జన్మదినే చైవ వివాహేஉజీర్ణదోషతః ।
వ్రతే చైవోపవాసే చ వర్జయేద్ దంతధావనమ్ ॥ *(ఆచారభూషణమ్)*
(గ) రజస్వలా సూతికా చ వర్జయేద్ దంతధావనమ్ ।
(స్కందపురాణం-ప్రభాసఖండం)

2. వర్జితే దివసే చైవ గండూషాం శ్చైవ షోడశ ।
తతః పత్రైః సుగంధైర్వా ముఖశుద్ధిం చ కారయేత్ ॥
(స్కంధపురాణం.ప్ర.ఖ.17-21)

2.1 కుర్యాద్ ద్వాదశగండూషా నముక్తే దంతధావనే ॥
(స్కందపురాణం వైష్ణవ.కార్తిక 5/15)

గమనిక : తతః పత్రైః సుగంధైః అను మాటలోగల 'సుగంధైః' అను శబ్దమునకు ఆచార భూషణకారుడు రెండువిధములుగా వివరించియున్నారు (1) సువాసనగల పత్రములు - 'పత్రపరత్వే దామనకాది పత్రాణి' దమనమువంటి పరిమళము గలిగిన పత్రములతో దంతధావనము చేయవలెను. (2) రెండవ అర్థము సుగంధచూర్ణము అని చెప్పి వైద్యశాస్త్రమునందు ప్రసిద్ధంగా చెప్పబడిన 'దంతచూర్ణము' వాడుకొనవలెనని చెప్పబడినది - వైద్యశాస్త్ర ప్రసిద్ధమేవ తత్ దంతచూర్ణం గృహీత్వా ॥

(బొటనవ్రేలు)తో దంతచూర్ణమును ఉపయోగించుట ఉత్తమము. మిగిలిన రెండువ్రేళ్ళు - నడిమి మరియు చిటికెన వ్రేళ్ళతో కూడా దంతచూర్ణమును ఉపయోగించి పండ్లను కడుగుకొనవచ్చును. కాని తర్జనీ అనగా చూపుడువ్రేలుతో దంతములను కడుగుట ఎప్పుడునూ పనికిరాదు అని గమనింపవలెను.[1] పనికిరాని పండ్లపుల్లలతో దంతధావనము నిషేధింపబడినది. కాని, నాలుకను శుభ్రపరచుటకు, వాడుకొనవచ్చును. కావున నిషిద్ధ దినములయందు కూడా నాలుకను గీరి శుభ్రము చేయవలయును.[2] దంతధావనము చేయునప్పుడు ఏదో ఒక కారణముగా జుట్టుముడి ఊడిపోయిన యెడల గాయత్రీ మంత్రముతో తిరిగి జుట్టుముడి వేయవలెను.[3]

దంతచూర్ణము : కొన్ని సందర్భములయందు, కొన్ని ప్రత్యేక దివస, తిథ్యాదులయందు పలుగట్టితో (దంతకాష్ఠముతో) దంతధావనము కూడదని శాస్త్రములయందు నిషేధింపబడినట్లుగా పైన పేర్కొనబడిన వాక్యముల ద్వారా స్పష్టమగుచున్నది. ఇట్టి నిషేధకాలమునందు 'దంతచూర్ణము'ను వాడుటద్వారా దంతములను తప్పకుండా శుభ్రపరచుకొనవలెనని కూడా శాస్త్రములు నిర్దేశించినవి. దంతములకు మరియు శరీర ఆరోగ్యమునకు విడదీయరాని, గట్టి సంబంధము ఉన్నది. అందుకొరకే ఇట్టి విధి-నిషేధములను శాస్త్రములు పేర్కొనుచున్నవని గమనింపవలెను. ప్రతివ్యక్తి తన దంతములను, జిహ్వాను, నోటిని జీవితాంతము స్వచ్ఛముగా, శుభ్రముగా మరియు ఆరోగ్యవంతముగా కాపాడుకొనవలయును. కనుకనే ప్రతినిత్యము ప్రాతఃకాలమునందు మరియు పడుకొనబోయే ముందు రెండుమార్లు తప్పనిసరిగా దంతధావనము చేయవలెనని వైద్యాది అనేక శాస్త్ర గ్రంథములు నొక్కివక్కాణించినవి. ఇంతేగాక, ఆహారమును భుజించిన ప్రతిసారి

1. అనామాంగుష్ఠావుత్తమౌ । మధ్యమాయాః కనిష్ఠికాయాశ్చ విహిత ప్రతిషిద్ధత్వాద్ వికల్పః । తర్జనీ తు సర్వమతే నింద్యా ॥ (ఆచారేందు పు.34)
2. జిహ్వోల్లేఖః సదైవ తు । *(ఆచారేందు పు.34)*
3. స్మృత్వోంకారం చ గాయత్రీం నిబధ్నీయాచ్ఛిఖాం తతః ।
(ఆచారేందు - శౌనకః)

తప్పకుండా పండ్రెండు లేదా పదునారు పర్యాయములు నీటితో బాగుగా పుక్కిలించి ఉమ్మివేయవలెననియు, దంతములను చక్కగా పలుగర్రతో శుభ్రపరచు కొనవలయుననియు పలువిధములైన ఆరోగ్యశాస్త్రములయందు పేర్కొనబడినది.

క్షౌర కర్మ

క్షౌరకర్మను గురించి శాస్త్రము ఒక క్రమపద్ధతిని నిర్దిష్టపరచినది. గడ్డమును ముందుగా కుడిప్రక్కనుండి ప్రారంభించి పూర్తిచేయవలెను. పిమ్మట మీసములను కత్తిరించిన పిదప కక్షము (చంక)ల యందుగల వెంట్రుకలను తీసివైచిన పిదప తలవెంట్రుకలను కత్తిరించవలయును. తదనంతరము అవసరమునుబట్టి ఇతర వెంట్రుకలను కత్తిరించవలయును. చివరగా గోళ్ళను కత్తిరించుకొనవలెననెడు విధానము చెప్పబడినది.[1]

ఏకాదశీ, చతుర్దశీ, అమావాస్య, పూర్ణిమా, సంక్రాంతి, వ్యతిపాతము, విష్టి (భద్రా) ఇత్యాదులయందు, మరియు వ్రతదినములయందు, శ్రాద్ధదినముల యందు, మంగళ, శనివారములయందు క్షౌరకర్మ పనికిరాదు.

ఆదివారము క్షౌరము చేయించుకొనుటవలన ఒకమాసము ఆయువును, శనివారము క్షురకర్మ చేయించుకొనుటచేత ఏడుమాసముల ఆయువును, భౌమవాసరము (మంగళవారము) వలన ఎనిమిది మాసముల ఆయువును, ఆయా దినములకు చెందిన అభిమాన దేవతలు క్షీణింపచేయుదురు. ఇదేవిధముగా బుధవారము క్షౌరము చేయించుకొనుటచే ఐదు మాసముల ఆయుర్దాయమును, సోమవారము వలన ఏడుమాసముల ఆయువును, గురువారమువలన పదిమాసముల ఆయుష్యమును, శుక్రవారమువలన పదునొకండు నెలల ఆయువును, ఆయా దినములయొక్క అభిమానదేవతలు వృద్ధి చేయుదురు.

---

1. (క) శ్మశ్రూణ్యగ్రే వాపయతేఽథోపకక్షావథ కేశానథ లోమాన్యథ నఖాని ।
(గృహ్యసూత్రం)

(ఖ) అథైతన్మమర్వప్రే మిథునమపశ్యత్ । స శ్మశ్రూణ్యగ్రేఽవపత్ ।
అథోపకక్షౌ అథకేశాన్ । (తైత్తిరీయ బ్రాహ్మణమ్)

పుత్రేచ్ఛగల గృహస్థులు మరియు ఒకే ఒక పుత్రుడు గలవారలు సోమవారమునాడు క్షౌరము చేయించుకొనగూడదు. అట్లే విద్యను, లక్ష్మిని కోరుకొనెడువారలు గురువారమునాడు క్షురకర్మ చేయించుకొనుట పనికిరాదు. అని ఈవిధముగా క్షౌరకర్మను గూర్చి గర్గాదిమహర్షులు వచించియున్నారు.(1)

తైలాభ్యంగ విధి

స్నానము చేయుటకు ముందు మొత్తము శరీరమునకు తైలమును పట్టించుటనే తైలాభ్యంగము అందురు. ఆరోగ్యరీత్యా తైలాభ్యంగము శరీరమునకు ఎంతో మేలు చేకూర్చునని ఆరోగ్యశాస్త్రములు చెప్పుచున్నవి.

ప్రతిపద, షష్ఠి, అష్టమి, ఏకాదశి, చతుర్దశి, పూర్ణిమ, అమావాస్య మొదలగు తిథులయందు, రవి సంక్రమణలయందు, వ్రత, శ్రాద్ధ దినములయందు శరీరమునకు తైలమును పట్టించకూడదు.(2)

ఆదివారము, మంగళవారము, గురువారము, శుక్రవారములయందు కూడా తైలాభ్యంగము పనికిరాదు.(3)

---

1. భానుర్మాసం క్షపయతి తథా సప్త మార్తండసూనుర్
భౌమశ్చాష్టౌ వితరతి శుభాన్ బోధనః పంచమాసాన్ ।
సప్తైర్వేందుర్దశ సురగురుః శుక్ర ఏకాదశేతి
ప్రాహుర్గర్గ ప్రభృతి మునయః క్షౌరకార్యేషు మాసమ్ ॥
(వారాహీసంహిత)

2. (క) నందాసు నాభ్యంగముపాచరేత్ । (వామనపురాణం 14-48)
(ఖ) షష్ఠీచతుర్దశ్యష్టమ్యాభ్యంగం వర్జయేత్తథా ॥ *(అగ్నిపురాణం 155-31)*
(గ) చతుర్దశ్యష్టమీ చైవ తథామా చాథ పూర్ణిమా । పర్వాణ్యేతాని రాజేంద్ర రవి సంక్రాంతి రేవచ ॥ తైల స్త్రీ మాంససంభోగీ సర్వేష్వేతేషు వైపుమాన్ । విణ్మూత్రభోజనం నామ ప్రయాతి నరకం మృతః ॥
(విష్ణుపురాణం 3-11-118, 119)

3. (క) తైలాభ్యంగం న కుర్వీత వాసరే రవిభౌమయోః ॥
(పద్మపురాణం సృష్టి- 51-18)
(ఖ) నాభ్యంగమర్కే న చ భూమిపుత్రే ॥ *(వామనపురాణం 14-49)*

ఆదివారమునాడు శరీరమునకు నూనె పెట్టుకొనుటవలన తాపము (క్లేశము) కలుగును. సోమవారమునాడు శోభ (కాంతి) పెరుగును. మంగళవారము వలన ఆయువు క్షీణించును. బుధవారము వలన ధనము లభించును. గురువారమువలన హాని కలుగును. శుక్రవారము దుఃఖమునకు కారణమగును. శనివారము తైలము వలన సుఖము లభించును.[1]

ఒకవేళ నిషిద్ధ దినములందు తైలమును పెట్టుకొనవలసి వచ్చినచో, ఆదివారము పుష్పమును, గురువారము దూర్వము (పచ్చిగరక)ను, మంగళవారము మట్టిని, శుక్రవారము గోమయము (ఆవుపేడ)ను, తైలమునందు వేసి శరీరమునకు పెట్టుకొనుటవలన దోషము ఉండదు.[2] సుగంధపుష్పసువాసితములగు అత్తరువంటి తైలములు, ఆయుర్వేద పద్ధతితో తయారుచేయబడిన భృంగరాజ, మహాభృంగరాజ వంటి తైలములు, ఆవాలనూనె నిషేధములు కావు. వీటిని పైన పేర్కొనబడిన నిషిద్ధకాలములయందు కూడా వాడుకొనవచ్చును.

ప్రతినిత్యము స్నానమునకు ముందు తైలాభ్యంగము చేసికొనువారికి ఎటువంటి నిషేధములు వర్తించవు. ఆవాలనూనె మాత్రము ఒక్క గ్రహణకాలము దక్క అన్నిదినములయందు వాడుకొనవచ్చును.[3]



---

1. తైలాభ్యంగే రవౌతాపః సోమే శోభా కుజేమృతః ।
   బుధేధనం గురౌహానిః శుక్రేదుఃఖం శనౌసుఖమ్ ॥ *(నిర్ణయసింధు)*
2. రవౌపుష్పం గురౌ దూర్వా భౌమవారే తు మృత్తికా ।
   గోమయం శుక్రవారే చ తైలాభ్యంగే న దోషభాక్ ॥ *(నిర్ణయసింధు)*
3. (క) సార్షపం గంధతైలం చ యత్తైలం పుష్పవాసితమ్ ।
   అన్యద్రవ్యయుతం తైలం న దుష్యతి కదాచన ॥
   (నిర్ణయసింధు, సమయమయూఖం, భగవంత-భాస్కరం)

   (ఖ) తైలాభ్యంగం చ కుర్వీత వారాన్ దృష్ట్వా క్రమేణ చ ।
   నిత్యమభ్యంగకే చైవ వాసితం వా న దూషితమ్ ॥
   శ్రాద్ధే చ గ్రహణే చైవోపవాసే ప్రతిపద్దినే ।
   అథవా సార్షపం తైలం న దుష్యేద్ గ్రహణం వినా ॥
   (శివపురాణం, రుద్ర. సృష్టి. 13-12, 13)

స్నాన ప్రకరణము

స్నానము చేయకుండా, చేసెడు పుణ్యకర్మలన్నియును నిష్ఫలములగును. అట్టి పుణ్యఫలములను రాక్షసులు గ్రహించెదరు అని శాస్త్రవచనము.[1] ప్రాతః కాలమునందు స్నానము చేసినమీదట మనుష్యుడు శుచిగా అగును. కావున సంధ్యా, జప, పూజాపారాయణాదులగు సమస్త కర్మలు చేయుటకు యోగ్యుడగును. అందువలన ప్రాతఃస్నానము ప్రశంసింపబడినది.

శ్లో॥ అస్నాత్వా నాచరేత్కర్మ జపహోమాది కించన ।
లాలాస్వేద సమాకీర్ణ శ్శయనా దుత్థితః పుమాన్ ॥

శ్లో॥ అత్యంత మలినఃకాయో నవచ్ఛిద్ర సమన్వితః ।
స్రవత్యేష దివారాత్రౌ ప్రాతఃస్నానం విశోధనమ్ ॥

శ్లో॥ ప్రాతః స్నానం ప్రశంసంతి దృష్టా దృష్ట కరం (ఫలం) హి తత్ ।
సర్వ మర్హతి శుద్ధాత్మా ప్రాతఃస్నాయీ జపాదికమ్ ॥

(స్మృతిరత్న మహోదధి, దక్షస్మృతి 2-7,9)

స్నానము చేయకుండా జపము, హోమములవంటి కర్మలను చేయకూడదు. నిద్రనుండి మేల్కొని, పడకమీదినుండి లేచిన పిమ్మట నోటిద్వారా వెలువడిన లాలాజలము (చొంగ), శరీరమునుండి స్రవించిన చెమట మొదలగు మలినములతో దేహము నిండియుండును. తొమ్మిది రంధ్రములను కలిగియున్న ఈ శరీరమునుండి రాత్రింబగళ్ళు మిగుల మలినపదార్థములు వెలువడుచుండును. ఇట్టి మలినములను శుభ్రము చేయుటకు ఉదయమే స్నానము చేయవలయును.

ప్రాతఃకాలస్నానము ఎంతయో ప్రశంసనీయమైనది. అంతేగాక, ఉదయమే స్నానము చేయుటవలన దృష్టఫలము అనగా బయటికి కనిపించే శరీర శుభ్రత,

---

1. వినా స్నానం తు యత్కర్మ పుణ్యకార్యమయం శుభమ్ ।
క్రియతే నిష్ఫలం బ్రహ్మతత్ప్రగృహ్ణంతి రాక్షసాః ॥

(స్కందపురాణం. బ్రహ్మ. చాతుర్మాస్య-1-24)

వర్చస్సు, సౌందర్యము లభించును. అదృష్టఫలము అనగా కంటికి కనిపించని పాపమును నశించిపోవును. పుణ్యమును సంపాదించిపెట్టును. మానసిక సౌఖ్యమును కలుగజేయును. ప్రాతఃకాలమునందే చక్కగా స్నానము చేయువాడు, సంధ్యావందనము, జపము, హోమము మొదలగు సర్వకర్మలను ఆచరించుటకు యోగ్యుడు అగును. కావున, ఉదయకాలమునందే స్నానము చేయవలయును.

శ్లో॥ గుణా దశ స్నానపరస్య సాధో! రూపం చ తేజశ్చ బలం చ శౌచమ్ ।
ఆయుష్యమారోగ్యమలోలుపత్వం దుఃస్వప్ననాశశ్చ తపశ్చ మేధాః ॥
(దక్షస్మృతి అ. 2-13)

ఓ సాధుసత్తమా! రూపము, తేజస్సు, బలము, పవిత్రత (శుచిత్వము), ఆయువు, ఆరోగ్యము, నిర్లోభము, దుఃస్వప్ననాశనము, తపస్సు, మేధస్సు - అను ఈ పదిగుణములు స్నానము చేయువారలకు లభించును. అని దక్షస్మృతికారుడు వచించియున్నాడు.

స్నానమూలాః క్రియాః సర్వాః శ్రుతిస్మృత్యుదితా నృణామ్ ।
తస్మాత్ స్నానం నిషేవేత శ్రీపుష్ట్యారోగ్యవర్ధనమ్ ॥

శ్రుతి స్మృతులయందు చెప్పబడిన సకలకర్మలు స్నానమూలకములైనవే. కావున ఐశ్వర్యము, బలము, ఆరోగ్యము వంటివి వృద్ధిపొందవలయునని కోరుకొను మనుష్యుడు ఎల్లప్పుడు తప్పకుండా స్నానమును చేయవలయును.

ఉత్తమం తు నదీస్నానం తటాకే మధ్యమం స్మృతమ్ ।
కూప స్నానం తు సామాన్యం భాండస్నానం వృథాభవేత్ ॥

నదీస్నానము ఉత్తమమైనది.మధ్యమము తటాక స్నానము. బావి లేదా బావి నుండి తోడిన జలస్నానము సామాన్యమైనది. భాండజలస్నానము అధమమైనదని తాత్పర్యము. దీనినే అగ్నిపురాణము నందు ఈ విధముగా చెప్పబడినది.

"బావినుండి తోడిన జలము కంటే సెలయేటి నీరు పవిత్రమైనది. సెలయేటి నీటికంటే సరోవరము నందలి తోయము పవిత్రమైనది.సరోవరమునకంటే నదీజలము మరింత పవిత్రమైనది. నదీజలమునకంటేగూడ తీర్థతోయము ఇంకెంతయో పవిత్రమైనది. గంగాజలము అన్నింటికంటే అత్యంత పవిత్రము, పుణ్యప్రదము ఐనది.[1]

గృహస్థులు, వానప్రస్థులు దినమునకు రెండు పర్యాయములు స్నానము చేయవలయును. యతి (సంన్యాసి) దినమునకు మూడుమార్లు స్నానమాచరింపవలయును. ఇక బ్రహ్మచారి దినమునకు ఒకసారి స్నానమొనర్పవలయును.[2]

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మంత్రసహితముగా స్నానము చేయవలయును. స్త్రీలు, శూద్రులు మంత్రముతో అవసరము లేకుండా మామూలుగా స్నానమును ఆచరింపవలయును.[3]

నదిలో స్నానము చేయునప్పుడు ప్రవాహమునకు ఎదురుగా నిలిచి స్నానమాచరించవలయును. ఇతర జలాశయములయందు సూర్యునకు అభిముఖముగా నిలచి స్నానము చేయవలెను.[4] రాత్రియందు తూర్పు లేదా ఉత్తర ముఖముగా స్నానము చేయవలయును.[5]

---

1. భూమిష్ఠముద్ధృతాత్ పుణ్యం తతః ప్రస్రవణోదకమ్ ।
తతోఽపి సారసం పుణ్యం తస్మాన్నాదేయముచ్యతే ॥
తీర్థతోయం తతః పుణ్యం గాంగం పుణ్యంతు సర్వతః ।
(అగ్నిపురాణం. 155/5,6)

2. ప్రాతర్మధ్యాహ్నయోః స్నానం వానప్రస్థగృహస్థయోః ।
యతేస్త్రిషవణ స్నానం సకృచ్ఛ బ్రహ్మచారిణః ॥

3. బ్రహ్మక్షత్ర విశాం చైవ మంత్రవత్ స్నానమిష్యతే ।
తూష్ణీమేవ హి శూద్రస్య స్త్రీణాం చ కురునందనః ॥
(తైత్తిరీయ స్మార్త బ్రాహ్మణ నిత్యకర్మాష్టకము, (మే-2002) ఉపోద్ఘాతం-పు.45)

4. స్రవంతీ చేత్ ప్రతిస్రోతే ప్రత్యర్కం చాన్యవారిషు । *(మహాభార.అశ్వ.92)*

5. రాత్రౌ ప్రాగుదఙ్ముఖ ఏవవా ॥

భోజనము చేసిన పిమ్మట, రోగిగా యున్నప్పుడు, మధ్యరాత్రి, ఎక్కువ వస్త్రములు ధరించియున్నప్పుడు, పరిచయములేని జలాశయమునందు లేదా బావియందు స్నానము చేయకూడదు.[1]

రాత్రులయందు స్నానము చేయకూడదు. సంధ్యాసమయంలో కూడా స్నానము చేయవలదు. కాని, సూర్య, చంద్ర గ్రహణకాలములయందు రాత్రులలో కూడా స్నానము చేయవచ్చును.[2]

శరీరముయొక్క అలసటను తీర్చుకోకుండా, ముఖము కడుగుకొనకుండా మరియు నగ్నముగా ఉండి స్నానము చేయుట పనికిరాదు.[3] సూర్యతాపము (ఎండవేడిమి) చేత వేసారిన (సంతప్తుడైన) వ్యక్తి విశ్రాంతి తీసుకోకుండా వెంటనే స్నానము చేసిన యెడల అతని కంటిదృష్టి మందగించును మరియు శిరోబాధ (తలనొప్పి) కలుగును.[4] ముఖ్యంగా స్నానము చేయునప్పుడు బట్టలు లేకుండా - నగ్నముగా స్నానము చేయుట ఎంతమాత్రము పనికిరాదని అనేక శాస్త్రములు పదే పదే వక్కాణించినవి.[5]

---

1. న స్నానమాచరేత్ భుక్త్వా నాతురో న మహానిశి ।
న వాసోభిః సహాజస్రం నా విజ్ఞాతే జలాశయే ॥ *(మనుస్మృతి 4-129)*

2. న నక్తం స్నాయాత్ । *(బోధాయన స్మృతి 2-3-42)*
న రాత్రౌ రాహుదర్శనవర్జమ్ । న సంధ్యయోః ॥ *(విష్ణుస్మృతి-64)*
నిశాయాం చైవ న స్నాయాత్ సంధ్యాయాం గ్రహణం వినా ॥
(స్కందపురాణం-బ్రహ్మ-చాతుర్మా - 1-29)

3. నా విగతక్లమో నానాప్లుత వదనో న నగ్న ఉపస్పృశేత్ ॥
(చరకసంహిత-సూత్ర 8-19)

4. ఆతప సంతప్తస్య జలావగాహో దృఙ్మాంద్యం శిరోవ్యథాం చ జనయతి ।
(నీతివాక్యామృతం 25-28)

5. న నగ్నః స్నానమాచరేత్ । న నగ్నః కర్హిచిత్ స్నాయాత్ ।
(మను, బోధాయన, విష్ణుస్మృతులు; కూర్మ, పద్మ, స్కంద, అగ్ని, వామన ఇత్యాది పురాణములు)

స్నానభేదములు

శ్లో॥ మంత్రం భౌమం తథాగ్నేయం వాయవ్యం దివ్యమేవ చ ।
వారుణం మానసం చైవ సప్త స్నానాన్యనుక్రమాత్ ॥

శ్లో॥ ఆపో హి ష్ఠాదిభిర్మంత్రం మృదాలంభస్తు పార్థివమ్ ।
ఆగ్నేయం భస్మనా స్నానం వాయవ్యం గోరజః స్మృతమ్ ॥

శ్లో॥ యత్తు సాతపవర్షేణ స్నానం తద్ దివ్యముచ్యతే ।
అవగాహో వారుణం స్యాత్ మానసం హ్యాత్మచింతనమ్ ॥

(ఆచారమయూఖం.పు.47,48, ప్రయోగపారిజాతము)

మంత్రస్నానము, భౌమస్నానము, ఆగ్నేయస్నానము, వాయవ్యస్నానము, దివ్యస్నానము, వారుణస్నానము, మరియు మానసిక స్నానము - అని స్నానములు ఏడువిధములుగా చెప్పబడినవి.

1. మంత్రస్నానము : ఆపోహిష్ఠాది మంత్రములను పఠింపుచు మార్జనము చేసికొనుట మంత్రస్నానము అనబడును.(1)

2. భౌమస్నానము : పవిత్ర ప్రదేశమునుండి మృత్తికను పరిగ్రహించి స్నాన మంత్రములను పఠింపుచు శరీరమునకు (లేపనము) పూసికొనుటను భౌమస్నానము అని అందురు. దీనినే పార్థివస్నానము అని కూడా వ్యవహరింతురు.(2)

3. ఆగ్నేయస్నానము : "త్ర్యాయుషం జమదగ్నేః" ఇత్యాది మంత్రములను ఉచ్చరించుచు భస్మమును దేహము నిండ పూసుకొనుటను ఆగ్నేయస్నానము అందురు. దీనిని భస్మస్నానము అని కూడా పిలుతురు.(3)

---

1. కాలదోషా దసామర్థ్యా న్న శక్నోతి యదా హ్యసౌ ।
తదా జ్ఞాత్వా తు ఋషిభిర్ మంత్రైర్ దృష్టం తు మార్జనమ్ ॥
2. శుద్ధదేశే మృదానీయ కుర్యాత్ గాత్రానులేపనమ్ ।
మంత్రపార్థివ సంయుక్తం భౌమస్నానం విదుర్బుధాః ॥
3. త్రియాయుషాదిభిర్ మంత్రైః లింపేదాపాదమస్తకమ్ ।
గోశకృద్భస్మనా దేహం భస్మస్నానం తదుచ్యతే ॥

(తై.స్మా.బ్రా. నిత్యకర్మాష్టకము. ఉపోద్ఘాతము పు.46)

4. వాయవ్యస్నానము : గోవుల గిట్టల రాపిడిచేత బయలువెడలిన ధూళిని దేహమునకు గాయత్రీమంత్రమును పఠింపుచు లేపనము చేసికొనుటను వాయవ్యస్నానము అందురు.[1]

5. దివ్యస్నానము : ఉత్తరాయణ కాలమునందు సూర్యతాపము ఉండగా (ఎండకాయుచుండగా) వర్షము కురియుచున్నప్పుడు అట్టి వర్షపు నీటియందు తడియుటను - స్నానమాడుటను దివ్యస్నానము అనెదరు.[2]

6. వారుణస్నానము : నీటియందు మునకలు వేయుచు చేసెడు స్నానము వారుణస్నానము అనబడును.

7. మానసికస్నానము : ఆత్మచింతన చేయుటయే లేదా నిర్మలచిత్తముతో పరమేశ్వరుని చింతించుటయే మానసిక స్నానము అని చెప్పబడినది.[3]

పైన చెప్పిన సప్తవిధస్నానములే గాక, ఇంకనూ ఎన్నియో విధములగు స్నానములను గూర్చి చెప్పబడినది -

(1) సారస్వత స్నానము : వేదవేత్తలగు వారిచేత "నీవు స్నాతుడవైతివి" అని అనుగ్రహమును పొందుటను "సారస్వతస్నానము" అని వ్యవహరింప బడును.[4]

---

1. గోశకృద్రజ ఆదాయ గో పావిత్రీం జపేత్ బుధః ।
   గాయత్ర్యావా తమం లింపేత్ స్నానం వాయవ్యముచ్యతే ॥
2. ఉత్తరాయణగే సూర్యే యదావర్షతి వాసవః ।
   ఆతపేన సమం స్నానం దివ్యస్నానం తదుచ్యతే ॥
3. (క) చతుర్భుజం మహావిష్ణుం శంఖచక్ర గదాధరమ్ ।
   మనసా ధ్యాయతే నిత్యం మానసం స్నానముచ్యతే ॥
   (ఖ) గోవిందేతి సదా స్నానం గోవిందేతి సదా జపమ్ ।
   గోవిందేతి సదా ధ్యానం సదా గోవింద కీర్తనమ్ ॥
4. విద్వత్సరస్వతీ ప్రాప్తం స్నానం సారస్వతం స్మృతమ్ ॥

(తై.స్మా.బ్రా. నిత్యకర్మాష్టకము, ఉపోద్ఘాతము - పు.47)

(2) కాపిలస్నానము : తడిగుడ్డచేత పూర్తి శరీరమును తుడుచుకొనుటను "కాపిలస్నానము" అనబడును.[1]

(3) ధ్యానస్నానము : విప్రపాదోదకము చేతగాని, విష్ణుపాదోదకము చేతగాని, తులసీమిశ్రిత జలముచేతగాని ప్రోక్షించుకొనుట "ధ్యానస్నానము" అగును.[2]

అశక్తులకొరకు స్నానము

శ్లో॥ అశిరస్కం భవేత్ స్నానం స్నానాశక్తా తు కర్మిణామ్ ।
ఆర్ద్రేణ వాససా వాపి మార్జనం దైహికం విదుః ॥

స్నానము చేయుటకు అశక్తులైనవారు కంఠస్నానము చేయవలెను లేదా తడిగుడ్డతో వారు తమ దేహమును తుడుచుకొనుట కూడా ఒకవిధముగా స్నానమే అగునని చెప్పబడినది.

శ్లో॥ నేత్రరోగీ శిరోరోగీ కఫాది వ్యాధిపీడితః ।
కంఠస్నానం ప్రకుర్వీత శిరఃస్నాన సమం హి తత్ ॥

శ్లో॥ ఆదిత్యకిరణైః పూతం పునః పూతం చ వహ్నినా ।
అతో వ్యాధ్యాతురః స్నాయాత్ గ్రహణే చంద్ర సూర్యయోః ॥

(తై.స్మార్త.బ్రా.నిత్యకర్మాష్టకము, ఉపోద్ఘాతము. పుట.46)

నేత్రరోగము, శిరోరోగము, కఫవ్యాధి మొదలగు వ్యాధిపీడితులు కంఠస్నానము చేయవచ్చును. అప్పుడు ఆ స్నానము శిరఃస్నానముతో సమానముగా అంగీకరింపబడును. రోగపీడితులై అశక్తముగా నున్నవారలు సూర్యకిరణ స్నానము లేదా ఉష్ణోదక స్నానము చేయవచ్చును. సూర్యచంద్ర గ్రహణకాలములయందు కూడా ఉష్ణోదకముతో స్నానము చేయవచ్చును. వారు చేసెడి ఈ ఉష్ణోదక స్నానమును కూడ వీలునుబట్టి కంఠస్నానమును గానీ, శిరస్నానమునుగానీ చేయవచ్చును.

---

1. ఆర్ద్రేణ వాససా దేహమార్జనం కాపిలం విదుః ॥
2. విప్రపాదాత్ విష్ణుపాదాత్ తులస్యాస్సంభవం జలమ్ ।
ప్రోక్షణాత్ స్నాన మాప్నోతి ధ్యానస్నానం విశిష్యతే ॥

రోగములవలనగానీ, భయమువలనగానీ పూర్తిగా అశక్తులై యున్నవాడు తాను ధరించియున్న పూర్వవస్త్రమును విడిచివేసి, వేరొక శుద్ధమైన ధౌతవస్త్రమును ధరించి, అవకాశమునుబట్టి ఏదేని గౌణ స్నానమును చేసిన యెడల జప, సంధ్యాదులను మరియు వేదాధ్యయనము చేయుటకు అతనికి అర్హత లభించును. కానీ, శ్రాద్ధమును, దేవతార్చనమును చేయుటకు మాత్రము అర్హుడుకాడని చెప్పబడినది.[1]

ఇతరులకొరకు స్నానవిధానము

శ్లో॥ మాతరం పితరం వాపి భ్రాతరం సుహృదం గురుమ్ ।
యముద్దిశ్య విమజ్జేత అష్టమాంశం లభేత సః ॥[2]

(అత్రి స్మృతి. 51)

తల్లి, తండ్రి, సోదరుడు, మిత్రుడు, గురువు మున్నగు వారిని గూర్చి తీర్థాదుల యందు స్నానము చేసినయెడల వారికి అష్టమాంశము స్నానఫలముగా లభించుమ అని అత్రిస్మృతి వచనము.

ఈవిధముగా ఉదారహృదయులైన వ్యక్తులు ఎవరైనా తమ తల్లి, తండ్రి, గురువు, సోదరులు, మిత్రులు, మొదలగు తమ తమ సంబంధిత వ్యక్తులను గురించి తాను తీర్థాదులను దర్శించినప్పుడు వారిపేరుతో సంకల్పించి, ప్రతినిధిగా స్నానము చేసి, తత్ఫలితములోని కొంత భాగమును వారికి చెందజేయునట్టి ఒక చక్కని పద్ధతిని గూర్చి శాస్త్రగ్రంథములయందు చెప్పబడినది. ఇది రెండు

---

1. ప్రాతః స్నాతుమశక్తస్య రోగాద్యై ర్వా భయా చ్చవా ।
పూర్వవస్త్రం సముత్సృజ్య గౌణ స్నానేన శుద్ధ్యతి ॥
స చ కర్మ స్వనర్హస్స్యాచ్ఛ్రాద్ధ దేవార్చనాదిషు ।
జపేత్ సంధ్యాం తథా వేదాన్ సోఽధీయీత తథా విధః ॥

2. పితరం మాతరం వాపి భ్రాతరం సుహృదం గురుమ్ ।
మజ్జయేద్యం సముద్దిశ్య ద్వాదశాంశం లభేత సః ॥
తత్ ప్రార్థితే త్వష్టమాంశం లభేత్ స్నానఫలం వరః ॥
(తైత్తిరీయ స్మార్త బ్రాహ్మణ నిత్యకర్మాష్టకము, 6వ ముద్రణ, ఉపోద్ఘాతము. పు.47, 48)

విధములుగా గలదు - (1) జీవించియున్న వ్యక్తులకొరకు ఒకవిధానము. (2) మరణించినవారి గురించి వేరొకవిధానము పేర్కొనబడినది. ఈ రెండు పద్ధతులు ఇచట పొందుపరచబడినవి.

(1) జీవించియున్న వ్యక్తి గురించి : కర్తయైన వ్యక్తి తాను ముందుగా తన స్నానాదికృత్యములను పూర్తిగా చేసికొన్నమీదట, సజీవులై యున్న వ్యక్తుల గోత్రనామాదులను స్మరించి, సంకల్పము చెప్పి వారిని గురించిన భావముతో నీటిలో మూడుమార్లు మునిగి స్నానము చేయవలయును.

అద్య ...... (అముక) గోత్రోద్భవస్య .... (అముక) శర్మణః (వర్మణః, గుప్తస్య, దాసస్య) కృతే...... అముక నదీ స్నానం కరిష్యామి ॥ అని సంకల్పమును చెప్పి నదీజలము నందు మూడుమార్లు మునిగి స్నానము చేయవలెను.

(2) మృతవ్యక్తి గురించి : మృతులైన వ్యక్తులను గురించి స్నానము చేయుటకు ముందుగా మూడు దర్భలను తీసికొని ఒక ముడివేసి, అట్టి ముడివేసిన దర్భలయందు గోత్రనామములతో మృతవ్యక్తిని గూర్చి సంకల్పించి, ఆవాహనము చేసి, దిగువ పేర్కొనబడిన మంత్రమును పఠింపుచు, దర్భముడిని జలమునందు ముంచి, తాను కూడ నీటియందు మునుగవలయును.[1]

శ్లో॥ కుశోఽసి త్వం పవిత్రోఽసి బ్రహ్మణా నిర్మితః స్వయమ్ ।
త్వయి స్నాతే స చ స్నాతో యస్యేదం గ్రంథిబంధనమ్ ॥

ప్రతినిధిగా స్నానము చేయునప్పుడు పై శ్లోకమును చదువుచూ స్నానము చేసినయెడల మృతులైనవారికి అష్టమాంశ పుణ్యఫలము సిద్ధించి, ఉత్తమగతులు లభింపగలవు. స్నానానంతరము దర్భగ్రంథిని విప్పివేసి ప్రక్కన పడవేయవలయును.



1. కుశైః ప్రతికృతిం కృత్వా తీర్థవారిణి మజ్జయేత్ ।
మజ్జయేత్తుయముద్దిశ్య అష్టమాంశం లభేత సః ॥

స్నాన విధానము

శ్లో॥ సంకల్పస్సూక్త పఠనం మార్జనం చాఘమర్షణమ్ ।
దేవాది తర్పణం చైవ స్నానం పంచాంగముత్తమమ్ ॥

స్నానమునకు ముఖ్యంగా ఐదు (5) అంగములు చెప్పబడినవి. 1. సంకల్పము. 2. సూక్తపఠనము. 3. మార్జనము. 4. అఘమర్షణ సూక్త పఠనము. 5. దేవాది తర్పణము. అను ఈ (5) ఐదు అంగములతో కూడినదే స్నానము అనబడును. కావున ఇవి అత్యంతావశ్యకములు. ఐతే గృహమునందు స్నానము చేయునప్పుడు ఈ ఐదు అంగములు అక్కరలేదని ధర్మఖండమునందు చెప్పబడినది.(1)

నదిని సమీపించి నమస్కారముద్రతో గంగాధ్యాన శ్లోకములను పఠించుచు, నదీజలమునందు ప్రవేశించి నాభిలోతువరకు వెళ్ళి నీటియందు నిలువవలెను. జుట్టు(పిగ)ను రెండు పాయలుగా విప్పి, చెవులు, ముక్కును మూసికొని మూడుమార్లు నీటిలో మునుగవలెను.(2) పిమ్మట ఆచమనము చేసి, తర్వాత జుట్టు ముడివేసికొని, సంకల్పము చెప్పుకొని, మరల ముమ్మారు స్నానము చేయవలయును.(3)

ఆకాశమునందు అరుణకిరణకాంతులు వ్యాపించకముందే స్నానము చేయుట ఉత్తమపద్ధతి(4). తద్వారా ప్రాజాపత్యఫలము లభించి మహాపాతకములు నశించిపోవును.(5)

---

1. సంకల్పసూక్తపఠనం మార్జనం చాఘమర్షణమ్ ।
దేవాది తర్పణం చైవ గృహే పంచవివర్జయేత్ ॥ *(ధర్మఖండే)*
2. (క) తతో నదీం సమాగత్య గంగాధ్యాన పురస్సరమ్ ।
నాభిమాత్రే జలేస్థిత్వా త్రివారం స్నానమాచరేత్ ॥
(ఖ) నాభిమాత్రే జలేస్థిత్వా కృత్వాకేశాన్ ద్విధా ద్విజః ।
నిరుద్ధ కర్ణనాసస్తు త్రివారం మజ్జనం చరేత్ ॥
(విష్ణు)
3. త్రిరాప్లుత్య సమాచమ్య శిఖాంబద్ధ్వా సమాచరేత్ ।
ప్రాణానాయమ్య సంకల్ప్య త్రివారం మజ్జయేత్ పునః ॥
4. ఉషఃకాలస్తు లోహితాది గుణలక్షితకాలాత్ ప్రాక్కాలః । *(కల్పతరువు)*
5. ఉషస్యుషసి యత్ స్నానం నిత్యమేవారుణోదయే ।
ప్రాజాపత్యేన తత్తుల్యం మహాపాతకనాశనమ్ ॥ *(దక్షస్మృతి - 2-10)*

తైలము పూసికొని మరియు శరీరమును గట్టిగా రుద్దుతూ నదిలో స్నానము చేయకూడదు. కావున నదికి బయట తీరమునందు నిలిచి దేహమును చేతులతో రుద్దుకొని మురికిని తొలగించిన పిమ్మట నదీజలములోనికి వెళ్ళి, మునకలు వేయుచు స్నానము చేయవలెను.[1] దీనిని 'మలాపకర్షణ స్నానము' అని శాస్త్రములు చెప్పినవి. ఇది అమంత్రకముగా ఉంటుంది. ఈ స్నానము ఆరోగ్యమునకు, పవిత్రతకు ఎంతో ముఖ్యమైనది. దేహమునకు మురికి ఉండుటచేత పవిత్రత, శుభ్రత కొరవడిపోతుంది. అంతేగాక, రోమగ్రంథులు తెరుచుకొనకపోవుటవలన ఆరోగ్యమునకు హాని కలుగుతుంది. అందువలన దళసరిగా ఉండెడు ఒక వస్త్రముతో శరీరమునందలి ఒక్కొక్క అంగమును చక్కగా, బాగుగా రుద్ది - రుద్ది మురికిని వదిలించి నదియొడ్డున నిలిచి స్నానము చేయవలయును. నివీతి-అనగా మెడలో హారమువలె ధరించి యజ్ఞోపవీతమును చక్కగా ప్రక్షాళనము చేసి స్వచ్ఛముగా చేసికొనవలెను. అటుపిమ్మట జుట్టు ముడివేసికొని రెండు చేతులకు రెండు పవిత్రములను ధరించి ఆచమనాదులతో పవిత్రుడై, కుడిచేతిలో జలమును తీసుకొని స్నానసంకల్పమును చెప్పుకొనవలయును. అనంతరము మృత్తికను తీసికొని-

అశ్వక్రాంతే! రథక్రాంతే! విష్ణుక్రాంతే వసుంధరే ।
మృత్తికే! హర మే పాపం యన్మయా దుష్కృతం కృతమ్ ॥

(దక్షస్మృతి 2-46, పద్మపురా. సృష్టి. 20-155)

అని పఠింపుచు శరీరావయవములన్నింటికినీ మట్టిని పూయవలెను. తదనంతరము 'స్నాన సమయమునందు నన్ను గూర్చి ఎక్కడనైనను, ఎవరైనను స్మరించినచో, అక్కడగల జలమునందు నేను వెంటనే వచ్చి చేరిపోవుదును' అని గంగామాత పలికిన పలుకులను స్మరింపుచూ గంగమ్మను ధ్యానపూర్వకంగా ఆహ్వానింపవలెను-

1. మలం ప్రక్షాళయేత్తీరే తతః స్నానం సమాచరేత్ ॥ (మేధాతిథి)

నందినీ నళినీ సీతా మాలతీ చ మహాపగా ।
విష్ణుపాదాబ్జసంభూతా గంగా త్రిపథగామినీ ॥
భాగీరథీ భోగవతీ జాహ్నవీ త్రిదశేశ్వరీ ।
ద్వాదశైతాని నామాని యత్ర యత్ర జలాశయే ॥
స్నానోద్యతః స్మరేన్నిత్యం తత్ర తత్ర వసామ్యహమ్[1] ॥

(ఆచార ప్రకాశ్, ఆచారేందు - పు.45)

వాసాంసి ధావతో యత్ర పతంతి జలబిందవః ।
తదపుణ్యాం జలస్థానం రజకస్య శిలాంకితమ్ ॥

(బృహత్ పారాశర స్మృతి)

రజకులు బట్టలు ఉతుకుటకై నిల్పిన బండరాతి ఉన్నంతవరకు మరియు బట్టలు ఉతికినప్పుడు నీటితుంపరలు ఎంత దూరము చిమ్మునో అంతదూరము వరకు గల జలప్రదేశమును అపవిత్రముగా పేర్కొనబడినది. కనుక అంతదూరము వరకుగల నీటి స్థలమును వదిలిపెట్టి, కొంత ముందుకువెళ్లి స్నానము చేయవలెనని గమనింపవలయును-

ఆ తర్వాత నాభివరకు లోతుగా నీటిలోనికి దిగి ప్రవాహమునకు ఎదురుగా నిలబడి, లేదా సూర్యునకు అభిముఖముగా నిలిచి, జలము పై పొరను రెండు చేతులతో అటునిటు తొలగించి ముక్కు, చెవి రంధ్రములను మూసివేసి[2] నీటిలో

---

1. సాధారణముగా కూప. వాపీ, తటాకాదులయందుగల జలమునందు గంగామాతను తప్పనిసరిగా ఆవాహనము చేయవలయును. ఐతే పవిత్రములైన ఇతర నదులయొక్క జలమునందు కూడా గంగామాతను ఆవాహనము చేయుట ఆవశ్యకమని పేర్కొనబడినది. ఇందుకు ప్రమాణముగా స్కందపురాణము ఇట్లు చెప్పుచున్నది-

స్నానకాలేఽన్యతీర్థేషు జప్యతే జాహ్నవీ జనైః ।
వినా విష్ణుపదీం కాన్యత్ సమర్థా హ్యఘశోధనే ॥

1. నిరుద్ధ కర్ణౌ నాసాం చ త్రిః కృత్వోన్మజ్జనం తతః ।

(బృ. పరాశరం, ఆచారరత్నం పు.30)

మునిగి స్నానము చేయవలెను. మూడు, ఐదు, ఏడు, లేక పండ్రెండు పర్యాయములు నీటిలో మునకలు వేయవలెను.[1] నీటిలో మునగక ముందే జుట్టుముడిని విప్పివేయవలెను. గంగాజలము నందు వస్త్రములను పిండకూడదు. అట్లే మలాన్ని విసర్జింపకూడదు. ఉమ్మివేయుట కూడా పనికిరాదు. శౌచసమయమునందు ధరించిన వస్త్రముతో తీర్థమునందు స్నానము చేయుట నిషిద్ధమని గమనింపవలయును.

స్నాన ప్రయోగ విధానము

(గమనిక : ఇక్కడినుండి ఇప్పుడు ఐదు అంగములతో కూడిన స్నానమును చేయు విధానము సమంత్రకముగా వివరింపబడును).

(1) గంగాధ్యాన పురస్సరం గంగాం ప్రవిశ్య- (అనగా - క్రింద పేర్కొనబడిన గంగా ధ్యానశ్లోకములను నమస్కారముద్రతో పఠిస్తూ గంగాజలమునందు ప్రవేశింపవలయును.)

గంగా ధ్యానము

తీర్థరాజాయ నమః ॥ (అని నమస్కరింపవలెను.)

శ్లో॥ త్వం రాజా సర్వతీర్థానాం త్వమేవ జగతః పితా ।
యాచతో దేహి మే తీర్థం సర్వపాపైః ప్రముచ్యతే ॥ 1

శ్లో॥ యోఽసౌ సర్వగతో విష్ణుః చిత్స్వరూపీ నిరంజనః ।
స ఏవ ద్రవరూపేణ గంగాంభో నాత్ర సంశయః ॥ 2

శ్లో॥ గంగా గంగేతి యో బ్రూయాత్ యోజనానాం శతైరపి ।
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి ॥ 3

1. నాభిమాత్రజలే తిష్ఠన్ సప్త ద్వాదశ పంచ వా ।
త్రివారం వాపి చాప్లుత్య స్నానమేవం విధీయతే ॥
(విశ్వామిత్ర - ఆచారరత్నం. పు.30)

శ్లో॥ అంబ! త్వద్దర్శనాన్ముక్తిః నజానే స్నానజం ఫలమ్ ।
స్వర్గారోహణ సోపానే మహాపుణ్య తరంగిణి ॥ 4

శ్లో॥ విశ్వేశం మాధవం ఢుండిం దండపాణిం చ భైరవమ్ ।
వందే కాశీం గుహాం గంగాం భవానీం మణికర్ణికామ్ ॥ 5

శ్లో॥ అతితీక్ష్ణ మహాకాయ కల్పాంత దహనోపమ ।
భైరవాయ నమస్తుభ్యం అనుజ్ఞాం దాతు మర్హసి ॥ 6

శ్లో॥ నందినీ నళినీ సీతా మాలినీ చ మహాపగా ।
విష్ణుపాదాబ్జసంభూతా గంగా త్రిపథగామినీ ॥ 7

శ్లో॥ భాగీరథీ భోగవతీ జాహ్నవీ త్రిదశేశ్వరీ ।
ద్వాదశైతాని నామాని యత్ర యత్ర జలాశయే ॥ 8

శ్లో॥ స్నానకాలే పఠేన్నిత్యం మహాపాతక నాశనమ్ ।
(స్నానోద్యతః స్మరేన్నిత్యం తత్ర తత్ర వసామ్యహమ్)[1] ॥ 9

శ్లో॥ పుష్కరాద్యాని తీర్థాని గంగాద్యాః సరితస్తథా ।
ఆగచ్ఛంతు పవిత్రాణి[(2)] స్నానకాలే సదా మమ ॥ 10

---

1. బావి, చెరువు, సరస్సు మొదలగు వాటియందలి జలమునందు గంగాదేవిని ఆవాహనము చేయుట తప్పనిసరి. అట్లే ఇతర నదీనదములయందలి జలమునందు కూడా గంగామాతను ఆవాహనము చేయుట అత్యంత ఆవశ్యకమని స్కందపురాణము పేర్కొనుచున్నది-

స్నానకాలేఽన్యతీర్థేషు జప్యతే జాహ్నవీ జనైః ।
వినా విష్ణుపదీం కాన్యత్ సమర్థా హ్యఘశోధనే ॥

2. పవి = సంసారము;
పవిత్రాణి = సంసారబంధనములనుండి విముక్తిని ప్రసాదించునది-గంగాజలము.

అని ఈవిధముగా గంగామాతను ప్రార్థించిన పిమ్మట, బొడ్డువరకుగల లోతైన నీటిలో నిలబడవలెను. ముందుగా జుట్టుముడిని విప్పవలెను. ముక్కు, చెవులను చేతులతో మూసికొని మూడుమార్లు నీటిలో మునుగవలయును. ఆచమనము చేసి జుట్టు ముడి వేసికొనవలయును. మౌనముగా స్నానము చేయవలయును.[1])

1. సంకల్పము

పునరాచామేత్ । ప్రాణానాయమ్య ॥ (మరల స్మృత్యాచమనము చేసి, ప్రాణాయామము చేయవలయును.) **గోవింద గోవింద శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే । శ్వేత వరాహకల్పే । వైవస్వత మన్వంతరే । (అష్టావింశన్మహాయుగే) కలియుగే । ప్రథమపాదే । అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే । స్వస్తి శ్రీ .... నామ సంవత్సరే ...... అయనే ..... ఋతౌ .... మాసే ..... పక్షే..... తిథౌ.... వాసరే శుభవాసరే । శుభనక్షత్రే । శుభయోగే । శుభకరణే । ఏవం గ్రహగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ। శ్రీమాన్ .... గోత్రః .... నామధేయోఽహం । ధర్మపత్నీ సమేతోఽహం । శ్రీమతః .... గోత్రస్య .... నామధేయస్య । ధర్మపత్నీ సమేతస్య। మమ ఇహ జన్మని జన్మాంతరేషు మనోవాక్కాయ కర్మభిః జ్ఞానతోఽజ్ఞానతః కాయిక వాచిక మానసిక సాంసర్గిక (స్పృష్టాఽస్పృష్ట, భుక్తాఽభుక్త, పీతాఽపీత) సకల పాపక్షయార్థం । శ్రుతి-స్మృతి-పురాణోక్త ఫలప్రాప్తి పూర్వకం శ్రీభగవత్ప్రీత్యర్థం చ । / ప్రాతఃకాల (మధ్యాహ్న, సాయంకాల) గంగా గోదావరీ స్నానం అహం కరిష్యే ॥ ఇతి సంకల్ప్య । హిరణ్య శృంగమితి సూక్తం జపేత్ ॥**

1. ప్రభాతే మైథునే చైవ ప్రస్రావే దంతధావనే ।
స్నానే భోజన కాలే చ మౌనం షట్సు విధీయతే ॥ (ధర్మప్రవృత్తి)

2. సూక్త పఠనము

హిరణ్యశృంగం వరుణం ప్రపద్యే తీర్థం మే దేహియాచితః । యన్మయా భుక్త మసాధూనాం పాపేభ్యశ్చ ప్రతిగ్రహః । యన్మే మనసా వాచా కర్మణా వా దుష్కృతం కృతమ్ । తన్న ఇంద్రో వరుణో బృహస్పతి స్సవితా చ పునంతు పునః పునః ॥ తతో మార్జయేత్ ॥ (అనంతరము దిగువ మంత్రములతో మార్జనము చేసికొనవలయును.)

3. మార్జనము

(ఆపోహిష్ఠేతి తృచస్యాం బరీషః సింధుద్వీప ఋషిః । ఆపో దేవతా । గాయత్రీ ఛందః । మార్జనే వినియోగః ॥)

1. ఓం ఆపోహిష్ఠేతి తృచస్యాంబరీషః సింధుద్వీపఋషిః । ఆపో దేవతా । గాయత్రీ ఛందః । మార్జనే వినియోగః ॥

ఓం ఆపో హి ష్ఠా మయోభువః । తా న ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । యో వ శ్శివ తమో రసః। తస్య భాజయతే హ నః । ఉశతీరివ మాతరః । తస్మా అరం గమామ వః । యస్య క్షయాయ జిన్వథ । ఆపో జనయథా చ నః ॥

2. హిరణ్యవర్ణా శ్శుచయః పావకా యాసు జాతః కశ్యపో యాస్విన్ద్రః । అగ్నిం యా గర్భం దధిరే విరూపా స్తా న ఆపశ్శగ్గ్ స్స్యోనా భవన్తు ॥ ౧ ॥ యాసాగ్ం రాజా వరుణో యాతి మధ్యే సత్యా నృతే అవపశ్యన్ జనానామ్ ।

మధు శ్చుత శ్శుచయో యాః పావకాస్తాన ఆప శ్శగ్గ్ స్యోనా భవన్తు ॥ ౨ ॥

యాసాం దేవా దివి కృణ్వన్తి భక్షం యా అన్త రిక్షే బహుధా భవన్తి ।

యాః పృథివీం పయ సోన్దన్తి శుక్రాస్తాన ఆపశ్శగ్గ్ స్యోనా భవన్తు ॥ ౩ ॥

శివేన మా చక్షుషా పశ్య తా ప శ్శివయా తను వోపస్పృశత త్వ చం మే । సర్వాగ్ం అగ్నీగ్ం రప్సుషదో హువేవో మయి వర్చో బల మోజో నిధత్త ॥ ౪ ॥

3. ఇద మాపః ప్రవహతాఽవద్యం చ మలంచయత్ । యచ్చాభి దుద్రోహానృతం యచ్చ శేపే అభీరుణమ్ ॥

4. ఆపో మా తస్మాదేనసో విశ్వాన్ముంచ త్వగ్ం హసః । నిర్మాముంచామి శపథా న్నిర్మా వరుణా దధి । నిర్మాయ మస్య షడ్బీశా త్సర్వస్మా ద్దేవకిల్బిషాదుతో మనుష్య కిల్బిషాత్ ॥

పవమాన సూక్తము

5. పవమానస్సువర్జనః । పవిత్రేణ విచర్షణిః । యః పోతా స పునాతుమా ॥ పునం తు మా దేవజనాః । పునం తు మనవోధియా । పునం తు విశ్వ ఆయవః ॥ జాతవేదః పవిత్రవత్ । పవిత్రేణ పునాహిమా । శుక్రేణ దేవ దీద్యత్ । అగ్నే క్రత్వాక్రతూగ్ం రను ॥ యత్తే పవిత్ర మర్చిషి । అగ్నే వితత మంతరా । బ్రహ్మతేన పునీమహే ॥ ఉభాభ్యాం దేవ సవితః । పవిత్రేణ సవేన చ । ఇదం బ్రహ్మ పునీమహే ॥ వైశ్వదేవీ పునతీ

దేవ్యాగాత్ । యస్యై బహ్వీ స్తనువో వీత పృష్ఠాః । తయా మదంతస్సధ మాద్యేషు । వయగ్గ్ స్యామ పతయో రయీణామ్ ॥ వైశ్వానరో రశ్మిభిర్ మా పునాతు । వాతః ప్రాణేనేషిరో మయోభూః । ద్యావాపృథివీ పయసా పయోభిః । ఋతావరీ యజ్ఞియే మా పునీతామ్ ॥ బృహద్భిస్సవితస్తృభిః । వర్షిష్ఠై ర్దేవ మన్మభిః । అగ్నే దక్షైః పునా హి మా ॥ యేన దేవా అపునత। యేనాపో దివ్యంకశః । తేన దివ్యే న బ్రహ్మణా । ఇదం బ్రహ్మ పునీమహే॥ యః పావమానీ రధ్యేతి । ఋషిభిస్సం భృతగ్ం రసమ్ । సర్వగ్ం స పూత మశ్నాతి । స్వదితం మాతరిశ్వనా ॥ పావమా నీ ర్యో అధ్యేతి । ఋషిభి స్సంభృతగ్ం రసమ్ । తస్మై సరస్వతీ దుహే । క్షీరగ్ం సర్పిర్మ ధూదకమ్ ॥ పావమానీ స్స్వస్త్యయనీః సుదుఘా హి పయస్వతీః । ఋషిభి స్సంభృతో రసః । బ్రాహ్మణేష్వమృతగ్ం హితమ్ ॥ పావమానీ ర్దిశంతునః । ఇమంలోకమథో అముమ్ । కామాన్ థ్సమర్ధయంతునః । దేవీ ర్దేవైస్సమా భృతాః ॥ పావమానీ స్స్వస్త్యయనీః । సుదుఘా హి ఘృతశ్చుతః । ఋషిభి స్సం భృతో రసః । బ్రాహ్మణే ష్వమృతగ్ం హితమ్ ॥ యేనదేవాః పవిత్రేణ । ఆత్మానం పునతే సదా । తేన సహస్ర ధారేణ । పావమాన్యః పునంతుమా॥ ప్రాజాపత్యం పవిత్రమ్ । శతోద్యామగ్ం హిరణ్మయమ్ । తేన బ్రహ్మవిదో వయమ్ । పూతం బ్రహ్మ పునీమహే ॥ ఇంద్రస్సునీతీ సహమాపునాతు। సోమ స్స్వస్త్యా వరుణ స్సమీచ్యా । యమోరాజా ప్రమృణాభిః పునాతుమా। జాతవేదా మోర్జయంత్యా పునాతు ॥ పునర్నిమజ్య ॥

(తిరిగి మరొకసారి నీటిలో మునిగి స్నానము చేయవలయును. ఆ తర్వాత)

"నమోఽగ్నయ" ఇతి నమస్కృత్య ॥ ("నమోఽగ్నయే" అను ఈ క్రింది మంత్రమును చెప్పుచు జలరాశికి నమస్కరింపవలెను.)

నమస్కారము

మంత్రః ॥ నమోఽగ్నయేఽప్సుమతే నమ ఇంద్రాయ నమో వరుణాయ నమో వారుణ్యై నమోఽద్భ్యః ॥

అపాం ఆలోడనమ్ (జలమును కదుపుట)

"యదపాంక్రూర" మితి సాంగుష్ఠ యజ్ఞ సూత్రేణాఽలోడితాభిరద్భిస్త్రిరాప్లుత్య । - ("యదపాంక్రూర" మనెడు ఈ క్రింది మంత్రమును పఠించుచు, తమ బొటనవ్రేలితో యజ్ఞోపవీతమును గ్రహించి జలమును గుండ్రముగా త్రిప్పుచూ దాని మధ్యభాగమున మూడుసార్లు మునుగవలయును.)

ఆలోడన పూర్వక మవగాహనమ్

(రెండు చేతులతో నీటిని కదుపుచూ స్నానము చేయుట)

యదపాం క్రూరం యదమేధ్యం యదశాంతం తదపగచ్ఛతాత్ ॥ అత్యాశనాదతీపానా ద్యచ్చ ఉగ్రాత్ ప్రతిగ్రహాత్ । తన్నో వరుణో రాజా పాణినా హ్యవమర్శతు ॥ సోఽహ మపాపో విరజో నిర్ముక్తో ముక్త కిల్బిషః । నాకస్య పృష్ఠ మారుహ్య గచ్ఛేత్ బ్రహ్మస లోకతామ్॥ యశ్చాప్సు వరుణ స్సపునాత్వఘమర్షణః ॥

ఇమమ్మే గంగేత్యాపోభిమంత్ర్య ॥ ("ఇమం మే గంగ" అను ఈ దిగువ మంత్రమును పఠింపుచు జలమును అభిమంత్రించవలయును)

ఇమం మే గంగే యమునే సరస్వతి శుతుద్రిస్తోమగ్ం సచతా పరుష్ణియా ।
అసిక్నియా మరుద్వృధే వితస్త యాఽఽర్జీకీ యే శృణుహ్యా సుషోమయా ॥

4. అఘమర్షణసూక్త పఠనము, అవగాహనము

ఋతం చే త్య ఘమర్షణ సూక్తేనాప్స్వఽవగాహేత ॥ (ఈ క్రింద పేర్కొనబడిన "ఋతం చ" అను అఘమర్షణ సూక్తమును పఠింపుచు జలమునందు స్నానము చేయవలయును.)

ఋతంచ సత్యం చాభీద్ధా త్తపసోఽధ్యజాయత । తతో రాత్ర్యజాయత తత స్సముద్రో అర్ణవః ॥ సముద్రా దర్ణవా దధి సంవత్సరో అజాయత। అహోరాత్రాణి విదధ ద్విశ్వస్య మిషతో వశీ ॥ సూర్యాచంద్రమసౌ ధాతా యథా పూర్వ మకల్పయత్। దివంచపృథివీం చాంత రిక్షమథోస్వః ॥ యత్ పృథివ్యాగ్ం రజస్స మాంతరిక్షే విరోదసీ । ఇమాగ్ స్తదాపో వరుణః సపునాత్వఘమర్షణః ॥ పునంతు వసవః పునాతు వరుణః పునాత్వఘమర్షణః। ఏషభూతస్య మధ్యే భువనస్య గోప్తా। ఏష పుణ్యకృతాన్ లోకానేష మృత్యోర్హిరణ్మయమ్। ద్యావా పృథివ్యోర్ హిరణ్మయగ్ం సగ్ శ్రితగ్ం సువః ॥ సనస్సువ స్సగ్ం శిశాధి॥

ఆచమనము

ఆర్ద్రం జ్వలతీ త్యాచమ్య ॥ ("ఆర్ద్రం జ్వలతి" అను మంత్రముచేత ఆచమనము చేయువలయును.)

ఆర్ద్రం జ్వలతి జ్యోతి రహమస్మి । జ్యోతిర్జ్వలతి బ్రహ్మాహమస్మి । యోఽహమస్మి బ్రహ్మాహమస్మి । అహ మస్మి బ్రహ్మాహమస్మి । అహ మేవాహం మాం జుహోమి స్వాహా ॥[1]

---

1. ఉదకరూపములో తడిగా ఉన్నట్టి ఆర్ద్రము జ్యోతిగా ప్రకాశించుచున్నది. (చైతన్యరూపమైన) ఆ జ్యోతియే నేను అగుదును అనగా బ్రహ్మమే నేనగుదునని భావము. ఇంతకుముందు జీవుడనైయున్న నేనే ఇప్పుడు బ్రహ్మమును అగుచున్నాడను. అయితే జీవాత్మకు సృష్టితో సిద్ధమగు స్వరూపము నశించి బ్రహ్మత్వమనెడు రూపాంతరము సిద్ధించుచున్నదని మాత్రము కాదు. బ్రహ్మస్వరూపుడనగు నా యందు అజ్ఞానముచేత జీవత్వము ఆరోపింపబడినది. వివేకమువలన ఆ అజ్ఞానము తొలగిపోయినది. కనుక పూర్వసిద్ధమగు బ్రహ్మరూపమును నేనే అనుభవించుచున్నాను. కాని నూతనమగు బ్రహ్మత్వము ఎక్కడినుండియో నాకు రాలేదు. నేనే అయిన నేను బ్రహ్మమును అగుచున్నాను. అట్టి నేనే జలరూపుడనగు నన్నే ఈ దేహమునందున్న ప్రాణాద్యభిమాన దేవతలకొరకు జలరూపమగు హవిస్సును, ఉదరాగ్నియందు హోమము చేయుచున్నాడను" అని తాత్పర్యము.

స్నానానంతరము "ఆర్ద్రంజ్వలతి" – అను మంత్రముచేత ఆచమింపవలయునని చెప్పబడినది. ఈ మంత్రములోని తాత్పర్యరహస్యము ఇచట పేర్కొనబడినది. సమంత్రకవిధితో స్నానమును ముగించి జలరాశిలో నిలబడి చేతిలో జలమును తీసికొని – అహమస్మి బ్రహ్మాహమస్మి – నేను నేనే బ్రహ్మమును అని స్మరించుటకు, గుర్తించుటకు, అనుభవించుటకు ఏర్పరచిన సనాతన ఋషిమతము ఎంతగొప్పదో ఇచట గుర్తించవలెను. పాఠకులకు ఇతోధికలాభము చేకూరగలదని ఈ మంత్రరహస్యము ఇచట పేర్కొనబడినదని గమనింపగలరు. (జలరాశియే బ్రహ్మస్వరూపము. చేతిలో తీసికొనిన జలమే, బ్రహ్మమునుండి విడివడిన ఆత్మ లేదా జీవాత్మ స్వరూపము అని తెలియవలెను.)

5. స్నానాంగతర్పణ విధానము

గంగాది తీర్థములయందు స్నానము చేసిన తదుపరి స్నానాంగ తర్పణమును చేయవలయును. సంధ్యకంటే ముందే దీనిని తప్పకుండా చేయవలయునని చెప్పబడినది.[1] అశౌచము నందు కూడా స్నానాంగ తర్పణము నిషేధింపబడలేదనియు, జీవపితరులకు కూడా ఇది విహితమైనదనియు పేర్కొనబడినది.[2] కేవలము చివరి అంశము మాత్రము జీవపితరులైన వారలు విడువదగినది. దానిని కుండలీకరణములో స్పష్టముగా పేర్కొనబడినది. ఇచట జలముతోనే తిలకము, త్రిపుండ్రము ధరించవలెను. అనగా ఎడమచేతిలో ఉదకమును తీసికొని కుడిబొటనవ్రేలితో ఊర్ధ్వపుండ్రమును ధరించి తదనంతరము మూడువ్రేళ్ళతో త్రిపుండ్రమును ధరింపవలెను.

రెండు చేతులను దగ్గరగా ఉంచి అంజలి అనగా దోసిలిగా పెట్టి జలమును నిండుగా తీసికొనవలెను. తదుపరి ఆవు కొమ్ముల ఎత్తు వరకు పైకెత్తి జలములోనే అంజలిని విడువవలయును.[3] ఇందులో దేవ, ఋషి, పితరులకు మరియు తమ, తమ పితృపితామహులకు కూడా తర్పణము విడువవలయును.[4]

---

1. (క) స్నానానంతరం తావత్ తర్పయేత్ పితృదేవతాః ।

(ఖ) స్నానాంగతర్పణం విద్వాన్ కదాచిన్నైవ హాపయేత్ ।

(బ్రహ్మవైవర్తము, హేమాద్రి)

2. ఆశౌచేఽపి తర్పణతి । .... అత్ర దేవపితౄణామేవేజ్యత్వాత్ సాంగస్య చానుష్ఠేయత్వాజ్జీవితపితృకస్యాప్యధికారః ॥ (ఆచారరత్నమ్)

3. ద్వౌహస్తౌ యుగ్మతః కృత్వా పూరయేదుదకాంజలిమ్ ।
గోశృంగమాత్రముద్ధృత్య జలమధ్యే జలం క్షిపేత్ ॥

(మాధవీయే-యమస్మృ-ఆచారా.పు21)

4. దేవానృషీన్ పితృగణాన్ స్వపిత్రాంశ్చాపి తర్పయేత్ ॥ (బ్రహ్మవైవర్తము)

స్నానాంగ తర్పణ విధి

ఆచమ్య । ప్రాణానాయమ్య ॥ (స్మృత్యాచమనము చేసి[1] ప్రాణాయామము చేయవలయును.)

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ ॥ శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం ..... అముక[2] స్నానాంగత్వేన దేవాది తర్పణం కరిష్యే ॥ ఇతి సంకల్ప్య ॥[3] (పైన చెప్పిన విధముగ సంకల్పించిన పిదప-)

దేవ తర్పణము

ఉపవీతీ - దేవతీర్థేన తర్పణం కుర్యాత్ ॥ (ఉపవీతిగ - యజ్ఞోపవీతమును ధరించి దేవతీర్థముచేత ఒక్కొక్కమారు తర్పణము విడువవలయును.)

1. బ్రహ్మాదయో యే దేవాః తాన్ దేవాగ్స్తర్పయామి ॥ ౧
2. సర్వాన్ దేవాగ్ స్తర్పయామి ॥ ౧
3. సర్వాన్ దేవగణాగ్ స్తర్పయామి ॥ ౧
4. సర్వాః దేవపత్నీ స్తర్పయామి ॥ ౧
5. సర్వాన్ దేవపుత్రాగ్ స్తర్పయామి ॥ ౧
6. సర్వాన్ దేవ పౌత్రాగ్ స్తర్పయామి ॥ ౧
7. భూర్దేవాగ్ స్తర్పయామి ॥ ౧
8. భువర్దేవాగ్ స్తర్పయామి ॥ ౧
9. సువర్దేవాగ్ స్తర్పయామి ॥ ౧
10. భూర్భువస్సువ ర్దేవాగ్ స్తర్పయామి ॥ ౧

---

1. వివరణకు పుట సంఖ్య 117 చూడుము.
2. అముక అనుచోట ప్రాతః, సాయం మరియు గోదావరి, కృష్ణ, గంగానదీ ఇత్యాదులను చేర్చుకొనవలెను.
3. సంకల్పించుచోట అనామికాంగుళి (ఉంగరపువ్రేలు)తో ఉదకమును తాకుట సంప్రదాయము.

ఋషి తర్పణము

నివీతీ భూత్వా - ఉత్తరాభిముఖః - ఋషితీర్థేన ద్విరావృత్త్యా - (నివీతియై - అనగా యజ్ఞోపవీతమును కంఠమాలవలె ధరించి ప్రదక్షిణముగా ఉత్తరదిక్కునకు తిరిగి ఋషితీర్థము[1] చేత రెండేసి పర్యాయములు తర్పణము చేయవలయును.)

1. కృష్ణద్వైపాయనాదయో యే ఋషయః
   తాన్ ఋషీగ్స్తర్పయామి ॥ ౨
2. సర్వాన్ ఋషీగ్ స్తర్పయామి ॥ ౨
3. సర్వాన్ ఋషి గణాగ్ స్తర్పయామి ॥ ౨
4. సర్వాః ఋషిపత్నీ స్తర్పయామి ॥ ౨
5. సర్వాన్ ఋషిపుత్త్రాగ్ స్తర్పయామి ॥ ౨
6. సర్వాన్ ఋషిపౌత్త్రాగ్ స్తర్పయామి ॥ ౨
7. భూ ఋషీగ్ స్తర్పయామి ॥ ౨
8. భువర్ ఋషీగ్ స్తర్పయామి ॥ ౨
9. సువర్ ఋషీగ్ స్తర్పయామి ॥ ౨
10. భూర్భువస్సువర్ ఋషీగ్ స్తర్పయామి ॥ ౨

పితృ తర్పణము

ప్రాచీనావీతివా, దక్షిణాభిముఖః - పితృతీర్థేన త్రిరావృత్త్యా తర్పయేత్- (అనగా ప్రాచీనావీతియై (యజ్ఞోపవీతమును కుడిచేతినుండి తీసి ఎడమచేతికి ధరించుటచే ప్రాచీనావీతి అగును.) దక్షిణ దిశవైపు ముఖము చేసి పితృతీర్థము[1] చేత ఒక్కొక్కరికి మూడేసిమార్లు తర్పణము చేయవలయును.)

1. సోమః పితృమాన్ యమోంగిరస్వానగ్ని ష్వాత్తాగ్నిః
   కవ్యవాహనాదయో యే పితరః తాన్
   పితౄగ్స్తర్పయామి ॥ ౩

---

1. వివరణకొరకు పుటసంఖ్య 135ను చూడుము.

2. సర్వాన్ పితౄాగ్ స్తర్పయామి ॥ 3
3. సర్వాన్ పితృగణాగ్ స్తర్పయామి ॥ 3
4. సర్వాః పితృపత్నీ స్తర్పయామి ॥ 3
5. సర్వాన్ పితృపుత్రాగ్ స్తర్పయామి ॥ 3
6. సర్వాన్ పితృపౌత్రాగ్ స్తర్పయామి ॥ 3
7. భూః పితౄాగ్ స్తర్పయామి ॥ 3
8. భువః పితౄాగ్ స్తర్పయామి ॥ 3
9. సువః పితౄాగ్ స్తర్పయామి ॥ 3
10. భూర్భువస్సువః పితౄాగ్ స్తర్పయామి ॥ 3

(సవ్యం) అనేన ప్రాతః స్నానాంగ దేవర్షి పితృతర్పణేన భగవాన్ సర్వాత్మకః శ్రీపరమేశ్వరః సుప్రీణాతు ॥ తత్సత్ సర్వం శ్రీపరబ్రహ్మార్పణమస్తు ॥

స్నానాంగ పితృతర్పణము

(దీనిని తండ్రి జీవించియున్నవారు చేయకూడదు)

స్నాత్వా ॥ ప్రాచీనావీతి - దక్షిణాభిముఖః - పితృతీర్థేన త్రిరావృత్యా తర్పయేత్ ॥ ప్రాచీనావీతిగా యజ్ఞోపవీతమును ధరించి దక్షిణదిక్కు ముఖముచేసి పితృతీర్థము[1]ద్వారా ఒక్కొక్కరికి మూడేసి పర్యాయములు తర్పణము విడువవలయును.

ప్రాతఃస్నానకాలే ॥

1. అస్మత్ - పితృ-పితామహ-ప్రపితామహానాం ... గోత్రాణాం ... శర్మణాం- వసురుద్రాదిత్యరూపాణాం తృప్యంతామ్ ॥ 3
2. అస్మత్ - మాతృ - పితామహి - ప్రపితామహీనాం .... గోత్రాణాం .... దాయినాం.... వసురుద్రాదిత్యరూపాణాం తృప్యంతామ్ ॥ 3

1. వివరణ కొరకు పుటసంఖ్య 135ను చూడుము.

3. అస్మత్ - మాతామహ - మాతుఃపితామహ - మాతుః ప్రపితామహానాం... గోత్రాణాం ... శర్మణాం - వసురుద్రాదిత్య రూపాణాం తృప్యంతామ్ ॥ 3

4. అస్మత్ - మాతామహీ - మాతుః పితామహీ - మాతుః ప్రపితామహీనాం ....గోత్రాణాం ...... దాయీనాం - వసురుద్రాదిత్య రూపాణాం తృప్యంతామ్ ॥ 3

5. ఓం బ్రహ్మాదిస్తంబ పర్యంతం జగత్తృప్యతామ్ ॥[1] 3
సర్వేషాం పిత్రూణామక్షయ పుణ్యలోకావాప్యర్థంఅఖండ పుణ్యతీర్థే ప్రాతఃస్నానమహం కరిష్యే ॥ ఇతి స్నాత్వా ॥

తటే ఉదక ప్రక్షేపణమ్

తతః ఆచమ్య ॥ పిదప స్మృత్యాచమనము చేసి – కొంచము ఒడ్డువైపునకు వచ్చి నీటియందే నిలబడి[2] దిగువన చెప్పబడిన రెండు శ్లోకములను చదువుచు ప్రతి శ్లోకమునకు ఒకమారు చొప్పున దోసిలితో ఉదకమును తీసికొని ఒడ్డునందు భూమిపై విడువవలెను.[3]

1. యన్మయా దూషితం తోయం శారీరమలసంయుతమ్ ।
తస్య పాపవిశుద్ధ్యర్థం యక్ష్మాణం తర్పయామ్యహమ్ ॥

2. అసంస్కారాశ్చ యే కేచిత్ జలాశాః పితరో మమ ।
తేషా మాప్యాయనార్థాయ దీయతే సలిలం మయా ॥

॥ ఇతి తటే హస్తాభ్యాం ఉదకం నిక్షిప్య ॥

---

1. ఆబ్రహ్మస్తంబ పర్యంతం జగత్తృప్యత్వితిక్రమాత్ ।
జలాంజలి త్రయం దద్యాదేతత్ సంక్షేప తర్పణమ్ ॥ *(ఆచారదర్పణమ్)*

2. ఇదం జలస్థేనైవ కార్యమ్ ॥ (ఆచారరత్నమ్)

3. స్నానాంగతర్పణం కృత్వా యక్ష్మణే జలమాహరేత్ ।
అన్యథా కురుతేయస్తు స్నానం తస్యాఫలం భవేత్ ॥ (శౌనకః)

శిఖా నిష్పీడనము

జలమునుండి బయటకు వచ్చి దిగువ శ్లోకమును పఠింపుచు జుట్టు (శిఖ)ను కుడివైపునకు పితృతీర్థము (అంగుష్ఠ-తర్జనీ మధ్యభాగము)తో నీటిని భూమిమీద పిండవలెను-

లతాగుల్మేషు వృక్షేషు పితరో యే వ్యవస్థితాః ।
తే సర్వే తృప్తిమాయాంతు మయోత్సృష్టైః శిఖోదకైః ॥

వస్త్ర నిష్పీడనాదికము[1]

వస్త్రం చతుర్గుణీ కృత్య - ప్రాచీనావీతీ - వస్త్రమ్ నిష్పీడ్య-స్నానముతో తడిసిన వస్త్రమును నాలుగు మడతలుగాచేసి యజ్ఞోపవీతమును ప్రాచీనావీతిగా ధరించి ఈ క్రింది శ్లోకమును పఠించుచు ఒడ్డున నీటిని పిండవలయును-

యే కే చాస్మత్కులే జాతా అపుత్రాః గోత్రిణో మృతాః ।
తే గృహ్ణంతు మయా దత్తం వస్త్రనిష్పీడనోదకమ్ ॥

ఇతి వస్త్రం నిష్పీడ్య ॥ శ్రీరామ - రామ - రామ ॥

తర్వాత వేరొక (పొడి) వస్త్రముచేత దేహము నంతయును శుభ్రముగ తుడుచుకొనవలయును.

స్నానము చేసిన పిమ్మట శరీరమును పొడివస్త్రముతో తుడుచుకొనకుండా, తడిదేహముతో తడి ఆరిపోవువరకు అట్లే నిలబడియుండినచో చాలామంచిదని గోభిల స్మృతికారుని అభిప్రాయము.

---

1. స్నానార్థముపగచ్ఛంతం దేవాః పితృగణైః సహ ।
వాయుభూతాస్తు గచ్ఛంతి తృషార్తాః సలిలార్థినః ॥
నిరాశాః పితరోయాంతి వస్త్ర నిష్పీడనే కృతే ।
తస్మాన్న పీడయేద్ వస్త్రమకృత్వా పితృతర్పణమ్ ॥ (పారాశరః)

పిబంతి శిరసో దేవాః పిబంతి పితరో ముఖాత్ ।
మధ్యతః సర్వగంధర్వా అధస్తాత్ సర్వజంతవః ॥
తస్మాత్ స్నాతో న నిర్మృజ్యాత్ స్నానశాట్యా న పాణినా ।
తిస్రః కోట్యోఽర్ధకోటీ చ యావంత్యంగరుహాణి వై ।
వసంతి సర్వతీర్థాని తస్మాన్న పరిమార్జయేత్ ॥

(గోభిలః)

శిరసు నుండి జారెడు నీటిబిందువులను దేవతలు త్రాగెదరు. ముఖభాగమునుండి జారెడు జలమును పితరులు త్రాగెదరు. మధ్యభాగము నుండి జారెడు ఉదకమును గంధర్వులు త్రాగెదరు. క్రిందిభాగమునుండి పారెడు నీటిని సకలజంతువులు త్రాగును. ముప్పది లేదా పదునైదు కోట్ల తీర్థములు సకల అంగములయందు నివసించును. కావున (నదీ) స్నానానంతరము శరీరాంగములను తుడువకూడదు.'

ఒకవేళ అశక్తులైన యెడల శుభ్రమైన పొడి వస్త్రముతో తుడుచుకొనవలెను.[1] గంగాది తీర్థములయందు స్నానము చేసినమీదట శరీరమును పొడిగుడ్డతో తుడువకుండా ఉండుటకు ప్రత్యేకమైన శ్రద్ధ వహింపవలెను. ఇతరప్రదేశముల యందు తడితో కొన్ని క్షణములు నిలచిన పిదప పొడి వస్త్రముతో శరీరమును తుడుచుకొనవలెను. స్నానానంతరము తడి వస్త్రములతో మల-మూత్రములను విసర్జింపకూడదు.[2]



1. అంగాని శక్తో వస్త్రేణ పాణినా న చ మార్జయేత్ ।
ధౌతాంబరేణ వా ప్రోంఛ్య విభృయాచ్ఛుష్కవాససీ ॥ (దేవలః)

2. స్నానం కృత్వార్ద్ర వస్త్రస్తు విణ్మూత్రం కురుతే యది ।
ప్రాణాయామత్రయం కృత్వా పునః స్నానేన శుద్ధ్యతి ॥ (జాబాలి)

నిత్యస్నాన విధి

(వర్తమానకాలంలో నిత్యస్నానమునకు అందరు స్నానపుగదుల (బాత్ రూముల)నే ఆశ్రయిస్తున్నారు. అది కూడా కుళాయి (Tap) క్రిందనే స్నానము చేస్తున్నారు. కావున బకెట్టులో కుళాయి (Tap) ద్వారా నింపిన నీరునే గంగాజలముగా భావన చేయవలెను. దిగువ చెప్పబడిన విధముగా గంగా ప్రార్థన చేసి, సంకల్పము చెప్పి, మూడు అర్ఘ్యములను విడిచి స్నానము పూర్తిచేయవలెను. అందరికి అనుకూలముగ నుండునట్లు నిత్యము ఆచరణకు వీలుగా సంక్షిప్త స్నానవిధి పేర్కొనబడినది. దైనందిన జీవితంలో స్నానము ఎంతో ముఖ్యమైనది. పవిత్రమైనది. స్నానం వలన జీర్ణశక్తి పెరుగుతుంది. చర్మం కాంతివంతమవుతుంది. మానసిక, శారీరక ఉత్తేజం పెరుగుతుంది. శుద్ధిద్వారా పవిత్రతను చేకూర్చుశక్తి ఒక్క జలమునకే గలదు. నిత్యం వాడుకునే జలము నందు పవిత్రమైన భావనచేసి ఉపయోగించుకొనుట ద్వారా బాహ్యాభ్యంతర శుచిత్వము సిద్ధిస్తుందని ఋషిమతము.)

అథ గంగా ధ్యానమ్: (ముందుగా గంగను క్రింది విధముగా ప్రార్థించవలెను)
తీర్థ రాజాయనమః ॥

శ్లో॥ త్వం రాజా సర్వతీర్థానాం త్వమేవ జగతఃపితా ।
యాచతో దేహి మే తీర్థం సర్వపాపైః ప్రముచ్యతే ॥

శ్లో ॥ యోఽసౌ సర్వగతో విష్ణుః చిత్స్వరూపీ నిరంజనః ।
స ఏవ ద్రవరూపేణ గంగాం భో నాత్ర సంశయః ॥

శ్లో ॥ గంగా గంగేతి యో బ్రూయాత్ యోజనానాంశతైరపి ।
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి ॥

శ్లో ॥ అంబ! త్వద్దర్శనాన్ముక్తిః నజానే స్నానజం ఫలమ్ ।
స్వర్గారోహణసోపానే మహాపుణ్యతరంగిణి ॥

శ్లో ॥ నందినీ నళినీ సీతా మాలినీ చ మహాపగా ।
విష్ణుపాదాఽబ్జసంభూతా గంగా త్రిపథగామినీ ॥

శ్లో॥ భాగీరథీ భోగవతీ జాహ్నవీ త్రిదశేశ్వరీ ।
ద్వాదశైతాని నామాని యత్ర యత్ర జలాశయే ।
స్నానకాలే పఠేన్నిత్యం మహాపాతక నాశనమ్ ॥

శ్లో॥ పుష్కరాద్యాని తీర్థాని గంగాద్యాః సరితస్తథా ।
ఆగచ్ఛంతు పవిత్రాణి[1] స్నానకాలే సదామమ ॥

ఆచమ్య ॥ ఓం కేశవాయ స్వాహా -------ఓం శ్రీకృష్ణాయ నమః ॥ శిఖాం బద్ధ్వా - దేహం ప్రక్షాళ్య (ఆచమించి జుట్టుముడి వేసికొని శరీరము తడియునటుల స్నానము చేయవలెను.)

పునరాచామేత్ : (మరల ఆచమనము చేసి, దిగువ సంకల్పము చెప్పవలెను.)

గోవింద గోవింద శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, (అష్టావింశన్మహాయుగే) కలియుగే, ప్రథమపాదే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన వ్యష్టి శ్రీ--- నామ సంవత్సరే ---అయనే ---- ఋతౌ----- మాసే --- పక్షే ----తిథౌ---- వాసరే శుభవాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే ఏవం గ్రహగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ। మమ ఇహ జన్మని జన్మాంతరేషు మనోవాక్కాయ కర్మభిః జ్ఞానతోఽజ్ఞానతః కాయిక వాచిక మానసిక సాంసర్గిక సకల పాపక్షయార్థం ప్రాతః (సాయం) స్నానమహం కరిష్యే ॥

[అని నీళ్ళు వదలి - మరల స్నానము చేయవలెను. అనంతరము క్రింది విధముగా మూడు అర్ఘ్యములను (దోసిట్లో నీరు నింపుకొని) విడువవలెను]

1. నమః కమలనాభాయ నమస్తే జలశాయినే ।
నమస్తే కేశవాఽనంత గృహాణాఽర్ఘ్యం నమోఽస్తు తే ॥
(ఇతి ప్రథమార్ఘ్యం సమర్పయామి)

---

1. సవి = సంసారము
పవిత్రాణి = సంసారబంధనములనుండి విముక్తిని ప్రసాదించునవి.

2. ఏహి సూర్య సహస్రాంశో తేజోరాశే జగత్పతే ।
అనుకంపయ మాం భక్త్యా గృహాణాఽర్ఘ్యం నమోఽస్తు తే ॥
(ఇతి ద్వితీయార్ఘ్యం సమర్పయామి)

3. ధాతుః కమండలూద్భూతే గంగే త్రిపథగామిని ।
త్రైలోక్యవందితే దేవి గృహాణాఽర్ఘ్యం నమోఽస్తు తే ॥
(ఇతి తృతీయార్ఘ్యం సమర్పయామి)

శ్లో ॥ పుష్యాఽర్కే జన్మనక్షత్రే వ్యతీపాతే చ వైధృతౌ ।
సకృత్‌గోదావరీ స్నానం కులకోటిం సముద్ధరేత్ ॥

శ్లో ॥ శరీరే జర్‌ఝరీభూతే వ్యాధిగ్రస్తే కళేబరమ్ ।
ఔషధం జాహ్నవీతోయం వైద్యోనారాయణో హరిః ॥

శ్లో ॥ హరిగంగే నమోగంగే నమోగంగే నమో నమః ।
సర్వాపరాధినం గంగే సర్వపాపైః ప్రముచ్యతే ॥
మాసోత్తమే మాసమహామాంగల్య మాస మహాపర్వణి
పుణ్యకాలే గంగా గోదావరీ స్నానమహం కరిష్యే ॥
సుస్నాతో భవ ॥ గంగా గోదావరీస్నానఫల సిద్ధిరస్తు ॥

(అంటూ పూర్తి స్నానమును చేయవలయును. ఆ తర్వాత ఉపవస్త్రముతో శరీరమును తుడుచుకొనుచు శుభ్రవస్త్రమును ధరించునంతవరకు దిగువ శ్లోకములను పఠింపవలయును.)

శ్లో॥ విశ్వేశం మాధవం ఢుంఢిం దండపాణిం చ భైరవమ్ ।
వందే కాశీం గుహాం గంగాం భవానీం మణికర్ణికామ్ ॥

శ్లో॥ అయోధ్యా మధురా మాయా కాశీ కాంచీహ్యవంతికా ।
పురీ ద్వారవతీ చైవ సప్తైతే మోక్షదాయకాః ॥

శ్లో ॥ అచ్యుతాఽనంత గోవింద నామోచ్చారణభేషజాత్ ।
నశ్యంతి సకలా రోగాః సత్యం సత్యం వదామ్యహమ్ ॥
(అచ్యుతాయ నమః । అనంతాయ నమః । గోవిందాయ నమః ॥)

॥ ఇతి నిత్య స్నానవిధిః ॥

సముద్రస్నాన విధి

సింధు తీరం ప్రాప్య,[1] సముద్రతీరమును చేరి,

తత్ర ధనుర్బాణౌ లిఖిత్వా, అచట (ఇసుక/మట్టిలో) ధనుస్సు, బాణము, గుర్తులను వ్రాయవలెను.

తన్మధ్యే ఇదం శ్లోకం లిఖిత్వా - వాటిమధ్యలో ఈ క్రింది శ్లోకమును లిఖింపవలెను-

శ్లో॥ రఘువీర పదాంభోజ పవిత్రీకృత పాంసవే।
దశకంఠ శిరచ్ఛేద హేతవే సేతవే నమః॥

ఆచమ్య। [2] । ప్రాణానాయమ్య॥ (ఆచమనము చేసి, ప్రాణాయామమును చేయవలయును. ఆ తర్వాత సంకల్పమును చెప్పవలెను.)

---

1. అశ్వత్థసాగరౌ సేవ్యౌ । న స్పృష్టవ్యౌ కదాచన ।
అశ్వత్థం మందవారే తు । సాగరం పర్వణి స్పృశేత్ ॥

(అనగా - రావిచెట్టు, సముద్రము అను ఈ రెండూ సేవింపదగినవి. కాని, వాటిని ముట్టరాదు. అయితే శనివారమునాడు రావిచెట్టును, పున్నమి, అమావాస్యలయందు సాగరమును స్పృశింపవచ్చును.)

2. అత్ర సముద్రోదకే నాచమనం న కార్యం । కింతు । ఉదకాంతరేణైవ ॥ తథాచోక్తం అక్షారాభిరద్భిరాచామే దితి ॥ (అనగా - సముద్ర ఉదకము ఉప్పునీటితో కూడినది. కనుక అట్టి సముద్రజలముతో ఆచమనము చేయరాదు. వేరే జలముతో ఆచమనము చేయవలెనని చెప్పబడినది.) తత్రైవాచమన యోగ్యస్థలాని :

శ్లో॥ గోకర్ణే చ ప్రభాసే చ గంగాసాగర సంగమే । జగన్నాథే రామసేతావబ్ధా వాచమనం చరేత్ ॥ (అనగా - గోకర్ణక్షేత్రమునందు, ప్రభాసక్షేత్రమునందు, గంగాసాగర సంగమ స్థలమునందు, జగన్నాథ క్షేత్రమునందు, సేతువుయందు సముద్రజలముతో ఆచమనము చేయవచ్చును.)

.... ఏవంగుణ విశిష్టే శుభేఽభ్యుదయ ముహూర్తే శ్రీపరమేశ్వర ముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । సింధుస్నాన మహం కరిష్యే ॥ ఇతి సంకల్ప్య (అని సంకల్పము చేయవలెను.)

శ్లో॥ కేతవే రామచంద్రస్య మోక్షమార్గైకహేతవే ।
సీతాయా మానసాంభోజ భానవే సేతవే నమః ॥

శ్లో॥ యానికానిచ పాపాని .... రక్ష రక్ష జనార్దన ॥[1]

(మూడుసార్లు ఆత్మప్రదక్షిణము చేయవలెను.)

(మంత్రః-1)

స॒ము॒ద్రాయ॑ వ॒యునా॑య॒ సింధూ॑నా॒ం పత॑యే॒ నమః॑ । న॒దీనా॒గ్॒ం సర్వా॑సాం పి॒త్రే జు॑హు॒తా వి॒శ్వక॑ర్మ॒ణే విశ్వాఽహోఽమ॑ర్త్యగ్ం హ॒విః ॥ (ఇతి నమస్కృత్య॥ (అని సముద్రునకు నమస్కరింపవలెను.)

రత్నహరీతక సహితాని యజ్ఞోపవీతాని సింధౌ ప్రక్షిప్య ॥ (రత్నహరీతక ఫలసహితములగు యజ్ఞోపవీతములను సముద్రమునందు సమర్పింపవలెను.)

శ్లో॥ పిప్పలాదాత్సముత్పన్నే కృత్యే లోకభయంకరే ।
పాషాణం తే మయాదత్త మాహారార్థం ప్రకల్ప్యతామ్ ॥

(తదుపరి దిగువ విధముగా ప్రార్థింపవలయును.)

శ్లో॥ విశ్వాచీ చ ఘృతాచీ చ విశ్వయోనే విశాంపతే ।
సాన్నిధ్యం కురు మే దేవ సాగరే లవణాంభసి ॥ 1

శ్లో॥ త్రితత్త్వాత్మక మీశానం నమో విష్ణుముమాపతిమ్ ।
సాన్నిధ్యం కురు మే దేవ సాగరే లవణాంభసి ॥ 2

1. పూర్తి శ్లోకపాఠమును పుట సంఖ్య 350లో చూడుము.

శ్లో॥ నమస్తే విశ్వగుప్తాయ నమో విష్ణురపాంపతే ।
నమో జలధిరూపాయ నదీనాం పతయే నమః ॥ 3

ఇతి నమస్కృత్య (అని ప్రార్థనపూర్వకముగా నమస్కరింపవలెను.)

శ్లో॥ నమస్త జగదాధార! శంఖచక్ర గదాధర! ।
దేవ! దేహి మమానుజ్ఞాం తవ తీర్థనిషేవణే ॥

ఇత్యనుజ్ఞాం స్వీకృత్య ॥ (అని స్నానము చేయుటకై వినయముతో సముద్రుని అనుమతిని స్వీకరింపవలెను.)

(మంత్రః-2)

అగ్నిశ్చ యోని ర్రవిశ్చ దేహో రేతోఽథవా మృత్యుర్రమృతస్యనాభిః ।
ఏతచ్ఛ్రుభం పాండవసత్యవాక్యం శ్రుత్వాఽవగాహేత పతిం నదీనామ్ ॥

(అని పఠించి)

తతః స్నాత్వా ॥ అనంతరము స్నానము చేసి,

"ఆపోహిష్ఠామయోభువ" - ఇతి తిసృభిః, "హిరణ్యవర్ణా" ఇతి చతసృభిః" పవమానస్సువర్జన" - ఇత్యేతే నానువాకేన చ స్నాయాత్ ॥ [1]
(అనగా – "ఆపోహిష్ఠా", "హిరణ్యవర్ణా", "పవమానస్సువర్జన" అను మంత్రములచేత స్నానము చేయవలయును.)

ఆచమ్య । ప్రాణానాయమ్య ॥ (ఆచమన, ప్రాణాయామములను చేయవలెను.)

ఏవంగుణ .... ప్రీత్యర్థం సింధుస్నానాంగ అర్ఘ్యప్రదానం కరిష్యే ॥ (అని సంకల్పించి)

శ్లో॥ సర్వరత్నోద్భవ! శ్రీమన్! సర్వరత్నకరోయతః ।
సర్వరత్న ప్రదాతస్త్వం గృహాణార్ఘ్యం మహోదధే ॥

1. ఈ మంత్రములను పుట సంఖ్య 66, 67లలో చూడుము.

ఇత్యర్ఘ్యం దత్వా ॥ (అని రత్నాకరుడైన సముద్రునకు అర్ఘ్యము నీయవలెను.)

ఉదకాంతరేణాచమ్య । ప్రాణానాయమ్య ॥ (అని వేరేనీటితో ఆచమనము చేసి ప్రాణాయామము చేయవలెను.) ఏవంగుణ .... ప్రీత్యర్థం సింధుస్నానాంగ పిప్పలాది తర్పణం కరిష్యే ॥ (అని సంకల్పించి, తూర్పుముఖముగా ఉండి, సవ్యముతో దేవతర్పణ విధానముగా[1] తర్పణము చేయవలెను.)

శ్లో॥ పిప్పలాదం వికణ్వం చ కృతాంతం జీవనే(కే)శ్వరమ్ ।
వసిష్ఠం వామదేవం చ పరాశరమపాంపతిమ్ ॥ 1

శ్లో॥ వాల్మీకం నారదం చైవ వాలఖిల్యాం స్తథైవ చ ।
నలం నీలం గవాక్షం చ గవయం గంధమాదనమ్ ॥ 2

శ్లో॥ జాంబవంతం హనూమంతం సుగ్రీవం చాంగదం తథా ।
మైందం చ ద్వివిదం చైవ వృషభం శరభం తథా ॥ 3

శ్లో॥ రామం చ లక్ష్మణం చైవ సీతాం చైవ యశస్వినీమ్ ।
ఏతాం స్తు తర్పయే ద్విద్వాన్ జలమధ్యే విశేషతః ॥ 4

శ్లో॥ ఆబ్రహ్మస్తంబపర్యంతం యత్కించిత్ సచరాచరమ్ ।
మయా దత్తేన తోయేన తృప్తిమేవాభిగచ్ఛతు ॥ 5

తర్పణ విధానము

1. పిప్పలాదం తర్పయామి
2. వికణ్వం తర్పయామి
3. కృతాంతం తర్పయామి
4. జీవ(కే)నేశ్వరం తర్పయామి
5. వసిష్ఠం తర్పయామి
6. వామదేవం తర్పయామి
7. పరాశరం తర్పయామి
8. అపాంపతిం తర్పయామి

1. దేవతర్పణవిధానమును పుటసంఖ్య 135, నందు చూడుము.

9. వాల్మీకిం తర్పయామి	19. సుగ్రీవం తర్పయామి
10. నారదం తర్పయామి	20. అంగదం తర్పయామి
11. వాలఖిల్యాన్ తర్పయామి	21. మైందం తర్పయామి
12. నలం తర్పయామి	22. ద్వివిదం తర్పయామి
13. నీలం తర్పయామి	23. వృషభం తర్పయామి
14. గవాక్షం తర్పయామి	24. శరభం తర్పయామి
15. గవయం తర్పయామి	25. రామం తర్పయామి
16. గంధమాదనం తర్పయామి	26. లక్ష్మణం తర్పయామి
17. జాంబవంతం తర్పయామి	27. సీతాం తర్పయామి
18. హనూమంతం తర్పయామి	28. యశస్వినీం తర్పయామి

ఇతి తర్పయిత్వా ॥ అని ఒక్కొక్కరికి రెండేసిమార్లు తర్పణము చేయవలయును.)

శ్లో॥ ఆబ్రహ్మస్తంబపర్యంతం యత్కించిత్ సచరాచరమ్ ।
మయా దత్తేన తోయేన తృప్తిమేవాభిగచ్ఛతు ॥
ఇత్యంజలిం దద్యాత్ ॥

స్నానానంతరం యథాశక్తి గోదానాదికం బ్రాహ్మణాయ దద్యాత్ ॥ (స్నానము చేసిన పిమ్మట శుభ్రవస్త్రమును ధరింపవలయును. ఈ విధిని గురించి పుటసంఖ్య 98లో చూడవచ్చును. అనంతరము యథాశక్తిగా గోదానము, హిరణ్యదానము వంటివాటిని బ్రాహ్మణునకు ఈయవలయును.)

॥ ఇతి సముద్రస్నాన విధిః ॥



పుష్కర స్నాన విధి

(గంగా మొదలగు నదులకు పుష్కరకాలము వచ్చినప్పుడు ఆయా నదులలో పవిత్రస్నానము చేయుటకుగాను శాస్త్రవిధానము పేర్కొనబడినది.)

ఏవంగుణ..... శుభతిథౌ సిధ్యర్థం (గంగ) (మేషంగతే దేవగురౌ ఇతి గంగాయాః । సింహం గతే దేవగురౌ ఇతి గోదావర్యాః । కన్యాగతే దేవగురౌ ఇతి కృష్ణా నద్యాః ॥) సార్ధత్రికోటి పుష్కర ప్రయుక్త గంగా ॥ (గోదావరీ) (కృష్ణా) ఇత్యాది మహానదీ స్నాన మహం కరిష్యే ॥

శ్లో॥ పిప్పలాదా త్సముత్పన్నే కృత్తేలోక భయంకరి । పాషాణంతే మయాదత్త । (సైకతంతే) (మృత్తికాంతే) మాహారార్థం ప్రకల్ప్యతామ్ ॥

॥ ఇతి గంగా నద్యాం త్రివారం బదరీఫల మాత్ర మృత్తికాం విక్షిపేత్॥ (రేగుపండు పరిమాణము మట్టిని తీసికొని మూడుసార్లు నదీజలమునందు సమర్పింపవలెను.)

శ్లో॥ కృష్ణవేణీతి యో బ్రూయాత్ సప్త జన్మార్జి తాన్యపి ।
మహాపాపాని నశ్యంతి విష్ణులోకం స గచ్ఛతి ॥

శ్లో ॥ పుష్యార్కే జన్మనక్షత్రే వ్యతీపాతే చ వైధృతౌ ।
సకృత్గోదావరీ స్నానం కులకోటిం సముద్ధరేత్ ॥

శ్లో॥ పావనిత్వం జగత్పూజ్యే సర్వతీర్థ మయే శుభే ।
త్వయి స్నాతు మనుజ్ఞాం మే దేహి గంగే (కృష్ణే) (గోదే) మహానది ।
కన్యాగతే దేవగురౌ పితౄణాంతారణాయ చ ।
సర్వపాప విముక్త్యర్థం తీర్థస్నానం కరోమ్యహమ్ ॥

శ్లో॥ తీర్థరాజ నమస్తుభ్యం సర్వలోకైక పావన ।
త్వయిస్నానం కరోమ్యద్య భవబంధ విముక్తయే ॥

శ్లో॥ కన్యాసురౌ గిరిజే దేవిభద్రే బ్రహ్మాండ భాండేఽపి చ యాని సంతి।
దివ్యంతరిక్షే భువినాగలోకే సర్వాణితీర్థాని తవోదరేస్యుః ॥

శ్లో॥ తీర్థాని నద్యశ్చ తథా సముద్రాః క్షేత్రాణ్యరణ్యాని తథా క్రమాశ్చ।
వసంతి సర్వాణిచ సర్వరూపాః। గంగానదీమేషగతేఽమరేజ్యే ॥
(కృష్ణానదీ కన్యగతే సురేజ్యే) గోదానదీ సింహగతే సురేజ్యే)

శ్లో॥ గిరిజేతే నమస్తుభ్యం మహాదేవస్య వల్లభే!।
స్నానేనానేన మే పాపం హర శ్రీహర రూపిణి ॥

మహాపాతకకోటీని బహుజన్మార్జితాన్య పి।
హర్తుం త్వత్తోధికా దేవి నాన్యాస్తీహ పరిద్వరే ॥

స్నానాత్త్రిస్సప్త మనుజాన్ పితృమాతృ కులోద్భవాన్।
ముక్తిం ప్రాపయితుం గంగే (కృష్ణే) (గోదే) త్వత్సమీప
ముపాగతః॥

తస్మాద్విష్ణ్వంగ సంభూతే త్వయి స్నానం కరోమ్యహమ్ ॥
అనేన విధినా స్నానం గంగా నద్యాం సమాచరేత్ ॥

ఇతి ప్రథమ స్నానం కృత్వా ॥ పునఃసంకల్ప్య॥ (అని మొదటిసారి స్నానము చేసి తిరిగి సంకల్పించవలెను.)

శ్లో॥ కన్యాగతే దేవగురౌ తీర్థరాజాన్వితేఽమలే।
త్వయి స్నానం కరోమ్యద్య గిరిజేఽహం పరిద్వరే ॥

ఇతి ద్వితీయ స్నానం కృత్వా ॥ అని రెండవమారు స్నానము చేసి తిరిగి సంకల్పము చేయవలెను) తత శ్శరీర శుధ్యర్థం అఘమర్షణ స్నాన మహం కరిష్యే ॥ ఇతి సంకల్ప్య ॥ ఆపోహిష్ఠా మయో భువ

ఇతి పంచాఘమర్షణానువాకాన్ పఠిత్వా ॥[1] మార్జనం కుర్యాత్॥
(ఆపోహిష్ఠా అనెడు ఐదు మంత్రాలను చెప్పుచూ, జలముతో మార్జనము చేసికొనవలయును.)

శ్లో॥ మమదేహ విశుద్ధ్యర్థ మఘమర్షణ మంత్రతః ।
గంగానది మహాదేవి త్వాయి స్నానం కరోమ్యహమ్ ॥
ఇతి తృతీయ స్నానం కృత్వా ॥ (అని మూడవసారి స్నానము చేయవలెను) తతః పిత్ౄన్ సముద్దిశ్య । దక్షిణాభిముఖోభవేత్ ॥ అపసవ్యేన తృప్యేత । సవ్యేన స్నానమాచరేత్ ॥ (పితృదేవతలను ఉద్దేశించి దక్షిణమువైపు తిరిగి తమ పితృదేవతలను స్మరించి, నమస్కరించి, సవ్యముగ స్నానము చేయవలెను) ఇతి చతుర్థ స్నానం కృత్వా ॥ తత స్సంకల్ప్య ॥ విధినా ప్రవాహాభిముఖో భవేత్ ॥ స్నాన సాద్గుణ్య సిద్ధ్యర్థం ప్రసన్నార్ఘ్యాణి కారయేత్ ॥ (నాల్గవసారి స్నానము చేసిన తర్వాత తిరిగి సంకల్పించి ప్రసన్నార్ఘ్యమును విడువవలయును.)

శ్లో॥ **గంగాయై తీర్థరాజాయ ధిషణాయాది విష్ణవే ॥
శివాయ సర్వ దేవేభ్యో మునిభ్యోఽర్ఘ్యాణి కారయేత్ ॥
ఏవంగుణ .... సిద్ధ్యర్థం కన్యాగతే దేవగురౌ సార్థ త్రికోటితీర్థ పుష్కర ప్రయుక్త శ్రీగంగా మహానద్యా మధునా మయా కృత స్నాన సాద్గుణ్య సిద్ధ్యర్థం గంగానదీ తీర్థరాజ జీవ హరి హర సుర మనుష్యేభ్యః ప్రత్యేకం సకృత్సకృత్ ప్రసన్నార్ఘ్య ప్రదానాని కరిష్యే ॥ (ప్రదానం కరిష్యేతి చ వక్తవ్యం) ఇతి సంకల్ప్య ॥**
(అని ఇట్లు సంకల్పించి నదీప్రవాహమునకు ఎదురుగా నిలిచి దోసిట్లో నీరు తీసికొని, దిగువ చెప్పినవిధముగా ఎనిమిది (8) మార్లు అర్ఘ్యమును విడువవలెను.)గంగానదీ ప్రవాహాభిముఖోభూత్వా అంజలావుదకం గృహీత్వా ॥

1. ఆపోహిష్ఠా అనెడు ఈ ఐదు మంత్రాలు పుటసంఖ్య 66, 67లలో చూడుము.

శ్లో॥ గంగానది మహాదేవి సర్వపాప హరేఽమలే ।
స్నాన సాద్గుణ్య సిద్ధ్యర్థ మిదమర్ఘ్యం దదామ్యహమ్ ॥
గంగానద్యై నమః - ఇదమర్ఘ్యం సమర్పయామి ॥
2. తీర్థరాజ మహాభాగ సర్వతీర్థ సమావృత ।
ఇదమర్ఘ్యం మయా దత్తం గృహాణ వరదోభవ ॥
తీర్థరాజాయనమః - ఇదమర్ఘ్యం సమర్పయామి॥
3. బృహస్పతే సురాధ్యక్ష సర్వదేవసుసంస్కృత ।
ఇదమర్ఘ్యం ప్రదాస్యామి సంగృహాణ మహామతే ॥
బృహస్పతయే నమః - ఇదమర్ఘ్యం సమర్పయామి ॥
4. శ్రీరమానాథ! శ్రీవిష్ణో! గంగోద్భవ పదాంబుజ ।
సంగృహాణ జగన్నాథ! ఇదమర్ఘ్యం దదామ్యహమ్ ॥
విష్ణవే నమః - ఇదమర్ఘ్యం సమర్పయామి ॥
5. ఉమానాథ! మహాదేవ! గంగాధర! మహేశ్వర!
ఇదమర్ఘ్యం మయాదత్తం సంగృహాణేఽశ త్ర్యంబక ॥
శివాయనమః - ఇదమర్ఘ్యం సమర్పయామి ॥
6. బ్రహ్మేంద్రాగ్ని ముఖాస్సర్వే సురాః పుణ్యఫలప్రదాః ।
ఇదమర్ఘ్యం ప్రదాస్యామి గృహ్ణీష్వ విధినాఽధునా ॥
బ్రహ్మాది సర్వదేవేభ్యో నమః - ఇదమర్ఘ్యం సమర్పయామి ॥
7. వశిష్ఠో గౌతమోఽత్రిశ్చ భారద్వాజో మృకండుజః ।
విశ్వామిత్రో దేవలశ్చ తుభ్యమర్ఘ్యం దదామ్యహమ్ ॥
వశిష్ఠాది మునిభ్యో నమః - ఇదమర్ఘ్యం సమర్పయామి ॥
8. గంగాద్యాశ్చ మహానద్యో యాశ్చపుణ్యా స్సమాగతాః ।
ఇదమర్ఘ్యం ప్రదాస్యామి గృహ్ణీష్వ విధినాఽధునా ॥
గంగాది సర్వనదీభ్యో నమః - ఇదమర్ఘ్యం సమర్పయామి ॥

॥ ఇతి గంగాదిమహానదీనాం పుష్కరస్నాన విధి స్సమాప్తా ॥



కార్తిక స్నాన విధి

న కార్తిక సమో మాసః న దేవః కేశవాత్పరమ్ ।
న చ వేద సమం శాస్త్రం న తీర్థం గంగయాసమమ్ ॥

'కార్తికమాసమునకు సమానమైన మాసములేదు. విష్ణుదేవునితో సమానమైన దేవుడు లేడు. వేదంతోసమానమైన శాస్త్రమూ లేదు. గంగతో సమానమైన తీర్థములేదు' అని పురాణేతిహాసాలు పేర్కొన్నవి. హరిహరులిద్దరికీ ప్రీతికరమైన కార్తికమాసం పరమపావనమైనది. ఈ మాసంలో స్నానము, పూజాజపాదులు, దానము, దీపదానము, వనభోజనములు వంటి విధులను పాటించినచో జన్మజన్మల సంచిత పాపాలన్నీ పటాపంచలై మోక్షం సిద్ధిస్తుందని శాస్త్రవచనము. కార్తికమాసవిధులలో "వనభోజనం" ఒకటి. ఈ వనభోజనాలు చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరికీ ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించునని చెప్పటంలో సందేహంలేదు.

ప్రతి సంవత్సరము ఆశ్వీయుజ పూర్ణిమ నుండి ప్రారంభించి కార్తిక పూర్ణిమ నాటికి కార్తిక స్నానమును ముగించవలెను. కార్తికమాసమునందు దీక్షగా స్నానము చేయుట ఎంతో ప్రశస్తమైనది. పవిత్రమైనది. పుణ్యప్రదమైనది. బ్రాహ్మీముహూర్తమునందే నిద్రనుండి లేచి నిత్యకృత్యములు ముగించుకొని సూర్యోదయమునకు ముందే స్నానము చేయవలెను. ఉసిరికాయ గంధము లేదా చూర్ణమును శరీరమునకు రుద్దుకొని స్నానము చేయవలెను. ఉసిరికాయ ఆరోగ్యవంతమైనది. ఇది ఆయుర్వేద ఔషధము. ఉసిరిక గంధము, రసము లేదా చూర్ణమును శరీరమునకు లేపనము చేసి స్నానము చేయుటవలన శరీర సౌందర్యము కాపాడబడును. చర్మము కోమలముగా, సున్నితముగా మారును. శీతబాధనుండి కాపాడబడును. శరదృతువు, కార్తికమాసమునందు నిత్యము ఉసిరిచెట్టును పూజించి, ప్రదక్షిణములు చేయుటవలన అనేక శరీరరుగ్మతలు సమసిపోవును. బుద్ధి కుశలత వృద్ధినొందును. ముఖవర్చస్సు పెరుగును. భూతప్రేతాది గ్రహబాధలు మటుమాయమైపోవును.

ఉసిరికచెట్టుకు "ధాత్రీనారాయణము" అని పేరు. కావున ఉసిరిచెట్టును ధాత్రీ నారాయణ స్వరూపముగా భావించి పూజించిన యెడల ఇహ, పర సౌఖ్యములు లభించుననుటలో సందేహమక్కరలేదు.

ఇంతేగాక, ఉసిరికాయలో ఉన్నంత 'విటమిన్-సి' మరెందులోనూ లేదని శాస్త్రజ్ఞులు పరిశోధించి వెల్లడించినారు. ఆయుర్వేద వైద్యవిధానంలో 'ఉసిరిక'కు ప్రముఖ స్థానం ఈయబడినది. ఆయుర్వేదంలో ఉసిరికను ఉపయోగించి రక్తస్రావం, విరేచనాలు, ఎసిడిటి, నేత్రవ్యాధులు వంటి అనేక వ్యాధుల నివారణకు ఔషధాలను తయారుచేయుదురు. ఉసిరికాయతో చేయబడిన మురబ్బా (లేహ్యము)ను, ఊరగాయను ప్రతినిత్యము వాడుకొనుటవలన అనేక ప్రయోజనాలు చేకూరును.

ఇంతటి దివ్యౌషధమైన ఉసిరిక చెట్టును పూజించునప్పుడు, దానిక్రింద కూర్చుని భోజనం చేయునప్పుడు, ఆ చెట్టు గాలిని పీల్చుటవలన పైత్యప్రకోపం శమించి, అనేక ఆరోగ్య ప్రయోజనములు శరీరమునకు చేకూరును.

నిత్యస్నానవిధి[1] ప్రకారంగా స్నానమును ముగించిన పిమ్మట ఈ దిగువన పేర్కొనిన విధముగా భగవంతుని ప్రార్థించి ప్రత్యేకముగా దోసిలితో జలమును తీసికొని మూడుమార్లు అర్ఘ్యములను విడువవలయును.

ప్రార్థన

కార్తికేఽహం కరిష్యామి ప్రాతఃస్నానం జనార్దన! ।
ప్రీత్యర్థం తవ దేవేశ జలేఽస్మిన్ స్నాతుముద్యతః ॥

(అని ప్రార్థించిన పిదప)

అద్య............ శుభతిథౌ కార్తిక దామోదర ప్రీత్యర్థ విశేషార్ఘ్యదానం కరిష్యే॥ (అని సంకల్పమును చెప్పినమీదట ఒక్కొక్క అర్ఘ్యమును మూడుమార్లు విడువవలెను.)

1. నిత్యస్నానవిధి గురించి పుటసంఖ్య 79లో చూడుము.

1. నమః కమలనాభాయ నమస్తే జలశాయినే ।
నమస్తేఽస్తు హృషీకేశ గృహాణాఽర్ఘ్యం నమోఽస్తు తే ॥
ఇతి ప్రథమార్ఘ్యం సమర్పయామి ॥

2. నిత్యనైమిత్తికే కృష్ణ కార్తికే పాపనాశినే ।
గృహాణాఽర్ఘ్యం మయాదత్తం రాధయా సహితో హరే ॥
ఇతి ద్వితీయార్ఘ్యం సమర్పయామి ॥

3. అచ్యుతాఽనంత గోవింద! అచ్యుతాఽనంత గోవింద! ।
గోవిందాఽచ్యుత మాధవ! గృహాణాఽర్ఘ్యం నమోఽస్తు తే ॥
ఇతి తృతీయార్ఘ్యం సమర్పయామి ॥

శ్లో॥ గోవర్ధనధరం వందే గోపాలం గోపరూపిణమ్ ।
గోకులోత్సవమీశానం గోవిందం గోపికాప్రియమ్ ॥

– అని ప్రార్థించి అనంతరము "గోవిందాచ్యుత మాధవ" అని (11) పదునొకండుమార్లు స్మరింపవలెను.

॥ ఇతి కార్తిక స్నానవిధి ॥



కార్తిక పూజ

స్నానము ముగించిన పిమ్మట శుభ్రమైన పొడివస్త్రములు ధరించవలెను. తర్వాత ఉసిరికచెట్టు వద్దకు వెళ్ళి[1] ధాత్రీ నారాయణ స్వరూపంగా ఆ చెట్టును భావించి పసుపు, కుంకుమ, గంధాదులతో సభక్తికంగా పూజించి, చివరగా క్రింద పేర్కొనిన (21) ఇరువది ఒక్క నామములతో ఒక్కొక్క నామముతో ఒక ప్రదక్షిణము చొప్పున (21) ఇరువది ఒక్క పర్యాయములు ప్రదక్షిణములను చేయవలెను. ఉసిరిక చెట్టుక్రింద సాలగ్రామాన్నిగానీ, శ్రీమహావిష్ణువు లేదా పరమశివుని పటమునుగానీ ఉంచి పూజించినచో మరింత విశేషపుణ్యప్రదముగా ఉండును.

1. ఉసిరిక చెట్టు వద్దకు వెళ్ళలేనివారు, ఇంటిలోగల తులసికోటలో ఉసిరికచెట్టు కొమ్మను పెట్టుకొని కూడా పూజా, ప్రదక్షిణములను చేయవచ్చును.

1. ఓం శ్రీ ధాత్ర్యై నమః
2. ఓం శ్రీ మేధాయై నమః
3. ఓం శ్రీకమలాయై నమః
4. ఓం శ్రీ లోకమాత్రే నమః
5. ఓం శ్రీ కమనీయాయై నమః
6. ఓం శ్రీ జగద్ధాత్ర్యై నమః
7. ఓం శ్రీ సుధాత్ర్యై నమః
8. ఓం శ్రీ విశ్వరూపాయై నమః
9. ఓం శ్రీ శాంత్యై నమః
10. ఓం శ్రీ కాంత్యై నమః
11. ఓం శ్రీ ప్రకృత్యై నమః
12. ఓం శ్రీ మహాలక్ష్మ్యై నమః
13. ఓం శ్రీ విష్ణుపత్న్యై నమః
14. ఓం శ్రీ రమాయై నమః
15. ఓం శ్రీ ఇందిరాయై నమః
16. ఓం శ్రీ కళ్యాణ్యై నమః
17. ఓం శ్రీ సావిత్ర్యై నమః
18. ఓం శ్రీ గాయత్ర్యై నమః
19. ఓం శ్రీ అవ్యక్తాయై నమః
20. ఓం శ్రీ సురూపాయై నమః
21. ఓం శ్రీ అబ్ధిభవాయై నమః

ప్రార్థన

1. ధాత్రీదేవి! నమస్తుభ్యం సర్వపాపక్షయంకరి ।
పుత్రాన్‌దేహి మహాప్రాజ్ఞే యశోదేహి బలం చ మే ॥
2. ప్రజ్ఞాం మేధాం చ సౌభాగ్యం విష్ణుభక్తిం చ శాశ్వతీమ్ ।
నిరోగం కురు మాం నిత్యం నిష్పాపం కురు సర్వదా ॥

(అని ప్రార్థించి నమస్కరింపవలెను.)

వనభోజనములకు వెళ్ళినప్పుడు కూడా ఉసిరిక చెట్టుకు పైవిధంగా పూజాప్రదక్షిణములు చేసి, వండిన వంటకములను నైవేద్యము పెట్టవలెను. దీపదానమును చేయవలెను. ఆ తర్వాత బంధు, మిత్రులతో కలిసి వనభోజనము చేయవలెను. ఉసిరిక చెట్టుక్రింద కూర్చొని పనస ఆకులో భోజనం చేయాలని శాస్త్రవచనం. ఈవిధంగా వనభోజనం చేసినవారికి వేయి అశ్వమేధయాగాలు చేసిన పుణ్యఫలం లభించునని వివిధ పురాణములు చెప్పుచున్నవి.

॥ ఇతి కార్తిక పూజా ॥

॥ స్నానప్రకరణము సమాప్తము ॥



వస్త్రధారణ విధి

నదీతీరమునందు తడి వస్త్రములను క్రింది భాగమునుండి విడువవలెను. కాని, ఇంటియందు స్నానముచేసిన పిమ్మట తడి వస్త్రములను పై భాగమునుండి విడువవలెను.[1] విడిచిన తడి వస్త్రములను నాలుగు భాగములుగా మడత చేసి నీటిని పిండవలెను. పిండిన వస్త్రమును ఎడమప్రక్కన పెట్టి నదీజలమునకు బయట అనగా – ఒడ్డునందు రెండు పర్యాయములు ఆచమనము చేయవలెను.[2] పిండిన (తడి) వస్త్రమును భుజముపైన ధరించుట పనికిరాదు. ఒకవేళ ధరించినచోతర్వాత చేయబడు కర్మలు నిష్ఫలములగును. కనుక తిరిగి మరల స్నానము చేయవలయును.[3] తడిగుడ్డలను ఎప్పుడూ ధరించకూడదు.[4] అట్లే ఇతరులు ధరించిన, వాడుకొన్న వస్త్రములను కూడా ధరించుట పనికిరాదు.[5] వీలయినంతవరకు ఎవరి గుడ్డలను వారే ధరించుట ఉత్తమము. స్నానానంతరము మరొక వస్త్రముచేత దేహమును తుడుచుకొనవలయును. వట్టి చేతితో కూడ తుడుచుకొనగూడదు. స్నానము చేసి వస్త్రములను ధరించిన పిమ్మట తలనుండి నీరు కారకూడదు. ఒకవేళ అట్లైనచో తిరిగి స్నానము చేయవలెను.[6]

నీటిలో తడిపిన లేదా ఉతికిన వస్త్రమును తూర్పు దిశనుండి ప్రారంభించి పశ్చిమమువైపునకు లేదా దక్షిణమునుండి ఉత్తరమువైపునకు పూర్తిగా

---

1. ఊర్ధ్వముత్తారయేద్ వస్త్రం గృహే నద్యాం త్వధస్త్యజేత్ ॥ *(బోధాయనస్మృతి)*
2. వస్త్రం చతుర్గుణీ కృత్య నిష్పీడ్య పదశం తథా ।
వామప్రకోష్ఠే నిక్షిప్య స్థలస్థో ద్విరాచమేత్ ॥ *(జాబాలి స్మృతి)*
3. నిష్పీడ్య ధౌతవస్త్రం చ యది స్కంధే వినిక్షిపేత్ ।
తదాసురం భవేత్ కర్మ పునః స్నానం విశోధనమ్ ॥ *(యమస్మృతి)*
4. న చైవార్ద్రాణి వాసాంసి నిత్యం సేవేత మానవః ॥ *(మహాభారతం.అను.104-52)*
5. తథా నాన్యధృతం ధార్యమ్ ॥
(మహాభారతం.అను.104-86, విష్ణుధర్మోత్తర. 3.-233-23)
6. స్నాతోనాంగాని నిమృజేత్ స్నాన శాట్యా న పాణినా ।
అన్యైనైకేన వస్త్రేణ న తిష్ఠన్ పరిమార్జయేత్ ॥
స్నానం కృత్వా ధృతే వస్త్రే పతితాం కేశబిందవః ।
తత్స్నానం నిష్ఫలం విద్యాత్ పునః స్నానేన శుద్ధ్యతి ॥

విప్పవలయును. (విస్తరింపవలెను). ఇందుకు విరుద్ధముగా విప్పినయెడల ఆ వస్త్రము అపరిశుభ్రమైనదిగా పరిగణింపబడును. అట్టి వస్త్రమును తిరిగి నీటితో ఉతుకవలయును.[1] జలమునందు పొడివస్త్రముతో మరియు స్థలమునందు అనగా నేలపైన తడి వస్త్రముతో ఆచమనము, తర్పణము, జపము ఇత్యాది కృత్యములను చేయుట పనికిరాదని గమనింపవలెను.[2]

తడిగుడ్డలను జలమునందు పిండకూడదు.[3]

ఎనిమిదిమూరలు గలది, తెల్లనిది, అంచుకమ్మి గలది, ఉతుకబడినది, పొడిది అగు వస్త్రమును ధరింపవలెను. ఈవిధమగు వస్త్రమును ధరించినవారి సర్వకర్మలును పవిత్రములు అగును.[4]

మూడు కచ్చ (గోచి)లు పోసి ధోవతిని ధరించవలయును. కచ్చ లేదా కచ్ఛము అనగా గోచి అని అర్థము. ధోవతిని ధరించునపుడు ఒక గోచి వెనకవైపునకు ఉండును. రెండవగోచి నాభివద్దను, ఇక మూడవది రెండవ గోచికి ఎడమవైపున ఉంచబడును. ఈవిధముగా మూడు గోచుల క్రమముతో ధోవతిని ధరించిన ద్విజుడు మునీశ్వరునిగా పరిగణింపబడును.[5] "దక్షిణోత్తరయోః కక్ష్యోః

---

1. ప్రాగగ్రముదగగ్రం వా ధౌతం వస్త్రం ప్రసారయేత్ ।
పశ్చిమాగ్రం దక్షిణాగ్రం పునః ప్రక్షాళనాచ్ఛుచిః ॥ *(శాతాతపస్మృతి)*
2. ఆర్ద్రవాసా జలేకుర్యాత్ తర్పణాచమనం జపమ్ ।
శుష్కవాసాః స్థలే కుర్యాత్ తర్పణాచమనం జపమ్ ॥ *(హారీత స్మృతి)*
గమనిక : ఒకవేళ అప్పటికప్పుడు పొడివస్త్రము లభించని యెడల తడివస్త్రమును గట్టిగా పిండి, విప్పి ఏడుమార్లు గాలిలో విదిలించి ఊపినచో, అది పొడివస్త్రముగా పరిగణింపబడును. కనుక దానిని పొడి వస్త్రముగా ఉపయోగించుకొనవచ్చును - సప్తవారాహతం చార్ద్రం శుష్కవత్ ప్రతిపాదయేత్ ॥ *(స్మృతి రత్నావళి)*
3. అధౌతం .... ధౌతం చ పూర్వేద్యుర్ ధౌతమేవ చ ।
అప్సు యత్పీడితం వస్త్రం తత్ త్యాజ్యం సర్వథా బుధైః ॥ *(విధాన పారిజాతమ్)*
4. అష్టహస్తం నవంశ్వేతం సదశం ధౌతమంబరమ్ ।
శుష్కంచ ధారయేద్విద్వాన్ సర్వకర్మసు పావనమ్ ॥ (వసిష్ఠః)
5. వామకుక్షౌ చ నాభౌ చ పృష్ఠే చైవ యథాక్రమమ్ ।
త్రికచ్ఛేన సమాయుక్తో ద్విజోసౌ మునిరుచ్యతే ॥ *(యాజ్ఞవల్క్యమ్)*

కచ్ఛంబధ్నాతి" - అనగా ఎడమ, కుడి ప్రక్కలుగా బిగించెడు వాటిని రెండు కచ్ఛలుగా చెప్పి మొత్తము పంచకచ్ఛలుగా మరొకచోట పేర్కొనబడినది.[1]

పైన ఉత్తరీయమును తప్పక ధరింపవలయును.[2] ఏకవస్త్రమును ధరించి యజ్ఞమునుగానీ, దానమునుగానీ, జపమునుగానీ, హోమమును గానీ, స్వాధ్యాయమునుగానీ, పితృతర్పణమునుగానీ, భోజనమునుగానీ, దేవతార్చనమునుగానీ చేయకూడదు.[3] కాలిపోయిన వస్త్రమును, చిరిగిపోయిన గుడ్డలను, మురికి బట్టలను, ఎలుకలు కొరికిన వాటిని, పశువులు నమలిన వస్త్రములను ధరించకూడదు.[4] తడిబట్ట కట్టుకొనుట దిగంబరత్వముతో సమానము. అట్లే మలినములు (మురికిపట్టినవి), కాలిపోయినవి, (చిరిగి) సూదిచే కుట్టబడిన వాటిని ధరించుట కూడా దిగంబరత్వముతో సమానమని తెలియవలెను.[5] బ్రాహ్మణుడు స్వచ్ఛమైన తెల్లని వస్త్రమును, క్షత్రియుడు ఎరుపు రంగువి, వైశ్యుడు పసుపురంగువి, శూద్రుడు నీలంరంగు వస్త్రములను ధరింపవలయును.[6] పడుకొనుటకు వేరే వస్త్రములను ధరింపవలెను. వాహనములపై బయట తిరుగుటకు వేరొక వస్త్రమును ధరింపవలెను. అట్లే పూజాదికములను చేయునప్పుడు మరియొక వస్త్రమును ధరించవలెను.[7]

---

1. దక్షిణోత్తరయోః కక్ష్యోః కచ్ఛం బధ్నాతి వై ద్విజః ।
   నాభౌతు వామకక్షౌచ పృష్ఠే చైవ యథాక్రమమ్ ॥ *(స్మృత్యంతరే)*
2. నిత్యముత్తరం వాసః ధార్యమ్ ॥ *(ధర్మప్రశ్న)*
3. యజ్ఞం దానం జపం హోమం స్వాధ్యాయం పితృతర్పణమ్ ।
   నైకవస్త్రో ద్విజః కుర్యాద్ భోజనం చ సురార్చనమ్ ॥ *(వ్యాఘ్రపాదస్మృతి 389)*
4. దగ్ధం జీర్ణం చ మలినం మూషకోపహతం తథా ।
   ఖాదితం గో మహిష్యాద్యైః తత్త్యాజ్యం సర్వదా ద్విజైః ॥
5. నగ్నో మలిన వస్త్రస్స్యా న్నగ్న శ్చార్ద్ర పటః స్మృతః ।
   నగ్నస్తు దగ్ధవస్త్రస్స్యా న్నగ్న స్స్యూత పటస్తథా ॥
6. బ్రాహ్మణస్య సితంవస్త్రం నృపతే రక్తముల్బణమ్ ।
   పీతం వైశ్యస్య శూద్రస్య నీలం బలవదిష్యతే ॥
7. అన్యదేవ భవేద్వాసః శయనీయే నరోత్తమ ॥
   అన్యద్ రథ్యాస దేవానామర్చాయా మన్యదేవ హి ।

(మహాభారత-అను.104-86,87)

నూలుబట్ట ఒకరోజు, కాషాయము మూడు దినములు. పట్టు వస్త్రము ఏడు దివసములు, మడికి పనికివచ్చును. ఆయా దినములు గడచిపోయినచో తిరిగి ఉతికి యెండవేసి ధరించవలెను. ధావళి (ఉన్ని కంబళి) మాత్రము ఎల్లప్పుడు మడికి పనికివచ్చును.[1]

వస్త్రధారణ విధానము

ఉపవీతీ - శుచీవో హవ్యేతి ధౌతవస్త్ర మద్భిః ప్రోక్ష్య - (అనగా ఉపవీతియై 'శుచీవో హవ్య' అను మంత్రముచేత నిర్మలమగు ఎండిన వస్త్రముపై జలమును ప్రోక్షింపవలయును.)

1. శుచీవో హవ్యా మరుత శ్శుచీనాగ్ం శుచిగ్ం హి నోమధ్వరగ్ం శుచిభ్యః । ఋతేవ సత్య మృతసాప ఆయన్ చ్ఛుచి జన్మాన శ్శుచయః పావకాః॥

దేవస్య త్వేతి వస్త్రమాదాయ ॥ (అనగా - దేవస్యత్వా అని క్రింద చెప్పిన మంత్రమును పఠించుచు పొడి వస్త్రమును చేతితో తీసికొనవలయును.)

2. దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినో ర్బాహుభ్యామ్ । పూష్ణో హస్తాభ్యా మా దదే ॥

అవధూత మిత్యవధూయ ॥ (అనగా - అవధూత అను మంత్రమును చెప్పుచూ వస్త్రమును విదిలించవలెను.)

3. అవధూతగ్ం రక్షోఽవధూతా అరాతయః ॥

ఆదిత్య దర్శనము

ఉద్యుతం జాతవేదస మిత్యాదిత్యాయ దర్శయిత్వా ॥ (అనగా - ఈ దిగువ మంత్రమును పఠింపుచు శుభ్రవస్త్రమును కర్మసాక్షియగు సూర్యభగవానునకు చూపవలయును.)

1. కార్పాసమేకరాత్రంతు కాషాయంతు త్రిరాత్రకమ్ ।
కౌశేయం సప్తరాత్రంతు ఆవికం తు సదాశుచిః ॥ (స్మృత్యంతరే)

4. ఉద్యుత్యం జాతవేదసం దేవం వహంతి కేతవః । దృశే విశ్వాయ సూర్యమ్ ॥

వస్త్రధారణము

ఆవహంతీతి పరిధాయ ॥ (అనగా - ఆవహంతీ అనెడు క్రింది మంత్రమును చెప్పుచూ వస్త్రమును ధరించవలయును.)

5. ఆవహంతీ వితన్వానా । కుర్వాణా చీరమాత్మనః । వాసాగ్ంసి మమ గావశ్చ । అన్నపానే చ సర్వదా । తతో మేశ్రియ మావహ । లోమశాం పశుభి స్సహ స్వాహా ॥ (అని వస్త్రమును ధరించవలెను.)

తతోద్విరాచమ్య ॥ (అనంతరము రెండుమార్లు ఆచమనము చేయవలెను.)

॥ ఇతి వస్త్రధారణ విధిః ॥



ఆసనము

కౌశేయం కంబలం చైవ అజినం పట్టమేవ చ ।
దారుజం తాలపత్రం వా ఆసనం పరికల్పయేత్ ॥

(వ్యాసః)

'కుశము (దర్భ), కంబళము (గొంగడి), మృగచర్మము, పట్టునూలు, కఱ్ఱ, తాళపత్రము (తాటి ఆకు), మొదలగు వాటితో తయారైన ఆసనమును సమకూర్చుకొనవలయును.'

ఇవియేగాక, వ్యాఘ్రచర్మము, ఉన్ని వంటి ఆసనములను కూడా వాడుకొనవచ్చును. అయితే, వెదురు, రాయి (శిల), నేల, రంధ్రములు గలది, పురుగు పట్టిన కఱ్ఱ, తృణము (గడ్డి), ఆకులు, పేడ, మట్టి, మోదుగు (పలాశము), రావిచెట్టు (పిప్పలము), ఇనుప మొలలు కలిగినవి మొదలగునట్టి ఆసనములను


వాడకూడదు. వాటిపైన కూర్చుండకూడదు.[1] పుత్రవంతులైన గృహస్థులు మృగచర్మముపైన కూర్చుండుట పనికిరాదని శాస్త్రవచనము.[2]

అరుగంటల కాలము ఒకే ఆసనముపైకదలకుండా, హాయిగా, సుఖముగా కూర్చుండుటను "ఆసనసిద్ధి" అందురు. ఇట్టి ఆసనసిద్ధి లభించుటకు గాను "కూర్మాసనయంత్రము" పేర్కొనబడినది.

కూర్మాసన యంత్రము

'కూర్మాసనము' సిద్ధపరచుకొని, ఉపాసనమునందు ఉపయోగించినచో విశేష ఫలము లభించును.

ఒక తెల్లని వస్త్రమును తీసికొనవలెను. దాని మీద ప్రక్కన చూపిన విధముగా కేసరి (కాషాయ) రంగుతో యంత్రమును వ్రాయవలెను. యంత్రము వ్రాసిన వస్త్రమును ఆసనముపై వేసి, దానిపైన మరియొక వస్త్రమును ఆచ్ఛాదనముగా వేసి కూర్చుండవలెను. దీనినే కూర్మాసనము అందురు.



---

1. వంశాసనే తు దారిద్ర్యం పాషాణే వ్యాధిరేవ చ ।
ధరణ్యాం తు భవేద్దుఃఖం దౌర్భాగ్యం ఛిద్రదారుజే ।
తృణే ధనయశోహానిః పల్లవే చిత్తవిభ్రమః ॥ *(వ్యాసః)*
గోశకృన్మృణ్మయం భిన్నం తథా పాలాశపిప్పలమ్ ।
లోహబద్ధం సదైవార్కం వర్జయేదాసనం బుధః ॥ *(ప్రచేతా)*
2. మృగచర్మ ప్రయత్నేన వర్జయేత్ పుత్రవాన్ గృహీ । *(స్మృత్యంతరే)*

ఇట్టి కూర్మాసనమును జప, సంధ్య, పూజవంటి అనుష్ఠానాదుల యందు ఉపయోగించుట వలన శీఘ్రముగ ఆసనసిద్ధి లభింప గలదు.

శ్లో॥ ఉత్క్రామన్తుభూపిశాచా యే భూతాశ్చ నిశాచరాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ఇతి.......... (దర్భాసనం) అముక ఆసనం ప్రతిష్ఠాప్య, **తత్తత్కర్మకుర్యాత్** ॥ (పై శ్లోకమంత్రమును పఠించుచు దర్భాసనము లేదా ఏదేని ఆసనమును పరచి దానిపైన కూర్చుండవలెను. పిమ్మట జుట్టు ముడివేసిన తర్వాత తమ తమ సంప్రదాయము ననుసరించి భస్మము, చందనము, తిలకము వంటి ఏదో ఒకటి నుదుటి పైన ధరించవలయును.

॥ ఇతి ఆసన విధిః ॥

❖ ❖ ❖

శిఖా బంధనము

స్నానే దానే జపే హోమే సంధ్యాయాం దేవతార్చనే ।
శిఖాగ్రంథిం వినా కర్మ న కుర్యాద్వై కదాచన ॥

'శిఖను అనగా జుట్టుముడి వేయకుండా స్నానము, దానము, జపము, హోమము, సంధ్యోపాసనము, దేవతార్చనము ఇత్యాది కర్మలను ఎప్పుడుకూడా చేయకూడదు.'

శిఖను లేదా జుట్టును ముడివేయుటకు దిగువ పేర్కొనబడిన మంత్రమునుగానీ లేదా గాయత్రీ మంత్రమును గానీ పఠింపవలయును. ఒకవేళ శిఖ (జుట్టు) లేని యెడల దానిచోట ఒక దర్భకట్టను ధరించవచ్చుననెడు విశేష విధానము కూడా చెప్పబడినది.

జుట్టు ముడివేయుటకు మంత్రము -

చిద్రూపిణి! మహామాయే! దివ్యతేజస్సమన్వితే ।
తిష్ఠ దేవి! శిఖామధ్యే తేజోవృద్ధిం కురుష్వ మే ॥

❖ ❖ ❖

భస్మధారణ విధి

శ్రాద్ధే యజ్ఞే జపే హోమే వైశ్వదేవే సురార్చనే ।
భస్మ త్రిపుండ్రైః పూతాత్మా మృత్యుం జయతి మానవః ॥

(శ్రాద్ధము, యజ్ఞము, జపము, హోమము, వైశ్వదేవము, దేవతార్చనము మొదలగునవి చేయుటకు ముందు భస్మ త్రిపుండ్రమును ధరించిన మానవుడు మృత్యుంజయుడే యగును)

అకృత్వా భాలతిలకం తస్య కర్మ నిరర్థకమ్ - నుదురు పైన తిలకము (భస్మము) లేకుండా చేసే కర్మలన్నీ నిరర్థకములైపోవును. కావున తమ తమ సంప్రదాయముల ననుసరించి నుదురుపై తిలకమును గానీ, భస్మమును గానీ ధరించి సంధ్యాది నిత్యకర్మలను ఆచరింపవలెను. కనీసము చేతికి జలమును అద్దుకొని భస్మరేఖలవలె లేదా తిలకమువలె భావన చేసి[1] నుదురుపై ధరించి వైనను నిత్య కర్మలను ఆచరింపవచ్చునని ఋషి మతము.

ఊర్ధ్వ పుండ్రం మృదా కుర్యాద్ భస్మనా తు త్రిపుండ్రకమ్ ।
ఉభయం చందనే నైవ అభ్యంగోత్సవ రాత్రిషు ॥

మృత్తిక లేక గోపీచందనముతో ఊర్ధ్వపుండ్రమును, భస్మముతో త్రిపుండ్రమును, శ్రీచందనముతో రెండు రకములుగా తిలకములను ధరించవచ్చును. ఉత్సవాదులయందు రాత్రివేళలలో శ్రీచందనమును సర్వాంగములయందు ధరింపవలెను.

ఆగ్నేయం భస్మ సద్యోజాత మితి పంచబ్రహ్మ మంత్రైః ప్రతిగృహ్య ॥
(అనగా సద్యోజాతాది మంత్రములను పఠించుచు భస్మమును చేతిలోనికి తీసికొనవలెను.)

ఓం సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయ వై నమో నమః ।
భవే భవే నాతి భవే భవస్వ మాం । భవోద్భవాయ నమః ।

---

1. భావగ్రాహీ జనార్దన : - అనగా భగవంతుడు భావమునే గ్రహించును.

వామదేవాయ నమో జ్యేష్ఠాయ నమ శ్శ్రేష్ఠాయ నమో రుద్రాయ నమః కాలాయ నమః కలవికరణాయ నమో బలవికరణాయ నమో బలాయ నమో బల ప్రమథనాయ నమ స్సర్వభూతదమనాయ నమో మనోన్మనాయ నమః ॥ అఘోరేభ్యోఽథఘోరేభ్యో ఘోర ఘోర తరేభ్యః । సర్వేభ్య స్సర్వ శర్వేభ్యో నమస్తే అస్తు రుద్ర రూపేభ్యః ॥ తత్పురుషాయ విద్మహే । మహా దేవాయ ధీమహి । తన్నో రుద్రః ప్రచోదయాత్ ॥

ఈశానస్సర్వ విద్యానా మీశ్వర స్సర్వ భూతానాం బ్రహ్మాధి పతిర్బ్రహ్మణోఽధిపతి ర్బ్రహ్మ శివో మే అస్తు సదాశివోమ్ ॥

అగ్నిరితి అనేన చాఽభిమంత్ర్య ॥

(అనగా అగ్నిరితి అను క్రింది మంత్రములను పఠించుచు చేతిలోని భస్మమును అభిమంత్రింపవలెను).

అగ్నిరితి భస్మ । వాయురితి భస్మ । జల మితి భస్మ । స్థలమితి భస్మ । వ్యోమేతి భస్మ । సర్వగ్ం హవా ఇదం భస్మ । మన ఏతాని చక్షూగ్ంషి భస్మాని ॥

మానస్తోక ఇతి సముద్ధృత్య జలేన సంసృజ్య ॥

(దిగువ మంత్రముతో భస్మమును జలముతో తడుప వలెను)

మానస్తోకేతనయే మాన ఆయుషి మానో గోషు మానో అశ్వేషురీరిషః ।

వీరాన్మానో రుద్ర భామితో వధీర్ హవిష్మన్తో నమసా విధేమ తే ॥

త్ర్యాయుషైః త్ర్యంబకైః తిర్యక్తిస్రో రేఖాః ప్రకుర్వీత ॥

(అనగా దిగువన గల మంత్రములను పఠించుచు భస్మమును మూడేసి రేఖల చొప్పున లలాటము, కంఠము, భుజము, కరము, హృదయము, ఉదరములయందు ధరింపవలెను.)

ఓం త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషమ్ ।

యద్దేవానాం త్ర్యాయుషం తన్మే అస్తు త్ర్యాయుషమ్ ॥

ఓం త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం ।

ఉర్వా రుక మివ బంధనా న్మృత్యో ర్ముక్షీయ మామృతాత్ ॥

యే తే సహస్రమయుతం పాశామృత్యో మర్త్యాయ హంతవే ।

తాన్ యజ్ఞస్య మాయయా సర్వా నవయజామహే ।

మృత్యవే స్వాహా మృత్యవే స్వాహా ॥

శ్లో॥ ప్రాతః ససలిలం భస్మ మధ్యాహ్నే గంధమిశ్రితమ్ ।
సాయాహ్నే నిర్జలం భస్మ ఏవం భస్మ విలేపయేత్ ॥

శ్లో॥ మధ్యమానామికాంగుష్ఠైః అనులోమ విలోమతః ।
అతి స్వల్పమనాయుష్యమ్ అతిదీర్ఘం తపఃక్షయమ్ ॥
నేత్రయుగ్మ ప్రమాణేన భాలే దీప్తం త్రిపుండ్రకమ్ ॥

(దేవీభాగవతమ్)

(అనగా - ప్రాతఃకాలమునందు నీటితో తడిపిన భస్మమును, మధ్యాహ్నము గంధముతో కలిపిన భస్మమును, సాయంత్రము తడిలేని (పొడి) భస్మమును ధరింపవలెను. భస్మమును ధరించునప్పుడు ముందుగా అంగుష్ఠము (బొటనవ్రేలి)

తో ఊర్ధ్వపుండ్రము (నామము)ను నిలువుగా ధరించిన పిమ్మట మధ్యమ, అనామికల (నడిమి, ఉంగరము వ్రేళ్ళ)తో ఎడమ నుండి కుడివైపునకు (రెండు రేఖలను) ధరించి, బొటన వ్రేలితో కుడి నుండి ఎడమవైపునకు (ఒక రేఖను) ధరింపవలెను. ఈ విధముగా మూడు భస్మరేఖలను ధరించవలెను. మూడు రేఖల మధ్య స్థానము ఖాళీగా నుండవలెను. ఈ భస్మరేఖలు అతి చిన్నవిగా గానీ, అతి పొడవుగా గానీ ఉండకూడదు. నేత్రయుగ్మ ప్రమాణముగా అనగా రెండు కనుల చివరి భాగమును దాటి పోకుండా నుదురు భాగము నందు భస్మమును మూడు రేఖలుగా ధరింపవలెను).

॥ ఇతి భస్మధారణ విధిః ॥



ఊర్ధ్వపుండ్ర ధారణ విధి

గోపీచందన పాపఘ్న విష్ణుదేహసముద్భవ ।
చక్రాఽఽంకిత నమస్తుభ్యం ధారణాన్ముక్తిదో భవ ॥
ఇతి మృత్తికామాదాయ ॥

(అని పై మంత్రమును పఠించుచు మృత్తికను లేదా గోపీచందనమును చేతిలోనికి తీసికొనవలయును)

ఇమం మే గంగే యమునే సరస్వతి శుతుద్రి స్తోమగ్ం సచతా పరుష్ణియా । అసిక్ని యా మరుద్వృధే వితస్తయాఽఽర్జీకీయే శృణుహ్యా సుషోమయా ॥ ఇతి జలమాదాయ ॥

(అనగా మంత్రముతో జలమును ఎడమ అరచేతిలో తీసికొనవలెను. కుడిచేతిలో మృత్తిక లేదా గోపీచందనమును ధరించి దిగువ మంత్రములతో ముమ్మారు అభిమంత్రించవలెను)

అతో దేవా ఇత్యేతాభి ర్విష్ణు గాయత్ర్యాచ త్రివారమభిమంత్ర్య ॥

అతో దేవా అవంతునో యతో విష్ణు ర్విచక్రమే । పృథివ్యా స్సప్త ధామభిః ॥ ఇదం విష్ణు ర్వి చక్రమే త్రేధా నిదధే పదమ్। సమూఢ(ఢ) మస్య పాం(గ్‌)ం సురే ॥ త్రీణి పదా విచక్రమే విష్ణు ర్గోపా అదాభ్యః । అతో ధర్మాణి ధారయన్ ॥ విష్ణోః కర్మాణి పశ్యత యతో వ్రతాని పస్పశే ఇంద్రస్య యుజ్యస్సఖా ॥ తద్విష్ణోః పరమం పద(గ్‌)ం సదా పశ్యన్తి సూరయః। దివీవ చక్షురాతతం। తద్విప్రాసో విపన్యవో జాగృవా(గ్‌)ం సస్సమింధతే విష్ణోర్యత్పరమం పదమ్ ॥ నారాయణాయ విద్మహే । వాసుదేవాయ ధీమహి । తన్నో విష్ణుః ప్రచోదయాత్ ॥

(పై మంత్రములతో జలమును, గోపీచందనమును అభిమంత్రించిన పిదప, దిగువ మంత్రముతో భగవానుని ధ్యానింపవలెను)

శంఖచక్రగదాపాణే! ద్వారకానిలయాఽచ్యుత! ।
గోవింద! పుండరీకాక్ష! రక్ష మాం శరణాగతమ్ ॥ ఇతిధ్యాత్వా ॥

(అని పరమాత్ముని ధ్యానింపవలెను, తర్వాత ఊర్ధ్వ పుండ్రమును ధరింపవలెను)

గృహస్థో లలాటేషు స్థానే ష్వనామికాంగుళ్యా విష్ణుగాయత్ర్యా[1] కేశవాది ద్వాదశనామభిర్వా ధారయేత్ ॥ బ్రహ్మచారీ వానప్రస్థోవా లలాట కంఠ హృదయ బాహు మూలేషు వైష్ణవగాయత్ర్యా[1] కృష్ణాది పంచనామభిర్వా[2] ధారయేత్ । యతిస్తర్జన్యాశిరోలలాట

1) విష్ణుగాయత్రి లేక వైష్ణవగాయత్రి అనగా - నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి । తన్నో విష్ణుః ప్రచోదయాత్ ॥ అను మంత్రము.

2) 1. శ్రీకృష్ణాయనమః । 2. కమలానాథాయ నమః । 3. వాసుదేవాయ నమః । 4. సనాతనాయ నమః । 5. వసుదేవాత్మజాయ నమః ॥ అనునవి కృష్ణాది పంచనామములు.

హృదయేషు ప్రణవేన ధారయేత్ । పరమహంసో లలాటే ప్రణవే నైకమూర్ధ్వపుండ్రం ధారయేత్ ॥

అనగా - గృహస్థుడు విష్ణు గాయత్రిని లేదా కేశవాది ద్వాదశ నామములను పఠించుచు అనామికాంగుళి (ఉంగరపు వ్రేలి)తో లలాట భాగము నందు ధరించవలెను. బ్రహ్మచారి మరియు వానప్రస్థుడు లలాటము, కంఠము, హృదయము, బాహుమూలములు వీనియందు విష్ణుగాయత్రిని లేదా కృష్ణాది పంచనామములను పఠించుచు ధరింపవలెను. యతి (సన్న్యాసి) తర్జని అనగా చూపుడు వ్రేలితో శిరము, లలాటము, హృదయముల యందు ప్రణవము (ఓం కారము) ను పఠించుచు ధరింపవలెను. పరమహంసలు ప్రణవముతో ఒక్క లలాటము నందు మాత్రమే ఊర్ధ్వపుండ్రమును ధరింపవలెను.)

॥ ఇతి ఊర్ధ్వపుండ్ర ధారణ విధిః ॥



పవిత్రధారణము

శ్లో॥ స్నానే హోమే జపే దానే స్వాధ్యాయే పితృకర్మణి ।
కరౌ సదర్భౌ కుర్వీత తథా సంధ్యాభివాదనే ॥

(స్మృత్యంతరే)

స్నానము, సంధ్యోపాసనము, పూజనము, జపము, హోమము, దానము, వేదాధ్యయనము, మరియు పితృకర్మలయందు తప్పనిసరిగా పవిత్రను ధరింపవలయును. ఇట్టి పవిత్ర దర్భతో తయారుచేయబడును.

"స పవిత్రౌ కరౌ" అనగా పవిత్రపాణిర్భూత్వా అనగా రెండు చేతుల ఉంగరపువ్రేళ్ళకు దేవపవిత్రములను ధరించి ఆచమింపవలెను. "పవిత్రం వై హిరణ్యం" అని చెప్పబడినందున బంగారు పవిత్ర ఉంగరమును కూడా ధరింపవచ్చును. ఇది

దర్భపవిత్రమునకంటే మిక్కిలి శ్రేష్ఠమైనది.[1] పవిత్రను ధరించి ఆచమనము చేయుటవలన 'దర్భ' ఉచ్ఛిష్టము (ఎంగిలి)గా పరిగణింపబడదు.[2] కావున ఆచమించిన పిదప పవిత్రను ఉచ్ఛిష్టము (ఎంగిలి)గా భావింపకూడదు. కాని, ఒకవేళ పవిత్రమును ధరించియుండగనే భోజనము చేసినచో, అది ఉచ్ఛిష్టము (ఎంగిలి)గా అగును. అప్పుడు దానిని తప్పనిసరిగా విసర్జింపవలెను.[3]

పితృకర్మలయందు తప్ప తక్కిన అన్ని శుభకర్మలయందును రెండేసి దర్భలతో చేసిన దేవ పవిత్రమునే రెండు చేతుల ఉంగరపు వ్రేళ్ళకు ధరించవలెను. మంత్రమును పఠించకుండా ధరించిన పవిత్రముతో చేసిన కర్మ సఫలము కానేరదు. కావున మంత్రముతో అభిమంత్రించిన పిదపనే పవిత్రమును ధరించవలెను. ప్రణవముతోగానీ, అన్ని వ్యాహృతులతో కూడిన గాయత్రీ మంత్రముతో గానీ, లేదా 'పవిత్రం తే' అనెడు పవిత్రధారణ కొరకు చెప్పబడిన మంత్రముతోగానీ పవిత్రమును ధరించవలెను.[4] జీవపితరులు (తండ్రి జీవించియున్నవారలు) కూడా దేవపవిత్రమునే ధరింపవలెనని గమనింపవలెను. పితృకర్మలయందు మూడేసి దర్భలతో లేక ఆయా సమయములందు చెప్పబడిన ఎక్కువ సంఖ్యతో కూడిన దర్భలతో చేసిన పవిత్రమును సమంత్రకముగా ధరింపవలెను.[5]

---

1. అప్యాప్యపి పవిత్రాణి కుశదూర్వాత్మకాని చ ।
హేమాత్మిక పవిత్రస్య కలాం నార్హంతి షోడశీమ్ ॥ *(హేమాద్రి)*

గమనిక : బంగారు పవిత్ర ఉంగరమునకు ఉపయోగించు బంగారము ఎంత పరిమాణముతో ఉండవలెననుమాట ధరించెడు వ్యక్తియొక్క ఇష్టమునకే వదలివేయబడినది – "యథేష్టేన సువర్ణేన కారయే దంగులీయకమ్॥" (శాంతికమలాకరము)

2,3. సపవిత్రేణ హస్తేన కుర్యాదాచమన క్రియామ్ ।
నోచ్ఛిష్టం తత్పవిత్రం తు భుక్తోచ్ఛిష్టం తు వర్జయేత్ ॥ (మార్కండేయః)

4. మంత్రం వినా ధృతం యత్ తత్ పవిత్రమఫలం భవేత్ ।
తస్మాత్ పవిత్రే మంత్రాభ్యాం ధారయేదభిమంత్ర్య చ ॥
పవిత్రం తే తు.... ఇత్యాది మంత్రా ద్వితయమస్య తు ।
ప్రణవస్త్వస్య మంత్రః స్యాత్ సమస్త వ్యాహృతిస్తు వా ॥ *(బ్రహ్మపురాణం)*

5. సమూలాగ్రౌ విగర్భౌ తు కుశౌద్వౌ దక్షిణే కరే ।
సవ్యే చైవ తథా త్రీన్ వై బిభృయాత్ సర్వకర్మసు ॥ *(ఛాందోగ్యపరిశిష్టము)*

ఈ రెండు పవిత్రములను ప్రతినిత్యము మార్చుకొనవలసిన అక్కరలేదు. స్నాన, సంధ్యోపాసనాదులు ముగిసిన పిమ్మట పవిత్రములను చేతినుండి తీసి ఒక పవిత్రమగు ప్రదేశమునందు జాగ్రత్తగా ఉంచినచో, తిరిగి వాటినే మాటిమాటికి ధరించి ఇతర కర్మలను చేయవచ్చును.[1] ఉచ్ఛిష్టము (ఎంగిలి)గా ఐనప్పుడు, శ్రాద్ధకర్మ చేసినప్పుడు మాత్రము అట్టి పవిత్రమును విసర్జింపవలెను. అట్టి సమయమునందు పవిత్రగ్రంథిని విప్పవలసి యుండును. కనుక అప్పుడు పవిత్రను విసర్జింపకతప్పదు.[2] యజ్ఞోపవీతమువలె వీటిని కూడా మంచిస్థలముల యందే పారవేయవలెను. జలమునందు విసర్జింపవచ్చును లేదా శుభ్రమైనచోట భూమిని త్రవ్వి 'ఓం' అని ప్రణవమును ఉచ్చరింపుచు పవిత్రములను అందులో పెట్టి మట్టితో పూడ్చవలెను.[3]

పవిత్రమునకు గాకుండా, ఇతర కర్మలకు ఉపయోగించిన దర్భలను, మరే ఇతర కర్మలకు ఉపయోగించుట నిషిద్ధము. అందువలన ప్రతినిత్యము నూతనముగా దర్భను గ్రహించి ఉపయోగించవలయును.[4] ఒకవేళ ఏ దినమునకు ఆ దినము సంపాదించుట కుదరకపోయిన యెడల అమావాస్య దివసమునందు కుశోత్పాటనము చేయవలెను. అమావాస్య దినమునందు సంపాదించిన దర్భ ఒక మాసము వరకు ఉపయోగింపవచ్చును.[5] భాద్రపద అమావాస్య దినమునందు దర్భమొక్కలను పెల్లగించి సంపాదించిన దర్భను ఒక సంవత్సర కాలమువరకు ఉపయోగింపవచ్చును.

---

1. కర్మాంతే పునరాదాయ పవిత్రద్వితయం ద్విజః ।
   శుచౌ దేశే వినిక్షిప్య దద్యాదేతత్ పునః పునః ॥
2. యదుచ్ఛిష్టమపహతం పవిత్రం విహితం భవేత్ ।
   తదైవ గ్రంథిముత్సృజ్య త్యజేదితరథా నహి ॥ *(భారద్వాజః)*
3. తస్మిన్ క్షీణే క్షిపేత్ తోయే వహ్నౌ వా యజ్ఞసూత్రవత్ ।
   భూమిం ఖాత్వా తథా శుద్ధాం మృద్భి స్తారేణ పూరయేత్ ॥ *(ఆశ్వలాయనః)*
4. అహన్యహని కర్మార్థం కుశచ్ఛేదః ప్రశస్యతే ।
   కుశాధృతా యే పూర్వత్ర యోగ్యాః స్యుర్నేతరత్ర తే ॥ *(అంగిరా)*
5. మాసి మాస్యాహృతా దర్భా స్తత్తన్మాస్యేవ చాదృతాః ॥ *(స్మృత్యంతరే)*

కుశోత్పాటన విధానము

స్నానానంతరము తెల్లని శుభ్రవస్త్రములను ధరించి ప్రాతఃకాలమునందు కుశము (దర్భ)ను పెల్లగించవలయును. ఉత్తరము లేక తూర్పుదిక్కునకు ముఖమును పెట్టి దర్భమొక్కను పెల్లగించవలెను. ముందుగా 'ఓం' అని ప్రణవమును ఉచ్చరించి కుశమును స్పృశింపవలెను. తర్వాత దిగువ పేర్కొనిన మంత్రమును పఠించి ప్రార్థింపవలెను-

విరించినా సహోత్పన్న పరమేష్ఠి నిసర్జన ।
మద సర్వాణి పాపాని దర్భ! స్వస్తికరో భవ ॥

దర్భమొక్కను ఒకే కుదుపు లేక ఊపుతో పెల్లగించవలెను. కావున ముందుగా గునపముతో మొక్కచుట్టూరా త్రవ్వి వ్రేళ్ళను వదులుగా చేయవలెను. తదుపరి పితృతీర్థము[1] ద్వారా పట్టుకొని **'హుం ఫట్'** అని చెప్పుచూ దర్భమొక్కను ఒకే కుదుపుతో పెల్లగించి బయటకు తీయవలయును.[2]

అగ్రభాగము లేనిది, కాల్చబడినది, మసిబారినది, త్రోవలో లేక దారిలో ఉన్నట్టిది, మురికిచోట్లలో ఉన్నది, పాతిపెట్టినది, మట్టిలో కూరుకొనిపోయినది ఐన దర్భము సంపాదించకూడదు. అందుకు అది యోగ్యమైనది కాదని తెలియవలయును.

॥ ఇతి పవిత్రధారణ విధిః ॥



1. పితృతీర్థమునకై పుట సంఖ్య (135)లో చూడుము.
2. (క) హుం ఫట్ కారేణ మంత్రేణ సకృచ్ఛిత్వా సముద్ధరేత్ ।
   (ఖ) పూర్వం తు శిథిలీకృత్య ఖనిత్రేణ విచక్షణః ।
   ఆదద్యాత్ పితృతీర్థేన హుంఫట్ హుంఫట్ సకృత్ సకృత్ ॥

ఆచమన విధానము

అంతర్జాను: శుచౌదేశ ఉపవిష్ట ఉదఙ్ముఖః।
ప్రాగ్వా బ్రాహ్మేణ తీర్థేన ద్విజో నిత్యముపస్పృశేత్॥

(యాజ్ఞవల్క్య స్మృతి 1-17)

ద్విజుడు పవిత్రస్థలమునందు (ఆసనముపై) కూర్చొని ఉత్తరాభిముఖుడై లేదా పూర్వాభిముఖుడై రెండుచేతులను జానువు (మోకాలు) లోపలివైపు నుంచుకొని కుడి అరచేతితో బ్రహ్మతీర్థము[1] ద్వారా ఆచమింపవలెనని యాజ్ఞవల్క్య స్మృతి చెప్పుచున్నది.

ప్రతికార్యమునందు ఒక్కొక్క ఆచమనవిధానము చెప్పబడినది. ఆచమనము ద్వారా కేవలము మనలను మనమే శుద్ధిచేసికొనుటయేగాక, బ్రహ్మనుండి మొదలుకొని తృణమువరకుగల సమస్తమును పరితృప్తి చేయుచున్నాము.[2] ఆచమనము చేయకుండా చేసెడు మనకర్మలన్నియును వ్యర్థములైపోవును.[3] కావున శౌచానంతరము కూడా శాస్త్రమునందు ఆచమనక్రియ నిర్దేశింపబడినది. శుభ్రమైన మడి వస్త్రమును త్రికచ్ఛములు, పంచకచ్ఛములు (మూడు గోచులు లేదా ఐదు గోచులు)గా ధరించి, జుట్టు ముడివేసికొని, ఉపవీతియై, ఉంగరపు వ్రేలునకు దేవపవిత్రమును ధరించి, ఆసనముపై సావధాన చిత్తముతో కూర్చొని, పాదములను నేలమీద ఉంచి ఆచమనము చేయవలయును.[4] ఉత్తరము, ఈశాన్యము లేదా

---

1. బ్రహ్మతీర్థమును గూర్చి పుట సంఖ్య (135)లో చూడుము.
2. ఏవం స బ్రాహ్మణో నిత్యముపస్పర్శన మాచరేత్।
   బ్రహ్మాదిస్తంబపర్యంతం జగత్ స పరితర్పయేత్॥ (వ్యాఘ్రపాదః)
3. యః క్రియాం కురుతే మోహాదనాచమ్యైవ నాస్తికః।
   భవంతి హి వృథా తస్య క్రియాః సర్వా న సంశయః॥ (పురాణసారమ్)
4. విబద్ధశిఖకచ్ఛస్తు ద్విజ ఆచమనం చరేత్।
   కృత్వోపవీతం సవ్యేంఽసే వాఙ్మనః కాయసంయతః॥ (బృహత్పరాశరః)

తూర్పువైపునకు ముఖముచేసి కూర్చుండి ఆచమించవలెను.[1] చేతులు మోకాళ్ళకు లోపలగా ఉండవలెను. దక్షిణము, పశ్చిమములవైపు ముఖము చేసి ఆచమనము చేయకూడదు.[2]

ఆచమనము చేయు జలము నురుగు, బుడగలు లేనిదిగ స్వచ్ఛముగ నుండవలెను. ఆచమించునపుడు నోటినుండి ఎటువంటి శబ్దము రాకూడదు.

ఆచమనము చేయు జలము బ్రాహ్మణునకు హృదయమువరకు, క్షత్రియులకు కంఠమువరకు, వైశ్యులకు తాలువు (దౌడ) వరకు, శూద్రులకు మరియు స్త్రీలకు నాలుక వరకు చేరునట్లుగా తీసికొనవలెను.[3]

గోకర్ణాకృతిగా పట్టిన హస్తములో మినుపగింజ మునుగునంతటి జలమును మాత్రమే తీసికొని బ్రహ్మతీర్థముతో[4] ఆచమనము చేయవలెను.

గోకర్ణాకృతి మూడువిధములుగా చెప్పబడినది-

1. బొటనవ్రేలిని మధ్యవ్రేలి మూలమునకు వంచిపెట్టి, చూపుడువ్రేలును దానిమీదికి వంచిపెట్టి, తక్కిన వ్రేళ్ళను చక్కగా చాచిపెట్టినచో హస్తము గోకర్ణాకృతికి (గోకర్ణము - ఆవు చెవివంటి ఆకారమునకు) వచ్చును. (లేదా)
2. చూపుడు వ్రేలును వంచి బొటనవ్రేలి మూలమునకు చేర్చిపెట్టి, బొటనవ్రేలిని మధ్యవ్రేలి మధ్య గణుపునకు చేర్చి తక్కిన వ్రేళ్ళను చక్కగా చాచినచో హస్తము గోకర్ణాకృతిగా ఏర్పడును. (లేదా)

---

1. ఐశావాభిముఖో భూత్వోపస్పృశేచ్చ యథావిధి । *(హారీత)*
   గమనిక : తూర్పు, ఉత్తరములను గురించి ఇంతకు ముందే యాజ్ఞవల్క్య వచనము చెప్పబడినది.
2. యామ్య ప్రత్యఙ్ ముఖత్వేన కృతమాచమనం యది ।
   ప్రాయశ్చిత్తం తదా కుర్యాత్ స్నానమాచమనం క్రమాత్ ॥
   (స్మృతిరత్నావళి, ఆచారరత్నం పు-16)
3. హృత్కంఠతాలుగాభిస్తు యథా సంఖ్యం ద్విజాతయః ।
   శుధ్యేరన్ స్త్రీ చ శూద్రశ్చ సకృత్ స్పృష్టాభి రంతతః ॥
   (యాజ్ఞవల్క్యస్మృతి. ఆచారాధ్యాయః-21)
4. బ్రహ్మతీర్థము గురించి పుట సంఖ్య (135)ను చూడుము.

3. అరచేతిని అర్ధచంద్రాకారముగ మడచి ఆవు చెవి (గోకర్ణము) వలె చేయవలెను. కనిష్ఠిక (చిటికెనవ్రేలు)ను మరియు అంగుష్ఠము (బొటనవ్రేలు)ను దూరముగ - వేరుగాచేసి, తక్కిన మూడు వ్రేళ్ళను దగ్గరగా చేర్చి పట్టినచో హస్తము గోకర్ణాకృతిగా ఏర్పడును.(1)

ఆచమనము చేయునప్పుడు ఎడమచేతి చూపుడు వ్రేలు (తర్జని)తో కుడిచేతిలోగల జలమును స్పృశించుటవలన సోమపానము యొక్క ఫలము లభించును.(2)

తుమ్మినప్పుడు, ఉమ్మిన తర్వాత, నిద్రించిలేచిన పిమ్మట, వస్త్రములను ధరించిన మీదట, ఆవలింత వచ్చిన పిదప, అశ్రువులు - కనులనుండి నీరు జారిన తదుపరి ఆచమనము చేయవలెను లేదా కుడిచెవిని స్పృశించుటచేత ఆచమనవిధి పూర్తియగును.(3)

కూర్చుండి ఆచమనము చేయవలెనని ఇంతకుముందే చెప్పబడినది. ఐతే, మోకాళ్ళకుపైగా జలమునందు నిలబడి కూడా ఆచమించవచ్చును. నీరు మోకాటిలోతుకంటే తక్కువగా ఉండినచో ఈ మాట చెల్లనేరదు. అప్పుడు కూర్చుండియే ఆచమనము చేయవలెను.(4)

---

1. ఆయతం పూర్వతః కృత్వా గోకర్ణాకృతివత్ కరమ్ ।
సంహతాంగులినా తోయం గృహీత్వా పాణినా ద్విజః ।
ముక్తాంగుష్ఠ కనిష్ఠేన శేషేణాచమనం చరేత్ ॥
(ఆచారరత్నం - పుట-16 భరద్వాజవచనం, దే.భా. 11-16-27)

2. దక్షిణే సంస్థితం తోయం తర్జన్యా సవ్యపాణినా ।
తత్తోయం స్పృశతే యస్తు సోమపానఫలం లభేత్ ॥
(ఆచార ప్రదీపం-ఆచారరత్నం-పు.16)

3. క్షుతే నిష్ఠీవనే సుప్తే పరిధానేఽశ్రుపాతనే ।
పంచస్వేతేషు చాచామేచ్ఛ్రోత్రం వా దక్షిణం స్పృశేత్ ॥
(దే.భా. 11-3-2; ఆచారేందులో మార్కండేయ వచనం, పరాశరస్మృతి 22-19)

4. జాన్వోరూర్ధ్వం జలే తిష్ఠన్నాచాంతః శుచితామియాత్ ।
అధస్తాచ్ఛతకృత్వోఽపి సమాచాంతో న శుధ్యతి ॥
(ఆచారేందు-పు.29, విష్ణుస్మృతి)

ఆచమనము మూడు విధములుగా చెప్పబడినది. సమస్తకర్మల యందును వీటినే ఉపయోగింపవలయును. అవి - 1. శ్రౌతాచమనము (శ్రుత్యాచమనము) 2. స్మృత్యాచమనము (స్మార్తాచమనము) 3. పురాణాచమనము.

అ. శ్రౌతాచమనము (శ్రుత్యాచమనము)

శ్రౌతాచమన లక్షణము-

శ్లో॥ దేవ్యాః పాదైః త్రిభిః పీత్వా అబ్లింగైర్నవభిః స్పృశేత్।
సప్తవ్యాహృతి సంయుక్తా గాయత్రీ త్రిపదా శిరః॥

"దేవ్యాః పాదైః త్రిభిః పీత్వా" అనగా -

1. ఓం తత్సవితుర్వరేణ్యం-(0)గ్ం- స్వాహా॥
2. ఓం భర్గో దేవస్య ధీమహి స్వాహా॥
3. ఓం ధియో యో నః ప్రచోదయాత్స్వాహా॥

అని ఈ మూడు మంత్రముల చేత మూడుసార్లు చేతిలో జలమును తీసికొని ఆచమనము చేయవలయును.

"అబ్లింగైర్నవభిః స్పృశేత్" అనగా -

4. ఆపోహిష్ఠా మయోభువః
5. తాన ఊర్జే దధాతన

- అని అరచేతులు నీటితో తుడుచుకొనవలెను.

6. మహేరణాయ చక్షసే
7. యోవః శివతమో రసః

- అని కుడిచేతి బొటనవ్రేలిని నీటిలో ముంచి, ఎడమ నుండి కుడికి రెండు పెదవులను వేర్వేరుగ తుడుచుకొనవలెను.

8. తస్య భాజయతేహ నః }
9. ఉశతీ రివ మాతరః } - అని రెండుమార్లు దర్భలతో లేదా కుడిచేతి వ్రేళ్ళతో శిరమున నీరు చల్లుకొనవలెను.

10. తస్మా అరఙ్గ మామ వః - అని కుడిచేత ఎడమ చేతిపై నీటిని చల్లుకొనవలెను.

11. యస్యక్షయాయ జిన్వథ - అని రెండు పాదముల మీద నీరు ప్రోక్షించుకొనవలెను.

12. ఆపోజనయథా చ నః - అని శిరమున జలమును చల్లుకొనవలయును.

"సప్తవ్యాహృతి సంయుక్తా గాయత్రీ త్రిపదా శిరః" అనగా -

13. ఓం భూః - అని కుడిచేతి వ్రేళ్ళను ముడిచి మొదళ్ళతో గదువను ముట్టుకొనవలెను.

14. ఓం భువః }
15. ఓ(గ్)ం సువః } - అని అంగుష్ఠ-తర్జనులతో ఎడమ ముక్కుపుటమును తర్వాత కుడిముక్కుపుటమును తాకవలెను.

16. ఓం మహః }
17. ఓం జనః } - అని అంగుష్ఠ - అనామికలతో ఎడమకన్ను తర్వాత కుడి కన్ను స్పృశింపవలెను.

18. ఓం తపః }
19. ఓ(గ్)ం సత్యమ్ } - అని అంగుష్ఠ-అనామికలతో ఎడమచెవిని, తర్వాత కుడిచెవిని తాకవలెను.

20. ఓం తత్సవితుర్వరేణ్యమ్ - అని అంగుష్ఠ-కనిష్ఠలతో నాభిని తాకవలెను.

21. ఓం భర్గో దేవస్య ధీమహి - అని కుడిచేతితో హృదయమును తాకవలెను.

22. ఓం ధియో యో నః ప్రచోదయాత్ - అని కుడిచేతివ్రేళ్ళతో శిరమును స్పృశింపవలెను.

23. ఓ మాపో జ్యోతీ రసో మృతమ్ - అని ముకుళిత హస్తముతో కుడి భుజమును తాకవలెను.

24. ఓం బ్రహ్మ భూర్భువ స్సువరోమ్ - అని ఎడమ భుజమును తాకవలెను.

❖ సంధ్యావందనములో గాయత్రీమంత్రజపము చేయుటకు ముందు, చేసిన తర్వాత ఈ ఆచమనమును చేయవలయును.

ఆ. ఆరణ్యక శ్రుత్యుక్తమగు శ్రౌతాచమనము

లక్షణం: -

త్రిరాచామేత్, ద్విః పరిమృజ్య, సకృదుపస్పృశ్య, యత్సవ్యం పాణిం ।
పాదౌ ప్రోక్షతి, శిరశ్చక్షుషీ నాసికే శ్రోత్రే హృదయమాలభ్య ॥
(తై.ఆ.2-11)

త్రి రాచామేత్ - అని మూడు మార్లు మినుపగింజ మునుగునంత నీరును బ్రహ్మతీర్థముతో[1] ఆచమింపవలెను.

ద్విః పరిమృజ్య, సకృదుపస్పృశ్య - బొటనవేలును నీటిలో అద్ది, రెండు పెదవులను వేర్వేరుగ తుడిచి తర్వాత రెండుపెదవులను కలిపి ఒకమారు తుడువవలెను.

యత్సవ్యం పాణిం పాదౌ ప్రోక్షతి - అని కుడిచేతితో జలమును ఎడమ అరచేతిమీదను, రెండుపాదములపైనను చల్లుకొనవలెను.

శిరశ్చక్షుషీ నాసికే శ్రోత్రే హృదయ మాలభ్య- (తై.ఆ.2-11)

1. బ్రహ్మతీర్థమును గూర్చిన వివరణ పుట సంఖ్య 135లో చూడుము.

శిరస్సుపై జలమును ప్రోక్షించుకొని, అంగుష్ఠ-అనామికలతో కండ్లను, అంగుష్ఠ-తర్జనులతో ముక్కుపుటములను, అంగుష్ఠ-అనామికలతో చెవులను, అరచేతితో హృదయమును స్పృశింపవలయును.

❖ బ్రహ్మయజ్ఞమునకు ముందుగా శ్రౌతాచమనము అను ఈ విధానముతో ఆచమనము చేయవలయును.

౨. స్మృత్యాచమనము (స్మార్తాచమనము)

లక్షణం: -

త్రిరాచామేత్ హృదయంగ మాభిరద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే), సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే), దక్షిణేవ పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ శిరశ్చేంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్॥

1. త్రిరాచామేత్ హృదయఙ్గ మాభిరద్భిః ॥

జలమును తీసికొని స్వాహా, స్వాహా, స్వాహా అని మూడు మార్లు ఆచమింపవలెను. జలము గొంతులోనికి దిగి హృదయస్థానము చేరినట్లు తోచిన తర్వాతనే మరల ఆచమింపవలెను. ఇట్లు ముమ్మారు ఆచమింపవలెను.

2. త్రిరోష్ఠౌ పరిమృజేత్ ॥ (ద్విరిత్యేకే)

పిదప (అంగుష్ఠమూలమున కుడి బొటనవ్రేలి క్రింది భాగముతో) పెదవులు మూడు సార్లు తుడుచుకొనవలెను. (రెండు సార్లు అని కొందరి అభిప్రాయము.)

3. సకృదుపస్పృశేత్ ॥ (ద్విరిత్యేకే)

మధ్యమ-అనామికలతో పెదవులు ఒకసారి తుడుచుకొనవలెను. (రెండుసార్లు అని కొందరి మతము.)

4. దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ, శిరశ్చ ॥

కుడిచేతితో ఎడమ అరచేతిపై, రెండు పాదముల మీద, శిరముపై నీళ్ళు చల్లుకొనవలెను.

5. ఇంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ ॥

(అంగుష్ఠ-అనామికలతో) నేత్రములను, (అంగుష్ఠ-తర్జనులతో) ముక్కు రంధ్రములను, (అంగుష్ఠ-కనిష్ఠికలతో) చెవులను స్పృశింపవలెను.

6. అథాప ఉపస్పృశేత్ ॥

పిదప అరచేతులను ముందు వెనుక భాగములను తుడువవలెను.

❖ సంధ్యావందనము ప్రారంభించుటకు ముందు, పురాణాచమనము చేసిన తర్వాత ఈ ఆచమనమును చేయవలెను. మరియు సంధ్యోపాసనలో మధ్య, మధ్యన ఈ ఆచమనమునే చేయవలసియుండును.

ఈ. పురాణాచమనము

శ్లో ॥ కేశవాద్యైస్త్రిభిః పీత్వా ద్వాభ్యాం ప్రక్షాళయేత్ కరౌ ।
ద్వాభ్యామోష్ఠౌ చ సమ్మృజ్య ద్వాభ్యామున్మార్జనం తథా ॥

శ్లో ॥ ఏకేన హస్తం ప్రక్షాళ్య పాదావపి తథైకతః ।
ఏకేనాపి చ మూర్ధానం తతస్సంకర్షణాదిభిః ॥

శ్లో ॥ సర్వాసామంగులీనాం వై మూలేన చుబుకం స్పృశేత్ ।
తర్జన్యంగుష్ఠయోగేన నాసికే ద్వే ఉపస్పృశేత్ ॥
అంగుష్ఠానామికాభ్యాం తు చక్షుశ్శ్రోత్రే ఉపస్పృశేత్ ।

శ్లో ॥ కనిష్ఠాంగుష్ఠయో ర్యోగాత్ నాభిదేశముపస్పృశేత్ ।
కరమధ్యం హృదిస్థాప్య కరాగ్రం శిరసి న్యసేత్ ॥

శ్లో ॥ ముకుళేన చ హస్తేన బాహుమూల ముపస్పృశేత్ ।
ఏవమాచమనం కృత్వా సాక్షాన్నారాయణో భవేత్ ॥

పురాణాచమన విధాన వివరణము : -

1. ఓం కేశవాయ స్వాహా
2. ఓం నారాయణాయ స్వాహా
3. ఓం మాధవాయ స్వాహా

} - అని మూడుమార్లు నీటిని పుచ్చుకొనవలెను.

4. ఓం గోవిందాయ నమః
5. ఓం విష్ణవే నమః
} - అని అరచేతులు కడుగుకొనవలెను.

6. ఓం మధుసూదనాయ నమః
7. ఓం త్రివిక్రమాయ నమః
} - అని బొటనవ్రేలితో పైపెదవిని, తర్వాత క్రింది పెదవిని తుడుచుకొనవలెను.

8. ఓం వామనాయ నమః
9. ఓం శ్రీధరాయ నమః
} - అని తలపై రెండు మార్లు నీళ్ళు చల్లుకొనవలెను.

10. ఓం హృషీకేశాయ నమః - అని ఎడమచేతిపై నీరు చల్లుకొనవలెను.

11. ఓం పద్మనాభాయ నమః - అని పాదముల మీద నీరు చల్లుకొనవలెను.

12. ఓం దామోదరాయ నమః - అని శిరస్సుపై నీళ్ళు చల్లుకొనవలెను.

13. ఓం సంకర్షణాయ నమః - అని చేతివ్రేళ్ళను గిన్నెవలె చేసి (వ్రేళ్ళమూలము లతో) గదువను ముట్టుకొనవలెను.

14. ఓం వాసుదేవాయ నమః
15. ఓం ప్రద్యుమ్నాయ నమః
} - అని అంగుష్ఠ-తర్జనులతో ముక్కు రంధ్రములను తాకవలెను.

16. ఓం అనిరుద్ధాయ నమః
17. ఓం పురుషోత్తమాయ నమః
} - అని బొటన - ఉంగరపు వ్రేళ్ళతో నేత్రములను స్పృశింపవలెను.

18. ఓం అధోక్షజాయ నమః
19. ఓం నారసింహాయ నమః
} - అని అంగుష్ఠ-అనామికలతో చెవులను తాకవలెను.

20. ఓం అచ్యుతాయ నమః - అని బొటన -చిటికెన వ్రేళ్ళతో నాభిని ముట్టుకొనవలెను.

21. ఓం జనార్దనాయ నమః - అని అరచేతితో వక్షఃస్థలమును స్పృశింపవలెను.

22. ఓం ఉపేంద్రాయ నమః - అని కరాగ్రముతో శిరమును తాకవలెను.

23. ఓం హరయే నమః
24. ఓం శ్రీకృష్ణాయ నమః
} - అని మొగ్గవలె జోడించిన అరచేతులతో కుడి, ఎడమ భుజములను తాకవలెను. ఈ విధముగా ఆచమనము చేసిన వ్యక్తి శ్రీమన్నారాయణునితో సమానుడగును.

- ఈ పురాణాచమనమును సంధ్యోపాసన ఆది, అంత్యములలో స్మృత్యాచమనమునకు ముందు చేయవలయును.

సంకల్ప ప్రకరణము

దేశ-కాల సంకీర్తన పూర్వకముగ ప్రస్తుతము చేయబడు కర్మాచరణమును జోడించి చెప్పుటను సంకల్పము అందురు. బ్రహ్మాండము మొదలుకొని తాము నివసించెడు గృహము వరకుగల వచనములతో కూడియుండు భాగమును దేశ సంకీర్తనము అందురు. అట్లే సృష్ట్యాది నుండి ఈ క్షణము వరకుగల కాలవివరణమునుగూర్చి తెలుపు మాటలతో కూడియుండు భాగము కాలసంకీర్తనము అనబడును. ఇట్లు దేశమును, కాలమును గూర్చి చెప్పిన మీదట ప్రస్తుతము ఆచరించెడు స్నానము, సంధ్యా, జపము, హోమము, దానము, దేవతార్చనము మొదలగు ఏదేని కర్మను లేక కార్యమును, తదుద్దేశ్యమును ప్రకటించెడు వచనములతో జోడించి సంకల్పము చేయుదురు.

స్థూలముగా ఈ సంకల్పము మూడు(3)విధములుగా ఉండును. అందులో-

1. మహా సంకల్పము
2. సంకల్పము.
3. లఘు సంకల్పము.

1. మహాసంకల్పము: ఇది వివాహమునందు వినియోగింపబడును.

2. సంకల్పము : అన్ని కర్మలను ఆరంభించునపుడు దీనిని వినియోగింతురు. తిరిగి ఇది రెండువిధములు.

1. **నిష్కామ సంకల్పము:** భగవత్ప్రీత్యర్థముగా లేక లోకకళ్యాణార్థముగా చేయబడు కర్మలయందు దీనిని వినియోగింతురు.
2. **సకామ సంకల్పము :** కామ్యకర్మలు అనగా ఏదో ఒక అభీష్ట సిద్ధ్యర్థముగా చేయబడు కర్మలయందు దీనిని వినియోగింతురు.

3. లఘు సంకల్పము : ఏక కర్మాంగములగు అవాంతర కర్మలకు ఆరంభమునందు దీనిని వినియోగింతురు. (అనగా-ఒక పెద్ద కార్యక్రమము ప్రారంభింపబడిన పిదప దాని అంతర్గతంగా వచ్చెడు వేరు-వేరు కర్మలను ఆరంభించుటకు ముందు లఘుసంకల్పమును చెప్పుదురు.)

సంకల్పము

స్నానము, సంధ్యా, దానము, దేవతార్చనము మరియు ఇతర సత్కర్మలన్నియును ప్రారంభించుటకు ముందు సంకల్పమును చెప్పుట అత్యంతావశ్యకము. అన్యథా కర్మలన్నియును విఫలములగును.[1] ఆచమన, ప్రాణాయామములద్వారా శుద్ధియైన పిమ్మట కుడిచేతిలో పుష్ప, అక్షతలను తీసికొని దిగువ సంకల్పమును చెప్పి ఉదకముతో పళ్ళెమునందు విడువవలయును-

గోవింద, గోవింద, గోవింద ॥ (విష్ణు ర్విష్ణు ర్విష్ణుః ॥) పంచాశత్కోటి యోజన విస్తీర్ణ మహీమండలే, లక్షయోజన విస్తీర్ణ జంబూద్వీపే, (అత్రపృథివ్యాం జంబూద్వీపే) భ(భా)రతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య వాయవ్యప్రదేశే (ఆగ్నేయ ప్రదేశే), శ్రీకృష్ణా గోదావర్యోర్మధ్యదేశే (శ్రీకృష్ణాకావేర్యోర్మధ్యదేశే)[2]

శ్రీ మహాలక్ష్మీనివాస(స్వ) గృహే (విప్రగృహే/బంధుగృహే) ..... అముక క్షేత్రే / ఆలయే/మంటపే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర (గురుచరణ) సన్నిధౌ ॥

శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్రీశ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, అష్టావింశమ్మహాయుగే, కలియుగే (కలి) ప్రథమపాదే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే .... నామ సంవత్సరే .... అయనే ..... ఋతౌ ... మాసే ..... పక్షే ..... తిథౌ ..... వాసరే, శుభవాసరే, ... శుభనక్షత్రే ..... శుభయోగే ..... శుభకరణే[3] । ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ ॥

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకస్య । దేవదేవాత్మకస్య ।

---

1. పంకల్ప్య చ తథా కుర్యాత్ స్నానదాన వ్రతాదికమ్ ।
అన్యథా పుణ్యకర్మాణి నిష్ఫలాని భవంతి హి ॥

(ఆచారేందు, మార్కండేయ పురాణం)

2. తాము ఉన్నచోటు ఏ దిక్కున ఉన్నదో, ఏయే నదుల మధ్యన ఉన్నదో ఆ ప్రకారము చేర్చుకొనవలయును.

3. ఆనాటి నక్షత్ర, యోగ, కరణముల పేర్లను కూడా (పంచాంగమునందు చూసి) చేర్చి చెప్పుకొనవచ్చును. 123-128వ పుటను చూడుము.

జగత్కుటుంబినః । జగద్రక్షణార్థం అవతీర్ణస్య । ..... అముక దేవతా (దేవతానాం) .... శుభకర్మణి ॥

నిష్కామ సంకల్పము

శ్రీమాన్ ...... సగోత్రః .... నామధేయోఽహం, ధర్మపత్నీ సమేతోఽహం । శ్రీమతః .... సగోత్రస్య .... నామధేయస్య, ధర్మపత్నీ సమేతస్య । మమ ఉపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । .... అముక కర్మ (అముక పూజాం) కరిష్యే ॥

సకామ సంకల్పము

శ్రీమాన్............. సగోత్రః .... నామధేయోఽహం । ధర్మపత్నీ సమేతోఽహం ॥ (శ్రీమతః .... సగోత్రస్య .... నామధేయస్య । ధర్మపత్నీ సమేతస్య ॥)

మమ సకుటుంబస్య క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం । ఆధిభౌతిక, ఆధిదైవిక, ఆధ్యాత్మిక త్రివిధ తాప శమనార్థం । ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం । పుత్రపౌత్రాది సత్సంతానాద్యభి వృద్ధ్యర్థం । శ్రుతి స్మృతి పురాణోక్త ఫలప్రాప్త్యర్థం । .... (అముక) దేవతా సంపూర్ణ అనుగ్రహ ప్రాప్త్యర్థం ।

మమ సకుటుంబస్య జన్మలగ్న వశాత్ । సకల జాతక అనుసారేణ ఆదిత్యాది నవానాం గ్రహాణాం మధ్యే యేయే గ్రహాః అరిష్టస్థానేషు స్థితాః । తైస్తైః సంసూచిత, సంసూచ్యమాన, సంసూచిష్యమాణ సర్వారిష్ట పరిహారద్వారా తేషాం గ్రహాణాం శుభ ఏకాదశస్థాన ఫలావాప్త్యర్థం । యే యే గ్రహాః శుభస్థానేషుస్థితాః తేషాం గ్రహాణాం అత్యంత ఆనుకూల్య సిద్ధ్యర్థం । నిత్యకల్యాణలాభాయ .... అముక కర్మ (అముక దేవస్య పూజనం) కరిష్యే ॥

లఘు సంకల్పము

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ ॥ మమ ఉపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం ..... అముక కర్మ (అముక పూజాం) కరిష్యే ॥

సంవత్సర మాసాది వివరణము

సంకల్పము- దేశ, కాల సంకీర్తన పూర్వకముగ చేయుబడును. సంకల్పవిధానము ఆ యా కర్మలయందు వివరముగా పేర్కొనబడినది. కాని కాలమును గురించి చెప్పునప్పుడు సంవత్సర, అయన, ఋతు, మాస తిథ్యాదులను గూర్చి ఇచట విపులముగా వివరింపబడుచున్నది. సంవత్సర మాసాది నామములను సప్తమీ విభక్తితో పలుకవలెను. ఒక్కొక్క దినమునందు రెండేసి తిథులు ఉండవచ్చును. కాని నిత్యకర్మలు చేయునప్పుడు సూర్యోదయాది-ప్రాతఃకాలమునందు గల తిథ్యాదులనే గ్రహించి సంకల్పము నందు చెప్పవలెను.

క. అరువది (60) సంవత్సర నామములు

1. ప్రభవ 2. విభవ 3. శుక్ల 4. ప్రమోదూత (ప్రమోద) 5. ప్రజోత్పత్తి (ప్రజాపతి) 6. అంగిరస (అంగిర) 7. శ్రీముఖ 8. భావ (భవ) 9. యువ 10. ధాత 11. ఈశ్వర 12. బహుధాన్య 13. ప్రమాథి 14. విక్రమ 15. వృష 16. చిత్రభాను 17. సుభాను (స్వభాను) 18. తారణ 19. పార్థివ 20. వ్యయ 21. సర్వజిత్ 22. సర్వధారి 23. విరోధి 24. వికృతి 25. ఖర 26. నందన 27. విజయ 28. జయ 29. మన్మథ 30. దుర్ముఖి 31. హేవళంబి (హేమలంబ) 32. విలంబి 33. వికారి 34. శార్వరి 35. ప్లవ 36. శుభకృత్ 37. శోభకృత్ (శోభనః) 38. క్రోధి 39. విశ్వావసు 40. పరాభవ 41. ప్లవంగ 42. కీలక 43. సౌమ్య 44. సాధారణ 45. విరోధికృత్ 46. పరీధావి 47. ప్రమాదీ(చ) 48. ఆనంద 49. రాక్షస 50. నల 51. పింగళ 52. కాళయుక్తి 53. సిద్ధార్థి 54. రౌద్రి 55. దుర్మతి 56. దుందుభి 57. రుధిరోద్గారి 58. రక్తాక్ష (క్షి) 59. క్రోధన 60. (అ)క్షయ

❖ సంవత్సర నామమునకు సప్తమీవిభక్తి చేర్చి చెప్పుట వాడుకలో లేదు. ప్రభవే సంవత్సరే అనకుండా ప్రభవనామ సంవత్సరే అని సంకల్పము నందు చెప్పుటను గమనించాలి. కావున వర్తమాన సంవత్సరము పేరు చెప్పి ....నామ సంవత్సరే అని చెప్పవలెను. ఉదా : విజయనామ సంవత్సరే

గ. అయనములు

సంవత్సరమునకు (2) రెండు అయనములు.

1. ఉత్తరాయణమ్ - ఉత్తరాయణే (అని సంకల్పంలో చెప్పాలి)
2. దక్షిణాయనమ్ - దక్షిణాయనే (అని సంకల్పంలో చెప్పాలి)

చ. ఋతువులు

సంవత్సరమునకు ఆరు (6) ఋతువులు. ఇవి రెండు మాసములకు ఒకటి చొప్పున వచ్చును.

క్రసం.	ఋతువు పేరు	సంకల్పమునందు చెప్ప వలసిన సప్తమీ విభక్తి రూపము	ఋతువు ఉండెడి రెండేసి మాసములు
1.	వసంతఋతువు-	వసంతర్తౌ/వసంతఋతౌ-	చైత్ర-వైశాఖములు
2.	గ్రీష్మఋతువు-	గ్రీష్మర్తౌ/గ్రీష్మఋతౌ-	జ్యేష్ఠ-ఆషాఢములు
3.	వర్ష ఋతువు-	వర్షర్తౌ/వర్షఋతౌ-	శ్రావణ-భాద్రపదములు
4.	శరద్ ఋతువు-	శరదృతౌ-	ఆశ్వీజ-కార్తీకములు
5.	హేమంతఋతువు-	హేమన్తర్తౌ/హేమంతఋతౌ-	మార్గశిర-పుష్యములు
6.	శిశిరఋతువు-	శిశిరర్తౌ/శిశిరఋతౌ-	మాఘ-ఫాల్గున(ణ)ములు

❖ సంకల్పమునందు వసంతర్తౌ/లేదా వసంతఋతౌ అని సప్తమీవిభక్తి రూపముతో ఋతువు పేరు చెప్పవలెను.

ఛ. మాసములు

సంవత్సరమునకు పండ్రెండు (12) మాసములు. సంకల్పమునందు మాసము పేరు చెప్పి .... మాసే అని సప్తమీ విభక్తిలో చెప్పాలి. ఇట్లే తక్కిన మాసములకును చెప్పాలి.

ఉదా: చైత్రమాసమును చైత్రమాసే, వైశాఖమాసమును వైశాఖమాసే అని చెప్పాలి.

(1) చైత్రం (2) వైశాఖం (3) జ్యేష్ఠం (4) ఆషాఢం, (5) శ్రావణం (6) భాద్రపదం (7) ఆశ్వయుజం (ఆశ్వినం) (8) కార్తీకం (9) మార్గశీర్షం (10) పౌష్యం (11) మాఘం (12) ఫాల్గునం(ణం)

ట. పక్షములు

మాసమునకు(2) రెండు పక్షములు. పాడ్యమి నుండి పౌర్ణిమ వరకుగల పదునైదు(15) దినములను శుక్లపక్షము (శుద్ధము) అందురు. పాడ్యమినుండి అమావాస్య వరకు వచ్చెడు పదునైదు(15) దినములను కృష్ణపక్షము (బహుళము) అందురు. సంకల్పమునందు శుక్లపక్షే, కృష్ణపక్షే అని సప్తమీ విభక్తిలో చెప్పాలి.

1. శుక్లపక్షము (శుద్ధము) : శుక్లపక్షే - అని చెప్పాలి.
2. కృష్ణపక్షము (బహుళము) : కృష్ణపక్షే - అని చెప్పాలి.

డ. తిథులు

ప్రతి పక్షమునకు పదునైదు (15) తిథులుండును. తిథులను సప్తమీ విభక్తిలో దిగువ విధముగా చెప్పవలెను.

వ.సం.	వ్యవహారనామం	సంస్కృతనామం	సప్తమీవిభక్తిరూపం
1.	పాడ్యమి	ప్రతిపత్	ప్రతిపది-ప్రతిపత్తిథౌ
2.	విదియ	ద్వితీయా	ద్వితీయాయామ్
3.	తదియ	తృతీయ	తృతీయాయామ్
4.	చవితి	చతుర్థీ	చతుర్థ్యామ్
5.	పంచమి	పంచమీ	పంచమ్యామ్
6.	షష్ఠి	షష్ఠీ	షష్ఠ్యామ్
7.	సప్తమి	సప్తమీ	సప్తమ్యామ్
8.	అష్టమి	అష్టమీ	అష్టమ్యామ్
9.	నవమి	నవమీ	నవమ్యామ్
10.	దశమి	దశమీ	దశమ్యామ్

11.	ఏకాదశి	ఏకాదశీ	ఏకాదశ్యామ్
12.	ద్వాదశి	ద్వాదశీ	ద్వాదశ్యామ్
13.	త్రయోదశి	త్రయోదశీ	త్రయోదశ్యామ్
14.	చతుర్దశి	చతుర్దశీ	చతుర్దశ్యామ్
15.	పూర్ణిమ	పూర్ణిమా	పూర్ణిమాయామ్
	(పున్నమి)	పౌర్ణిమ	పౌర్ణి(ర్ణ)మాస్యామ్
16.	అమావాస్య	అమా	అమాయామ్
		అమావసీ	అమావాస్యామ్

(అమావాసీ - అమావాస్యామ్, అమావస్యా - అమావస్యాయామ్, అమావాస్యా - అమావాస్యాయామ్ - ఇవన్నీ అమావాస్యయొక్క విభిన్న నామములు, వాటి సప్తమీ విభక్తి రూపములు అని గమనింపగలరు.)

త. వారములు

వారమునకు ఏడు (7) దినములు:

వ.సం.	తెలుగు పేరు	సంస్కృత నామము	సప్తమీ విభక్తిరూపము
1.	ఆది (త్య)వారము	రవివాసరః భానువాసరః	రవివాసరే భానువాసరే
2.	సోమవారము	ఇందువాసరః	ఇందువాసరే
3.	మంగళవారము	భౌమవాసరః కుజవాసరః	భౌమవాసరే కుజవాసరే
4.	బుధవారము	సౌమ్యవాసరః	సౌమ్యవాసరే
5.	గురువారము	గురువాసరః	గురువాసరే
6.	శుక్రవారము	భృగువాసరః	భృగువాసరే
7.	శనివారము	స్థిరవాసరః మందవాసరః	స్థిరవాసరే మందవాసరే

ద. నక్షత్రములు

మొత్తము నక్షత్రములు ఇరువది ఏడు (27)

వ. సం.	వ్యవహార నామం	సంస్కృత నామం	వ. సం.	వ్యవహార నామం	సంస్కృత నామం
1.	అశ్విని	అశ్వినీ	15.	స్వాతి	స్వాతిః
2.	భరణి	భరణీ	16.	విశాఖ	విశాఖా
3.	కృత్తిక	కృత్తికా	17.	అనురాధ	అనూరాధా
4.	రోహిణి	రోహిణీ			అనురాధికా
5.	మృగశిర	మృగశిర్షా			అనురాధా
		(మృగశిరాః	18.	జ్యేష్ఠ	జ్యేష్ఠా
		మృగశిరః)	19.	మూల	మూలం(మూలః)
6.	ఆర్ద్ర	ఆర్ద్రా	20.	పూర్వాషాఢ	పూర్వాషాఢా
7.	పునర్వసు	పునర్వసుః	21.	ఉత్తరాషాఢ	ఉత్తరాషాఢా
8.	పుష్యమి	పుష్యః	22.	శ్రవణం	శ్రవణః
9.	ఆశ్రేష	ఆశ్లేషా			శ్రవణం
	(ఆశ్లేష)		23.	ధనిష్ఠ	ధనిష్ఠాః
10.	మఖ	మఘా	24.	శతభిషం	శతభిషక్
11.	పుబ్బ	పూర్వఫల్గునీ			శతభిషా
12.	ఉత్తర	ఉత్తర ఫల్గునీ	25.	పూర్వాభాద్ర	పూర్వాభాద్రా
13.	హస్త	హస్తః(హస్తా)	26.	ఉత్తరాభాద్ర	ఉత్తరాభాద్రా
14.	చిత్త	చిత్రా	27.	రేవతి	రేవతీ

న. యోగములు

యోగములు మొత్తము ఇరువది ఏడు (27)

వ. సం.	వ్యవహార నామం	సంస్కృత నామం	వ. సం.	వ్యవహార నామం	సంస్కృత నామం
1.	విష్కంభం	విష్కమ్భః	15.	వజ్ర	వజ్రః
2.	ప్రీతి	ప్రీతిః	16.	సిద్ధి	సిద్ధిః
3.	ఆయుష్మాన్	ఆయుష్మాన్	17.	వ్యతీపాతం	వ్యతీపాతః
4.	సౌభాగ్యం	సౌభాగ్యః	18.	వరీయ	వరీయన్
5.	శోభనం	శోభనః	19.	పరిఘ	పరిఘః
6.	అతిగండం	అతిగణ్డః	20.	శివ	శివః
7.	సుకర్మ	సుకర్మా	21.	సిద్ధ	సిద్ధః
8.	ధృతి	ధృతిః	22.	సాధ్య	సాధ్యః
9.	శూల	శూలః	23.	శుభ	శుభః
10.	గండ	గణ్డః	24.	శుక్ల	శుక్లః
11.	వృద్ధి	వృద్ధిః	25.	బ్రహ్మ	బ్రహ్మ
12.	ధృవ	ధృవః	26.	ఐంద్ర	ఐన్ద్రః
13.	వ్యాఘాతం	వ్యాఘాతః	27.	వైధృతి	వైధృతిః
14.	హర్షణ	హర్షణః			

ప. కరణములు

కరణములు మొత్తము పదునొకండు (11) గలవు. ఇవి రెండు విధములు.

1. చరకరణములు-ఏడు(7), 2. స్థిరకరణములు-నాలుగు(4).

వ. సం.	వ్యవహార నామం	సంస్కృత నామం	వ. సం.	వ్యవహార నామం	సంస్కృత నామం
1.	బవ	బవః	1,	శకుని	శకుని
2.	బాలవ	బాలవః	2.	చతుష్పద	చతుష్పదం
3.	కౌలవ	కౌలవః	3.	నాగం	నాగం
4.	తైతుల	తైతులః/తైతిలః	4.	కింస్తుఘ్నం	కింస్తుఘ్నం
5.	గర	గరః			
6.	వణిజ	వణిజః			
7.	విష్టి	విష్టిః			

యజ్ఞోపవీత ధారణ విధి

ఉపనయన సంస్కార సమయంలో తండ్రి మరియు ఆచార్యుని ద్వారా వటువునకు యజ్ఞోపవీతము ధరింపచేయబడును. నాటినుండి బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము- అను త్రివిధ ఆశ్రమములలో ఎల్లప్పుడు తప్పనిసరిగా యజ్ఞోపవీతమును ధరించియుండవలయునని శాస్త్రములు నిర్దేశించుచున్నవి. అయితే ధరించిన యజ్ఞోపవీతమును కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మార్చుకొని (ప్రాచీన యజ్ఞోపవీతమును విసర్జించి) నూతన యజ్ఞోపవీతమును ధరింపవలసి ఉంటుంది.

యజ్ఞోపవీతమును ఎప్పుడెప్పుడు మార్చుకొనవలయును?

అనగా - ఎడమ భుజముపై నుండి జారి క్రిందపడిపోయినప్పుడు,[1] ఏదేని దారము తెగిపోయినప్పుడు, జీర్ణమైనప్పుడు,[2] నూతన యజ్ఞోపవీతమును ధరింపవలయును. ప్రతి నాలుగు మాసములకు ఒక పర్యాయము ప్రాచీనమును తీసివేసి నూతన యజ్ఞోపవీతమును ధరింపవలయును.[3] శ్రావణి - ఉపాకర్మ సమయంలో, జనన, మృతాశౌచముల నివృత్తియందు, శ్రాద్ధకర్మల యందు, యజ్ఞాదుల యందు, సూర్యచంద్ర గ్రహణ నివృత్తి అనంతరము నూతన యజ్ఞోపవీతమును ధరింపవలయును.[4] అస్పృశ్య స్పర్శవలన - చితికాష్ఠమును,

---

1) వామహస్తే వ్యతీతే తు తత్ త్యక్త్వా ధారయేత్ నవమ్ ।

2) పతితం త్రుటితం వాపి బ్రహ్మసూత్రం యదా భవేత్ ।
నూతనం ధారయేత్విప్రః స్నాత్వా సంకల్పపూర్వకమ్ ॥
(ఆచారేందు)

3) ధారణాద్బ్రహ్మసూత్రస్య గతే మాసచతుష్టయే ।
త్యక్త్వా తాన్యపి జీర్ణాని నవాన్యన్యాని ధారయేత్ ॥
(గోభిల ఆచారభూషణమ్)

4) ఉపాకర్మాణి చోత్సర్గే సూతకద్వితయే తథా ।
శ్రాద్ధకర్మాణి యజ్ఞాదౌ శశిసూర్యగ్రహేఽపి చ ।
నవయజ్ఞోపవీతాని ధృత్వా జీర్ణాని చ త్యజేత్ ॥
(జ్యోతిషార్ణవమ్)

చితిధూమమును, చండాలుని, రజస్వలాస్త్రీని, శవమును, బాలింతరాలును స్పృశించినచో, సచేల స్నానము ఆచరించి అనంతరము యజ్ఞోపవీతమును మార్చుకొనవలయును.[1]

అథ యజ్ఞోపవీతధారణ విధిః

[సిద్ధ పరచబడిన యజ్ఞోపవీతమును తీసికొనవలెను. ఒక పాత్రలో నీరు, ఉద్ధరిణి, పళ్ళెము మరియు కుంకుమ, అక్షతలు, గంధము, పూలు, నివేదనకు చక్కెర తీసికొనవలెను. ఆసనముపై తూర్పు లేక ఉత్తర దిశగా ముఖము చేసి కూర్చుండ వలెను.]

హరిః ఓమ్ ॥ శ్రీ గణేశాయ నమః । శ్రీ గురుభ్యో నమః ॥

ఆచమ్య ॥ ఓం కేశవాయ స్వాహా .... ఓం శ్రీకృష్ణాయనమః ॥

పృథివ్యాః .... అనంతాసనాయ నమః ॥ ఓం భూః .... భూర్భు వస్సువరోమ్ । శుభాభ్యుదయార్థం చ .... శుభతిథౌ ॥ మమ శ్రౌత స్మార్త నిత్య నైమిత్తిక కామ్య కర్మఅనుష్ఠాన యోగ్యతా సిద్ధ్యర్థం, బ్రహ్మతేజోభివృద్ధ్యర్థ్యం చ (నూతన) యజ్ఞోపవీత ధారణం కరిష్యే ॥

(అని అక్షతలు కుడి చేతిలో తీసికొని ఎడమ చేత ఉద్ధరిణితో నీరు తీసికొని (కుడిచేతి అక్షతలతోపాటు) నీటిని పళ్లెములో విడువ వలెను.తర్వాత క్రింది మంత్రమును పఠించుచు జలముతో యజ్ఞోపవీతమును అభిమంత్రించవలయును.)

[ఆపోహిష్ఠేతి తృచ స్యాంబరీష స్సింధు ద్వీప ఆపో గాయత్రీ]

యజ్ఞోపవీతాభిమంత్రణే వినియోగః ॥

ఓం ఆపో హి ష్ఠా మయో భువః । తా న ఊ ర్జే దధాతన । మహే

రణాయ చక్షసే । యో వ శ్శివతమో రసః । తస్య భాజయతే హ నః ।

---

1. చితాకాష్ఠం చితేర్ధూమం చండాలం చ రజస్వలామ్ ।
శవం చ సూతికాం స్పృష్ట్వా సచేలో జలమావిశేత్ ।
త్యజేత్ వస్త్రం చ సూత్రం చ ----- ॥ *(ఆచరేందు-ఆశ్వలాయనుడు)*

ఉశతీరివ మాతరః । తస్మా అరం గమామ వః । యస్య క్షయాయ జిన్వథ । ఆపో జనయథా చ నః ॥ (హిరణ్యవర్ణాశ్శుచయః, అను మంత్రముతో మరియు పవమానస్సువర్జనః - అను పవమాన సూక్తముతో మార్జనము చేయుట ఉత్తమపద్ధతి.)

(అనంతరము దిగువ మంత్రములను ఒక్కొక్క దానిని పఠించుచు, ఆ యా దేవతలను యజ్ఞోపవీతము పై ఆవాహనము చేయవలయును.)

1. ఓం అగ్నిమీళేతి - ఓంకారం ప్రథమతంతౌ న్యసామి[1] 2. ఓం అగ్నిందూతమితి - అగ్నిం ద్వితీయతంతౌ న్యసామి. 3. ఓం నమో అస్తు సర్వేభ్యో ఇతి - సర్పం (నాగం) తృతీయతంతౌ న్యసామి. 4. ఓం సోమోధేను(గ్)మితి - సోమం చతుర్థతంతౌ న్యసామి. 5. ఓం ఇదంపితృభ్యః ఇతి - పితౄన్ పంచమతంతౌ న్యసామి. 6. ఓం ప్రజాపతేనత్వదితి - ప్రజాపతిం షష్ఠతంతౌ న్యసామి. 7. ఓం తవవాయవృథ ఇతి - వాయుం సప్తమతంతౌ న్యసామి. 8. ఓం చిత్రందేవానామితి - సూర్యం అష్టమతంతౌ న్యసామి. 9. ఓం విశ్వేదేవాస ఇతి - విశ్వేదేవాన్ నవమతంతౌ న్యసామి ॥

1. ఓం అగ్నిమీళే పురోహితం ఇతి - బ్రహ్మాదైవత్యం ఋగ్వేదం ప్రథమ దోరకే న్యసామి 2. ఓం ఇషేత్వోర్జేత్వా ఇతి - విష్ణుదైవత్యం యజుర్వేదం ద్వితీయ దోరకే న్యసామి 3. ఓం అగ్నఆయాహి ఇతి - రుద్ర దైవత్యం సామవేదం తృతీయదోరకే న్యసామి. 4. ఓం యే త్రిషప్తాః ఇతి- సర్వదైవత్యం అథర్వవేదం గ్రంథౌ న్యసామి ॥

1. ప్రథమగ్రంథౌ - ఓం బ్రహ్మదేవానామితి బ్రహ్మణే నమః - బ్రహ్మాణ మావాహయామి ॥ 2. ద్వితీయగ్రంథౌ - ఓం ఇదం విష్ణురితి విష్ణవేనమః - విష్ణు మావాహయామి ॥ 3. తృతీయగ్రంథౌ - ఓం కద్రుద్రాయమితి రుద్రాయనమః - రుద్రమావాహయామి ॥

1. ప్రథమ తంతౌ ఓం అగ్నిమీళేతి ఓంకారమావాహయామి - అని పాఠాంతరము.

(అని ఇట్లు ఆవాహనము చేసిన పిమ్మట శ్లో॥ ముక్తావిద్రుమ హేమ.......అని ధ్యానించి అనంతరము యజ్ఞోపవీత గ్రంథులను 'ప్రణవాద్యావాహిత దేవతాభ్యో నమః' - అను మంత్రముతో స్నానం సమర్పయామి। గంధం సమర్పయామి॥ అని చందన కుంకుమాక్షతాదులతో షోడశోపచారముగా లేదా పంచోపచారముగా పూజించవలెను. తర్వాత- ప్రతి యజ్ఞోపవీతం దశ గాయత్రీమంత్రం జప్త్వా - అని సంకల్పించి ఒక్కొక్క యజ్ఞోపవీతమునకు పదేసి మార్లు గాయత్రీ మంత్రమును జపించవలయును. పిమ్మట)

ఉద్యన్నద్యమిత్రమహ ఇతి - అథవా ఉదుత్యంజాతవేదసం ఇతి - అథవా ఉద్వయం తమసస్పరి ఇతి - యజ్ఞోపవీతం సూర్యాయ దర్శయిత్వా ॥ (అని ఈ మూడింటిలో ఏదేని ఒక మంత్రమును పఠింపుచు యజ్ఞోపవీతమును శ్రీ సూర్యభగవానునకు చూపింపవలెను.)

ఉద్య న్నద్య మిత్రమహః ఆరోహ న్నుత్తరాం దివం। హృద్రోగం మమ

సూర్య హరి మాణం చ నాశయ। శుకేషు మే హరిమాణం రోపణాకా

సు దధ్మసి। అథో హారిద్ర వేషుమే హరిమాణం నిదధ్మసి। ఉదగా

దయమాదిత్యో విశ్వేన సహసా సహ। ద్విషంతం మహ్యం రంధయన్

మో అహం ద్విషతే రథమ్ ॥

(ఉదుత్యం జాతవేదసం దేవం వహన్తి కేతవః। దృశే విశ్వాయ సూర్యమ్ ।)

యజ్ఞోపవీత ధారణమ్

తిరిగి నూతన యజ్ఞోపవీత ధారణము గురించి సంకల్పించి, దిగువ ధారణ మంత్రమును పఠించుచు యజ్ఞోపవీతమునందు ముందుగా కుడి చేతిని జొప్పించి, శిరమును వంచి ధరించవలెను. తిరిగి మరల ఆచమనము చేసి రెండవ యజ్ఞోపవీతమును ధరించవలెను. ఇటులే ఒక్కొక్క యజ్ఞోపవీతమును వేరు,

వేరుగా ఆచమనము చేసి ఒక్కొక్కటిగా ధరించవలెను. (బ్రహ్మచారులు ఒకటి, గృహస్థులు, వానప్రస్థులు 2 + 1 = 3 మూడు యజ్ఞోపవీతములు ధరించవలెను.)

ఆచమ్య॥ పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ ॥

మమ శ్రౌత స్మార్త నిత్య నైమిత్తిక కర్మానుష్ఠాన సిద్ధ్యర్థం నూతన యజ్ఞోపవీతధారణం కరిష్యే ॥

(యజ్ఞోపవీతమితి మంత్రస్య పరమేష్ఠీ ఋషిః । పరబ్రహ్మ పరమాత్మ దేవతా । త్రిష్టుప్ ఛందః । యజ్ఞోపవీతధారణే వినియోగః ॥)

ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్య త్సహజం పురస్తాత్ ।
ఆయుష్య మగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తుతేజః ॥

ఇత్యేకం ధృత్వా॥ పునః ఆచమ్య॥

ద్వితీయ యజ్ఞోపవీత ధారణమ్ - మమ ఉద్వాహానంతర (గార్హస్థ్య) **కర్మానుష్ఠాన (యోగ్యతా) సిద్ధ్యర్థం ద్వితీయ యజ్ఞోపవీత ధారణం కరిష్యే॥** (అని సంకల్పించి క్రింది ధారణ మంత్రముతో రెండవ యజ్ఞోపవీతమును ధరించవలెను.)

ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్య త్సహజం పురస్తాత్ ।
ఆయుష్య మగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తుతేజః ॥

పునరాచమ్య॥ తృతీయ యజ్ఞోపవీత ధారణమ్ - ఉత్తరీయార్థం తృతీయ యజ్ఞోపవీత ధారణం కరిష్యే॥ (అని సంకల్పించి, క్రింది ధారణ మంత్రముతో మూడవ యజ్ఞోపవీతమును ధరించవలెను.)

ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్య త్సహజం పురస్తాత్ ।
ఆయుష్య మగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తుతేజః ॥

పునరాచమ్య॥ (ఆచమనము చేసిన పిమ్మట నూతన, ప్రాచీన యజ్ఞోపవీతములను కలిపి దశగాయత్రీమంత్రమును జపించవలయును. అటుపిమ్మట ప్రాచీన యజ్ఞోపవీతమును దిగువ పేర్కొనిన విధముగా తీసివేయవలయును.)

జీర్ణయజ్ఞోపవీత విసర్జనమ్

దిగువ మంత్రమును పఠించుచు ప్రాచీన యజ్ఞోపవీతమును కంఠమాలవలె చేసి శిరస్సుపైనుండి వెనుకకు-వీపువైపునకు తీసివేయుట ఒకపద్ధతి. యజ్ఞోపవీతమును ఎడమభుజముపైనుండి క్రిందికి తీసి అటులే క్రిందుగా కాళ్ల క్రిందినుండి తీసివేయుట వేరొక పద్ధతి. ఈ రెండింటిలో తమ సంప్రదాయపద్ధతిని అనుసరించి జీర్ణయజ్ఞోపవీతమును తీసివేయవలయును. తీసివేసిన యజ్ఞోపవీతమును జలప్రవాహమునందుగాని, జలాశయమునందుగాని, ఇంటిపైకప్పుమీదగాని పడవేయదగును.

సముద్రం గచ్ఛస్వాహాఽన్తరిక్షం గచ్ఛస్వాహా[1] ఇతి మంత్రేణ (అథవా)

శ్లో॥ ఉపవీతం ఛిన్నతంతుం జీర్ణం కశ్మలదూషితమ్ ।
విసృజామి యశో బ్రహ్మవర్చో దీర్ఘాయురస్తు మే ॥

శ్లో॥ ఏతావద్దిన పర్యంతం బ్రహ్మత్వం ధారితం మయా ।
జీర్ణత్వాత్ త్వత్పరిత్యాగో గచ్ఛ సూత్ర యథాసుఖమ్ ॥ (అథవా)

శ్లో॥ యజ్ఞోపవీతం యది జీర్ణవంతం వేదాంత నిత్యం పరబ్రహ్మ సత్యమ్ ।
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం విసృజస్తుతేజ ॥
ఇతి జీర్ణ యజ్ఞోపవీతం విసృజేత్ ॥


– అని పాత జందెమును తీసివేయవలయును. అనంతరము యథాశక్తిగా గాయత్రీమంత్రమును జపించి పరమేశ్వరునకు సమర్పింపవలయును.

॥ ఓం తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥
॥ ఇతి యజ్ఞోపవీత ధారణవిధిః ॥



1. ఈ మంత్రముయొక్క పూర్తి పాఠమును పుటసంఖ్య 795నందు చూడుము.

హస్తమునందలి తీర్థస్థానములు



పైత్ర్యం మూలే ప్రదేశిన్యాః
కనిష్ఠాయాః ప్రజాపతేః ।
బ్రాహ్మ్యమంగుష్ఠ మూలస్థే తీర్థం
దైవం కరాగ్రతః ॥
సవ్య పాణితలే వహ్నేస్తీర్థం
సోమస్య వామతః ।
ఋషీణాం తు సమగ్రేషు
అంగులీపర్వసంధిషు ॥

(అగ్నిపురాణం : 72/32, 33)

వివరణ:- తర్జనీ (చూపుడువ్రేలు) మూలమునందు అనగా తర్జనీ- అంగుష్ఠముల మధ్యభాగమునందు పితృతీర్థము, కనిష్ఠికా (చిటికెన వ్రేలు) మూలము నందు ప్రజాపతి తీర్థముండును. దీనినే ఋషితీర్థము లేదా కాయతీర్థము అని కూడా అందురు. అంగుష్ఠ (బొటన వ్రేలు) మూలమునందు బ్రహ్మ తీర్థముండును. కరాగ్రము అనగా చూపుడువ్రేలి నుండి చిటికెన వ్రేలి వరకు గల నాలుగు వ్రేళ్ళ అగ్ర భాగములందు దేవతీర్థము ఉండును. దక్షిణ (కుడి) హస్తమధ్యభాగమున అగ్నితీర్థము, వామ (ఎడమ) హస్త మధ్యభాగమున సోమతీర్థము ఉండును. వ్రేళ్ళన్నింటి గణుపులు, వాని సంధులలో ఋషితీర్థము ఉండును.

వీనిని వరుసగా పితృతర్పణమునకు పితృతీర్థమును, ఋషితర్పణమునకు ప్రజాపతి (ఋషి) తీర్థమును, ఆచమనమునకు బ్రహ్మతీర్థమును, దేవతర్పణమునకు మరియు సంధ్యార్ఘ్యతర్పణములకు దేవతీర్థమును వినియోగించవలయును. ముందుగా అగ్నితీర్థస్థానమునందు అనగా - కుడి అరచేతిలో నీటిని తీసికొని, హస్తమునందలి ఆయా తీర్థస్థానములద్వారా తత్సంబంధిత తర్పణములను విడువవలయును..

జప విధానము

వాచికశ్చ ఉపాంశుశ్చ మానసస్త్రివిధః స్మృతః ।
త్రయాణాం జపయజ్ఞానాం శ్రేయాన్ స్యాదుత్తరోత్తరమ్ ॥
(నృసింహపురాణం)

జపము మూడు విధములుగా ఉండును - 1. వాచికము 2. ఉపాంశువు 3. మానసికము. బయటకు వినిపించునట్లుగా చెప్పుచూ చేయు జపమును వాచికము అందురు. బయటకు, ఇతరులకు వినిపించకుండా పెదవులు కదులుతూ నాలుకతో జపించుటను ఉపాంశువు అందురు. నాలుక, పెదవులు కదలకుండా మౌనంగా లోలోపలే చేసెడు జపమును మానసికము అందురు. ఈ మూడింటిలో వాచికమున కంటే ఉపాంశువు శ్రేష్ఠము. ఉపాంశువు కంటే మానసికము మరింత శ్రేష్ఠమైనదని చెప్పబడినది.

ప్రాతఃకాలమునందు రెండు చేతులను పైకెత్తి, సాయంకాలము క్రిందుగా నుంచి, మధ్యాహ్నమునందు చక్కగా నుంచి జపము చేయవలెను.(1) ప్రాతఃకాలమునందు చేతిని నాభివద్ద చేర్చి, మధ్యాహ్నము హృదయమువద్ద చేర్చి, సాయంత్రము ముఖమునకు సమాంతరముగా నుంచి జపము చేయవలెను.(2) చందనముతో, అక్షతలతో, పుష్పములతో, ధాన్యముతో, చేతివ్రేళ్ళ గణుపులతో లేదా మట్టితో జపమును లెక్కించకూడదు.(3) జపమును లెక్కించుటకొరకు లక్క, దర్భ, సిందూరము,

---

1. కృత్వోత్తానౌ కరౌ ప్రాతః సాయం చాధోముఖౌ తతః ।
మధ్యే సమ్ముఖహస్తాభ్యాం జప ఏవముదాహృతః ॥
(శౌనక, దేవీ.భా. 11-19-18)

2. హస్తౌ నాభిసమౌ కృత్వా ప్రాతః సంధ్యా జపం చరేత్ ।
హృత్సమౌ తు కరౌ మధ్యే సాయం ముఖ సమౌ కరౌ ॥
(స్మృత్యంతరే)

3. నాక్షతైర్హస్తపర్వైర్వా న ధాన్యైర్న చ పుష్పకైః ।
న చందనైర్మృత్తికయా జపసంఖ్యాం తు కారయేత్ ॥
(యామళం)

ఎండిన ఆవుపేడ మిశ్రమంతో గోళీలు తయారుచేసికొని జపసంఖ్యను లెక్కించుట శ్రేష్ఠము. జపమాలతో సంఖ్యను లెక్కింపవచ్చును. జపము చేయునప్పుడు జపమాలను బయటకు కనిపించనీయకుండా అరచేతి చాటుతో లేదా ఒక వస్త్రముతోనైనా తప్పనిసరిగా కప్పి ఉంచవలెను.[1] కాని, ఆ వస్త్రము తడిగా ఉండకూడదు.[2] జపమాలను అనామిక (ఉంగరపు) వ్రేలిపైన ఉంచి బొటనవ్రేలితో స్పర్శింపుచు, మధ్యమ అనగా నడిమి వ్రేలుతో పూసలను త్రిప్పవలెను. (సు)మేరు పూసను దాటిపోకూడదు.[3] తర్జని - చూపుడువ్రేలును ఉపయోగించకూడదు. సుమేరు పూసనుండి మాలను తిరిగి వెనకకు త్రిప్పి రెండవమారు జపించవలెను. ప్రతిసారి ఇట్లే సుమేరును దాటకుండా అక్కడనుండి వెనుక త్రిప్పి మరల జపించవలెను. జపము చేయునప్పుడు కదలుట, మెదలుట, మాట్లాడుట నిషిద్ధములు. జపము చేయునప్పుడు తప్పనిసరిగా మాట్లాడవలసి వచ్చినచో, భగవంతుని (క్షమాపణభావంతో) స్మరించి తిరిగి జపించవలెను.

ఒకవేళ అజాగ్రత్తవలన చేతినుండి జపమాల జారి క్రిందపడినచో **(108)** నూట ఎనిమిది మార్లు ప్రత్యేకంగా జపించవలెను. ఒకవేళ జపమాల కాలికి తగిలిన యెడల, దానిని జలముతో కడిగి, ఇందుకు రెట్టింపు సంఖ్యతో అదనంగా జపము చేయవలెను.[4]

---

1. వస్త్రేణాచ్ఛాద్య తు కరం దక్షిణం యః సదా జపేత్ ।
తస్య తత్ సఫలం జప్యం తద్హీనమఫలం స్మృతమ్ ॥
(వృద్ధమను)

2. ఆచ్ఛాద్యార్ద్రేణ వస్త్రేణ కరంయస్తు జపేద్యది ।
నిష్ఫలః స్యాజ్జపస్తస్య దేవతా న ప్రసీదతి ॥
(స్మృత్యంతరే)

3. మేరౌ తు లంఘితే దేవి! న మంత్రఫలభాగ్భవేత్ ॥
(ఆ.భూ.)

4. ప్రమాదాత్ పతితే సూత్రే జపేదష్టోత్తరం శతమ్ ।
పాదయోః పతితే తస్మిన్ ప్రక్షాళ్య ద్విగుణం జపేత్ ॥
(నృసింహపరిచర్యా)

స్థానభేదమువలన జపముయొక్క ఫలభేదము :

గృహే చైక గుణః ప్రోక్తః గోష్ఠే శతగుణః స్మృతః ।
పుణ్యారణ్యే తథా తీర్థే సహస్రగుణముచ్యతే ॥
అయుతః పర్వతే పుణ్యం నద్యాం లక్షగుణోజపః ।
కోటిర్దేవాలయే ప్రాప్తే అనంతం శివసన్నిధౌ ॥

గృహమునందు జపము చేయుటవలన ఒకవంతు పుణ్యఫలము లభించును, గోశాలయందు జపించినచో వందరెట్లు పుణ్యఫలము కలుగును. పవిత్రమగు వనము లేదా వాటికయందు మరియు తీర్థస్థానమునందు జపించినచో వేయిరెట్లు అధికఫలము లభింపగలదు. పర్వతముమీద పదివేలరెట్లు అధికముగా, నదీతీరమునందు లక్షరెట్లు అధికముగా లభించును. దేవాలయమునందు కోటిరెట్లు అధికముకాగా, (ప్రతిష్ఠిత) శివలింగమువద్ద జపించినచో లెక్కలేనన్ని రెట్లు అనగా- అనంతమైన పుణ్యఫలము లభించును -

జపము చేయుటకు ముందు ఈ క్రింది మంత్రమును పఠించి జపమాలకు వందనము చేయవలయును-

మాలావందనము

ఓం మాం మాలే మహామాయే సర్వశక్తిస్వరూపిణి ।
చతుర్వర్గస్త్వయి న్యస్తస్తస్మాన్మే సిద్ధిదా భవ ॥
అవిఘ్నం కురు మాలే త్వం గృహ్ణామి దక్షిణే కరే ।
జపకాలే చ సిద్ధ్యర్థం ప్రసీద మమ సిద్ధయే ॥

కరమాల

అంగుళ్యగ్రే చ యజ్జప్తం యజ్జప్తం మేరులంఘనాత్ ।
పర్వ సంధిషు యజ్జప్తం తత్సర్వం నిష్ఫలం భవేత్ ॥

వ్రేళ్ళయొక్క అగ్రభాగములను, గణుపుల గీతలను, (సు) మేరువును ఉల్లంఘించి చేయబడిన జపము నిష్ఫలమగును.

యస్మిన్స్థానే జపం కుర్యాద్ధరేచ్ఛక్రో స తత్ఫలమ్ ।
తన్మృదా లక్ష్మ కుర్వీత లలాటే తిలకాకృతిమ్ ॥

జపమును ముగించిన పిమ్మట, తాను కూర్చున్న ప్రదేశమునందలి మృత్తికను (మట్టిని) తీసికొని నుదుటిపై తిలకమువలె ధరించవలెను. లేనిచో జపఫలితమును ఇంద్రుడు గ్రహించివేయును.


కరమాలతో జపించు పద్ధతి

ఆరభ్యానామికామధ్యం పర్వాణ్యుక్తాన్యనుక్రమాత్ ।
తర్జనీమూలపర్యంతం జపేద్ దశసు పర్వసు ॥
మధ్యమాంగులిమూలే తు యత్పర్వ ద్వితయం భవేత్ ।
తద్వై మేరుం విజానీయాజ్జపే తం నాతిలంఘయేత్ ॥

(గాయత్రీకల్పం)



చిత్రము - 1



చిత్రము - 2

ఒకటవ చిత్రములో చూపినట్లు అనామిక - ఉంగరపు వ్రేలు మధ్య పర్వము (గణుపు) నందు సూచించిన ఒకటి (1) నుండి ప్రారంభించి వరుసగా (10) పదవ సంఖ్యవరకు బొటనవ్రేలి సహాయంతో జపించుటవలన ఒక కరమాల అగుతుంది. మధ్య (నడిమి) వ్రేలు మధ్య మరియు దిగువ

పర్వము (గణుపు)లు మేరువుగా చెప్పబడినందున, వాటిని దాటిపోరాదు. కావున తిరిగి విలోమముగా 10వ సంఖ్య నుండి ప్రారంభించి 1వ సంఖ్య వరకు జపింపవలెను. జపమాలయొక్క మేరుపూస వరకు లెక్కించి మేరువును దాటిపోకుండా తిరిగి వెనుకకు త్రిప్పి జపమాలపై లెక్కించినట్లుగనే చేతివ్రేళ్ళగణుపులకు చెప్పబడిన మేరువును దాటిపోకుండా వెనుకకు తిరిగి అనగా విలోమముగా లెక్కించవలెను. (1 నుండి 10వరకు మరల 10 నుండి 1 వరకు లెక్కింపుచు జపింపవలెను.) ఈవిధంగా పదిమార్లు లెక్కించి జపించుటవలన జపసంఖ్య వంద అగును. తర్వాత రెండవ (2) చిత్రములో చూపబడినట్లుగా ఒకటి (1) నుండి ఆరంభించి (8) ఎనిమిదివరకు లెక్కించి జపించుట చేత ఎనిమిది (8) సంఖ్య అగును. వెరసి (108) ఒకవంద ఎనిమిది జపసంఖ్య పూర్తియగును. దేవమంత్రమును జపించుటకు ఈ పద్ధతిని అనుసరింపవలెను.

శక్తిమంత్రమును జపించుటకు వేరొక విధానము

పర్వద్వయమనామిక్యాః కనిష్ఠాదిక్రమేణతు ।
తర్జనీమూల పర్యంతం కరమాలా ప్రకీర్తితా ॥

(దేవీభాగవతం 11-19-19)

శక్తి అనగా దేవీమంత్రమును జపించుటకు వేరొక కరమాల విధానము దేవీభాగవతమునందు వివరింపబడినది. ప్రక్కపుటలో రెండు చిత్రముల ద్వారా చూపబడినట్లుగా పైన వివరించిన రీతిగనే జపింపవలయును. 1వ సంఖ్య నుండి 10 వరకు జపింపవలెను. ఐతే దేవీమంత్రమును జపించినప్పుడు తర్జనీ అనగా చూపుడువ్రేలు యొక్క మొదటి రెండు గణుపులను మేరువుగా పరిగణించవలెను. అట్టి మేరువును దాటిపోకుండా చిత్రము (1) మరియు (2)లో చూపబడినట్లుగా పైన చెప్పిన పద్ధతిగనే అనులోమ విలోమముగా జపింపవలెను.

శక్తిమంత్ర కరమాల



చిత్రము-1



చిత్రము-2

పర్వభిస్తు జపేద్దేవీం మాలాకామ్య జపేస్మృతా ।
గాయత్రీ వేదమూలా స్యాద్ వేదః పర్వసుగీయతే ॥

సంధ్యోపాసనలో గాయత్రీ మంత్రమును కరమాలద్వారా జపించుటయే శ్రేష్ఠమని చెప్పబడినది. జపసంఖ్య పూర్తియైన పిమ్మట అంతమున 'ఓం' ప్రణవమును ఉచ్చరించి ఈ క్రింది మంత్రమును పఠించి, జపమాలకు నమస్కరించి జపమును ఈశ్వరునకు అర్పించవలయును.

ఓం త్వం మాలే సర్వదేవానాం ప్రీతిదా శుభదా భవ ।
శివం కురుష్వ మే భద్రే యశోవీర్యం చ సర్వదా ॥

గాయత్రీ జప మాహాత్మ్యం

గోఘ్నః పితృఘ్నో మాతృఘ్నోభ్రూణహా గురుతల్పగః ।
బ్రహ్మస్వక్షేత్రహారీ చ యశ్చవిప్రస్సురాం పిబేత్ ॥
స గాయత్ర్యా స్సహస్రేణ పూతో భవతి మానవః ।
మానసం వాచికం పాపం విషయేంద్రియసంగజమ్ ॥
తత్కిల్బిషం నాశయతి త్రీణి జన్మాని మానవః ।
గాయత్రీం యో నజానాతివృథా తస్య పరిశ్రమః ॥
పఠేచ్చ చతురో వేదాన్ గాయత్రీం చైకతో జపేత్ ।
వేదానాం చావృతే స్తద్వద్గాయత్రీ జప ఉత్తమః ॥

(దేవీభాగవతం 11-19-20-23)

॥ ఇతి జపవిధిః ॥

సంధ్యోపాసన ప్రకరణము

పరమాత్మను చేరకుండా లేదా తెలియకుండా జీవునికి భవబంధ విముక్తి కలుగనేరదు అనుమాట సమస్త ఋషి - మహర్షుల నిశ్చితాభిప్రాయము. ఆతనిని తెలియుటకు అన్నింటికంటే సహజమైన, ఉత్తమమైన ప్రాథమిక సాధనమే 'సంధ్యోపాసనము'. సంధ్యోపాసనము ద్విజమాత్రులెల్లరకు ముఖ్యకర్తవ్యము. నిత్యములు, నైమిత్తికములు, కామ్యములు అని చెప్పబడిన త్రివిధకర్మలలో సంధ్యోపాసనము నిత్యకర్మలలో చేరినది. దీనిని అవహేళన చేయుటవలన లేదా ఆచరించక పోవుటవలన పాపము కలుగును. అటులే దీనిని ఆచరించుటవలన అంతఃకరణము శుద్ధియై పరమాత్మ సాక్షాత్కారమునకు తగు యోగ్యత లభించును. తను, మనములతో సంధ్యోపాసనమును విధిగా ఆచరించినట్టి ద్విజుడు స్వల్పకాలములోనే పరమాత్మను చేరుకొనును. కావున ద్విజులెల్లరును సంధ్యోపాసనమును యెప్పుడు కూడా అశ్రద్ధ చేయకుండా విధిగా అవశ్యము ఆచరింపవలయును.

సంధ్యోపాసనమునకు అర్థము

సంధ్యా + ఉపాసన అని సంధ్యోపాసనమునందు రెండు మాటలుగలవు. సంధ్య అనుమాట ప్రాయికముగా మూడువిధములగు అర్థములలో వ్యవహరింపబడుచున్నది - 1. సంధ్యాకాలము 2. సంధ్యాకర్మ 3. సూర్యస్వరూపి బ్రహ్మము (పరమాత్మ). పై మూడింటికి సమర్థనీయములగు శాస్త్ర వచనములు లభించుచున్నవి-

అహోరాత్రస్య యః సంధిః సూర్య నక్షత్ర వర్జితః ।
సా తు సంధ్యా సమాఖ్యాతా మునిభిస్తత్త్వదర్శిభిః ॥

(దక్షస్మృతి, ఆచారభూషణం)

సూర్యుడు, నక్షత్రములు లేనటువంటి దివారాత్రముల సంధికాలమే "సంధ్య" అని తత్త్వదర్శులగు మునులచేత పేర్కొనబడినదని దక్షస్మృతి వచనము. ఇచట సంధ్యాశబ్దము కాలము అను అర్థముతో వ్యవహరింపబడినది.

"సంధౌ సంధ్యాముపాసీత నోదితే నాస్తగే రవౌ" అనగా సూర్యోదయమునకు మరియు సూర్యాస్తమయమునకు కొద్ది ముందుగా నుండు సంధివేళలో సంధ్యోపాసన చేయవలయును అని; **"అహరహః సంధ్యాముపాసీత"** ప్రతిదినము సంధ్యోపాసన చేయవలెను అని; **'తస్మాద్ బ్రాహ్మణోఽహో రాత్రస్య సంయోగే సంధ్యాముపాసతే'** కావున బ్రాహ్మణులు దివారాత్రముల సంధికాలమునందు సంధ్యోపాసనము ఆచరించవలయును అని చెప్పబడిన ఇత్యాది వాక్యముల వలన సంధ్యాకాలమునందు చేయబడు పరమాత్మయొక్క ధ్యానరూపమగు ప్రాణాయామాది కర్మలనే "సంధ్యా" అని పేర్కొనబడినది. సంధ్యాసమయమునందు ఆచరించెడు ఉపాసనమే సంధ్యోపాసనము అని కాలవాచకముగా; ప్రాణాయామాది కర్మల అనుష్ఠానమే సంధ్యోపాసనము అని కర్మవాచకముగా పేర్కొనబడినది. 'సంధ్యేతి సూర్యగంబ్రహ్మ' ఇత్యాది వచనముల ననుసరించి సంధ్య అనగా సూర్యమండలగత బ్రహ్మమని చెప్పబడినది. మూడవ అర్థములో ఇచట సూర్యస్వరూపబ్రహ్మ (పరమాత్మ) యొక్క ఉపాసనమే సంధ్యోపాసనమని స్పష్టమగుచున్నది.

ఆచమనము మొదలుకొని గాయత్రీ జప పర్యంతము విధింపబడిన సకలకర్మలు సంధ్యోపాసనమే అయినప్పటికినీ ధ్యానపూర్వకముగా చేయబడు గాయత్రీజపమునకే సంధ్యోపాసనమునందు ఒక ప్రత్యేకస్థానము కలదు. ఏలయన-

పూర్వాం సంధ్యాం సనక్షత్రాముపక్రమ్య యథావిధి ।
గాయత్రీ మభ్యసేత్తావద్ యావదాదిత్యదర్శనమ్ ॥

ప్రాతఃకాలమునందు నక్షత్రములు కనబడుచుండగనే విధిపూర్వకముగా ప్రాతఃసంధ్యను ప్రారంభించి సూర్యుడు కనిపించునంతవరకు గాయత్రీ జపమును చేయుచుండవలెనని చెప్పిన నృసింహపురాణము, యాజ్ఞవల్క్య స్మృత్యాది వచనముల ననుసరించి గాయత్రీ జపమునకే ప్రాధాన్యతనీయబడినదని గమనింపవలెను.

సంధ్యోపాసనము నిత్యకర్మ మరియు ప్రాయశ్చిత్తకర్మ

ఏతత్ సంధ్యాత్రయం ప్రోక్తం బ్రాహ్మణ్యం యదధిష్ఠితమ్ ।
యస్య నాస్త్యాదరస్తత్ర న స బ్రాహ్మణ ఉచ్యతే ॥

అనగా త్రికాలసంధ్యోపాసనము ననుసరించియే బ్రాహ్మణత్వము సుప్రతిష్ఠితమగుచున్నది. దీనిపట్ల అనాదరభావముగలవాడిని - ప్రతిదినము సంధ్యోపాసనమాచరించని వాడిని, (జన్మతో బ్రాహ్మణుడైనప్పటికినీ కర్మభ్రష్టుడగుటవలన) బ్రాహ్మణుడు అని పిలువకూడదు, అని ఛాందోగ్యపరిశిష్టము నందలి వాక్యమునసుసరించి సంధ్యను ఆచరించకపోవుటచే దోషము కలుగుటవలన సంధ్య నిత్యకర్మయైనది. అటులే -

దివా వా యది వా రాత్రౌ యదజ్ఞానకృతం భవేత్ ।
త్రికాల సంధ్యా కరణాత్ తత్సర్వం చ ప్రణశ్యతి ॥

అనగా దివారాత్రములందు తెలియకుండగనే పాపము యేర్పడినచో, ఇట్టి సమస్త పాపము త్రికాలసంధ్యను అనుష్ఠించుటచేత నశించిపోవును అని యాజ్ఞవల్క్యస్మృతి వచనము చెప్పుటవలన పాపమును నశింపచేయున దగుటచే సంధ్యోపాసనము ప్రాయశ్చిత్తకర్మ కూడా ఐనది. కావున 'సంధ్యాత్రయం తు కర్తవ్యం ద్విజేనాత్మవిదా సదా' అను అత్రిస్మృతి ననుసరించి ఆత్మవేత్తయగు ద్విజుడు సదా త్రికాలసంధ్యను ఆచరించవలయును అని స్పష్టమగుచున్నది.

సంధ్యోపాసనము వలన లాభము

శ్లో॥ సంధ్యాముపాసతే యే తు నియతం సంశితవ్రతాః ।
విధూతపాపాస్తే యాన్తి బ్రహ్మలోకమనామయమ్ ॥

(యమస్మృతి, అత్రిస్మృతి)

ప్రతినిత్యము తప్పనిసరిగా దృఢనిశ్చయముతో సంధ్యోపాసనము చేయువారు పాపరహితులై అనామయమగు బ్రహ్మపదమును పొందెదరు అని యమస్మృతి

మరియు అత్రిస్మృతి తెలుపుచున్నవి. ప్రాతస్సంధ్య వలన రాత్రి చేసిన పాపము నశించిపోవును. సాయంసంధ్య వలన దినమందుచేసిన పాపము సమసిపోవును అని మనుస్మృతి వచనము.

శ్లో॥ యస్తు తాం కేవలాం సంధ్యాముపాసీత స పుణ్యాభాక్ ।
తాం పరిత్యజ్య కర్మాణి కుర్వన్ ప్రాప్నోతి కిల్బిషమ్ ॥

(యాజ్ఞవల్క్య స్మృతి)

ఇతరమైన కర్మలను అనుష్ఠించకుండా కేవలము సంధ్యోపాసనము మాత్రమే చేయువాడు పుణ్యమును మూటగట్టుకొనువాడగును. అటులే సంధ్యోపాసనము చేయకుండా అన్యమైన సత్కర్మలను ఎన్ని చేసినను పాపమునే సంపాదించుకొనువాడగును అని యాజ్ఞవల్క్య స్మృతి స్పష్టముగా ఘోషించుచున్నది.

శ్లో॥ సంధ్యాలోపస్య చాకర్తా స్నానశీలశ్చ యః సదా ।
తం దోషా నోపసర్పంతి గరుత్మంత ఇవోరగాః ॥

(కాత్యాయన స్మృతి)

గరుత్మంతునివద్దకు సర్పములు చేరనట్లుగా ప్రతినిత్యము చక్కగా స్నానము చేసి తప్పకుండా సంధ్యోపాసనము చేయువ్యక్తికి ఎటువంటి దోషములు (పాపములు) అంటవు అని కాత్యాయనుడు వచించెను.

సంధ్యోపాసనము చేయకపోవుటవలన నష్టము (ప్రత్యవాయము)

శ్లో॥ సంధ్యాయేన న విజ్ఞాతా సంధ్యా నైవాప్యుపాసితా ।
జీవమానో భవేచ్ఛూద్రో మృతః శ్వా చైవ జాయతే ॥

(యాజ్ఞవల్క్య స్మృతి)

ఉపనయనమైన పిమ్మట సంధ్యోపాసనము తెలియనివాడును, తెలిసి కూడా సంధ్యోపాసనము చేయనివాడును బ్రతికియుండగనే శూద్రుడగును; చచ్చిన మీదట కుక్కయై పుట్టునని యాజ్ఞవల్క్య స్మృతి మరియు దేవీభాగవతము (11-16-7) నందు వక్కాణింపబడినది.

శ్లో॥ సంధ్యాహీనోఽశుచిర్నిత్యమనర్హః సర్వకర్మసు ।
యదన్యత్ కురుతే కర్మ న తస్య ఫలభాగ్భవేత్ ॥
(దక్షస్మృతి 2-27)

ప్రతినిత్యము సంధ్యోపాసనము చేయనివాడు అపవిత్రుడు అగును. అతడు సమస్తకర్మలను చేయుటకు అర్హతను కోల్పోవును. అంతేగాక, సంధ్యోపాసనము చేయకుండా వేరే ఇతర కర్మలను ఆచరించినచో, ఆయాకర్మలవలన లభించెడు ఫలమును పొందలేడు అని దక్షస్మృతి తెలుపుచున్నది.

"విహాయ సంధ్యాప్రణతిం స యాతి నరకాయుతమ్" సంధ్యావందన మాచరించనివానికి రౌరవాది నరకములు కలుగునని కూర్మపురాణము వచింపుచున్నది.

సంధ్యోపాసన కాలము

సంధ్యాకాలమనగా అహోరాత్రముల యొక్క సంధి కాలమును సాయంసంధ్యాకాలము అనియు మరియు రాత్రిందివముల యొక్క సంధి కాలమును ప్రాతఃసంధ్యాకాలము అనియు, పూర్వాహ్ణ అపరాహ్ణముల సంధికాలమును మాధ్యాహ్నిక సంధ్యాకాలమనియు స్మృతుల ననుసరించి పెద్దలు వివరించియున్నారు.

"అహోరాత్రస్య సంయోగే సంధ్యాముపాస్తే సజ్జ్యోతిషి ఆజ్జ్యోతిషో దర్శనాత్ " అనగా దివారాత్రముల సంధికాలమునందు సంధ్యోపాసనము చేయవలెను. సాయంకాలము సూర్యుడు ఉంటూ ఉండగానే సంధ్యోపాసనము ప్రారంభింపవలెను మరియు ప్రాతఃకాలమునందు సూర్యోదయమునకు ముందే ప్రారంభించి సూర్యదర్శనమగువరకు సంధ్యోపాసనము చేయవలెనని శ్రుతి చెప్పుచున్నది. ఇంతియేగాక, మనుస్మృతి ననుసరించి సంధ్యాకాల విభాగము యిట్లు చెప్పబడినది -

శ్లో॥ ఉత్తమా తారకోపేతా మధ్యమా లుప్తతారకా ।
అధమా సూర్యసహితా ప్రాతః సంధ్యా త్రిధాస్మృతా ॥

శ్లో। ఉత్తమా సూర్యసహితా మధ్యమా లుప్తభాస్కరా ।
అధమా తారకోపేతా సాయంసంధ్యా త్రిధాస్మృతా ॥

ప్రాతఃకాల సంధ్య సూర్యోదయమునకు పూర్వమే నక్షత్రములు ఉండగా చేయుట ఉత్తమము. నక్షత్రములు లోపించుచుండగా చేయుట మధ్యమము. సూర్యుడు ఉదయించిన పిమ్మట చేయుట అధమము. ఇదే ప్రకారము సాయంకాల సంధ్య సూర్యుడు అస్తమించుటకు ముందే - సూర్యుడు ఉండగానే చేయుట ఉత్తమము. సూర్యుడు అస్తమించిన మీదట నక్షత్రములు ఉదయించుటకు ముందు చేయుట మధ్యమము. నక్షత్రములు ఉదయించిన పిమ్మట చేయుట అధమము అని మనుస్మృతికారుడు కాలవిభాగమును చెప్పినాడు.

శ్లో॥ మధ్యాహ్నే తూత్తమా ప్రోక్తా సంగవే మధ్యమా స్మృతా ।
అపరాహ్ణేఽధమా ప్రోక్తా త్రిధా మాధ్యాహ్నికీ స్మృతా ॥

మధ్యాహ్న సంధ్య మధ్యాహ్నకాలమునందు అనగా సూర్యోదయము నుండి పన్నెండు గడియలకు పైన అనగా ఉదయం గం. 10.48 ని.ల తర్వాత చేయుట ఉత్తమము. సంగవ కాలమునందు అనగా ఏడవ గడియ నుండి పన్నెండు గడియల లోపు అనగా ఉదయం గం. 8.24 నుండి 10.48 ని.లలోపు చేయుట మధ్యమము. అపరాహ్ణకాలమునందు అనగా పంతొమ్మిదవ గడియనుండి ఇరువది నాలుగవ గడియలోపుగ అనగా మధ్యాహ్నం గం. 1-12 నుండి 3-36 ని.ల వరకు చేయుట అధమము. (ఒక దినమునకు (60) అరువది గడియలు. పగటి (దినము) కాలము ముప్పది (30) గడియలు. 30 గడియలు 5చే భాగించగా 6 గడియల కాలము వచ్చును. సూర్యోదయాది మొదటి ఆరు గడియల కాలము ప్రాతఃకాలము (పూర్వాహ్ణము). రెండవది సంగవ కాలము. మూడవది మధ్యాహ్నము. నాల్గవది అపరాహ్ణము. ఐదవది సాయంకాలము (సాయాహ్నము). గమనిక : గడియకు 24 నిముషములు. గంటకు రెండున్నర గడియలు. రెండు గడియలు ఒక ముహూర్తకాలము అనగా 48 నిముషములు. ఇట్లే 30 గడియలు లేదా 15 ముహూర్తములు అనగా 12 గంటలు దినము మరియు 15 ముహూర్తములు లేక 30 గడియలు అనగా 12 గంటల కాలము రాత్రిగా లెక్కింపబడును. (విష్ణు, మత్స్య, పద్మపురాణములు)

గంటలలో లెక్కించినపుడు (సూర్యోదయము గం.6.00లకు ఐతే) - (1) ఉదయం గం. 6.00 నుండి గం. 8.24 వరకు ప్రాతఃకాలము (పూర్వాహ్ణం) (2) ఉ.8.24 నుండి 10.48 వరకు సంగవకాలము (3) గం.10.48 నుండి 1.12

వరకు మధ్యాహ్నకాలము (4) గం. 1.12 నుండి 3.36 వరకు అపరాహ్ణకాలము (5) గం.3.36 నుండి 6.00ల వరకు సాయంకాలము (సాయాహ్నం) అగును.

గౌణకాలము

శ్లో॥ ముఖ్యకాలే యదాऽవశ్యం కర్మి కర్తుం న శక్యతే ।
గౌణకాలేఽపి కర్తవ్యం గౌణోఽప్యత్రే దృశో మతః ॥

(గోబిలఋషి)

ముఖ్యకాలము నందు ఒకప్పుడు సంధ్యావందనము చేయలేక పోయినచో, గౌణకాలమునందు ఐనను చేయువలయునని గోబిలఋషి వచనము.

శ్లో॥ సాయంకాలే త్రిఘటికా అస్తాదుపరి భాస్వతః ।
ప్రాతఃకాలే ద్విఘటికే తత్ర సంధ్యా సమాచరేత్ ॥

శ్లో॥ చతస్రో ఘటికాః సాయం గౌణకాలోఽస్తి మధ్యమః ।
ప్రాతఃకాలేఽప్యయమేవ సంధ్యాకాలో ముదీరితః ॥

(స్మృతి సంగ్రహము)

సాయంసంధ్యకు సూర్యాస్తమయమైన పిమ్మట మూడు ఘడియల వరకు గౌణోత్తమ కాలమనియు; నాలుగు ఘడియలవరకు గౌణ మధ్యమకాలమనియు పేర్కొనబడినది. ప్రాతఃసంధ్యకు సూర్యోదయానంతరము రెండు ఘడియలవరకు గౌణోత్తమ కాలమనియు; నాలుగు ఘడియల వరకు గౌణమధ్యమకాలమనియు చెప్పబడినది.

ముఖ్యకాలము మొదలుకొని గౌణమధ్యమకాలము వరకు సంధ్యోపాసనము చేయవచ్చును. మొత్తముమీద మానకుండా సంధ్యోపాసనము చేయుట మనవిధి.

కర్మలోప ప్రాయశ్చిత్తము

సంధ్యాకర్మకు ముఖ్యకాలము లోపించిన యెడల ప్రాయశ్చిత్తము విధింపబడినది. అందుకే "ముఖ్యకాలాతిక్రమణ దోషపరిహారార్థం ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానం కరిష్యే" అని నాలుగవ అర్ఘ్యమును ప్రాయశ్చిత్తము కొరకే విధింపబడినది. కాలాతిక్రమణమునకే ప్రాయశ్చిత్తము చెప్పబడగా కర్మలోపమే జరిగిన యెడల ఏమని చెప్పవచ్చును? కావున ద్విజుడైనవాడు సంధ్యోపాసన మాననే కూడదు.

శ్లో॥ ఏకాఽహం సమతిక్రమ్య ప్రమాదాదకృతం యది ।
అహోరాత్రోషితో భూత్వా గాయత్ర్యాశ్చాయుతం జపేత్ ॥

ఒకవేళ బుద్ధిపూర్వకముగా గాక, ప్రమాదవశమున ఒక దినము సంధ్యోపాసన చేయకపోయినచో, ఒక పగలు, ఒక రాత్రి ఉపవాసము ఉండి పదివేలు గాయత్రీజపము చేయవలెనని జమదగ్ని ఋషి వచించెను.

శ్లో॥ సంధ్యాఽతిక్రమణం యస్య సప్తరాత్రమపి చ్యుతమ్ ।
ఉన్మత్తదోషయుక్తో వా పునః సంస్కారమర్హతి ॥

(శౌనక స్మృతి)

శౌనకముని అభిప్రాయము ననుసరించి ప్రమాదవశముగాగాని, ఉన్మత్త (పిచ్చి) దోషమువలనగానీ, ఏడురాత్రులు సంధ్యోపాసనము చేయకపోయినచో, అతనికి తిరిగి ఉపనయన సంస్కారము చేయవలెను.

అపవాదము (సవరణ)

పైన చెప్పబడిన కర్మలోపమును గూర్చిన సవరణ అంశములు ఇక్కడ చెప్పబడినవి.

శ్లో॥ రాష్ట్రభంగే నృపక్రోధే రోగార్తే సూతకేఽపిచ ।
సంధ్యావందన విచ్ఛిత్తి ర్నదోషాయ కదాచన ॥

శ్లో॥ దేవాగ్ని ద్విజవర్యాణాం కార్యేమహతి సంస్థితే ।
సంధ్యాలోపే న దోషోఽస్తి యస్మాత్తత్కర్మ సాధనాః ॥

శ్లో॥ జలాఽభావే మహామార్గే బంధనే త్వశుచావపి ।
ఉభయోస్సంధ్యయోః కాలే రజసా వార్ఘ్యముత్ క్షిపేత్ ॥
తదభావేఽపి సూర్యస్య ధ్యానమేవ సమాచరేత్ ॥

అనగా - దేశములో విప్లవాదులు చెలరేగి అల్లకల్లోలమైనప్పుడు, రాజుల లేదా, పరిపాలకుల కోపమునకు గురియైనప్పుడు, శరీరము రోగగ్రస్తమై యున్నప్పుడు, జనన-మరణరూపమగు సూతకము వచ్చినప్పుడు సంధ్యావందనము చేయలేకపోయినచో దోషములేదు. అది తప్పుకాదు. దైవమునకు, అగ్నికి,

ద్విజశ్రేష్ఠులకు సంబంధించిన గొప్ప కార్యక్రమములను ఆచరించుచున్న సమయమునందు సంధ్యావందనము ఆచరించుటకు వీలుకానియెడల అది తప్పుగా లెక్కింపబడదు. నీరు దొరకనప్పుడు, త్రోవలో ఉన్నప్పుడు, చెఱలో చిక్కినప్పుడు, శుచిగా ఉన్నను, అశుచిగా ఉన్నను ఉభయసంధ్యావేళలయందు దోసిట్లో ధూళి-దుమ్మును తీసికొనియైనను అర్ఘ్యప్రదానము చేయవచ్చును. అదికూడా లభించనియెడల మానసికముగ సూర్యభగవానుని ధ్యానింపవచ్చును. ఏది యెట్లైనను నిత్యకర్మయగు సంధ్యోపాసనమును ఏవిధముగనైనా సరే అనుష్ఠించుట తప్పనిసరి. అకారణముగ సంధ్యావందనమును విడిచిపెట్టుట ఎంతమాత్రము క్షంతవ్యముకాదు.

అశౌచకాలమందు సంధ్యోపాసనము

శ్లో॥ సంధ్యామిష్టిం చ హోమం చ, యావజ్జీవం సమాచరేత్ ।
న త్యజేత్ సూతకే వాపి, త్యజన్ గచ్ఛత్యధోగతిమ్ ॥
శ్లో॥ సూతకే మృతకే చైవ సంధ్యాకర్మ న సంత్యజేత్ ।
మనసోచ్చారయేన్ మంత్రాన్ ప్రాణాయామ మృతేద్విజః ॥
(స్మృతి సముచ్చయము)

అనగా - సంధ్యోపాసనమును, ఇష్టిని, హోమమును బ్రతికియున్నంతకాలము చేయవలయును. సూతకమునందు లేదా అశౌచకాలమునందు కూడా వీటిని విడిచిపెట్టకూడదు. ఒకవేళ వీటిని చేయకుండా వదలిపెట్టినవాడు దుర్గతిని పొందును అని పులస్త్యమహర్షివచనము. అయితే ఆశౌచకాలమునందు సంధ్యను మానసికముగా చేయవలయునని శాస్త్రములు నిర్దేశించినవి. "సూతకే మానసీం సంధ్యాం కుర్యాద్ వై సుప్రయత్నతః" ఆశౌచమందు సంధ్యను మానసికముగా చేయవలయునని స్మృతి సముచ్చయము నందు; "అర్ఘ్యాంతా మానసీ సంధ్యా" అర్ఘ్యప్రదానము వరకు మానసికముగా సంధ్యావందనము చేయవలయునని నిర్ణయసింధువు నందు తెలుపబడినది.

శ్లో॥ సూతకే మృతకే కుర్యాత్ ప్రాణాయామ మమంత్రకమ్ ।
తథా మార్జనమంత్రాస్తు మనసోచ్చార్య మార్జయేత్ ॥

గాయత్రీం సమ్యగుచ్చార్య సూర్యాయార్ఘ్యంనివేదయేత్।
మార్జనం తు న వా కార్యముపస్థానం న చైవ హి॥

(భారద్వాజ, ఆచారభూషణం 103-104, ఆహ్నిక సూత్రావళి)

అనగా జాతాశౌచమునందు కాని, మృతాశౌచమునందు కాని మంత్రమును ఉచ్చరించకుండా ప్రాణాయామము చేయవలెను. మానసికముగా మంత్రోచ్చారణ చేయుచు మార్జనము చేయవలెను. గాయత్రిని స్పష్టముగా ఉచ్చరింపుచు సూర్యునకు అర్ఘ్యము నీయవలెను. మార్జనము చేసినను, చేయకపోయినను ఉపస్థానము మాత్రము చేయవద్దని ఆహ్నిక సూత్రావళి యందు పేర్కొనబడినది. **ఆశౌచకాలమునందు అర్ఘ్యప్రదానము** వరకు మంత్రోచ్చారణ పూర్వకముగచేసి, **గాయత్రీజపమును,** సూర్యోపస్థానమును మాత్రము మానసికముగ **చేయవలయునని** అనేక స్మృతివచనములు తెలుపుచున్నవి.

సంధ్యోపాసన కర్మలు

సంధ్యోపాసనమునకు, అర్ఘ్యప్రదానము, గాయత్రీమంత్రజపము, ఉపస్థానము అనునవి మూడు ప్రధాన అంగములు అని పేర్కొనబడినవి. పుండరీకాక్ష స్మరణము, పురాణాచమనము, రెండు స్మృత్యాచమనములు, ప్రాణాయామము, దేశకాల సంకీర్తన పూర్వక సంకల్పము. ప్రథమ మార్జనము, మంత్రాచమనము, రెండు స్మృత్యాచమనములు. ద్వితీయ మార్జనము, పాపపురుష దహనము, స్మృత్యాచమనము, ప్రాణాయామము, అర్ఘ్యప్రదానము, ప్రదక్షిణము, స్మృత్యాచమనము, తర్పణము (ఆదిత్య ప్రతీకమైన బ్రహ్మోపాసనము - ఓంకార ప్రతీకమగు బ్రహ్మోపాసనము) గాయత్ర్యావాహనము (గాయత్రీ హృదయపఠనము) గాయత్రీమంత్ర జపము, గాయత్రీ ఉద్వాసనము, సూర్యోపస్థానము, దిగ్దేవతాది నమస్కృతి, సంధ్యావందనము, హరిహరాభేద భావనము, ద్యావా పృథివీ రూప మాతాపితృవందనము, అభివాదము, పరమేశ్వర సంప్రదానక ఫల సమర్పణము అను కర్మలు సంధ్యోపాసనము నందు చేయబడదగినవిగా తెలియనగును.

దిశానిర్దేశము

"ప్రాఙ్ముఖః సతతం విప్రః సంధ్యోపాసనమాచరేత్" అను కూర్మపురాణ వచనము ననుసరించి త్రికాలములందు పూర్వాభిముఖముగా (తూర్పు దిశగా ముఖముచేసి) సంధ్యోపాసనము చేయవలెను. అయితే ప్రాతఃకాల సంధ్యోపాసనమును పూర్తిగా తూర్పుదిశగా ముఖము చేసి చేయవచ్చును. కాని మాధ్యాహ్నిక, సాయం సంధ్యోపాసనమునందు మాత్రము అర్ఘ్యప్రదానము, జపము, ఉపస్థానము అను మూడు కర్మలను సూర్యుడు ఏ దిక్కున నుండునో, ఆ దిక్కునకు ముఖము చేసి చేయవలెను. మిగిలిన కర్మల నన్నింటిని తమ సౌకర్యము ననుసరించి తూర్పుదిక్కు లేదా ఉత్తరదిక్కు లేదా ఈశాన్య కోణంవైపు ముఖము చేసి చేయవచ్చును.

ప్రాణాయామము


శ్లో॥ యథా పర్వతధాతూనాం దోషాన్ హరతి పావకః ।
ఏవమంతర్గతం పాపం ప్రాణాయామేన దహ్యతే ॥

(అత్రిస్మృతి 2-3; ప్రయోగపారిజాతం)

పర్వతములయందలి ధాతువుల మలము అగ్నితో కాల్చబడినట్లుగా ప్రాణాయామము వలన మానవుని ఆంతరిక పాపములు దహింపబడును. ప్రాణాయామము సంధ్యాకర్మలో ఒక ప్రధాన అంగము. ప్రాణాయామమనగా (ప్రాణ + ఆయామః) ప్రాణమును లేదా ప్రాణశక్తిని నియమించుట అని అర్థము. దీనిని అభ్యసించుటవలన ప్రాణశక్తి వికాసమునొందును. ప్రాణశక్తియొక్క అపవ్యయము వల్లనే రోగములకు, అకాలమృత్యువునకు గురి కావలసి వస్తున్నది. మన శరీరమునందలి శ్వాసకు, జీవశక్తికి ప్రాణము అని పేరు. ప్రాణము, మనస్సు, వీర్యము అను ఈ మూడును ఒకే వస్తువులని శాస్త్రములు పేర్కొనుచున్నవి. ఈ మూడింటిలో ఒక దానిని వశపరచుకొన్న యెడల మిగిలిన రెండునూ వాటంతటవియే వశమైపోవును. ప్రాణశక్తిని వశపరచుకున్న వానికి మనస్సు వశమౌతుంది. వీర్యము స్థిరమౌతుంది. మనస్సు స్థిరమగుట చేత ఆధ్యాత్మిక

లాభము కలుగుతుంది. భగవంతుని సాన్నిధ్యము లభించగలదు. వీర్యము స్థిరమగుటచేత లౌకికంగా, పారలౌకికంగా ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాక, నిత్యము ప్రాణాయామము చేయువారు అగ్నివలె తేజస్సుతో ప్రకాశించెదరు – 'ప్రాణాయామైస్త్రిభిః పూతస్తత్క్షణాజ్జ్వల తేఽగ్నివత్' అని ప్రయోగపారిజాతము నందు చెప్పబడినది. ప్రాణాయామము సిద్ధించిన వ్యక్తి వందలాది సంవత్సరముల ఆయువును పొంది హాయిగా జీవించును.

వైజ్ఞానిక దృష్ట్యా కూడా ప్రాణాయామము ఎంతో ముఖ్యమైనది. మన ఊపిరితిత్తులలో కొన్ని కోట్లకొలది సూక్ష్మరంధ్రములు ఉంటాయి. వీని ద్వారా శరీరమంతటికి రక్తప్రసారము జరుగుతుంది. ప్రాణాయామము చేయుటవలన వాయువు చక్కగా లోనికి వెళ్ళును. అది మిక్కిలి వేగంగా ఊపిరితిత్తులలోనికి ప్రవేశించును. తద్వారా ఈ సూక్ష్మరంధ్రములలో నిలిచిన మలిన పదార్థములు తొలగిపోవును. అప్పుడు రక్తము మరింత చక్కగా శుభ్రమై గుండెద్వారా శరీరమంతటికి సంచరించును. కావున తమ వాస్తవికమగు ఉన్నతియందు కాంక్షగలిగిన వారలు తప్పకుండా మిక్కిలి శ్రద్ధాసక్తులతో ప్రాణాయామమును అభ్యసింపవలెను.



అభ్యాసక్రమము : ముందుగా వెన్ను, కంఠము, శిరస్సు మూడింటిని నిటారుగా ఏకదండము వలె నిలిపి కూర్చుండవలెను. అనంతరము కుడిచేతి అంగుష్ఠము (బొటనవ్రేలి)తో కుడిముక్కును మూసి, ఎడమ ముక్కుద్వారా నెమ్మదిగా గాలి పీల్చుచూ "పూరకము" చేయవలెను. లేదా ప్రాణాయామ మంత్రమును ధ్యానపూర్వకంగా మనస్సుతో మూడుమార్లు చదువుచూపూరకము చేయవలెను. ప్రారంభసాధకులు

మాత్రము మొదట్లో ఒక పర్యాయము మంత్రముతో గాలి పీల్చుటను ప్రారంభించి నెమ్మది-నెమ్మదిగా మూడు పర్యాయముల వరకు పెంచవలెను. తర్వాత అనామిక, కనిష్ఠిక వ్రేళ్ళతో ఎడమ ముక్కు రంధ్రమును మూసి ఉంచవలెను. ఇప్పుడు మానసికముగా ప్రాణాయామ మంత్రమును మూడుమార్లు పఠించవలెను. రెండు ముక్కు రంధ్రములు మూయబడి శ్వాసను నిలిపి ఉంచుటను "కుంభకము" అందురు. అనంతరము కుడి ముక్కును మూసి ఉంచిన బొటనవ్రేలును తొలగించి, నెమ్మది-నెమ్మదిగా ఒకమారు ప్రాణాయామ మంత్రమును మానసికముగా చెప్పుచూ శ్వాసను వదలిపెట్టవలెను. శ్వాసను వదలిపెట్టు క్రియను "రేచకము" అని అందురు. పూరకము, కుంభకము, రేచకము అను మూడు కర్మలను ఒకసారి చేయుటను ఒక ప్రాణాయామమని అందురు.

మంత్రయుక్తముగ పూరకము చేయునప్పుడు శ్యామసుందరుడగు చతుర్భుజ విష్ణుమూర్తిని నాభిదేశమునందు ధ్యానింపవలెను. కుంభక సమయంలో శ్రీహరి నాభినుండి ప్రకటమైనట్టి కమలాసనుడు అరుణగౌర మిశ్రిత వర్ణముగల చతుర్ముఖ బ్రహ్మను హృదయభాగమునందు ధ్యానింపవలెను. రేచక క్రియ జరుగు సమయంలో శుద్ధస్ఫటిక సమానమగు శ్వేతవర్ణముగలిగిన త్రినేత్రుడు అగు మహాదేవుని లలాటభాగమునందు ధ్యానింపవలెను. కొందరు పూరకమందు బ్రహ్మను, కుంభకమందు విష్ణువును ధ్యానింపవలెనని చెప్పుదురు. అయితే ఆహ్నిక ప్రకాశిక, పారిజాతము, రత్నాకరము వంటి గ్రంథములలో పూర్వోక్త పక్షమునే సిద్ధాంతీకరింపబడియున్నది. యేది ఎట్లున్నను ఓపిక గలిగి శ్రద్ధతో సిద్ధియందు లక్ష్యమునుంచి ప్రాణాయామమును అభ్యసింపవలెను. ప్రతినిత్యము ఆచరింపవలెను. నడుచుచు - తిరుగుచూ కూడా ప్రాణాయామమును చేయుటవలన మనిషి వేలాది సంవత్సరములు జీవించును అని చెప్పుటలో సందేహములేదు.

గచ్ఛంస్తిష్ఠన్ సదా కాలం వాయుస్వీకరణం పరమ్ ।
సర్వకాల ప్రయోగేణ సహస్రాయుర్ భవేన్నరః ॥

అర్ఘ్యప్రదానము

ఈ భూమండలమునకు, దీనిపై నివసించెడు జీవకోటికి సూర్యునితో ఘనిష్ఠమైన సంబంధము ఉన్నది. సూర్యుని ప్రకాశమువల్లనే ఈ జగత్తును మనం చూడగలుగుచున్నాము. చంద్రుడు, నక్షత్రములు ప్రకాశించుటకు కూడా సూర్యుడేకారణము. సూర్యుని ఉష్ణమువల్లనే మన జీవనం జీవించియున్నది. భోజనమును పచనమొనర్చి రసరూపముగా మనకు అందించునది కూడా సూర్యుడే. ఇట్టి సూర్యుని నుండియే ఈ ధరాతలము యేర్పడినది. సూర్యుడు స్వయంగా భగవత్స్వరూపుడు. అందుకే ఆయనను సూర్యనారాయణుడు అని శ్రుతి పేర్కొనినది. కావున ద్విజుడైన ప్రతివ్యక్తి తప్పనిసరిగా సమయము ననుసరించి అర్ఘ్యప్రదానము, నమస్కారము ఇత్యాది కర్మలద్వారా ఆయనను ఉపాసింపవలెను. తద్వారా సూర్యభగవానుడు ప్రసన్నుడు అగును. ఆతని ప్రసన్నత వలన మన నేత్రములు జ్యోతిస్వరూపములు అవుతాయి. బుద్ధి ప్రకాశిస్తుంది. ఆత్మజ్ఞానం లభిస్తుంది. సౌరశక్తి లేకుండా మన కన్నులు ఏమీ చేయలేవు. **ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్** - అన్నట్లు మనందరికి ఆరోగ్యప్రదాత ఆ భాస్కరుడే. అందువలన మన అంతఃకరణము, శరీరము ఆరోగ్యవంతముగా నుండుటకుగాను సూర్యదేవునకు అర్ఘ్యము నిచ్చుట చాలా ముఖ్యమైన కర్తవ్యము.

అర్ఘ్యప్రదానవిధిని గూర్చి యాజ్ఞవల్క్యస్మృతి యందిట్లు చెప్పబడినది-

కరాభ్యాం తోయమాదాయ గాయత్ర్యా చాభిమంత్రితమ్ ।
ఆదిత్యాభిముఖస్తిష్ఠంస్త్రిః క్షిపేత్ సంధ్యయోర్ద్వయోః ॥

అనగా దోసిట్లో జలము తీసికొని గాయత్రీ మంత్రముతో అభిమంత్రించి, సూర్యునకు అభిముఖము (ఎదురు)గా నిలిచి మూడుమార్లు ఇరుసంధ్యలయందు అర్ఘ్యము నీయవలెను. అనగా జలమును పైకి చల్లవలెను.

అంజలి (దోసిలి) నుండి అంగుష్ఠముల (బొటనవ్రేళ్ళ)ను దూరముగా నుంచవలెను. తర్జనీ అంగుష్ఠముల కలయికచేత రాక్షసీముద్రిక అనబడుతుంది. రాక్షసీముద్రికతో ఈయబడే జలము రక్తముతో సమానమని అత్రిస్మృతి

చెప్పుచున్నది.[1] కావున అంగుష్ఠములను దూరముగా నుంచిన అంజలితో అర్ఘ్యము నీయవలెను. అనగా జలమును పైకి చల్లవలెను. ఎడమకాలుపై నిలిచి, కుడికాలి మడమ భాగమును పైకి లేపి తలను వంచి అర్ఘ్యము నీయవలెను. లేదా కుడికాలి మోకాలు వద్ద వెనుకకు మడతచేసి, ఒక్క ఎడమకాలుపై నిలిచి అర్ఘ్యము నీయవలెను. లేదా చక్కగా నిలబడి గోశృంగమంతటి ఎత్తునకు లేదా భ్రూమధ్యము ఎత్తువరకు దోసిలి లేపి పట్టి అర్ఘ్యమును విడువవలెను. జలముతోబాటు పుష్పాక్షతలను కలిపి అర్ఘ్యము నీయవచ్చును. అర్ఘ్యప్రదాన సమయంలో ప్రాతఃకాలమున తలను వంచి నిలబడవలెను. మధ్యాహ్నమున చక్కగా, నిటారుగా నిలబడియుండవలెను; సాయంకాలమునందు కూర్చుండియే అర్ఘ్యము నీయవలెనని తైత్తిరీయ సంధ్యాభాష్యము నందు చెప్పబడినది-

ప్రాతః ప్రహ్వః క్షిపేదప్సు మధ్యాహ్నే ఋజుసంస్థితిః ।
అర్ఘ్యప్రక్షేపణం కుర్యాత్ సాయం తూపవిశన్ భువి ॥

అర్ఘ్యప్రదాన జలమును ఒక పాత్రలో విడిచి తర్వాత ఒక చెట్టు మొదట్లో పోయవలెను.

ప్రాయశ్చిత్తార్ఘ్యము

సంధ్యావందనమునకు ప్రధాన అంగములు మూడు. 1.అర్ఘ్యప్రదానము 2. జపము 3. ఉపస్థానము - ఒకవేళ సంధ్యోపాసనమును ఆచరించుటకు ముఖ్యకాలము అతిక్రమించెనేని ముందుగా ప్రాయశ్చిత్తార్ఘ్యమును ఇచ్చి అనంతరము ప్రధానార్ఘ్యత్రయమును విడుచుటయే ఉచితమైనది. ముఖ్యకాలము అతిక్రమింపబడినందున అందుకుగాను ముందుగా ప్రాయశ్చిత్తము జరిగిన పిమ్మటనే ప్రధాన కార్యక్రమము చేయుటకు అర్హత లభించుననునది సామాన్య నియమము.

1. ముక్తహస్తేన దాతవ్యం ముద్రాం తత్ర న కారయేత్ ।
తర్జన్యంగుష్ఠ యోగేన రాక్షసీ ముద్రికాస్మృతా ।
రాక్షసీ ముద్రికార్ఘ్యేణ తత్తోయం రుధిరం భవేత్ ॥
(అత్రిస్మృతి, దేవీభాగవతం 11-16-49)

ఇంకను, ఔపాసనాదికమునకు కాలాతిక్రమణమయ్యేనేని ప్రాయశ్చిత్తము చేసిన పిదపనే ప్రధానమును చేయబడుచున్నదను మాట ఇక్కడ గమనార్హము. ఈ కారణంగా కూడా ప్రాయశ్చిత్తార్ఘ్యమును ముందుగా ఇచ్చి తదుపరి ప్రధాన అర్ఘ్యత్రయమిచ్చుటయే సముచితమని విజ్ఞులు గమనింతురు గాక!

గాయత్రీ జపము

సంధ్యోపాసనలో అర్ఘ్యము, జపము, ఉపస్థానము అను మూడు ప్రధాన భాగములలో ముఖ్యమైనది గాయత్రీ మంత్రజపము. యేలయన, సూర్యోదయాత్పూర్వము అర్ఘ్యప్రదానము వరకు పూర్తిచేసి సూర్యోదయ మగువరకు గాయత్రీజపము చేయవలయునని చెప్పబడినందున(1) సంధ్యోపాసనలో గాయత్రీ జపమునకే విశేషప్రాధాన్యత ఈయబడినదని స్పష్టమగుచున్నది. ఇంతియేగాక, **'న గాయత్ర్యాః పరం మంత్రమ్ - న మాతుః పరదైవతమ్'** అనగా గాయత్రీ మంత్రమున కంటే శ్రేష్ఠమైన వేరొక మంత్రము లేదని, తల్లిని మించిన వేరేదైవము లేదని చెప్పబడినది. **"సావిత్రీం జపతః సర్వపాపైః ప్రముచ్యతే"** గాయత్రీజపము చేయుట వలన సకలపాపములు నశించిపోవునని బృహద్యమస్మృతి వచనము. గాయత్రీజపము వల్లనే ద్విజుని జీవితము సార్థకము కాగలదు. జపమును మౌనముగా, ఏకాగ్రచిత్తముతో చేయవలెను. గాయత్రీజపమునకు ముందు న్యాసముద్రాదులు అనగా అంగన్యాస కరన్యాసములు మరియు చతుర్వింశతి **(24)** ముద్రలను ప్రదర్శించడం పురశ్చరణమునందే కాని సంధ్యోపాసనమందు విధిగా చేయవలయునని ఎక్కడా చెప్పబడియున్నట్లు లేదు. అయితే **"కృతేఽభ్యుదయః అకృతేతు న ప్రత్యవాయః"** అని చెప్పబడినట్లు న్యాసముద్రాదులు చేయడం మంచిదే. చేయనిచో దోషము లేదు. కావున విజ్ఞులు తమ-తమ ఆచార-సంప్రదాయముల ననుసరించి నడుచుకోగలరని మా విన్నపము.

---

1. జపన్నాసీత సావిత్రీం ప్రత్యగా తారకోదయాత్ ।
సంధ్యాం ప్రాక్ ప్రాతరేవం హి తిష్ఠేదాసూర్యదర్శనాత్ ॥
(యాజ్ఞవల్క్య స్మృతి 2-24, 25)

మనః సంతోషణం శౌచం మౌనం మంత్రార్థచింతనమ్ ।
అవ్యగ్రత్వమనిర్వేదో జపసంపత్తి హేతవః ॥

జపము చేయునప్పుడు మనస్సు సంతోషంగా ఉండాలి. పవిత్రంగా ఉండాలి. మౌనంగా ఉండి మంత్రముయొక్క అర్థమును చింతించాలి. ఉద్వేగము, ఖేదము ఉండకూడదు. ఈవిధంగా చేసిన జపము మనకు శుభమును చేకూర్చగలదని వ్యాసమునీంద్రుని వచనము.

నిత్యము త్రికాలములయందు బ్రహ్మచారులు, గృహస్థులు తక్కువకు తక్కువ అష్టోత్తర శత (108) సంఖ్య గాయత్రీ జపము చేయాలి. ఇక వానప్రస్థులు, సన్న్యాసులు ద్విసహస్రాధికం - రెండువేలు అంతకంటే ఎక్కువ సంఖ్యగా గాయత్రీ జపం చేయాలని మనుస్మృతికారుని వచనం.

జపమాలద్వారా గాయత్రీజపం చేయవచ్చును. తులసి, స్ఫటిక, రుద్రాక్ష వంటి ఏదైనా మాలను వాడవచ్చును. ఇందులో కొందరు స్ఫటికమాల ఉత్తమమని, మరికొందరు రుద్రాక్షమాల శ్రేష్ఠమని చెప్పుచున్నారు. అన్నింటికంటే ఉత్తమమైనది కరమాల. సంధ్యలో గాయత్రీ మంత్రమును కరమాల ద్వారా జపించుట మంచిదని చెప్పబడినది.(1) త్రికాలసంధ్యల యందు ఈవిధంగా గాయత్రీజపం చేయడం అత్యుత్తమ పద్ధతిగా తెలియనగును.

"తిష్ఠన్ ప్రాతర్జపేద్దేవీ మాసీనః పశ్చిమాం జపేత్" అను వ్యాస వచనము ననుసరించి ప్రాతఃకాలమున ప్రాఙ్ముఖముగ నిలబడియు. సాయంకాలమున పశ్చిమాభిముఖముగ కూర్చుండియు జపము చేయవలయును. మధ్యాహ్నము ప్రాతఃకాలమువలెనే యని నిర్వచింపబడినది.

---

1. పర్వభిస్తు జపేద్ దేవీం మాలా కామ్యజపే స్మృతా ।
గాయత్రీ వేదమూలా స్యాద్ వేదః పర్వసు గీయతే ॥ (దేవీభాగవతము)
దీని వివరణమునకై పుట సంఖ్య 141లో చూడుము.

సూర్యోపస్థానము

అర్ఘ్యప్రదానము ద్వారా సూర్యదేవుని ఆరాధించిన పిమ్మట ఆయనను స్తుతించడం లేదా ప్రార్థించడమే "ఉపస్థానము". సూర్యోపస్థానమనగా సూర్యభగవానుని సమీపమునకు చేరుకొనుట అని అర్థము వివరింపబడినది. సూర్యోపస్థానము ద్వారా మనకు సూర్యనారాయణుని సన్నిధానము లభిస్తుంది. ప్రాతఃకాలమునందు లేచి నిలబడి చేతులు జోడించి సూర్యదేవుని మనస్సులో ధ్యానిస్తూ ఉపస్థాన మంత్రములను చెప్పవలెను. మధ్యాహ్నము చేతులు పైకెత్తి నిలబడి ధ్యానపూర్వకంగా ఉపస్థాన మంత్రములను చెప్పవలెను. సాయంకాలము కూర్చుండి ముకుళిత హస్తములతో ధ్యానపూర్వకముగా ఉపస్థాన మంత్రములను చెప్పవలెను. అన్ని సంధ్యలలోను ఉపస్థానము మాత్రము నిలబడియే చేయదగినదని కొన్ని స్మృతి వచనములతోబాటు దక్షిణాదిన లభించెడు కొన్ని గ్రంథములలో పేర్కొనబడియున్నది. తమ, తమ ఆచార సంప్రదాయములను అనుసరించి ఆచరింపవచ్చును.

అభివాదము

సూర్యోపస్థానమైన పిమ్మట దిగ్దేవతాది నమస్కృతి, సంధ్యావందనము, ద్యావా పృథివీ రూప మాతాపితృవందనము, ముగించిన తదుపరి గోత్రప్రవర పూర్వకముగ సంధ్యాన్తాభివాదనము చేయవలయును.

ఆత్మపాదౌ తథా భూమిం సంధ్యాకాలేஉభివాదయేత్ ।
ఆయుర్విద్యాం ధనారోగ్యే ప్రాప్నోతి పురుషస్సదేతి ॥

గోత్రప్రవర చెప్పుకొని తన పాదములను, భూమిని స్పృశించి నమస్కారము చేయవలయును. యిట్లు నమస్కరించుటచే ఆయువు, విద్య, ధనము, ఆరోగ్యము లభింపగలదని ఋషివాక్యము. ప్రవర చెప్పుకొనినప్పుడు కుడిచేతితో కుడి చెవిని స్పృశించి, చివరగా తన పాదములను తాకి భూమిని స్పృశించి నమస్కరించుట ఒక పద్ధతి. కుడిచేతితో కుడిచెవిని స్పృశించినపుడు ఎడమచేతిని కుడి మోచేతి క్రింద పెట్టుకొని యుండవలెనని కూడా శిష్టాచారము కలదు. రెండు చేతులతో రెండు చెవులను స్పృశించి ప్రవరచెప్పి నమస్కరించు వేరొకపద్ధతి కూడా కొన్ని

ప్రదేశములందు ఆచరింపబడుచున్నది. కావున దేశాచార, శిష్టాచారముల ననుసరించి యథాసంప్రదాయముగ ఆచరింపవచ్చును.

ఏవం సంధ్యా ముపాస్యాఽథ పితరా వగ్రజాన్ గురూన్ ।
త్రివర్ష పూర్వాం ఛ్ఛిష్టాంశ్చ పార్శ్వస్థా నభివాదయేత్ ॥

సంధ్యోపాసనమైన పిమ్మట తల్లిదండ్రులకు, అన్నలకు, గురువులకు, ఆ ప్రక్కనే ఉండియున్నచో తనకంటే మూడేండ్ల ప్రాయము పెద్దగా ఉండెడు శిష్టజనములకు నమస్కారము చేయవలయును. వారికి నమస్కరించు విధానమును గూర్చి దిగువ విధముగా చెప్పబడినది -

కర్ణద్వయం స్వహస్తాభ్యాం స్పృష్ట్వా జానుద్వయాదికమ్ ।
చరణాంగుష్ఠ పర్యన్తం సమ్మృజ్య తు శనైశ్శనైః ॥

తన రెండు చేతులతో రెండు చెవులను పట్టుకొని ప్రవర చెప్పి (వంగి) తన చేతులతో వారి పాదములను (మోకాళ్ళ దగ్గర నుండి వ్రేళ్ళ వరకు మెల్లమెల్లగ స్పృశించుచు) (తన) కుడిచేతితో వారి కుడిపాదమును, ఎడమచేతితో ఎడమ పాదమును పట్టుకొని నమస్కరింపవలయును[1]. పెద్దలకు ఎప్పుడు నమస్కరించినను ఈ పద్ధతినే అనుసరించుట ఉత్తమము.

గృహేషు తత్సమా సంధ్యా గోష్ఠే శతగుణా స్మృతా ।
నద్యాం శతగుణా ప్రోక్తా అనంతా శివసన్నిధౌ ॥

(లఘు శాతాతప స్మృతి - 114)

గృహమునందు సంధ్యావందనము చేయుటవలన ఒక వంతు, గోశాలయందు చేయుటచేత నూరువంతులు, నదీతీరమునందు చేయుటవలన పదివేలవంతులు, శివసన్నిధిలో చేయుటవలన అనంతమైన పుణ్యఫలము లభించును.

1. వ్యత్యస్త పాణినా కార్యముపసంగ్రహణం గురోః ।
సవ్యేన సవ్యః స్ప్రష్టవ్యో దక్షిణేన చ దక్షిణః ॥ *(మనుస్మృతి)*

పాదశేషం పీతశేషం సంధ్యాశేషం తథైవ చ।
శునో మూత్రసమం తోయం పీత్వా చాంద్రాయణం చరేత్॥

కాళ్ళు కడిగిన తర్వాత, త్రాగిన పిమ్మట, సంధ్యావందనము ముగిసిన మీదట మిగిలిన జలము కుక్కమూత్రముతో సమానమగును. అట్టి నీటిని త్రాగిన వ్యక్తి చాంద్రాయణ వ్రతము ఆచరించిన పిదపనే పవిత్రుడు అగును. కావున పైన చెప్పిన మూడువిధములుగా మిగిలిన జలమును ఏదేని ఒక చెట్టు మొదట్లోగానీ, ఎవ్వరూ నడువని చోటున గానీ విసర్జింపవలయును.

సంధ్యోపాసన - పాత్రాసాదన



1. విశేష జలపాత్ర (నీళ్లచెంబు); 2. విభూతి, చందన, పుష్పాదుల పాత్ర; 3. పంచపాత్రలు - (2) రెండు. (1. అర్ఘ్యపాత్ర 2. ఆచమనపాత్ర); 4. ఉద్ధరిణెలు రెండు (2); 5. జలము విడుచుటకు పళ్ళెము; 6. ఆసనము.

ఋగ్వేదీయ త్రికాల సంధ్యోపాసనము

[ప్రాతఃకాలమునందు - మధ్యాహ్నకాలమునందు - సాయంకాలమునందు సూర్యాభిముఖముగా - తూర్పు లేదా ఉత్తర దిశగా- ముఖముచేసి ఏదేని ఆసనముపై కూర్చొని భస్మధారణ[1] లేదా తిలకధారణచేసిన పిదప ఉద్ధరిణిలో నీరు తీసికొని శిరస్సున, శరీరముపై ముమ్మారు మార్జనము చేసికొనుచు క్రింది మంత్రమును పఠింపవలెను.]

హరిః ఓమ్

అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపి వా ।

యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యన్తరశ్శుచిః ॥

పుండరీకాక్ష ! పుండరీకాక్ష !! పుండరీకాక్ష !!!

ఆచమనము

ఆచమ్య ॥ పురాణాచమనం కృత్వా, తతః స్మృత్యాచమనం కృత్వా ॥[2]

ఓం కేశవాయ స్వాహా । ఓం నారాయణాయ స్వాహా । ఓం మాధవాయ స్వాహా ।
ఓం గోవిందాయ నమః । ఓం విష్ణవే నమః । ఓం మధుసూదనాయ నమః ।
ఓం త్రివిక్రమాయ నమః । ఓం వామనాయ నమః । ఓం శ్రీధరాయ నమః ।
ఓం హృషీకేశాయ నమః । ఓం పద్మనాభాయ నమః । ఓం దామోదరాయ నమః ।
ఓం సంకర్షణాయ నమః । ఓం వాసుదేవాయ నమః । ఓం ప్రద్యుమ్నాయ నమః ।
ఓం అనిరుద్ధాయ నమః । ఓం పురుషోత్తమాయ నమః । ఓం అధోక్షజాయ నమః ।
ఓం నారసింహాయ నమః । ఓం అచ్యుతాయ నమః । ఓం జనార్దనాయ నమః ।
ఓం ఉపేంద్రాయ నమః । ఓం హరయే నమః । ఓం శ్రీకృష్ణాయ నమః ॥

---

1. భస్మధారణవిధిని పుటసంఖ్య 102లో చూడుము.
2. పురాణాచమనము, స్మృత్యాచమనము గురించి పుటసంఖ్య 117,118లను చూడుము.

భూతోచ్చాటనము

(క్రింది మంత్రమును పఠించుచు భూతములను వెడలగొట్టుచున్నట్లు భావింపవలెను.)

ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః యఏ తే భూమిభారకాః ।
ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ఆసన సంస్కారము

ఓం పృథివ్యాః (పృథ్వీతిమంత్రస్య) । మేరుపృష్ఠఋషిః । కూర్మోదేవతా । సుతలం ఛందః । ఆసనే వినియోగః ॥[1] అనంతాసనాయ నమః ॥

ఓమ్, పృథ్వి! త్వయా ధృతా లోకా దేవి! త్వం విష్ణునా ధృతా ।
త్వం చ ధారయ మాం దేవి ! పవిత్రం కురు చాసనమ్ ॥[2]

(పైమంత్రమును పఠించి ఆసనము క్రింద భూమిని స్పృశించి చక్కగా కూర్చొనవలెను.)

ప్రాణాయామము

ప్రణవస్య పరబ్రహ్మ ఋషిః । పరమాత్మా దేవతా । దైవీ గాయత్రీ ఛందః । ప్రాణాయామే వినియోగః ॥

ఓం భూః । ఓం భువః । ఓం స్వః । ఓం మహః । ఓం జనః । ఓం తపః ।
ఓం సత్యం । ఓం తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియో యో నః
ప్రచోదయాత్ । ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్స్వరోమ్ ॥

---

1. వేదమంత్రముల వినియోగమునకు ముందు, ఆయా మంత్రములకు సంబంధించిన ఋషి, ఛందస్సు, దేవతల స్మరణము నిర్దిష్టముగా చేయవలయును. అది శాస్త్రీయము. ఋషిఋణ విమోచనము అనుమాట గమనార్హము. వినియోగమునందు జలమును విడువవలసినపనిలేదు.

2. ఈ మంత్రమును కొన్నిప్రదేశములవారు చెప్పుచున్నారు. మరికొందరు చెప్పడము లేదు. తమ-తమ సంప్రదాయమును అనుసరించుట మంచిది.

దేశకాల సంకీర్తన పూర్వక సంకల్పము

శుభాభ్యుదయార్థం చ శుభే శోభనే మంగళేముహూర్తే అత్ర పృథివ్యాం జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోఃదక్షిణదిగ్భాగే శ్రీశైలస్య వాయవ్య [ఆగ్నేయ] ప్రదేశే,[1] శ్రీకృష్ణా గోదావర్యోర్మధ్యదేశే [శ్రీ కృష్ణాకావేర్యోర్మధ్య దేశే],[1] లక్ష్మీ నివాసగృహే, సమస్తదేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ । అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ----- నామ సంవత్సరే----- అయనే ----- ఋతౌ--- మాసే----- పక్షే-----తిథౌ ----- వాసరే, శుభవాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణ, ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ । మమ ఉపాత్తదురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య, శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతః (మాధ్యాహ్నిక/ సాయం) సంధ్యాముపాసిష్యే ॥

[అని సంకల్పము పఠించి ఎడమచేత ఉద్ధరిణితో నీటిని తీసికొని కుడిచేతిలో పోసికొని దేవతీర్థము ద్వారా పాత్రలో విడువవలెను.]

మార్జనము

(త్రికాలసంధ్యలయందు ఒకేవిధము)

[ఉద్ధరిణిలో నీరు తీసికొని, ఎడమచేత పట్టుకొని ఈ మంత్రమునందలి ఒక్కొక్క వాక్యము చివర ఒకసారి, మొత్తము తొమ్మిది మార్లు (దర్భలతో) శిరముపై జలమును మార్జనము చేసికొనవలెను. మిగిలిన జలమును పళ్ళెములో విడువవలెను.]

ఆపోహిష్ఠేతి తృచస్యాంబరీషః సింధుద్వీపఋషిః । ఆపో దేవతా । గాయత్రీ ఛందః । మార్జనే వినియోగః ॥

---

1) తాము ఉన్నప్రదేశము 'శ్రీశైలమునకు' ఏ దిక్కున ఉన్నదో, ఏ యేనదుల మధ్యన ఉన్నదో అవి మార్చుకొని (చేర్చుకొని) చెప్పవలెను.

ఓం ఆపో హి ష్ఠా మయోభువః । తా న ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । యో వ శ్శివతమో రసః । తస్య భాజయతే హ నః । ఉశతీరివ మాతరః । తస్మా అరం గమామ వః । యస్య క్షయాయ జిన్వథ । ఆపో జనయథా చ నః ॥

మంత్రాచమనము

[కుడిచేతి బొటనవ్రేలును నడిమివ్రేలి మొదటికి తగులునట్లుగా వంచి, దానిమీదికి చూపుడువ్రేలును వంచిపట్టినచో గోకర్ణాకృతిగా ఏర్పడు అరచేతిలో ఉద్ధరిణెడు నీటిని పోసికొని, ఈ క్రింద పేర్కొనబడిన విధముగా మూడు వేళలలో, ఆయా మంత్రములతో అభిమంత్రించి త్రాగవలెను.]

1. ప్రాతఃకాల మంత్రాచమనము

సూర్యశ్చేత్యస్య మంత్రస్య । యాజ్ఞవల్క్య ఉపనిషద్ ఋషిః । (నారాయణ ఋషిః) సూర్యమన్యు మన్యుపతిరాత్రయో దేవతాః । ప్రకృతిశ్ఛందః । మంత్రాచమనే వినియోగః ॥

ఓమ్ సూర్యశ్చ మా మన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యు కృతేభ్యః । పాపేభ్యో రక్షన్తామ్ । యద్రాత్రియా పాపమకార్షమ్ । మనసా వాచా హస్తాభ్యామ్ । పద్భ్యా ముదరేణ శిశ్నా। రాత్రిస్తదవలుమ్పతు । యత్కించ దురితం మయి । ఇదమహం మా మమృత యోనౌ । సూర్యే జ్యోతిషి జుహోమి స్వాహా ॥ (ఇతి జలం పీత్వా) ॥ ఆచమ్య ॥ స్మృత్యాచమనద్వయం కృత్వా ॥

2. మాధ్యాహ్నిక మంత్రాచమనము

ఆపః పునంత్విత్యస్య మంత్రస్య । పూత ఋషిః ।
ఆపో దేవతా । అష్టీ ఛందః । అపాం ప్రాశనే వినియోగః ॥

ఓమ్ ఆపః పునన్తు పృథివీం పృథివీ పూతా పునాతు మామ్ । పునన్తు బ్రహ్మణస్పతి ర్బ్రహ్మ పూతా పునాతు మామ్ । యదుచ్ఛిష్ట మభోజ్యం యద్వా దుశ్చరితం మమ । సర్వం పునన్తు మా మాపోఽసతాం చ ప్రతిగ్రహం(గ్గ్) స్వాహా ॥ (ఇతి జలం పీత్వా)

॥ ఆచమ్య ॥ స్మృత్యాచమన ద్వయం కృత్వా ॥

3. సాయంకాల మంత్రాచమనము

అగ్నిశ్చేత్యస్య మంత్రస్య । యాజ్ఞవల్క్య ఉపనిషద్ ఋషిః ।
అగ్నిమన్యు మన్యుపత్యహాని దేవతాః । ప్రకృతిశ్ఛందః ।
మంత్రాచమనే వినియోగః ॥

ఓమ్ అగ్నిశ్చ మామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యు కృతేభ్యః । పాపేభ్యో రక్షంతామ్ । యదహ్నా పాపమకార్షమ్ । మనసా వాచా హస్తాభ్యామ్ । పద్భ్యా ముదరేణ శిశ్నా । అహస్తదవలుమ్పతు । యత్కించ దురితం మయి । ఇదమహం మామమృత యోనౌ । సత్యేజ్యోతిషి జుహోమి స్వాహా ॥ (ఇతి జలం పీత్వా)

॥ ఆచమ్య ॥ స్మృత్యా చమనద్వయం కృత్వా ॥

పునర్మార్జనము

(త్రికాల సంధ్యలయందు ఒకేవిధము)

ఆపోహిష్ఠేతి నవర్చస్య సూక్తస్య । సింధుద్వీపో అంబరీషో వా ఋషిః । ఆపో (పరమాత్మా) దేవతా । గాయత్రీ ఛందః । ద్వ్యనుష్టుబంతం । పంచమీ వర్ధమానా సప్తమీ ప్రతిష్ఠా । అంతే ద్వే అనుష్టుభౌ । మార్జనే వినియోగః ॥

(దర్భలతో శిరమున క్రిందిమంత్రముతో తొమ్మిదిసార్లు నీరు మార్జనము చేసికొనవలెను.)

ఓమ్ ఆపో హి ష్ఠా మయోభువః । తా న ఊర్జే దధాతన । మహే రణాయ చక్షసే । యో వః శివతమో రసః । తస్య భాజయతేహ నః । ఉశతీరివ మాతరః । తస్మా అరం గమామ వః । యస్య క్షయాయ జిన్వథ । ఆపో జనయథా చ నః ॥

(ఈ క్రింది మంత్రముతో కూడా నీటితో మార్జనము చేసికొనవలెను.)

శన్నో దేవీ రభిష్టయ ఆపో భవంతు పీతయే । శంయోరభిస్రవంతునః । ఈశానా వార్యాణాం క్షయంతీశ్చ ర్షణీనామ్ । అపోయాచామి భేషజమ్ । అప్సు మే సోమో అబ్రవీదంతర్విశ్వాని భేషజా । అగ్నిం చ విశ్వ శంభువమ్ । ఆపః పృణీత భేషజం వరూథం తన్వే 3 మమ । జ్యోక్చ సూర్యం దృశే । ఇదమాపః ప్రవహత యత్కించ దురితం మయి । యద్వాహ మభిదుద్రోహ యద్వా శేప ఉతానృతమ్ । ఆపో అద్యాన్వచారిషం రసేన సమగస్మహి ।

పయస్వానగ్న ఆగహి తం మా సంసృజ వర్చసా । సస్రుషీ స్తదపసో

దివానక్తం చ సస్రుషీః । వరేణ్య క్రతూరహమాదేవీ రవసేహువే ॥

(ఇతి మార్జయిత్వా ॥)

పాప పురుష విమోచనము

(కుడిచేతిలో జలమును తీసికొని, క్రిందిమంత్రమును పఠించి, ఎడమ ముక్కుశ్వాసను నిలిపి, ఆ జలములోనికి కుడి ముక్కులోనుండి పాపపురుషుని నిఃశ్వాసరూపముగ విడిచి తనకు ఎడమవైపున ఆ జలమును విసర్జింపవలెను. అట్టి జలమును తిరిగి చూడకూడదు.)

ఋతంచ సత్యంచేత్యస్య మంత్రస్య । అఘమర్షణ ఋషిః । భావవృత్తో దేవతా । అనుష్టుప్ ఛందః । మమ పాప పురుష జల విసర్జనే వినియోగః ॥

ఓం ఋతం చ సత్యం చాభీద్ధాత్తపసోఽధ్యజాయత । తతో రాత్ర్య

జాయత । తత స్సముద్రో అర్ణవః । సముద్రాదర్ణవాదధి సంవత్సరో

అజాయత । అహోరాత్రాణి విదధద్విశ్వస్య మిషతో వశీ । సూర్యాచంద్ర

ద్రమసౌ ధాతా యథా పూర్వమకల్పయత్ । దివం చ పృథివీం చాన్తరిక్ష

మథో స్వః ॥

॥ ఆచమ్య ॥ (స్మృత్యాచమనం కృత్వా) ప్రాణానాయమ్య ॥

ప్రాణాయామము

ఓం భూః । ఓం భువః । ఓం స్వః । ఓం మహః । ఓం జనః । ఓం తపః । ఓం సత్యం । ఓం తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్ । ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సురోమ్ ॥

అర్ఘ్యప్రదానము



(ఈ క్రింది విధముగా సంకల్పము చెప్పి, సూర్యభగవానునకు మూడు మార్లు అర్ఘ్యమును ఈయవలెను. ఉదయము మరియు మధ్యాహ్నము తూర్పు ముఖముగా నిలబడి, సాయంత్రము పశ్చిమ ముఖముగా కూర్చుండి, దోసిట్లో జలము తీసికొని సమంత్రకముగ భ్రూస్థానము వరకు ఎత్తి, మడమలు ఎత్తి నిలిచి, పైకి చల్లవలెను. లేదా క్రింద పళ్ళెములో విడువవలెను. ఒకవేళ ముఖ్య కాలాతిక్రమణమైనచో సంకల్పపూర్వకముగా, పుట (170)లో పేర్కొనబడినట్లు ముందుగా ప్రాయశ్చిత్తార్ఘ్యమును ఇచ్చిన తర్వాతనే ప్రధానార్ఘ్యములను ఈయవలెను.)

1. ప్రాతఃకాల అర్ఘ్య ప్రదానము

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ । మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతః సంధ్యార్ఘ్య ప్రదానం కరిష్యే ॥

ఓం తత్సవితురిత్యస్య మంత్రస్య । గాథిపుత్రో విశ్వామిత్ర ఋషి । సవితా దేవతా । గాయత్రీ ఛందః । ప్రాతః సంధ్యార్ఘ్య ప్రదానే వినియోగః ॥

ఓం భూర్భువః స్వః । తత్స వితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

(అని ఇదే మంత్రమును పఠించుచు వరుసగా మూడుమార్లు అర్ఘ్యమునీయవలెను.)

ముఖ్యకాలాతిక్రమణ ప్రాయశ్చిత్తార్ఘ్యము

(ఒకవేళ ముఖ్య కాలాతిక్రమణమైనచో ముందుగా దిగువనీయబడినట్లుగా సంకల్పించి ప్రాయశ్చిత్తార్ఘ్యము నీయవలెను. ఋగ్వేదులకు త్రికాల సంధ్యల యందు ప్రాయశ్చిత్తార్ఘ్యమునకు వేరు - వేరు మంత్రములు వేర్కొనబడినవి. ఈ మంత్రములతో కొందరు, మరికొందరు గాయత్రీమంత్రముతోనే ప్రాయశ్చిత్తార్ఘ్యమును ఇచ్చుచున్నారు. కాని, ఇందుకు నిర్దేశింపబడిన ప్రత్యేక మంత్రముతో ముందుగా ప్రాయశ్చిత్తార్ఘ్యమును ఇచ్చుటయే ఉత్తమము. ఆ తర్వాతనే ప్రధాన అర్ఘ్యత్రయమును ఈయవలయునని గమనింపవలెను.)

1. ప్రాతః సంధ్యాంగ ముఖ్యకాలాతిక్రమణ
దోష పరిహారార్థం ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానం కరిష్యే ॥

యదద్యకచ్చేత్యస్య మంత్రస్య । కుత్స ఋషిః । సవితా దేవతా । గాయత్రీ ఛందః । ప్రాతః సంధ్యాంగ ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానే వినియోగః ॥

యద॒ద్య కచ్చ వృత్రహన్నుదగా అ॒భిసూర్య ।
సర్వం తదింద్ర తే॒ వశే ॥ (అని ప్రాయశ్చిత్త అర్ఘ్యమును ఈయవలెను.)

2. మాధ్యాహ్నిక అర్ఘ్యప్రదానము

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ । మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం మాధ్యాహ్నిక సంధ్యార్ఘ్య ప్రదానం కరిష్యే ॥

హంసశ్శుచిషదిత్యస్య మంత్రస్య । గౌతమపుత్రో వామదేవఋషిః । సూర్యో దేవతా । జగతీ ఛందః । మాధ్యాహ్నిక సంధ్యార్ఘ్య ప్రదానే వినియోగః ॥

ఓం హంస శ్శుచిషద్వ సురన్తరిక్ష సద్ధో తావేదిష దతిథి ర్దురోణ సత్ ।

వృష ద్వరసదృత సద్వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం

బృహత్ ॥ *(ఇతి ప్రథమార్ఘ్యం)*

ఆకృష్ణే నేత్యస్య మంత్రస్య । హిరణ్యస్తూప ఋషిః । సవితా దేవతా । త్రిష్టుప్ ఛందః । మాధ్యాహ్నిక సంధ్యాంగ ద్వితీయార్ఘ్య ప్రదానే వినియోగః ॥

ఓం ఆకృష్ణేన రజసా వర్తమానో నివేశ యన్నమృతం మర్త్యం చ ।

హిరణ్యయేన సవితారథే నాఽఽ దేవోయాతి భువనాని పశ్యన్ ॥

(ఇతి ద్వితీయార్ఘ్యం)

తత్సవితురిత్యస్య మంత్రస్య । గాధిపుత్రో విశ్వామిత్ర ఋషిః । సవితా దేవతా । గాయత్రీ ఛందః । మాధ్యాహ్నిక సంధ్యాంగ తృతీయార్ఘ్య ప్రదానే వినియోగః ॥

ఓం భూర్భువస్సువః । ఓం తత్స వితుర్వరేణ్యం

భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

(ఇతి తృతీయార్ఘ్యం)

ముఖ్యకాలాతిక్రమణ ప్రాయశ్చిత్తార్ఘ్యము

2. మాధ్యాహ్నిక సంధ్యాంగ ముఖ్య కాలాతిక్రమణ దోషపరిహారార్థం ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానం కరిష్యే ॥[1]

1. విశేష వివరణమునకై పుట సంఖ్య 170లో చూడుము.

ప్రాతర్దేవీత్యస్య మంత్రస్య । అభితప ఋషిః । సూర్యో దేవతా । త్రిష్టుప్ ఛందః । మాధ్యాహ్నిక సంధ్యాంగ ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానే వినియోగః ॥

ప్రాతర్దేవీమదితిం జోహవీమి మధ్యందిన ఉదితా సూర్యస్య । రాయేమిత్రా

వరుణా సర్వతాతేళే తోకాయ తనయాయ శం యోః ॥

(అని ప్రాయశ్చిత్త అర్ఘ్యమును ఈయవలెను.)

3. సాయంకాల అర్ఘ్యప్రదానము

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ । మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం సాయం సంధ్యార్ఘ్య ప్రదానం కరిష్యే ॥

ఓం తత్సవితురిత్యస్య మంత్రస్య । గాధిపుత్రో విశ్వామిత్ర ఋషిః । సవితా దేవతా । గాయత్రీ ఛందః । సాయం సంధ్యార్ఘ్య ప్రదానే వినియోగః ॥

ఓం భూర్భువః స్వః । తత్స వితుర్వ రేణ్యం

భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

(అని ఇదే మంత్రమును పఠించుచు వరుసగా మూడుమార్లు అర్ఘ్యమునీయవలెను.)

ముఖ్యకాలాతిక్రమణ ప్రాయశ్చిత్తార్ఘ్యము

3. సాయం సంధ్యాంగ ముఖ్య కాలాతిక్రమణ దోషపరిహారార్థం ప్రాయశ్చిత్తార్ఘ్యప్రదానం కరిష్యే ॥

ఉద్ఘేదభీత్యస్య మంత్రస్య । కుత్స ఋషిః । సవితా దేవతా । గాయత్రీ ఛందః । సాయంసంధ్యాంగ ప్రాయశ్చిత్తార్ఘ్య ప్రదానే వినియోగః॥

ఉద్వేద్దభిశ్రుతా మఘం వృషభం నర్యాపసమ్ । అస్తార మేషి సూర్య॥

(అని ప్రాయశ్చిత్త అర్ఘ్యము నీయవలెను.)

ఆత్మప్రదక్షిణము - పరిషేచనము

(త్రికాలములయందును ఒకేవిధముగా ఉండును)

(దోసిట్లో నీరు తీసికొని దిగువ మంత్రమును పఠించుచు ప్రదక్షిణము చేసి చేతిలోని ఉదకమును (తన) చుట్టు విడువవలయును.)

బ్రహ్మైవ సత్యం బ్రహ్మైవాహమ్ । యోసావాదిత్యో హిరణ్మయః పురుషస్స ఏవాహమస్మి ॥

అసావాదిత్యోబ్రహ్మ ॥[1] (అని పఠించి ఈ ఆదిత్యుడే పరబ్రహ్మము - అని లేదా సూర్యమండలమున ఇష్టదైవతమును కొంతతడవు ధ్యానింపవలెను.)

ద్విరాచమ్య ॥ స్మృత్యాచమనం కృత్వా । ప్రాణాయామత్రయం కృత్వా ॥

తర్పణము[2]

(కూర్చొని తర్పణము చేయవలెను. దిగువ నామములు చెప్పుచు కుడిచేతిలో జలముపోసికొని దేవతీర్థము[3] ద్వారా ఒక్కొక్క నామమునకు ఒకసారి తర్పణము విడువవలెను)

మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం ప్రాతః (మాధ్యాహ్నిక/సాయం) సంధ్యార్ఘ్య తర్పణం కరిష్యే ॥

---

1) శ్లో॥ అసావాదిత్యో బ్రహ్మేతి యద్ధ్యానం క్రియతేన్వహమ్ ।
తదేవ సాంధ్య మిత్యుక్తం కర్మ బ్రహ్మోపకారకమ్ ॥
(స్మృతిరత్న మహోదధి)

2) తర్పణన్యాసముద్రాదులు వైదిక సంధ్యోపాసనాంగములు కావని తైత్తిరీయ సంధ్యాభాష్యమున కృష్ణపండితులు స్పష్టము చేసియున్నారు. శిష్టాచారముగా అనేక ప్రాంతములయందు చేయబడుచున్నవి. సంప్రదాయమును అనుసరించుట ఉత్తమము.

3) దేవతీర్థమును గూర్చి పుటసంఖ్య 135లో చూడుము.

(1) ప్రాతఃకాలమునందు-

1. సంధ్యాం తర్పయామి
2. గాయత్రీం తర్పయామి
3. బ్రాహ్మీం తర్పయామి
4. నిమృజీం తర్పయామి

(2) మాధ్యాహ్నికమునందు -

1. సంధ్యాం తర్పయామి
2. సావిత్రీం తర్పయామి
3. రౌద్రీం తర్పయామి
4. నిమృజీం తర్పయామి

(3) సాయంకాలమునందు -

1. సంధ్యాం తర్పయామి
2. సరస్వతీం తర్పయామి
3. వైష్ణవీం తర్పయామి
4. నిమృజీం తర్పయామి

ఆచమ్య ॥ పునరాచమనం కృత్వా ॥

[సంధ్యోపాసన - ఉత్తరభాగము]

గాయత్రీ ఆవాహనము

(త్రికాలసంధ్యలయందు ఒకేవిధముగా నుండును)

ఓ మిత్యేకాక్షరం బ్రహ్మ । అగ్నిర్దేవతా । బ్రహ్మ ఇత్యార్షమ్ । గాయత్రం ఛందం । పరమాత్మం సరూపమ్ । సాయుజ్యం వినియోగమ్ ॥[1]

ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మ సమ్మితమ్ । గాయత్రీం ఛందసాం మాతేదం బ్రహ్మ జుషస్వమే । యదహ్నాత్ కురుతే పాపం తదహ్నాత్ ప్రతి ముచ్యతే । యద్రాత్రియాత్ కురుతే పాపం తద్రాత్రియాత్ ప్రతి

1. ఇచ్చట ఓమిత్యేకాక్షరం బ్రహ్మ- అను మంత్రమును పఠించి ప్రణవ (పరబ్రహ్మ) మును లేదా ప్రణవమునందు ఇష్టదైవమును, లేదా (అద్వైతులు) 'అహంబ్రహ్మాస్మి' అని కాని, (ద్వైత, విశిష్టాద్వైతులు) 'దాసోఽహమ్' అని కాని, కొంత సమయము ధ్యానింపవలెను.

ముచ్యతే । సర్వవర్ణే మహాదేవి సంధ్యా విద్యే సరస్వతి ॥ ఓజోఽసి సహోఽసి బలమసి భ్రాజోఽసి దేవానాం ధామనామాసి విశ్వమసి విశ్వాయుః సర్వమసి సర్వాయురభిభూరోమ్ । గాయత్రీ మావాహయామి । సావిత్రీ మావాహయామి । సరస్వతీ మావాహయామి । ఛన్దర్ షీ నావాహయామి। శ్రియ మావాహయామి (॥ బల మావాహయామి ॥)

గాయత్రియా గాయత్రీచ్ఛన్దో విశ్వామిత్రఋషిః సవితా దేవతా అగ్నిర్ముఖం బ్రహ్మ శిరో విష్ణుర్ హృదయం రుద్రశ్శిఖా పృథివీయోనిః ప్రాణాపాన వ్యానోదాన సమానా సప్రాణా శ్వేతవర్ణా సాంఖ్యాయన సగోత్రా గాయత్రీ చతుర్వింశత్యక్షరా త్రిపదా షట్కుక్షిః పఞ్చశీర్షోపనయనే వినియోగః ॥

ఓం భూః । ఓం భువః । ఓం స్వః । ఓం మహః । ఓం జనః । ఓం తపః । ఓం సత్యం । ఓం తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్ । ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సురోమ్ ॥

గాయత్రీజప సంకల్పము

శ్రౌతాచమనం కృత్వా[1] ॥ ప్రాణాయామత్రయం కృత్వా ॥

మమ ఉపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వరముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । ప్రాతః (మాధ్యాహ్నిక/సాయం) సంధ్యాంగ...[2] గాయత్రీ మహామంత్రజపం కరిష్యే ॥ (అని ఉద్ధరిణితో నీరు తీసికొని కుడిచేతి ద్వారా పళ్ళెములో విడువవలెను)

1. శ్రౌతాచమన విధిని పుటసంఖ్య 114లో చూడుము.
2. ఇక్కడ దశ/అష్టోత్తరశత/సహస్ర/అని చేయదలచిన జపసంఖ్యను చేర్చవలెను.

కరన్యాసము[1]

ఓం తత్సవితుః - బ్రహ్మాత్మనే అంగుష్ఠాభ్యాం నమః । [2]

వరేణ్యమ్ - విష్ణ్వాత్మనే తర్జనీభ్యాం నమః ।

భర్గో దేవస్య - రుద్రాత్మనే మధ్యమాభ్యాం నమః ।

ధీమహి - సత్యాత్మనే అనామికాభ్యాం నమః ।

ధియో యో నః - జ్ఞానాత్మనే కనిష్ఠికాభ్యాం నమః ।

ప్రచోదయాత్ - సర్వాత్మనే కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

అంగన్యాసము

ఓం తత్సవితుః - బ్రహ్మాత్మనే హృదయాయ నమః ।

వరేణ్యమ్ - విష్ణ్వాత్మనే శిరసే స్వాహా ।

భర్గో దేవస్య - రుద్రాత్మనే శిఖాయై వషట్ ।

ధీమహి - సత్యాత్మనే కవచాయ హుమ్ ।

ధియో యో నః - జ్ఞానాత్మనే నేత్రత్రయాయ వౌషట్ ।

ప్రచోదయాత్ - సర్వాత్మనే అస్త్రాయఫట్ ।

భూర్భువ స్సువరో మితి దిగ్బంధః ॥

---


1. తర్పణన్యాసముద్రాదులు వైదిక సంధ్యోపాసనాంగములు కావని తైత్తిరీయ సంధ్యాభాష్యమున కృష్ణపండితులు స్పష్టము చేసియున్నారు. శిష్టాచారముగా అనేక ప్రాంతములయందు చేయబడుచున్నవి. తమ సంప్రదాయమును అనుసరించుట ఉత్తమము.
2. కరన్యాస, అంగన్యాసములను చేసెడి విధాన పటములను పుటసంఖ్య 177లో చూడుము.

కరన్యాస, అంగన్యాసాది చిత్రములు

కరన్యాసము



అంగన్యాసము (హృదయాదిన్యాసము)



(1) హృదయాయ నమః (2) శిరసేస్వాహా (3) శిఖాయైవషట్ (4) కవచాయ హుమ్ (5) నేత్రత్రయాయ వౌషట్ (6, 6అ) అస్త్రాయఫట్ (7) దిగ్బంధః

ధ్యానమ్ -

శ్లో॥ ముక్తా విద్రుమ హేమనీలధవళ చ్ఛాయై ర్ముఖైస్త్రీక్షణైః
యుక్తాం ఇన్దునిబద్ధరత్నమకుటాం తత్త్వార్థ వర్ణాత్మికామ్ ।
గాయత్రీం వరదాభయాంకుశకశాశ్శుభ్రం కపాలం గదాం
శంఖం చక్ర మథారవిందయుగళం హస్తైః వహంతీం భజే ॥

శ్లో॥ ధ్యేయస్సదా సవితృమండల మధ్యవర్తీ
నారాయణస్సరసిజాసన సన్నివిష్టః ।
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ
హారీ హిరణ్మయ వపుర్ధృతశంఖచక్రః ॥

గాయత్రీ మంత్రార్థ శ్లోకము

శ్లో॥ యో దేవస్సవితాఽస్మాకం ధియో ధర్మాదిగోచరాః ।
ప్రేరయేత్ తస్య యద్భర్గస్తద్వరేణ్య ముపాస్మహే ॥

ముద్రాప్రదర్శనము[1]

1	2	3	4
సుముఖం	సంపుటం	చైవ వితతం	విస్తృతం తథా ।
5	6	7	8
ద్విముఖం	త్రిముఖం	చైవ చతుః	పంచముఖం తథా ॥
9	10		11
షణ్ముఖో	ఽధోముఖం		చైవ వ్యాపకాంజలికం తథా ।
12	13	14	15
శకటం	యమపాశం	చ గ్రథితం	సమ్ముఖోన్ముఖమ్ ॥

1. ముద్రాప్రదర్శనము గాయత్రీ పునశ్చరణచేయువారికే అని కొందరి మతము. ఎవరికి వారు తమ సంప్రదాయమును అనుసరించుట మంచిది.

1) సుముఖమ్





2) సంపుటమ్

3) వితతమ్





4) విస్తృతమ్

5) ద్విముఖమ్





6) త్రిముఖమ్


7) చతుర్ముఖమ్





8) పంచముఖమ్

9) షణ్ముఖమ్





10) అధోముఖమ్

11) వ్యాప-
కాంజలిమ్





12) శకటమ్

13) యమపాశమ్





14) గ్రథితమ్



15) సమ్ముఖోన్ముఖమ్



16) ప్రలంబమ్

17) ముష్టికమ్





18) మత్స్యః

19) కూర్మః





20) వరాహకమ్



21) సింహాక్రాంతమ్



22) మహాక్రాంతమ్

23) ముద్గరమ్





24) పల్లవమ్

16	17	18	19	20
ప్రలంబం	ముష్టికం	చైవ మత్స్యః	కూర్మో	వరాహకమ్ ।

21	22	23	24
సింహాక్రాన్తం	మహాక్రాన్తం	ముద్గరం	పల్లవం తథా ॥

ఏతే ముద్రా చతుర్వింశ ద్గాయత్ర్యాం సుప్రతిష్ఠితాః ।
ఇతి ముద్రా న జానాతి గాయత్రీ నిష్ఫలాభవేత్ ॥

(ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సంధ్యోపాసనలో దిగువవిధముగా గాయత్రీమాతను ధ్యానింపవలయును.)

ప్రాతఃకాలము బ్రహ్మరూపిణియగు గాయత్రీమాత ధ్యానము -

ఓం బాలాం విద్యాం తు గాయత్రీం లోహితాం చతురాననామ్ ।
రక్తాంబరద్వయోపేతామ్ అక్షసూత్రకరాం తథా ॥
కమండలుధరాం దేవీం హంసవాహనసంస్థితామ్ ।
బ్రహ్మాణీం బ్రహ్మదైవత్యాం బ్రహ్మలోకనివాసినీమ్ ॥

మధ్యాహ్నము విష్ణురూపిణియగు గాయత్రీమాత ధ్యానము -

ఓం మధ్యాహ్నే విష్ణురూపాం చ తార్క్ష్యస్థాం పీతవాసనామ్ ।
యువతీం చ యజుర్వేదాం సూర్యమండలసంస్థితామ్ ॥

సాయంకాలము శివరూపిణియగు గాయత్రీమాతధ్యానము-

ఓం సాయాహ్నే శివరూపాం చ వృద్ధాం వృషభవాహినీమ్।
సూర్యమండలమధ్యస్థాం సామవేదసమాయుతామ్ ॥

గాయత్రీ మంత్రజపము[1]

ఓం భూర్భువః స్వః । తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ।

ధియో యో నః ప్రచోదయాత్ ।

(గాయత్రీమంత్రమును 108 సంఖ్యకు తక్కువకాకుండా జపము చేయాలి. సహస్రం (1008) చేస్తే మరీ మంచిది. యథాశక్తిగా జపం చేయవలెను. ప్రాతఃకాలము తూర్పుముఖముగా నిలబడి, సాయంకాలము పశ్చిమ ముఖముగా కూర్చుండి గాయత్రీజపము చేయవలెను. మధ్యాహ్నము ప్రాఙ్ముఖముగా నిలబడి లేదా కూర్చుండియైనను జపించవచ్చును. సంధ్యలో గాయత్రీ మంత్రమును కరమాల[2]పై జపించుట ఉత్తమము. జపమాలలో కెల్ల రుద్రాక్షమాల శ్రేష్ఠము అని చెప్పబడినది.)

(జపము చేసిన పిదప తిరిగి అంగన్యాసము అనగా - తత్సవితుః బ్రహ్మాత్మనే హృదయాయనమః నుండి ---- భూర్భువస్సువరోమితి దిగ్విమోకః[3] అని చెప్పి దిగ్బంధమునకు బదులు 'దిగ్విమోకః' అని విప్పివేయవలెను.)

---

1. జకారో జన్మవిచ్ఛేదః పకారః పాపనాశనః ।
జన్మచ్ఛేదకరో యస్మాత్ జపమిత్యభిధీయతే ॥
"జ" - అంటే జన్మరాహిత్యము, 'ప' - అంటే పాపనాశనము, జపము అనగా- పాపమును నశింపచేసి జన్మరాహిత్యమును అనుగ్రహించునది" అని తాత్పర్యము. కావున జపము చేయునప్పుడు మంత్రమునందు మనస్సు నిల్పి, తత్ భావమును మధ్య, మధ్యలో ధ్యానించుట (చింతించుట) వలన భావపుష్టితో జపపుష్టి కలిగి తద్వారా మంత్రసిద్ధి కలిగి సంపూర్ణ ఫలితము లభించును. మంత్రార్థమును 225వ పుటలో చూడుము.

2. 'కరమాల'ను గూర్చి పుట సంఖ్య 138లో చూడుము.

3. భూర్భువస్సువరోమితి దిగ్బంధః - అని జపమునకు ముందు చెప్పాలి. జపము ముగించిన పిమ్మట చేయు అంగన్యాసము చివరన 'భూర్భువస్సువరోమితి దిగ్విమోకః' అని చెప్పి రెండు తర్జనులను మెలికవేసి, విప్పివేయవలెను.

ఉత్తర ముద్రలు

1 2 3 4 5 6
సురభిః జ్ఞాన చక్రం చ యోనిః కూర్మోఽథ పంకజమ్ ।
7 8
ఆపస్తంబగృహ్య సూత్రమునందు వివాహసంబంధమైన స్థాలీపాకము చేసిన తర్వాత (ప్రతిదినము సాయంప్రాతః కాలములందు) బియ్యము లేదా యవలను ఉపయోగించి కుడిచేతనే హోమము చేయవలెను. స్థాలీపాకము నందువలెనే అగ్ని ప్రధాన దైవత, స్విష్టకృదగ్ని ద్వితీయదేవత. అందువలన **అగ్నయే స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥ అగ్నయే స్విష్టకృతే స్వాహా ॥ అగ్నయే స్విష్టకృత ఇదం న మమ ॥** అని హోమము చేయవలెనని మొట్టమొదట చెప్పిన పిమ్మట - **సౌరీ పూర్వాహుతిః ప్రాతరిత్యేకే ॥** (3.7.21) అని 21వ సూత్రమునందు ప్రాతః కాలమునందు చేయు హోమమున తొలి ఆహుతి సూర్యసంబంధమైనది కావలెనని (సూర్యాయ స్వాహా అని ఆహుతి నీయవలెనని) కొందరు ఋషుల అభిప్రాయము అని చెప్పుటచేత ఇది ఆపస్తంబమునికి సమ్మతము కాదని తెలియుచున్నది. కావున కాలద్వయమునందును **"అగ్నయేస్వాహా, అగ్నయే స్విష్టకృతే స్వాహా"** అను ఆహుతి ద్వయము నిచ్చుటయే ఆపస్తంబఋషి మతమని స్పష్టమగుటవలన ఈ గ్రంథమునందు ఇట్లే చేర్చబడినది. మరియు ప్రాతఃకాలమున "సూర్యాయస్వాహా" అనునది ప్రథమ ఆహుతిగా నిచ్చుట సముచితమే యని కొందరి అభిప్రాయము ఉండుటచేత దానిని పాదటిప్పణియందు చేర్చబడినది. తద్వారా సౌరీ ఆహుతితో కలిసి ఉదయము మూడు ఆహుతులు అగును అని ఆపస్తంబ సూత్రమునకు చెందినవారు గమనింపగలరని కోరుచున్నాము.

సూ॥ సాయం ప్రాతరత ఊర్ధ్వగ్ం హస్తేనైతే
ఆహుతీ తండులైర్యవైర్వాజుహుయాత్ ॥ *(ఆపస్తంబ గృహ్య సూత్రం 3.7.19)*

సాయం ప్రాతఃకాలములయందు తండులములు లేదా యవలతో తన చేతితోనే స్వయముగా హోమము చేయవలయును అని ఆపస్తంబ గృహ్యసూత్రమునందు చెప్పబడినది.

సూ॥ యేన ప్రథమామేతాం జుహుయాత్। తేనైవ ద్వితీయాం జుహుయాత్।
యేనైవ సాయం జుహుయాత్ తే నైవ ప్రాతః। సాయం ప్రాతర్హోమౌ
సాయం వా సమస్యేత్ న తు ప్రాతః సాయం ప్రాతర్హోమౌ ॥

(ఆశ్వలాయనగృహ్యసూత్రం - పరిశిష్టము 1-18)

మొదటి ఆహుతి నిచ్చిన ద్రవ్యము చేతనే ద్వితీయాహుతి నీయవలెను. అట్లే సాయంకాలమున ఆహుతినిచ్చిన హోమద్రవ్యమునే ప్రాతఃకాల హోమమున వాడవలెను. సాయం ప్రాతఃకాలహోమములను సాయంకాలమున కలిపి చేయవచ్చును. కాని ప్రాతఃకాలమున మాత్రము సాయం ప్రాతఃకాల హోమములను కలిపి చేయరాదు అని ఆశ్వలాయన గృహ్యసూత్రము వివరించినది.

శ్లో॥ శ్రౌతం యత్తు స్వయం కుర్యా దన్యోఽపి స్మార్త మాచరేత్।
అశక్తౌ శ్రౌత మప్యన్యః కుర్యాదాచమనం తతః ॥
సంధ్యాకాలావసానేతు స్వయం హోమో విధీయతే।
హోమో యత్ ఫలముద్దిష్టం జుహ్వాత స్స్వయమేవతు ॥
హూయమానం తదన్యేన ఫలమర్ధం ప్రపద్యతే।
ఋత్విక్పుత్రో గురుర్భ్రాతా భాగినేయోఽథ విట్పతిః ॥
ఏతైరపి హుతం యస్మాత్ హుతంతు స్వయమేవహి।
అన్యైశ్శత హుతాత్ హోమాదేవ శిష్య కృతోవరః ॥
శిష్యై శ్శతహుతాత్ హోమా దేకః పుత్రకృతోవరః।
పుత్రైశ్శతహుతాత్ హోమాదేకో హ్యాత్మకృతో వరః ॥

అగ్ని ఉపాసనమును స్వయముగనే చేయవలెను. సంధ్యోపాసనమైన పిమ్మట హోమము చేయవలయును. అశక్తత మున్నగు కారణములవలన తాను చేయలేనప్పుడు ఋత్విక్కు మొదలగు వారలలో ఎవరైనను హోమము చేయవచ్చును. ఋత్విక్కు, పుత్రుడు, గురువు, సోదరుడు, మేనల్లుడు, అల్లుడు

మున్నగువారలు ప్రతినిధిగా హోమమును చేయవచ్చును.

ఇతరులు హోమము చేసినప్పుడు హోమఫలము యొక్క అర్ధభాగము యజమానికి లభించును. వీరిలో ఎవరునూ లేనప్పుడు ఇతరులు ఎవరైనను చేయవచ్చును. అయితే ఇతరులు చేసినదానికంటే శిష్యుడు చేసినచో ఉత్తమము. శిష్యునికంటే పుత్రుడు చేయుట శ్రేష్ఠము. అంతకంటే తానే హోమము చేయుట శ్రేష్ఠతమము అని చెప్పబడినది.

అగ్నిని ప్రజ్వలనము చేయువిధము :

శ్లో॥ న పాణినా న శూర్పేణ న చ మేధ్యాజినాదిభిః ।
ముఖేనో పధమేదగ్నిం ముఖాదేవ వ్యజాయత ॥

శ్లో॥ పిటకేన భవేద్వ్యాధి శ్శూర్పేణ ధననాశనమ్ ।
పాణినా మృత్యుమాప్నోతి కర్మ సిద్ధిర్ముఖే న తు ॥

వ్యాఖ్య ॥ ముఖేనతు ధమనీ ద్వారా ముఖేనైవోపధమే దిత్యర్థః ॥

అగ్నిని చేతితోగానీ, చేటతోగానీ, చర్మముతోగానీ ఊదరాదు. అగ్నిహోత్రుడు ముఖమువలన పుట్టిన కారణముచే నోటితోనే ప్రజ్వలింప చేయవలెను.

గంపచే విసిరిన వ్యాధి కలుగును. చేటచే విసిరిన ధననాశనమగును. చేతితో ప్రజ్వలింపచేసిన మృత్యువు వచ్చును. నోటిచే అనగా వెదురుగొట్టముతో ఊది అగ్నిని ప్రజ్వలింపజేసినచో కర్మఫలము సిద్ధించును. కావున అగ్నిని ప్రజ్వలింపజేయుటకు తప్పనిసరిగా వెదురుగొట్టమునే ఉపయోగింపవలెను.

హోమ ముఖ్యకాలము

అథ నిత్యమౌపాసనం । తస్య సాయమారంభో । అనస్తమిత ఆదిత్యే సాయమగ్నేః ప్రాదుష్కరణమనుదితే ప్రాతః । ప్రదోషాంతః సాయం హోమకాలః సంగవాంతః ప్రాతర్హోత్ర తత్రమిష్యతే ॥

(ఆశ్వలాయన గృహ్యసూత్ర పరిశిష్టము 1-18)

ప్రతినిత్యము చేయవలసిన అగ్ని ఉపాసనము ఈ రీతిగా ఉండును. ఔపాసన కార్యమును (గృహస్థాశ్రమమును స్వీకరించిన నాటి) సాయంకాలము ప్రారంభింపవలెను. ఈ కార్యమును సాయంకాలమున సూర్యాస్తమయమునకు

ముందుగా, ప్రారంభించి ప్రదోషకాలము వరకు సాయంహోమమును చేయవలయును. అట్లే ప్రాతఃకాలమునందు సూర్యోదయమునకు ముందే ప్రారంభించి సంగవ కాలమువరకు[1] ప్రాతర్హోమమును చేయవలయును.

సాయం ప్రాతరౌపాసనమును గూర్చి చెప్పబడిన ముఖ్యకాలమునందు అగ్నిని ప్రణయించి సూర్యుని ఉదయ, అస్తమానములకు ముందే సంధ్యోపాసనమును ముగించిన పిమ్మటనే హోమమును చేయవలెను. ఆవిధంగా అగ్ని ప్రజ్వలనకు ముఖ్యకాలము అతిక్రమించిన యెడల ప్రాయశ్చిత్తహోమము చేయవలయును.

సూర్యోదయమైన మీదట పది గడియలు అనగా నాలుగు **(4)** గంటలు హోమమునకు ముఖ్యకాలము. అటు మీదట సాయంకాలము వరకు గౌణకాలము. సాయంకాలము నందు సూర్యాస్తమయము మొదలు తొమ్మిది గడియలు అనగా మూడున్నర (3½) గంటలు ముఖ్యకాలము. తదనంతరము ప్రాతఃకాలమువరకు గౌణకాలము అని గమనింపవలెను.

హోమ ముఖ్యకాలాతిక్రమణ ప్రాయశ్చిత్తము

ఔపాసనహోమమును గురించిన సంకల్పము చేసిన తర్వాత పరిషేచనాంతము వరకు ముగించిన పిదప ప్రాయశ్చిత్త హోమమును గూర్చి సంకల్పమును యిట్లు చెప్పవలెను -

1. తస్మాత్ ప్రాతస్తనాత్కాలాత్ త్రిముహూర్తస్తు సంగవః । మధ్యాహ్నస్త్రి ముహూర్తస్తు తస్మాత్ కాలాత్తు సంగవాత్ । తస్మాన్మాధ్యాహ్నికాత్ కాలాదపరాహ్ణ ఇతి స్మృతః । త్రయ ఏవ ముహూర్తాస్తు కాలభాగః స్మృతో బుధైః ॥ *విష్ణుపురాణం (2-8-61-64)* అనగా - మూడు ముహూర్తముల కొక్కటి చొప్పున దినమును (5) ఐదుభాగములుగా విభజించడమైనది. సూర్యోదయమునుండి మూడు ముహూర్తముల కాలము "ప్రాతఃకాలము" ఆ తర్వాత మూడు ముహూర్తములు "సంగవకాలము" పిదప "మధ్యాహ్నకాలము", పిమ్మట "అపరాహ్ణకాలము" అనంతరము మూడు ముహూర్తములను 'సాయాహ్నకాలము' అని పేర్కొందురు. వీటిలో రెండవది సంగవ కాలము అనగా దాదాపు ఉ.గం.**8.24** నుండి **10.48**ల వరకు గల కాలమును "సంగవకాలము"గా గ్రహింపవచ్చును. ప్రాతర్హోమము చేయుటకు ఈ సంగవకాలము ఉత్తమమైనదని పేర్కొనబడినది.

సాయం (ప్రాతః) ఔపాసన హోమ ముఖ్యకాలాతిక్రమణ ప్రాయశ్చిత్తార్థం సర్వప్రాయశ్చిత్తం కరిష్యే ॥ అని సంకల్పించి స్రువముతో ఆజ్యమును గ్రహించి "ఓం భూర్భువస్సువస్స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥" అని హోమమును చేసిన పిమ్మట యథాప్రకారముగా తండుల హోమమును చేయవలయును.



ఋగ్వేదీయ అగ్నికార్యమ్ (బ్రహ్మచారిణః)

1. అజిన ధారణమ్

ఆచమ్య ॥ .... శుభతిథౌ ॥ సాంగోపాంగ వేదాధ్యయన సిద్ధ్యర్థం అజినధారణం కరిష్యే ॥ (అని సంకల్పించి)

ఋక్సామాభ్యాం ఇతి మంత్రస్య । సూర్యాసావిత్రీ ఋషిః । సూర్యాసావిత్రీ దేవతా । త్రిష్టుప్ ఛందః । అజినధారణే వినియోగః ॥ (అని ఈ క్రింది మంత్రమును పఠింపుచు అజినము (మృగచర్మము)ను ధరింపవలయును.)

1. ఓం ఋక్సామాభ్యా మభిహితౌ గావౌ తే సామనావితః ।
శ్రోతం తే చక్రే ఆస్తాం దివిపంథా శ్చరాచరాః ॥

2. మౌంజీ - మేఖలా ధారణమ్

ఆచమ్య ॥ .... శుభతిథౌ ॥ మమ శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠాన సిద్ధ్యర్థం బ్రహ్మచర్య సాద్గుణ్యార్థం మౌంజీధారణం కరిష్యే ॥ (అని సంకల్పించి)

ప్రావేపామా మౌంజీ వాన్మాక్ష స్యామ స్త్రిష్టుప్ ॥ మౌంజీ ధారణే వినియోగః ॥

2. ప్రావే పామా బృహతో మాదయంతే ప్రవాతే జా ఇరిణే వర్ వృతానాః ।
సోమస్యేవ మౌజ వతస్య భక్షో విభిదకో జాగృవిర్మహ్యా మచ్ఛాన్ ॥

త్రివృతాం మౌంజీం మేఖలాం త్రిః ప్రదక్షిణం ధారయతి ॥ (అనగా - బ్రహ్మచారి పై మంత్రమును చెప్పుచు ముంజగడ్డిచే ముప్పురిగా పేనబడిన మేఖలమును ప్రదక్షిణముగా మూడుచుట్లు తిరుగునట్లుగా నడుమునకు కట్టుకొనలయును.)

3. దండధారణమ్

ఆచమ్య ॥ .... శుభతిథౌ ॥ నిత్యకర్మానుష్ఠాన సిద్ధ్యర్థం దండధారణం కరిష్యే ॥ (అని సంకల్పించి - క్రింది మంత్రమును పఠింపుచు దండమును చేతితో గైకొనవలెను.)

ఏషక్షేతి శ్యావాశ్వోరథవీతి ర్గాయత్రీ । పాలాశదండధారణే వినియోగః ॥

3. ఏషక్షేతి రథవీతి ర్మఘవా గోమతీరను । పర్వతేష్వ ప్రశ్రితః ॥

అథ ఋగ్వేదీయ అగ్నికార్య ప్రయోగః

ఆచమ్య ॥ (ముందుగా పురాణాచమనము చేసి) స్మృత్యాచమనం కృత్వా ॥ (పిదప స్మృత్యాచమనమును చేయవలెను.)

ప్రాణానాయమ్య ॥ (ముమ్మారు ప్రాణాయామము చేయవలయును.)

ఓం భూః...... వస్సువరోమ్ ॥ శుభాభ్యుదయార్థం .... శుభతిథౌ ॥ శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం సాయమగ్ని (ప్రాతరగ్ని) కార్య సమిధాధానం కరిష్యే॥ అని సంకల్పింపవలెను.)

1. అగ్ని ప్రజ్వాలనమ్

ఓమ్ భూర్భువస్సువరోమ్ - ఇతి అగ్నిం ప్రజ్వాల్య ॥ (అని హోమకుండములోని అగ్నిని జ్వాలింప చేయవలయును)

2. అగ్నిమూర్తి ధ్యానమ్

చత్వారిశృంగే త్యస్య మంత్రస్య । వామదేవ ఋషిః । జాతవేదాగ్నిర్ దేవతా । త్రిష్టుప్ ఛందః । అగ్నిమూర్తి ధ్యానే వినియోగః ॥

ఓం చత్వారిశృంగా త్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్తహస్తాసో అస్య ।
త్రిధాబద్ధో వృషభో రోర వీతి । మహో దేవో మర్త్యాం ఆవివేశ ॥

శ్లో॥ అగ్నిమూర్తిం ప్రవక్ష్యామి సర్వాఽభీష్ట ప్రదాయకమ్ ।
ఏకదేహం ద్విశీర్షం చ జటామకుట మండితమ్ ॥ 1

శ్లో॥ సుదీప్తం స్వర్ణవపుషం శశాంకశకలాన్వితమ్ ।
చతుఃశ్రోత్రం ద్వినాసం చ సువక్షం పింగళప్రభమ్ ॥ 2

శ్లో॥ ఆస్యద్వయం సుతామ్రోష్ఠం సప్తజిహ్వా సమావృతమ్ ।
దక్షిణాఽస్య చతుర్జిహ్వా స్త్రిసో వై వామవక్త్రకే ॥ 3

శ్లో॥ ప్రసన్నం సుస్మితం శాంతం సప్తహస్త సమన్వితమ్ ।
దక్షిణే చ చతుర్హస్తం వామభాగే త్రిహస్తకమ్ ॥ 4

శ్లో॥ స్రుక్స్రువౌ శక్తిమిధ్మం చ ధారయన్ దక్షిణైర్ భుజైః ।
ధారయన్ తోమరం వామైర్ వ్యజనం ఘృతపాత్రకమ్ ॥ 5

శ్లో॥ త్రిమేఖలం త్రిపాదం చ మేషారూఢం వరప్రదమ్ ।
యజ్ఞసూత్రధరం సౌమ్యం సర్వాభరణ భూషితమ్ ॥ 6

శ్లో॥ రక్తాంబరధరం దేవం రక్తమాలావిభూషితమ్ ।
రక్తచందన లిప్తాంగం జ్వాలాకోటి సమప్రభమ్ ॥ 7

శ్లో॥ స్వాహాం తు దక్షిణే పార్శ్వే దేవీం వామే స్వధాం తథా ।
ఏవం సంచింత్య మనసా వహ్నిమధ్యే తమాహ్వయేత్ ॥ 8

3. సమ్ముఖీకరణమ్

ఓం ఏష హి దేవః ప్రదిశోను సర్వాః పూర్వో హి జాతస్స ఉగర్భే అంతః । సవిజాయ మానస్స జనిష్యమాణః ప్రత్యఙ్ముఖాస్తిష్ఠతి విశ్వతో ముఖః ॥

(చేతిలో అక్షతలు, జలమును తీసికొని పై మంత్రమును చెప్పిన పిదప చేతిలోగల జలమును అగ్నికి తూర్పు దిక్కున, అక్షతలను పడమర దిక్కున విడువవలెను. తదనంతరము ఈ క్రింది మంత్రముచే అగ్నిని ప్రార్థింపవలెను.)

శాండిల్యసగోత్ర! మేషారూఢ! వైశ్వానర! ప్రాఙ్ముఖాగ్నే! మమ అభిముఖో భవ । సుముఖోభవ । సుప్రసన్నో భవ । వరదో భవ । యథోక్త జిహ్వాయా హవిర్గృహాణ ॥

4. పరిసమూహనమ్

ఓం భూర్భువస్సువః । ఓం తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

(ఈ మంత్రమును పఠింపుచు అగ్నికి చుట్టూరా అక్షతలు, జలమును చల్లవలయును.)

అగ్నేః పరితస్త్రివారం సోదకేన పాణినా ప్రదక్షిణమగ్నిం పరిసమూహ్య॥ (అనగా-చేతికి జలమును తీసికొని అగ్నికి చుట్టూరా మూడుమార్లు అలుకవలెను.)

5. అలంకరణమ్

విశ్వానివోదుర్గహేతి తిస్రూణాం । మాధ్యమాత్రేయో వసుశ్రుత ఋషిః । జాతవేదాగ్నిర్ దేవతా । త్రిష్టుప్ ఛందః । అగ్న్యలంకరణ ప్రార్థనే వినియోగః ॥ (అని చెప్పిన పిదప దిగువ పేర్కొనిన విధముగ ఒక్కొక్క మంత్రమును చెప్పుచు అగ్నికి తూర్పునుండి క్రమముగా (8) ఎనిమిది దిక్కుల పుష్పాక్షతలను ఉంచి అలంకరించవలెను.)

1. విశ్వానినో దుర్గహా జాతవేదః । అని తూర్పున
2. సింధుం ననావా దురితాతి పర్షి । అని ఆగ్నేయమున
3. అగ్నే అత్రి వన్నమసా గృణానః । అని దక్షిణమున
4. అస్మాకం బోధ్య వితా తనూనాం । అని నైరృతిన
5. యస్మా హృదా కీరిణా మన్యమానః । అని పశ్చిమమున

6. అమర్త్యం మర్త్యో జోహవీమి । అని వాయవ్యమున

7. జాతవేదో యశో అస్మాసుధేహి । అని ఉత్తరమున

8. ప్రజాభి రగ్నే అమృతత్వ మశ్యామ్ । అని ఈశాన్యమున (అలంకరింపవలెను.)

ఉపస్థానమ్ - ఋక్కు: : యస్మైత్వం సుకృతే జాతవేద ఉలోకమగ్నే కృణవస్యోనమ్ । అశ్వినం సపుత్రిణం వీరవంతం గోమంతం రయిం న శతే స్వస్తి॥ పర్యుక్ష్యామి – త్రిః ॥ (అని ముమ్మారు అగ్నిచుట్టూ జలమును ప్రదక్షిణముగ త్రిప్పవలయును.)

6. సమిద్ధోమశ్చ

సమిధమాదాయ ॥ (అని - ఒక సమిధను తీసికొని ఆజ్యమునందు దానిని ముంచి చేతితో పట్టుకొని, దిగువ మంత్రమును పఠించి సమిధను అగ్నికి సమర్పింపవలయును.)

1. అగ్నయే సమిధ ఇత్యస్య మంత్రస్య । హిరణ్యగర్భ ఋషి: । అగ్నిర్దేవతా । బృహతీ ఛంద: । అగ్ని సమిదా ధానే వినియోగ: ॥

ఓం అగ్నయే సమిధమాహార్షం బృహతే జాతవేదసే । తయా త్వమగ్నే వర్ధస్వ సమిధా బ్రహ్మణావయం స్వాహా ॥

(ఇతి సమిధ మగ్నౌ ప్రాస్య – అని సమిధను అగ్నిలో వేయవలెను.)

అగ్నయ ఇదం న మమ ॥ (అని త్యాగము చెప్పవలెను.)

(2. ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥)[1]

1. ఋగ్వేదీయ అగ్నికార్యమునందు సమిధాధానము ఒక్కటే చెప్పబడినది. ఋగ్వేదీయ బ్రహ్మకర్మ సముచ్చయంలో కూడా ఒక్కటే పేర్కొనబడినది. కాని కొందరు "ప్రజాపతయే స్వాహా" అని రెండవ సమిధను సమర్పించుట గమనించనైనది. 1937 సం॥లో ప్రచురింపబడిన బ్ర.శ్రీ. వెంపటి సుబ్రహ్మణ్య సోమయాజులు గారు సిద్ధపరచిన "ఋగ్వేద స్మార్త బ్రాహ్మణ నిత్యకర్మాష్టకము" అను గ్రంథములో కూడా ఈ రెండవ సమిధాధానము చేర్చబడియున్నది. కావున ఆ మంత్రము కుండలీకరణములో పేర్కొనబడినది. తమ తమ ఆచార సంప్రదాయ ప్రకారంగా ఆచరించగలరని అభ్యర్థన.

పర్యుక్ష్యామి త్రిః ॥ తతః పాణీ ప్రక్షాళ్య । అగ్నౌ హస్తం ప్రతాప్య ॥ (అనగా- మూడు పర్యాయములు అగ్నికి పరిషేచనము చేసిన తర్వాత చేతులు కడుగుకొనిన పిమ్మట చేతిని అగ్నిపై కాచి, క్రింది మంత్రమును చెప్పుచు అదే చేతితో ముఖమును మూడుమార్లు తాకవలెను.)

ఓం తేజసా మాస మన జ్మి ॥ ఇతి త్రివారం ముఖం స్పృశేత్ ॥ హస్తం ప్రక్షాళ్య । ఏవం పునః ద్వివారం కృత్వా ॥ (ముఖమును తాకిన పిమ్మట చేతిని కడుగుకొనవలెను. తిరిగి అగ్నిపై కాచి మరల మంత్రముతో ముఖమును తాకవలెను. ఇదేవిధముగా రెండుమార్లు అనగా మొత్తము మూడు(3) మార్లు చేయవలయును.)

తతః ఉపస్థానం కుర్యాత్ ॥

7. ఉపస్థానమ్

మయిమేధామితిషణ్ణాం మంత్రాణాం । హిరణ్యగర్భ ఋషిః । పూర్వత్రయాణా మగ్నిరింద్రః । సూర్యోదేవతా । ఉత్తర త్రయాణా మగ్నిర్ దేవతా। షణ్ణామాసురీ గాయత్రీ ఛందః । అగ్న్యుపస్థానే వినియోగః ॥

ఓం మయి మేధాం మయిప్రజాం మయ్యగ్ని స్తేజో దధాతు । మయి మేధాం మయి ప్రజాం మయీంద్ర ఇంద్రియం దధాతు । మయి మేధాం మయి ప్రజాం మయి సూర్యోభ్రాజో దధాతు ॥

ఓం యత్తే అగ్నే తేజస్తేనాహం తేజస్వీ భూయాసం । యత్తే అగ్నే వర్చస్తేనాహం వర్చస్వీ భూయాసం । యత్తే అగ్నే హరస్తే నాహం హరస్వీ భూయాసమ్ ॥ షణ్మంత్రైరగ్ని ముపస్థాయ । (ఈ ఆఱు మంత్రములచే ఉపస్థానమును చెప్పవలెను.)

8. భస్మగ్రహణమ్

మానస్తోక ఇత్యస్య మంత్రస్య । కుత్సఋషిః । రుద్రోదేవతా । జగతీ ఛందః । అగ్నిమేధావిధారణే వినియోగః ॥ (విభూతి గ్రహణే వినియోగః ॥)

ఓం మానస్తోకే తనయే మాన ఆయౌ మానో గోషు మానో అశ్వేషురీరిషః । వీరాన్మానో రుద్రభామితో వధీర్హవిష్మం తస్సదమిత్త్వా హవామహే ॥

9. భస్మధారణమ్

త్ర్యాయుషం జమదగ్నేః - ఇతి లలాటే । కశ్యపస్య త్ర్యాయుషమ్ - ఇతి కంఠే । అగస్త్యస్య త్ర్యాయుషమ్ - ఇతి నాభౌ । యద్దేవానాం త్ర్యాయుషమ్ - ఇతి దక్షిణస్కంధే । తన్మే అస్తు త్ర్యాయుషమ్ - ఇతి వామస్కంధే । సర్వమస్తు శతాయుషమ్ - ఇతి శిరసి ॥ భస్మనా లలాట కంఠ నాభి స్కంధ శిర స్సుతిలకాని కుర్యాత్ - (భస్మమును గ్రహించి, దానితో లలాటము (నుదురు) కంఠము, నాభి, కుడి, ఎడమ భుజములు, శిరస్సునందు త్రిపుండ్రమును ధరింపవలెను.)

10. అగ్నిప్రార్థనమ్

ఓం చమేత్యస్య మంత్రస్య । హిరణ్యగర్భఋషిః । సారస్వతాగ్నిర్ దేవతా । అనుష్టుప్ ఛందః । అగ్ని సంస్థా జపే వినియోగః ॥

ఓం చ మే స్వరశ్చమే యజ్ఞోపచతే నమశ్చ । యత్తే న్యూనం తస్మైత ఉపయత్తే తిరిక్తం తస్మై తే నమః ॥

11. నమస్కారః

స్వస్తి శ్రద్ధాం మేధామిత్యగ్ని ప్రార్థనాం నమస్కారం కుర్యాత్ ॥

అగ్నయే నమః ॥ (అని లేచి నిలబడి రెండు చేతులు జోడించి అగ్నిదేవునకు నమస్కరించి, దిగువ మంత్రముతో ప్రార్థించి, తమ గోత్ర-ప్రవరను చెప్పి నమస్కరింపవలెను.)

॥ ఓం స్వస్తి ॥

శ్లో॥ శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధింశ్రియం బలమ్ ।
ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహి మే హవ్యవాహన ॥

॥ శ్రియం దేహి మే హవ్యవాహన ఓం నమ ఇతి ॥

(ఇతి సంప్రార్థ్య - అని ప్రార్థించవలెను.)

చతుస్సాగర పర్యంతం .... అభివాదయే ॥ (అని తమ గోత్ర ప్రవరను చెప్పి అగ్నిదేవునకు - యజ్ఞ నారాయణునకు నమస్కరింపవలెను.)

ఆచమ్య ॥ (స్మృత్యాచమనం కృత్వా ॥)

12. ఈశ్వరార్పణమ్

శ్లో॥ యస్య స్మృత్యా చ నామోక్త్యా తపోహోమ క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే హుతాశనమ్ ॥

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన ।
యద్హుతం తు మయాదేవ! పరిపూర్ణం తదస్తు తే ॥

అనేన మయాకృతేన సాయమగ్ని (ప్రాతరగ్ని) కార్య సమిద్హోమాఖ్యేన కర్మణా భగవాన్ సర్వాత్మకః సర్వం శ్రీ అగ్నినారాయణః ప్రీయతామ్ ॥ తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥ ఇతి అక్షతోదకం త్యజేత్ - (అని అక్షతలు జలమును కలిపి వదలవలెను.) ఓం విష్ణవేనమః । ఓం విష్ణవేనమః । ఓం విష్ణవే నమః ॥

॥ ఇతి ఋగ్వేదీయ అగ్నికార్యం సమాప్తమ్ ॥



ఋగ్వేదీయ ఔపాసన హోమమ్ ❖

(ఉదయాత్పూర్వం స్నానం కృత్వా । సంధ్యోపాసనం కృత్వా । అనంతరం అగ్నిసమీపం గత్వా ॥)

ఆచమ్య ॥ పురాణాచమనం కృత్వా ॥[1] పవిత్రం ధృత్వా ॥ పునరాచమ్య (స్మృత్యాచమనం[2] కృత్వా) ॥ తతః త్రిః ప్రాణానాయమ్య ॥ (ముందుగా పురాణాచమనమును చేసి, పవిత్రను ధరించి తదుపరి స్మృత్యాచమనము చేయవలెను. పిమ్మట మూడుమార్లు ప్రాణాయామమును చేయవలెను.)[3]

పృథివ్యాః మేరు పృష్ఠ ఋషిః .... శుభతిథౌ ॥ (దేశకాలౌ సంకీర్త్య) శ్రీమాన్ .... గోత్రస్య .... శర్మాభిధేయోహం ధర్మపత్నీ సమేతస్య మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా అగ్నిరూపి శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం సాయమౌపాసనం / ప్రాతరౌపాసనం తండులైర్ హోష్యామి ॥ ఇతి సంకల్ప్య॥ (అని సంకల్పము చేయవలయును.)

1. అగ్ని ప్రజ్వలనమ్

ఓమ్ భూర్భువస్స్వరోమ్ ॥ ఇతి అగ్నిమిధ్వా ॥ (అని హోమకుండమునందు అగ్నిని ప్రజ్వలింపచేసి క్రింది మంత్రముచేత అగ్నిమూర్తిని ధ్యానింపవలెను.)

(1) చత్వారి శృంగేత్యస్య మంత్రస్య । వామదేవ ఋషిః । జాతవేదాగ్నిర్ దేవతా । త్రిష్టుప్ ఛందః । అగ్నిమూర్తి ధ్యానే వినియోగః ॥

---

1. పురాణాచమనము గురించి పుటసంఖ్య 118ను చూడుము.
2. స్మృత్యాచమనము గురించి పుటసంఖ్య 117ను చూడుము.
3. ప్రాణాయామమును గూర్చి పుట సంఖ్య 152ను చూడుము.

❖ అస్తోత్తరం త్రిముహూర్తాంతః ఉదయోత్తరతశ్చ త్రిముహూర్తాంతరేవోభయత్రహోమం కుర్యాత్ ॥ (సూర్యాస్తమయమునుండి మూడు ముహూర్తముల కాలములోపున మరియు సూర్యోదయానంతరము మూడు ముహూర్తముల కాలములోగా ఔపాసన హోమమును ఆచరించవలెను) (ఋగ్వే.బ్ర.కర్మ.సముచ్చయః)

2. ధ్యానమ్

చత్వారి శృంగా త్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్తహస్తాసో అస్య । త్రిధా బద్ధో వృషభో రోరవీతి మహోదేవో మర్త్యాం ఆవివేశ ॥ అథ ॥

1. అగ్నిమూర్తిం ప్రవక్ష్యామి సర్వాఽభీష్ట ప్రదాయకమ్ ।
ఏకదేహం ద్విశీర్షస్కం జటామకుట మండితమ్ ॥
2. సుదీప్తం స్వర్ణవపుషం శశాంక శకలాన్వితమ్ ।
చతుః శ్రోత్రం ద్వినాసం చ సువక్షం పింగళ ప్రభమ్ ॥
3. ఆస్యద్వయం సుతామ్రోష్ఠం సప్తజిహ్వా సమావృతమ్ ।
దక్షిణాఽస్య చతుర్ జిహ్వాస్తి స్రోవై వామవక్త్రకే ॥
4. ప్రసన్నం సుస్మితం శాంతం సప్తహస్త సమన్వితమ్ ।
దక్షిణే చ చతుర్హస్తం వామభాగే త్రిహస్తకమ్ ॥
5. స్రుక్ స్రువౌ శక్తిమిధ్మం చ ధారయన్ దక్షిణైర్ భుజైః ।
ధారయన్ తోమరం వామైర్ వ్యజనం ఘృతపాత్రకమ్ ॥
6. త్రిమేఖలం త్రిపాదం చ మేషారూఢం వరప్రదమ్ ।
యజ్ఞసూత్రధరం సౌమ్యం సర్వాఽభరణ భూషితమ్ ॥
7. రక్తాంబరధరం దేవం రక్తమాలా విభూషితమ్ ।
రక్తచందన లిప్తాంగం జ్వాలాకోటి సమప్రభమ్ ॥
8. స్వాహాం తు దక్షిణే పార్శ్వే దేవీం వామే స్వధాం తథా ।
ఏవం సంచింత్య మనసా వహ్నిమధ్యే తమాహ్వయేత్ ॥

(2) ఓం ఏషహి దేవః ప్రదిశోను సర్వాః పూర్వో హి జాతస్స ఉగర్భే అంతః । స విజాయమాన స్సజనిష్యమాణః ప్రత్యఙ్ముఖా స్తిష్ఠతి విశ్వతో ముఖః ॥

(పై మంత్రమును పఠించి జలాక్షతలను గైకొని తూర్పుదిక్కున జలమును, పడమర దిక్కున అక్షతలను విడువవలెను. ఆ తర్వాత అగ్నిని ప్రార్థింప వలయును.)

3. ప్రార్థనమ్

శాండిల్యస గోత్ర! మేషారూఢ! వైశ్వానర! ప్రాఙ్ముఖాగ్నే! మమ అభిముఖోభవ! సుముఖోభవ! సుప్రసన్నో భవ! వరదోభవ! యథోక్త జిహ్వాయా హవిర్ గృహాణ ॥ ఇతి సంప్రార్థ్య ॥

4. పరిసమూహనమ్

(3) ఓం భూర్భువస్సువః । ఓం తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥ (అని ఈ మంత్రమును చెప్పుచు) **సోదకేన పాణినా ప్రదక్షిణ మగ్నిం త్రిః పరిసమూహ్య ॥** (అనగా - చేతితో ఉదకమును తీసికొని ఈశాన్యదిక్కు మొదలుకొని అగ్నికి చుట్టూరా ప్రదక్షిణముగా తుడువవలెను.)

దర్భైః పరిస్తీర్య । అద్భిః పర్యుక్ష్య । హోమ ద్రవ్యం సమిద్యుతం । అగ్నేరుత్తరతో నిధాయ । జ్వలతా దర్భద్వయేన అవజ్వల్య । ప్రోక్ష్యతేన త్రిః పర్యగ్నికృత్వా । తదుల్ముకం నిరస్య । అప ఉపస్పృశ్య । అగ్నేః పశ్చిమతః ఆస్తీర్ణేషు కుశేషు సమిధా సహ హవిర్నిధాయ ॥

5. అలంకరణమ్

(4) **విశ్వానినో దుర్గహేతి తిసృణాం । మాధ్యమాత్రేయో వసుశ్రుత ఋషిః । జాతవేదాగ్నిర్ దేవతా । త్రిష్టుప్ ఛందః । అగ్న్యలంకరణ ప్రార్థనే వినియోగః ॥** (అని చెప్పిన పిదప పుష్పాక్షతలను తీసికొని ఈ క్రింది ఒక్కొక్క మంత్రముచేత అగ్నికి తూర్పునుండి మొదలుకొని ఒక్కొక్క దిక్కున ఎనిమిదివైపుల అగ్నిని అలంకరింపవలెను.)

1 ఓం విశ్వానినో దుర్గహా జాతవేదః ॥ అని తూర్పున

2. ఓం సింధున్ననావా దురితాతిపర్షి ॥ అని ఆగ్నేయమున

3. ఓం అగ్నే అత్రి వన్నమసా గృణానః ॥ అని దక్షిణమున

4. ఓం అస్మాకం బోధ్య వితా తనూనాం ॥ అని నైరృతిన

5. ఓం యస్త్వాహృదా కీరిణా మన్యమానః ॥ అని పశ్చిమమున

6. ఓం అమర్త్యం మర్త్యో జోహవీమి ॥ అని వాయవ్యమున

7. ఓం జాతవేదో యశో అస్మాసుధేహి ॥ అని ఉత్తరమున

8. ఓం ప్రజాభిరగ్నే అమృతత్వమశ్యామ్ ॥ అని ఈశాన్యమున

॥ ఇత్యలంకృత్య ॥ (ఈవిధంగా పుష్పాక్షతలచేత అగ్నిని ఎనిమిది దిక్కుల అలంకరింపవలెను.)

6. ఉపస్థానమ్

(5) ఓం యస్మైత్వం సుకృతే జాతవేద ఉలోకమగ్నే కృణవః స్యోనమ్ । అశ్వినం సపుత్రిణం వీరవంతం గోమంతం రయిం న శతే స్వస్తి ॥ (అని అగ్నిని ప్రార్థించవలయును.)

7. పూర్వ పరిషేచనమ్

పర్యుక్ష్యామి త్రిః ॥ (అని అగ్నికి ఈశాన్యము నుండి ప్రదక్షిణముగ మరల ఈశానమువరకును మూడు పర్యాయములు పరిషేచనము చేయవలయును.)

(గమనిక : ఇంతవరకు సాయం, ప్రాతఃకాలముల యందు సమముగా చేయవలెను.)

తండులములు బాగుచేసి బాగా కడిగి, వస్త్రముతో నీళ్లు పోయేలాగున తుడిచి పాత్రలో పోసుకొని దానిపైన మోదుగు సమిధను ఉంచుకొని హోమగుండము వద్ద అగ్నికి ఉత్తరదిక్కున ఉంచుకొనవలయును.

8. ప్రాయశ్చిత్త తండులహోమమ్

(ఒకవేళ కాలాతీతమైన యెడల నిత్యహోమమును చేయుటకు ముందు ప్రాయశ్చిత్త హోమమును చేసిన పిమ్మట నిత్య ఔపాసన హోమమును చేయవలయును.)

పునః ఆచమ్య । ప్రాణానాయమ్య । సంకల్ప్య ॥ (తిరిగి ఆచమనమును, ప్రాణాయామమును చేసి సంకల్పమును చెప్పవలెను.) దేశకాలౌ సంకీర్త్య ....

శుభతిథౌ ॥ ముఖ్యకాలానుద్ధరణ ప్రాయశ్చిత్తార్థం సర్వ ప్రాయశ్చిత్తం కరిష్యే । వ్యాహృత్యాజ్యహోమం కరిష్యే ॥ (స్రువముతో ఆజ్యమును గ్రహించి...)

(6) ఓం భూర్భువ స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥ తతః (రాత్రి సమయమునందు) అగ్నిం ప్రజాపతించ (అనియు) (ప్రాతః కాలమునందు) సూర్యం ప్రజాపతిం చ (అనియు చెప్పాలి) ఏతే ప్రధాన దేవతే వ్రీహి తండుల ద్రవ్యేణ సాంగోపాంగేన కర్మణా సద్యోయక్ష్యే ॥ (అని సంకల్పించి)

ఉల్ముకే నా వజ్వాల్య - (అనగా దర్భను ఎఱ్ఱగా కాచి) తండులోపరి విక్షిప్య- (అనగా తండులముల మీద ఉంచి) గాయత్ర్యా ప్రోక్ష్య (అనగా - గాయత్రి మంత్రముచే అభిమంత్రించిన జలమును తండులముల మీద చల్లి) ప్రజ్వలిత ఉల్ముకేన - (మండుచున్న దర్భచేత - ఈ క్రింది మంత్రమును పఠింపుచు)

(7) మంత్రం : అంతరితం రక్షో అంతరితా అరాతయః ॥ ఇతి త్రిః పర్యగ్నికరణం కృత్వా - (అనగా తండులముల చుట్టు మూడుమార్లు త్రిప్పి) ఉల్ముకం పురస్తాన్నిరస్య (అనగా ఉల్ముకమును (కాల్చిన దర్భకట్టను) తూర్పువైపునకు పారవేయవలెను.) అప ఉపస్పృశ్య (చేతితో జలమును తాకవలెను.) అగ్నేః పశ్చిమతః ఆస్తీర్ణేషు కుశేషు సమిధా సహ హవిర్నిధాయ ॥ (అనగా - అగ్నికి పడమర దిక్కున దర్భను పరచి దానిపై సమిధలతో పాటు హవిస్సుగా వాడెడు తండులముల పాత్రను ఉంచవలయును.)

అథ సమిద్ధోమః - (అనగా ఈ దిగువనగల మంత్రముచే సమిధను హోమము చేయవలెను.)

(8) ఓం ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

దక్షిణం జాన్వాచ్య । సమిధం తూష్ణీం అగ్నౌ ప్రక్షిప్య । తండులాన్ దక్షిణహస్తే నాదాయ । సవ్యపాణిం హృదినిధాయ । అంగుళ్యుత్తర పార్శ్వేన సమిన్మూలతో ద్వ్యంగుళ ప్రదేశే । (రాత్రౌ) ఓం అగ్నయే స్వాహేతి హుత్వా॥ (అనగా కుడిమోకాలు వంచిపెట్టి సమిధను అగ్నియందు ఉంచవలెను. పిదప కుడిచేత తండులములను తీసికొనవలెను. ఎడమ చేతిని హృదయభాగమునందు

నిలుపవలెను. కుడిచేతి ఉత్తరభాగము నుండి వ్రేళ్లను వంచిపెట్టి రాత్రి సమయమునందు "ఓం అగ్నయే స్వాహా" అను మంత్రముతో హోమము చేయవలెను. ఉదయము "ఓం సూర్యాయ స్వాహా" అను మంత్రముతో హోమము చేయవలెను. ఇక "ఓం ప్రజాపతయే స్వాహా" అను మంత్రమును సాయం, ప్రాతఃకాలములు రెండింటియందు ఒకేవిధముగా మానసికముగా చెప్పి హోమము చేయవలెను. ఈ రెండు ఆహుతులను వేరు వేరుగా స్వీకరించి హుతము చేయవలెను. ఒకవేళ కలిపిన యెడల సంసర్గదోష నివృత్త్యర్థంగా వనస్పతి హోమమును చేయవలసి యుండును అని గమనింపవలెను.)

రాత్రి హోమమునకు మంత్రములు :

(9) 1. ఓం అగ్నయే స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥[1]

(10) 2. ఓం ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥ ఇతి హుత్వా ॥ (అని హోమము ముగించవలెను.)

ప్రాతఃకాల హోమమునకు మంత్రములు :

(11) 1. ఓం సూర్యాయ స్వాహా ॥ సూర్యాయేదం న మమ ॥

(12) 2. ఓం ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

ఇతి హుత్వా ॥ (అని హోమము ముగించవలెను.) పూర్వవత్ ఉపవిశ్య (అనగా - ముందటివలె మామూలుగా కూర్చుండవలయును.)

ఒకవేళ రెండు ఆహుతులు కలిసిన యెడల అట్టి దోషమును తొలగించుకొనుటకు వనస్పతి హోమమును చేయవలయును.

---

1. అగ్నయే స్వాహేతి సాయం జుహుయాత్ సూర్యాయ స్వాహేతి ప్రాతః తూష్ణీం ద్వితీయే ఉభయత్ర ॥ (ఆశ్వ.సూ.1-9-8)
2. ఓం ప్రజాపతయే స్వాహా ॥ అను ఈ మంత్రమును ఉభయకాలముల యందును మానసికముగ ఉచ్చరించి హోమము చేయవలెను.

9. వనస్పతిహోమమ్

ఆచమ్య ॥..... ఆహుతి సంసర్గదోష నివృత్యర్థం వనస్పతిహోమం కరిష్యే ॥ (అని సంకల్పము చేసిన మీదట ఈ క్రింది మంత్రముతో సమిధను అగ్నియందు హోమము చేయవలెను.)

యత్రవేత్థ వసుశ్రుతో వనస్పతి ర్గాయత్రీ వనస్పతి సమిద్ధోమే వినియోగ ॥

(13) ఓం యత్రవేత్థ వనస్పతే దేవానాం గుహ్యా నామాని తత్ర హవ్యాని గామయ స్వాహా ॥ వనస్పతయ ఇదం న మమ ॥

10. ఉత్తర పరిషేచనమ్

పరిసమూహన పర్యుక్షణే కృత్వా ॥ పర్యుక్ష్యామి త్రిః ॥ (పరిసమూహన (పుటసంఖ్య 243 చూడుము.) పర్యుక్షణము చేయవలెను. పర్యుక్షామి త్రిః - అనగా ఈశాన్య దిక్కునుండి ప్రదక్షిణముగ తిరిగి ఈశానమువరకు మూడు పర్యాయములు ఉదకముతో పరిషేచనము చేయవలెను.) తతః ఉపస్థానం కుర్యాత్ ॥ (తదుపరి ఉపస్థానము చేయవలెను.)

11. సాయంకాల ఉపస్థానమ్

ఏభిర్మంత్రైర్వాయవ్యదేశే ప్రహ్వః కృతాంజలి రగ్నిమీక్షమాణ ఉపస్థాయ ॥

(అనగా - హోమకుండమునకు వాయవ్యదిశగా నిలువబడి వినయంతో వంగి అంజలి ఘటించి క్రింది మంత్రమును పఠింపుచు అగ్నిని - యజ్ఞనారాయణమూర్తిని దర్శించుచు ఉపస్థానమును[1] చెప్పవలెను.)

14. (1) అగ్న ఆయూంషీతి త్రయాణాం మంత్రాణాం । శతం వైఖానసా (మో) ఋషయః । అగ్నిః పవమాన సోమో దేవతా । గాయత్రీ ఛందః । అగ్న్యుపస్థానే వినియోగః ॥

ఓం అగ్న ఆయూంషి పవస ఆసువోర్జమిషంచనః । ఆరేబాధ స్వదుచ్ఛునాం । అగ్ని ఋషిః పవమానః పాంచజన్యః పురోహితః । తమీమహే మహాగయం ।

1. ఉపస్థానము = అనగా - స్థాన నియమముతో కూడిన ప్రార్థనము.

అగ్నే పవస్వ స్వపా అస్మే వర్చః సువీర్యం । దధద్రయిం మయి పోషం ॥
ఇత్యుపస్థాయ ॥

15. (2) అగ్నేత్వన్న ఇతి చతస్ర్ణాం । గౌపాయనా లౌపాయనా వా బంధుస్సుబంధు శ్రుత బంధు ర్విప్రబంధుశ్చై కర్బా బుషయః । అగ్నిర్దేవతా । ద్విపదా విరాట్ ఛందః । అగ్న్యుపస్థానే వినియోగః ॥

ఓం అగ్నేత్వన్నో అన్తమ ఉతత్రాతా శివోభవా వరూథ్యః । వసురగ్నిర్వసు శ్రవా అచ్ఛానక్షిద్ద్యుమత్తమం రయిందాః । సనోబోధి శ్రుధీహవ మురుష్యాణో అఘాయుతస్సమస్మాత్ । తంత్వాశోచిష్ఠదీ దివ స్సుమ్నాయ నూన మీమహే సఖిభ్యః ॥ ఇత్యుపస్థాయ ॥

16. (3) ప్రజాపతే హిరణ్యగర్భః ప్రజాపతిస్త్రిష్టుప్ । ప్రజాపత్యుపస్థానే వినియోగః ॥

ఓం ప్రజాపతే నత్వ దేతాన్యన్యో విశ్వాజాతాని పరితాబభూవ । యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తు వయం స్యామ పతయోరయీణామ్ ॥

17. (4) తంతుతన్వన్నిత్యదేవా అగ్నిర్ జగతీ । అగ్న్యుపస్థానే వినియోగః ॥

ఓం తంతుం తన్వన్ రజసో భాను మన్విహి జ్యోతిష్మతః పథో రక్ష ధియాకృతాన్ । అనుల్బణం వయత జోగువామపో మనుర్ భవ జనయా దైవ్యం జనమ్ ॥

18. (5) హిరణ్యగర్భః ఇత్యస్య హిరణ్యగర్భః ప్రజాపతిస్త్రిష్టుప్ । ప్రజాపత్యుపస్థానే వినియోగః ॥

ఓం హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్యజాతః పతిరేక ఆసీత్ । సదాధార పృథివీం ద్యాముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ ॥ ఇత్యుపస్థాయ ॥

॥ ఇతి సాయముపస్థానమ్ ॥

ఏతైర్ మంత్రైర్ వాయవ్య దేశే ప్రహ్వః కృతాంజలి రగ్నిమీక్షమాణ ఉపస్థాయ । పునరుపవిశ్య మానస్తోక ఇతి విభూతిం ధృత్వా ॥ (అనగా అగ్నికి వాయవ్య దిశగా నిలువబడి వినయముతో వంగి అంజలి ఘటించి అగ్నిని అనగా - యజ్ఞనారాయణమూర్తిని చూస్తూ పైన పేర్కొనబడిన ఐదు మంత్రములను పఠించుచు ఉపస్థానము అనగా స్థాన నియమముతో కూడిన ప్రార్థనము చేయవలయును. తదనంతరము తిరిగి కూర్చుండి "మానస్తోక" అను మంత్రముతో హోమకుండము నుండి భస్మమును గ్రహించి విభూతిని ధరింపవలెను.

12. ప్రాతఃకాల ఉపస్థానమ్

(వాయవ్యదిశగా నిలబడి వినయముతో వంగి అంజలి ఘటించి అగ్నిదేవుని - సూర్యనారాయణుని యజ్ఞభగవానుని దర్శింపుచు దిగువనగల ఉపస్థాన మంత్రములను పఠించుచు ప్రార్థనము చేయవలయును.)

19. (1) సూర్యోనో దివస్పాత్విత్యస్య మంత్రస్య । సౌర్యశ్చక్షు ఋషిః । సూర్యో దేవతా । గాయత్రీ ఛందః । సూర్యోపస్థానే వినియోగః ॥

ఓం సూర్యోనో దివస్పాతు వాతో అంతరిక్షాత్ । అగ్నిర్నః పార్థివేభ్యః । జోషా సవితర్యస్యతే హరశ్శతం సవా అర్హతి । పాహినో దిద్యుతః పతంత్యాః । చక్షుర్నో దేవస్సవితా । చక్షుర్న ఉత పర్వతః । చక్షుర్ధాతా దధాతునః । చక్షుర్నో ధేహి చక్షుషే చక్షుర్విఖ్యై తనూభ్యః । సంచేదం విచపశ్యేమ । సు సందృశం త్వావయం ప్రతి పశ్యేమ సూర్య । విపశ్యేమ నృచక్షసః ॥

20. (2) ఉదుత్యం కాణ్వః ప్రస్కణ్వః సూర్యో గాయత్రీ । సూర్యోపస్థానే వినియోగః ॥

ఓం ఉదుత్యం జాతవేదసం దేవం వహంతి కేతవః ।

దృశే విశ్వాయ సూర్యమ్ ॥

21. (3) చిత్రం దేవానా మిత్యస్య ఆంగిరసః కుత్సః సూర్యస్త్రిష్టుప్ । సూర్యోపస్థానే వినియోగః ॥

ఓం చిత్రం దేవానాముదగాదనీకం చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః । ఆప్రాద్యావా పృథివీ అంతరిక్షం సూర్య ఆత్మా జగతస్తస్థుషశ్చ ॥

22. (4) నమో మిత్రస్యేత్యస్య సౌర్యోభితపాః సూర్యోజగతీ । సూర్యోపస్థానే వినియోగః ॥

ఓం నమో మిత్రస్య వరుణస్య చక్షసే మహోదేవాయ తదృతం సపర్యత । దూరేదృశే దేవ జాతాయ కేతవే దివస్పుత్రాయ సూర్యాయ శంసత ॥

(ఏతైశ్చతుర్భిః సూర్యముపస్థాయ) తథాచ ॥

23. (5) ప్రజాపతే హిరణ్యగర్భః ప్రజాపతి స్త్రిష్టుప్ । ప్రజాపత్యుపస్థానే వినియోగః ॥

ఓం ప్రజాపతే నత్వ దేతాన్యన్యో విశ్వాజాతాని పరితా బభూవ । యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తువయం స్యామ పతయో రయీణామ్ ॥

24. (6) హిరణ్యగర్భ ఇత్యస్య హిరణ్యగర్భః ప్రజాపతిస్త్రిష్టుప్ । ప్రజాపత్యుపస్థానే వినియోగః ॥

ఓం హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్య జాతః పతిరేక ఆసీత్ । సదాధార పృథివీం ద్యాముతే మాం కస్మై దేవాయ హవిషా విధేమ ॥ ఇత్యుపస్థాయ ॥ ఉపవిశ్య॥

॥ ఇతి ప్రాతరుపస్థానమ్ ॥

25. (7) ఓం చమేత్యస్య హిరణ్య గర్భ స్సారస్వతాగ్ని రనుష్టుప్ । అగ్ని సంస్థాప జపే వినియోగః [1]

---

1. ఓం చమేస్వరశ్చమే ఇతి ప్రాతర్ హోమే విశేషః ॥ (ఋగ్వేదీయ బ్రహ్మకర్మ సముచ్చయమ్) (ఋగ్వేద స్మార్త బ్రాహ్మణ నిత్యకర్మాష్టకము పు.సం.107)

ఓం చ మే స్వరశ్చమే యజ్ఞోపచతే నమశ్చ । యత్తే న్యూనం తస్మైత
ఉపయత్తేతిరిక్తం తస్మై తే నమః ॥

(ఇక్కడి నుండి సాయం మరియు ప్రాతః కాలములయందు సమానముగా ఆచరింపవలెను.)

13. భస్మధారణమ్

మానస్తోక ఇత్యస్య కుత్సోరుద్రో జగతీ । విభూతి గ్రహణే వినియోగః ॥

26. ఓం మానస్తోకే తనయే మాన ఆయౌ మానో గోషు మానో అశ్వేషు రీరిషః
వీరాన్మానో రుద్రభామితో వధీర్ హవిష్మంతస్సదమిత్వా హవామహే ॥

14. ప్రార్థన - అభివాదనమ్

అగ్నయే నమః ॥ ఓం స్వస్తి ॥

శ్లో॥ శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధిం శ్రియం బలమ్ ।
ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహి మే హవ్యవాహన ॥

॥ శ్రియం దేహి మే హవ్యవాహన ఓం నమ ఇతి ॥

చతుస్సాగర పర్యంతం గో బ్రాహ్మణేభ్యః శుభం భవతు । ...... త్ర్యార్షేయ ప్రవరాన్విత । ..... గోత్రః । ఋగ్వేదాధ్యాయీ । ఆశ్వలాయన సూత్రః । ..... శర్మాఽహం భో అభివాదయే ॥ స్మృత్యాచమనం కృత్వా ॥ పూర్వోక్త .... తిథౌ॥ సాయం / ప్రాతర్ ఔపాసన హోమ సాద్గుణ్యార్థం యథాశక్తి గాయత్రీ మంత్రజపం కరిష్యే ॥ (అని యథాశక్తిగా కొంత గాయత్రీ మంత్రజపమును చేయవలెను.) తత్సద్ బ్రహ్మార్పణమస్తు ॥

15. ఈశ్వరార్పణమ్

శ్లో॥ యస్య స్మృత్యా చ నామోక్త్యా తపో హోమ క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే హుతాశన ॥

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన ।
యద్హుతంతు మయా దేవ! పరిపూర్ణం తదస్తు తే ॥

అనేన మయాకృతేన సాయం / ప్రాతర్ ఔపాసన హోమేన భగవాన్ సర్వాత్మకః శ్రీ పరమేశ్వర స్సుప్రీణాతు ॥ ఇతి జలాక్షతాన్ విసృజేత్ ॥ (పై వాక్యమును చెప్పి అక్షతోదకములను విడువవలయును.)

॥ తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥ ఓం విష్ణవే నమః ॥ ఓం విష్ణవే నమః ॥
ఓం విష్ణవే నమః ॥

ప్రార్థనమ్

శ్లో॥ నమస్తే గార్హపత్యాయ నమస్తే దక్షిణాఽగ్నయే ।
నమ ఆహవనీయాయ మహావేద్యై నమో నమః ॥ 1

శ్లో॥ కాండద్వయోపపాద్యాయ కర్మబ్రహ్మస్వరూపిణే ।
స్వర్గాపవర్గరూపాయ యజ్ఞేశాయ నమో నమః ॥ 2

శ్లో॥ యజ్ఞేశాఽచ్యుత గోవింద మాధవాఽనంద కేశవ ।
కృష్ణ విష్ణో హృషీకేశ వాసుదేవ నమోఽస్తు తే ॥ 3

శ్లో॥ యత్కర్మ కుర్వతాం పుంసాం కర్మలోపోభవేద్యది ।
తత్కర్మ పూరయిష్యంతి తిస్రః కోట్యో మహర్షయః ॥ 4

శ్లో॥ అపరాధ సహస్రాణి క్రియంతే హర్నిశం మయా ।
దాసోయ మితి మాం మత్వా క్షమస్వ పరమేశ్వర ॥ 5

శ్లో॥ యత్కరోమి యదశ్నామి యజ్జు హోమి దదామి యత్ ।
యత్తపస్యామి వార్ష్ణేయ తత్కరోమిత్వదర్పణమ్ ॥ 6

శ్లో॥ బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్ బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా ॥ 7

॥ విష్ణుర్విష్ణుర్విష్ణుః ॥

శ్లో॥ కాయేన వాచా మనసేంద్రియైర్వా ।
బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతే స్స్వభావాత్ ।
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి ॥

॥ ఇతి ఋగ్వేదీయ సాయంప్రాతరౌపాసన హోమమ్ ॥



యజుర్వేదీయ అగ్నికార్యమ్ (బ్రహ్మచారిణః)

1. అజిన ధారణమ్

ఆచమ్య ॥ .... శుభతిథౌ ॥ సాంగోపాంగ వేదాధ్యయన సిద్ధ్యర్థం అజినధారణం కరిష్యే ॥ (అని సంకల్పించి, ఈ క్రింది మంత్రమును పఠింపుచు అజినము (మృగచర్మము)ను ధరింపవలెను.)

1. మిత్రస్య చక్షుర్ధరుణం బలీయస్తేజో యశస్విస్థవిరగ్ం సమిద్ధమ్ ।

అనాహనస్యం వసనం జరిష్ణు పరీదం వాజ్యజినం దధేఽహమ్ ॥

2. మౌంజీ - మేఖలా ధారణమ్

ఆచమ్య ॥ .... శుభతిథౌ ॥ మమ శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠాన సిద్ధ్యర్థం బ్రహ్మచర్య సాద్గుణ్యార్థం మౌంజీధారణం కరిష్యే ॥ (అని సంకల్పించి క్రింది మంత్రముతో బ్రహ్మచారి తన నడుమునకు మేఖలను మూడుచుట్లుగా చుట్టి కట్టుకొనవలెను.)

2. ఇయం దురుక్తా త్పరిబాధమానా శర్మ వరూథం పునతీ న ఆగాత్ ।

ప్రాణాపానాభ్యాం బలమాభరన్తీ ప్రియా దేవానాగ్ం సుభగా మేఖలేయమ్ ।

ఋతస్య గోప్త్రీ తపసః పరస్పీష్ఘ్నతీ రక్షస్సహమానా అరాతీః । సా న స్సమన్త

మనుపరీహి భద్రయా భర్తార స్తే మేఖలే మారిషామ ॥

3. దండధారణమ్

ఆచమ్య ॥ .... శుభతిథౌ ॥ మమ నిత్యకర్మానుష్ఠాన సిద్ధ్యర్థం దండధారణం కరిష్యే ॥ (అని సంకల్పము చెప్పి క్రింది మంత్రముతో దండమును తన చేతితో ధరింపవలయును.)

3. సుశ్రవ స్సుశ్రవసం మా కురు యథా త్వగ్ం సుశ్రవ స్సుశ్రవా అస్యేవ మహగ్ం సుశ్రవ స్సుశ్రవా భూయాసం యథాత్వగ్ం సుశ్రవస్సుశ్రవో దేవానాం నిధిగోపోఽస్యేవ మహంబ్రాహ్మణానాం బ్రహ్మణో నిధిగోపో భూయాసమ్॥

అథ యజుర్వేదీయ అగ్నికార్య ప్రయోగః

ఆచమ్య ॥ (ఆచమనము చేయవలెను.) ప్రాణానాయమ్య ॥ (మూడుసార్లు ప్రాణాయామమును చేయవలెను.)

పూర్వోక్త ఏవం .... శుభతిథౌ ॥ శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం సాయమగ్ని (ప్రాతరగ్ని) కార్యం కరిష్యే ॥ (అని సంకల్పించవలెను.)

1. పరిమార్జనమ్

పరిత్వేతి పరిమృజ్య ॥ (అనగా - పరిత్వాగ్నే అను మంత్రముతో అగ్నికి చుట్టూరా నీటితో ప్రదక్షిణముగా తుడువవలెను.)

పరిత్వాగ్నే పరిమృజా మ్యాయుషా చ ధనేనచ । సుప్రజాః ప్రజయా భూయాసగ్ం సువీరో వీరై స్సువర్చావర్చసా సుపోషః పోషై స్సుగృహో గృహై స్సుపతిః పత్యా సుమేధామేధయా సుబ్రహ్మ బ్రహ్మచారిభిః ॥ ఇతి పరిమృజ్య॥

2. అలంకరణమ్

అగ్నిమలంకృత్య ॥ (పుష్పాక్షతలనుతీసికొని అగ్నికి ఎనిమిదివైపుల తూర్పున ప్రారంభించి అమంత్రకముగా అలంకరింపవలయును. కొందరు సమంత్రకమని "అగ్నయే నమః" అను ఎనిమిది నామములచే అలంకరించుచున్నందున వాటిని దిగువన ఈయబడినవి. తమ ఆచారమును అనుసరించి ఆచరింపగలరు.)

1. అగ్నయే నమః । 2.హుతవహాయ నమః । 3. హుతాశినే నమః । 4. కృష్ణవర్త్మనే నమః । 5. దేవముఖాయ నమః । 6. సప్తజిహ్వాయ నమః । 7. వైశ్వానరాయ నమః । 8. జాతవేదసే నమః ।

3. హోమమ్

తస్మిన్నుత్తరై స్సమిధ ఆదధ్యాత్ "అగ్నయే సమిధ" మితి ద్వాదశ సమిధ ఆదధాతి ॥ (అనగా - క్రింద పేర్కొనిన పన్నెండు (12) మంత్రములతో ఒక్కొక్క మంత్రమునకు ఒక్కొక్క సమిధ చొప్పున హోమము చేయవలయును.)

(1) ఓం అగ్నయే సమిధ మాహార్షం బృహతే జాతవేదసే యథా త్వ మగ్నే సమిధా సమిధ్యస ఏవం మా మాయుషా వర్చసా సన్యామేధయా ప్రజయా పశుభిర్ బ్రహ్మవర్చసే నాన్నాద్యేన సమేధయ స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(2) ఓం ఏధోఽస్యేధిషీమహి స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(3) ఓం సమిదసి సమేధిషీమహి స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(4) ఓం తేజోఽసి తేజోమయిధేహి స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(5) ఓం అపో అద్యాన్వచారిషగ్ం రసేన సమస్సృక్ష్మహి। పయస్వాగ్ం అగ్న ఆగమం తం మా సగ్ం సృజవర్చసా స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(6) ఓం సం మాగ్నే వర్చసా సృజ ప్రజయా చ ధనేన చ స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(7) ఓం విద్యున్మే అస్యదేవా ఇంద్రో విద్యాత్సహర్షిభి స్స్వాహా ॥ ఇంద్రాయేదం న మమ ॥

(8) ఓం అగ్నయే బృహతే నాకాయ స్వాహా ॥ అగ్నయే బృహతే నాకాయేదం న మమ ॥

(9) ఓం ద్యావా పృథివీభ్యాగ్ స్వాహా ॥ ద్యావాపృథివీభ్యాం ఇదం న మమ ॥

(10) ఓం ఏషాతే అగ్నే సమిత్తయా వర్ధస్వ చాఽప్యాయస్వ చ తయాఽహం వర్ధమానో భూయాస మాప్యాయమానశ్చ స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(11) ఓం యోమాగ్నే భాగినగ్ం సన్త మథాభాగం చికీర్షత్య భాగమగ్నే తం కురు మా మగ్నే భాగినం కురు స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(12) ఓం సమిధ మాధాయాగ్నే సర్వవ్రతో భూయాసగ్ స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

4. ప్రాయశ్చిత్త హోమమ్

(13) ఓం భూస్స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(14) ఓం భువస్స్వాహా ॥ వాయవ ఇదం న మమ ॥

(15) ఓం సువస్స్వాహా ॥ సూర్యాయ ఇదం న మమ ॥

(16) ఓం భూర్భువస్సువ స్స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

5. పరిసమూహనమ్

అంతే తూష్ణీం పరిసమూహ్య ॥ (అనగా - హోమము ముగిసిన పిదప అగ్నికి నాలుగువైపుల నీటితో తుడిచి ఈ క్రింది ఉపస్థాన మంత్రములను చెప్పుచూ, అగ్నిదేవుని ప్రార్థింపవలయును.)

6. ఉపస్థానమ్

1. యత్తే అగ్నే తేజస్తేనాహం తేజస్వీ భూయాసం । యత్తే అగ్నే వర్చస్తేనాహం వర్చస్వీ భూయాసం । యత్తే అగ్నే హరస్తే నాహగ్ం హరస్వీ భూయాసమ్ ॥

2. మయి మేధాం మయి ప్రజాం మయ్యగ్నిస్తేజోదధాతు । మయిమేధాం మయి ప్రజాం మయీంద్ర ఇంద్రియం దధాతు । మయిమేధాం మయిప్రజాం మయి సూర్యోభ్రాజో దధాతు ॥

3. మానస్తోకే తనయే మా న ఆయుషి మా నో గోషు మానో అశ్వేషు రీరిషః । వీరాన్మానో రుద్ర భామితో వధీర్హ విష్మంతో నమసా విధేమతే ॥

4. త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషమ్ । యద్దేవానాం త్ర్యాయుషమ్ తన్మే అస్తు త్ర్యాయుషమ్ ॥

7. భస్మధారణమ్

సూ॥ భస్మనా శిరోలలాట వక్షఃస్థల స్కంధేషు తిలకం కుర్యాత్ ॥

మేధావీత్యాదిభిః తిలకం ధారయేత్ ॥ (అనగా - హోమకుండమునుండి భస్మమును తీసికొని 'మేధావీ' అను మంత్రములచే చెప్పబడిన ఆయా అంగములయందు తిలకమును ధరింపవలెను.)

1. మేధావీ భూయాసమ్ । (ఇతి లలాటే)[1] నొసటియందు
2. తేజస్వీ భూయాసమ్ । (ఇతి దక్షిణభుజే) కుడి భుజమునందు
3. వర్చస్వీ భూయాసమ్ । (ఇతి వామభుజే) ఎడమ భుజమునందు
4. బ్రహ్మవర్చస్వీ భూయాసమ్ । (ఇతి హృదయే) హృదయమునందు
5. ఆయుష్మాన్ భూయాసమ్ । (ఇతి నాభిదేశే) నాభియందు
6. అన్నాదో భూయాసమ్ । (ఇతి కంఠే) కంఠమునందు
7. యశస్వీ భూయాసమ్ । (ఇతిపృష్ఠే) పృష్ఠము అనగా - వీపునందు
8. సర్వసమృద్ధో భూయాసమ్ । (ఇతి శిరసి) శిరస్సునందు ధరించవలయును.

పునస్త్వాదిత్యా ఇతి హస్తాభ్యాం అగ్నౌ సమిధమాధాయ ॥

మంత్రః ॥ పునస్త్వాదిత్యా రుద్రా వసవ స్సమింధతాం పునర్బ్రహ్మాణో వసునీధ యజ్ఞైః ఘృతేన త్వం తనువో వర్ధయస్వ సత్యా స్సంతు యజమానస్య కామాస్స్వాహా ॥ అగ్నయే వసునీథాయేదం న మమ ॥

---

1. శ్లో॥ మేధావీ చ లలాటే తు తేజస్వీ దక్షిణేభుజే
వర్చస్వీ చ భుజేవామే హృదయే బ్రహ్మవర్చసీ ।
ఆయుష్మాన్నాభిదేశే తు అన్నాదః కంఠదేశతః
యశస్వీ పృష్ఠదేశే తు శిరస్సర్వ సమృద్ధయే ॥ (బోధాయనః)

8. ప్రార్థన - నమస్కారమ్

స్వస్తి శ్రద్ధాం మేధామిత్యగ్ని ప్రార్థన నమస్కారం కుర్యాత్ ॥ అగ్నయే నమః ॥ (అని లేచి నిలబడి రెండు చేతులు జోడించి అగ్నిదేవునకు నమస్కరించి దిగువ మంత్రముతో ప్రార్థించి, తమ గోత్ర - ప్రవరను చెప్పి నమస్కరింపవలెను.)

॥ ఓం స్వస్తి ॥

శ్లో॥ శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధిం శ్రియం బలమ్ ।
ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహి మే హవ్యవాహన ॥
శ్రియం దేహి మే హవ్యవాహన ఓం నమ ఇతి ॥

చతుస్సాగర పర్యన్తం .... అభివాదయే ॥ (అని తమ గోత్ర ప్రవరను చెప్పి అగ్నిదేవునకు అనగా- యజ్ఞనారాయణునకు నమస్కరింపవలెను.)

ఆచమ్య (స్మృత్యాచమనం కృత్వా) ॥

9. ఈశ్వరార్పణమ్

శ్లో॥ యస్య స్మృత్యా చ నామోక్త్యా తపోహోమ క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే హుతాశనమ్ ॥

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన ।
యద్ధుతం తు మయా దేవ! పరిపూర్ణం తదస్తు తే ॥

అనేవ మయాకృతేన సాయమగ్ని (ప్రాతరగ్ని) కార్య సమిద్ధోమాఖ్యేన కర్మణా భగవాన్ సర్వాత్మకః శ్రీ అగ్నినారాయణః ప్రీయతామ్ ॥ తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥ ఇతి అక్షతోదకం త్యజేత్ ॥ (అని అక్షతలు, ఉదకమును కలిపి వదలవలెను.) ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః ॥

॥ ఇతి యజుర్వేదీయ అగ్నికార్యం సమాప్తమ్ ॥



అథ యజుర్వేదీయ ఔపాసన హోమమ్

ఆచమ్య ॥ పవిత్రం ధృత్వా ॥ (ఆచమనమును చేసి, పవిత్రమును ధరించవలెను.)

పునరాచమ్య । ప్రాణానాయమ్య ॥ (మరల ఆచమనమును చేసి, ప్రాణాయామమును చేయవలెను.)

ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ ॥ శ్రీమాన్ ..... గోత్రః ... శర్మాభిధేయః, ధర్మపత్నీ సమేతోఽహం । శ్రీమతః .... గోత్రస్య ... శర్మాభిధేయస్య । ధర్మపత్నీ సమేతస్య మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా అగ్నిరూపి శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం సాయమౌపాసనం / ప్రాతరౌపాసనం తండులైర్ హోష్యామి॥ (అని సంకల్పింపమును చేయవలెను)

1. అగ్ని ప్రజ్వలనమ్

భూర్భువస్సువరోమ్ ॥ (అని అగ్నిని ప్రజ్వలింపచేసి ఈ క్రింది మంత్రములను పఠించుచు అగ్నిని ధ్యానింపవలయును.)

2. ధ్యానమ్

ఓం చత్వారిశృంగా త్రయో అస్య పాదా ద్వేశీర్షే సప్తహస్తాసో అస్య ।
త్రిధా బద్ధో వృషభో రోరవీతి మహోదేవో మర్త్యాగ్ం ఆవివేశ ॥

శ్లో॥ సప్తహస్త శ్చతు శృంగః సప్తజిహ్వో ద్విశీర్షకః ।
త్రిపాత్ ప్రసన్నవదనః సుఖాసీనః శుచిస్మితః ॥ 1

శ్లో॥ స్వాహాం తు దక్షిణేపార్శ్వే దేవీం వామే స్వధాం తథా ।
బిభ్రద్దక్షిణ హస్తైస్తు శక్తి మన్నం స్రుచం స్రువమ్ ॥ 2

శ్లో॥ తోమరం వ్యజనం వామైః ఘృతపాత్రం తు ధారయన్ ।
మేషాఽరూఢం జటాబద్ధం గౌరవర్ణం మహౌజసమ్ ॥ 3

శ్లో॥ ధూమధ్వజం లోహితాక్షం సప్తార్చి స్సర్వకామదమ్ ।
ఆత్మాభిముఖ మాసీన మేవం ధ్యాయేత్ హుతాశనమ్ ॥ 4

3. సమ్ముఖీకరణమ్

(2) ఓం ఏష హి దేవః ప్రదిశోను సర్వాః పూర్వో హి జాతస్స ఉగర్భే అన్తః ।
సవిజాయమాన స్స జనిష్యమాణః ప్రత్యజ్ముఖా స్తిష్ఠతి విశ్వతో ముఖః ॥

(నీటిని, అక్షతలను తీసికొని పై మంత్రమును చెప్పి అగ్నికి తూర్పుదిక్కున నీటిని, పడమర దిక్కున అక్షతలను విడువవలెను. తర్వాత ఈ క్రింది వాక్యములచే అగ్నిని ప్రార్థింపవలయును.)

ప్రార్థనమ్

ప్రాఙ్ముఖాగ్నే! మమ అభిముఖోభవ! సుముఖోభవ! సుప్రసన్నో భవ! వరదోభవ! యథోక్త జిహ్వాయా హవిర్ గృహాణ ॥

4. పరిసమూహనమ్

ఓం భూర్భువస్సువః । ఓం తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః । ప్రచోదయాత్ ॥ **సోదకేన పాణినా ప్రదక్షిణ మగ్నిం పరిసమూహ్య ॥** (అనగా పై మంత్రమును చెప్పి చేతికి నీరు అద్దుకొని అగ్నికి చుట్టూరా ప్రదక్షిణముగ తుడువవలయును.)

5. అలంకరణమ్

(ఈ క్రింది (8) ఎనిమిది నామములను ఒక్కొక్కటి చెప్పుచు తూర్పునుండి ప్రారంభించి అగ్నికి వరుసగా (8) ఎనిమిది దిక్కుల పుష్పాక్షతలచేత అలంకరింపవలయును.)

1. అగ్నయే నమః ।
2. హుతవహాయ నమః ।
3. హుతాశినే నమః ।
4. కృష్ణవర్త్మనే నమః ।
5. దేవముఖాయ నమః ।
6. సప్తజిహ్వాయ నమః ।
7. వైశ్వానరాయ నమః ।
8. జాతవేదసే నమః ।

ఇత్యలంకృత్య ॥ (ఈవిధంగా అలంకరింపవలెను.)

6. పూర్వపరిషేచనమ్

1. అదితేఽనుమన్యస్వ। (ఇతి దక్షిణతః ప్రాచీనమ్) (అని చెప్పి అగ్నికి దక్షిణ దిక్కునందు పడమర నుండి తూర్పునకు పరిషేచనము చేయవలయును.)

2. అనుమతేఽనుమన్యస్వ। (ఇతి పశ్చాదుదీచీనమ్) (అని చెప్పి అగ్నికి పడమర దిశయందు దక్షిణము నుండి ఉత్తరమునకు....)

3. సరస్వతేఽనుమన్యస్వ। (ఇత్యుత్తరతః ప్రాచీనమ్) (అని చెప్పి అగ్నికి ఉత్తరమువైపున పడమర నుండి తూర్పునకు....)

4. దేవ సవితః ప్రసువ। (ఇతి సమంతం పరిషిచ్య ॥) (అని చెప్పి అగ్నికి ఈశాన్య కోణము నుండి మొదలుపెట్టి ప్రదక్షిణముగ తిరిగి ఈశాన్యం వరకు పరిషేచనము చేయవలయును.)

7. తండులహోమమ్

సాయం ప్రాతరత ఊర్ధ్వగ్ం హస్తే నైతే ఆహుతీ తండులైర్య వైర్వాజుహుయాత్ ॥ (ఆప.గృసూ.3.7.19) (వివాహ సంబంధమైన స్థాలీపాకము చేసిన పిమ్మట ప్రతిదినము సాయంకాలమునందు, ఉదయకాలమునందు బియ్యము లేదా యవలచేత చేయబడు రెండు ఆహుతులను స్రుక్కుస్రువాదులచేత కాకుండా కుడిచేతనే హోమము చేయవలయును అని తాత్పర్యము.)

తండులానాదాయ। ప్రక్షాళ్య। అభిఘార్య। సవ్యం హస్తం హృదివిధాయ। దక్షిణేన జుహుయాత్ ॥ (అనగా బియ్యమును తీసికొని, ఉదకముతో కడిగి, నేతితో అభిఘరించి (రెండు (2) భాగములుగా చేసి) ఎడమచేతిని హృదయభాగమునందుంచి, కుడిచేతితో హోమము చేయవలెను.)

8. సాయంకాల హోమమ్

1. అగ్నయే స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

మధ్యేఽగ్నౌ జుహోతి ॥ (అనగా పై మంత్రమును చెప్పి ఒకభాగమును అగ్ని మధ్యయందు హోమము చేయవలయును.)

2 అగ్నయే స్విష్టకృతే స్వాహా ॥ అగ్నయే స్విష్టకృత ఇదం న మమ ॥ అగ్నే రుత్తర పూర్వదేశే జుహోతి ॥ (అనగా ఈ రెండవ మంత్రమును చెప్పి మిగిలిన రెండవ భాగమును అగ్నిలో ఈశాన్యభాగమున హోమము చేయవలెను.)

9. ప్రాతఃకాల హోమమ్

1. సూర్యాయ స్వాహా ॥ సూర్యాయేదం న మమ ॥
మధ్యేఽగ్నౌ జుహోతి ॥ (పై మంత్రముతో అగ్నిమధ్యలో హోమము చేయవలెను.)

2. అగ్నయే స్విష్టకృతే స్వాహా ॥ అగ్నయే స్విష్టకృత ఇదం నమమ ॥ (అగ్నేరుత్తర పూర్వదేశే జుహోతి) (ఈ 2వ మంత్రముతో అగ్నిలో ఈశాన్యభాగమున హోమము చేయవలెను.)

10. వనస్పతిహోమమ్

ఆచమ్య ॥ శుభతిథౌ ॥ ప్రాతరౌపాసనే । సాయమౌపాసనే ఆహుతి సంసర్గ ప్రాయశ్చిత్తార్థం, తద్దోష నివృత్త్యర్థం వనస్పతిహోమం కరిష్యే ॥ (అని సంకల్పమును చెప్పి, దిగువన పేర్కొనబడిన మంత్రమును పఠించుచు సమిధను తీసికొని అగ్నియందు ఉంచవలెను.)

ఓం యత్ర వేత్థ వనస్పతే దేవానాం గుహ్యా నామాని ।
తత్ర హవ్యాని గామయ (స్వాహా) ॥ వనస్పతయ ఇదం న మమ ॥

11. ఉత్తర పరిషేచనమ్

1. అదితేఽన్వమగ్గ్‌స్థాః ॥ (అని అగ్నికి దక్షిణమువైపున పడమర నుండి తూర్పునకు పరిషేచనము చేయవలెను.)

2. అనుమతేఽన్వమగ్గ్‌స్థాః॥(అని అగ్నికి పశ్చిమమున దక్షిణము నుండి ఉత్తరమునకు పరిషేచనము చేయవలెను)

3. సరస్వతేఽన్వమగ్గ్‌స్థాః ॥ (అని అగ్నికి ఉత్తర దిక్కున పడమర నుండి తూర్పునకు పరిషేచనము చేయవలెను)

4. దేవసవితః ప్రాసావీః ॥ (అని అగ్నికి ఈశాన్యకోణము నుండి ప్రదక్షిణముగ తిరిగి ఈశాన్యము వరకు పరిషేచనము చేయవలయును.)

తతః పూర్వవత్ యథాక్రమం పునః పరిషిచ్య ॥ (తర్వాత ఇంతకుముందువలెనే మరల పరిషేచనము చేయవలయును. అనంతరము లేచి నిలువబడి రెండుచేతులు జోడించి ఈ క్రింది మంత్రమును చెప్పుచు అగ్న్యుపస్థానము – అగ్నిని అనగా యజ్ఞనారాయణమూర్తిని ప్రార్థింపవలయును.)

12. ఉపస్థానమ్

ఓం అగ్నేత్వన్నోఅన్తమః । ఉతత్రాతా శివోభవ వరూథ్యః । తంత్వాశోచిష్ఠ దీదివః । సుమ్నాయ నూన మీమహే సఖిభ్యః ॥ వసురగ్ని ర్వసుశ్రవాః । అచ్ఛానక్షి ద్యుమత్తమో రయిందాః । సనోబోధి శ్రుధీహవ మురుష్యాణో అఘాయత స్సమస్మాత్॥

13. అనాజ్ఞాతాది మంత్రపఠనమ్

హోమసాద్గుణ్యార్థం అనాజ్ఞాత త్రయ మంత్రజపం కరిష్యే ॥ (అని సంకల్పించి దిగువన గల మూడు మంత్రములను పఠింపవలయును.)

అనాజ్ఞాతం యదాజ్ఞాతం యజ్ఞస్య క్రియతే మిథు ।
అగ్నే తదస్య కల్పయ త్వగ్ం హి వేత్థ యథాతథమ్ ॥ 1 ॥
పురుష సమ్మితో యజ్ఞో యజ్ఞః పురుష సమ్మితః ।
అగ్నేతదస్య కల్పయ త్వగ్ం హి వేత్థ యథాతథమ్ ॥ 2 ॥
యత్పాకత్రా మనసా దీనదక్షా న యజ్ఞస్య మన్వతే మర్తాసః ।
అగ్నిష్టద్ధోతా క్రతు విద్విజానన్ యజిష్ఠో దేవాగ్ం ఋతుశో యజాతి ॥ 3 ॥

యజ్ఞేశ్వరాయ నమః ॥ గంధాదిపంచోపచారాన్ సమర్పయామి ॥
లం పృథివీ తత్త్వాత్మనే - గంధం పరికల్పయామి నమః ।
హం ఆకాశ తత్త్వాత్మనే - పుష్పం పరికల్పయామి నమః ।
యం వాయు తత్త్వాత్మనే - ధూపం పరికల్పయామి నమః ।
రం వహ్ని తత్త్వాత్మనే - దీపం పరికల్పయామి నమః ।
వం అమృతతత్త్వాత్మనే - అమృతోపహార నైవేద్యం పరికల్పయామి నమః ।
సం సర్వతత్త్వాత్మనే - సర్వోపచారాన్ పరికల్పయామి నమః ॥

14. ఈశ్వరార్పణమ్

అనేన సాయమౌపాసన / ప్రాతరౌపాసన హోమేన (జపేన) చ భగవాన్ సర్వాత్మకః శ్రీ యజ్ఞేశ్వరః సుప్రీణాతు ॥ (అని ఈ మాటను చెప్పి జలాక్షతలను విడువవలయును.)

15. ప్రార్థన, అభివాదనమ్

(దిగువ శ్లోకములను పఠించుచు హుతాశనుని సభక్తికముగా ప్రార్థించి, తమ గోత్రప్రవరను చెప్పి వినయముతో నమస్కరింపవలెను.)

॥ ఓం స్వస్తి ॥

శ్లో॥ శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధిం శ్రియం బలమ్ ।
ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహి మే హవ్యవాహన ॥ 1

శ్లో॥ యస్యస్మృత్యా చ నామోక్త్యా తపోహోమక్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే హుతాశనమ్ ॥ 2

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన ।
యద్ధుతం తు మయా దేవ పరిపూర్ణం తదస్తు తే ॥ 3
చతుస్సాగర పర్యంతం .... అభివాదయే ॥

ఓం బృహత్సామక్షత్ర భృద్వృద్ధ వృష్టియం త్రిష్టుభౌజ శుభితముగ్రవీరం । ఇంద్రస్తోమే న పంచదశేన మధ్య మిదం వాతేన సగరేణ రక్ష ॥ తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥

ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః ॥

శ్లో॥ కాయేన వాచా మనసేంద్రియైర్వా ।
బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతే స్స్వభావాత్ ।
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి ॥

॥ ఇతి యజుర్వేదీయ సాయంప్రాతరౌపాసనం సమాప్తమ్ ॥

॥ హోమ ప్రకరణము సమాప్తము ॥



సూర్యనమస్కార విధి

ప్రాతః సంధ్యాఽవసానే తు నిత్యం సూర్యం సమర్చయేత్ ॥

(పారిజాతం)

సూర్యభగవానుని పూజించుట, వందనము చేయుట కూడా నిత్యకర్మలలో చేరినదే అని ఎరుగవలెను. శాస్త్రములయందు సూర్య నమస్కారములు, ఆదిత్యుని అర్చన గురించిన మాహాత్మ్యము ఎంతో గొప్పగా చెప్పబడినది. సమృద్ధిగా పాలను ఇచ్చెడు ఒక లక్ష గోవులను దానము చేయుట వలన ఎంతటి ఫలము లభించునో, అంతకంటే అత్యధికమైన ఫలితము ఒకనాడు సూర్యుని పూజించుటవలన లభింపగలదు.[1] పూజవలెనే సూర్యనమస్కారములకు కూడా ఎంతయో మహత్త్వమున్నది. ప్రతినిత్యము సూర్యభగవానునకు సభక్తికంగా నమస్కరించువాని యోగక్షేమములు మిక్కిలి భద్రముగా నుండగలవు.[2] కావున ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ – అన్నట్లుగా ఆరోగ్యప్రదాతయైన సూర్యభగవానునకు నిత్యము నమస్కరింపవలెను. అతనిని భక్తితో పూజింపవలెను. భాస్కరుని ద్వాదశ నామములతో కూడిన ద్వాదశ నమస్కారపద్ధతి అందరికి ఆచరణకు సులువైనది.

---

1. ప్రదద్యాద్ యై గవాం లక్షం దోగ్ధ్రీణాం వేదపారగే ।
ఏకాహమర్చయేద్ భానుం తస్యపుణ్యం తతోఽధికమ్ ॥ *(భవిష్యపురాణమ్)*

2. యః సూర్యం పూజయేన్నిత్యం ప్రణమేద్ వాపి భక్తితః ।
తస్యయోగం చ మోక్షం చ బ్రధ్నస్తుష్టః ప్రయచ్ఛతి ॥ *(భవిష్యపురాణమ్)*

ఎంతో గొప్పనైనది. ఇది ఎంతగానో ఉపయోగకరమైనది. దీనివలన శారీరిక వ్యాయామము కూడా జరిగిపోవును. నమస్కరించుటలో కూడా సాష్టాంగ దండవత్ ప్రణామము చేయుటయే శ్రేష్ఠమైనదని అంగీకరింపబడినది. సూర్యభగవానుని ఒక నామమును చెప్పి చక్కగా దండవత్ ప్రణామమును చేసిన పిదప మరల లేచి నిలబడి రెండవ నామమును చక్కగా చెప్పి రెండవమారుగా దండవత్ ప్రణామమునే చేయవలెను. ఈవిధముగా పన్నెండు సాష్టాంగ దండ ప్రణామములు కాగలవు. తొందర పనికిరాదు. అత్యంత భక్తిభావముతో, ఎంతో శ్రద్ధగా ఆచరింపవలెను. సూర్యభగవానుని పూజించి, నమస్కరించుటవలన శారీరిక, మానసిక వ్యాధులన్నియును నమసిపోవును. సుఖశాంతులు లభింపగలవు.

ఇందుకొరకై మొట్టమొదటగా సూర్యమండలము నందు సౌందర్యరాశియగు సూర్యనారాయణుని ధ్యానింపవలెను. మన రెండు చేతులతో ఆ భగవానుని సుకోమలములైన చరణములను నెమ్మదిగా స్పర్శించినట్లుగా భావన చేయవలెను. లలాటమును కూడా ఆయన శ్రీచరణముల సుఖస్పర్శలోనే నిమగ్నమై యున్నట్లుగను, కన్నులు ఆయన సౌందర్య మాధుర్య రసామృత పానమునందే మునిగి మత్తెక్కియున్నట్లుగను భావన చేయవలెను. అస్తు.

సంకల్పము

ఆచమ్య । ప్రాణానాయమ్య ॥ .... ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ ॥ శ్రీసూర్యనారాయణ దేవతాముద్దిశ్య । శ్రీసూర్యనారాయణ దేవతా ప్రీత్యర్థం । ఆదిత్యస్య ద్వాదశ నమస్కారాఖ్యం కర్మ కరిష్యే ॥

(అని సంకల్పించిన తదుపరి దోసిట్లో లేదా ఒక రాగిపాత్రలో కుంకుమ, చందన, అక్షతలు, పుష్పాలను తీసికొని హృదయస్థలము వద్దకు చేర్చి పట్టుకొని దిగువ మంత్రమును పఠించి శ్రీసూర్యభగవానునకు చూపించి క్రింద రాగిపళ్లెములో అర్ఘ్యమును విడువవలయును.)

ఏహి సూర్య! సహస్రాంశో! తేజోరాశే! జగత్పతే!
అనుకంపయ మాం భక్త్యా గృహాణాఽర్ఘ్యం దివాకర!!

(అని చెప్పి అర్ఘ్యము నీయవలెను. అనంతరము సూర్యమండలమునందు స్థితుడైన శ్రీనారాయణ భగవానుని ధ్యానింపవలెను.)

ధ్యానమ్

శ్లో॥ ధ్యేయస్సదా సవితృమండల మధ్యవర్తీ
నారాయణః సరసిజాఽసనసన్నివిష్టః ।
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ
హారీ హిరణ్మయవపుర్ ధృత శంఖచక్రః ॥

శ్లో॥ నమస్సవిత్రే జగదేక చక్షుషే
జగత్ప్రసూతి స్థితినాశహేతవే ।
త్రయీమయాయ త్రిగుణాఽత్మధారిణే
విరించినారాయణ శంకరాఽత్మనే ॥

ఓం మిత్ర రవి సూర్య భానుఖగపూష హిరణ్యగర్భ
మరీచ్యాదిత్య సవిత్రర్క భాస్కరేభ్యో నమో నమః ॥[1]

(ఈవిధముగా ధ్యానించిన పిదప దిగువన పేర్కొనబడిన ద్వాదశ (12) నామములతో ఒక్కొక్క నామమునకు ఒకసారి చొప్పున శ్రీసూర్యభగవానునకు సాష్టాంగ దండప్రణామమును[2] చేయవలెను.)

---

1. ఆదిత్యస్య నమస్కారం యే కుర్వంతి దినే దినే ।
జన్మాంతర సహస్రేషు దారిద్ర్యం నోపజాయతే ॥
2. ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా ।
పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోఽష్టాంగ ఉచ్యతే ॥
(1. వక్షము 2. శిరము 3. దృష్టి 4. మనస్సు 5. వాక్కు 6. పాదములు 7. హస్తములు 8. కర్ణములు (చెవులు) అను ఈ ఎనిమిది అంగములచే నమస్కరించినచో సాష్టాంగనమస్కారము అనబడును.) విధానము : ముందుగా వక్షస్థలము, శిరస్సులతో నేలను తాకి దృష్టితో చూచి మనస్సుతో పరమాత్మకు వందనము చేసి, మాటతో 'నమః' అని చెప్పి రెండు పాదాగ్రములు ఒక్కొక్కటి చొప్పునను రెండు చేతులు రెండు చెవులకు సమానంగా తాకుతూ పృథివిని అంటి నేరుగా బోర్లగిల పడుకొని నమస్కరించుటయే సాష్టాంగ నమస్కారము అగును. అట్లే నేలమీద బోర్లగిల పడుకొన్నప్పుడు ఒక దండము అనగా కట్టె-కట్టెవలె పడియుండుటను దండవత్ అని అందురు. దీనినే - సాష్టాంగ దండవత్ ప్రణామము అని పేర్కొందురు.

1. ఓం మిత్రాయ నమః ।
2. ఓం రవయే నమః ।
3. ఓం సూర్యాయ నమః ।
4. ఓం భానవే నమః ।
5. ఓం ఖగాయ నమః ।
6. ఓం పూష్ణే నమః ।
7. ఓం హిరణ్యగర్భాయ నమః ।
8. ఓం మరీచయే నమః ।
9. ఓం ఆదిత్యాయ నమః
10. ఓం సవిత్రే నమః ।
11. ఓం అర్కాయ నమః ।
12. ఓం భాస్కరాయ నమః ।

(పైవిధంగా ద్వాదశ నమస్కారములను ముగించిన పిమ్మట భాస్కరుని రథసారధియగు అరుణుని ఉద్దేశించి తదుపరి గల మంత్రమును చెప్పి అర్ఘ్యమును విడిచి నమస్కరింపవలయును.)

వివతాతవయో దేవః కర్మసాక్షీ సురేశ్వరః ।
సప్తాశ్వః సప్తరజ్జుశ్చ అరుణో మే ప్రసీదతు ॥
ఓం కర్మసాక్షిణే అరుణాయ నమః ॥

ఇదమర్ఘ్యం సమర్పయామి ॥ (అని అర్ఘ్యమును వదలిపెట్టి నమస్కరింపవలెను.)

అనేన ద్వాదశ సూర్యనమస్కారాత్మక కర్మణా భగవాన్ శ్రీసవితృ సూర్యనారాయణ స్సుప్రీతాస్సుప్రసన్నావరదా భవతు ॥ (అని చేతితో జలమును విడువవలెను.)

తీర్థగ్రహణమ్

(ఆ తర్వాత మొదట సూర్యునకు అర్ఘ్యమును విడిచిన ఉదకమును చేతితో తాకి మస్తకమునకు, కన్నులకు అద్దుకొనవలెను. కొంత చరణామృతమును తీర్థముగా దిగువ మంత్రముతో స్వీకరింపవలెను.)

శ్లో॥ అకాలమృత్యుహరణం సర్వవ్యాధి వినాశనమ్ ।
సూర్యపాదోదకం తీర్థం జఠరే ధారయామ్యహమ్ ॥

ఇత్యుచ్చార్య, తీర్థం త్రివారం పిబేత్ - (అని పై మంత్రమును చెప్పి మూడుమార్లు తీర్థమును గ్రహింపవలెను.)

॥ సర్వం శ్రీ సవితృ సూర్యనారాయణ భగవాన్ చరణారవిందార్పణమస్తు ॥

॥ ఇతి శ్రీ సూర్యనమస్కార విధిః ॥



బ్రహ్మాయజ్ఞ ప్రకరణము

వేదమాదౌ సమారభ్య తథోపర్యుపరిక్రమాత్ ।
యదధీతేఽన్వహం శక్త్యా తత్ స్వాధ్యాయం ప్రచక్షతే ॥

"ప్రథమమున వేదమును ప్రారంభించి అనంతరము క్రమక్రమముగ ప్రతి నిత్యము శక్తికొలదిగ దానిని (వేదవేదాంగములను) పఠించుటను 'స్వాధ్యాయము' అని చెప్పబడును".

ఇట్టి స్వాధ్యాయమునకే 'బ్రహ్మాయజ్ఞము' అని పేరు. వేదవేదాంగములతో బాటుగా ఇతిహాస పురాణాది ఉపనిషత్తులను కూడా విధిగా పఠింపవలయును. వీటినన్నింటిని పూర్తిగా పఠించుట అందరికిని కష్టసాధ్యమే.

అందువలన పెద్దలు బ్రహ్మాయజ్ఞము అను పేరిట వేదవేదాంగములను (ధర్మ) శాస్త్ర ఉపనిషదాది గ్రంథములనుండి ఒక్కొక్క మంత్రమును, సూత్రమును, వాక్యమును లేదా శ్లోకమును ఒకచో చేర్చి కూర్చినారు. దీని నిత్యపఠనము వలన వేదాది సమస్త శాస్త్రములను పఠించిన ఫలము లభించును.

ఇందులో కేవలము మంత్రములు, వాక్యములు, శ్లోకములే కాకుండా, తత్సంబంధిత మూలగ్రంథముల పరిచయము కలుగుటకై వాటిపేర్లను కూడా సూచింపనైనది. తద్వారా పాఠకులకు ఇతోధికలాభము చేకూరగలదని మా అభిప్రాయము.

అయినప్పటికిని ఇందు పేర్కొనబడిన వాక్యములను మాత్రమే ఏడాది పొడుగున పఠించుటకు పరిమితము చేయకూడదు. ఇందు చేర్చబడిన వేదవేదాంగాదికముల మొదటి వాక్యముల తరువాయి భాగమును దినమునకు కొంత క్రమముగ అభ్యసించుటయే బ్రహ్మాయజ్ఞము అగును.

ఇంతేగాకను, వేరు వేరు క్రతువులకు సంబంధించిన మంత్రభాగమును పఠించినవారికి, ఆయా క్రతువులను చేయుటవలన ఎంతటి పుణ్యఫలము లభించగలదో, అట్టి ఫలము పూర్తిగా (పఠించినవారికి) లభింపగలదు. ఇంకను

ధనపూర్ణమగు మిక్కిలి విలువైన భూమిని మూడు పర్యాయములు దానము ఇచ్చిన పుణ్యఫలము తప్పక లభించి తీరును అని చెప్పబడినది-

యం యం క్రతుమధీయీత తస్య తస్యాప్నుయాత్ఫలమ్ ।
త్రిర్విత్త పూర్ణ పృథివీ దానస్య ఫలమశ్నుతే ॥

అంతేగాక, ప్రతినిత్యము ద్విజుడు బ్రహ్మయజ్ఞమును ఆచరించుటవలన ఋషి ఋణము నుండి ముక్తుడై చక్కని జ్ఞానమును పొందగలడు. తద్వారా పరమాత్మ ప్రాప్తికి అర్హుడుకాగలడు. అస్తు.

అథ ఋగ్వేదీయ-యజుర్వేదీయ బ్రహ్మయజ్ఞ విధిః[1]

ఆచమ్య - ఓం కేశవాయ స్వాహా------ఓం శ్రీకృష్ణాయ నమః ॥ ప్రాణానాయమ్య ॥ దేశకాలౌ సంకీర్త్య ॥ ఓం భూః । ఓం భువః ।----- శుభతిథౌ ॥ మమ ఉపాత్తదురితక్షయ ద్వారా, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం బ్రహ్మమేధాసిద్ధి ద్వారా చతుర్వేద పారాయణ ఫల సిద్ధ్యర్థం నిత్య స్వాధ్యాయ బ్రహ్మయజ్ఞేన యక్ష్యే ॥

విద్యుదసి విద్యమే పాప్మానమృతా త్సత్యముపైమి ।

[అని ఈ మంత్రమును పఠించుచు జలమును తీసికొని తమ అర చేతులను శుద్ధి చేసికొనవలెను.]

శ్రుత్యాచమనము

హస్తావవనిజ్య (చేతులు కడుగుకొని) త్రిరాచామేత్ (ముమ్మారు ఆచమించవలెను) ద్విః పరిమృజ్య (అంగుష్ఠమును నీటిలో ముంచి, పెదవులు రెంటిని వేర్వేరుగ తుడువవలెను)

1. బ్రహ్మయజ్ఞముగా చేయబడు స్వాధ్యాయము వేరు. వేరుగా లేనందున ఋగ్వేదీయ బ్రహ్మయజ్ఞము మరియు యజుర్వేదీయ బ్రహ్మయజ్ఞము అని వేరు, వేరుగా చేర్చబడలేదని గమనింపగలరని ప్రార్థన.

సకృదుపస్పృశ్య (రెండు పెదవులను ఒకేసారి తుడువవలెను.)

సవ్యం పాణిం పాదౌ ప్రోక్షతి (కుడిచేతితో ఎడమచేతిని మరియు పాదములను ప్రోక్షించవలెను)

శిరశ్చక్షుషీ నాసికే, శ్రోత్రే, హృదయ మాలభ్య (కరాగ్రముతో శిరమును, అంగుష్ఠ అనామికలతో నేత్రములను, అంగుష్ఠ తర్జనులతో ముక్కుపుటములను, అంగుష్ఠ అనామికలతో చెవులను, కరతలము (అరచేతి)తో హృదయమును స్పృశింపవలయును.)

ఆసన నియమము

దర్భాణాం మహదుపస్తీర్యోపస్థం కృత్వా ప్రాజాసీనః స్వాధ్యాయ

మధీయీ తాపాం వా ఏష ఓషధీనాగ్ం రసోయద్దర్భాస్సరసమేవ

బ్రహ్మకురుతే దక్షిణోత్తరా పాణీ పాదౌ కృత్వా, సపవిత్రౌ ॥

[దర్భాసనముపై కూర్చుండవలెను. తూర్పు ముఖము చేసి కూర్చుండి స్వాధ్యాయమును నెరపవలెను. ఎడమతొడపై కుడిపాదమును ఉంచవలెను. కుడిమోకాలిమీద ఎడమ అరచేతిని ఉంచి, దానిపైన కుడిచేతిని బోర్లించి పెట్టవలెను. దీనిని "బ్రహ్మాంజలి" అందురు. దేవపవిత్రను చేతికి ధరించియుండవలెను.]

ఓమితి ప్రతిపద్యతే ("ఓమ్" అని ఆరంభించి, దిగువమంత్రమును పఠింపవలయును.)

ఓమ్ ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వే

నిషేదుర్యస్తన్న వేద కిమృచా కరిష్యతి యఇత్త ద్విదు స్త ఇ మే సమాసతే ॥

గాయత్రీ మంత్ర పఠనమ్

1. ఓం భూః - తత్స వితుర్వరేణ్యమ్ । ఓం భువః - భర్గో దేవస్య ధీమహి ।

ఓం సువః - ధియో యో నః ప్రచోదయాత్ ॥

2. ఓం భూః - తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ।

ఓం భువః - ధియో యో నః ప్రచోదయాత్ ॥

3. ఓం సువః - తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్ ॥ ఓం పరో రజసి సావదోమ్ ॥

అథ వేద పఠనమ్[1]

॥ శ్రీ గురుభ్యోనమః ॥ హరిః ఓం ॥

ఋగ్వేదాధ్యయనమ్- (ఋగ్వేద సంహిత)

అగ్ని మీళే పురోహితం యజ్ఞస్య దేవ మృత్విజం । హోతారం రత్నధాతమమ్ ॥

అగ్నిః పూర్వే భిర్ఋషిభిరీడ్యో నూతనైరుత । సదేవాం ఏహ వక్షతి ॥

అగ్నినారయి మశ్నవత్పోష మేవ దివే దివే । యశసం వీరవత్తమమ్ ॥

ఋగ్వేద బ్రాహ్మణమ్-

ఓం అగ్నిర్వై దేవా నా మవమో విష్ణుః పరమః ॥

---

1. ఋగ్వేదీయులు ముందుగా ఋగ్వేదాధ్యయనముతో ప్రారంభించి ఋగ్వేదీయ, బ్రాహ్మణ ఆరణ్యకభాగములను కూడా వరుసగా పఠించిన పిదప మిగిలిన వేదశాస్త్రాదులను పఠింపవలెను. అటులే యజుర్వేదీయులు ముందుగా యజుర్వేదాధ్యయనముతో ప్రారంభించి తదుపరి ఋక్ సామ అథర్వ వేదములను, ఇతర శాస్త్రములను పఠింపవలెను.

ఋగ్వేద అరణ్యకమ్ -

అథ మహావ్రతం । ఏష పంథా ఏతత్కర్మ । అథాతస్సంహితాయా ఉపనిషత్। విదామఘవన్విదా । మహావ్రతస్య పంచవింశతి సామిధేన్యః ॥

యజుర్వేదాధ్యయనమ్ - (కృష్ణ యజుర్వేద సంహిత)

ఓం ఇషే త్వోర్జే త్వా వాయవస్థో పాయవస్థ దేవో వ స్సవితా ప్రార్పయతు శ్రేష్ఠ తమాయ కర్మణ ఆప్యాయధ్వ మఘ్నియా దేవ భాగ మూర్జస్వతీః పయస్వతీః ప్రజావతీ రన మీవా అయక్ష్మా మా వస్తేన ఈశత మాఘశగ్ం సో రుద్రస్య హేతిః పరివో వృణక్తు ధ్రువా అస్మిన్గోపతౌ స్యాత బహ్వీ ర్యజమానస్య పశూన్పాహి ॥

తైత్తిరీయ బ్రాహ్మణమ్ -

ఓం బ్రహ్మ సంధత్తం తన్మేజిన్వతమ్ । క్షత్రగ్ం సంధత్తం తన్మే జిన్వతమ్ । ఇషగ్ం సంధత్తం తామ్మే జిన్వతమ్ । ఊర్జగ్ం సంధత్తం తామ్మే జిన్వతమ్ । రయిగ్ం సంధత్తం తామ్మే జిన్వతమ్ । పుష్టిగ్ం సంధత్తం తామ్మే జిన్వతమ్ । ప్రజాగ్ం సంధత్తం తామ్మే జిన్వతమ్ । పశూన్సంధత్తం తాన్మే జిన్వతమ్ । స్తుతోఽసి జనధాః । దేవా స్త్వా శుక్రపాః ప్రణయన్తు । సువీరాః ప్రజాః ప్రజనయన్పరీహి ॥

తైత్తిరీయ అరణ్యకమ్

నమో బ్రహ్మణే ధారణ మ్మే అస్త్వ నిరాకరణం ధారయితా భూయాసం కర్ణయో శ్శ్రుతం మా చ్యోఢ్వం మమాముష్య ఓమ్ ॥

ఋతం తప స్సత్యం తపశ్శ్రుతం తపశ్శాంతం తపో దమ స్తపశ్శమ

స్తపోదానం తపోయజ్ఞం తపో భూర్భువ స్సువర్ బ్రహ్మై తదుపాస్యైతత్తపః ॥

యథా వృక్షస్య సంపుష్పితస్య దూరాద్గంధో వాత్యేవం పుణ్యస్య కర్మణో

దూరాద్గంధో వాతి యథాఽసిధారాం కర్తేఽవహితా మవక్రామే

యుద్యువే యువే హవా విహ్వాయిష్యామి కర్తం పతిష్యామీత్యేవ మమృతా

దాత్మానం జుగుప్సేత్ ॥

సహనా వవతు । సహనౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వినా

వధీత మస్తు మావిద్విషావహై ॥ ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥

అహం వృక్షస్య రేరివా । కీర్తిః పృష్ఠం గిరేరివ । ఊర్ధ్వ పవిత్రో వాజినీవ

స్వమృత మస్మి । ద్రవిణగ్ం సవర్చసమ్ । సుమేధా అమృతోక్షితః ।

ఇతి త్రిశంకోర్వేదాను వచనమ్ ॥

సామవేదాధ్యయనమ్ -

ఓం అగ్న ఆయాహి వీతయే గృణానో హవ్యదాతయే । నిహోతా

సత్సి బర్హిషి ॥

అథర్వ వేదాధ్యయనమ్-

ఓం శన్నో దేవీ రభిష్టయ ఆపో భవన్తు పీతయే । శంయో రభిస్రవంతు నః ॥

అథ వేదాంగ పఠనమ్

శిక్షా - అథ శిక్షాం ప్రవక్ష్యామి పాణినీయమతం యథా ।

శాస్త్రాఽనుపూర్వ్యం త ద్విద్యా ద్యథోక్తం లోకవేదయోః ॥

వ్యాకరణమ్ - వృద్ధిరాదైచ్ । అదేఙుణః । ఇకోగుణవృద్ధీ ॥
ఛందస్సు - మయరస తజభనలగ సమ్మితమ్ ॥
వైదిక నిఘంటు - ఓం । గ్లౌః । గ్మా । జ్మా । క్ష్మా । క్షా । క్షమా ॥
నిరుక్తమ్ - సమామ్నాయః సమామ్నాతః సవ్యాఖ్యాతవ్య ॥
జ్యౌతిషమ్ - పఞ్చ సంవత్సరమయం యుగాధ్యక్షం ప్రజాపతిమ్।
దినర్త్యయనమాసాఙ్గం ప్రణమ్య శిరసా శుచిః ॥
ఆశ్వలాయన శ్రౌత సూత్రమ్ - అథైతస్య సమామ్నాయస్య వితానే యోగాపత్తిం వక్ష్యామోగ్ని యాధేయ ప్రభృతీ న్యాహ వైతాని కాని ॥
ఆశ్వలాయన గృహ్య సూత్రమ్ - ఉక్తాని వైతానికాని గృహ్యాణి వక్ష్యామః ॥
ఆపస్తంబ శ్రౌత సూత్రమ్ - అథాతో దర్శపూర్ణమాసౌ వ్యాఖ్యాస్యామః ॥
ఆపస్తంబ గృహ్యసూత్రమ్ - అథాతో గృహ స్థాలీ పాకానాం కర్మ। అథ కర్మాణ్యా చారాద్యాని గృహ్యన్తే ।
ఆపస్తంబ ధర్మ సూత్రమ్ - అథాత స్సామయాచారికాన్ ధర్మాన్ వ్యాఖ్యాస్యామః ॥
పూర్వమీమాంసా -
భారద్వాజ కర్మ మీమాంసా - అథాతో ధర్మజిజ్ఞాసా । ధారకో ధర్మః ॥
జైమినీయ కర్మమీమాంసా - అథాతో ధర్మజిజ్ఞాసా । చోదనా లక్షణోఽర్థో ధర్మః ॥
ఉత్తర (బ్రహ్మ) మీమాంసా - అథాతో బ్రహ్మ జిజ్ఞాసా । జన్మాద్యస్య యతః । శాస్త్రయోనిత్వాత్ । తత్తు సమన్వయాత్ ॥
న్యాయదర్శనమ్ - ప్రమాణ ప్రమేయ సంశయ ప్రయోజన దృష్టాన్త సిద్ధాన్తా వయవ తర్క నిర్ణయ

వాద జల్ప వితండా హేత్వాభాసచ్ఛల జాతి నిగ్రహస్థానానాం తత్త్వజ్ఞానాన్నిఃశ్రేయ సాధిగమః ॥

వైశేషిక దర్శనమ్ - అథాతో ధర్మం వ్యాఖ్యాస్యామః। యతోఽభ్యుదయ నిఃశ్రేయస సిద్ధిః స ధర్మః ॥

యోగదర్శనమ్ - అథ యోగానుశాసనమ్ । యోగశ్చిత్త వృత్తి నిరోధః ॥

సాంఖ్య దర్శనమ్ - అథ త్రివిధదుఃఖాత్యన్త నివృత్తిరత్యన్త పురుషార్థః ॥

స్మృతిః - మనుమేకాగ్రమాసీనమభిగమ్య మహర్షయః। ప్రతిపూజ్య యథాన్యాయమిదం వచనమబ్రువన్ ॥

కలి సంతారణోపనిషత్ - హరే రామ హరే రామ రామ రామ హరే హరే । హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే ॥

రామాయణమ్ - తపఃస్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్ । నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్మని పుంగవమ్ ॥

మహాభారతమ్ - నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్ । దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్ ॥

భాగవత పురాణమ్ -

జన్మాద్యస్య యతోఽన్వయాదితరతశ్చార్థేష్వభిజ్ఞః స్వరాట్
తేనే బ్రహ్మ హృదాయ ఆదికవయే ముహ్యన్తి యత్సూరయః ।
తేజోవారిమృదాం యథా వినిమయో యత్ర త్రిసర్గోఽమృషా
ధామ్నా స్వేన సదా నిరస్తకుహకం సత్యం పరం ధీమహి ॥

తంత్రమ్ -

ఆచారమూలా జాతిః స్యాదాచారః శాస్త్రమూలకః ।
వేదవాక్యం శాస్త్రమూలం వేదః సాధకమూలకః ॥
సాధకశ్చ క్రియామూలః క్రియాపి ఫలమూలికా ।
ఫలమూలం సుఖం దేవి సుఖమానందమూలకమ్ ॥

పరిధానీయమంత్రమ్ -

[నమో బ్రహ్మణ ఇత్యేతాం త్రిరుక్త్వాప్రణవం జపేత్ - అనగా ఓం నమో బ్రహ్మణే అను ఈమంత్రమును ముమ్మారు పఠింపవలయును. చివరగా ఓం కారమును జపింపవలయును.]

ఓం నమో బ్రహ్మణే నమోఽస్త్వగ్నయే నమః పృథివ్యై నమ ఓషధీభ్యః ।
నమో వాచే నమో వాచస్పతయే నమో విష్ణవే బృహ తే కరోమి ॥
ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః ॥ ఏవంత్రిః ॥ ఓమ్, ఓమ్, ఓమ్ ॥
వృష్టిరసి వృశ్చమే పాప్మాన మృతా త్సత్య ముపాగామ్ ॥ ఇత్యపః స్పృష్ట్వా ॥

(అని పైమంత్రమును పఠించి జలముచే కరపృష్ఠములను శుద్ధి చేసికొనవలయును.)

॥ ఇతి ఋగ్వేదీయ - యజుర్వేదీయ బ్రహ్మయజ్ఞమ్ ॥

॥ బ్రహ్మయజ్ఞ ప్రకరణము సమాప్తము ॥



తర్పణ ప్రకరణము

తర్పణవిధి విశేషములు :

దేవ, ఋషి, పితృ దేవతల ఋణ విముక్తి నొంది, వారి అనుగ్రహమును పొందుటకై నిత్య తర్పణమును విధిగా ఆచరించవలయునని శాస్త్రవచనము. కుడిచేతి ఉంగరము (అనామిక) వ్రేలునకు పవిత్రను ధరించి తర్పణము చేయవలయును.

శ్లో॥ ఏకైక మంజలిం దేవాః ద్వౌ ద్వౌ తు సనకాదయః ।
అశ్నంతి పితరః స్త్రీంస్త్రీన్ స్త్రియశ్చైకైక మంజలిమ్ ॥

దేవతలకు ఒక్కొక్కరికి ఒక్కొక్కసారి మాత్రమే తర్పణము విడువవలెను. ఋషులకు రెండేసి తర్పణములు ఆచరించవలెను. పితృదేవతలకు మూడేసి తర్పణములను సమర్పింపవలెను. స్త్రీలకు ఒక్కొక్క తర్పణమును మాత్రమే విడువవలెను.

ఈ నియమము బ్రహ్మయజ్ఞమునకు సంబంధించిన తర్పణముల విషయమున మాత్రమే వర్తించును, తక్కిన శ్రాద్ధాది పితృతర్పణముల విషయమున అందటికిని మూడేసి పర్యాయములే తర్పణములను ఆచరింపవలెను.

శ్లో॥ ఏకైకస్య తిలైర్మిశ్రాం స్త్రీంస్త్రీన్ దద్యాత్‌జలాంజలీన్ ।
యావజ్జీవకృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి ॥

ఒక్కొక్క పితరునకు తిలమిశ్రితమగు జలమును మూడేసిమార్లు తర్పణమును విడుచుటవలన ఆ వ్యక్తియొక్క పుట్టుకనాటి నుండి మొదలుకొని తర్పణము విడుచునాటి వరకు చేసిన పాపము అంతయును తత్క్షణమే సమసిపోవును.

ఒకవేళ తర్పణమును ఆచరింపక పోయిన యెడల బ్రహ్మాదిదేవతలు మరియు పితృగణము కలిసి తర్పణము చేయని వ్యక్తియొక్క దేహమునందలి రక్తమును పానము చేయుదురు. అనగా తర్పణమును మానివేసిన పాపము వలన శరీరగతమైన రక్తము శోషణమై (ఎండిపోయి – ఇంకి) పోవును – 'అతర్పితాః శరీరాద్రుధిరం పిబంతి' అని హెచ్చరింపబడినది.

కావున గృహస్థుడైన వ్యక్తి ప్రతినిత్యము తర్పణమును తప్పనిసరిగా చేయవలయునని పై వచనములద్వారా చక్కగా స్పష్టమగుచున్నది.

శ్లో॥ నోదకేషు, న పాత్రేషు, న భూమ్యాం న చ మందిరే ।
భూమౌ దర్భాన్ పరిస్తీర్య, తర్పణం తు విధీయతే[1] ॥

జలములలో, నేలపై, పాత్రలలో(పళ్లెములలో), నేలపైన, ఇంటియందు తర్పణములను విడువరాదు. భూమిపై దర్భలను పఱచి, వాటిపై తర్పణమును చేయవలెను. అమృతస్పర్శగలవి కనుక దర్భలు సర్వదా పవిత్రములు.

శ్లో॥ కుశాగ్రైస్తర్పయేద్దేవాన్ మనుష్యాన్ కుశమధ్యతః ।
ద్విగుణీకృత్య మూలాగ్రైః పితౄన్ సంతర్పయేద్ద్విజః ॥

(ఆహ్నికసూత్రావళి-4 భాగం)

దర్భలయొక్క అగ్రభాగముద్వారా దేవతర్పణమును, మధ్యభాగము నుండి మనుష్యులకు అనగా ఋషి తర్పణమును, మూల-అగ్రములద్వారా పితృతర్పణమును చేయవలెను.

తిలతర్పణ నిషేధాంశములు :

సప్తమ్యాం భానువారే చ గృహే జన్మదినే తథా ।
భృత్యపుత్రకళత్రార్థీ న కుర్యాత్ తిలతర్పణమ్ ॥
నందాయాం భార్గవదినే కృత్తికాసు మఘాసు చ ।
భరణ్యాం భానువారే చ గజచ్ఛాయాహ్వయే తథా ।
తర్పణం నైవ కుర్వీత తిలమిశ్రం కదాచన ॥

(ఆచారమయూఖమ్)

సప్తమీ ఆదివారమునందు, ఇంటియందు, జన్మదినమునందు, సేవకుడు (భృత్యుడు), పుత్రుడు, భార్యను కోరుకొనువారలు తిలతర్పణము చేయకూడదు. నంద (ప్రతిపద, షష్ఠి, ఏకాదశీ) తిథియందు, శుక్రవారమున, కృత్తికా, మఘా,

1. హైమం రౌప్యమయం పాత్రం తామ్రం కాంస్యసముద్భవమ్ ।
పితౄణాం తర్పణే పాత్రం మృణ్మయం తు పరిత్యజేత్ ॥ (ఆహ్నికసూత్రావళి)

భరణీ నక్షత్రములయందు, ఆదివారమునాడు, గజచ్ఛాయా యోగమునందు తిలతర్పణము చేయకూడదు అని ఆచారమయూఖము నందు పేర్కొనబడినది.

ఉపరాగే పితృశ్రాద్ధే పాతేఽమాయాం చ సంక్రమే ।
నిషేధేఽపీహ సర్వత్ర తిలైస్తర్పణ మాచరేత్ ॥

(ఆహ్నిక సూత్రావళి - 4 భాగం)

గ్రహణమునందు, పితృశ్రాద్ధమునందు, వ్యతీపాతయోగమునందు, అమావాస్యయందు, సంక్రాంతి దినమునందు నిషేధింపబడినప్పటికినీ గృహమునందే తిలతర్పణము చేయవలెను. కాని, మిగిలిన దినములలో గృహమునందు తిలతర్పణము చేయుట కూడదు.

శ్లో ॥ జీవమానః పితాయస్య మాతా యదివిపద్యతే ।
మాతుః శ్రాద్ధం సుతః కుర్యాత్ నకుర్యాత్ తిలతర్పణమ్ ॥

(ధర్మ ప్రవృత్తి)

తండ్రి జీవించియుండి ఒకవేళ తల్లి మరణించినచో కుమారుడు శ్రాద్ధమును పెట్టవలెను. కాని, తిల తర్పణము చేయకూడదు. అనగా తర్పణము చేయు అధికారము తండ్రికే గాని, (తండ్రి జీవించియున్న) సుతునకు ఉండదనుమాట గమనార్హము.

దేవ తర్పణాది ఇతర కార్యక్రమముల యందు సర్వదా యజ్ఞోపవీతము వామ (ఎడమ) భుజముపై ఉండును. దీనికి 'ఉపవీతము లేక సవ్యము' అని పేరు. కంఠమాల వలె ధరించునట్టి యజ్ఞోపవీతమును 'నివీతము' అని అందురు - 'నివీతం కంఠలంబనమ్' ఋషి తర్పణము నందు యజ్ఞోపవీతమును నివీతి విధానముతో ఉంచవలెను - 'నివీతి హంతకారేణ మనుష్యాం స్తర్పయేదథ'. పితృకార్యమునందు యజ్ఞోపవీతము దక్షిణ (కుడి) భుజముపై నుండవలెను. దీనిని 'ప్రాచీనావీతి లేక అపసవ్యము' అని అందురు -

సవ్యబాహుం సముద్ధృత్య దక్షిణేన ధృతం ద్విజైః ।
ప్రాచీనావీతమిత్యుక్తం పిత్ర్యే కర్మణి ధారయేత్ ॥ *(ఔశన స్మృతి)*



అథ ఋగ్వేదీయ తర్పణ ప్రయోగ విధిః

స్మృత్వాచమనం కృత్వా । ప్రాణానాయమ్య ॥

(త్రిరాచామేత్ హృదయంగ మాభిరద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే), సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే), దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ శిరశ్చేంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్॥)

శ్రీమాన్ ----- గోత్రః ----- నామధేయోఽహం శ్రీమతః ----- గోత్రస్య ----- నామధేయస్య మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వరముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । బ్రహ్మ యజ్ఞాంగ దేవర్షి పితౄనుద్దిశ్య । దేవర్షి పితృ ప్రీత్యర్థం । దేవర్షి పితృ తర్పణం కరిష్యే ॥

ఆవాహన మంత్రము -

బ్రహ్మాదయః సురాః సర్వే ఋషయః సనకాదయః ।
ఆగచ్ఛంతు మహాభాగా బ్రహ్మాండోదరవర్తినః ॥

(అని దేవ, ఋషులను ఆహ్వానించి పిదప తర్పణమును ఆచరించవలెను.)

1. దేవ తర్పణము

దేవ, ఋషి తర్పణములందు 1. తూర్పుదిక్కు ముఖము చేయవలెను. 2. యజ్ఞోపవీతమును సవ్యముగా ఉంచవలెను. 3. కుడిమోకాలును భూమి యందుంచి, కూర్చొని తర్పణము విడువవలెను. (దక్షిణజాను భూలగ్నో దేవేభ్యః సేచయేజ్జలమ్ (వృద్ధపరాశరమ్). 4. అర్ఘ్య పాత్రయందు అక్షతలతో జలము విడువవలెను. (దేవాన్ బ్రహ్మఋషీంశ్చైవ తర్పయేదక్షతోదకైః (కూర్మపురాణం) 5. మూడు దర్భల అగ్రభాగములను తూర్పుదిశకు ఉంచవలెను. (కుశాగ్రేషు సురాస్తర్పయేత్ - (బ్రహ్మపురాణం) 6. దేవ తర్పణము ఒక పర్యాయమే విడువవలెను (ఏకైక మంజలిం దేవాన్ - (వ్యాసః) 7. దేవతీర్థము ద్వారా దేవతర్పణము చేయవలయును.[1] (దేవతీర్థేన కుర్యాత్)

1. దేవతీర్థమును గూర్చి పుటసంఖ్య 135లో చూడుము.

అథ దేవతర్పణం కుర్యాత్ -

(అగ్ని స్తృప్యతు)

(విష్ణు స్తృప్యతు)

1. ప్రజాపతి స్తృప్యతు ।
2. బ్రహ్మా తృప్యతు ।
3. వేదా స్తృప్యంతు ।
4. దేవా స్తృప్యంతు।
5. ఋషయ స్తృప్యంతు ।
6. సర్వాణిచ్ఛందాంసి తృప్యంతు ।
7. ఓంకార స్తృప్యతు ।
8. వషట్కార స్తృప్యతు ।
9. వ్యాహృతయ స్తృప్యంతు ।
10. సావిత్రీ తృప్యతు ।
11. యజ్ఞా స్తృప్యంతు ।
12. ద్యావా పృథివీ తృప్యేతాం ।
13. అంతరిక్షం తృప్యతు ।
14. అహోరాత్రాణి తృప్యంతు ।
15. సాంఖ్యా స్తృప్యంతు ।
16. సిద్ధా స్తృప్యంతు ।
17. సముద్రా స్తృప్యంతు ।
18. నద్య స్తృప్యంతు ।
19. గిరయ స్తృప్యంతు ।
20. క్షేత్రౌషధి వనస్పతి గంధర్వాప్సరస స్తృప్యంతు ।
21. నాగా స్తృప్యంతు ।
22. వయాంసి తృప్యంతు ।
23. గావ స్తృప్యంతు ।
24. సాధ్యా స్తృప్యంతు ।
25. విప్రా స్తృప్యంతు ।
26. యక్షా స్తృప్యంతు ।
27. రక్షాంసి తృప్యంతు ।
28. భూతాని తృప్యంతు ।
29. ఏవమంతాని తృప్యంతు ॥[1]

---

1. దేవతర్పణమునందు ఇతి ఏకోన త్రింశన్మంత్రైః ॥ (29) ఇరువది తొమ్మిది మంత్రములు అని; ఋషితర్పణము నందు - ఇతి ద్వాదశ మంత్రైః ॥ (12) పండ్రెండు మంత్రములు అని; దివ్య పితృతర్పణమునందు - ఇతి త్రయోవింశతి మంత్రై స్తర్పయిత్వా పితౄంస్తర్పయేత్ ॥ (23) ఇరువది మూడు మంత్రములతో తర్పణము చేయునది అని ఋగ్వేదీయ బ్రహ్మకర్మ సముచ్చయమునందు పేర్కొనబడియున్నది. అయితే బ్ర.శ్రీ. వేంపటి సుబ్రహ్మణ్య సోమయాజులుగారు సిద్ధపరచిన "ఋగ్వేద స్మార్త బ్రాహ్మణ నిత్యకర్మాష్టకము" 1973లో ముద్రింపబడిన గ్రంథమునందు కూడా ముందుగా బ్రహ్మకర్మ సముచ్చయము నందు ఉన్నట్టి పాఠమునే ముద్రించినారు. కానీ 7వ పుటలో విజ్ఞప్తి క్రింద దేవతా తర్పణమునందు (1) అగ్ని స్తృప్యతు (2) విష్ణు స్తృప్యతు అను రెండు మంత్రములను ముందుగా చేర్చుకొనగలరనియు, ఋషి తర్పణమునందు చివరగా 12వ మంత్రము పిదప (13) సనక స్తృప్యతు (14) సనందన (15) సనాతన (16) సనత్కుమార (17) సనత్సుజాత (18) కపిల (19) హోళు (20) పంచశిఖా స్తృప్యతు అని 8 మంత్రములను చేర్చుకొనగలరని సూచించినారు. దివ్య పితృతర్పణమునందు చేర్పులు, మార్పులు లేవు. దేవీభాగవతమునందు దేవతర్పణమును ప్రజాపతిశ్చ-నుండి ఏవమంతాని కీర్తయేత్ (అ.20 శ్లో.11నుండి 15)

2. ఋషి తర్పణము

ఋషి తర్పణము చేయునప్పుడు 1.తూర్పు లేదా ఉత్తర దిక్కునకు ముఖము ఉండవలెను. 2. యజ్ఞోపవీతమును నివీతి అనగా కంఠమాల వలె ధరించవలెను.

తతః కృత్వా నివీతం తు యజ్ఞసూత్రముదఙ్ముఖమ్ ।
ప్రాజాపత్యేన తీర్థేన మనుష్యాస్తర్పయేత్ పృథక్ ॥ (విష్ణు)

3. చక్కగా కూర్చొనవలెను. 4. ఏ మోకాలిని భూమిపై వంచి ఉంచరాదు- **మనుష్యతర్పణం కుర్వన్న కించిజ్జాను పాతయేత్** - (పులస్త్యః) 4. అర్ఘ్యపాత్ర యందు యవలు వదలవలెను. 5. మూడు దర్భలను ఉత్తరాగ్రములుగా ఉంచవలెను. 6. ప్రాజాపత్య (ఋషి) తీర్థము[1] ద్వారా అనగా దర్భలను కుడిచేతి కనిష్ఠిక యొక్క మూలభాగము నందుంచి, అచటి నుండియే తర్పణము చేయవలెను. 7. రెండేసి పర్యాయములు తర్పణమును విడువవలెను. (**ఋషితీర్థేన ద్విరావృత్యా తర్పయేత్**) ॥ **అథ ఋషితర్పణం కుర్యాత్** -

1. శతర్చిన తృప్యంతు॥ 2
2. మాధ్యమా తృప్యంతు॥ 2
3. గృత్సమద తృప్యతు॥ 2
4. విశ్వామిత్ర తృప్యతు॥ 2
5. వామదేవ తృప్యతు॥ 2
6. అత్రి తృప్యతు॥ 2
7. భరద్వాజ తృప్యతు॥ 2
8. వసిష్ఠ తృప్యతు॥ 2
9. ప్రగాథా తృప్యంతు॥ 2
10. పావమాన్య తృప్యంతు॥ 2
11. క్షుద్ర సూక్తా తృప్యంతు॥ 2
12. మహాసూక్తా తృప్యంతు॥ 2
13. [సనక తృప్యతు॥ 2
14. సనందన తృప్యతు॥ 2
15. సనాతన తృప్యతు॥ 2
16. సనత్కుమార తృప్యతు॥ 2
17. సనత్సుజాత తృప్యతు॥ 2
18. కపిల తృప్యతు॥ 2
19. హోళు తృప్యతు॥ 2
20. పంచశిఖా తృప్యంతు॥ 2]

వరకే చెప్పబడినది. ఋషితర్పణమునందు శతర్చిన మొదలుకొని పంచశీర్షకః వరకు (అ.20 శ్లో.16 నుండి 19 వరకు) చెప్పబడినది. అట్లే ఈ అదనముగా చేర్చబడిన మంత్రములు ఋగ్వేద నిత్యకర్మలకు సంబంధించిన ఇతర గ్రంథములలో కొన్నింటిలో చేర్చబడియున్నవి, కొన్నింటిలో చేర్చబడి లేవు అని మా పరిశీలనలో తేలినది. అందుచేత వాటిని కుండలీకరణములో చేర్చి చూపనైనది. కావున తమ తమ ఆచార సంప్రదాయములను అనుసరించి ఆచరింపగలరని మా విన్నపము.

1. ప్రాజాపత్య (ఋషి) తీర్థమును గూర్చి పుటసంఖ్య 135ను చూడుము.

3. దివ్య పితృ తర్పణము

దివ్య పితృతర్పణమునందు - 1. దక్షిణ దిక్కునకు ముఖము చేయవలెను. 2. యజ్ఞోపవీతము అపసవ్యము (ప్రాచీనావీతి)గా ధరించాలి. (అపసవ్యములేక ప్రాచీనావీతి అనగా - యజ్ఞోపవీతము నుండి కుడిచేతిని బయటకు తీసి, కంఠమునకు అట్లే ఉంచి ఎడమచేతికి ధరించవలెను.) 3. ఎడమమోకాలు వంచి భూమికి ఆనించి కూర్చోవాలి. 4. అర్ఘ్యపాత్రయందు నల్లని నువ్వులు విడువాలి. (నిత్యతర్పణమునకు నువ్వులు అక్కరలేదు.) **(పితౄన్ భక్త్యా తిలైః కృష్ణైః ।** (మాధవం) 5. పవిత్రమును ధరించాలి. (దర్భను మధ్యకు మడచి మూల-అగ్రభాగమును కుడిచేతి తర్జనీ-అంగుష్ఠముల మధ్యన ధరించవలెను. 6. పితృతీర్థము ద్వారా అనగా అంగుష్ఠ-తర్జనీల మధ్యభాగమునుండి నీరు వదలవలెను.[1] 7. మూడేసి మార్లు తర్పణము చేయవలెను. **(పితృతీర్థేన త్రిరావృత్త్యా)** 8. **జీవపితృకశ్చేదంగుష్ఠ పర్యంతమేవ ధారయితవ్యం** - తండ్రి జీవించియున్నవారలు యజ్ఞోపవీతమును పూర్తి అపసవ్యముగా కాకుండా ఎడమచేతి బొటనవ్రేలికి మాత్రమే యజ్ఞోపవీతమును తగిలించి తర్పణము చేయవలెను.

(దీనిని జీవ పితృకులు అనగా తండ్రి జీవించియున్నవారు కూడా చేయాలి)

అథ దివ్య పితృతర్పణ కుర్యాత్ -

1. సుమంతు జైమిని వైశంపాయన పైల సూత్రభాష్య భారత మహాభారత ధర్మాచార్యా స్తృప్యంతు ॥ 3
2. జానంతి బాహవి గార్గ్య గౌతమ శాకల్య బాభ్రవ్య మాండవ్య మాండూకేయా స్తృప్యంతు ॥ 3
3. గర్గీ వాచక్నవీ తృప్యేతాం ॥ 3
4. బడబా ప్రాతీ థేయీ తృప్యేతాం॥3
5. సులభా మైత్రేయీ తృప్యేతాం॥
6. కహోళం తర్పయామి ॥ 3
7. కౌషీతకం తర్పయామి ॥ 3
8. మహాకౌషీతకం తర్పయామి॥ 3
9. పైజ్యం తర్పయామి ॥ 3
10. మహాపైజ్యం తర్పయామి ॥ 3

1) పితృతీర్థము వివరణకై పుట సంఖ్య 135లో చూడుము.

11. సుయజ్ఞం తర్పయామి ॥ 3
12. సాంఖ్యాయనం తర్పయామి ॥
13. ఐతరేయం తర్పయామి ॥ 3
14. మహైతరేయం తర్పయామి ॥3
15. శాకలం తర్పయామి ॥ 3
16. బాష్కలం తర్పయామి ॥ 3
17. సుజాతవక్త్రం తర్పయామి ॥
18. ఔదవాహిం తర్పయామి ॥ 3
19. మహౌదవాహిం తర్పయామి ॥
20. సౌజామిం తర్పయామి ॥ 3
21. శౌనకం తర్పయామి ॥ 3
22. ఆశ్వలాయనం తర్పయామి ॥
23. యేచాన్యే ఆచార్యాస్తే సర్వే తృప్యంతు ॥

ఈశ్వరార్పణమ్-

(ఉపవీతి) అనేన బ్రహ్మయజ్ఞేన దేవ ఋషి దివ్యపితృ తర్పణేన చ భగవాన్ సర్వాత్మకః సర్వం శ్రీపరమేశ్వరార్పణమస్తు ॥ (అని నీరు విడువవలెను.)

॥ ఇతి ఋగ్వేదీయ బ్రహ్మయజ్ఞాంగ తర్పణవిధి స్సంపూర్ణమ్ ॥



అథ యజుర్వేదీయ తర్పణ ప్రయోగ విధిః

స్మృత్యాచమనం కృత్వా । ప్రాణానాయమ్య ॥

(త్రిరాచామేత్ హృదయంగ మాభిరద్భిః, త్రిరోష్ఠౌ పరిమృజేత్ (ద్విరిత్యేకే), సకృదుపస్పృశేత్ (ద్విరిత్యేకే), దక్షిణేన పాణినా సవ్యం ప్రోక్ష్య, పాదౌ శిరశ్చేంద్రియాణ్యుపస్పృశేత్, చక్షుషీ నాసికే శ్రోత్రే చ, అథాప ఉపస్పృశేత్॥)

శ్రీమాన్ ----- గోత్రః ----- నామధేయోఽహం శ్రీమతః ----- గోత్రస్య ----- నామధేయస్య మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వరముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । బ్రహ్మ యజ్ఞాంగ దేవర్షి పితౄనుద్దిశ్య । దేవర్షి పితృ ప్రీత్యర్థం । దేవర్షి పితృ తర్పణం కరిష్యే ॥

ఆవాహన మంత్రము -

బ్రహ్మాదయః సురాః సర్వే ఋషయః సనకాదయః ।
ఆగచ్ఛంతు మహాభాగా బ్రహ్మాండోదరవర్తినః ॥

(అని దేవ, ఋషులను ఆహ్వానించి పిదప తర్పణమును ఆచరించవలెను.)

1. దేవ తర్పణము

దేవ, ఋషి తర్పణములందు 1. తూర్పుదిక్కు ముఖము చేయవలెను. 2. యజ్ఞోపవీతమును సవ్యముగా ఉంచవలెను. 3. కుడిమోకాలును భూమి యందుంచి, కూర్చొని తర్పణము విడువవలెను. (దక్షిణజాను భూలగ్నో దేవేభ్యః పేచయేజ్జలమ్ (వృద్ధపరాశరమ్). 4. అర్ఘ్య పాత్రయందు అక్షతలతో జలము విడువవలెను. (దేవాన్ బ్రహ్మఋషీంశ్చైవ తర్పయేదక్షతోదకైః (కూర్మపురాణం) 5. మూడు దర్భల అగ్రభాగములను తూర్పుదిశకు ఉంచవలెను. (కుశాగ్రేషు సురాస్తర్పయేత్ - (బ్రహ్మపురాణం) 6. దేవ తర్పణము ఒక పర్యాయమే విడువవలెను (ఏకైక మంజలిం దేవాన్ - (వ్యాసః) 7. దేవతీర్థము ద్వారా దేవతర్పణము చేయవలయును. (దేవతీర్థేన కుర్యాత్) (పుట-135)

అథ దేవతర్పణం కుర్యాత్ -

1. బ్రహ్మాదయో యే దేవాః తాన్ దేవాగ్ స్తర్పయామి ॥
2. సర్వాన్ దేవాగ్ స్తర్పయామి ॥
3. సర్వాన్ దేవగణాగ్ స్తర్పయామి ॥
4. సర్వాః దేవపత్నీ స్తర్పయామి ॥
5. సర్వాన్ దేవపుత్రాగ్ స్తర్పయామి ॥
6. సర్వాన్ దేవ పౌత్రాగ్ స్తర్పయామి ॥
7. భూర్దేవాగ్ స్తర్పయామి ॥
8. భువర్దేవాగ్ స్తర్పయామి ॥
9. సువర్దేవాగ్ స్తర్పయామి ॥
10. భూర్భువస్సువర్దేవాగ్ స్తర్పయామి ॥

2. ఋషి తర్పణము

ఋషి తర్పణము చేయునప్పుడు 1. ఉత్తర దిక్కునకు ముఖము ఉండవలెను. 2. యజ్ఞోపవీతమును నివీతి అనగా కంఠమాల వలె ధరించవలెను.

తతః కృత్వా నివీతం తు యజ్ఞసూత్రముదఙ్ముఖమ్ ।
ప్రాజాపత్యేన తీర్థేన మనుష్యాస్తర్పయేత్ పృథక్ ॥ (విష్ణు)

3. చక్కగా కూర్చొనవలెను. 4. ఏ మోకాలిని భూమిపై వంచి ఉంచరాదు- **మనుష్యతర్పణం కుర్వన్న కించిజ్జాను పాతయేత్** - (పులస్త్యః) 4. అర్ఘ్యపాత్ర యందు యవలు వదలవలెను. 5. మూడు దర్భలను ఉత్తరాగ్రములుగా ఉంచవలెను. 6. ప్రాజాపత్య (ఋషి) తీర్థము[1] ద్వారా అనగా దర్భలను కుడిచేతి కనిష్ఠిక యొక్క మూలభాగము నందుంచి, అచటి నుండియే తర్పణము చేయవలెను. 7. రెండేసి పర్యాయములు తర్పణమును విడువవలెను. **(ఋషితీర్థేన ద్విరావృత్త్యా తర్పయేత్)**

అథ ఋషితర్పణం కుర్యాత్ -

1. కృష్ణద్వైపాయనాదయో యే ఋషయః తాన్ ఋషీగ్ స్తర్పయామి । 2
2. సర్వాన్ ఋషీగ్ స్తర్పయామి ॥ 2
3. సర్వాన్ ఋషిగణాగ్ స్తర్పయామి ॥ 2
4. సర్వాః ఋషిపత్నీ స్తర్పయామి ॥ 2
5. సర్వాన్ ఋషిపుత్రాగ్ స్తర్పయామి ॥ 2
6. సర్వాన్ ఋషిపౌత్రాగ్ స్తర్పయామి ॥ 2
7. భూర్‌ఋషీగ్ స్తర్పయామి ॥ 2
8. భువర్‌ఋషీగ్ స్తర్పయామి ॥ 2
9. సువర్‌ఋషీగ్ స్తర్పయామి ॥ 2
10. భూర్భువస్సువర్‌ఋషీగ్ స్తర్పయామి ॥ 2

---

1. పుటసంఖ్య 135ను చూడుము.

కాండర్షయః - శాఖా కాండర్షయః

1. ప్రజాపతిం కాండర్షిం తర్పయామి ॥ 2
2. సోమం కాండర్షిం తర్పయామి ॥ 2
3. అగ్నిం కాండర్షిం తర్పయామి ॥ 2
4. విశ్వాన్ దేవాన్ కాండర్షీగ్ స్తర్పయామి ॥ 2

ఉపనిషత్ కాండర్షయః

5. సాగ్ంహితీ ర్దేవతా ఉపనిషద స్తర్పయామి ॥ 2
6. యాజ్ఞికీ ర్దేవతా ఉపనిషద స్తర్పయామి ॥ 2
7. వారుణీ ర్దేవతా ఉపనిషద స్తర్పయామి ॥ 2

కాఠక కాండర్షయః

8. హవ్యవాహం కాండర్షిం తర్పయామి ॥ 2
9. విశ్వాన్ దేవాన్ కాండర్షీగ్ స్తర్పయామి ॥ 2
10. బ్రహ్మాణగ్గ్ స్వయంభువం తర్పయామి ॥ 2
11. అరుణాన్ కాండర్షీగ్ం తర్పయామి ॥ 2

ఏకాగ్ని కాండర్షయః

12. విశ్వాన్ దేవాన్ కాండర్షీన్ స్తర్పయామి॥ 2
13. పదపప్రతిం తర్పయామి ॥ 2

3. దివ్య పితృ తర్పణము

దివ్య పితృతర్పణమునందు - 1. దక్షిణ దిక్కునకు ముఖము చేయవలెను. 2. యజ్ఞోపవీతము అపసవ్యము (ప్రాచీనావీతి)గా ధరించాలి. (అపసవ్యములేక ప్రాచీనావీతి అనగా - యజ్ఞోపవీతము నుండి కుడిచేతిని బయటకు తీసి, కంఠమునకు అట్లే ఉంచి ఎడమచేతికి ధరించవలెను.) 3. ఎడమమోకాలు వంచి భూమికి ఆనించి కూర్చోవాలి. 4. అర్ఘ్యపాత్రయందు నల్లని నువ్వులు విడువాలి. (నిత్యతర్పణమునకు నువ్వులు అక్కరలేదు.) (**పితౄన్ భక్త్యా తిలైః కృష్ణైః** । (మాధవం) 5. పవిత్రమును ధరించాలి. (దర్భను మధ్యకు

మడచి మూల-అగ్రభాగమును కుడిచేతి తర్జనీ-అంగుష్ఠముల మధ్యన ధరించవలెను. 6. పితృతీర్థము ద్వారా అనగా అంగుష్ఠ-తర్జనీల మధ్యభాగమునుండి నీరు వదలవలెను. (పుట 134 చూడుము.) 7. మూడేసి మార్లు తర్పణము చేయవలెను. **(పితృతీర్థేన త్రిరావృత్త్యా) 8. జీవపితృకశ్చేదంగుష్ఠ పర్యంతమేవ ధారయితవ్యం** - తండ్రి జీవించియున్నవారలు యజ్ఞోపవీతమును పూర్తి అపసవ్యముగా కాకుండా ఎడమచేతి బొటనవ్రేలికి మాత్రమే యజ్ఞోపవీతమును తగిలించి తర్పణము చేయవలెను.

(దీనిని జీవ పితృకులు అనగా తండ్రి జీవించియున్నవారు కూడా చేయాలి)

అథ దివ్యపితృతర్పణం కుర్యాత్ -

1. సోమః పితృమాన్ యమోఽంగిరస్వాన్ అగ్నిష్వాత్తాగ్నిః కవ్యవాహనాదయో యే పితరః తాన్ పితౄగ్ స్తర్పయామి ॥3
2. సర్వాన్ పితౄగ్ స్తర్పయామి ॥ 3
3. సర్వాన్ పితృగణాగ్ స్తర్పయామి ॥ 3
4. సర్వాః పితృపత్నీ స్తర్పయామి ॥ 1
5. సర్వాన్ పితృపుత్రాగ్ స్తర్పయామి ॥ 3
6. సర్వాన్ పితృపౌత్రాగ్ స్తర్పయామి ॥ 3
7. భూః పితౄగ్ స్తర్పయామి ॥ 3
8. భువః పితౄగ్ స్తర్పయామి ॥ 3
9. సువః పితౄగ్ స్తర్పయామి ॥ 3
10. భూర్భువస్సువః పితౄగ్ స్తర్పయామి ॥ 3

ఈశ్వరార్పణమ్-

(ఉపవీతి) అనేన బ్రహ్మయజ్ఞేన దేవ ఋషి దివ్యపితృ తర్పణేన చ భగవాన్ సర్వాత్మకః సర్వం శ్రీపరమేశ్వరార్పణమస్తు ॥ (అని నీరు విడువవలెను.)

॥ ఇతి యజుర్వేదీయ బ్రహ్మయజ్ఞాంగ తర్పణవిధి స్సమాప్తః ॥



పితృతర్పణ విధి

[తండ్రి మృతుడైన వారలు మాత్రమే పితృతర్పణము చేయవలయును. ఇతరులు చేయకూడదు.[1]]

1 2 3

శ్లో॥ ఆదౌ పితా తథా మాతా సాపత్నీ మాతర[2] స్తథా ।

4 5

మాతామహాస్సపత్నీకాః ఆత్మపత్న్య స్త్వనంతరమ్ ॥ 1 ॥

6 7 8 9

సుత భ్రాతృ పితృవ్యాశ్చ మాతులా స్సహ భార్యకాః ।

10 11 12 13

దుహితా భగినీ చైవ దౌహిత్రో భాగినేయకః ॥ 2 ॥

14 15 16 17 18

పితృష్వసా మాతృష్వసా జామాతా భావుక స్స్నుషా ।

19 20 21 22 23

శ్వశురః స్స్యాలక శ్చైవ స్వామినో గురు రిక్థినః[3] ॥ 3 ॥

అనగా మొదట 1. పితృవర్గము - తండ్రి, తాత, ముత్తాత 2. మాతృ వర్గము - తల్లి, తండ్రి తల్లి (నాయనమ్మ), తాత తల్లి (తాతమ్మ) 3. సవతి

---

1. శ్లో॥ జీవమానః పితాయస్య మాతా యదివిపద్యతే ।
మాతుః శ్రాద్ధం సుతః కుర్యాత్ నకుర్యాత్ తిలతర్పణమ్ ॥ (ధర్మప్రవృత్తి)
తండ్రి జీవించియుండి ఒకవేళ తల్లి మరణించినచో, కుమారుడు శ్రాద్ధమును పెట్టవలెను. కాని, తిల తర్పణము చేయకూడదు. అనగా తర్పణము చేయు అధికారము తండ్రికేగాని, (తండ్రి జీవించియున్న) సుతునకు ఉండదనుమాట గమనార్హము.

2. జననీ-పాఠాంతరము

3. అర్థినః-పాఠాంతరము. (రిక్థినః, అర్థినః అనగా - కర్తను- కోరినవారు, ఆప్తులు, జ్ఞాతులు అని అర్థము.)

తల్లి 4. మాతామహాది త్రయము (తల్లియొక్క తండ్రి, తాత, ముత్తాత) మాతామహ్యాది త్రయము (తల్లియొక్క తల్లి అనగా అమ్మమ్మ, తల్లియొక్క నాయనమ్మ, తాతమ్మ) 5. ఆత్మపత్ని (తన భార్య) 6. కుమారుడు 7. సోదరుడు 8. పెదతండ్రి, పినతండ్రులు (వారి భార్యలు) 9. మేనమామ (అతని భార్య) 10. కూతురు 11. తోబుట్టువు (అక్క లేక చెల్లెలు) 12. మనుమడు (కూతురు కొడుకు) 13. మేనల్లుడు 14. మేనత్త 15. పినతల్లి, పెదతల్లులు 16. అల్లుడు 17. తోబుట్టు భర్త - బావ (అక్క లేక చెల్లెలు భర్త) 18. కోడలు 19. మామ (భార్య తండ్రి మరియు తల్లి - అనగా అత్త) 20. భార్య తోబుట్టువు - బావమరుదులు 21. స్వామి-ఆచార్యుడు (మోక్షగురువు) 22. గురువు-పితరం (బ్రహ్మోపదేశ గురువు అనగా - తండ్రి) 23. (కర్తను) కోరినవారు, ఆప్తులు, జ్ఞాతులు వీరందరికిని తర్పణము విడువవలయును.

పితృతర్పణవిధి - 1. పితృ తర్పణము చేయునప్పుడు దక్షిణ దిశవైపు ముఖము చేసి కూర్చుండవలెను. 2. యజ్ఞోపవీతమును అపసవ్యము (ప్రాచీనావీతి) గా ధరించవలెను. అనగా యజ్ఞోపవీతము నుండి కుడిచేతిని బయటకు తీసి కంఠమునకు మాలగా నుంచి ఎడమచేతికి ధరించవలెను. దీనినే ప్రాచీనావీతి లేదా అపసవ్యము అని అందురు. 3. ఎడమ కాలు మడచి మోకాలును నేలపై ఆనించి కూర్చొనవలెను. 4. నల్లని నువ్వులతో పితృతర్పణము చేయాలి.[1] 5. మూడు దర్భలతో చేసిన రెండు పవిత్రములు ధరించాలి. కనీసం ఒకటియైనను ధరించవలెను. (పవిత్రము సిద్ధము చేయలేనిచో మూడు దర్భలను మధ్యకు మడిచి మూల-అగ్రభాగమును కుడిచేతి తర్జనీ - అంగుష్ఠముల మధ్యన అనగా బొటన వ్రేలి-చూపుడువ్రేలి సందులో నుంచి నొక్కిపట్టి ఉంచాలి. 6. పితృతీర్థము[2] ద్వారా అనగా అంగుష్ఠ-తర్జనీల మధ్యభాగమునుండి జలమును విడువవలెను. 7. ఒక్కొక్కరికి మూడేసి మార్లు తర్పణము విడువవలెను.

1. నిత్యతర్పణమునందు తిలలు (నువ్వులు) అవసరము లేదు.
2. పితృతీర్థము గూర్చి పుట సంఖ్య 135లో చూడుము.

ఆచమ్య । ప్రాణానాయమ్య । ----- శుభతిథౌ (ప్రాచీనావీతి) శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం । అస్మత్ పితౄనుద్దిశ్య । అస్మత్ పితౄణాం పుణ్యలోకావాప్త్యర్థం అస్మత్ పితృతర్పణం కరిష్యే ॥

[చేతులు జోడించి దిగువ మంత్రమును చదువుచు ముందుగా పితృదేవతలను ఆహ్వానించవలెను.]

ఓం ఉశంతస్త్వా హవామహఉశంత స్సమిధీమహి । ఉశన్నుశ త ఆ వహ పితౄన్ హవిషే అత్తవే ॥

(కృష్ణయజుర్వేదం - 2వ కాండ, 26వ ప్ర., 12వ అను.)

[గమనిక: పై వేదమంత్రమును శుద్ధముగా పఠింపలేని వారలు దిగువ పేర్కొనబడిన వాక్యమును పఠించి పితృదేవతలను ఆహ్వానింపవలెను.]

ఓం ఆగచ్ఛంతు మే పితర ఇమం గృహ్ణంతు జలాంజలిమ్ ॥

పిత్రాది తర్పణమ్

[ప్రతిసారి ముందుగా 'అస్మత్' శబ్దమును చేర్చి, "అస్మత్పితరం - అస్మత్ పితామహం" అని ఇట్లు చెప్పుకొనవలయును.]

1. పితరం[1] ---- గోత్రం ------ శర్మాణం వసురూపం[2] స్వధా నమ స్తర్పయామి (ఏవంత్రిః) ॥ 3 ॥
2. పితామహం ---- గోత్రం ---- శర్మాణం రుద్రరూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

---

1. తైత్తిరీయు (యజుర్వేదీయు)లు ముందుగా గోత్రం చేర్చి తర్వాత పేరు (గోత్రం-శర్మాణం) అని చెప్పాలి. ఇక ఋగ్వేదీయులు ముందుగా పేరు తర్వాత గోత్రమును చేర్చి అనగా - (శర్మాణం ---- గోత్రం -) అని మార్చుకొని చెప్పుకొనవలెను.
2. వసురుద్రాదిత్య రూపములు నిత్య తర్పణమునందు చెప్పుట అవసరము లేదు అని కొందరు, విశేష విధులలో మాత్రమే చెప్పవలయునని మరికొందరి మతము. కావున తమ సంప్రదాయమును అనుసరించుట ఉత్తమము.

3. ప్రపితామహం --- గోత్రం ---- శర్మాణం ఆదిత్యరూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
4. మాతరం ----- గోత్రాం ----- దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
5. పితామహీం ---- గోత్రాం --- దాం రుద్రరూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
6. ప్రపితామహీం ---- గోత్రాం ----- దాం ఆదిత్యరూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
7. సాపత్నీమాతరం ---- గోత్రాం ---- దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
8. మాతామహం ----- గోత్రం ---- శర్మాణం వసురూపం స్వధా నమస్తమర్పయామి । ॥ 3 ॥
9. మాతుః పితామహం ---- గోత్రం ---- శర్మాణం రుద్రరూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
10. మాతుః ప్రపితామహం ---- గోత్రం ---- శర్మాణం ఆదిత్యరూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
11. మాతామహీం ---- గోత్రాం ----- దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
12. మాతుః పితామహీం ----- గోత్రాం ------ దాం రుద్రరూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥
13. మాతుః ప్రపితామహీం --- గోత్రాం ----- దాం ఆదిత్యరూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

ఆత్మపత్న్యాది (కారుణ్య) తర్పణమ్

1. ఆత్మపత్నీం ----- గోత్రాం ------దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

2. సుతం ---- గోత్రం ----- శర్మాణం వసురూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

3. భ్రాతరం ------ గోత్రం ------ శర్మాణం వసురూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

4. (జ్యేష్ఠ/కనిష్ఠ) పితృవ్యం ----- గోత్రం ----- శర్మాణం వసురూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

5. మాతులం ----గోత్రం ----- శర్మాణం వసురూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

6. దుహితరం ----- గోత్రాం ----- దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

7. భగినీం --- గోత్రాం --- దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి। ॥ 3 ॥

8. దౌహిత్రం --- గోత్రం ----- శర్మాణం వసురూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

9. భాగినేయకం --- గోత్రం ---- శర్మాణం వసురూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

10. పితృష్వసారం (పితృభగినీం) --- గోత్రాం ---- దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

11. మాతృష్వసారం (మాతృభగినీం) ---- గోత్రాం ---- దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

12. జామాతరం ---- గోత్రం ---- శర్మాణం వసురూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

13. భావుకం --- గోత్రం ----- శర్మాణం వసురూపం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

14. స్నుషాం --- గోత్రాం ----- దాం వసురూపాం స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

15. శ్వశురం ---- గోత్రం ----- శర్మాణం వసురూపం స్వధా నమ
స్తర్పయామి । ॥ 3 ॥

15అ. శ్వశ్రూం----గోత్రాం-----దాం------ వసురూపాం స్వధా
నమస్తర్పయామి । ॥ 3 ॥

16. స్యాలకం ---- గోత్రం ---- శర్మాణం వసురూపం స్వధా నమ
స్తర్పయామి । ॥ 3 ॥

17. స్వామినం (ఆచార్యం)----- గోత్రం ----- శర్మాణం వసురూపం
స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

18. గురుం(పితరం) ----- గోత్రం ----- శర్మాణం వసురూపం
స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

19. రిక్థినం (అర్థినం) ----- గోత్రం ---- శర్మాణం వసురూపం
స్వధా నమ స్తర్పయామి । ॥ 3 ॥

అనంతరము సవ్యము జేసికొని పూర్వాభిముఖముగా కూర్చొనవలెను. దర్భలను చక్కగా చేసి వాని అగ్రభాగములను తూర్పునకు ఉంచవలెను. తదుపరి దిగువ శ్లోకములను పఠించుచు దేవతీర్థము[1] ద్వారా జలము విడువవలెను-

దేవా సురాస్తథా యక్షా నాగా గంధర్వ రాక్షసాః ।
పిశాచా గుహ్యకాః సిద్ధాః కూష్మాండాస్తరవః ఖగాః ॥
జలే చరా భూ నిలయా వాయ్వాధారాశ్చ జంతవః ।
తృప్తిమేతే ప్రయాన్త్వాశు మద్దత్తేనాంబునాఽఖిలాః ॥

(అని ఉదకము విడువలెను.)

1. దేవ, పితృతీర్థములను గూర్చి పుట సంఖ్య 135లో చూడుము.

తదుపరి మరల అపసవ్యమొనర్చుకొని దక్షిణాభిముఖముగా కూర్చొనవలెను. దర్భలను మధ్యకు మడచి మూల అగ్రభాగమును దక్షిణమువైపు ఉంచవలెను. తర్వాత దిగువ శ్లోకములను పఠించుచు పితృతీర్థము ద్వారా జలమును విడువవలెను-

నరకేషు సమస్తేషు యాతనాసు చ యే స్థితాః ।
తేషామాప్యాయనాయైతద్దీయతే సలిలం మయా ॥
యేఽబాంధవా బాంధవాశ్చ యేఽన్య జన్మని బాంధవాః ।
తే తృప్తి మఖిలా యాంతు యశ్చాస్మత్తోఽభివాంఛతి ॥
యే మే కులే లుప్తపిండాః పుత్రదార వివర్జితాః ।
తేషాం హి దత్తమక్షయ్యమ్ ఇదమస్తు తిలోదకమ్ ॥
ఆబ్రహ్మస్తంబ పర్యంతం దేవర్షి పితృమానవాః ।
తృప్యంతు పితరః సర్వే మాతృమాతామహాదయః ॥
అతీత కుల కోటీనాం సప్తద్వీప నివాసినామ్ ।
ఆబ్రహ్మభువనాల్లోకాదిదమస్తు తిలోదకమ్ ॥

(అని మూడు మార్లు జలమును విడువవలెను)

వస్త్ర నిష్పీడనము

ఈ విధముగా పితృతర్పణము ముగించిన పిమ్మట పైఉత్తరీయము(కండువ)ను నాలుగు మడతలు చేసి దానిపై తిలలు, జలమును వదిలి, లేక ఉపవీతము (బ్రహ్మముళ్ళను)ను నీటిలో ముంచి ఈక్రింది మంత్రమును చదివి ఎడమ ప్రక్కన భూమిపై పిండవలెను-

యే కే చాఽస్మత్కులే జాతా అపుత్రా గోత్రిణో మృతాః ।
తే గృహ్ణంతు మయా దత్తం వస్త్రనిష్పీడనోదకమ్ ॥

సూర్యునకు అర్ఘ్యదానము

అనంతరము పాత్రలను మట్టితో మరియు జలముతో శుభ్రపరచాలి. పవిత్రముల ముళ్ళు విడదీసి, మిగిలిన దర్భలను కలిపి వట్టి నేలపై విసర్జించాలి. యజ్ఞోపవీతమును సవ్యముగా ధరించి, ఆచమనము, ప్రాణాయామము చేయవలెను. పూలు, అక్షతలు, చందనముతో నీరు తీసికొని దిగువ మంత్రముతో కర్మసాక్షియగు సూర్యభగవానునకు అర్ఘ్యము ఈయవలెను.

నమో వివస్వతే బ్రహ్మన్! భాస్వతే విష్ణుతేజసే ।
జగత్పవిత్రే శుచయే పవిత్రే కర్మదాయినే ॥

(ఇద మర్ఘ్యం సమర్పయామి)

సూర్యార్ఘ్యమును వదలి ఆత్మ ప్రదక్షిణము చేయాలి. ఒక్కొక్క దిక్కునకు గల - అన్ని దిక్కుల మరియు విదిక్కుల యందుగల అధిష్ఠాన దేవతలకు వందనము చేయవలయును-[1]

1. ఓం ప్రాచ్యై నమః - ఓం ఇంద్రాయ నమః ।
2. ఓం ఆగ్నేయ్యై నమః - ఓం ఆగ్నేయే నమః ।
3. ఓం దక్షిణాయై నమః - ఓం యమాయ నమః ।
4. ఓం నిర్ఋత్యై నమః - ఓం నిర్ఋతయే నమః ।
5. ఓం ప్రతీచ్యై నమః - ఓం వరుణాయ నమః ।
6. ఓం వాయవ్యై నమః - ఓం వాయవే నమః ।
7. ఓం ఉదీచ్యై నమః - ఓం కుబేరాయ నమః ।
8. ఓం ఈశాన్యై నమః - ఓం ఈశానాయ నమః ।
9. ఓం ఊర్ధ్వాయై నమః - ఓం బ్రహ్మణే నమః ।
10. ఓం అధరాయై నమః - ఓం అనంతాయ నమః ॥

1. పారస్కర-గృహ్య సూత్రములు - తర్పణసూత్రఖండికా హరిహర భాష్యము ననుసరించి పేర్కొనబడినది.

సమర్పణము

చివరగా చేతులు జోడించి భగవానుని స్మరిస్తూ దిగువశ్లోకములు పఠించవలెను-

ప్రమాదాత్ కుర్వతాం కర్మ ప్రచ్యవేతాధ్వరేషు యత్ ।
స్మరణాదేవ తద్విష్ణోః సంపూర్ణం స్యాదితి శ్రుతిః ॥

యస్య స్మృత్యా చ నా మోక్త్యా తపో యజ్ఞ క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్ ॥

యత్పాదపద్మ స్మరణాత్ యస్య నామ జపాదపి ।
న్యూనం కర్మ భవేత్ పూర్ణం తం వందే పరమేశ్వరమ్ ॥

అనేన యథాశక్తి కృతేన అస్మత్ పితృతర్పణాఖ్యేన కర్మణా భగవాన్
పితృస్వరూపీ జనార్దన వాసుదేవః ప్రీయతామ్ ।
ఓం తత్సత్ సర్వం శ్రీపరబ్రహ్మార్పణమస్తు[1] ॥

(అని జలమును విడువవలెను)

ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః ॥

॥ ఇతి పితృతర్పణవిధి స్సమాప్తః ॥

॥ హరిః ఓం తత్సత్ ॥



1. తత్సద్ బ్రహ్మార్పణం కర్మకృత్వా త్రిర్విష్ణుం స్మరేత్ ॥ *(ఆచారభూషణమ్)*

యమతర్పణము

శ్లో॥ దీపోత్సవ చతుర్దశ్యాం కార్యం చ యమతర్పణమ్ ।
కృష్ణాంగార చతుర్దశ్యా మపి కార్యం తథైవ చ ॥ (వృద్ధమనుః)

తా॥ ఆశ్వయుజ బహుళ చతుర్దశి అనగా - నరకచతుర్దశినాడు మరియు కృష్ణపక్ష చతుర్దశితో కూడిన మంగళవారము నాడును యమతర్పణము చేయవలయును.

శ్లో॥ దక్షిణాభిముఖో భూత్వా తిలైస్సవ్యం సమాహితః ।
దేవతీర్థేన దేవత్వాత్తిలైః ప్రేతాధిపత్యతః ॥

తా॥ దక్షిణాభిముఖముగా కూర్చుండి, యజ్ఞోపవీతమును సవ్యముగా ధరించి, దేవతీర్థము ద్వారా యముని గూర్చి తిలతర్పణము విడువవలెను.

ఆచమ్య ॥ ప్రాణానాయమ్య ॥ ఏవంగుణ .... శుభతిథౌ ॥ శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం దీపోత్సవ చతుర్దశ్యాం / (కృష్ణాంగారక చతుర్దశ్యాం) యమతర్పణం కరిష్యే ॥ (అని సంకల్పించవలెను.) దక్షిణముఖాస్తీర్ణే బర్హిషి దేవతీర్థేన తిలమిశ్రితం జలం దద్యాత్ ॥ (దక్షిణ దిక్కుగా ముఖము చేసి కూర్చుండి దేవతీర్థముద్వారా తిలలతో కూడిన జలముతో తర్పణము చేయవలయును.)

1. యమం తర్పయామి ॥
2. ధర్మరాజానం తర్పయామి ॥
3. మృత్యుం తర్పయామి ॥
4. అంతకం తర్పయామి
5. వైవస్వతం తర్పయామి ॥
6. కాలం తర్పయామి ॥
7. సర్వభూతక్షయం తర్పయామి ॥
8. ఔదుంబరం తర్పయామి ॥
9. దధ్నం తర్పయామి ॥
10. నీలం తర్పయామి ॥
11. పరమేష్ఠినం తర్పయామి ॥
12. వృకోదరం తర్పయామి ॥
13. చిత్రం తర్పయామి ॥
14. చిత్రగుప్తం తర్పయామి ॥

॥ ఇతి తర్పయేత్ ॥

శ్లో॥ యమాయ ధర్మరాజాయ మృత్యవే చాంతకాయ చ ।
వైవస్వతాయ కాలాయ సర్వభూతక్షయాయ చ ॥ 1

శ్లో॥ ఔదుంబరాయ దధ్నాయ నీలాయ పరమేష్ఠినే ।
వృకోదరాయ చిత్రాయ చిత్రగుప్తాయతే నమః ॥ 2

॥ ఇతి యమతర్పణమ్ ॥



భీష్మతర్పణము

శ్లో॥ శుక్లాష్టమ్యాం తు మాఘస్య దద్యాత్భీష్మాయ యో జలమ్ ।
సంవత్సరకృతం పాపం తత్క్షణా దేవనశ్యతి ॥ (వ్యాసః)

తా॥ మాఘమాసము నందలి శుక్లపక్ష అష్టమి తిథియందు భీష్మునిగూర్చి జలముతో తర్పణము చేయవలెను. ఈవిధంగా భీష్మతర్పణము చేసినవారికి ఏడాదిపాటుగా చేసిన పాపము వెంటనే నశించిపోవును అని వ్యాసమహర్షి వచనము.

విశేషాంశములు

1. ఇతి ఏవ మపసవ్యేన తర్పణం కృత్వాఽఽచమ్య సవ్యేనార్ఘ్యం దద్యాత్ ॥
(దక్షిణాభిముఖముగా కూర్చుండి అపసవ్యముగా పితృతీర్థముచే మూడుమార్లు తిలోదకమును తర్పణముగా విడువవలెను. సవ్యముగా ఒక్కొక్కసారిగా అర్ఘ్యమును ఈయవలెను.)

2. ఇతి అత్ర జీవత్పిత్రృకస్య నాధికార ఇతికౌస్తుభః ।
జీవత్పితృకస్యాప్యధికారః ఇతి బహవః ॥

(భీష్మతర్పణమును తండ్రి జీవించియున్నవారు చేయకూడదని కౌస్తుభకారుడు చెప్పగా, తండ్రి జీవించియున్నవారు కూడా భీష్మతర్పణము చేయవచ్చునని అనేక స్మృతికారులు వచించియున్నారు.)

అత్ర మధ్యాహ్నవ్యాపినీ అష్టమీగ్రాహ్యా ॥ (ధర్మసింధు)

(భీష్మతర్పణమును ఆచరించుటకుగాను మధ్యాహ్నవ్యాపినియైన అష్టమితిథిని గ్రహింపవలయును.)

అథ తర్పణ ప్రయోగః

ఆచమ్య ॥ ప్రాణానాయమ్య ॥ ఏవంగుణ .... శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం మాఘ శుక్లాష్టమ్యాం భీష్మ తర్పణం కరిష్యే ॥ ఇతి సంకల్ప్య॥ (అని ఇట్లు సంకల్పమును చేసి తర్పణము చేయవలెను.)

1. వైయాఘ్రపాదగోత్రం । సాంకృతి ప్రవరం । గంగాపుత్రవర్మాణం తర్పయామి ॥ (3 సార్లు)
2. వైయాఘ్రపాదగోత్రం । సాంకృతి ప్రవరం । భీష్మవర్మాణం తర్పయామి ॥ (3 సార్లు)
3. వైయాఘ్రపాదగోత్రం । సాంకృతి ప్రవరం । అపుత్రవర్మాణం తర్పయామి ॥ (3 సార్లు)

శ్లో॥ భీష్మః శాంతనవో వీరః సత్యవాదీ జితేంద్రియః ।
ఆభిరద్భిరవాప్నోతు పుత్రపౌత్రోచితాం క్రియామ్ ॥ (ఇతి తర్పయిత్వా)
(అని మరొకమారు తిలోదకమును విడువవలెను.)

పునరాచమ్య । సవ్యేన అర్ఘ్యం దద్యాత్ ॥ (తిరిగి ఆచమించి తూర్పుముఖముగా సవ్యముతో దేవతీర్థముద్వారా అర్ఘ్యమును ఈయవలెను.)

1. వసూనామవతారాయ అర్ఘ్యం దదామి ॥ (ఒకసారి)
2. శంతనోరాత్మజాయ అర్ఘ్యం దదామి ॥ (ఒకసారి)
3. భీష్మాయ అర్ఘ్యం దదామి ॥ (ఒకసారి)
4. ఆబాల్య బ్రహ్మచారిణే అర్ఘ్యం దదామి ॥ (ఒకసారి)

॥ ఇతి భీష్మతర్పణవిధిః ॥

॥ తర్పణ ప్రకరణము సమాప్తము ॥



పూజా ప్రకరణము

(దేవయజ్ఞము)

ఆదిత్యం గణనాథం చ దేవీం రుద్రం చ కేశవమ్ ।
పంచదైవత్యమిత్యుక్తం సర్వకర్మసు పూజయేత్ ॥

(మత్స్యపురాణం)

సూర్యుడు, గణేశుడు, దేవి- అంబిక, శివుడు, విష్ణువు - అను ఐదుగురు పంచదేవతలు. వీరు సమష్టిగా పంచాయతనము అను పేరట వ్యవహరింపబడుచున్నారు. పంచాయతన పూజ ఎంతో ప్రశస్తమైనది. సకలకార్యములయందు వీరిని పూజింపవలెను అని మత్స్యపురాణము చెప్పుచున్నది.

ఏకామూర్త్తిర్ వ సంపూజ్యా గృహిణా స్వేష్టమిచ్ఛతా ।
అనేకమూర్త్తి సంపన్నః సర్వాన్ కామానవాప్నుయాత్ ॥

తమకు శ్రేయస్సును, శుభమును కోరుకొనునట్టి గృహస్థులు ఒకే ఒక దేవతామూర్తిని పూజించకూడదు. కావున వివిధములైన అనేక దేవతామూర్తులను పూజింపవలయును. ఇందువలన వారి సకల మనోరథములు నెరవేరును. కాని-

గృహే లింగద్వయం నార్చ్యం గణేశత్రితయం తథా ।
శంఖద్వయం తథా సూర్యో నార్చ్యౌ శక్తిత్రయం తథా ॥
ద్వేచక్రే ద్వారకాయాస్తు శాలగ్రామ శిలాద్వయమ్ ।
తేషాం తు పూజనేనైవ ఉద్వేగం ప్రాప్నుయాద్ గృహీ ॥

(ఆచార ప్రకాశం, ఆచారేందు)

రెండు శివలింగములు, మూడు గణేశమూర్తులు, రెండు శంఖములు, రెండు ఆదిత్యములు, మూడు శక్తి లేక దేవీమూర్తులు లేదా శ్రీచక్రములు, రెండు గోమతీ చక్రములు, రెండు సాలగ్రామములు ఒక ఇంటిలో పూజింపబడిన యెడల, ఆ ఇంటి యజమానికి అశాంతి కలుగును అని చెప్పబడినది.

శాలగ్రామ శిలాయాస్తు ప్రతిష్ఠా నైవ విద్యతే ।

అనగా- సాలగ్రామ శిలకు ప్రాణప్రతిష్ఠాపనము చేయబడదు అని స్కందపురాణ వచనము.

బాణలింగాని రాజేంద్ర ఖ్యాతాని భువనత్రయే ।
న ప్రతిష్ఠా న సంస్కారస్తేషాం నావాహనం తథా ॥

(భవిష్యపురాణము)

బాణలింగములు ముల్లోకములయందు ప్రశస్తమైనవి. వాటికి ప్రాణ ప్రతిష్ఠాపనముగానీ, సంస్కారముగానీ, ఆవాహనముగానీ ఏవి కూడా చేయనక్కరలేదు అని భవిష్యపురాణము పేర్కొనుచున్నది.

శైలీం దారుమయీం హైమీం ధాత్వాద్యాకారసంభవామ్ ।
ప్రతిష్ఠాం వై ప్రకుర్వీత ప్రాసాదే వా గృహే నృప ॥

(వృద్ధపరాశరం)

శిల (రాతి), కాష్ఠము (కర్ర), బంగారము, లేక ఇతర లోహముల విగ్రహములను మందిరమునందుగానీ, ఇంటియందుగానీ ప్రతిష్ఠింపవలయును.

గృహే చలార్చా విజ్ఞేయా ప్రాసాదే స్థిర సంజ్ఞికా ।
ఇత్యేతే కథితా మార్గా మునిభిః కర్మవాదిభిః ॥

(లౌగాక్షి భాస్కరం)

గృహమునందు చలప్రతిష్ఠ చేయవలెను. మందిరములలో అచల ప్రతిష్ఠ చేయవలయునని తెలియవలెను. కర్మజ్ఞానులైన మునుల అభిప్రాయముగా ఈ మాట చెప్పబడినది.

గంగాప్రవాహే శాలగ్రామ శిలాయాం చ సురాఽర్చనే ।
ద్విజపుంగవ! నాపేక్ష్యే ఆవాహన విసర్జనే ॥
శివలింగేఽపి సర్వేషాం దేవానాం పూజనం భవేత్ ।
సర్వలోకమయే యస్మాత్ శివశక్తిర్విభుః ప్రభుః ॥

(బృహద్ధర్మ పురాణం - అ.57)

గంగామాతయందు, సాలగ్రామ శిలయందు, మరియు శివశక్తుల నిలయమైన శివలింగమునందు ఎటువంటి ఆవాహన విసర్జనముల అవసరము లేకుండా సకల దేవతలను పూజింపవచ్చును అని బృహద్ధర్మ పురాణము స్పష్టీకరించినది.

వివిధ పూజోపచారములు

1. పంచ ఉపచారములు : 1. గంధము 2. పుష్పము 3. ధూపము 4. దీపము 5. నైవేద్యము.

2. దశ ఉపచారములు : 1. పాద్యము 2. అర్ఘ్యము 3. ఆచమనము 4. స్నానము 5. వస్త్రము 6. గంధము 7. పుష్పము 8. ధూపము 9. దీపము 10. నైవేద్యము.

3. షోడశ ఉపచారములు 1. పాద్యము 2. అర్ఘ్యము 3. ఆచమనము 4. స్నానము 5. వస్త్రము 6. ఆభరణములు 7. గంధము 8. పుష్పము 9. ధూపము 10. దీపము 11. నైవేద్యము 12. ఆచమనము 13. తాంబూలము - దక్షిణ 14.ప్రార్థన - స్తోత్రము 15. తర్పణము 16. నమస్కారము.

3 (క). 1. ఆసనము 2. పాద్యము 3. అర్ఘ్యము 4. ఆచమనీయము 5. మధుపర్కము - స్నానము 6. వస్త్రము 7. యజ్ఞోపవీతము 8. గంధము 9. ఆభరణములు - పుష్పములు 10. ధూపము 11. దీపము 12. ఆచమనము 13. నైవేద్యము 14. తాంబూలము - సువర్ణపుష్ప దక్షిణ 15. నీరాజనము 16. మంత్రపుష్పము - ప్రదక్షిణము - నమస్కారము.

ఏవి షోడశోపచారములు? అను విషయమున విభిన్న అభిప్రాయములు ఉన్నవి. షోడశోపచార పూజలో సంఖ్యకు మించిన ఉపచారములు సమర్పించుట కూడా కన్పించుచున్నది. ఇట్టి ఉపచారములకు మంత్రములు లేకుండా లేదా వేరు - వేరు మంత్రములను జోడించి వివిధశ్లోకములను పఠించుచు అదనముగా కొన్ని ఉపచారములను సమర్పించుట కూడా పలుచోట్ల కానవచ్చుచున్నది. ఏది ఏమైనా, పైన రెండు విధములైన షోడశ ఉపచారములు పేర్కొనబడినవి. **"షోడశకలాత్మకః పురుషః"** అను సూక్తిని అనుసరించి షోడశోపచారములు షోడశకళలకు ప్రతీకములుగా భావించి సమర్పించుట షోడశోపచార పూజారహస్యముగా తెలియుచున్నది.

పూజోపచారములు ఎన్ని? అవి ఏవి? అను విషయంలో అనేక భిన్నాభిప్రాయములు ఉన్నవి. ఐనను ఉపచార దర్పణము అను గ్రంథంలో తత్రోపచారక్లుప్తిః ॥ అని ఈవిధంగా పేర్కొనబడినది.

ఏకం పంచ చ చట్చాష్టౌ దశ ద్వాదశ షోడశ ।
చతుర్వింశతి సంఖ్యాకా ద్వాత్రింశ ద్వా తతోధికాః ।
షట్త్రింశచ్చ చతుష్షష్టి రుపచారాః ప్రకీర్తితాః ।
తత్వాది సంఖ్యాయా కార్యాస్తేషు సాధారణా ఇమే ॥

అనగా – ఒకటి, ఐదు, ఆరు, ఎన్మిది, పది, పన్నెండు, పదునారు, ఇరువది నాలుగు, ముప్పది రెండు అంతకంటే ఎక్కువగా ముప్పది ఆరు, అరువది నాలుగు అని అనేక ఉపచారములు గలవు.

కృతస్య కోటిగుణితైరుపచారై స్సురోచితైః ।
పూజ్యతే తోషమాప్నోతి కామ్యకర్మపరాయణః ॥
వైరాగ్యేణ ఫలం యస్తు దేవతాపూజనోద్భవమ్ ।
కుర్యాత్ బ్రహ్మార్పణం తస్య ముక్తిరేవ ఫలం లభేత్ ॥
తస్మాత్కుర్యాద్యథాశక్తి ప్యేష్టైరేవోపచారకైః ।
దేవతాపూజనం తత్ర భక్తిః శ్రద్ధా గరీయసీ ॥

(ఉపచార దర్పణమ్)

కోరికల నిమిత్తంగా దేవతలను సంతోషపెట్టుటకై కోట్లకొలది ఉపచారములను సమర్పింపవచ్చును. తద్వారా కోరికలు నెరవేరి సంతృప్తి చెందవచ్చును. కాని, నిష్కామ్యంతో – కోరికలు లేకుండా బ్రహ్మార్పణ భావంతో దైవారాధన చేసినవారికి తప్పక ముక్తి లభించును. అందువలన సంఖ్యాత్మకంగా ఆలోచించకుండా యథాశక్తిగా దైవమునకు ఇష్టమైన రీతిగా ఉపచారములను సమకూర్చుకొని భగవత్పూజను జరుపవలయును. అయితే అన్నింటికంటే ముఖ్యంగా భగవత్పూజలో, ఉపచార సమర్పణలో భక్తిశ్రద్ధలే గీటురాళ్లు కాగలవు (అని మరువవద్దు). అందుకే చివరగా "తత్ర భక్తి శ్రద్ధా గరీయసీ" అని ఉపచార దర్పణమునందు పేర్కొనబడినది.

పుష్పసంపాదనము

ప్రాతకాలమునందు స్నానాది[1] కృత్యములను ముగించిన పిమ్మట దేవపూజను చేయవలయును. అనగా పూజకొరకై తులసిని, బిల్వపత్రములను, పుష్పములను స్నానానంతరమే సమకూర్చు కొనవలయునని గ్రహింపవలెను. స్నానాది అనంతరము పుష్పములు త్రెంపుటకు ముందు కాళ్లు-చేతులు కడుగుకొని, ఆచమనము చేయవలెను. తదుపరి పూల చెట్టువద్దకు వెళ్లి అభిముఖముగా నిలబడి రెండు చేతులను జోడించి దిగువ మంత్రమును పఠింపుచు ప్రార్థింపవలయును-

మా మ శోకం కురుష్వ త్వం స్థానత్యాగం చ మా కురు ।
దేవతాపూజనార్థాయ ప్రార్థయామి వనస్పతే ॥

అని పూలచెట్టును ప్రార్థింపవలయును. తదుపరి **'ఓం వరుణాయ నమః'** అని మొదటి పుష్పమును త్రెంపవలెను.

---

1. స్నానోత్తరం ప్రాతః పుష్పహరణాదివిధానాత్ ।

(వీరమిత్రోదయం - పూజాప్రకాశం పుట.58)

(ఉదయము స్నానము చేసిన పిమ్మట పుష్పములను త్రెంపుటవిధి)

(క) అస్నాత్వా తులసీం ఛిత్త్వా దేవతాపితృకర్మణి ।
తత్సర్వం నిష్ఫలం యాతి పంచగవ్యేన శుద్ధ్యతి ॥ (పద్మపురాణం)

స్నానము చేయకుండా తులసీ, పుష్పాదులను త్రెంపినచో దేవతా పితృకర్మలన్నియును నిష్ఫలములగును. తిరిగి పంచగవ్యముతో శుద్ధియగును.

అత్ర తులసీపదం పుష్పమాత్రపరమ్ ।
శిష్టాచారానురోధాదితి రుద్రధరః ॥ (ఆచారేందు పు.150)

(పద్మపురాణవచనములో 'తులసీ' అను పదమునకు పుష్పాదులను ఉపలక్షకంగా చెప్పుకొనవలెను.)

(గ) సమిధలను, పూలను సంపాదించు సమయము సంధ్యానంతరము అనగా దినము యొక్క రెండవభాగము సరియైనదని దక్షుడు చెప్పినాడు. దినము ఎనిమిది భాగములుగా విభజింపబడినది - 'సమిత్ పుష్పకుశాదీనాం స కాలః పరికీర్తితః'

(దక్షస్మృతి)

'ఓం వ్యోమాయ నమః'[1] - అని రెండవ పూవును కోయవలెను. **'ఓం పృథివ్యై నమః'**[2] అని మూడవ పుష్పమును త్రెంపవలెను. ఆ తర్వాత అవసరమైనన్ని పూలను త్రెంపుకొనవలెను.

తులసీదళ - చయనము

తులసీం యే విచిన్వంతి ధన్యాస్తే కరపల్లవాః ।

పూజకోసం తులసీ దళములను త్రెంపిన చేతులు ఎంతయో ధన్యములు కదా! అని స్కందపురాణము వర్ణించినది.

తులసియొక్క ఒక్కొక్క ఆకును త్రెంపకూడదు. రెండేసి పత్రములు గలిగిన **దళముతో కూడిన** అగ్రభాగము - కొసలను త్రెంపవలెను. అన్ని పుష్పములకంటే **తులసీమంజరులు** అత్యంత శ్రేష్ఠములని పేర్కొనబడినది. మంజరులను త్రెంపినప్పుడు వాటితోపాటుగా ఆకులు ఉండుట అత్యంత ఆవశ్యకము అని చెప్పబడినది.[3]

తులసిమొక్కకు అభిముఖముగా నిలబడి, రెండు చేతులను జోడించి దిగువన పేర్కొనబడిన మంత్రమును చదువుచూ పూజ్యభావముతో మొక్కను కదిలించకుండా తులసికొనలను త్రెంపవలెను. దీనివలన పూజాఫలము లక్షరెట్లు అధికముగా లభించును.[4]

---

1. వ్యోమాయేతిచ్ఛాందసమ్ - అనునది ఆర్షప్రయోగము (వీర.మిత్రో.పూ.ప్ర)
2. ప్రక్షాళ్య పాణిపాదౌ చ ఆచమ్య చ కృతాంజలిః ।
   పాదపాభిముఖో భూత్వా ప్రణవాదినమోఽంతకమ్ ।
   విసృజ్య పుష్పమేకం తు వాచా వరుణముచ్చరేత్ ।
   వ్యోమాయ చ పృథివ్యై చ ద్విత్రిపుష్పం యథాక్రమమ్ ॥
   (ఆచారేందు)
3. (క) మంజర్యాం పత్రసాహిత్యమపేక్షితమ్ । (వీర.మిత్రో.పూ.ప్ర)
   (ఖ) అభిన్నపత్రాం హరితాం హృద్యమంజరిసంయుతామ్ ।
   క్షీరోదార్ణవసంభూతాం తులసీం దాపయేద్ధరిమ్ ॥ (బ్రహ్మపురాణం)
4. మంత్రేణానేన యః కుర్యాద్ గృహీత్వా తులసీదళమ్ ।
   పూజనం వాసుదేవస్య లక్షపూజాఫలం లభేత్ ॥ (పద్మపురాణం)

తులసీదళములను త్రెంపుటకు మంత్రము -

తులస్యమృతజన్మాసి సదా త్వం కేశవప్రియా ।
చినోమి కేశవస్యార్థే వరదా భవ శోభనే ॥
త్వదంగసంభవైః పత్రైః పూజయామి యథా హరిమ్ ।
తథా కురు పవిత్రాంగి! కలౌ మలవినాశిని ॥

(ఆహ్నిక సూత్రావళి)

తులసిని త్రెంపుటకు నిషిద్ధకాలము :

వైధృతి మరియు వ్యతీపాతము అనెడు రెండు యోగములందు, మంగళ, శుక్ర, ఆదివారములను మూడు దినములందు, ద్వాదశీ, అమావాస్య, పూర్ణిమ - అను తిథులయందు, సంక్రాంతి, జననాశౌచము, మరణాశౌచములయందు తులసీ దళములను త్రెంపుట నిషిద్ధము.[1]

సంక్రాంతి, అమావాస్య, ద్వాదశి, రాత్రిపూట, ఉభయ సంధ్యా సమయములందు తులసీ దళములను త్రెంపకూడదు.[2] కాని, తులసి లేకుండా భగవత్పూజ పూర్తియైనట్లుగా భావింపబడదు. కావున నిషిద్ధ సమయములందు తులసిచెట్టు క్రింద స్వయంగా రాలిపడిన ఆకులతో, దళములతో పూజ చేయవలెను.[3] లేదా నిషేధింపబడిన దినమునకంటె ముందు దినమునందు త్రెంపిన తులసిని జాగ్రత్తపరచి మరుసటిదినము భగవత్పూజకై వాడుకొనవచ్చును. సాలగ్రామ పూజకొరకు ప్రతినిత్యము తులసిని త్రెంపవచ్చును. అంతేకాకుండా,

---

1. వైధృతౌ చ వ్యతీపాతే భౌమభార్గవభానుషు ।
పర్వద్వయే చ సంక్రాతౌ ద్వాదశ్యాం సూతకే ద్వయోః ॥
(నిర్ణయసింధు తృపరి. స్మృతిసారోదయం)
2. సంక్రాంతౌ, కృష్ణపక్షాంతే ద్వాదశ్యాం నిశి సంధ్యయోః ।
యచ్ఛింద్యాత్.. ॥
(విష్ణుధర్మోత్తరపురాణం)
3. నిషిద్ధే దివసే ప్రాప్తే గృహ్ణీయాద్ గలితం దళమ్ ।
తేనైవ పూజాం కుర్వీత న పూజా తులసీం వినా ॥ (వరాహ పురాణం)

నిషేధింపబడిన తిథులయందు కూడా తులసీదళమును త్రెంపవచ్చుననియు, అందుకు తప్పులేదనియు ఆహ్నిక సూత్రావళియందు పేర్కొనబడినది.[1] స్నానము చేయకుండా మరియు చెప్పులు ధరించి తులసిని త్రెంపకూడదు.[2] మొక్కను తాకకూడదు.

బిల్వపత్ర సంపాదనము

బిల్వవృక్షము (మారెడుచెట్టు) వద్దకు వెళ్లి అభిముఖముగా నిలిచి, చేతులు జోడించి ఈ దిగువన పేర్కొనబడిన మంత్రమును పఠింపుచు శివపూజా నిమిత్తముగా బిల్వదళములను త్రెంపుటకు అనుమతింపుమని ప్రార్థించవలయును. బిల్వపత్రములను త్రెంపుటకు మంత్రము-

అమృతోద్భవ! శ్రీవృక్ష! మహాదేవప్రియః సదా ।
గృహ్ణామి తవ పత్రాణి శివపూజార్థమాదరాత్ ॥

(ఆచారేందు)

బిల్వపత్రములను త్రెంపకూడని సమయములు :

చతుర్థి, అష్టమి, నవమి, చతుర్దశి, అమావాస్య తిథులయందు, సంక్రాంతియందు, సోమవారమునాడు బిల్వపత్రములను త్రెంపకూడదు.[3] కాని, బిల్వపత్రములు శంకరభగవానునకు మిక్కిలి ప్రియమైనవి. కావున నిషిద్ధ సమయములయందు ముందుదినము త్రెంపిపెట్టిన బిల్వపత్రములను ఆనాటి శివపూజలో సమర్పింపవచ్చును. బిల్వము దొరకని ప్రాంతములవారు బిల్వమును సంపాదించి జాగ్రత్తగా ఆరబెట్టి నిల్వచేసికొని నిత్యశివార్చనలో వాడుకొనవచ్చును.

---

1. శాలగ్రామ శిలార్చార్థం ప్రత్యహం తులసీక్షితౌ ।
తులసీం యే విచిన్వంతి ధన్యాస్తే కరపల్లవాః ॥
సంక్రాత్యాదౌ నిషిద్ధేఽపి తులస్యవచయః స్మృతః । (ఆహ్నిక సూత్రావళి)
2. అస్నాత్వా తులసీం ఛిత్వా సోపానత్కస్తథైవ చ ।
స యాతి నరకం ఘోరం యావదాభూత సంప్లవమ్ ॥ (పద్మపురాణం)
3. అమారిక్తాసు సంక్రాంత్యామష్టమ్యామిందువాసరే ।
బిల్వపత్రం న చ ఛింద్యాచ్ఛిన్ద్యేన్నరకం వ్రజేత్ ॥ (లింగపురాణం)

అంతేకాదు. ఎంత ప్రయత్నించిననూ ఒకప్పుడు నూతన బిల్వపత్రములు లభించని యెడల పూజలో అర్పింపబడిన - నిర్మాల్యమగు బిల్వమును నీటితో కడిగి మరల-మరల సమర్పింపవచ్చునని కూడా శాస్త్రములు పేర్కొనుచున్నవి.[1]

పాచిపూలు, జలము పనికిరాదు : పాచిపోయిన పూలను, పత్రములను, జలమును దేవతలకు సమర్పింపకూడదు. కాని, గంగాజలము మరియు తులసీదళములు పాచిపోవు. వివిధ తీర్థముల జలము కూడా పాచిపోదు. వీటిని పాచిపోయినవిగా ఎప్పుడునూ భావింపకూడదు. అనగా అవి నిత్యనూతనములు అని చెప్పవచ్చును.[2]

అట్లే వస్త్రము, యజ్ఞోపవీతము మరియు స్వర్ణరత్నాది ఆభరణములకు కూడా నిర్మాల్యదోషము అంటదు.[3]

తోటమాలి, పూలవర్తకుని లేదా మాలాకారుని ఇంటిలో ఉంచబడినట్టి పూలకు పాచిపోయిన దోషము ఉండదు.[4] దవనము అనునది తులసిమొక్క వంటి ఒకవిధమైన మొక్కకు పేరు. ఇది శ్రీవిష్ణుభగవానునకు ఎంతో ఇష్టమైనది. ఇట్టి దవనముతో కట్టి తయారుచేసిన మాల ఎండిపోయినప్పటికినీ, దానిని శ్రీ భగవానుడు ఎంతో మీదుమిక్కిలి ప్రేమతో స్వీకరించునని స్కందపురాణమునందు పేర్కొనబడినది.[5] మణులు, రత్నములు, సువర్ణము, వస్త్రము మొదలగు వాటితో

---

1. అర్పితాన్యపి బిల్వాని ప్రక్షాళ్యాపి పునః పునః ।
   శంకరాయార్పణీయాని న నవాని యది క్వచిత్ ॥
   (స్కందపురాణం. ఆచారేందు పు.165)

2. (క) వర్జ్యం పర్యుషితం పుష్పం వర్జ్యం పర్యుషితం జలమ్ ।
   న వర్జ్యం తులసీపత్రం న వర్జ్యం జాహ్నవీజలమ్ ॥ *(బృహన్నారదీయం)*
   (ఖ) న పర్యుషితదోషోఽస్తి తీర్థతోయస్య చైవ హి । *(స్మృతిసారావళి)*

3. న నిర్మాల్యం భవేద్ వస్త్రం స్వర్ణరత్నాది భూషణమ్ । (ఆచారరత్నమ్)

4. న పర్యుషితదోషోఽస్తి మాలాకారగృహేషు చ । (ఆచారేందు. పు.163)

5. తస్యమాలా భగవతః పరమప్రీతికారిణీ ।
   శుష్కా పర్యుషితా వాపి న దుష్టా భవతి క్వచిత్ ॥ (స్కందపురాణం)

తయారు చేయబడిన పుష్పములు నిర్మాల్యములుగా పరిగణింపబడవు.[1] వీటిని ఉదకముతో ప్రోక్షణచేసి తిరిగి సమర్పింపవచ్చును.[2]

అన్నిపుష్పములకంటే 'మానస' (మానసిక - మనస్సుద్వారా భావింపబడిన) పుష్పమే అత్యంతశ్రేష్ఠమైనదని శ్రీనారదమహర్షి చెప్పినమాట.[3] వేల - కోట్ల సంఖ్యలో బాహ్యంగా లభించెడు పుష్పములను సమర్పించుట ద్వారా ఎంతటి పుణ్యఫలము లభించగలదో, అట్టి పుణ్యఫలము అంతకంతయును ఒకే ఒక మానసికపుష్పము సమర్పించుటద్వారా లభించి తీరునని దేవరాజగు ఇంద్రునకు నారదమునీంద్రులు తెలియచెప్పెను.[4] దీనివలన మానసిక పుష్పమే ఉత్తమోత్తమమైనదని తెలియుచున్నది. అంతేగాక, మామూలు పుష్పములు పాచిపోవును. నిర్మాల్యములుగా మారును. కాని మానసికపుష్పమునకు పాచియుని, నిర్మాల్యమని ఇత్యాది దోషములు ఏవీ అంటనే అంటవు. అది నిత్యనూతనమైనది. పరమేశ్వరునకు ప్రీతిపాత్రమైనది. అంతేకాదు, మానసికపుష్పమువలన సాధకుని మనస్సు నేరుగా భగవంతుని పాదపద్మముల వద్దకు చేరుకొనును. కావుననే పూజ చేయుచున్నప్పుడు మనస్సును జోడించి పూలను సమర్పించెడు పవిత్రమైన, దివ్యమైన, అత్యద్భుతమైన ఆనందమును అనుభవింపవలయును.

పూజకు పనికిరాని పూలు : ఇక్కడ మామూలుగా అన్నిరకముల పూజలయందు పనికిరాని అన్నివిధముల పూలను గురించిన నియమావళిని పొందుపరచనైనది.

---

1. మణిరత్న సువర్ణాది నిర్మితం కుసుమోత్తమమ్ ।
తత్పరం కుసుమం ప్రోక్తమపరం చిత్రవస్త్రజమ్ ॥
పరాణామపరాణాం చ నిర్మాల్యత్వం న విద్యతే । *(తత్త్వసాగరసంహిత)*
2. వస్త్రమభ్యుక్షణాచ్ఛుధ్యేత్ । *(తత్త్వసాగర సంహిత)*
3. తస్మాన్మానసమేవాతః శస్తం పుష్పం మనీషిణామ్ । *(తత్త్వసాగరసంహిత)*
4. బాహ్యపుష్పసహస్రాణాం సహస్రాయుత కోటిభిః ।
పూజితే యత్ఫలం పుంసాం తత్ఫలం త్రిదశాధిప!
మానసేనైకేన పుష్పేణ విద్వానాప్నోత్యసంశయమ్ ॥
(తత్త్వసాగరసంహిత, వీర.మిత్రో.పూజా.ప్ర.పు.57)

భగవంతునికి సమర్పించిన పూలు 'నిర్మాల్యములు' అనబడును. మరల వీటిని సమర్పించకూడదు. వాసనచూసిన పూలు లేదా అవయవములందు ధరించిన పూలు కూడా నిర్మాల్యములే అగును. కనుక ఇవి పూజకు పనికిరావు.[1] తుమ్మెదలు వాసనచూచుట వలన పూలు దూషితములు కావు.[2] వీటిని పూజకు వాడుకొనవచ్చును. అపవిత్రమగు పాత్రలలో ఉంచబడిన పూలు పనికిరావు. అపవిత్రమగుచోట్లలో పుట్టినమొక్కల పూలు కూడా పూజకు పనికిరావు. ఇంకను నిప్పుసెగకు గురియైనవి, పురుగులవలన చిల్లులు పడినవి, పురుగుపట్టినవి, అందములేని[3] రెక్కలు ఊడిపోయినవి, నేలమీద రాలిపడినవి, పూర్తిగా వికసింపనివి, మురుగు లేదా పులుపు వాసన గలవి, సువాసన లేనివి, తీవ్రమగు ఘాటైన వాసన గలవి. ఇటువంటి పుష్పములను పూజకొరకు వాడకూడదు.[4] ఎడమచేత ముట్టిన లేక తెచ్చినపూలు, ధరించిన క్రింది వస్త్రమునందు తెచ్చిన పూలు, జిల్లేడు లేక ఆముదము ఆకులో తెచ్చిన పూలు పూజకు పనికిరావు.[5] మొగ్గలను సమర్పించుట నిషిద్ధము. కాని, తామరపూలకు ఈ నిషేధము వర్తించదు. అనగా తామరమొగ్గలతో

---

1. (క) నిర్మాల్యం ద్వివిధం ప్రోక్తముత్సృష్టం ఘ్రాతమేవ చ ।
న క్రియాంతరయోగ్యం తత్ సర్వథా త్యాజ్యమేవ హి ॥ *(తత్త్వసాగరసంహిత)*
(ఖ) ఆఘ్రాతైరంగ సంస్పృష్టైః । *(విష్ణుధర్మోత్తరం)*
2. ముక్త్వాభ్రమరమేకం తు । *(విష్ణుధర్మోత్తరం)*
3. కుపాత్రాంతర సంస్థాని కుత్సితస్థానజాని చ ।
వహ్నికీటాపవిద్ధాని వికోభాన్యశుభాని వై ।
ఏవం విధాని పుష్పాణి త్యాజ్యాన్యేవ విచక్షణైః ॥
4. .... మహీంగతైః ।
న విశీర్ణదలైః స్పృష్టైర్నాశుభైరవికాసిభిః ।
పూతిగంధ్యాగంధాన్యమ్లగంధీని వర్జయేత్ ॥ (విష్ణుధర్మోత్తరం)
5. కరానీతం పటానీతమానీతం చార్కపత్రకే ।
ఏరండపత్రేఽప్యానీతం తత్ పుష్పం సకలం త్యజేత్ ॥
(కరోఽయం=వామః, పటః = అధోవస్త్రమ్ ఇత్యర్థః)
(వీరమిత్రోదయం, పూజాప్రకాశం పు.60)

పూజింపవచ్చును.[1] పూలను నీటిలో ముంచి కడుగుట పనికిరాదు. అయితే పూలపై జలమును ప్రోక్షణ చేయవలయును.[2] కాని, నీటిలో ముంచి కడుగకూడదు.

పుష్పసమర్పణ విధి

పుష్పములు, ఫలములు, పత్రములు చెట్టుకు పుట్టి ఏవిధంగా వికసించునో, వాటిని అదేవిధముగా పూజలో సమర్పించవలెను.[3] అనగా ఇవి పుట్టునప్పుడు వీటి ముఖము పైవైపునకు ఉండును. కావున సమర్పించే సమయంలో కూడా వీటి మొగమును పై వైపునకే ఉంచవలయును. కాని, వాటి ముఖమును క్రిందివైపునకు ఉంచరాదని గమనింపవలయును.[4] దూర్వను మరియు తులసీదళములను మనవైపు ఉంచుకొని సమర్పింపవలెను. అట్లే బిల్వపత్రములను క్రింది వైపునకు ముఖము చేసి అర్పించవలయును.[5] ఇవిగాకుండా ఇతరములైన పత్రములను పైవైపునకు గానీ లేక క్రిందివైపునకు గానీ ద్వివిధములుగాను సమర్పించవచ్చును[6] కుడి అరచేతిని వెడల్పుగా చాచి, మధ్యమ, అనామిక మరియు అంగుష్ఠవ్రేళ్ల సాయముతో పుష్పములను సమర్పింపవలయును.[7]

నిర్మాల్యమును తొలగించు విధానము : భగవత్పూజలో సమర్పించిన పుష్పములను అనగా నిర్మాల్యమును అంగుష్ఠ తర్జనుల సహాయముతో పట్టుకొని తొలగించవలయును.[8]

---

1. ముకులైర్ నార్చయేద్దేవం పంకజైర్జలజైర్వినా ॥ *(స్మృతిసారావళి)*
2. గంధోదకేన చైతాని త్రిఃప్రోక్ష్యైవ ప్రపూజయేత్ । *(తత్త్వసార సంహిత)*
3. యథోత్పన్నం తథార్పణమ్ । *(తృచభాస్కరం)*
4. పత్రం వా యది వా పుష్పం ఫలం నేష్టమధోముఖమ్ । *(తృచభాస్కరం)*
5. (క) దూర్వాః స్వాభిముఖాగ్రాః స్యుర్బిల్వపత్రమధోముఖమ్ । *(తృచభాస్కరం)*
   (ఖ) తులస్యాదిపత్రం ఆత్మాభిముఖం మ్యబ్జమేవ సమర్పణీయమ్ । *(ప్రతిష్ఠాసారదీపిక)*
6. ఇతర పత్రాణామప్యూర్ధ్వముఖాధోముఖమనయోర్వికల్పః । *(ఆచారేందు)*
7. మధ్యమానామికాంగుష్ఠైః పుష్పం సంగృహ్య పూజయేత్ । *(చింతామణి)*
8. అంగుష్ఠతర్జనీభ్యాం తు నిర్మాల్యమపనోదయేత్ । *(కాళికాపురాణం)*

పంచాయతన పూజ (పంచదేవ పూజ)

ప్రతిదినము పంచాయతన (పంచదేవ) పూజను తప్పనిసరిగా చేయవలెను. వేదమంత్రములు అభ్యాసములేనివారు, అధికారము లేనివారలు, శ్లోకములు చదువుచు పూజింపవచ్చును లేదా భగవన్నామ మంత్రములతో అర్చింపవచ్చును. వీలుకాని యెడల మంత్రములు ఏవీ లేకుండా జలము, గంధము, అక్షత కుంకుమ పుష్పాదులను సభక్తికంగా సమర్పిస్తూ భగవత్పూజను చేయవచ్చును.[1] 'భావగ్రాహీ జనార్దనః' - అని చెప్పినట్లుగా ఉపచార ద్రవ్యములు ఎన్ని ఉన్నను, లేకున్నను, వేదమంత్రములు వచ్చినను, రాకున్నను ఏమీ బాధపడవలసిన పనిలేదు. పవిత్రమైన, దివ్యమైన భావముతో, నిండైన భక్తిశ్రద్ధలతో, ప్రేమపూర్వకంగా భగవంతుని సాన్నిధ్యమును అనుభవింపుచూ పూజింపవలెను. ఇట్టి ప్రేమపూర్వక భక్తిపూజను వాత్సల్యభరిత హృదయుడగు భగవంతుడు స్వయంగా విచ్చేసి స్వీకరించును అని విశ్వసించుటలో ఎంతమాత్రము సందేహము అక్కరయేలేదు.[2]

ఇందులో పురుషసూక్తముతో కూడిన దేవతార్చన విధానము వేదమంత్ర సహితంగా చేర్చబడినది.[3] పంచ పంచాయతనపూజలో శివపంచాయతనమునకే ఎక్కువ ప్రాధాన్యత నీయబడినందున శివపంచాయతన పూజ[4] చేర్చబడినది.

---

1. అయం వినైవ మంత్రేణ పుణ్యరాశిః ప్రకీర్తితః ।
   స్యాదయం మంత్రయుక్తశ్చేత్ పుణ్యం శతగుణోత్తరమ్ ॥ *(వీ.మి.పూ.ప్రకా)*
2. సీ॥ మాధవా! మాకోర్కె మన్నించు నీమది కొబ్బరికాయల కొరకుగాదు,
   దేవ! మా కష్టాలుదీర్చు నీవైఖరి ముడుపు రూపాయికి మురిసికాదు,
   కృష్ణ! మమ్మనిశమ్ము కృపజూతు వదిజూడ దండాలకాసించి యుండి కాదు,
   పక్షివాహన! మమ్ము రక్షింతువదిగూడ ప్రతిఫలమునకు లోబడుటగాదు,
   గీ॥ కారణములేకగల్గు నీ కరుణ యొకటె కారణములేదు వేరొండు కారణమ్ము,
   భక్తమందార! వాత్సల్య భరితహృదయ! పరమ కరుణాంతరంగ! శ్రీపాండురంగ!
   (శ్రీపాండురంగశతకము-76)
3. పుట సంఖ్య 364 చూడుము.
4. పుట సంఖ్య 327 చూడుము.

పూజలన్నింటిలో కెల్ల 'మానసికపూజ'కు అత్యధిక ప్రాధాన్యమునీయబడినది. కావున మానసిక పూజావిధానమును గురించి సంక్షిప్తముగా పరిచయము చేసి, రాగభావయుక్తముగా పాడుకొనుచు మానసికముగా భగవదారాధన చేయుచూ అమందానందమును పొందుటకుగాను 'షోడశోపచారములతో కూడిన పూజపాట'[1] కూడా అందరికి ఎంతో ఉపయోగకరముగా ఉండగలదను తలంపుతో ఈ గ్రంథమునందు చేర్చబడినది.

గృహమందిరములోగల పంచదేవపూజ

తమ ఇంటిలోగల పూజాగృహమునందు ప్రవేశించుటకు ముందు, ప్రవేశద్వారము ముందర ఆచమనమును చేసి మూడుమార్లు కరతాళధ్వని చేసి, వినమ్రతాభావముతో దేవమందిరములోనికి ప్రవేశించవలయును. కరతాళ ధ్వని చేయుటకు లేదా చప్పట్లు కొట్టుటకు ముందుగా దిగువనీయబడిన వినియోగ సహితముగ మంత్రమును పఠించవలయును.

అపసర్పంత్వితి మంత్రస్య । వామదేవ ఋషిః । శివో దేవతా । అనుష్టుప్ ఛందః । భూతాది విఘ్నోత్సాదనే వినియోగః ॥ (భూతోత్సాదన మంత్రము)

ఓం అపసర్పంతు తే భూతా యే భూతా భూతలే స్థితాః ।[2]
యే భూతా విఘ్నకర్తారః తే నశ్యంతు శివాజ్ఞయా ॥

శుభాభ్యుదయార్థం .... శుభతిథౌ (శుభే శోభనే ముహూర్తే) శ్రీమాన్ .... గోత్రః .... శర్మాభిధేయోఽహం శ్రీమతః .... గోత్రస్య .... శర్మాభిధేయస్య - మమ ధర్మపత్నీ సమేతస్య మమ ఉపాత్త దురితక్షయద్వారా, అస్మాకం సకుటుంబానాం శ్రుతిస్మృతి పురాణోక్త ఫలప్రాప్త్యర్థం, క్షేమ స్థైర్య ధైర్య వీర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, మనోవాంఛా ఫలసిద్ధ్యర్థం, సమస్తాభ్యుదయార్థం చ అముక దేవతా ముద్దిశ్య। అముక, దేవతా ప్రీత్యర్థం । సంభవద్భిర్ ద్రవ్యైః సంభవద్భిదుపచారైః సంభవితా నియమేన పురుషసూక్త విధానేన భక్తిపూర్వక యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే ॥ శరీర శుద్ధ్యర్థం పురుషసూక్త న్యాసం కరిష్యే ॥ తదాదౌ కలశ శంఖ గణాధిపతి పూజనం చ కరిష్యే ॥

అస్యశ్రీ పురుషసూక్తస్య మహామంత్రస్య । నారాయణ ఋషిః । శ్రీ పురుషోత్తమో దేవతా । అనుష్టుప్ ఛందః । అంత్యా త్రిష్టుప్ । న్యాంగన్యాసే వినియోగః ॥

కరన్యాసః

ఓం నారాయణాయ నమః । అంగుష్ఠాభ్యాం నమః ।
ఓం మాధవాయ నమః । తర్జనీభ్యాం నమః ।

ఓం హృషీకేశాయ నమః । మధ్యమాభ్యాం నమః ।
ఓం జనార్దనాయ నమః । అనామికాభ్యాం నమః ।
ఓం విష్ణవే నమః । కనిష్ఠికాభ్యాం నమః ।
ఓం పురుషోత్తమాయ నమః । కరతలకరపృష్ఠాభ్యాం నమః ।

అంగన్యాసః

1. మూర్ధ్ని-కేశవాయ నమః । 7. కంఠే-త్రివిక్రమాయ నమః
2. లలాటే-నారాయణాయ నమః । 8. భుజయోః-వామనాయ నమః
3. కర్ణయోః-మాధవాయ నమః । 9. హృది-శ్రీధరాయ నమః
4. నేత్రయోః-గోవిందాయ నమః । 10. నాభౌ-హృషీకేశాయ నమః ।
5. ఘ్రాణే-విష్ణవే నమః । 11. కట్యాం-పద్మనాభాయ నమః
6. ముఖే-మధుసూదనాయ నమః । 12.పాదయోః-దామోదరాయ నమః ।

పురుషసూక్త మంత్ర పూర్వక అంగన్యాసః[1]

ఓం సహస్రశీర్షా పురుషః । సహస్రాక్షస్సహస్రపాత్ ।
స భూమిం విశ్వతో వృత్వా । అత్యతిష్ఠద్దశాంగులమ్ ॥
వామకరాయ నమః ॥ ౧ ॥

ఓం పురుష ఏవేదగ్ం సర్వమ్ । యద్భూతం యచ్చ భవ్యమ్ ।
ఉతామృతత్వ స్యేశానః । యదన్నేనాతిరోహతి ॥
దక్షిణకరాయ నమః ॥ ౨ ॥

ఓం ఏతావానస్య మహిమా । అతో జ్యాయాగ్శ్చ పూరుషః ।
పాదోఽస్య విశ్వా భూతాని । త్రిపాదస్యామృతం దివి ॥
వామపాదాయ నమః ॥ ౩ ॥

ఓం త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః । పాదో ఽస్యేహాభవాత్పునః ।
తతో విష్వఙ్వ్యక్రామత్ । సాశనానశనే అభి ॥
దక్షిణ పాదాయ నమః ॥ ౪ ॥

---

1. వామహస్తే సహస్రేతి పురుష ఏవేతి దక్షిణే ।
ఏతావాన్వామపాదే చ త్రిపాదూర్ధ్వేతి దక్షిణే ॥

ఓం తస్మాద్విరాడజాయత । విరాజో అధిపూరుషః ।
స జాతో అత్యరిచ్యత । పశ్చాద్భూమి మథో పురః ॥
వామ జంఘాయ నమః ॥ ౭ ॥[1]

ఓం యత్పురుషేణ హవిషా । దేవా యజ్ఞమతన్వత ।
వసంతో అస్యాఽసీదాజ్యమ్ । గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః ॥
దక్షిణ జంఘాయ నమః ॥ ౬ ॥

ఓం సప్తాస్యాసన్పరిధయః । త్రిస్సప్తసమిధః కృతాః ।
దేవా యద్యజ్ఞం తన్వానాః । అబధ్నన్పురుషం పశుమ్ ॥
గుహ్యాయ నమః ॥ ౭ ॥

ఓం తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ । పురుషం జాత మగ్రతః ।
తేన దేవా అయజంత । సాధ్యా ఋషయశ్చ యే ॥
నాభ్యై నమః ॥ ౮ ॥

ఓం తస్మాద్యజ్ఞాత్సర్వహుతః । సంభృతం పృషదాజ్యమ్ ।
పశూగ్స్తాగ్శ్చక్రే వాయవ్యాన్ । ఆరణ్యాన్గ్రామ్యాశ్చ యే ॥
హృదయాయ నమః ॥ ౯ ॥[2]

ఓం తస్మాద్యజ్ఞాత్సర్వహుతః । ఋచస్సామాని జజ్ఞిరే ।
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ । యజుస్తస్మాదజాయత ॥
కంఠాయ నమః ॥ ౧౦ ॥

ఓం తస్మాదశ్వా అజాయంత । యే కే చోభయాదతః ।
గావో హ జజ్ఞిరే తస్మాత్ । తస్మాజ్జాతా అజావయః ॥
వామ బాహవే నమః ॥ ౧౧ ॥

---

1. శ్లో॥ తస్మాద్విరా ద్వామజంఘే యత్పురుష మితి దక్షిణే ।
సప్తాస్యాసన్ గుహ్యదేశే తం యజ్ఞం నాభిదేశతః ॥

2. శ్లో॥ తస్మా ద్యజ్ఞా ద్ధృదిస్థానే తస్మా ద్యజ్ఞా చ్చ కంఠతః ।
తస్మాదశ్వా వామబాహౌ యత్పురుష మితి దక్షిణే ॥

ఓం యత్పురుషం వ్యదధుః । కతిధా వ్యకల్పయన్ ।
ముఖం కిమస్య కౌ బాహూ । కావూరూ పాదావుచ్యేతే ॥
దక్షిణ బాహవే నమః ॥ ౧౨ ॥

ఓం బ్రాహ్మణోస్య ముఖమాసీత్ । బాహూ రాజన్యః కృతః ।
ఊరూ తదస్య యద్వైశ్యః । పద్భ్యాగ్ం శూద్రో అజాయత ॥
ముఖాయ నమః ॥ ౧౩ ॥[1]

ఓం చంద్రమా మనసో జాతః । చక్షో స్సూర్యో అజాయత ।
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ । ప్రాణాద్వాయు రజాయత ॥
వామ కర్ణాయ నమః ॥ ౧౪ ॥

ఓం నాభ్యా ఆసీదంతరిక్షమ్ । శీర్ష్ణోద్యౌ స్సమవర్తత ।
పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్ । తథా లోకాగ్ం అకల్పయన్ ।
దక్షిణ కర్ణాయ నమః ॥ ౧౫ ॥

ఓం వేదాహ మేతం పురుషం మహాంతమ్ ।
ఆదిత్యవర్ణం తమసస్తు పారే ।
సర్వాణి రూపాణి విచిత్య ధీరః ।
నామాని కృత్వాఽ భివదన్ యదాస్తే ॥
వామ నేత్రాయ నమః ॥ ౧౬ ॥

ఓం ధాతా పురస్తాద్యముదాజహార ।
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః ।
తమేవం విద్వా నమృత ఇహ భవతి ।
నాన్యః పన్థా అయనాయ విద్యతే ॥
దక్షిణ నేత్రాయ నమః ॥ ౧౭ ॥[2]

1. శ్లో॥ బ్రాహ్మణోఽస్య ముఖే న్యస్య చంద్రమా వామకర్ణతః ।
నాభ్యా ఆసీ దక్షిణే తు వేదాహం వామనేత్రకే ॥

2. శ్లో॥ ధాతా పురస్తా ద్దక్షిణే చ యజ్ఞేన శిరసి వ్యసేత్ ॥

ఓం యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః
తాని ధర్మాణి ప్రథమా న్యాసన్।
తే హ నాకం మహిమానస్సచన్తే
యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః॥

శిరసే నమః॥ ౧౮॥

షడంగన్యాసః[1]

అతో దేవా అవన్తునో యతో విష్ణు ర్విచక్రమే। పృథివ్యాస్సప్తధామభిః॥

హృదయాయ నమః॥ ౧

ఇదం విష్ణు ర్విచక్రమే త్రేధా నిదధే పదమ్। సమూళ్హ మస్యపాంసురే॥

శిరసే స్వాహా॥ ౨

త్రీణి పదా విచక్రమే విష్ణుర్గోపా అదాభ్యః। అతో ధర్మాణి ధారయన్॥

శిఖాయై వషట్॥ ౩

విష్ణోః కర్మాణి పశ్యత యతో వ్రతాని పస్పశే। ఇంద్రస్య యుజ్య స్సఖా॥

కవచాయ హుమ్॥ ౪

తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః। దివీవ చక్షురాతతమ్॥

నేత్రత్రయాయ వౌషట్॥ ౫

తద్విప్రాసో విపన్యవో జాగృవాం స స్సమింధతే। విష్ణోర్య త్పరమం పదమ్॥

అస్త్రాయఫట్॥ ౬

భూర్భువస్సువరో మితి దిగ్బంధః॥

---

1. ఆచారచంద్రికాయాంతు అతోదేవేతి షడంగఉక్తః॥ అతోదేవా హృదయాయ। ఇదం విష్ణు శిరసే। త్రీణిపదా శిఖాయై। విష్ణోః కర్మాణి కవచాయ। తద్విష్ణోః నేత్రత్రయాయ। తద్విప్రాసో అస్త్రాయ॥
వ్యాసస్తు యథాదేహే తథాదేవే న్యసేత్పౌరుష మిత్యాది వచనాత్ స్వాంగే దేవాంగే చ కల్ప్యః॥ (ఆచారచంద్రికా)

ధ్యానమ్

శ్లో॥ గోక్షీరాభం పుండరీకాయతాక్షం చక్రాబ్జా ద్యైర్భూషణై ర్భూషితాంగమ్ ।
శ్రీభూమిభ్యా మర్చితే యోగపీఠే యస్తం దేవం పూజయేత్ పౌరుషేణ ॥

శ్లో॥ యో జపేత్ పురుషసూక్తం త్రివారం తు దినే దినే ।
పారాయణ ఫలం తస్య వేదానాం వై సహస్రశః ॥

(పూజలో ఆచమనపాత్ర మరియు కలశపాత్ర వేరు, వేరుగా ఉండవలెను.)

కలశ పూజా - తీర్థానయనమ్

శ్లో॥ బ్రహ్మాండోదర తీర్థాని కరైః స్పృష్టాని తే రవే ।
తేన సత్యేన మే దేవ తీర్థం దేహి దివాకర ॥
క్రోం ఇత్యంకుశ ముద్రయా సూర్యమండలాత్ తీర్థా న్యాకృష్య ॥
వం ఇతి సంయోజ్య ॥

(అని అంకుశముద్ర చేత సూర్యమండలము నుండి తీర్థముల (జలముల) నాకర్షించినట్లు భావించి - కలశమునందలి జలమును అభిమంత్రణము చేయవలెను.)

శ్లో॥ యస్య కేశేషు జీమూతో నద్యః సర్వాఽఙ్గసంధిషు ।
కుక్షౌ సముద్రాశ్చత్వారః తస్మై తోయాత్మనే నమః ॥

ఓం ఇమం మే వరుణ శృధీహవ మద్యా చ మృడయ । త్వామవస్యురాచకే ॥
కలశే వరుణమావాహ్య । ఓం వం వరుణాయ నమః - పుష్పాక్షతైరభ్యర్చ్య ॥
ధేనుశంఖగారుడముద్రాః ప్రదర్శ్య ॥

తతః కలశారాధనం కరిష్యే ॥ కలశం గంధపుష్పాక్షతైరభ్యర్చ్య ॥

(అని కలశమును పుష్పాక్షతలతో పూజించి దిగువనగల శ్లోక, మంత్రములతో అభిమంత్రించ వలయును.)

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః ।
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాః స్మృతాః ॥
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా ।
ఋగ్వేదోఽథ యజుర్వేదః సామవేదోహ్యథర్వణః ॥

అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః ।
అత్ర గాయత్రీ సావిత్రీ శాంతిః పుష్టికరీ తథా ।
ఆయాంతు దేవపూజార్థం దురితక్షయ కారికాః ॥
కలశే దశకళాత్మనే వహ్ని మండలమావాహయామి ।
మధ్యే ద్వాదశకళాత్మనే సూర్య మండలమావాహయామి ।
ఆధారే షోడశకళాత్మనే చంద్రమండలమావాహయామి ।

ఓం ఇమం మే గంగే యమునే సరస్వతి శుతుద్రి స్తోమం సచతా పరుష్ణ్యా ।
అసిక్న్యా మరుద్వృధే వితస్తయార్జీకీయే శృణుహ్యా సుషోమయా ॥
ఓం ఆకలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే । ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే ॥
ఓం ఆపో వా ఇదగ్ం సర్వం విశ్వా భూతా న్యాపః ప్రాణా వా ఆపః పశవ ఆపోఽన్నమాపోఽమృత మాపస్సమ్రా డాపో విరాడాప స్స్వరా డాపశ్ఛందాగ్ స్యాపో జ్యోతీగ్ష్యాపో యజూగ్ష్యాప స్సత్యమాప స్సర్వా దేవతా ఆపో భూర్భువస్సువ రాప ఓమ్ ॥

శ్లో॥ గంగే! చ యమునే! కృష్ణే! గోదావరి! సరస్వతి!
నర్మదే! సింధుకావేర్యా! జలేఽస్మిన్ సన్నిధిం కురు ॥

ప్రణవేన దశవారాన్ అభిమంత్ర్య । గాయత్రీం త్రివారం జపేత్ - అనగా ప్రణవము (ఓంకారము)తో పదిసార్లు అభిమంత్రించి గాయత్రిని ముమ్మారు జపింపవలయును.)

ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్ (10)

ఓం భూర్భువస్సువః । ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥ (ఏవం త్రిః)

శంఖ చక్ర యోని సురభి ముద్రాన్ ప్రదర్శ్య । అస్త్రయా దశదిగ్బంధః । కూర్మముద్రయా కలశోదకం ప్రచ్ఛాద్య ॥ అనగా - శంఖ, చక్ర, యోని, సురభి ముద్రలను ప్రదర్శించి "అస్త్రాయఫట్" అని దశదిగ్బంధనము గావించి, కూర్మముద్రచే కలశోదకమును కప్పి ఈ క్రింది మంత్రముతో అభిమంత్రించవలెను.

శ్లో॥ అత్ర గాయత్రి! సావిత్రి! శాన్తి పుష్టికరీశ్వరి ।
ఆయాంతు దేవ పూజార్థం దురితక్షయ కారకాః ॥
కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య । దేవం, ఆత్మానం చ సంప్రోక్ష్య॥

॥ ఇతి కలశపూజా ॥

అథ శంఖ పూజా

తదంగ శంఖపూజాం కరిష్యే ॥

కలశోదకేన శంఖమాపూర్య - శంఖం ప్రక్షాళ్య - పునః శంఖం పూరయిత్వా – (కలశములోని జలముచే శంఖము నింపి ఆ నీటితోనే శంఖమును కడుగవలెను. తిరిగి వేరే ఉదకముతో శంఖమును నింపవలెను. తర్వాత క్రింది మంత్రములతో దేవతా ఆవాహనము చేయవలెను.)

శంఖమూలే (పీఠే) బ్రహ్మాణ మావాహయామి ॥

శంఖ హృదయే ఆదిత్య మావాహయామి ॥

శంఖ మధ్యే చంద్రమావాహయామి ॥

శంఖాగ్రే గంగా సరస్వతీం ఆవాహయామి ॥[1]

శంఖం గంధ పుష్పాక్షతై రభ్యర్చ్య ॥

(గంధ పుష్పాక్షతలచే శంఖమును పూజించి, చేతిలో పట్టుకొని ఈ క్రింది శ్లోక త్రయముచే ధ్యానము చేయవలయును.)

ధ్యానమ్

శ్లో॥ త్వం పురా సాగరోత్పన్నో విష్ణునా విధృతః కరే ।
సర్వదేవ హితార్థాయ పాంచజన్య! నమోఽస్తు తే ॥ 1

శ్లో॥ శంఖం చంద్రార్క దైవత్యం వరుణం చాధిదైవతమ్ ।
పృష్ఠే ప్రజాపతిం విద్యా దగ్రే గంగాం సరస్వతీమ్ ॥ 2

1. శంఖాగ్రే సోమమావాహయామి ॥ (పాఠాంతరము)

శ్లో॥ పృథివ్యాం యాని తీర్థాని వాసుదేవస్య చాజ్ఞయా ।
శంఖే తిష్ఠంతి సర్వాణి తస్మాత్ శంఖం ప్రపూజయేత్ ॥ 3

అథ శంఖోదకేన పూజోప (యాగోప) కరణ ద్రవ్యాణి దేవ మాత్మానం చ సంప్రోక్ష్య కించిదుదకం కలశే నిక్షిప్య । శేషమీశాన్యదేశే విసృజ్య ॥ (వివిధ దేవతలను ఆవాహనము చేసిన జలముచేత పూజకు ఉపయోగించెడు పాత్రలు, ద్రవ్యములయందు, దేవుని, తనను ప్రోక్షించుకొని, కొంచెము కలశమునందు పోసి, మిగిలిన జలమును ఈశాన్యమువైపు పడవేయవలెను.)

పునః ప్రణవేన ద్వాదశవారం పూరయిత్వా । త్రిః గాయత్ర్యాభిమంత్ర్య। దేవస్యపురతః ఉదగగ్రే శంఖం స్థాపయేత్ ॥

శంఖముద్రాం ప్రదర్శ్య - (మరల పండ్రెండు మార్లు ప్రణవమును చెప్పుచూ శంఖమును ఉదకముచేత నింపవలెను. తదుపరి గాయత్రీ మంత్రముచేత మూడుమార్లు అభిమంత్రించి, దేవుని ఎదుట కూర్మపీఠమునందు ఉత్తరాగ్రముగా శంఖమును ఉంచవలెను. శంఖముద్రను ప్రదర్శించి క్రింది మంత్రమును చెప్పవలెను.)

ఓం పాంచజన్యాయ విద్మహే । పావమానాయ ధీమహి ।
తన్న శ్శంఖః ప్రచోదయాత్ ॥

॥ ఇతి శంఖపూజా ॥

అథ శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే ॥

(గణపతిపూజా విధానము 332వపుటలో ఇవ్వబడినది. గమనింపగలరు.)

❖ ❖ ❖

పీఠ పూజా

తతః పీఠపూజాం కుర్యాత్ ॥ (ఈ క్రింది వాక్యములతో పీఠపూజయు, ద్వారపూజయు పుష్పాక్షతలచే చేయవలయును.)

ఆధార శక్త్యై నమః । మూల ప్రకృత్యై నమః । మత్స్యాయ నమః । కూర్మాయ నమః । వరాహాయ నమః । అనంతాయ నమః । శేషాయ నమః గరుడాయ నమః ॥

అథ ప్రాగాదిద్వార పూజా

ప్రాగ్ద్వారే - ద్వారశ్రియై నమః । ధాత్రే నమః । విధాత్రే నమః ॥ దక్షిణ ద్వారే - ద్వారశ్రియై నమః । చండాయ నమః । ప్రచండాయ నమః ॥

పశ్చిమద్వారే - ద్వారశ్రియై నమః । జయాయ నమః । విజయాయ నమః ॥ ఉత్తరద్వారే - ద్వారశ్రియై నమః । బలాయ నమః । ప్రబలాయ నమః ॥ మధ్యే - చిచ్ఛక్త్యై నమః । మాయాశక్త్యై నమః । గంగాయై నమః । యమునాయై నమః । ధర్మాయ నమః । జ్ఞానాయ నమః । వైరాగ్యాయ నమః । పత్రేభ్యో నమః । దళేభ్యో నమః । కేసరేభ్యో నమః । వహ్ని మండలాయ నమః । సూర్యమండలాయ నమః। చంద్రమండలాయ నమః । తన్మధ్యే[1] (సంకల్పిత అముక) దేవతాభ్యో నమః ॥

అథ ధ్యానమ్

శ్లో॥ శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాధారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగమ్ ।
లక్ష్మీకాంతం కమలనయనం యోగిభిర్ ధ్యాన గమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్ ॥

శ్లో॥ ధ్యాయేన్నిత్యం మహేశం రజత గిరి నిభం చారుచంద్రావతంసం
రత్నాకల్పోజ్జ్వలాఙ్గం పరశుమృగవరాభీతిహస్తం ప్రసన్నమ్ ॥
పద్మాసీనం సమంతాత్ స్తుత మమర గణైర్వ్యా ఘ్రకృత్తిం వసానం
విశ్వాద్యం విశ్వవంద్యం నిఖిల భయహరం పంచవక్త్రం త్రిణేత్రమ్ ॥
॥ శ్రీ.... అముక దేవతాభ్యో నమః – ధ్యాయామి ఇతి తత్త ద్దేవతా ధ్యానమ్॥

1. పూజ చేయుటకు సంకల్పించుకొన్న దేవత పేరును ఇచట చేర్చుకొని, చెప్పవలయును. ఉదా : శ్రీలక్ష్మీనారాయణ, భవానీశంకర, సీతారామచంద్ర మొ॥వి. అనంతరము అట్టి దేవతా ధ్యానమునే చేయవలెను.

ఆవాహనమ్

సహస్రశీర్షేత్యావాహనమ్

ఓం సహస్రశీర్షా పురుషః । సహస్రాక్షస్సహస్రపాత్ ।
స భూమిం విశ్వతో వృత్వా । అత్యతిష్ఠద్దశాంగులమ్ ॥

శ్లో॥ ఆగచ్ఛ దేవదేవేశ! తేజోరాశే! జగత్పతే! ।
క్రియమాణాం మయా పూజాం గృహాణ సురసత్తమ ॥
శ్రీ ...అముకదేవతాభ్యో నమః -
ఆవాహనార్థే పుష్పాంజలిం సమర్పయామి॥[1]

ఆసనమ్

పురుష ఏవేదమిత్యాసనమ్

ఓం పురుష ఏవేదగ్ం సర్వమ్ । యద్భూతం యచ్చ భవ్యమ్ ।
ఉతామృతత్వ స్యేశానః । యదన్నేనాతిరోహతి ॥ 2 ॥

శ్లో॥ నానారత్నసమాయుక్తం కార్తస్వర విభూషితమ్ ।
ఆసనం దేవదేవేశ! ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ.. అముక దేవతాభ్యో నమః ।
నవరత్నఖచిత స్వర్ణసింహాసనం సమర్పయామి ॥

పాద్యమ్

ఏతావాన స్యేతి పాద్యమ్

ఓం ఏతావానస్య మహిమా । అతో జ్యాయాగ్శ్చ పూరుషః ।
పాదోఽస్య విశ్వా భూతాని । త్రిపాదస్యామృతం దివి ॥ 3 ॥

శ్లో॥ పాద్యం గృహాణ దేవేశ సర్వక్షేమ సమర్థ భో! ।
భక్త్యా సమర్పితం దేవ! లోకనాథ! నమోఽస్తు తే ॥
శ్రీ... అముక దేవతాభ్యో నమః - పాదయోః పాద్యం సమర్పయామి ॥

---

1. శాలగ్రామార్చనే నైవ ఆవాహనవిసర్జనే । ఆవాహన ఋచాదద్యాత్ పూర్వం పుష్పాంజలిం హరేః । అంతే పుష్పాంజలిం దద్యాద్యాగ సంపూర్తి హేతవే॥ ప్రతిమా పట్టయంత్రాణాం నిత్యం స్నానం న కారయేత్ । కారయే త్పర్వదివసే యథామలనివారణమ్ ॥ అన్యత్రావాహనం విహితమేవ ॥

అర్ఘ్యమ్

త్రిపాదూర్ధ్వ ఇత్యర్ఘ్యమ్

ఓం త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః। పాదో౽స్యేహాభవాత్పునః।
తతో విష్వఙ్వ్యక్రామత్। సాశనానశనే అభి ॥ 4 ॥

శ్లో॥ నమస్తే దేవదేవేశ! నమస్తే ధరణీధర!।
నమస్తే జగదాధార! అర్ఘ్యం నః ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ.... అముక దేవతాభ్యో నమః - హస్తయోః అర్ఘ్యం సమర్పయామి ॥

ఆచమనమ్

తస్మాద్విరాడిత్యాచమనమ్

ఓం తస్మాద్విరాడజాయత। విరాజో అధిపూరుషః।
స జాతో అత్యరిచ్యత। పశ్చాద్భూమి మథో పురః ॥

శ్లో॥ కర్పూరవాసితం తోయం మందాకిన్యాః సమాహృతమ్।
ఆచమ్యతాం జగన్నాథ! మయాదత్తం హి భక్తితః ॥

శ్రీ... అముక దేవతాభ్యో నమః - ముఖే ఆచమనీయం సమర్పయామి ॥

మధుపర్కమ్

శ్లో॥ మధ్వాజ్యదధిసంయుక్తం స్వర్ణపాత్రే ప్రతిష్ఠితమ్।
మధుపర్కం గృహాణ త్వం దేవదేవ! నమో౽స్తు తే ॥

శ్రీ ... అముక దేవతాభ్యో నమః - మధుపర్కం సమర్పయామి ॥

స్నానమ్

యత్పురుషేణేతి స్నానమ్

ఓం యత్పురుషేణ హవిషా। దేవా యజ్ఞమతన్వత।
వసంతో అస్యా౽సీదాజ్యమ్। గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః ॥

శ్లో॥ తీర్థోదకైః కాంచనకుంభసంస్థైః సువాసితై ర్దేవ కృపారసార్ద్రైః।
మయా౽ర్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జ నిష్ఠ్యూత నదీ ప్రవాహ ॥

శ్రీ ......అముక దేవతాభ్యో నమః - (మలాపకర్షణ) స్నానం సమర్పయామి॥

అథ పంచామృత స్నానమ్

శ్లో॥ పయో దధి ఘృతం చైవ మధు చ శర్కరాऽన్వితమ్ ।
పంచామృతం మయాऽऽనీతం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ .... అముక దేవతాభ్యో నమః - పంచామృతైః స్నాపయిష్యే ॥

॥ పయః స్నానమ్ ॥ (పాలతో అభిషేకము చేయవలెను.)

ఓం ఆప్యాయస్వ సమేతు తే విశ్వతః సోమ వృష్ణియం ।
భవా వాజస్య సంగధే ॥ ఇతి క్షీరేణ స్నపయామి ॥

శ్లో॥ కామధేనోః సముద్భూతం దేవర్షి పితృతృప్తిదమ్ ।
పయోదదామి దేవేశ! స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ .... అముక దేవతాభ్యో నమః - స్నానార్థే పయః స్నానం సమర్పయామి॥
పయఃస్నానానంతరం ఆపోహిష్ఠేతి శుద్ధోదకస్నానం సమర్పయామి ॥

॥ దధిస్నానమ్ ॥ (పెరుగుతో స్నానము చేయించవలెను.)

ఓం దధిక్రావ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః ।
సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్ ॥
ఇతి దధ్నా స్నపయామి ॥

శ్లో॥ చంద్రమండల సంకాశం సర్వదేవ ప్రియం దధి ।
స్నానార్థం తే మయాదత్తం ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ .... అముక దేవతాభ్యో నమః - దధిస్నానం సమర్పయామి ॥
దధిస్నానానంతరం ఆపోహిష్ఠేతి శుద్ధోదక స్నానం సమర్పయామి ॥

॥ ఆజ్యస్నానమ్ ॥ (నేతితో అభిషేకింపవలెను)

ఓం శుక్రమసి జ్యోతిరసి తేజో సి దేవో వః సవితోత్పునా
త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోః సూర్యస్య రశ్మిభిః ॥
ఇతి ఆజ్యేన స్నపయామి ॥

(ఓం ఘృతం మిమిక్షే ఘృతమస్య యోనిర్ ఘృతే శ్రితో ఘృతమ్ వస్యధామ।
అనుష్వధమావహమాదయస్వ స్వాహా కృతం వృషభవక్షి హవ్యమ్ ॥)

శ్లో॥ ఆజ్యం సురాణామాహార ఆజ్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ।
ఆజ్యం పవిత్రం పరమం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ .... అముక దేవతాభ్యో నమః - ఆజ్యస్నానం సమర్పయామి ॥
ఆజ్య స్నానానంతరం ఆపోహిష్ఠేతి శుద్ధోదక స్నానం సమర్పయామి ॥

॥ మధుస్నానమ్ ॥ (తేనెతో అభిషేకము చేయవలెను.)

ఓం మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః । మాధ్వీర్నస్సంత్వోషధీః ।
మధునక్తముతోషసి మధుమత్పార్థివగ్ం రజః ।
మధు ద్యౌ రస్తు నః పితా ।
మధుమాం నో వనస్పతిర్మధుమాగ్ం అస్తు సూర్యః ।
మాధ్వీర్గావో భవంతు నః ॥ ఇతి మధునా స్నపయామి ॥

శ్లో॥ సర్వౌషధి సముత్పన్నం పీయూష సదృశం మధు ।
స్నానార్థం తే ప్రయచ్ఛామి గృహాణ పరమేశ్వర ॥
శ్రీ ..... అముక దేవతాభ్యో నమః - మధుస్నానం సమర్పయామి ॥
మధుస్నానానంతరం ఆపోహిష్ఠేతి శుద్ధోదక స్నానం సమర్పయామి ॥

॥ శర్కరా స్నానమ్ ॥ (చక్కెరతో అభిషేకింపవలెను.)

ఓం స్వాదుః పవస్వ దివ్యాయజన్మనే స్వాదురింద్రాయ సుహవేతునామ్నే ।
స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః ॥
ఇతి శర్కరయా స్నపయామి ॥

శ్లో॥ ఇక్షుదండ సముద్భూత దివ్యశర్కరయా హరిమ్ ।
స్నాపయామి సదా భక్త్యా ప్రీతో భవ సురేశ్వర ॥
శ్రీ ..... అముక దేవతాభ్యో నమః । శర్కరా స్నానం సమర్పయామి ॥
శర్కరా స్నానానంతరం ఆపోహిష్ఠేతి శుద్ధోదక స్నానం సమర్పయామి ॥

॥ ఇతి పంచామృత స్నానమ్ ॥

॥ ఫలోదక స్నానమ్ ॥ (నారికేళఫల జలముతో అభిషేకము చేయవలెను.)

యాః ఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చపుష్పిణీః ।
బృహస్పతి ప్రసూతా స్తానో ముఞ్చన్త్వగ్ంహసః ॥
॥ ఇతి నారికేళ ఫలోదకేన స్నపయామి ॥

శ్రీ ..... అముక దేవతాభ్యో నమః - నారికేళ ఫలోదకస్నానం సమర్పయామి॥
నారికేళ ఫలోదక స్నానానంతరం ఆపోహిష్ఠేతి శుద్ధోదకస్నానం సమర్పయామి ॥

॥ శుద్ధోదక స్నానమ్ ॥ (మంచినీటితో అభిషేకము చేయవలయును)

శ్లో॥ శుద్ధం యత్ సలిలం దివ్యం గంగాజలసమం స్మృతమ్ ।
సమర్పితం మయాభక్త్యా శుద్ధస్నానాయ గృహ్యతామ్ ॥

ఓం ఆపోహిష్ఠా .... థా చ నః ॥

పురుషాది పంచసూక్తైః, నమక చమకేన చ అభిషేకం కుర్యాత్ ॥[1]

శ్రీ ... అముక దేవతాభ్యోనమః - మహాభిషేక స్నానం సమర్పయామి ॥
స్నానాంతే ఆచమనీయం సమర్పయామి ॥[2]

వస్త్రమ్

సప్తాస్యాసన్నితి వస్త్రమ్

ఓం సప్తాస్యాసన్పరిధయః । త్రిస్సప్తసమిధః కృతాః ।
దేవా యద్యజ్ఞం తన్వానాః । అబధ్నన్పురుషం పశుమ్ ॥

శ్లో॥ సర్వభూషాఽధికే సౌమ్యే లోకలజ్జా నివారణే ।
మయోపపాదితే తుభ్యం వాససీ ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ .... అముక దేవతాభ్యోనమః - వస్త్రయుగ్మం సమర్పయామి ॥
వస్త్రాంతే ఆచమనీయం సమర్పయామి ॥

యజ్ఞోపవీతమ్

తం యజ్ఞమితి యజ్ఞోపవీతమ్

ఓం తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ । పురుషం జాత మగ్రతః ।
తేన దేవా అయజంత । సాధ్యా ఋషయశ్చ యే ॥

---

1. స్నానేఽధూపే చ దీపేచ ఘంటాదేర్నాదమాచరేత్ ॥ (స్నాన, ధూప, దీప సమయములందు ఘంటానాదము చేయవలెను.) పంచసూక్తములు, నమక చమకములను పుట సంఖ్య 777, 799లలో చూడుము.

2. స్నానే వస్త్రే చ నైవేద్యేదద్యాదాచమనం తథా । చకారా ద్యజ్ఞోపవీతాంతేఽపి ఆచమనం దద్యాత్ ॥ స్నానము, వస్త్రము, నైవేద్యము, యజ్ఞోపవీతము, సమర్పించినప్పుడు ఆచమనమును సమర్పింపవలెను.
(ఋగ్వే, బ్రహ్మకర్మ సముచ్చయః, ఉపచారదర్పణమ్)

శ్లో॥ దేవదేవ! నమస్తేఽస్తు త్రాహిమాం భవసాగరాత్।
బ్రహ్మసూత్రం సోత్తరీయం గృహాణ పురుషోత్తమ ॥
శ్రీ .... అముక దేవతాభ్యోనమః - యజ్ఞోపవీతం సమర్పయామి ॥
యజ్ఞోపవీతాంతే ఆచమనీయం సమర్పయామి ॥

ఆభరణమ్

తస్మాద్యజ్ఞాదితి ఆభరణమ్

ఓం తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। సంభృతం పృషదాజ్యమ్।
పశూగ్ంస్తాగ్ంశ్చక్రే వాయవ్యాన్। ఆరణ్యాన్గ్రామ్యాశ్చ యే ॥

శ్లో॥ అలంకారాన్ మయాదేవ సువర్ణేన వినిర్మితాన్।
ప్రీత్యర్థం తవ దేవేశ భూషణం ప్రతిగృహ్యతామ్ ॥

శ్లో॥ కేయూరకటకే చైవ హస్తే చిత్రాఽంగులీయకమ్।
మాణిక్యేల్లాపి మకుటం కుండలే హార శోభితమ్ ॥

శ్లో॥ వాభౌ వాయకరత్నం చ నూపురే పాదపద్మయోః।
అంగులీ ముద్రికా శ్చైవ గృహ్యంతా మస్మదర్పితాః ॥
శ్రీ .... అముక దేవతాభ్యోనమః - నానావిధ ఆభరణాని సమర్పయామి ॥

గంధమ్

తస్మాద్యజ్ఞాదితి గంధమ్

ఓం తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। ఋచస్సామాని జజ్ఞిరే।
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్। యజుస్తస్మాదజాయత ॥

శ్లో॥ కస్తూరికా కర్దమ చందనాని కాశ్మీర సంయోజిత గంధసారైః।
విలేపనం స్వీకురు దేవదేవ! శ్రీదేవి వక్షోజ విలేపితాంగ ॥

శ్లో॥ శ్రీఖండం చందనం దివ్యం గంధాఽఢ్యం సుమనోహరమ్।
విలేపనం సురశ్రేష్ఠ చందనం ప్రతిగృహ్యతామ్ ॥

ఓం గంధద్వారాం .... శ్రియమ్ ॥
శ్రీ .... అముక దేవతాభ్యో నమః - శ్రీగంధం సమర్పయామి ॥

అక్షతాన్

శ్లో॥ అక్షతాస్తండులాః శుభ్రాః కుంకుమేన విరాజితాః ।
మయా నివేదితా భక్త్యా గృహాణ పరమేశ్వర ॥
శ్రీ..... అముక దేవతాభ్యోనమః - అలంకరణార్థే అక్షతాన్ సమర్పయామి॥

పరిమళ ద్రవ్యమ్

శ్లో॥ దివ్యగంధ సమాయుక్తం నానాపరిమళాఽన్వితమ్ ।
గంధద్రవ్యమిదం భక్త్యా దత్తం స్వీకురు శోభనమ్ ॥
శ్రీ ... అముకదేవతాభ్యోనమః - సుగంధ పరిమళద్రవ్యాణి సమర్పయామి॥

పుష్పమ్

తస్మాదశ్వా ఇతి పుష్పమ్
ఓం తస్మాదశ్వా అజాయంత । యే కే చోభయాదతః ।
గావో హ జజ్ఞిరే తస్మాత్ । తస్మాజ్జాతా అజావయః ॥
శ్లో॥ మాల్యాఽదీని సుగంధీని మాలత్యాఽదీని వై ప్రభో! ।
మయా హృతాని పూజార్థం పుష్పాణి ప్రతిగృహ్యతామ్ ॥
శ్లో॥ చామంతికా వకుళ చంపక పాటలాబ్జ
పున్నాగ జాజి కరవీర రసాలపుష్పైః ।
బిల్వ ప్రవాళ తులసీదళ మల్లికాభిః
త్వాం పూజయామి జగదీశ్వర! మే ప్రసీద ॥
ఓం ..... అముక దేవతాభ్యోనమః - నానావిధ విచిత్ర పరిమళ
పత్రపుష్పాణి సమర్పయామి ॥

(కేశవాది చతుర్వింశతి నామములతో లేదా అష్టోత్తరశత నామావళితో లేదా సహస్రనామావళితో పుష్పములను అర్పించవలయును.)[1]

---

1. నామావళులను పుట సంఖ్య 354-363వరకు చూడుము.

ధూపమ్

యత్పురుషమితి ధూపమ్

ఓం యత్పురుషం వ్యదధుః । కతిధా వ్యకల్పయన్ ।
ముఖం కిమస్య కౌ బాహూ । కావూరూ పాదావుచ్యేతే ॥

శ్లో॥ వనస్పతి రసోద్భూతో గంధాఽఢ్యో గంధ ఉత్తమః ।
ఆఘ్రేయః సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ .... అముక దేవతాభ్యో నమః - ధూపమాఘ్రాపయామి ॥

దీపమ్

బ్రాహ్మణోఽస్యేతి దీపమ్

ఓం బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్ । బాహూ రాజన్యః కృతః ।
ఊరూ తదస్య యద్వైశ్యః । పద్భ్యాగ్ం శూద్రో అజాయత ॥

శ్లో॥ ఆజ్యం సువర్తి సంయుక్తం వహ్నినాయోజితం మయా ।
దీపం గృహాణ దేవేశ! త్రైలోక్యతిమిరాపహ ॥
భక్త్యాదీపం ప్రయచ్ఛామి దేవాయపరమాత్మనే ।
త్రాహిమాం నరకాద్ఘోరాద్దీపోయం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ .... అముక దేవతాభ్యోనమః - దీపం దర్శయామి ॥
ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ॥

నైవేద్యమ్

చంద్రమామనసేతి నైవేద్యమ్

ఓం చంద్రమా మనసో జాతః । చక్షో స్సూర్యో అజాయత ।
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ । ప్రాణాద్వాయు రజాయత ॥

శ్లో॥ సౌవర్ణస్థాలిమధ్యే మణిగణఖచితే గోఘృతాఽక్తాన్ సుపక్వాన్
భక్ష్యాన్ భోజ్యాంశ్చ లేహ్యానపరిమితరసాన్ చోష్యమన్నం నిధాయ ।
నానాశాకైరుపేతం దధిమధుసగుడక్షీరపానీయయుక్తం
తాంబూలం చాఽపివిష్ణో! ప్రతిదివసమహం మానసే కల్పయామి ॥

శ్లో॥ నైవేద్యం గృహ్యతాం దేవ! భక్తిం మే హ్యచలాం కురు ।
ఈప్సితం మే వరం దేహి పరత్ర చ పరాంగతిమ్ ॥

శ్లో॥ శర్కరా ఖండ ఖాద్యాని దధిక్షీర ఘృతాని చ ।
ఆహారం భక్ష్యభోజ్యం చ నైవేద్యం ప్రతిగృహ్యతామ్ ॥

ఓం భూర్భువస్సువః । ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

సత్యం త్వర్తేన పరిషించామి । అమృతమస్తు । అమృతోపస్తరణమసి స్వాహా ॥

శ్రీ .... అముక దేవతాభ్యోనమః ॥ ఓం ప్రాణాయ స్వాహా । ఓం అపానాయ స్వాహా । ఓం వ్యానాయ స్వాహా । ఓం ఉదానాయ స్వాహా । ఓం సమానాయ స్వాహా॥ యథాసుఖం జుషధ్వమ్ ॥

(అని ఈ మంత్రమును పఠింపుచు నివేదనము చేయవలయును.)

శ్రీ .... అముక దేవతాభ్యో నమః - మధ్యే మధ్యే పానీయం సమర్పయామి। అమృతాపిధానమసి ॥ ఉత్తరాపోశనం సమర్పయామి । హస్త ప్రక్షాళనం సమర్పయామి । ముఖ ప్రక్షాళనం సమర్పయామి । కరోద్వర్తనం సమర్పయామి। పాద ప్రక్షాళనం సమర్పయామి । శుద్ధాచమనీయం సమర్పయామి ॥

తాంబూలమ్

నాభ్యా ఆసీ దితి తాంబూలమ్

ఓం నాభ్యా ఆసీదంతరిక్షమ్ । శీర్ష్ణోద్యౌ స్సమవర్తత ।
పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్ । తథా లోకాగ్ం అకల్పయన్ ।

శ్లో॥ పూగీఫలం మహద్దివ్యం నాగవల్లీ దళైర్యుతమ్ ।
ఏలాలవంగ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ .... అముక దేవతాభ్యో నమః - తాంబూలం సమర్పయామి ॥

ఫల సమర్పణమ్

శ్లో॥ ఇదం ఫలం మయా దేవ స్థాపితం పురతస్తవ ।
తేన మే సఫలావాప్తిర్ భవేజ్జన్మని జన్మని ॥

శ్లో॥ ఫలేన ఫలితం సర్వం త్రైలోక్యం సచరాచరమ్ ।
తస్మాత్ ఫల ప్రదానేన సఫలాస్స్యుర్ మనోరథాః ॥

శ్రీ .... అముక దేవతాభ్యో నమః - ఫలం సమర్పయామి ॥

దక్షిణా

శ్లో॥ హిరణ్యగర్భ గర్భస్థం హేమబీజం విభావసోః ।
అనంత పుణ్యఫలదమతః శాంతిం ప్రయచ్ఛ మే ॥

శ్రీ.... అముక దేవతాభ్యో నమః - సువర్ణపుష్పయుక్త దక్షిణాదీన్ సమర్పయామి ॥

నీరాజనమ్

వేదాహమేత మితి నీరాజనమ్[1]

ఓం వేదాహ మేతం పురుషం మహాంతమ్ ।
ఆదిత్యవర్ణం తమసస్తు పారే ।

---

1. బహువర్తి సమాయుక్తం జ్వలంతం కేశవోపరి ।
కుర్యాదారార్తికం యస్తు కల్పకోటిదివం వసేత్ ॥ 1
కర్పూరేణ చ యః కుర్యాత్ భక్త్యా కేశవమూర్ధని ।
ఆరాత్రికం మునిశ్రేష్ఠ ప్రవిశేత్ విష్ణుమవ్యయమ్ ॥ 2
మంత్రహీనం క్రియాహీనం యత్కృతం పూజనం హరేః ।
సర్వం సంపూర్ణతామేతి కృతే నీరాజనం హరేః ॥ 3

(పూజాంగచర్య)

అనేక వత్తులతో కూడి వెలుగుచున్న ఆరతిని కేశవునకు చూపించిన వ్యక్తి కోటికల్పములవరకు స్వర్గలోకమునందు ఉండును. మిక్కిలి భక్తిభావమును కలిగిన వ్యక్తి శ్రీకేశవమూర్తికి కర్పూర ఆరతిని ఇచ్చినచో, అతడు అవ్యయుడైన ఆ విష్ణుమూర్తినే చేరుకొనును. భగవంతుని పూజించుటలో మంత్రలోపము, క్రియాలోపము ఏది జరిగినను శ్రీహరికి (భగవంతునికి) నీరాజనమును ఇచ్చుటవలన అది సర్వమును సంపూర్తి నొందును. కావున దేవపూజలో "నీరాజనసేవ" చాలా ముఖ్యమైనదని గమనింపవలెను.

సర్వాణి రూపాణి విచిత్య ధీరః।
నామాని కృత్వాஉభివదన్ యదాస్తే॥

శ్లో॥ కదళీగర్భసంభూతం కర్పూరం తు ప్రదీపితమ్।
ఆరార్తికమహం కుర్వే పశ్య మాం వరదో భవ॥

ఆనందనీరాజనమ్

సర్వ ప్రజాం మే గోపాయ। అమృతత్వాయ జీవసే। జాతాం జనిష్యమాణాం చ। అమృతే సత్యే ప్రతిష్ఠితామ్। అథర్వ పితుం మే గోపాయ। రసమన్న మిహాయుషే। అదబ్ధాయోஉశీతతనో। అవిష న్నః పితుం కృణు। శర్గ్స్య పశూన్మే గోపాయ। ద్విపాదో యే చతుష్పదః। అష్టా శఫాశ్చ య ఇహాగ్నే। యే చైకశఫా ఆశుగాః। సప్రథ సభాంమే గోపాయ। యే చ సభ్యా స్సభా సదః। తానింద్రియావతః కురు। సర్వ మాయు రుపాసతామ్। అహే బుధ్నియ మంత్రం మే గోపాయ। య మృషయ స్త్రైవిదావిదుః। ఋుచ స్సామాని యజూగ్ంషి। సాహి శ్రీ రమృతా సతామ్॥ మానో హిగ్ంసీ జ్జాతవేదో గా మశ్వం పురుషం జగత్। అబిభ్రదగ్న ఆగహి శ్రియా మా పరిపాతయ। సమ్రాజం చ విరాజం చాభిశ్రీర్యాచనో గృహే। లక్ష్మీ రాష్ట్రస్య యాముఖే తయా మాసగ్ం సృజామసి॥

సంతత శ్రీరస్తు। సమస్త మంగళాని భవంతు॥

నిత్య శ్రీరస్తు। నిత్యమంగళాని భవంతు॥

శ్రీ ..... అముకదేవతాభ్యోనమః। ఆనందమంగళనీరాజనం సమర్పయామి॥ నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి॥

కర్పూర నీరాజనమ్

హిరణ్య పాత్రం మధోః పూర్ణం దదాతి। మధవ్యోఽసానీతి। ఏకధా బ్రహ్మణ ఉపహరతి। ఏకధైవ యజమాన అయు స్తేజో దధాతి ॥ సామ్రాజ్యం భోజ్యమ్। స్వారాజ్యం వై రాజ్యమ్। పారమేష్ఠ్యగ్ం రాజ్యమ్। మహారాజ్య మాధిపత్యమ్। అయగ్ం సముద్రపర్యాయా స్యా త్సార్వభౌమా స్సార్వాయుషా। ధాతా పరార్థాపృథివీ సముద్రపర్యన్తాయా ఏకరా డితి। యశస్కరం బలవంతం ప్రభుత్వమ్। త్వమేవ రాజ్యాధిపతి ర్బభూవ। సంకీర్ణ నాగాశ్వపతి ర్నరాణామ్। సుమఙ్గల్యం సతతం దీర్ఘమాయుః ॥

ఓం భూర్భువస్సువః। శ్రీ .... అముక నమః। కర్పూరనీరాజనం సమర్పయామి ॥ (అని కర్పూరనీరాజన మీయవలెను.) నీరాజనాన్తరం ఆచమనీయం సమర్పయామి ॥

మంత్రపుష్పమ్

ధాతా పురస్తాదితి మంత్రపుష్పమ్

ఓం ధాతా పురస్తాద్యముదాజహార।
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః।
తమేవం విద్వా నమృత ఇహ భవతి।
నాన్యః పన్థా అయనాయ విద్యతే ॥

శ్లో॥ శ్రద్ధయా సిక్తయా భక్త్యా హార్దప్రేమ్ణా సమర్పితః।
మంత్రపుష్పాంజలిశ్చాయం కృపయా ప్రతిగృహ్యతామ్ ॥

ఓం సహస్రశీర్షం దేవం .... సదాశివోమ్ ॥ (మంత్రపుష్పమును చెప్పవలెను.)[1]

శ్రీ .... అముక దేవతాభ్యో నమః - సువర్ణ దివ్యమంత్ర
పుష్పాంజలిం సమర్పయామి ॥

1. మంత్రపుష్పమును గూర్చి పుట సంఖ్య 781ను చూడుము.

ప్రదక్షిణా

శ్లో॥ యాని కాని చ పాపాని జన్మాఽంతరకృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే ॥

శ్లో॥ పాపోఽహం పాపకర్మాఽహం పాపాఽత్మా పాపసంభవః ।
త్రాహి మాం కృపయా దేవ! శరణాగతవత్సల! ॥

శ్లో॥ అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్ కారుణ్యభావేన రక్ష రక్ష జనార్దన ॥

శ్రీ ..... అముక దేవతాభ్యోనమః -ఆత్మత్రయ ప్రదక్షిణాం సమర్పయామి॥

నమస్కారాన్

యజ్ఞేన యజ్ఞమితి నమస్కారాణి
ఓం యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః
తాని ధర్మాణి ప్రథమా న్యాసన్ ।
తే హ నాకం మహిమానస్సచన్తే
యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః ॥

శ్లో॥ నమః సర్వహితార్థాయ జగదాధారహేతవే ।
సాష్టాంగోఽయం ప్రణామస్తే ప్రయత్నేన మయా కృతః ॥

శ్లో॥ నమోస్త్వనంతాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షి శిరోరుబాహవే ।
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే సహస్రకోటీ యుగధారిణే నమః॥

శ్రీ..... అముక దేవతాభ్యో నమః - శిరఃసాష్టాంగ నమస్కారాన్ సమర్పయామి॥

పునఃపూజా - ఛత్రాది సమర్పణమ్

శ్రీ .... అముక దేవతాభ్యో నమః - ఛత్రం సమర్పయామి । చామరం వీజయామి । గీతం శ్రావయామి । దర్పణం దర్శయామి । నృత్యం సమర్పయామి । నాట్యం సమర్పయామి । సమస్త రాజోపచారాన్

సమర్పయామి । సమస్త దేవోపచారాన్ సమర్పయామి । సమస్త శక్తి భక్త్యుపచారాన్ సమర్పయామి ॥

అపరాధ - క్షమా యాచన

ఓం అయం మే హస్తో భగవానయం మే భగవత్తరః । అయం మే విశ్వభేషజోఽయం
శివాభిమర్శనః ॥ అయం మాతాయం పితాయం జీవాతురాగమాత్ । ఇదం
తవ ప్రసర్పణం సుబంధవేహినిరిహి ॥

శ్లో॥ ఆవాహనం నజానామి న జానామి తవార్చనమ్ ।
పూజాం చైవ నజానామి క్షమస్వ పరమేశ్వర ॥

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం సురేశ్వర ।
యత్పూజితం మయా దేవ! పరిపూర్ణం తదస్తు తే ॥

శ్లో॥ అపరాధ సహస్రాణి క్రియం తేఽహర్నిశం మయా ।
దాసోఽయమితిమాం మత్వా క్షమస్వ పరమేశ్వర ॥
శ్రీ ..... అముక దేవతాభ్యోనమః - అపరాధ క్షమాపణం సమర్పయామి ॥

ప్రార్థన

శ్లో॥ గతం పాపం గతం దుఃఖం గతం దారిద్ర్యమేవ చ ।
ఆగతా సుఖసంపత్తిః పుణ్యాచ్చ తవదర్శనాత్ ॥

శ్లో॥ రూపందేహి జయందేహి యశోదేహి ద్విషోజహి ।
పుత్రాన్ దేహి ధనందేహి సర్వాన్ కామాంశ్చ దేహి మే ॥

శ్లో॥ యద్దత్తం శక్తిమాత్రేణ పత్రం పుష్పం ఫలం జలమ్ ।
నివేదితం చ నైవేద్యం తత్గృహాణానుకంపయా ॥
శ్రీ .... అముక దేవతాభ్యో నమః - ప్రార్థనం సమర్పయామి ॥

పూజా సమర్పణమ్

శ్లో॥ యస్మ స్మృత్యా చ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే తమచ్యుతమ్ ॥

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన ।
యత్పూజితం మయా దేవ! పరిపూర్ణం తదస్తు తే ॥

అనేన మయా యథాజ్ఞానేన యథా మిళితోపచారద్రవ్యైః భక్త్యాకృత (ధ్యాన) ఆవాహనాది షోడశోపచార పూజనేన శ్రీ..... అముక దేవతా సుప్రీత సుప్రసన్నో వరదో భవతు ॥ సర్వం శ్రీ ...అముక దేవతా దివ్య చరణారవిందార్పణమస్తు ॥

ఉద్వాసనమ్

యజ్ఞేన యజ్ఞమితి ఉద్వాసనమ్ ।

ఓం యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః
తాని ధర్మాణి ప్రథమా న్యాసన్ ।
తే హ నాకం మహిమానస్సచన్తే
యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః ॥

శ్లో॥ గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థాన జగదీశ్వర ।
భక్తాభీష్ట సమృద్ధ్యర్థం పునరాగమనాయ చ ॥

॥ శ్రీ .... అముక దేవతానం యథాస్థాన ముద్వాసయామి ॥

॥ ఇతి పురుషసూక్తవిధాన దేవతార్చనమ్ సంపూర్ణమ్ ॥(1)



1. ఏవం దేవం సంపూజ్య మాతా పితృ ప్రముఖాన్ గురూన్ పూజయేత్ । యస్యదేవే పరాభక్తిర్యథో దేవే తథా గురౌ ॥ (ఇతి శ్రుతేరితి మాధవః)

తీర్థప్రాశన విధిః

దేవతీర్థం తత్ప్రకారః

శ్లో॥ ఉదకం చందనం చక్రం శంఖం చ తులసీదళమ్ ।
ఘంటా పురుషసూక్తం చ తామ్రపాత్ర మథాష్టమమ్ ॥
సాలగ్రామ శిలాచైవ నవభి స్తీర్థముచ్యతే ॥ (పూజాపటలం)

1. గంధం 2. చక్రం 3. శంఖతీర్థం 4. తులసీదళం 5. ఘంటానాదం 6. పురుషసూక్తం 7. తామ్రపాత్రం 8. సాలగ్రామం 9. ఉదకం అను ఈ తొమ్మిదింటి మిశ్రమమునే 'తీర్థము' అని అందురు.

శంఖతీర్థ స్వీకరణ విధిః

చతుర్గుణీకృతవస్త్రే పాణిం నిధాయ తే నాదౌ
శంఖతీర్థం శిరసిధారయేత్[1]

నాలుగు మడతలు పెట్టిన వస్త్రము మీద కుడిచేతిని ఉంచి దానితో ముందుగా శంఖతీర్థమును దిగువన చెప్పిన మంత్రమును చెప్పి శిరస్సుపైన చల్లుకొన వలయును.

శంఖమధ్యే స్థితం తోయం భ్రామితం కేశవోపరి ।
అంగలగ్నం మనుష్యాణాం బ్రహ్మహత్యాయుతం దహేత్ ॥
– అనేన మంత్రేణ శంఖోదకం శిరసి ధారయేత్ ॥

తా॥ శంఖమధ్యన ఉండునదియు, కేశవ ప్రదక్షిణము చేసిన ఈ శంఖతీర్థము మనుష్యుల శరీరమును స్పృశించి పదివేల బ్రహ్మహత్యలవలన గలుగునంతటి పాతకమునైనను దహించివేయును అని మంత్రార్థము. పూజ ముగించిన పిదప పై మంత్రమును పఠింపుచు శంఖతీర్థమును శిరస్సుపైన చల్లుకొనవలయును.

---

1. శంఖోదకం శిరసి ధృత్వా । దేవతీర్థం పూజాంతే వైశ్వదేవాంతే శిరసి ధార్యం పేయం చ । తత్రక్రమః । విప్రపాదోదకం పీత్వా । దేవపాదోదకం పిబేత్ । సాలగ్రామ శిలాతోయమపీత్వా యస్తు మస్తకే । ప్రక్షేపణం చ కురుతే బ్రహ్మహాసనిగద్యతే ॥ ఇతి కమలాకరః ॥

తీర్థప్రాశన విధానము

తత: పతత్‌గ్రహో తీర్థమాదాయై న తు పూజక:।
త్రి: పిబేన్నియతో భూత్వా తులసీ మపిభక్షయేత్॥
పూజాఽంతే తులసీతీర్థం పూజక: ప్రథమం పిబేత్।
అన్యథా వినియుక్తం చేత్తత్పూజా నిష్ఫలా భవేత్॥

తా॥ పూజ చేసిన వ్యక్తి ముందుగా తీర్థమును తీసికొనవలెను. (కాని, మనదేశంలో తీర్థమును ముందుగా అందరికి ఇచ్చి పూజ చేసిన వ్యక్తి చివరకు తీసికొను నియమము కలదు) ఆదిభౌతిక, ఆధిదైవిక, ఆధ్యాత్మికమనెడు త్రివిధ తాపశాంతికై తీర్థమును మూడు మారులు పుచ్చుకొనవలయును. తీర్థమునందలి తులసీదళమును తినవలెను. పూజ ముగియగానే పూజించిన వ్యక్తి తులసితీర్థమును ప్రాశనము చేయవలయును. అట్లుగాక, మరొకవిధముగ వినియోగించినచో ఆ పూజ నిష్ఫలమగును.

వస్త్రం చతుర్గుణీకృత్య పాణౌ పాణిం విధాయ చ।
తస్మింస్తీర్థం ప్రతిష్ఠాప్య త్రి: పిబేత్ బిందువర్జితమ్॥
సాలగ్రామశిలాతీర్థం హస్తేనైవ పిబేత్ సుధీ:॥

దైవతీర్థము యొక్క ఒక్క బిందువు (చుక్క)ను కూడా క్రింద నేలపై పడనీయకూడదు. కనుక, వస్త్రమును నాలుగు మడతలు పెట్టి ఎడమచేతిపై నుంచుకొని దానిపైన కుడిచేతిని ఉంచుకొనవలెను. కుడిచేతిలో తీర్థమును తీసికొని భూమిపై బిందుపాతము (ఒక చుక్కకూడా క్రింద పడనీయకుండా) కాకుండా మూడు మార్లు తీర్థప్రాశనము చేయవలయును. సాలగ్రామ తీర్థమును చేతితోనే బ్రహ్మతీర్థము[1]ద్వారా పానము చేయవలెను.

పంచాయతన దేవతాభిషేక జలము విష్ణుసాలగ్రామమును కూడా స్పృశించుటవలన విష్ణుపాదోదకము అనియును, అదియే సాలగ్రామ తీర్థమనియు చెప్పబడును. దీనిని సేవించుటకే "బిందువర్జితము" అను నియమము చెప్పబడినది

1. బ్రహ్మతీర్థమును గూర్చి పుట సంఖ్య 135 చూడుము.

అని గమనింపవలెను. ఏ దేవతా తీర్థమును స్వీకరించిననూ, ఇట్టి విధానమునే అనుసరించుట ఉత్తమము.

"స్వకృత దేవతార్చన విషయే తు ఉద్ధరిణ్యాదినా పాత్రాంతరేణ ప్రాశయేత్ ఇతి విశేషః ॥"[1]

దేవతార్చనమును స్వయముగా తానే చేసికొనినచో నాలుగు మడతలు చేసిన వస్త్రమును ఎడమచేతి యందుంచుకొని తీర్థబిందువులు నేలమీద పడకుండా జాగ్రత్తగా ఉద్ధరిణె మొదలగు వేరొక పాత్రలోనికి తీర్థమును తీసికొని ప్రాశనము చేయవలెను. చరణోదకము తీసికొన్న తదుపరి పంచామృతమును స్వీకరించుట ఉత్తమము.

తీర్థ ప్రాశన ఫలము

విష్ణోః పాదోదకం పీతం కోటి హత్యాఽఘనాశనమ్ ।
తదేవాఽష్టగుణం పాపం భూమౌ బిందునిపాతనే ॥

విష్ణుపాదోదకమగు సాలగ్రామ తీర్థమును పానము చేసినచో కోటిహత్యల వలన కలుగువంతటి పాపము సైతము నశించిపోవును. సాలగ్రామ తీర్థబిందువు నేలమీద పడిన యెడల ఎనిమిదిరెట్ల పాతకము వాటిల్లును.

సాలగ్రామ తీర్థ మాహాత్మ్యము

సాలగ్రామశిలావారి పాపహారి విశేషతః ।
ఆజన్మకృతపాపానాం ప్రాయశ్చిత్తం దినే దినే ॥

సాలగ్రామ (పూజా) తీర్థము విశేషముగ సకలపాపములను నశింపచేయును. జన్మ మొదలుకొని ప్రతిదినము చేసిన పాతకములు అన్నింటికిని ఈ తీర్థము ప్రాయశ్చిత్తరూపముగ నుండును అని తాత్పర్యము.

1. పాత్రాంతరేణ వైగ్రాహ్యం న కరేణ కదాచన ॥ ఇతి కమలాకరః ॥

తీర్థగ్రహణ మంత్రము

అకాలమృత్యుహరణం । సర్వవ్యాధి నివారణమ్ ।
సర్వపాపక్షయకరం । విష్ణు(శివ)పాదోదకం పిబ ॥

– అంటూ భగవంతుని తీర్థమును మూడుమార్లు స్వీకరింపవలెను. మొదటిది కాయశుద్ధికొరకు, రెండవమారు పాపనాశనము కొరకు, మూడవది మోక్షసిద్ధికొరకు, మరియు ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతికములు అనెడు త్రివిధ తాపములు శాంతించుట కొరకు దేవతీర్థమును మూడుమార్లు పుచ్చుకొనవలయును.[1]

శిరోధారణము

అకాలమృత్యుహరణం సర్వవ్యాధి నివారణమ్ ।
దేవ పాదోదకం తీర్థం శిరసాధారయామ్యహమ్ ॥[2]

"అకాల మృత్యువును హరించునట్టిది, సమస్త వ్యాధులను నశింపచేయునట్టిది అగు దేవపాదములను కడిగిన జలమగు తీర్థమును శిరస్సున ధరించుచున్నాడను" అంటూ తీర్థమును శిరమున ధరింపవలెను.

తులసిని స్వీకరించుట

భగవంతుని లేదా సాలగ్రామమునకు సమర్పించినది లేదా నివేదింపబడినది ఐన తులసీదళమును క్రింది మంత్రమును పఠించుచు స్వీకరింపవలెను-

పూజానంతరం విష్ణోదర్పితం తులసీదళమ్ ।
భక్షయేద్దేహ శుద్ధ్యర్థం చాంద్రాయణ శతాధికమ్ ॥

ప్రసాద వితరణము

చివరగా పూజలో భగవంతునికి సమర్పించిన – నివేదించిన నైవేద్యమును ప్రసాదరూపకముగా భక్తులకు, కుటుంబసభ్యులకు వితరణ చేయవలయును. తాను కూడా స్వీకరింపవలయును.

॥ ఇతి తీర్థప్రాశన విధిః ॥



1. ఏకాదశ్యాద్యుపవాస దినేపి తీర్థం గ్రాహ్యమ్ ॥ *(ఇతి కమలాకరః)* (ఏకాదశి వంటి ఉపవాస దినముల యందు కూడా దేవతీర్థమును పుచ్చుకొనవలయు
2. జలరే ధారయామ్యహమ్ ॥ అని కూడా వాడుకలో కలదు.

శ్రీ గురుధ్యాన - అభివాదన విధానము

హోమము చేసిన పిమ్మట చేయదగిన పనిని గూర్చి దక్షుడు, భరద్వాజుడు యిట్లు చెప్పుచున్నారు.

1. దేవకార్యం తతః కృత్వా గురుమంగల వీక్షణమ్ ॥ (దక్షః)

2. ఉపగమ్య గురూన్ సర్వాన్ విప్రాం శ్చైవాభివాదయేత్ ॥ (భరద్వాజః)

తా॥ ఔపాసన హోమానంతరము మరియు దేవతార్చనమును చేసిన మీదట గురువును, మంగళప్రదములగు వస్తువులను దర్శించవలయును. గురువును, తల్లిదండ్రులను, విప్రులను, ఇతర పెద్దలను సమీపించి అభివాదనము చేయవలయును.

అట్టి అభివాదనక్రమమునుగూర్చి దిగువన పేర్కొనబడినది.

శ్రీమత్ గురు పరమగురు పరమేష్ఠిగురు పరాపరగురుభ్యో నమః ॥

ఓం వాఙ్ మే మనసి ప్రతిష్ఠితా । మనో మే వాచి ప్రతిష్ఠితమ్ । ఆవిరావీర్మఏధి। వేదస్య మ ఆణీస్థః శ్రుతం మే మా ప్రహాసీః । అనేనాధీతే నాహోరాత్రాన్సందధామి। అమృతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామవతు । తద్వక్తార మవతు । అవతు మామ్ । అవతు వక్తారమ్ ॥ ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥

(ఋగ్వేదమ్)

ఓం సహ నావవతు । సహనౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వి నావధీతమస్తు । మా విద్విషావహై ॥ ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥ *(కృష్ణ యజుర్వేదమ్)*

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ॥ 1 ॥

శ్లో॥ అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః ॥ 2 ॥

శ్లో॥ ఓమ్ నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే ।
నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః ॥ 3 ॥

శ్లో॥ యదవిద్యావశాద్విశ్వం దృశ్యతే రశనాఽహివత్ ।
యద్విద్యయా చ తద్హాని స్తం వందే పురుషోత్తమమ్ ॥ 4 ॥

శ్లో॥ వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్ ।
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ ॥ 5 ॥

శ్లో॥ అచతుర్వదనో బ్రహ్మ ద్విబాహు రపరో హరిః ।
అఫాలలోచన శ్శంభుర్ భగవాన్ బాదరాయణః ॥ 6 ॥

శ్లో॥ మునిం స్నిగ్ధాంబుదాభాసం వేదవ్యాస మకల్మషమ్ ।
వేదాఽఽవాసం సరస్వత్యావాసం వ్యాసం నమామ్యహమ్ ॥ 7 ॥

శ్లో॥ నారాయణం పద్మభువం వసిష్ఠం, శక్తిం చ తత్పుత్ర పరాశరం చ ।
వ్యాసం శుకం గౌడపదం మహాంతం, గోవింద యోగీంద్ర మథాస్యశిష్యమ్ ॥8॥

శ్లో॥ శ్రీశంకరాచార్యమథాస్య పద్మపాదం చ హస్తామలకం చ శిష్యమ్ ।
తంతోటకం వార్తికకార మన్యాన్ అస్మద్గురూన్ సంతత మానతోఽస్మి ॥9॥

శ్లో॥ శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణమ్ ।
సూత్ర భాష్యకృతౌ వందే భగవంతౌ పునః పునః ॥ 10 ॥

శ్లో॥ హరలీలాఽవతారాయ శంకరాయ పరౌజసే ।
కైవల్యకలనా కల్పతరవే గురవే నమః ॥ 11 ॥

శ్లో॥ శృతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయమ్ ।
నమామి భగవత్పాద శంకరం లోకశంకరమ్ ॥ 12 ॥

శ్లో॥ సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమామ్ ।
అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరామ్ ॥ 13 ॥

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
విశ్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాఽది లక్ష్యమ్ ।
ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షిభూతం
భావాఽతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి ॥ 14 ॥

ఇతి పరమగురు పరమేష్ఠిగురు పరాపర గురూ న్నత్వా భాష్యోప దేష్టారం స్వస్వగురుం ధ్యాయేత్ ॥

ఓమ్ నమో బ్రహ్మవిద్భ్యో బ్రహ్మవిద్యాసంప్రదాయకర్తృభ్యో వంశఋషిభ్యో నమో గురుభ్యో నమో మహద్భ్యః ॥

ఓమ్ న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః । పరేణ నాకం నిహితం గుహాయాం । విభ్రాజదేత ద్యతయో విశంతి । వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థాః సన్న్యాస యోగా ద్యతయ శ్శుద్ధ సత్త్వాః । తే బ్రహ్మలోకేతు పరాంతకాలే పరా మృతాత్పరిముచ్యంతి సర్వే ॥ దహ్రం విపాపం పరమేశ్మభూతం యత్పుండరీకం పురమధ్య సగ్గ్‌స్థం । తత్రాపిదహ్రం గగనం విశోక స్తస్మిన్ యదంత స్త దుపాసితవ్యమ్ ॥

యో వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతే చ ప్రతిష్ఠితః । తస్య ప్రకృతి లీనస్య యః పరస్స మహేశ్వరః ॥

చతుస్సాగర పర్యన్తం గోబ్రాహ్మణేభ్య శ్శుభం భవతు । ..... ఆర్షేయ ప్రవరాన్విత ..... సగోత్రః ..... సూత్రః ...... శాఖాధ్యాయీ .... శర్మా అహం భో అభివాదయే ॥

॥ ఇతి శ్రీ గురుధ్యాన అభివాదన ప్రకారః ॥

గమనిక: తమ గురువునకుగానీ, పరివ్రాజకులగు సన్న్యాసికిగానీ, నమస్కరించేముందు నుదుటతిలకమును లేదా భస్మమును ధరించి నడుమునకు ఒక కండువాను చుట్టుకొని ముందునకు ముడివేసి పైన వస్త్రము లేకుండా రెండు చేతులు జోడించి చక్కగా నిలబడి పై **"న కర్మణా"** అను మంత్రమును చెప్పి, తమ గోత్రప్రవరను వినిపించి సవినయముగా నమస్కరింపవలెను. **"వ్యత్యస్త పాణినాకార్యం పాదయోర్గ్రహణం గురోః । సవ్యేన సవ్యః స్ప్రష్టవ్యో దక్షిణేన చ దక్షిణః ॥** తన రెండు చేతులను వ్యత్యస్తముగా (అటు ఇటు) నుంచి అనగా కుడిచేతితో కుడి పాదమును, ఎడమ చేతితో ఎడమ పాదమును తాకవలెను. అప్పుడు కుడిచేతిని పైన ఉంచి, దాని క్రింద ఎడమచేతి ఉండునట్లుగా జాగ్రత్తపడవలెను. ఈవిధంగా గురుచరణములను స్పృశించి వందనము చేయవలయును. *(మనుస్మృతి - 2-72)*

అభివాదన విధిః

శ్లో॥ బ్రాహ్మణంకుశలం పృచ్ఛేత్ క్షత్రబంధుమనామయమ్ ।
వైశ్యం క్షేమం సమాగమ్య శూద్రమారోగ్య మేవ చ ॥ 1

బ్రాహ్మణుని కుశలమేనా? అని అడగాలి. క్షత్రియుని అనామయంగా ఉన్నావా? అని అడగాలి. వైశ్యుని క్షేమమేనా? అని అడగాలి. శూద్రుని ఆరోగ్యంగా ఉన్నావా? అని అడగాలి. (కుశాన్ లాతీతి గృహ్ణాతి కుశలః అనగా - కుశలను, దర్భలను సంపాదించుటలో, వాడుటలో నేర్పరియైనవాడు బ్రాహ్మణుడు అని చెప్పబడినది. కనుక, అతని కుశలమును అడగమన్నారు. పరిపాలన చేసే క్షత్రియుడు ఆధివ్యాధుల బాధలు లేకుండా ఉండాలి కావున, అతడిని అనామయంగా ఉన్నావా అని అడగాలి. వైశ్యుడు ధనసంపాదన చేసి వ్యాపారంద్వారా సమాజసేవ చేస్తాడు కనుక, మీ ధనాదిసంపదలు క్షేమమేకదా! అని అడగాలి. శూద్రుడు సేవలను, అన్నిపనులను అందించాలి కనుక, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలి కావున, ఆరోగ్యమేనా! అని అడగమన్నారు.

దేవతాప్రతిమాం దృష్ట్వా యతిం చైవ త్రిదండినమ్ ।
నమస్కారం నకుర్యాచ్చే దుపవాసేనశుద్ధ్యతి ॥ 2

దేవతామూర్తిని, యతిని-సన్న్యాసిని, త్రిదండిని చూసికూడా నమస్కరించని వ్యక్తికి దోషము కలుగును. అట్టి దోషము తొలగిపోవుటకు ఒక దినము ఉపవాసము చేయవలెను. కనుక, పై ముగ్గురు కనిపించగానే నమస్కరించాలని తాత్పర్యము.

స్వస్తీతిబ్రాహ్మణోబ్రూయా దాయుష్మానితి భూమిపః ।
వర్ధతామితివైశ్యస్తు శూద్రస్తుస్వాగతంవదేత్ ॥ 3

తమకు నమస్కరించిన వ్యక్తిని ఉద్దేశించి -బ్రాహ్మణుడు 'స్వస్తి' అని ప్రతివచనం పలకాలి. క్షత్రియుడు "ఆయుష్మాన్' అని; వైశ్యుడు 'వర్ధతామ్' అని, శూద్రుడు 'స్వాగతమ్' అని ప్రతి వచనములను చెప్పవలెను.

సమిత్పుష్పకుశాజ్యాంబుమృదన్నాక్షతపాణికమ్ ।
జపం హోమం చ కుర్వాణం నాభివాదయ తే ద్విజమ్ ॥ 4

బ్రాహ్మణుడు చేతితో - సమిధలను, పుష్పములను, దర్భలను, నెయ్యిని, నీటిని, మట్టిని, అక్షతలను పట్టుకొనియున్నప్పుడుగాని, జపమును, హోమమును చేయుచున్నప్పుడుగాని అతనికి నమస్కరింపకూడదు.

దూరస్థం జలమధ్యస్థం ధావంతం ధనగర్వితమ్ ।
రోగాక్రాంతం మదోన్మత్తం షడ్విప్రం నాభివాదయేత్ ॥ 5

1. దూరముగా ఉన్నవాడు, 2. నీటి నడుమ నిలిచియున్నవాడు, 3. పరుగెత్తుచున్నవాడు, 4. ధనగర్వము గలవాడు, 5. రోగముతో బాధపడువాడు, 6. పిచ్చివాడు - ఇట్టి ఆరు(6)గురిలో బ్రాహ్మణుడు ఉన్నాసరే, అట్టివానికి వందనము చేయకూడదు.

నాస్తికం భిన్నమర్యాదం కృతఘ్నం గ్రామయాజకమ్ ।
స్తేనం చ కితవం చైవ కదాచి న్నాభివాదయేత్ ॥ 6

నాస్తికునకు, మర్యాదలేనివానికి, కృతఘ్నునకు, గ్రామపురోహితునకు, దొంగకు, జూదరికి-మోసగానికి ఎప్పుడు కూడా అభివాదము చేయుట పనికిరాదు.

వమంతం జృంభమాణం చ కుర్వంతం దంతధావనమ్ ।
అభ్యక్తశిరసం స్నానం కుర్వంతం నాభివాదయేత్ ॥ 7

వమనము (వాంతి) చేయువానికి, ఆవులించువానికి, దంతధావనము (పండ్లు శుభ్రము) చేయువానికి, తలస్నానము చేయువానికి నమస్కరింపకూడదు. (స్నానము, భోజనము చేస్తున్నవారికి కూడా నమస్కారము చేయకూడదు.)

సభాసు చైవ సర్వాసు యజ్ఞే రాజగృహేషు చ ।
నమస్కారం ప్రకుర్వీత బ్రాహ్మణాన్నాఽభివాదయేత్ ॥కింతు 8

సభయందు, సమూహమునందు, యజ్ఞమునందు, రాజగృహమునందు కనిపించిన బ్రాహ్మణునకు రెండు చేతులెత్తి నమస్కరించాలి. కాని, వంగి పాదములను తాకి అభివాదము చేయకూడదు.

సభాయాం యజ్ఞశాలాయాం దేవతాయతనేషు చ ।
ప్రత్యేకస్తు నమస్కారో హంతిపుణ్యం పురాకృతమ్ ॥ 9

సభా-సమావేశములయందుగాని, యజ్ఞశాలయందుగాని, దేవాలయమునందు గాని ప్రత్యేకంగా ఒక్కొక్కరికి నమస్కరించినచో, ఇంతకుముందు తాను సంపాదించిన పుణ్యము అంతా నశించిపోతుంది. కావున, సామూహికంగా సభావందనము చేయవలెను కాని, విడివిడిగా నమస్కరింపకూడదు అని గమనించాలి.

అభివాదనేతు సర్వత్ర పాదస్పర్శన మేవ వా ।
విప్రాణాం ప్రాంజలిః కార్యో నమస్కార స్స ఉచ్యతే ॥ 10

అభివాదనము అనగా పాదములను తాకి వందనము చేయుట అని చెప్పబడినది. అట్లే (విప్రునకు) రెండు చేతులను జోడించి అంజలి ఘటించుటయే నమస్కారముగా చెప్పబడినది.

వ్యత్యస్తపాణినాకార్యం పాదయోర్గ్రహణం గురోః ।
సవ్యేనసవ్యః స్ప్రష్టవ్యో దక్షిణేన చ దక్షిణః ॥ కింతు ॥ 11

గురువులకు నమస్కరించు పద్ధతి ఇట్లు చెప్పబడినది - తన రెండు చేతులను వ్యత్యస్తముగా - అటు ఇటుగా ఉంచి, అనగా - కుడిచేతితో కుడిపాదమును, ఎడమ చేతితో ఎడమ పాదమును తాకవలెను. అప్పుడు కుడిచేతిని పైన ఉంచి దానిక్రిందుగా ఎడమచేయి ఉండునట్లుగా జాగ్రత్త వహింపవలెను. ఈవిధముగా గురువుల పాదములను స్పృశించి వందనము చేయవలయును.

జన్మప్రభృతి యత్కించిత్ సుకృతంసముపార్జితమ్ ।
తత్సర్వం నశ్యతి క్షిప్రం ఏకహస్తాఽభివాదనే ॥ 12

ఒక్కచేతితో ఎప్పుడు, ఎవరికి నమస్కరింపకూడదు. ఒకవేళ ఒక చేతితో నమస్కరించిన యెడల, ఆ వ్యక్తి పుట్టిననాటినుండి తాను ఏ కొంచెము సంపాదించిన పుణ్యము ఉన్నా సరే, అదంతా వెంటనే ఏమాత్రం మిగులకుండా తుడిచిపెట్టుకొని పోతుంది. కావున, ఒక్క చేతిని పైకెత్తి నమస్కరించుట పనికిరాదని గుర్తుపెట్టుకోవాలి.

॥ ఇతి అభివాదనవిధిః ॥



వైశ్వదేవ ప్రకరణము

స్నానము, సంధ్యా, జపము, దేవపూజనము, వైశ్వదేవము మరియు అతిథిపూజ - అను నీ ఆరు నిత్యకర్మలుగా పేర్కొనబడినవి.[1] వీనిలో ఇంతవరకు స్నానము, సంధ్యా, జపము, దేవపూజను గూర్చి విశదీకరింపబడినది. ఇప్పుడిక వైశ్వదేవమును గూర్చి వివరింపబడును. దేవతార్చన ముగించిన పిమ్మట స్వశాఖను అనుసరించి వైశ్వదేవమును నిర్వహింపవలెనని చెప్పబడినది.[2]

గృహస్థులు అందరు, ఆహితాగ్నులు కానివారు కూడా నిత్య గృహకర్మలలో పంచమహాయజ్ఞములతో సహా బలి-వైశ్వదేవము అను కర్మను అవశ్యము ఆచరింపవలయునని శాస్త్రములు నిర్దేశించుచున్నవి. 'వైశ్వదేవం ద్విజైః కార్యమ్ అన్నశుద్ధ్యర్థమాదరాత్' - అన్నశుద్ధికై ద్విజులు వైశ్వదేవమును ఆచరింపవలయునని దేవలుని వచనము. అన్న సంస్కారమే దీనికి మొదటి మెట్టు. దీనివలన పంచసూనమను పాపము తొలగి ఆత్మసంస్కారము కలుగును. ఔపాసనాగ్నియందు లేదా లౌకికాగ్నియందు షడాహుతి హోమమును చేయుట, భూమిపై బలులను ఉంచుట ఇందలి ముఖ్యక్రియ.

పంచసూనా గృహస్థస్య వర్తన్తేఽహరహస్తథా ।
ఖండనీ పేషిణీ చుల్లీ ఉదకుంభీ చ మార్జనీ ॥
ఏతాభి ర్వాహయన్ విప్రో బధ్యతే వై ముహుర్ముహుః ।
ఏతాసాం పావనార్థాయ పంచయజ్ఞాః ప్రకీర్తితాః ॥

ప్రతి నిత్యము ప్రతి గృహస్థుని వలన పాపహేతువులగు ఐదు హింసాక్రియలు జరుగుచుండును. అవి - 1. ఖండనీ = కూరగాయలు కోయుట. 2. పేషిణీ= నూరుట-రుబ్బుట. విసురుట. 3. చుల్లీ = పొయ్యిలో నిప్పు అంటించుట. 4. ఉదకుంభీ = నీటి కడవ (బిందె)లు నేలపై ఉంచుట. 5. మార్జనీ = చిమ్ముట

---

1. సంధ్యాస్నానం జపశ్చైవ దేవతానాం చ పూజనమ్ ।
వైశ్వదేవం తథాఽతిథ్యం షట్కర్మాణి దినే దినే ॥ *(బృహ.పరా.1-39)*

2. వైశ్వదేవం ప్రకుర్వీత స్వశాఖావిహితం తతః ।
తతః - దేవార్చనానంతరమితి మాధవాచార్యాః । *(ఆచారభూషణం పు.240)*

(ఊడ్చుట), అలుకుట మొదలగునవి. ఇవియే పంచసూనమను పాపములు. వంటకొరకు ఈ పనులు చేయుచున్నప్పుడు క్రిమి-కీటకాదులు ఎన్నియో మనకు తెలిసీ, తెలియక నశించిపోవును. ఇట్టి హింసా పాపములు జరుగకుండా అన్నము సిద్ధము కాదు. మాటి, మాటికి జరిగెడు పంచసూనాపరాధములు బంధహేతువులు అగుచున్నవి. కావున ఈ పంచసూనమనెడు పాపములు తొలగుటకు ప్రతినిత్యము వైశ్వదేవమును పంచమహాయజ్ఞములతో సహా చేయవలయును.

కండనీపేశనీ చుల్లీ ఉదకుంభీ చ మార్జనీ ॥
పంచసూనా గృహస్థస్య అహన్యహని వర్తతే ।
వైశ్వదేవో బలిర్భిక్షా గోగ్రాసో హంతకారకః ।
గృహస్థః ప్రత్యహం కుర్యాత్సూనా దోషైర్నలిప్యతే । *(పరాశర స్మృతి2-13,14)*

రోలు, విసురురాయి, పొయ్యి, నీటికడవ పెట్టు చోటు, చీపురు అను ఈ ఐదింటివలన గృహస్థువు ద్వారా ఐదు హింసా క్రియలు జరుగును. ఇవి పాపమును కలిగించే వస్తువులు. కావున ప్రతిదినము వైశ్వదేవమును, బలిని, అతిథిపూజను, ఆవులకు ఆహారమును పెట్టుట, ప్రాణులపై దయను చూపుట - అను వాటిని ఆచరించు గృహస్థునకు ఈ పాపములు అంటవు.

బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, భూతయజ్ఞము, పితృయజ్ఞము, మనుష్యయజ్ఞము అనునవి పంచమహాయజ్ఞములు.

1) బ్రహ్మయజ్ఞము : స్వాధ్యాయ బ్రహ్మయజ్ఞమునే బ్రహ్మయజ్ఞముగా పేర్కొందురు. కొందరు దీనిని చేయడము లేదు. కాని నారాయణ ప్రశ్నము అనుసరించిన పాఠమును ఆచరించుటవలన బ్రహ్మయజ్ఞముగా 'ప్రజాపతయే స్వాహా' అను మంత్రముతో బలినిడి బ్రహ్మయజ్ఞము చేయవలెను.
2) దేవయజ్ఞము : దేవతలు మానవునికి సుఖ-సౌఖ్యములు చేకూర్చుటకుగాను, అవసరాలు తీరుటకుగాను పశు, పక్షి, వృక్ష, తృణ, ఔషధాదులుమున్నగు వాటిని అన్నింటినీ పరిపుష్టము చేయుచున్నారు. అన్నము, జలము, ధాతువులు, పుష్ప ఫలాదుల వంటి ఉపయోగకరములగు సకల వస్తు సామాగ్రిని సమకూర్చున్నారు. అట్టి దేవతలఋణమును తీర్చుకుండా, కృతజ్ఞతాపూర్వకంగా

వారికి ఇవ్వవలసిన భాగమును ఇవ్వకుండా మొత్తము తానే ఉపయోగించుకొనువాడు కృతఘ్నుడగును. భగవద్గీత ఇట్టి వ్యక్తిని చోరుడు (దొంగ) అని అంటుంది (3-12). ద్విజులు దేవయజ్ఞము ద్వారా దేవతలఋణమునుండి విముక్తి నొందెదరు. సమస్త దేవతలను పరమాత్మ స్వరూపముగా భావించి, వారికొరకై హోమము చేయవలయును. అందువలన ఎంతయో మేలు కలుగును.

3) **భూతయజ్ఞము :** ధాత, విధాత మొదలగు భూతముల అధిష్ఠాన దేవతల కొరకు అన్నమును అర్పించుటను మరియు క్రిమి, కీట, పతంగ, పశు, పక్ష్యాదులకై ఆహార పదార్థములను సమర్పించుటను భూతయజ్ఞము అని అందురు.

4) **పితృయజ్ఞము :** పరలోకగతులైన పితృదేవతల తృప్తి కొరకై 'స్వధా' శబ్దమును చెప్పి అన్నమును, జలమును సమర్పించడమే పితృయజ్ఞము అనబడును.

5) **మనుష్యయజ్ఞము :** తన ఇంటికి విచ్చేసిన అతిథులకు అన్నపానాదులను ఆదరభావముతో అందించి తృప్తి పరచడము. సనకాది దివ్య (మనుష్య) ఋషుల నిమిత్తము అన్నసమర్పణ చేయడము మనుష్యయజ్ఞము అనబడును. దీనితో అతిథిరూపంలో ఉన్న నారాయణుని సేవించిన ఫలితము లభించును. ఇది మానవునికి ఎనలేని మేలు చేకూర్చును.

నిత్యము వైశ్వదేవబలిని నిర్వహించువారి పాపములు అన్నియును తొలగిపోవును. వైశ్వదేవముద్వారా సంస్కారమును పొందిన అన్నము బలులు వేసిన తర్వాత కూడా అది దేవతా నివేదనమునకు, దేవతార్చన హోమమునకు అర్హము అనుమాట గమనార్హము. ఇట్టి అన్నము యజ్ఞశిష్టాన్నము అనబడును. ఇది అమృతప్రాయమైనట్టిది. కాని తనకొరకే భోజనము సిద్ధపరచుకొనువాడు పాపమును భుజించెడివాడే యగునని భగవద్గీత (3-13) చెప్పిన మాట మరువరాదు.

సంధ్యోపాసనము చేయకపోవుటవలన ఎట్టి ప్రత్యవాయము కలుగునో, వైశ్వదేవ - బలిని చేయకపోవుటవలన కూడా అట్టి ప్రత్యవాయమే (పాపము)

లభించును.[1] భోజనముకొరకు ఇంటిలో వండిన (అన్నము) హవిష్యాన్నముతోనే వైశ్వదేవము చేయవలెను. అన్నము లేనియెడల శాకం (కాయ) ఆకుకూర, ఫలము, పూలు మొదలగు వాటితోకూడ చేయవచ్చును.[2] ఆహారముగా దేనిని సంకల్పించి స్వీకరింతుమో, అట్టి దానితోడనే హోమము చేయవలెను.[2] గోధుమలు, బియ్యము, తిలలు (నువ్వులు), పెసలు, యవలు, బఠాణీలు (లంకలు), కంగు (కొఱ్ఱలు), నీవారము (దూసరి బియ్యము) - అనునవి హవిష్యాన్నములుగా పేర్కొనబడినవి.[3] వీటితో వైశ్వదేవమును చేయవచ్చును. నెయ్యి (ఘృతము), పాలు (క్షీరములు), లేదా పెరుగు (దధి)తో కలిపి హోమము చేయవలెను. తైలము (నూనె) మరియు క్షారపదార్థములు వర్జితములు[4]

ఆళ్ళు (కోద్రవం), శనగలు, మినుములు, చిరుసెనగలు (మసూరం), ఉలవలు - వీటి అన్నము మరియు క్షారము, లవణము కూడా వైశ్వదేవమునకు పనికిరావు.[5]

భోజనము నిమిత్తముగా పాకము చేసిన హవిష్యాన్నమే వైశ్వదేవ - బలికి ముఖ్యమైన ఉపకరణము అని గమనింపవలెను. అయితే, ఇది నిరాటంకముగా, తప్పనిసరిగా కొనసాగింపవలసిన నిత్యకర్మగా గమనించి, వైశ్వదేవ - బలి నిత్యము

1. ప్రత్యవాయమాహ మాధవీయే వ్యాసః -
పంచయజ్ఞాంస్తుయో మోహాన్న కరోతి గృహాశ్రమీ ।
తస్య నాయం న చ పరోలోకో భవతి ధర్మతః ॥ (దేవీభాగ. 11-22)
2. శాకం వా యది వా పత్రం మూలం వా యది వా ఫలమ్ ।
సంకల్పయేద్ యదాహారం తే నైవ జుహుయాద్ధవిః ॥ (దే.భా. 11-22-12)
3. (క) గోధూమా వ్రీహయశ్చైవ తిలాముద్గా యవాస్తథా ।
హవిష్యా ఇతి విజ్ఞేయా వైశ్వదేవాది కర్మణి ॥
(చ) సితమస్విన్నం చ హవిష్యమితి వ్రతార్కే ।
(ట) 'కలాయకంగునీవారాః ।' (ఆచారేందు)
4. జుహుయాత్ సర్పిషాభ్యక్తం తైలక్షార వివర్జితమ్ ।
దధ్యాక్తం పయసాక్తం వా తదభావేఽంబునాఽపి వా ॥ (బృ.వ.స్మృతి 4-149)
5. కోద్రవం చణకం మాషం మసూరం చ కులిత్థకమ్ ।
క్షారం చ లవణం సర్వం వైశ్వదేవే వివర్జయేత్ ॥ (స్మృత్యంతరం)

నిర్వహింపబడుటకై శాస్త్రములందు కొన్ని మినహాయింపులు సూచింపబడినవి. ఎప్పుడైన ఒకవేళ వండిన అన్నము లభించుట కష్టమగుచో, వండని (అపక్వ) అన్నముతో అనగా బియ్యము వంటి వానితో చేయవచ్చును. హవిష్యాన్నము లేనియెడల అహవిష్యాన్నము అనగా సూపాదికము (పప్పు మొ॥నవి)తో, రెండునూ సంభవము కానప్పుడు పత్రములు (ఆకుకూరలు) శాకములు లేదా ఫలములతోనైననూ వైశ్వదేవ - బలి చేయవచ్చును. ఇవి ఏవియునూ దొరకుట అసంభవము ఐనప్పుడు, చివరకు కనీసము జలముతోనైననూ వైశ్వదేవమును వదలిపెట్టకుండా నిర్వహింపవలయునని పెక్కు శాస్త్రములు పేర్కొనుచున్నవి.[1]

ఇదేవిధముగా వైశ్వదేవమునందు లవణము (ఉప్పు) నిషేధింపబడినది. ఐతే ప్రమాదవశాత్తుగా వంటలో ఉప్పు పడితే ఏమి చేయాలి? అంటే - కుండమునందు ఉత్తరము వైపున గల వేడి వేడి భస్మము (బూడిద)ను ప్రక్కకు జరిపి హోమము చేయవలయునని దోషనివారణమునకు ఒక ఉపాయము చెప్పబడినది.[2] ఎప్పుడైనా వేరొకరి ఇంటికి సపరివారముగా భోజనమునకు వెళ్లవలసివచ్చిన యెడల పొయ్యిని ముట్టించవలసిన పనియే ఉండదుకదా! నిజమే మరి! కాని, ఆ దినమున కూడా వదలకుండా వైశ్వదేవ - బలిని చేయవలెనని శాస్త్రములు ఆదేశించినవి. అంతేకాదు, ఉపవాస దినమునందు కూడా పంచయజ్ఞములకొరకై వంట చేసి బలివైశ్వదేవమును ఆచరించవలయునని చెప్పబడినది. ఇందుకొరకే, పక్వాన్న అభావమునందు అపక్వాన్నము అనగా బియ్యమువంటి ఖాద్యాన్న ధాన్యముతోనైనా లేదా

---

1. తత్ర చ సిద్ధస్య హవిష్యస్య ముఖ్యత్వాత్ తదర్థం పాకః కర్తవ్యః ।
తత్రాసామర్థ్యేతు అపక్వేనాపి వైశ్వదేవః కర్తవ్యః ।
హవిష్యాభావే అహవిష్యేణాపి । (వీరమిత్రోదయం. ఆ.ప్ర.)
'న చేదుత్పద్యతేఽన్నం తు అద్భిరేతాన్ సమాపయేత్ ।' (వీ.మి. ఆ.ప్ర.)
'అహరహః పంచయజ్ఞాన్ నిర్వపేత్-ఆపత్రశాకోదకేభ్యః'। (శంఖలిఖిత స్మృతి)

2. 'న క్షారలవణ హోమో విద్యతే । (నారాయణ వృత్తి)
తథా పరాన్న సంసృష్టస్య చాహవిష్యస్య హోమః ।
ఉదీచీనముష్ణం భస్మాపోహ్య తస్మిన్ జుహుయాత్ । (ఆపస్తంబః)

ఫలపుష్పాదులతో నైనా లేదా చివరకు ఉదకముతోనైనా వైశ్వదేవకర్మను తప్పకుండా ఆచరింపవలయును.[1]

'యస్మిన్నగ్నౌ పచేదన్నం తస్మిన్ హోమో విధీయతే' (అంగిరా స్మృతి) అన్నము వండుటకు ఉపయోగించిన అగ్నియందే హోమము చేయవలెను. ఇంటి మధ్యభాగము నందు,[2] రాగితో చేయబడిన కుండమునందు ఈ అగ్నిని ఉంచి హోమము చేయవలయును. లేదా పదునెన్మిది (18) అంగుళముల కొలత గలిగిన చతురస్రాకారముతో హోమకుండమును నిర్మించవలెను. దానికి మూడు మేఖలలు ఉండవలెను. లేక రెండు మేఖలలు, లేదా ఒక్క మేఖలయైనను ఉండవలెను.[3] ఒకవేళ పైన చెప్పిన తామ్రకుండముగానీ, మేఖలములతో కూడిన కుండముగానీ లేనియెడల పచ్చిమట్టితో చేసిన పాత్రయందు లేదా ఒక తామ్ర (రాగి) పాత్రయందు లేదా కాల్చి చేయబడిన ఒక మట్టిపాత్ర యందైనా వైశ్వదేవమును చేయవలెను.[4]

పొయ్యినిగానీ, లోహపాత్రను గానీ, ఖర్పరము (మట్టిచిప్ప)నుగానీ వైశ్వదేవమును చేయుటకు ఉపయోగింపకూడదు.[5]

---

1. పరాన్నభోజనే ఉపవాసదినేఽపి పంచయజ్ఞార్థం పక్తవ్యమేవ ।
సర్వథా పాకాసంభవే పుష్పైః ఫలైరద్భిర్వావైశ్వదేవం కుర్యాత్ ।
(ఆశ్వలాయనవృత్తి)
2. గృహస్య మధ్యదిగ్భాగే వైశ్వదేవం సమాచరేత్ । (స్మృతి మంజరి)
3. వైశ్వదేవం ప్రకుర్వీత కుండమష్టాదశాంగులమ్ ।
మేఖలాత్రయ సంయుక్తం ద్విమేఖలమథాపి వా ॥
స్యాదేకమేఖలం వాపి చతురస్రం సమంతతః ।
అపి తామ్రమయం ప్రోక్తం కుండమత్ర మనీషిభిః (స్మృతి సారమ్)
4. కుండస్థండిలా సంభవేఽపక్వమృణ్మయ పాత్ర
కుండాకృతి రహిత తామ్రాదిపాత్ర పక్వమృణ్మయ
పాత్రాణా మప్యనుజ్ఞా గమ్యతే ॥ (సంస్కారరత్నమాలా)
5. న చుల్ల్యాం నాయసే పాత్రే న భూమౌ న చ ఖర్పరే ।
వైశ్వదేవం ప్రకుర్వీత కుండే వాస్థండిలేఽపివా ॥ (దే.భా. 11-22-4)

అవిభక్త కుటుంబమునందు జ్యేష్ఠుడైన లేదా ముఖ్యుడైన వ్యక్తి మాత్రమే ఈ వైశ్వదేవకర్మను నిర్వహింపవలెను. ఆ ఒక్కడు చేయుటవలన కుటుంబమంతా చేసినట్లుగా పరిగణింపబడును.[1] గ్రామాంతరమునందు, దేశాంతరము నందు ఉంటూ వేరువేరుగా వంట వండుచున్నప్పుడు తండ్రి జీవించి ఉండగా అతని కుమారుడు వేరుగా వైశ్వదేవమును నిర్వహింపవచ్చును. అట్లే జ్యేష్ఠ సోదరుడు ఉండగా కనిష్ఠ సోదరుడు కూడా వైశ్వదేవమును చేయవలెను.[2] స్త్రీలు కూడా అమంత్రకముగా వైశ్వదేవమును చేయవచ్చునని చెప్పబడినది.[3] వైశ్వదేవబలిని పూర్తిచేసిన పిమ్మట భగవంతునికి నైవేద్యము పెట్టవలయును.[4] వైశ్వదేవము వలన అన్న సంస్కారము జరుగుతుంది. కనుక నైవేద్యము కొరకై ముందుగా అన్నమును వేరుగా తీసి పెట్టుకొనవలయును.[5] వైశ్వదేవము జరుగుటకు ముందే ఒకవేళ ఎవరేని అతిథి వచ్చిన యెడల ఈ యజ్ఞమునకై అన్నమును వేరుగా తీసిపెట్టి వచ్చిన అతిథికి సగౌరవముగా భిక్షను ఇచ్చి పంపవలెను.[6] అతిథి

---

1. సర్వైరనుమతిం కృత్వా జ్యేష్ఠేనైవ తు యత్కృతమ్ ।
   ద్రవ్యేణ చావిభక్తేన సర్వైరేవ కృతం భవేత్ । (స్మృతిసారం)
2. (క) యది స్యాద్ భిన్నపాకాశీ గ్రామే గ్రామాంతరేఽపి చ ।
   వైశ్వదేవం పృథక్ కుర్యాత్ పితర్యపి చ జీవతి ॥ (శాకల)
   (ఖ) వైశ్వదేవః క్షయాహశ్చ మహాలయావిధిస్తథా ।
   దేశాంతరే పృథక్ కార్యో దర్శశ్రాద్ధం తథైవ హి ॥ (స్మృతిసముచ్చయమ్)
3. 'నాస్తి స్త్రీణాం పృథగ్ యజ్ఞః'
   'న స్త్రీ జుహుయాత్' ఇతి నిషేధా సమంత్రక వైశ్వదేవపరమ్ ।
   (ఆచారేందు పుట. 255)
4. వైశ్వదేవవిధిం కృత్వా విష్ణోర్ నైవేద్యమర్పయేత్ ' (వ్యాసః)
   వైశ్వదేవ విశుద్ధోఽసౌ విష్ణవేఽన్నం నివేదయేత్ । (మను.)
5. దేవార్థమన్నముద్ధృత్య వైశ్వదేవం సమాచరేత్ ।
   నైవేద్యమర్పయేత్ పశ్చాన్నృయజ్ఞం తు తతశ్చరేత్ ॥ (ప్రయోగసారం)
6. అకృతే వైశ్వదేవే తు భిక్షౌ భిక్షార్థమాగతే ।
   ఉద్ధృత్య వైశ్వదేవార్థం భిక్షాం దత్త్వా విసర్జయేత్ ॥ (దే.భా.11-22-13)
   నాగ్నిహోత్రేణ దానేన నోపవాసోపసేవనైః ।
   దేవాశ్చ పరితుష్యంతి యథా త్వతిథిపూజనాత్ ॥ (శంఖ స్మృతి)

వేచియుండునట్లుగా చూడకూడదు. అతడు రానియెడల అగ్నియందు హవనము చేయవలెను. అవసరమైనచో వైశ్వదేవము చేయు అగ్నిని వెదురుగొట్టముతో ఊది ప్రజ్వలింప చేయవలెను. కాని, చేతితోగానీ, చేటతోగానీ, అపవిత్రమగు వస్తువులతోగానీ గాలి విసిరి అగ్నిని జ్వలింప చేయకూడదు.[1] కుడిచేతిని పైకి చాచి, నాలుగు వ్రేళ్లను సమానంగా వంచిపెట్టి, అంగుష్ఠ సాయంతో మౌనం వహించి, ఎడమచేతిని హృదయమునకు ఆనించి, కుడిమోకాలిని వంచి హవిస్సును ఈయవలయును.[2] నెయ్యి కలిపిన బియ్యముతో ఆహుతిని ఈయవలెను. ఆహుతి మరియు బలి పరిమాణము రేగుపండు లేదా ఉసిరికాయ ప్రమాణముగా ఉండవలెను.[3] ఇచట 'ఘృత' శబ్దముచోట నెయ్యి, పాలు, తైలము (నూనె) పెరుగు మొదలగునవి అన్నింటిని గ్రహింపవచ్చును.[4] అనగా ఘృతము (నెయ్యి) లభ్యము కానప్పుడు పై ద్రవ్యములను కూడా ఉపయోగింపవచ్చును.



1. న పాణినా న శూర్పేణ న చ మేధ్యాజినాదిభిః ।
ముఖేనోపధమేదగ్నిం ముఖాదేవ వ్యజాయత ॥ (దే.భా.11-22-5)
ముఖేనేత్యత్ర వేణుధమనీ యుక్తేనేతి వాక్యశేషః । (ఆహ్నిక సూత్రావళి)
2. ఉత్తానేన తు హస్తేన అంగుష్ఠాగ్రేణ తు పీడితమ్ ।
సంహతాంగులి పాణిస్తు వాగ్యతో జుహుయాద్ధవిః ॥ (పరిశిష్టమ్)
'హృది సవ్యం నిధాయ వై ।' (స్మృతిమంజరి)
'అనిపాతితజానోస్తు రాక్షసైర్ హ్రియతే హవిః ।' (గోభిల)
3. ప్రాణాహుతిం బలిం చైవ బదర్యామలక మానతః । (ఛాందోగ్యపరిశిష్టః)
4. ఘృతం వా యది వా తైలం పయోవా యది వా దధి ।
ఘృతస్థానే వియుక్తానాం ఘృతశబ్దో విధీయతే ॥

అథ ఋగ్వేదీయ నిత్యవైశ్వదేవ ప్రయోగ విధిః

ఆచమ్య ॥ పురాణాచమనం కృత్వా । స్మృత్యాచమనం కృత్వా ॥

శ్లో॥ ఉత్తిష్ఠన్తు భూపిశాచాః య ఏతే భూమి భారకాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥
(అని భూతోచ్చాటన మొనర్చవలెను.)

ప్రాణానాయమ్య ॥ ఓం భూః .... ఏవం గుణ విశేషణ విశిష్టే శుభేఽభ్యుదయ ముహూర్తే । శ్రీమాన్ .... గోత్రః .... శర్మాభిధేయోఽహం - మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । అన్న సంస్కారద్వారా ఆత్మ సంస్కారార్థం, పంచసూన జనిత దోష పరిహారార్థం చ గృహే సిద్ధస్యాన్నేన ప్రాతర్ వైశ్వదేవం / (సాయం వైశ్వదేవం) సహతంత్రేణ కరిష్యే ॥ తదంగ స్థండిలో ల్లేఖనాద్యగ్ని ప్రతిష్ఠాపనం చ కరిష్యే ॥[1] (అని సంకల్పించవలెను.)

అగ్నిస్థాపనమ్

అగ్నిస్థాపన దేశస్య పశ్చాత్ ప్రాదేశ సమ్మితాం । ఉల్లిఖేదుదగాయామాం తస్యా ఉభయతోపరే । పూర్వాయ తే ఉదక్సంస్థే అసంస్పృష్టే చ పూర్వాయా మధ్యే తిస్ర ఉదక్సంస్థాః పూర్వాయామా అసంహతాః । లిఖితా యేవ శకలం యజ్ఞియం తం విధాయ చ । అద్భిరభ్యుక్ష్య శకలం నిరస్యాప ఉపస్పృశేత్ ॥

---

1. పచుల్యాం వా యసే పాత్రే । న భూమౌ న చ ఖర్పరే ॥
వైశ్వదేవం ప్రకుర్వీత । కుండేవా స్థండిలేఽపి వా ॥ *(దే.భా.11-22-4)*
(వైశ్వదేవమును పొయ్యిలోగానీ, పాత్రలోగానీ, నేలమీదగానీ, చిప్ప (కుండపెంకు)లోగానీ చేయకూడదు. అయితే పచనాగ్నిని కుండము నందుగానీ, స్థండిలమునందుగానీ ప్రతిష్ఠించి అక్కడనే వైశ్వదేవము చేయవలెను.)

(1.క) కుండే స్థండిలాదౌ వా పచనాగ్నిం - జుష్టోదమూనా ... అగ్ని ఆవాహనే వినియోగః ॥ (ఋ.బ్రహ్మకర్మ.సము.)

ముఖ్య గమనిక : ఆశ్వలాయనులు పచనాగ్నియందే వైశ్వదేవము చేయవలెను. (ఆశ్వ.గృ.సూ.)

(1) ఏహ్యగ్న ఇత్యస్య మంత్రస్య । రాహూ గణపుత్రో గౌతమఋషిః । జాతవేదాగ్నిర్ దేవతా । త్రిష్టుప్ ఛందః । అగ్ని ఆహ్వానే వినియోగః ॥

ఓం ఏహ్యగ్న ఇహ హోతా నిషీదాదబ్ధ స్సుపుర ఏతా భవానః ।
అవతం త్వా రోదసీ విశ్వమిన్వే యజా మహే సౌమనసాయ దేవాన్ ॥

ఇత్యగ్న్యాహ్వానమ్ ॥

(2) జుష్టోదమూనా ఇత్యస్య మంత్రస్య । ఆత్రేయో వసుశ్రుతో ఋషిః । అగ్నిర్ దేవతా । త్రిష్టుప్ ఛందః ॥ అగ్ని నిరీక్షణే వినియోగః ॥

ఓం జుష్టోదమూనా అతిథిర్దురోణ ఇమం నో యజ్ఞ ముపయాహి విద్వాన్ ।
విశ్వా అగ్నే అభియుజో విహత్యా శత్రూ యతా మాభరా భోజనాని ॥

ఇత్యగ్ని మావాహయామి ॥ ఇత్యక్షతైరావాహ్య ॥ ఆచ్ఛాదనం దూరీకృత్య ॥

(3) సమస్త వ్యాహృతీనాం పరమేష్ఠీ ప్రజాపతిః ప్రజాపతిర్ బృహతీ । అగ్ని ప్రతిష్ఠాపనే వినియోగః ॥

ఓం భూర్భువస్స్వః ॥ ఇతి పావకనామానమగ్నిం ప్రతిష్ఠాపయామి ॥
(అని అగ్నిని వేదికయందు ఉంచవలెను.)

పాత్రద్వయే సాక్షతోదకం నిక్షిప్య ॥ (రెండు పాత్రలయందు అక్షతలు నీరు పోయవలెను.) ప్రోక్షితేంధనాది నిక్షిప్య ॥

(4) విజ్యోతిషా వృశోగ్ని స్త్రిష్టుప్ । అగ్ని శుష్క సమింధనే వినియోగః ॥

ఓం విజ్యోతిషా బృహతాభా త్యగ్నిరావిర్విశ్వాని కృణుతే మహిత్వా
ప్రాదేవీర్మాయా స్సహతే దురేవా శ్శిశీతే శృంగే రక్షసే వినిక్షే ॥

(5) ప్రసూనం శ్యేనో జాతవేదాగ్నిర్ గాయత్రీ । అగ్ని ప్రజ్వలనే వినియోగః॥

ఓం ప్రనూనం జాతవేదస మశ్వం హినో తవాజినం ఇదం నో బర్హిరాసదే ।
అస్య ప్రజాతవేదసో విప్ర వీరస్య మీళ్హుషః । మహీమియర్మి సుష్టుతిం ।
యారుచో జాత వేదసో దేవత్రా హవ్య వాహనీః । తాభిర్నో యజ్ఞమిన్వతు ॥

వేణుధమన్యా ప్రబోధ్య ॥ (వెదురు గొట్టముతో ఊది జ్వాల చేయవలెను.)

(6) చత్వారిశృంగేత్యస్య మంత్రస్య । వామదేవ ఋషిః । జాతవేదాగ్నిర్ దేవతా । త్రిష్టుప్ ఛందః । అగ్నిమూర్తి ధ్యానే వినియోగః ॥

ఓం చత్వారి శృంగా త్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్తహస్తాసో అస్య ।
త్రిధా బద్ధో వృషభో రోర వీతి మహో దేవో మర్త్యాం ఆవివేశ ॥

శ్లో॥ సప్తహస్తః చతుశ్శృంగః సప్తజిహ్వో ద్విశీర్షకః ।
త్రిపాత్ ప్రసన్నవదనః సుఖాఽసీనః శుచిస్మితః ॥ 1 ॥

శ్లో॥ స్వాహాన్తు దక్షిణే పార్శ్వే దేవీం వామే స్వధాం తథా ।
బిభ్రద్దక్షిణ హస్తైస్తు శక్తిమన్నం స్రుచం స్రువమ్ ॥ 2 ॥

శ్లో॥ తోమరం వ్యజనం వామైర్ ఘృత పాత్రం తు ధారయన్ ।
మేషాఽరూఢం జటాబద్ధం గౌరవర్ణం మహౌజసమ్ ॥ 3 ॥

శ్లో॥ ధూమ ధ్వజం లోహితాఽక్షం సప్తార్చిస్సర్వ కామదమ్ ।
ఆత్మాఽభిముఖమాసీనం ఏవం ధ్యాయేత్ హుతాశనమ్ ॥ 4 ॥

(చేతిలో జలాక్షతలను తీసికొని ఈ క్రింది మంత్రమును పఠించి అగ్నికి తూర్పున జలమును, పడమరగా అక్షతలను విడువవలయును.)

(7) ఏష హి దేవః ప్రదిశోను సర్వాః పూర్వో హి జాత స్స ఉగర్భే అన్తః ।
సవిజాయమాన స్సజనిష్య మాణః ప్రత్యఙ్ముఖాస్తిష్ఠతి విశ్వతోముఖః ॥

శాండిల్యసగోత్ర! మేషారూఢ! వైశ్వానర! ప్రాఙ్ముఖాగ్నే! మమ అభిముఖో భవ! సుముఖో భవ! సుప్రసన్నోభవ! వరదో భవ! యథోక్త జిహ్వయా హవిర్గృహాణ! ఇతిధ్యాత్వా ॥ పరిసమూహన పర్యుక్షణే కృత్వా ॥

(8) ఓం భూర్భువస్స్వః । తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

(అని అగ్నికి ప్రదక్షిణముగ అక్షతలను జలమును చల్లి-) సోదకేనపాణినా ప్రదక్షిణ మగ్నిం పరిసమూహ్య । (చేతికి ఉదకమును తీసికొని అగ్నికి చుట్టూరా ప్రదక్షిణ క్రమముగా తుడువవలయును.)

అనంతరం విశ్వానిన ఇత్యగ్నిమలం కృత్య ॥

అలంకరణమ్

(9) విశ్వానినో దుర్గహేతి తిసృణాం మాధ్యమాత్రయో వసుశృత ఋషిః । జాతవేదాగ్నిర్ దేవతా । త్రిష్టుప్ ఛందః । అగ్ని అలంకరణ ప్రార్థనే వినియోగః ॥ (అని ఈ క్రిందగల (8) ఎనిమిది మంత్రములతో అగ్నికి ఎనిమిది (8) దిక్కుల ఒక్కొక్క మంత్రముతో ఒక్కొక్క దిక్కున తూర్పు మొదలుకొని క్రమముగా పుష్పాక్షతలతో అలంకరించవలెను.)

1. ఓం విశ్వానినో దుర్గహా జాతవేదః ॥ అని తూర్పున
2. ఓం సింధుం ననావా దురితాతి పర్షి ॥ అని ఆగ్నేయమున
3. ఓం అగ్నే అత్రివన్నమసా గృణానః ॥ అని దక్షిణమున
4. ఓం అస్మాకం బోధ్యవితా తనూనామ్ ॥ అని నైరృతిన
5. ఓం యస్త్వాహృదా కీరిణా మన్యమానః ॥ అని పశ్చిమమున
6. ఓం అమర్త్యం మర్త్యో జోహవీమి ॥ అని వాయవ్యమున
7. ఓం జాతవేదో యశో అస్మాసుధేహి ॥ అని ఉత్తరమున

(8) ఓం ప్రజాభిరగ్నే అమృతత్వమశ్యామ్ ॥ అని ఈశాన్యమున అలంకరించవలెను.

ఓం యస్మై త్వం సుకృతే జాతవేద ఉలోకమగ్నే కృణవస్స్యోనం । అశ్వినం సపుత్రిణం వీరవంతం గోమంతం రయిం న శతేస్వస్తి ॥ పర్యుక్షామి

త్రిః ॥ (అనగా - ఈశాన్యము నుండి మొదలుకొని, తిరిగి ఈశాన్యం వరకు అగ్నికి ప్రదక్షిణముగ ముమ్మారు జలమును త్రిప్పవలెను.)

ఆత్మానం చ అలంకృత్య । హస్తం ప్రక్షాళ్య ॥ (స్వయంగా తిలకమును దిద్దుకొని చేతులు కడుగుకొనవలెను.)

హవిస్సంస్కారాదికమ్

హవిష్యం సిద్ధాన్నం పృథక్ పాత్రే ఉద్ధృత్య ॥ (వండిన అన్నమునుండి అన్నము (హవిష్యము)ను వేరొక పాత్రలో (గ్రహింపవలెను) ఘృతాక్త మన్నమగ్నా వధిశ్రిత్య ॥ (నేతితో కూడిన హవిష్యపాత్రను ఔపాసనాగ్ని మీద నుంచి-) ఉదగుద్వాస్య ॥ (ఆ పాత్రను అగ్నికి ఉత్తరమువైపున పెట్టి -) అద్భిః ప్రోక్ష్య - (ఉదకముతో ప్రోక్షించవలెను.) అభిఘార్య॥ (నేతితో అభిఘరించి) అగ్నేః పశ్చిమతోవిధాయ ॥ (చరుపాత్రను అగ్నికి పశ్చిమముగా ఉంచి) తదన్నం త్రిధా విభజ్య ॥ (ఆ అన్నమును (3) మూడు భాగములు చేయవలయును.) దక్షిణజామం పంపాత్య । (కుడికాలు భూమిని తాకించి) సవ్యపాణి తలం హృదివ్యస్య । (ఎడమ అరచేతిని హృదయమునందు ఉంచి) దక్షిణ హస్తేన దక్షిణభాగా దార్ద్రామలకమిత మన్న మాదాయాంగుష్ఠాగ్రేణ పీడితం పంహతాంగుల్యుత్తాన పాణినా ప్రణవాది రహితైః స్వాహాంతైః సూర్యాది మంత్రైర్ జుహుయాత్ ॥ (అనగా - దక్షిణభాగములోని అన్నమును ఉసిరికాయంత ప్రమాణముగ కుడిచేతి మధ్యమ, అనామిక, అంగుష్ఠములతో గ్రహించి చేతిని ఎత్తిపెట్టి ఓంకారము లేకుండా "స్వాహా" కారముతో సూర్యాది మంత్రములను చెప్పుచు హోమము చేయవలయును.)

1. అథ దేవయజ్ఞః

ఆచమ్య ॥ .... పూర్వోక్త .... తిథౌ ॥ శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం దేవయజ్ఞేన యక్ష్యే ॥ (అని సంకల్పించి హోమమును చేయవలెను.)

(1) సూర్యాయ స్వాహా ॥ సూర్యాయేదం న మమ ॥

(2) ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

(ఇతి ప్రాతః - అని ఉదయకాల ఔపాసనమునందు చెప్పవలెను.)

(1) అగ్నయే స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(2) ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

(ఇతి సాయం – అని సాయంకాల ఔపాసనమునందు చెప్పవలెను.)

(గమనిక : 3వ మంత్రము నుండి 10వ మంత్రము వరకు సాయం ప్రాతః కాలములయందు సమానముగా చెప్పుచు హోమము చేయవలెను.)

(3) సోమాయ వనస్పతయే స్వాహా ॥ సోమాయ వనస్పతయ ఇదం న మమ ॥

(4) అగ్నీషోమాభ్యాం స్వాహా ॥ అగ్నీ షోమాభ్యా మిదం న మమ ॥

(5) ఇంద్రాగ్నిభ్యాం స్వాహా ॥ ఇంద్రాగ్నిభ్యా మిదం న మమ ॥

(6) ద్యావా పృథివీభ్యాం స్వాహా ॥ ద్యావాపృథివీభ్యా మిదం న మమ ॥

(7) ధన్వంతరయే స్వాహా ॥ ధన్వంతరయ ఇదం న మమ ॥

(8) ఇంద్రాయ స్వాహా ॥ ఇంద్రాయేదం న మమ ॥

(9) విశ్వేభ్యో దేవేభ్య స్స్వాహా ॥ విశ్వేభ్యోదేవేభ్య ఇదం న మమ ॥

(10) బ్రహ్మణే స్వాహా ॥ బ్రహ్మణ ఇదం న మమ ॥ (ఇతి హుత్వా)

([1]౧. భూః స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥ (౨) భువః స్వాహా ॥ వాయవ ఇదం న మమ ॥ (౩) స్వః స్వాహా ॥ సూర్యాయేదం న మమ ॥ (౪) భూర్భువః స్వః స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥)

పరిసమూహనమ్

త్రిస్త్రిః పరిసమూహన పర్యుక్షణే కృత్వా । అగ్న్యలంకరణం । పంచోపచార పూజాం కృత్వా ॥ (అనగా అగ్నిచుట్టు మూడేసి పర్యాయముల చొప్పున పరిసమూహన – పర్యుక్షణములను చేయవలెను. తర్వాత అగ్నిని ఎనిమిది దిక్కుల పుష్పాక్షతలతో అలంకరించవలెను. అటుపిమ్మట లమితి పంచోపచారములతో అగ్నిదేవుని అనగా – యజ్ఞేశ్వరుని పూజింపవలయును.)

---

1. అయం వ్యాహృతి హోమః కృతాకృతః । అన్నేన వ్యాహృతి హోమోవిధురపర ఇతిభాతీతి చంద్రికాయామ్ ॥

లం పృథివీ తత్త్వాత్మనే నమః - గంధం సమర్పయామి ॥
హం ఆకాశ తత్త్వాత్మనే నమః - పుష్పం సమర్పయామి ॥
యం వాయు తత్త్వాత్మనే నమః - ధూపం సమర్పయామి ॥
రం వహ్ని తత్త్వాత్మనే నమః - దీపం సమర్పయామి ॥
వం అమృత తత్త్వాత్మనే నమః - అమృతోపాహార నైవేద్యం సమర్పయామి ॥
సం సర్వతత్త్వాత్మనే నమః - సర్వోపచారాన్ సమర్పయామి ॥

అగ్నిస్తు విశ్రవ ఇత్యాత్రేయే వసూయవోగ్ని స్త్రిష్టుప్ ॥ పుష్పాంజలౌ వినియోగః ॥

ఓం అగ్నిస్తు విశ్రవస్తమం తు విబ్రహ్మాణ ముత్తమం ।

అతూర్తం శ్రావయత్పతిం పుత్రం దదాతి దాశుషే ॥

ఇతి పుష్పాంజలిం సమర్ప్య ॥ (అని పూజ చివరగా పుష్పాంజలిని సమర్పింపవలెను.) తతః విభూతిం ధారయేత్ ॥

విభూతి ధారణమ్

మానస్తోక ఇత్యస్య కుత్సోరుద్రో జగతీ । విభూతి గ్రహణే వినియోగః ॥

ఓం మానస్తోకే తనయే మాన ఆయౌమానో గోషుమానో అశ్వేషు రీరిషః । వీరాన్మానో రుద్రభామితో వధీర్హవిష్మంత స్సదమిత్వా హవామహే ॥ (అని అగ్నిలో ఒక ప్రక్కనుండి విభూతిని తీసికొని, దిగువ చెప్పిన ప్రకారంగా ఆయా అంగములయందు విభూతిని ధరించవలయును.)

త్ర్యాయుషం జమదగ్నేరితి లలాటే । కశ్యపస్య త్ర్యాయుషమితి కంఠే । అగస్త్యస్య త్ర్యాయుష మితి నాభౌ । యద్దేవానాం త్ర్యాయుష మితి దక్షిణ స్కంధే । తన్మే అస్తు త్ర్యాయుష మితి వామస్కంధే । సర్వమస్తు శతాయుష మితి శిరసి ॥

ఓం చమే స్వరశ్చమే యజ్ఞోపచతే నమశ్చ । యత్తే న్యూనం తస్మై ఉపయత్తేతిరిక్తం తస్మై తే నమః ॥ అగ్నయే నమః ॥

॥ స్వస్తి ॥

శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధిం శ్రియం బలమ్ ।
ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహి మే హవ్యవాహన ॥
॥ శ్రియం దేహి మే హవ్యవాహన ఓం నమ ఇతి ॥

చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్యః శుభం భవతు ॥ అముక ప్రవరాన్విత । అముక గోత్రః । అముక శాఖాధ్యాయీ । అముక సూత్రః । అముక శర్మాఽహం భో అభివాదయే ॥

అనేన ప్రాతర్ వైశ్వ (సాయంవైశ్వ) దేవాంగ దేవయజ్ఞేన భగవాన్ సర్వాత్మకః సర్వం శ్రీ పరమేశ్వరార్పణమస్తు ॥

యజ్ఞేన యజ్ఞమయజంత దేవా స్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ । తేహనాకం మహిమానస్సచంతే యత్రపూర్వే సాధ్యా స్సంతి దేవాః ॥

గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థానం పరమేశ్వర ।
యత్ర బ్రహ్మాదయో దేవాస్త త్రగచ్ఛ హుతాశన ॥ ఇత్యగ్నిం ఉద్వాస్య । తతః భూతయజ్ఞం కుర్యాత్ ॥ (అని అగ్ని దేవునకు ఉద్వాసన చెప్పి పంపించి అనంతరం భూతయజ్ఞమును చేయవలెను.)

॥ ఇతి దేవయజ్ఞః ॥

❖ ❖ ❖

2. అథ భూతయజ్ఞః

(శౌనకోక్త చక్రాకారపూర్వక నిత్యవైశ్వదేవ బలిప్రయోగ విధానమ్)

ఆచమ్య ॥ స్మృత్యాచమనం కృత్వా - ప్రాణానాయమ్య - శుభతిథౌ॥ శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం భూతయజ్ఞేన యక్ష్యే ॥ (అని సంకల్పించిన పిమ్మట)

బలినిక్షేపణ విధానమ్

అగ్నేరుత్తరుతో పశ్చిమతో వా భూమిం ప్రోక్ష్య । మధ్యభాగస్థితా (ద్వితీయభాగా) దన్నాద్బదరీఫలమిత మాదాయ ప్రాచీమారభ్య ఈశానీ పర్యంతం చక్రాకారం[1] నైరంతర్యేణ బలిం దద్యాత్ ॥ (అనగా - అగ్నికి

1. శ్లో॥ చక్రాకారేణ యో విప్రస్సదా భూతబలిం హరేత్ ।
సర్వపాప వినిర్ముక్తో విష్ణుసాయుజ్య మాప్నుయాత్ ॥

ఉత్తరమునగానీ, పశ్చిమమునగానీ భూమిని ప్రోక్షించి మధ్యభాగము అనగా మూడు భాగములుగా విభజింపబడిన హవిష్యాన్నములోని రెండవ భాగమునుండి రేగుపండంత ప్రమాణముగ అన్నమును తీసికొని తూర్పు మొదలుకొని ఈశాన్యము వరకు చక్రాకారముగా పుటసంఖ్య 418లో చూపబడినట్లుగా బలులను ఉంచవలయును.)[1]

1. సూర్యాయ స్వాహా ॥ సూర్యాయేదం న మమ ॥[2]

2. ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

ఇతి ప్రాతః ॥ (అని ఉదయకాలమునందు చెప్పి బలిని ఉంచవలెను.)

(1) అగ్నయే స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

(2) ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

ఇతి సాయం ॥ (అని సాయంకాలమునందు చెప్పి బలిని ఉంచవలెను. తదుపరి చెప్పబడిన బలులు 3 నుండి 28 వరకు ఉభయకాలముల యందు సమానముగా పెట్టవలయునని గమనింపగలరు.)

(3) సోమాయ వనస్పతయే స్వాహా ॥ సోమాయ వనస్పతయ ఇదం న మమ ॥

(4) అగ్నీషోమాభ్యాం స్వాహా ॥ అగ్నీషోమాభ్యాం ఇదం న మమ ॥

(5) ఇంద్రాగ్నిభ్యాం స్వాహా ॥ ఇంద్రాగ్నిభ్యామిదం న మమ ॥

(6) ద్యావా పృథివీభ్యాం స్వాహా ॥ ద్యావాపృథివీభ్యా మిదం న మమ ॥

(7) ధన్వంతరయే స్వాహా ॥ ధన్వంతరయ ఇదం న మమ ॥

(8) ఇంద్రాయ స్వాహా ॥ ఇంద్రాయేదం న మమ ॥

---

1. చక్రాకార వైశ్వదేవబలి నిక్షేపణ - సూచికను పుటసంఖ్య 418లో చూడుము.
2. అత్రభూతయజ్ఞాదావపి సర్వత్ర ఉద్దేశత్యాగౌ కుర్యాత్ - ఇత్యాచారదీపే కమలాకరః ॥ భూతయజ్ఞము ఇత్యాదిచోట్ల బలిహరణము నందు కూడా ఉద్దేశత్యాగమును చెప్పవలెనని ఆచారదీపము, కమలాకరము వంటి గ్రంథములలో పేర్కొనబడియున్నది. కావున ఇందు త్యాగము కూడా చేర్చబడినది. తమతమ ఆచార-సంప్రదాయమును అనుసరించి గ్రహింపగలరని మా విన్నపము.

(9) విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా ॥ విశ్వేభ్యో దేవేభ్య ఇదం న మమ ॥

(10) బ్రహ్మణే స్వాహా ॥ బ్రహ్మణ ఇదం న మమ ॥

(11) అద్భ్యః స్వాహా ॥ అద్భ్య ఇదం న మమ ॥

(12) ఓషధి వనస్పతిభ్యః స్వాహా ॥ ఓషధి వనస్పతిభ్య ఇదం న మమ ॥

(13) గృహాయ స్వాహా ॥ గృహాయేదం న మమ ॥

(14) గృహదేవతాభ్యః స్వాహా ॥ గృహదేవతాభ్య ఇదం న మమ ॥

(15) వాస్తుదేవతాభ్యః స్వాహా ॥ వాస్తుదేవతాభ్య ఇదం న మమ ॥

చక్రాద్బహిః ప్రాచ్యాం ప్రాక్సంస్థం ॥ (అనగా - చక్రాకారమునకు బయట తూర్పుదిక్కున దిగువ పేర్కొనిన రెండు బలులను తూర్పు సమాప్తిగా ఉంచవలెను.)

(16) ఇంద్రాయ స్వాహా ॥ ఇంద్రాయేదం న మమ ॥ (తూర్పున)

(17) ఇంద్రపురుషేభ్యః స్వాహా ॥ ఇంద్రపురుషేభ్య ఇదం న మమ ॥ (ఇంద్రునకు తూర్పున)

దక్షిణత ఉదక్సంస్థం ॥ (అనగా - చక్రాకారమునకు వెలుపల దక్షిణ దిశయందు ఉత్తర సమాప్తిగా దిగువ చెప్పిన రెండు బలులను పెట్టవలెను.)

(18) యమాయ స్వాహా ॥ యమాయేదం న మమ ॥ (దక్షిణమున)

(19) యమపురుషేభ్యః స్వాహా ॥ యమ పురుషేభ్య ఇదం న మమ ॥ (యమునకు ఉత్తరమున)


పశ్చిమతః ప్రాక్సంస్థం ॥ (అనగా - చక్రాకారమునకు బయట పడమరదిశగా దిగువగల రెండు బలులను తూర్పు సమాప్తిగా ఉంచవలెను.)

(20) వరుణాయ స్వాహా ॥ వరుణాయేదం న మమ ॥ (చక్రమునకు పశ్చిమమున)

(21) వరుణ పురుషేభ్యః స్వాహా ॥ వరుణ పురుషేభ్య ఇదం న మమ ॥ (వరుణునకు తూర్పున)

ఋగ్వేదీయ చక్రాకార వైశ్వదేవ బలి నిక్షేపణ సూచిక

(శౌనకోక్త చక్రాకార ప్రయోగ సూచిక)



1. బాణము గుర్తులు పరిషేచన క్రమమును సూచించును.
2. 1 నుండి 10 వరకు మరియు (౧ నుండి ౪ వరకు) ఈయబడినవి హోమములు.
3. 32వది, కొందరు హోమము చేయుదురు. మరికొందరు 28వ బలిక్రింద ఒక పాత్రలో 16/4 గ్రాసముల అన్నమును ఉంచెదరు.

ఉత్తరస్యాముదక్ సంస్థం ॥ (అనగా - చక్రాకారమునకు వెలుపల ఉత్తర దిక్కునందు ఉత్తర సమాప్తిగా దిగువ రెండు 22, 23వ బలులు ఉంచవలెను.)

(22) సోమాయ స్వాహా ॥ సోమాయేదం న మమ ॥ (చక్రమునకు ఉత్తరమున)

(23) సోమపురుషేభ్యః స్వాహా ॥ సోమపురుషేభ్య ఇదం న మమ ॥ (సోమునకు ఉత్తరంగా)

చక్రమధ్యే ॥ (చక్రమునకు మధ్యభాగమున 24వ బలిని ఉంచవలెను.)

(24) బ్రహ్మణే స్వాహా ॥ బ్రహ్మణ ఇదం న మమ ॥

తత్ ప్రాచ్యాం ॥ (అనగా - చక్ర మధ్యన పెట్టిన 24వ బలికి తూర్పున 25వ బలిని పెట్టవలెను.)

(25) బ్రహ్మ పురుషేభ్యః స్వాహా ॥ బ్రహ్మ పురుషేభ్య ఇదం న మమ ॥

బ్రహ్మణో దక్షిణతః ॥ (అనగా - 24వ, బ్రహ్మబలికి దక్షిణము వైపున 26వ, బలిని ఉంచవలెను.)

(26) విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా ॥ విశ్వేభ్యో దేవేభ్య ఇదం న మమ ॥

బ్రహ్మణః పశ్చిమతః ॥ (అనగా - 24వ, బ్రహ్మ బలికి పడమర దిశగా 27వ బలిని పెట్టవలెను. దీనిని ప్రాతఃకాలమునందు పెట్టవలెను.)

(27) సర్వేభ్యో భూతేభ్యో దివాచారిభ్యః స్వాహా ॥[1]
సర్వేభ్యో భూతేభ్యో దివాచారిభ్య ఇదం న మమ ॥
(సాయంకాల వైశ్వదేవము నందు (27/1)వ, సంఖ్యగా పేర్కొనిన మంత్రముతో బలిని ఉంచవలెను.)

---

1. 27వ బలి మంత్రమును కొందరు రెండుగా విడదీసి రెండు బలులను ఉంచుట సంప్రదాయముగా ఉన్నది :
(27) సర్వేభ్యో భూతేభ్యః స్వాహా ॥ (28) దివాచారిభ్యః స్వాహా ॥ అని ప్రాతః కాలమున (28)వది రాత్రికి - నక్తం చారిభ్యః స్వాహా ॥ అని ఆచరింపబడుచున్నది. ఋగ్వేదీయ బ్రహ్మకర్మ సముచ్చయమునందు పైన పేర్కొనిన విధంగా ఒకే వాక్యంగా చెప్పి 27వది, 27/1 వది సాయం ప్రాతఃకాలముల కొరకు చెప్పబడియున్నది. కావున తమ, తమ ఆచార-సంప్రదాయము ననుసరించి ఆచరింపగలరు.

(27/1)సర్వేభ్యో భూతేభ్యో నక్తం చారిభ్యః స్వాహా ॥
సర్వేభ్యో భూతేభ్యో నక్తంచారిభ్య ఇదం న మమ ॥
చక్రాదీశాన్యతః ॥ (చక్రమునకు వెలుపల ఈశాన్యదిక్కున 28వ బలిని పెట్టవలయును.)

(28) రక్షోభ్యః స్వాహా ॥ రక్షోభ్య ఇదం న మమ ॥
అప ఉపస్పృశ్య ॥ (అని జలమును తాకవలెను)
పర్యుక్ష్యామి త్రిః ॥ (అని చక్రము చుట్టూరా మూడుమార్లు జలమును త్రిప్పవలెను.)

॥ ఇతి భూతయజ్ఞః ॥



3. అథ పితృయజ్ఞః

ఆగ్నేయ్యాఽభిముఖో భూత్వా । ప్రాచీనావీత్యతః పరమ్ ॥ (అనగా ఆగ్నేయ ముఖముగా కూర్చుండి ప్రాచీనావీతి చేసికొనిన పిదప)

సవ్యం జాన్వాచ్య పాత్రస్య ఉత్తర భాగం చైవ తృతీయకమ్

అంగుష్ఠ పర్వమాత్రమన్నం గృహీత్వా । (ఎడమ మోకాలు భూమిని తాకించి పాత్రలోని ఉత్తరమువైపు ఉన్న మూడవ భాగము నుండి బొటనవ్రేలి కణుపంత ప్రమాణముగా అన్నమును తీసికొని) పరాచీన పాణినా పితృతీర్థేన ప్రాక్ దక్షిణతః స్వధాపితృభ్య ఇతి మంత్రేణ బలిం దత్వా ॥ (అనగా - పితృతీర్థము ద్వారా చక్రమునకు బయట ఆగ్నేయ మూలయందు స్వధాపితృభ్య అను దిగువ మంత్రము ద్వారా 29వ, బలిని ఉంచవలయును.)

29. స్వధా పితృభ్యః ॥ పితృభ్య ఇదం న మమ ॥ (అని బలిని పెట్టవలయును.)

పర్యుక్ష్యామిత్రిః ॥ (అని ఆ బలి చుట్టు ముమ్మారు జలమును త్రిప్పి) (ఉపవీతి-సవ్యం) - అప ఉపస్పృశ్య ॥ (ఉపవీతియై అనగా - యజ్ఞోపవీతమును తిరిగి కుడిచేతికి ధరించి - జలమును తాకవలయును.) పితృయజ్ఞాన్న శేషేణైవ చక్రాద్బహిః నైరృత్య కోణే "శ్యామాయ" - చక్రాద్వాయవ్యకోణే "శబలాయ"

ఇత్యుభయత్ర బలిం దత్వా ॥ (అనగా - పితృయజ్ఞము చేసిన పిమ్మట అదే పాత్రలో మిగిలియున్న అన్నము నుండి చక్రాకారమునకు వెలుపల నైఋతిమూలకు 30వ, బలిని, వాయవ్యమునకు 31వ, బలిని దిగువ మంత్రములతో రెండు బలులను ఉంచవలెను.)

ఉభయత్ర స్వాహాకారం వర్జయేత్ ॥ (శౌనకః) (ఈ రెండు బలులను స్వాహాకారం లేకుండా నమః అని చెప్పి బలిని పెట్టవలయునని - శౌనకుని మతము)

30. శ్యామాయ నమః ॥ (చక్రానికి నైరృతి దిక్కున)

31. శబలాయ నమః ॥ (చక్రానికి వాయవ్య దిక్కున)

శేషం దక్షిణే - అనగా చక్రానికి దక్షిణమున తూర్పు సమాప్తిగా ఈ మూడు బలులను ఉంచవలయును.)

(అ) భూపతయే నమః ॥[1] (ఇ) భువనపతయే నమః ॥

(ఉ) భూతానాం పతయే నమః ॥

॥ ఇతి పితృయజ్ఞః ॥



4. అథ మనుష్య యజ్ఞః

ఆచమ్య ॥ ...... శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం మనుష్యయజ్ఞేన యక్ష్యే ॥ (అని సంకల్పించి) నివీతీభూత్వా ॥ (యజ్ఞోపవీతమును పేరుగా ధరించి) **అతిథి భోజన పర్యాప్తం షోడశ గ్రాసమితం వా గ్రాస చతుష్టయం వా గ్రాస సంమితం వాన్నం సనకాది మనుష్యే భ్యోహంత ఇదం న మమేతి దద్యాత్॥** (అనగా - అతిథి భోజనమునకు సరిపడునట్లుగా (16) పదునారు కబళముల లేదా (4) నాలుగు కబళముల అన్నమును "సనకాది మనుష్యేభ్యోహంత" అను మంత్రమును పఠించి "న మమ" అను త్యాగముతో చక్రాకారమునకు వెలుపల ఈశాన్య కోణమునందు గల 28వ బలి క్రిందుగా వేరొక పాత్రయందు ఉంచవలెను.)

1. వైశ్వదేవాంగ పితృయజ్ఞమునందు చక్రమునకు దక్షిణ దిశయందు భూతబలులను పెట్టుట కొందరి ఆచారముగా ఉన్నందున చేర్చనైనది. ఇట్టి విషయము బ్రహ్మకర్మ సముచ్చయమునందు పేర్కొనబడలేదు. తమ ఆచారమును అనుసరింపగలరు.

32. సనకాది మనుష్యేభ్యో హంతా ॥[1]
సనకాది మనుష్యేభ్య ఇదం న మమ ॥
పర్యుక్ష్యామి త్రిః ॥ (అని బలికి చుట్టూరా ముమ్మారు జలమును త్రిప్పవలెను.)
అప ఉపస్పృశ్య ॥ (అని ఉదకమును స్పృశింపవలెను.)

॥ ఇతి మనుష్య యజ్ఞః ॥



5. అథ బ్రహ్మ యజ్ఞః

ఆచమ్య ॥ ...... శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం బ్రహ్మయజ్ఞేన యక్ష్యే ॥ (అని సంకల్పించి)

ఓం అగ్నిమీళే ఇతి సూక్తస్య । మధుచ్ఛంద ఋషిః । అగ్నిర్ దేవతా । గాయత్రీచ్ఛందః । బ్రహ్మయజ్ఞ స్వాధ్యాయ మంత్రపఠనే వినియోగః ॥

33. ఓం అగ్నిమీళే పురో హితం యజ్ఞస్య దేవమృత్విజం ।
హోతారం రత్నధాతమం । హరిః ఓం తత్సత్ ॥ శ్రీకృష్ణార్పణమస్తు॥

॥ ఇతి బ్రహ్మయజ్ఞః॥

శ్వానవాయస బలినిధానమ్

దేవతా నివేదనానంతరం తత్ర పితృయజ్ఞాన్న శేషమాదాయ । వామే జలపాత్రం చాదాయ । గృహాద్బహిర్ గత్వా । గృహాంగణే భూమౌ జలమాసిచ్య । శ్వ చాండాల పతిత భూత వాయసేభ్యోన్నం భూమౌ వికిరేత్ ॥ (అనగా – నివేదనము చేసి దేవపూజను ముగించి కుడిచేత పితృయజ్ఞాన్న శేషమును తీసికొని,

1. ఈ 32వ బలిని 28వ, బలి క్రింద ఒక పాత్రలో అన్నమును అతిథికొరకై ఉంచుదురు. మరికొందరు దేవయజ్ఞ, భూతయజ్ఞములను కలిపి కొంచెము గ్రహించి అగ్నియందు హోమము చేయుదురు. ఈవిధంగా మనుష్యయజ్ఞము రెండు రీతులుగా జరుపబడుచున్నట్లుగా ఋగ్వేదీయ నిత్యకర్మలను గూర్చి పేర్కొనబడిన వేరు వేరు గ్రంథములయందు కనుగొనబడినది. ఋగ్వేదీయ బ్రహ్మకర్మ సముచ్చయము – అనమోల్ ప్రకాశనము – పుణే వారి గ్రంథము ఆధారముగా మా ఈ ప్రస్తుత గ్రంథమునందు మనుష్యయజ్ఞము వివరింపబడినదని గమనింపగలరు.

ఎడమచేత జలపాత్రను గైకొని ఇంటి వెలుపలికి వెళ్ళి గృహాంగణము - ఇంటి ముందుగల స్థలమునందు అనగా వాకిట్లో భూమిమీద నీటిని చల్లవలెను. అనంతరము దిగువ మంత్రములను పఠింపుచు బలులను ఉంచవలయును.)

శ్లో॥ ఐంద్రవారుణ వాయవ్యా యామ్యా నైర్రుతి కాశ్చయే ।
తే కాకాః ప్రతిగృహ్ణంతు భూమ్యాం పిండం మయోజ్ఝితమ్ ॥

(ఇతి పితృయజ్ఞ శేషేణ దద్యాత్ ॥)

శ్లో॥ వైవస్వత కులే జాతౌ ద్వౌశ్యామ శబలౌ శునౌ ।
తాభ్యాం పిండో మయా దత్తో రక్షేతాం పథి మాం సదా ॥

దివా - నక్త బలిః

(34) యే భూతాః ప్రచరంతి దివా (నక్తం) బలి మిచ్ఛంతో వితుదస్య ప్రేష్ఠాః॥
తేభ్యో బలిం పుష్టికామో దదామి మయి పుష్టిం పుష్టిపతిర్ దదాతు (స్వాహా)
॥ (రాత్రౌ చేన్నక్తమితి బ్రూయాత్)

- దివాచరిత భూతేభ్యోన్న మిదం న మమ ॥ (అని మధ్యాహ్నకాలమునందు బలిని పెట్టవలయును.)

- నక్తం చరిత భూతేభ్యోన్న మిదం న మమ ॥ (అని రాత్రికి చెప్పి బలిని ఉంచవలయును.)

(గమనిక : పై మంత్రమును పఠించునప్పుడు **"దివా"** ప్రక్కన **(నక్తం)** అను మాట కుండలీకరణములో ఉంచిన దానిని రాత్రిపూట దివా శబ్దమునకు బదులుగా నక్తం - అని చెప్పి బలిని ఉంచవలయును. మధ్యాహ్నం పూట బలిని పెట్టినప్పుడు - నక్తం అనుమాటను వదిలిపెట్టి 'దివా' అను మాటతో మంత్రమును పఠించవలెను.)

ఇతి శ్వ చాండాల పతిత భూత వాయసేభ్యోన్నం భూమౌ వికిరేత్ ॥

ఇతి సర్వేభ్యో బలిత్రయం దత్వా ॥ (ఈవిధంగా మూడు బలులను పెట్టవలయును.)

వైశ్వదేవాంగాతిథి నిరీక్షణమ్

బలిదానోత్తరమంగణ ఏవ గోదోహనమాత్రం[1] తత్ర స్థిత్వాఽతిథి మాకాంక్షేత్ ॥ (అనగా - బలులు పెట్టిన పిదప ఆవుపాలు పితికినంతటి కాలము వరకు వాకిట్లోనే నిలబడి అతిథి కొరకై ఎదురు చూడవలయును.)

హస్తౌపాదౌ ప్రక్షాళ్య ఆచమ్య । గృహం ప్రవిశన్నిమం మంత్రం పఠేత్॥ (అనగా - కాళ్లు, చేతులు కడుగుకొని స్మృత్యాచమనమును చేసి అతిథి కొరకై నిరీక్షించిన పిదప తిరిగి ఇంటిలోనికి ప్రవేశింపవలయును. తదనంతరము దిగువనగల మంత్రమును పఠింపవలయును.) మమగృహే సర్వారిష్ట శాంతిరస్తు ఇతి జపిత్వా ॥

ఓం శాంతా పృథివీ శివమంతరిక్షం ద్యౌర్నో దేవ్యభయం నో అస్తు । శివాదిశః ప్రదిశ ఉద్దిశోన ఆపో విశ్వతః (విద్యుతః) పరిపాంతు సర్వతః శాంతి శ్శాంతి శ్శాంతిః ॥

సర్వారిష్ట శాంతిరస్తు ॥ ఇతిజపిత్వా విష్ణుం స్మరేత్ ॥ (మా గృహమునందు సకల అరిష్టములు ఉపశమించుగాక! అను ఆకాంక్షతో విష్ణునామమును స్మరింపవలెను.)

ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః । ఓం విష్ణవే నమః ॥

॥ ఇతి శౌనకోక్త చక్రాకార ప్రయోగః ॥

అనేన మయాకృతేన ప్రాతర్ (సాయం) వైశ్వదేవేన కర్మణా భగవాన్ సర్వాత్మకః శ్రీ పరమేశ్వరః సుప్రీణాతు ॥

॥ హరిః ఓం తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥

॥ ఇతి ఋగ్వేదీయ నిత్య వైశ్వదేవ - బలి ప్రయోగవిధి స్సమాప్తః ॥



1. గోదోహనకాలం - ఆవుపాలు పితికినంత సమయం అనగా పావు గడియ (ఆరు (6) నిమిషములు) అని తాత్పర్యం.

అథ యజుర్వేదీయ నిత్యవైశ్వదేవ ప్రయోగ విధిః

పురాణాచమనం కృత్వా - స్మృత్యాచమనం కృత్వా ॥[1]

శ్లో ॥ ఉత్తిష్ఠన్తు భూ పిశాచాః య ఏతే భూమి భారకాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

(అని భూతోచ్చాటనము చేయవలెను.)

ప్రాణానాయమ్య ॥ ఓం భూః ----- ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ, శ్రీమాన్---- గోత్రః ----- శర్మాభిధేయోఽహం శ్రీమతః ----- గోత్రస్య ------ శర్మాభిధేయస్య మమ ఉపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । అన్నసంస్కారద్వారా ఆత్మసంస్కారార్థం, పంచసూన పరిహారార్థం చ గృహే సిద్ధేనాన్నేన (సాయం) ప్రాతర్వైశ్వదేవం కరిష్యే ॥ (అని సంకల్పించవలెను.)

గృహపాకాత్ హవిష్యం అహవిష్యం చ పృథక్పాత్రే ఆదాయ అగ్నావధిశ్రిత్య ఉదగుద్వాస్య అద్భిః ప్రోక్ష్య హవిష్యం[2]పంచధావిభజ్య - అభిఘార్య ॥

(వంటనుండి హవిష్యము అనగా అన్నమును, అహవిష్యము అనగా సూపాదికమును (పప్పు మొ॥వి) వేరు, వేరు పాత్రల యందు తీసికొనవలెను. ఆ పాత్రలను ఔపాసనాగ్నిమీద ఉంచి ఉత్తరమువైపున పెట్టవలెను. జలమును ప్రోక్షణ చేయవలెను. హవిష్యమును ఐదు భాగములుగా భాగించి దాని పైన నెయ్యి వేయవలెను.)

---

1. ఆచమన విధానమును గూర్చి పుటసంఖ్య (117,118)లో చూడుము.
2. రెండు భాగములుగా విభజించుటయు కలదు.

భూర్భువస్సువరోమ్ - అని చెప్పి అగ్నిని ప్రజ్వలింపచేయవలెను. పిదప అగ్నిని ధ్యానింపవలెను.

చత్వారిశృంగా త్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్తహస్తా సోఽఅస్య ।
త్రిధాబద్ధో వృషభో రోరవీతి మహోదేవో మర్త్యాగ్ం ఆవివేశ ॥

శ్లో॥ సప్తహస్తః చతుశ్శృంగః సప్తజిహ్వో ద్విశీర్షకః ।
త్రిపాత్ ప్రసన్నవదనః సుఖాసీనః శుచిస్మితః । 1

శ్లో॥ స్వాహాస్తు దక్షిణే పార్శ్వే దేవీం వామే స్వధాం తథా ।
బిభ్రద్దక్షిణ హస్తైస్తు శక్తిమన్నం స్రుచం స్రువమ్ । 2

శ్లో॥ తోమరం వ్యజనం వామైర్ ఘృత పాత్రం తు ధారయన్ ।
మేషారూఢం జటాబద్ధం గౌరవర్ణం మహౌజసమ్ । 3

శ్లో॥ ధూమధ్వజం లోహితాక్షం సప్తార్చిస్సర్వ కామదమ్ ।
ఆత్మాభిముఖ మాసీనం ఏవం ధ్యాయేత్ హుతాశనమ్ । 4

[అని అగ్నిదేవుని ధ్యానించిన పిమ్మట జలమును, అక్షతలను తీసికొని క్రింది మంత్రమును చెప్పి అగ్నికి తూర్పున జలమును, పడమట అక్షతలను విడువవలయును.]

ఏషహి దేవః ప్రదిశోను సర్వాః పూర్వోహి జాతస్సఉగర్భే అన్తః ।
సవిజాయమాన స్సజనిష్యమాణః ప్రత్యఙ్ముఖా స్తిష్ఠతి విశ్వతోముఖః ॥

ప్రాఙ్ముఖాగ్నే ! మమ అభిముఖో భవ, సుముఖో భవ, సుప్రసన్నో భవ, వరదో భవ, యథోక్త జిహ్వయా హవిర్గృహాణ ! [అను ఈవాక్యములచే అగ్నిని ప్రార్థించవలయును]

ఓం భూర్భువస్సువః । ఓం తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ।
ధియో యో నః ప్రచోదయాత్ ॥

సోదకేన పాణినా ప్రదక్షిణ మగ్నిం పరిసమూహ్య ॥ (అను ఈమంత్రము పఠించుచు చేతిలో జలమును తీసికొని అగ్నికి చుట్టూరా ప్రదక్షిణముగ తుడువవలయును)

అగ్నిమలంకృత్య – (దిగువ నామములను పఠించుచు తూర్పు మొదలుకొని క్రమముగ ఎనిమిది **(8)** దిక్కుల పుష్పాక్షతలతో అగ్నిని అలంకరింపవలెను.)

1. అగ్నయే నమః

2. హుతవహాయ నమః

3. హుతాశినే నమః

4. కృష్ణవర్త్మనే నమః

5. దేవముఖాయ నమః

6. సప్తజిహ్వాయ నమః

7. వైశ్వానరాయ నమః

8. జాతవేదసే నమః

పూర్వపరిషేచనమ్

(అగ్నికి నాలుగు దిక్కుల దిగువరీతిగా ఉదకముతో పరిషేచనము చేయవలయును.)

1. అదితేఽను మన్యస్వ - అని దక్షిణము దిక్కున పడమర నుండి తూర్పునకు పరిషేచనము చేయవలెను.


2. అనుమతేఽను మన్యస్వ- అని పడమరవైపున దక్షిణము నుండి ఉత్తరమునకు;

3. సరస్వతేఽను మన్యస్వ-అని ఉత్తరము దిక్కున పడమర నుండి తూర్పునకు;

4. దేవసవితః ప్రసువ- అని ఈశాన్యకోణము నుండి మొదలుకొని ప్రదక్షిణముగ మరల ఈశాన్యము వరకు జలముతో పరిషేచనము చేయవలయును.

[హవిష్య ప్రథమ భాగాదాదాయ ఔపాసనే పచనే వా షడ్భిరాద్యైః ప్రతిమంత్రగ్ం హస్తేన జుహుయాత్ - అనగా హవిష్యముయొక్క మొదటి భాగమునుండి తీసికొని ఔపాసనాగ్నియందుగాని, లౌకికాగ్నియందుగాని "షడాహుతిహోమము" అనగా ఈక్రింది ఆరు మంత్రములతో ఆరుసార్లు హోమము చేయవలయును]

యజుర్వేదీయ వైశ్వదేవ బలి నిక్షేపణ సూచిక



28 బ్రహ్మణే
37 ప్రజాపతు
27 ప్రజాపత
15 సర్వభూతే
18 యదేజతి
11 రక్షోదేవ
26 బృహస్పత
14 అవసానపతి
17 అన్తరిక్షా
10 ఓషధి
25 ఇంద్రాయ
13 అవసానే
12 గృహ్యేభ్యో
16 కామాయ
9 అద్భ్య
24 నక్షత్రేభ్య
23 చంద్రమసే
8 అధర్మా
7 ధర్మాయ
22 సూర్యాయ
21 దివే
31 యే భూతాః
20 అన్తరిక్షా
19 పృథివ్యై
30 నమో రుద్రాయ
29 స్వధా

1. బాణము గుర్తులు బలిచుట్టు పరిషేచనము చేయు క్రమమును, సవ్యాపసవ్యములను సూచించును.
2. 1 నుండి 6 వరకు మరియు 32, 33,36,38,39,40,41- ఇవి హోమము చేయవలసినవి. మిగిలినవి బలులు పెట్టవలెను.
3. 29,30 బలులను కొందరు 24వ బలికి ఎదురుగా పెట్టెదరు.

షడాహుతి హోమః[1]

1. అగ్నయే స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

2. విశ్వేభ్యో దేవేభ్య స్స్వాహా ॥ విశ్వేభ్యో దేవేభ్య ఇదం న మమ ॥

3. ధ్రువాయ భూమాయ స్వాహా ॥ ధ్రువాయ భూమాయేదం న మమ ॥

4. ధ్రువక్షితయే స్వాహా ॥ ధ్రువక్షితయ ఇదం న మమ ॥

5. అచ్యుతక్షితయే స్వాహా ॥ అచ్యుతక్షితయ ఇదం న మమ ॥

6. అగ్నయే స్విష్టకృతే స్వాహా ॥ అగ్నయే స్విష్టకృత ఇదం న మమ ॥

ఉత్తర పరిషేచనమ్

1. అదితేఽన్వమగ్గ్ స్థాః । 2. అనుమతేఽన్వమగ్గ్స్థాః । 3. సరస్వ తేఽన్వమగ్గ్స్థాః । 4. దేవ సవితః ప్రాసావీః ॥

[అని పూర్వపరిషేచన విధానమును అనుసరించి ఉత్తర పరిషేచనమును చేయవలెను.]

శాకహోమః

[అహవిష్యం కించిదాదాయ - అహవిష్యము అనగా శాకము లేదా సూపము (పప్పు)ను కొంచెము తీసికొని - ఉదీచీన ముష్ణం భస్మాపోహ్యాతూష్ణీమ్ - అనగా ఉత్తరదిక్కునుండి వేడిభస్మమును బయటకు తీసి అందులో శాకము లేదా సూపమును "స్వాహా" అని మాత్రమే చెప్పుచు హోమము చేయవలయును.]

స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

1. పుటసంఖ్య 428లో గల యజుర్వేదీయ వైశ్వదేవ బలి నిక్షేపణ సూచికను చూడుఏ

బలిప్రక్షేపణవిధిః

[అథ హవిష్య ప్రథమభాగం అహవిష్యేణ సంయోజ్య బలీన్ హరేత్- అనగా ఇప్పుడు హవిష్యముయొక్క మొదటి భాగమును మరియు అహవిష్యమగు పప్పు లేదా శాకముతో కలిపి బలులను పెట్టవలయును.

బలీనాం తస్య తస్య దేశే సగ్గస్కారో హస్తేన పరిమృజ్యాఽవోక్ష్యన్యుప్య పశ్చాత్ పరిషేచనం - తూష్ణీం సమన్త్రం పరిషేచనం కుర్యాత్-ఏవం బలీనాం దేశే దేశే సమవేతానాగ్ం సకృత్ సకృదన్తే పరిషేచనమ్- అనగా బలులను పెట్టిన ప్రతిచోట, సమ్మార్జనమును, ప్రోక్షణమును చేసిన మీదట బలులను పెట్టవలయును. తర్వాత పరిషేచనము అనగా – నీటిని బలికి చుట్టూరా త్రిప్పవలెను. బలిని పెట్టిన మీదట ప్రతి బలిచుట్టూరా పరిషేచనము చేయవలయును. వరుసక్రమముగా పెట్టబడు బలులకు చివరగా అన్నింటినీ కలిపి ఒకేసారి పరిషేచనము చేయవలయును. కాని, వేర్వేరుగా పరిషేచనము చేయవలసిన పనిలేదు.[1].]

బలి నిక్షేపణమ్[1]

అగ్నేఃపశ్చాత్ ప్రాక్పురతః - అనగా అగ్నికి పశ్చిమదిక్కు-తనకు ముందు భాగమునమ ఉత్తరసమాప్తిగ రెండు బలులను 7,8 మంత్రములతో పెట్టవలయును. ద్వయోః హస్తేన పరిమృజ్య - అవోక్ష్య - అనగా చేతితో స్థలశుద్ధి చేసి, నీటిని చల్లి ఈ రెండు బలులను పెట్టవలయును.

7. ధర్మాయ స్వాహా ॥ ధర్మాయేదం న మమ ॥

8. అధర్మాయ స్వాహా ॥ అధర్మాయేదం న మమ ॥

(ధర్మాయ స్వాహేతి బలేః పురస్తాద్వా - అనగా ధర్మాయస్వాహా అను 7వ, బలికి తూర్పున 9వ, బలిని ఉంచవలెను.)

---

1. పుట సంఖ్య 428లోగల వైశ్వదేవబలి నిక్షేపణ సూచికను చూడుము.

9. అద్భ్యస్స్వాహా ॥ అద్భ్య ఇదం న మమ ॥

(తత్ అద్భ్యస్స్వాహేత్యస్య పురస్తాద్వాద్వయోః - అనగా 9వ, బలికి తూర్పున (ప్రాక్ సమాప్తిగ 10,11 - రెండు బలులను ఉంచవలెను)

10. ఓ ష ధి వ న స్పతిభ్య స్వాహా ॥ ఓషధివనస్పతిభ్య ఇదం న మమ ॥

11. ర క్షో దే వ జ నేభ్య స్వాహా ॥ రక్షోదేవజనేభ్య ఇదం న మమ ॥

[ద్వయోః పరిషిచ్య – అనగా పై రెండు బలులకు ఒకేసారిగా పరిషేచనము చేయవలెను. (ప్రాక్ పంక్తిర్నామ అధర్మాయ స్వాహేత్యస్య ఉత్తరత ఆరభ్య ప్రాగపవర్గమ్ చతుర్ణాం పరిమృజ్య అవోక్ష్య – అనగా 8వ, బలికి ఉత్తరమువైపు నుండి మొదలుపెట్టి తూర్పుదిశగా 12 నుండి 15 వరకు చూపిన నాలుగు బలులను పెట్టవలయును.]

12. గృహ్యేభ్య స్వాహా ॥ గృహ్యేభ్య ఇదం న మమ ॥

13. అవసానేభ్య స్వాహా ॥ అవసానేభ్య ఇదం న మమ ॥

14. అవసానపతిభ్య స్వాహా ॥ అవసానపతిభ్య ఇదం న మమ ॥

15. సర్వభూతేభ్య స్వాహా ॥ సర్వభూతేభ్య ఇదం న మమ ॥

(అధర్మాయస్వాహేత్యస్య పురస్తాద్వా - పరిమృజ్య అవోక్ష్య - అనగా 8వ, బలికి తూర్పువైపుగా భూశుద్ధి చేసి (ప్రోక్షించి 16వ, బలిని ఉంచవలెను.)

16. కామాయ స్వాహా ॥ కామాయేదం న మమ ॥

(పై బలికి పరిషేచనము చేసిన తర్వాత 16వ, బలికి ముందుభాగమున 17వ, బలిని పెట్టవలెను.)

17. అన్తరిక్షాయ స్వాహా ॥ అంతరిక్షాయేదం న మమ ॥

(పరిషిచ్య - అన్తరిక్షాయ స్వాహేత్యస్య పురస్తాద్వా - పరిమృజ్య, అవోక్ష్య- అనగా 17వ బలికి పరిషేచనము చేసి, ఆ బలికి తూర్పు దిక్కున స్థలశుద్ధి చేసి, ప్రోక్షించి 18వ, బలి నుంచవలెను.)

18. యదేజతి జగతి యచ్చ చేష్టతి నామ్నోభాగోఽయం

నామ్నే స్వాహా ॥ వాయవ ఇదం న మమ ॥

(పరిషిచ్య - ధర్మాయస్వాహేతి బలేః దక్షిణతః ప్రాక్సంస్థా వ్యజనాకారేణ వా - అనగా పై బలికి పరిషేచనము చేసి, 'ధర్మాయ స్వాహా' అను 7వ, బలికి దక్షిణదిక్కుగా 19నుండి 28 వరకు చెప్పబడిన పది బలులను తూర్పుదిశగాగాని, వ్యజనాకారముగగాని ఉంచవలెను.

19. పృథివ్యై స్వాహా ॥ పృథివ్యా ఇదం న మమ ॥

20. అన్తరిక్షాయ స్వాహా ॥ అన్తరిక్షాయేదం న మమ ॥

21. దివే స్వాహా ॥ దివ ఇదం న మమ ॥

22. సూర్యాయ స్వాహా ॥ సూర్యాయేదం న మమ ॥

23. చంద్రమసే స్వాహా ॥ చంద్రమస ఇదం న మమ ॥

24. నక్షత్రేభ్య స్వాహా ॥ నక్షత్రేభ్య ఇదం న మమ ॥

25. ఇంద్రాయ స్వాహా ॥ ఇంద్రాయేదం న మమ ॥

26. బృహస్పతయే స్వాహా ॥ బృహస్పతయ ఇదం న మమ ॥

27. ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

28. బ్రహ్మణే స్వాహా ॥ బ్రహ్మణ ఇదం న మమ ॥

[దశానాం పరిషిచ్య – పది బలులకు కలిపి ఒకేసారి పరిషేచనము చేయవలయును. - (దశానాం బలీనాం) దక్షిణతః పితృలింగేన ప్రాచీనావీత్యావాచీనపాణిః కుర్యాత్ - అనగా పై పది బలులకు దక్షిణ దిక్కున బెత్తెడు దూరమున పితృతీర్థముతో అపసవ్యముగ 29వ బలిని పెట్టవలెను.]

29. స్వధా పితృభ్య స్స్వాహా ॥ పితృభ్య ఇదం న మమ ॥

[యజ్ఞోపవీతీ అప ఉపస్పృశ్య - యజ్ఞోపవీతమున సవ్యముగా చేసికొని నీటిని తాకవలెను. దశానాంబలీనాం దక్షిణతః పితృబలే రుత్తరతః - పరిమృజ్య అవోక్ష్య – అనగా పది బలులకు దక్షిణదిశగా 29వ, పితృబలికి ఉత్తరమున 30వ, బలినుంచవలెను.

గమనిక: 29, 30వ, బలులను కొందరు 24వ దగు, 'నక్షత్రేభ్య స్వాహా' అను బలికి ఎదురుగా నుంచెదరు.]

30. నమో రుద్రాయ పశుపతయే స్వాహా ॥

రుద్రాయ పశుపతయ ఇదం న మమ ॥

[అప ఉపస్పృశ్య - జలమును స్పృశించి – ప్రాచీనావీతి - (పితృబలిం) అప్రదక్షిణం పరిషిచ్య – అనగా ప్రాచీనావీతియై 29వ, బలికి అప్రదక్షిణముగా పరిషేచనము చేయవలెను – ఉపవీతీ రుద్రబలిం ప్రదక్షిణం పరిషిచ్య – అనగా మరల సవ్యము చేసికొని 30వ రుద్రబలికి ప్రదక్షిణముగా పరిషేచనము చేయవలెను.]

దివా - నక్త బలిః

31. యే భూతాః ప్రచరంతి దివా (నక్తం) బలిమిచ్ఛంతో

వితుదస్య ప్రేష్యాః । తేభ్యో బలిం పుష్టికామో హరామి

మయి పుష్టిం పుష్టిపతిర్దధాతు స్వాహా ॥

దివా (నక్తం) చారిభ్యో భూతేభ్య ఇదం న మమ ॥

[పగటిపూట కుండలీకరణములో గల 'నక్తం' అను శబ్దమును వదలిపెట్టి దివాబలి అచ్చటనే ఉంచవలెను. రాత్రికి "దివా" శబ్దమునకు బదులు "నక్తం" అను మాటను జోడించి చెప్పుచూ వైహాయస బలిని పెట్టవలెను.]

॥ ఇతి బలి నిక్షేపణమ్ ॥

అగ్రదానమ్

పునరాచమనం కృత్వా - ప్రాణానాయమ్య - ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ॥ శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం అగ్రదానం కరిష్యే ॥

[అని సంకల్పించి - పూర్వపరిషేచనము చేయవలెను.]

అదితేఽను మన్యస్వ । అనుమతేఽను మన్యస్వ । సరస్వతేఽను మన్యస్వ । దేవ సవితః ప్రసువ ॥

(తృతీయభాగాదాదాయ - అనగా హవిష్యముయొక్క మూడవ భాగము నుండి కొంత తీసికొని దిగువ మంత్రములతో హోమము చేయవలయును.)

32. దదామీత్యగ్నిర్వదతి । తథేతి వాయురాహ తత్ । హంతేతి సత్యం చంద్రమాః । ఆదిత్యస్సత్య మోమితి । ఆపస్తత్సత్యమాభరన్ । యశో యజ్ఞస్య దక్షిణామ్ । మమో పాత్త దురితక్షయో మే కామస్సమృధ్యతాగ్ం స్వాహా ॥ విష్ణవే ఇదం న మమ ॥

(32. పరమేష్ఠినే స్వాహా ॥ పరమేష్ఠిన ఇదం న మమ ॥

32.1. యథాకూప శ్శతధార స్సహస్ర ధారో అక్షితః । ఏవామే అస్తు ధాన్యగ్ం సహస్రధార మక్షితమ్ । ధనధాన్యై స్వాహా ॥ అగ్నయే స్విష్టకృత ఇదం న మమ ॥)

(గమనిక : - ప్రాంతీయ భేదముతో అగ్రదానమ్ మంత్రములు రెండు విధములుగా ఆచరింపబడుచున్నందున రెండునూ పేర్కొనబడినవి. రెండవ మంత్రమును 32వ, సంఖ్యతోనే కుండలీకరణము (బ్రాకెట్టు)లో చేర్చనైనది. తమ ఆచారమును అనుసరింపగలరు.)

అదితేఽన్వమగ్గ్ స్థాః । అనుమతేఽన్వమగ్గ్‌స్థాః । సరస్వతేఽన్వమగ్గ్‌స్థాః ।
దేవ సవితః ప్రాసావీః ॥ (అని ఉత్తర పరిషేచనము చేయవలెను)

॥ ఇతి అగ్రదానమ్ ॥

అథ పంచయజ్ఞాః

1. దేవయజ్ఞః

పునరాచమనం కృత్వా - ప్రాణానాయమ్య - శుభతిథౌ ॥
శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం దేవయజ్ఞేన యక్ష్యే ॥ (అని సంకల్పించవలెను)

విద్యు దసి విద్యమే పాప్మానమృతాత్సత్య ముపైమి ॥

(ఇతి అప ఉపస్పృశ్య - అని నీటిని తాకవలెను- అదితేఽను మన్యస్వ । అనుమతేఽనుమన్యస్వ । సరస్వతేఽను మన్యస్వ । దేవసవితఃప్రసువ ॥ అని పూర్వపరిషేచనము చేయవలెను.- (3) మూడవ భాగము నుండి హవిష్యమును తీసికొని ఈ క్రింది మంత్రముతో హోమము చేయవలయును.)

33. దేవేభ్య స్స్వాహా ॥ దేవేభ్య ఇదం న మమ ॥

అదితేఽన్వమగ్గ్‌స్థాః । అనుమతేఽన్వమగ్గ్‌స్థాః । సరస్వతేఽన్వమగ్గ్‌స్థా ।
దేవసవితఃప్రాసావీః ॥ (అని ఉత్తర పరిషేచనము చేయవలెను.)

వృష్టిరసి వృశ్చమే పాప్మాన మృతాత్సత్యముపాగామ్ ॥

ఇతి అప ఉపస్పృశ్య - (అని ఉదకమును తాకవలయును.)

॥ ఇతి దేవయజ్ఞః ॥

2. పితృయజ్ఞః

(జీవపితృకుడు - అనగా తండ్రి జీవించియున్నవారు ఈ యజ్ఞము చేయకూడదు.)

స్మృత్యాచమనం కృత్వా । ప్రాణానాయమ్య ॥ ------ శుభతిథౌ॥ శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం పితృయజ్ఞేన యక్ష్యే । (అని సంకల్పించి, అపసవ్యము చేసికొనవలెను.)

ప్రాచీనావీతి - విద్యుదసి విద్యమే పాప్మానమృతాత్సత్య ముపైమి॥

ఇతి అప ఉపస్పృశ్య - (అని జలమును స్పృశించి) - అగ్నేర్దక్షిణతో భూమౌపరిమృజ్య అవోక్ష్య (చతుర్థ భాగాదాదాయ) (అనగా అగ్నికి దక్షిణదిక్కున స్థల శుద్ధిచేసి ప్రోక్షించి, హవిష్యముయొక్క నాల్గవభాగమునుండి తీసికొని క్రింది మంత్రముతో పితృబలిని ఉంచవలెను.)

34. పితృభ్యస్స్వధాఽస్తు ॥ పితృభ్య ఇదం న మమ ॥

అప్రదక్షిణం పరిషిచ్య - (అప్రదక్షిణముగ పరిషేచనము చేసి)

వృష్టిరసి వృశ్చమే పాప్మాన మృతాత్సత్యముపాగామ్ ॥

ఇతి అప ఉపస్పృశ్య - (అని జలమును స్పృశించవలెను.)

॥ ఇతి పితృయజ్ఞః ॥

3. భూతయజ్ఞః

యజ్ఞోపవీతీ - అపఉపస్పృశ్య - స్మృత్యాచమనం కృత్వా - ప్రాణానాయమ్య ॥ (అనగా సవ్యము చేసికొని, నీటిని స్పృశించి స్మృత్యాచమనమును, ప్రాణాయామమును చేయవలెను.) ఏవంగుణ - శుభతిథౌ । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం భూతయజ్ఞేన యక్ష్యే ॥ (అని సంకల్పించవలెను.)

విద్యుదసి విద్యమే పాప్మానమృతాత్సత్య ముపైమి ।

ఇతి అప ఉపస్పృశ్య - అగ్నేరుత్తరతో భూమౌ పరిమృజ్య అవోక్ష్య - (అనగా అగ్నికి ఉత్తరదిక్కున భూమిని తుడిచి ప్రోక్షణ చేయవలెను) - తృతీయ భాగాదాదాయ - (అనగా హవిష్యముయొక్క మూడవభాగము నుండియే కొంచెము తీసికొని క్రింది మంత్రముతో భూతబలిని పెట్టవలెను.)

35. భూతేభ్యో నమః ॥ భూతేభ్య ఇదం న మమ ॥

ప్రదక్షిణం పరిషిచ్య - (ప్రదక్షిణముగ పరిషేచనము చేయవలెను)

వృష్టిరసి వృశ్చమే పాప్మాన మృతాత్సత్యముపాగామ్ ॥

ఇతి అప ఉపస్పృశ్య - (అని జలమును స్పృశించవలెను.)

॥ ఇతి భూతయజ్ఞః ॥

4. మనుష్యయజ్ఞః

పునరాచమనం కృత్వా । ప్రాణానాయమ్య । ---- శుభతిథౌ॥

శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । మనుష్య యజ్ఞేన యక్ష్యే ॥

నివీతీ భూత్వా -

విద్యుదసి విద్యమే పాప్మానమృతాత్సత్య ముపైమి ।

ఇతి అప ఉపస్పృశ్య- (అని నీటిని తాకవలెను.) -

అదితేఽను మన్యస్వ । అనుమతేఽను మన్యస్వ । సరస్వతేఽను మన్యస్వ ।

దేవ సవితః ప్రసువ ॥ (అని పూర్వపరిషేచనము చేయవలెను)

(పంచమ భాగాదాదాయ - (హవిష్యముయొక్క ఐదవభాగమునుండి తీసికొని ఈక్రింది మంత్రముతో అగ్నిలో హోమము చేయవలయును.)

36. మనుష్యేభ్యో హన్తా ॥ మనుష్యేభ్య ఇదం న మమ ॥

అదితేఽన్వమగ్గ్ స్థాః । అనుమతేఽన్వమగ్గ్ స్థాః । సరస్వతేఽన్వమగ్గ్ స్థాః

దేవ సవితః ప్రాసావీః ॥ (అని ఉత్తర పరిషేచనము చేయవలెను.)

వృష్టిరసి వృశ్చమే పాప్మాన మృతాత్సత్యముపాగామ్ ।

ఇతి అప ఉపస్పృశ్య - (అని జలమును స్పృశించవలయును)

॥ ఇతి మనుష్యయజ్ఞః ॥

5. బ్రహ్మయజ్ఞః

(ఉపవీతీ । స్మృత్యాచమనం కృత్వా । ప్రాణానాయమ్య । ---- శుభతిథౌ । పరమేశ్వర ప్రీత్యర్థం బ్రహ్మయజ్ఞేన యక్ష్యే ॥

విద్యుదసి విద్యమే పాప్మానమృతాత్సత్య ముపైమి ।

ఇతి అప ఉపస్పృశ్య - (అని నీటిని తాకవలెను-) (ప్రజాపతి బలేర్ దక్షిణతః పరిమృజ్య అవోక్ష్య - (తృతీయ భాగాదాదాయ) అనగా ప్రజాపతి అను 27వ, బలికి దక్షిణదిశగా శుద్ధిచేసి, ప్రోక్షణచేసి హవిష్యము యొక్క మూడవ భాగమునుండియే తీసికొని ఈక్రింది మంత్రముతో బలినిపెట్టవలయును.)

37. ప్రజాపతయే స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

ప్రదక్షిణం పరిషిచ్య - (ప్రదక్షిణముగ పరిషేచనము చేయవలయును.)

॥ ఇతి బ్రహ్మయజ్ఞః ॥

వ్యాహృతి హోమమ్

స్మృత్యాచమనం కృత్వా । ప్రాణానాయమ్య । ---- శుభతిథౌ॥

శ్రీపరమేశ్వరముద్దిశ్య - ప్రాతర్ వైశ్వదేవ సాద్గుణ్యార్థం వ్యాహృతి హోమం కరిష్యే ॥

విద్యుదసి విద్యమే పాప్మాన మృతాత్సత్య ముపైమి ।

ఇతి అప ఉపస్పృశ్య - (అని జలమును తాకవలెను)

అదితేఽను మన్యస్వ । అనుమతేఽను మన్యస్వ । సరస్వతేఽను మన్యస్వ ।

దేవ సవితః ప్రసువ ॥ (అని పూర్వ పరిషేచనము చేసి 38 నుండి 41 వరకు ఈ క్రిందనీయబడిన మంత్రములతో హోమము చేయవలెను.)

38. భూ స్స్వాహా ॥ అగ్నయ ఇదం న మమ ॥

39. భువస్స్వాహా ॥ వాయవ ఇదం న మమ ॥

40. సువస్స్వాహా ॥ సూర్యాయ ఇదం న మమ ॥

41. ఓం భూర్భువస్సువ స్స్వాహా ॥ ప్రజాపతయ ఇదం న మమ ॥

అదితేఽన్వమగ్గ్‌స్థాః । అనుమతేఽన్వమగ్గ్‌స్థాః । సరస్వతేఽన్వమగ్గ్‌స్థాః । దేవ సవితః ప్రాసావీః ॥ (అని ఉత్తర పరిషేచనము చేయవలెను)

వృష్టిరసి వృశ్చమే పాప్మాన మృతాత్సత్యముపాగామ్ ।

ఇతి అప ఉపస్పృశ్య - (అని జలమును స్పృశించవలెను.)

శ్వాన బలి నిధానమ్

సర్వ భాగాన్నశేష మాదాయ (అనగా అన్నిభాగములలో మిగిలిన అన్నమును తీసికొనవలెను.)

శ్లో ॥ శ్వానౌ హి శ్యామశబలౌ వైవస్వత కులోద్భవౌ ।
తాభ్యాం బలిం ప్రదాస్యామి రక్షేతాం పథి సర్వదా ॥

శ్లో ॥ ఇంద్రవారుణ వాయవ్యా యామ్యాశ్చ నైరృతోద్భవాః ।
వాయసాః ప్రతిగృహ్ణన్తు భూమౌ పిండం మయాఽర్పితమ్ ॥
శ్వపతిత శ్వపచ వాయసేభ్యః క్రిమిభ్య ఇదం న మమ ॥

ఇతి దేవతీర్థేన నివేశన ద్వారదేశే శ్వానబలిం దద్యాత్ - (పై శ్లోకమంత్రములను చెప్పుచు, ఇంటి ప్రవేశద్వారము వద్ద స్థలమును శుద్ధి చేసిన తర్వాత శ్వానబలిని పెట్టవలయును.)

పాదౌ ప్రక్షాళ్య । స్మృత్యాచమనం కృత్వా । [జలముతో పాదములను కడిగికొని స్మృత్యాచమనము చేయవలెను. - గోదోహనకాలమాత్రం ప్రాంగణే తిష్ఠేత్ - [అనగా ఆవుపాలు పితుకునంతటికాలము అతిథికొరకు నిరీక్షించుచూ ఇంటిముంగిలియందు నిలువవలయును.]

స్వస్తి

శ్లో॥ శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధిం శ్రియం బలమ్ ॥
ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహి మే హవ్యవాహన ॥

॥ శ్రియం దేహి మే హవ్యవాహన ఓం నమ ఇతి ॥

శ్లో॥ యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే తమచ్యుతమ్ ॥

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన ।
యత్ పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే ॥

చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్యః శుభం భవతు ॥ అముక[1] ప్రవరాన్విత అముక గోత్రః । అముక శాఖాధ్యాయీ । అముక సూత్రః అముక శర్మాఽహం భో అభివాదయే ॥

॥ అనేన ప్రాతర్ (సాయం) వైశ్వదేవ - బలి - యజ్ఞేన భగవాన్ సర్వాత్మకః శ్రీ యజ్ఞేశ్వరస్సుప్రీణాతు ॥

॥ ఇతి యజుర్వేదీయ నిత్య వైశ్వదేవ బలి ప్రయోగ విధిస్సమాప్తః ॥



1. అముక = ఫలానా అని అర్థము.

అతిథి (మనుష్య) యజ్ఞము

వైశ్వదేవము - బలిని ముగించిన పిమ్మట మున్ముందుగా అతిథులకు ప్రేమాదరములతో భోజనము పెట్టవలయును.[1] ఇంతకుముందే మనుష్యయజ్ఞముగా హంతకార అన్నము ఇవ్వబడినది. అయితే దానికంటే వేరుగా ఉన్నట్టి అన్నమును అతిథులకు, బ్రాహ్మణోత్తములకు సమర్పించుటయే మనుష్య యజ్ఞముగా పేర్కొనబడినది.[2]. నియమిత భోజనం చేసెడు భృత్యులకు కూడా ఏవిధమైన ఉపరోధము జరుగకుండా జాగ్రత్తపడాలి[3]. ఎప్పుడైనా లేమి, కొరత పరిస్థితి కలిగినప్పుడు 'లేదు, పో, పో' అని అనకుండా మంచి, మర్యాద పూర్వకమైన మాటలతో నచ్చచెప్పి సంతృప్తి పరచవలెను. ఆసనంగా ఒక చాపను పరచి గౌరవంగా వారిని కూర్చుండపెట్టి మంచినీళ్లు ఇచ్చి వారిని తృప్తిపరచాలి.

మంచిమాటలతో నచ్చచెప్పుట, ఆసనమిచ్చుట, మంచినీళ్లు అందించుట - అను ఈ మూడింటిద్వారా అతిథులకు చేసిన సత్కారము జ్యోతిష్టోమమునకంటే అధిక ఫలప్రదమైనదని చెప్పబడినది.[4] అతిథులను వెళ్లగొట్టకూడదు. వారిని వెళ్లగొట్టుటవలన పాతకము లభించును. మధ్యాహ్నమునందు వచ్చిన అతిథికంటే కూడా సూర్యుడు అస్తమించు సమయమునందు విచ్చేసిన అతిథి ఎనిమిదిరెట్లు అధికంగా శ్రేష్ఠమైనవాడు. ఇతనికి మర్యాద చేయకుండా వెళ్లగొట్టిన యెడల మధ్యాహ్న అతిథిని వెళ్ళగొట్టినచో లభించెడు పాపమునకంటె ఎనిమిదివంతుల

---

1. అతిథిమేవాగ్రే భోజయేత్ । (ధర్మప్రశ్న)
2. వైశ్వదేవాదూర్ధ్వం హంతకారాన్నవ్యతిరిక్తమన్న -
   మతిథిభ్యో వరేభ్యో బ్రాహ్మణేభ్యో యద్ దీయతే
   స మనుష్యయజ్ఞస్తావతైవ సమాప్యతే ।
3. యే చ నిత్యా భృత్యాస్తేషా మనుపరోధేన
   సంవిభాగో విహితః ॥ (ధర్మప్రశ్న)
4. జ్యోతిష్టోమాదిభ్యోఽపి దుష్కరమ్ । (ధర్మప్రశ్న)

హెచ్చుపాతకము లభింపగలదు.[1] సూర్యాస్తమయ సమయమునందు ఏతెంచెడు అతిథిని 'సూర్యోఢ' అని అందురు. అట్టి అతిథిని వెళ్లగొట్టకూడదు. సూర్యోఢ అనబడు ఈ అతిథి ఒకవేళ అసమయమునందు - వేళకానివేళ అనగా ఇంటిలోని వ్యక్తులు భోజనముచేయుటకు ముందుగానీ, భోజనముచేసిన తర్వాతగానీ వచ్చినప్పటికినీ అతనికి భోజనము పెట్టవలయును.[2]

వైశ్వదేవమును చేయునప్పుడు లభించిన అతిథి యొక్క కులము, శీలము, రూపము, ఆచారము, వేషము, వస్త్రములు, గుణము, దోషములను, విద్యా-అవిద్యల వంటి వేటినీ విచారించ కుండా సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపునిగా భావించి, ఆదరించవలయును.[3]

విశేషాంశములు

వైశ్వదేవము సందర్భంగా వచ్చిన అతిథిని గూర్చి మాత్రమే పాత్రాపాత్రతను అనగా అతని మంచి-చెడులను గూర్చి విచారింపకూడదు. కాని, ఇతర సమయముల యందు విచ్చేసిన అతిథియొక్క పాత్రాపాత్రతను గూర్చి తప్పనిసరిగా విచారింపవలయును. దానము చేయుటకు మాత్రము సత్పాత్రమును గూర్చి బాగుగా ముందు వెనకలు ఆలోచించిన మీదటనే దానమును ఇవ్వవలయును. ఒకవేళ ముందు వెనకలు విచారించకుండా ఒక అపాత్రునకు భోజనము పెట్టినయెడల, అతడు చేసిన ఎటువంటి పాపమునైనా సరే, అన్నము పెట్టిన వ్యక్తి

1. దివేఽతిథౌ తు విముఖే గతేయత్ పాతకం భవేత్ ।
తదేవాష్టగుణం ప్రోక్తం సూర్యోఢే విముఖే గతే ॥ (యాజ్ఞవల్క్యస్మృతి)
2. అప్రణోద్యోఽతిథిః సాయం సూర్యోఢో గృహమేధినా ।
కాలే ప్రాప్తస్త్వకాలే వా నాస్యానశ్నన్ గృహే వసేత్ ॥ (మను. 3-105)
3. న పరీక్షేత చరితం న విద్యాం న కులం తథా ।
న శీలం న చ దేశాదీనతిథేరాగతస్య హి ॥
కురూపం వా సురూపం వా కుచేలం వా సువాససమ్ ।
విద్యావంతమవిద్యం వా సగుణం వాఽథ నిర్గుణమ్ ॥
మన్యేత విష్ణుమేవైతం సాక్షాన్నారాయణం హరిమ్ ।
అతిథిం సమనుప్రాప్తం విచికిత్సేన్న కర్హిచిత్ ॥ (నృసింహపురాణం)

అందుకు భాగస్వామిగా కావలసియుండును. ఒక మంచి, ఉత్తమ భాగవతోత్తముడగు భక్తునకు భోజనము పెట్టిన యెడల లక్షలాది బ్రాహ్మణులకు భోజనము పెట్టిన పుణ్యఫలము లభించితీరును.[1] దీనితోపాటుగా దయాంతరంగులై దీనులకు, దుఃఖితులకు ఉన్నదానిలో కొంచెము ఇచ్చినప్పటికినీ అది ఎంతో ఫలప్రదము అగుతుంది. మూగ, కుంటి, గ్రుడ్డి వంటి వికలాంగులను, అనాథలను చేరదీసి పోషించవలయును. కాని, వారికి దానముగా ఏదీ ఇవ్వకూడదు.[2]

వైశ్వదేవము నిత్యకర్మలలో చేరినది. దీనిని ఆచరించుటవలన ప్రత్యవాయము శమించుటతోపాటుగా పుణ్యఫలము కూడా లభించును. కాని, ఆశౌచకాలమునందు మాత్రము దీనిని ఆచరించకూడదు.

॥ ఇతి అతిథి (మనుష్య) యజ్ఞః ॥



బ్రాహ్మణ పూజా

(ముందుగా బ్రాహ్మణుని ఆహ్వానించి, ఉచిత ఆసనముపై వారిని కూర్చుండ బెట్టవలయును. అనంతరము పూజా ద్రవ్యములతో పూజింపవలెను.)

ఆచమ్య - ప్రాణానాయమ్య ॥ .... శుభతిథౌ ॥ మమ ఆత్మనః శ్రుతిస్మృతి పురాణోక్త ఫల ప్రాప్త్యర్థం శ్రీపరమేశ్వర ముద్దిశ్య । శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । శ్రీమహావిష్ణు స్వరూపిణే బ్రాహ్మణాయ పూజాం కరిష్యే ॥

శ్రీమహావిష్ణుస్వరూపాయ బ్రాహ్మణాయ ఇదమాసనం । సుఖాసనం । ఇదం తే పాద్యం సుపాద్యం । పాదయోః ప్రక్షాళ్య । (బ్రాహ్మణుని సుఖాసనముపై కూర్చుండజేసి, పాద్యమును ఇచ్చి, అతని పాదములను ఒక పళ్లెములో నుంచి జలముతో కడుగవలెను.)

---

1. పరాన్నేనోదరస్థేన యఃకరోతి శుభాశుభమ్ ।
అన్నదస్య త్రయో భాగాః కర్తా భాగేన లిప్యతే ॥

2. (క) దయాముద్దిశ్య యద్దానమపాత్రేభ్యోఽపి దీయతే ।
దీనాంధకృపణేభ్యశ్చ తదానంత్యాయ కల్పతే ॥ (వ్యాసః)

(ఖ) భర్తవ్యాస్తే మహారాజ న తు దేయః ప్రతిగ్రహః ॥ (మహాభార.)

చరణం పవిత్రం వితతం పురాణం । యేన పూతస్తరతి దుష్కృతాని । తేన పవిత్రేణ శుద్ధేన పూతా । అతి పాప్మాన మరాతింతరేమ ॥

నమో బ్రహ్మణ్యదేవాయ గో బ్రాహ్మణ హితాయ చ ।
జగద్ధితాయ కృష్ణాయ గోవిన్దాయ నమో నమః ॥

ఇతి పాద ప్రక్షాళనం కృత్వా ॥ (అని పై మంత్రములను చెప్పుచూ పాదములను కడిగిన తదుపరి పొడిగుడ్డతో వారి చరణములను తడిలేకుండా నెమ్మదిగా అద్దవలెను.)

భూమిదేవాగ్ర జన్మాసి త్వం విప్ర పురుషోత్తమ ।

ప్రత్యక్షోయజ్ఞపురుష అర్ఘ్యోయం ప్రతిగృహ్యతామ్ ॥ హస్తయోః ఇదం అర్ఘ్యం సమర్పయామి । (కర్తా) గంధాః పాంతు - (బ్రాహ్మణః) సౌమంగల్యం చాస్తు ॥ (కర్తా) అక్షతాః పాంతు - (బ్రాహ్మణః) ఆయుష్యమస్తు ॥ (కర్తా) పుష్పాణిపాంతు - (బ్రాహ్మణః) సౌశ్రియమస్తు ॥ (కర్తా) తాంబూలాని పాంతు - (బ్రాహ్మణః) ఐశ్వర్యమస్తు ॥ (కర్తా) దక్షిణాః పాంతు - (బ్రాహ్మణః) బహుదేయం చాస్తు ॥

శ్లో॥ నమోఽస్త్వనంతాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షి శిరోరు బాహవే ।
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే సహస్రకోటీ యుగధారిణే నమః ॥

ఇతి ప్రణమ్య ॥ (అని నమస్కరింపవలెను.) శ్రీమహావిష్ణు స్వరూపిణే బ్రాహ్మణాయ గంధాది సకలారాధనైః స్వర్చితమస్తు ॥ అస్తు సకలారాధనైః స్వర్చితమ్ ॥ (అని శ్రీమహావిష్ణుస్వరూపునిగా భావించిన ఆ బ్రాహ్మణోత్తముని చక్కని గంధపుష్ప అక్షతాదులతో అర్చింపవలెను. వస్త్రములను తగిన దక్షిణను ఇచ్చి నమస్కరింపవలెను.)

॥ ఇతి బ్రాహ్మణ పూజనమ్ ॥



గో పూజా విధానము



గృహాంతరే దీపారాధనం కుర్యాత్ ॥

ఆచమ్య ॥ ప్రాణానాయమ్య ॥ .... శుభతిథౌ ॥

మమ ఆత్మనః శ్రుతి స్మృతి పురాణోక్త ఫల ప్రాప్త్యర్థం గోమాతృదేవతా ముద్దిశ్య । గోమాతృ దేవతా ప్రీత్యర్థం । యథాజ్ఞానేన యథామిలితోపచారైః గోమాతృపూజనమహం కరిష్యే ॥ కలశపూజాం కృత్వా ॥ నిర్విఘ్నతా సిద్ధ్యర్థం గణాధిపతి ప్రార్థనం కృత్వా ॥ గో సమీపం గత్వా ॥ అలంకృత్య॥ తతః గో శరీరే దేహాంగన్యాసం కుర్యాత్ ॥ (క్రింద పేర్కొనబడిన విధముగా గోమాతయొక్క ఒక్కొక్క అంగమునందు ఒక్కొక్క నామ మంత్రముతో ఆయా దేవతలను ఆవాహనము చేయవలయును.)

(1) శృంగమూలే – బ్రహ్మవిష్ణుభ్యాం నమః ॥ **(2)** శృంగాగ్రే – చరస్థావర సర్వతీర్థరాజాయ నమః ॥ **(3)** శృంగమధ్యే – సర్వకారణకారణాయ మహాదేవాయ నమః ॥ **(4)** లలాటే – గౌర్యై నమః ॥ **(5)** నాసారంధ్రే – షణ్ముఖాయ నమః ॥ **(6)** నాసాపుటయోః – కంబళాశ్వతర నాగాభ్యాం నమః ॥ **(7)** కర్ణయోః – అశ్వినీ దేవతాభ్యో నమః ॥ **(8)** చక్షుః – శశిభాస్కరాభ్యాం నమః ॥ **(9)** దంతేషు – అష్టవసుభ్యో నమః ॥ **(10)** జిహ్వాయాం – వరుణాయ నమః ॥ **(11)** కుహరే – సరస్వత్యై నమః ॥ **(12)** గండయోః – యమయక్షాభ్యాం నమః ॥ **(13)** ఓష్ఠయోః – సంధ్యాద్వయాభ్యాం నమః ॥ **(14)** గ్రీవాయాం – పురందరాభ్యాం నమః ॥ **(15)** కకుదౌ – రక్షోగణేభ్యో నమః ॥ **(16)** పార్ష్ణికాయే – ఆకాశాయ నమః ॥ **(17)** చతుర్షుపాదేషు – సకలధర్మాయ నమః ॥ **(18)** జంఘయోః – సత్యాయ నమః **(19)** ఖురమధ్యే – గంధర్వేభ్యో నమః ॥ **(20)** ఖురాగ్రే – పన్నగేభ్యో నమః ॥ **(21)** ఖురాణాం పశ్చిమేభాగే – రాక్షసేభ్యో నమః ॥ **(22)** పృష్ఠే – ఏకాదశరుద్రేభ్యో నమః ॥ **(23)** సర్వసంధిషు – వరుణాయ నమః ॥ **(24)** శ్రోణీతటే – పితృభ్యో నమః ॥ **(25)** కపోలయోః – మానవేభ్యో నమః ॥ **(26)** అపానే – స్వాహా దేవ్యై నమః ॥ **(27)** వాలే – ఆదిత్యేభ్యో రశ్మిభ్యో నమః ॥ **(28)** మూత్రే – సాక్షాద్గంగాయ నమః ॥ **(29)** గోమయే – యమునాయ నమః ॥ **(30)** రోమకూపేషు – త్రయస్త్రింశత్కోటి దేవతాభ్యో నమః ॥ **(31)** ఉదరే – సశైల వనకానన పృథివ్యై నమః ॥ **(32)** పయోధరేషు – చతుస్సాగరేభ్యో నమః ॥ **(33)** క్షీరధారాసు

పర్జన్యాయ నమః ॥ (34) క్షీరబిందుషు - మేఘాయ నమః ॥ (35) జఠరే - గార్హపత్యాగ్నయే నమః ॥ (36) హృదయే - దక్షిణాగ్నయే నమః ॥ (37) కంఠే - ఆహవనీయాగ్నయే నమః ॥ (38) తాలుని - సభ్యాగ్నయే నమః ॥ (39) అస్థిషు - శైలేభ్యో నమః ॥ (40) మజ్జాసు - క్రతుభ్యో నమః ॥ (41) శ్వేతవర్ణేషు - ఋగ్వేదాయ నమః ॥ (42) రక్తవర్ణేషు - అథర్వవేదాయ నమః ॥ (43) పీతవర్ణేషు - సామవేదాయ నమః ॥ (44) కృష్ణ వర్ణేషు - యజుర్వేదాయ నమః ॥ (45) ఉమాయై నమః - సర్వాసాం సర్వాణ్యంగేషు సర్వదేవతా ఆవాహయామి ॥

॥ తతః శ్రీసూక్తవిధానేన షోడశోపచార పూజాం కుర్యాత్ ॥

ధ్యానమ్ ॥ సర్వదేవమయే దేవి! లోకానాం శుభనందిని ।
మాతః మమాభిలషితం సఫలం కురు నందిని ॥
గవామంగేషు తిష్ఠంతి భువనాని చతుర్దశ ।
యస్మాత్తస్మాచ్ఛివం మే స్యాదిహ లోకే పరత్ర చ ॥

మంత్రం : మాతా రుద్రాణాం దుహితా వసూనాగ్ం । స్వసాదిత్యానా మమృతస్య నాభిః । ప్రణువో చం చికితుషే జనాయ మాగా మనాగా మదితిం వసిష్ఠ ॥ ఓం నమో నమ స్వాహా । ఇతి ధ్యానమ్ ॥ (అని సర్వదేవతా స్వరూపిణియగు గోమాతను ధ్యానింపవలెను. పిమ్మట దిగువరీతిగా పూజింపవలెను.)

గోమాతృదేవతాభ్యో నమః - ఆవాహనార్థే ఆసనం సమర్పయామి । పాద్యం- అర్ఘ్యం - ఆచమనం - స్నానం - వస్త్రం - గంధం - అక్షతాన్ - పుష్పం - ధూపం - దీపం - నైవేద్యం - ఓదననైవేద్యం - (గోగ్రాసం) సమర్పయామి ॥

సౌరభేయా స్సర్వహితాః పవిత్రాః పుణ్యరాశయః ।
ప్రతిగృహ్ణం తు మే గ్రాసం గావస్త్రై లోక్యమాతరః ॥

(అని గోగ్రాసమును, నీరు ఒక పాత్రలో పోసి నివేదన చేయవలెను.)[1]

1. గవాహ్నికం పరగవే దద్యాదపి తృణాదికమ్ ।
అకృత్వా స్వయమాహారం స్వర్గలోకం స గచ్ఛతి ॥ *(వ్యాసః)*
(తా: తాను భుజించుటకు పూర్వము పరుని గోవునకు గడ్డి, నీరు, మొదలగునవి సమర్పించినవాడు స్వర్గలోకమును పొందునని వ్యాసుడు చెప్పెను.)

మంగళనీరాజనం – మంత్రపుష్పం – గవామంగేషు ఇతి మంత్రేణ త్రిః ప్రదక్షిణం కృత్వా ॥ గోసూక్తం పఠిత్వా ॥ పునరర్ఘ్యం :

ఋణపాతక దౌర్భాగ్య దారిద్ర్య వినివృత్తయే ।
ప్రసన్నార్ఘ్యం మయాదత్తం ప్రసీద మమ శాంకరి ॥

పునరర్ఘ్యం సమర్పయామి ॥

గావోమే అగ్రతః సంతు - గావో మే సంతు పృష్ఠతః ।
గావో మే హృదయే నిత్యం - గవాం మధ్యే వసామ్యహమ్ ॥

ఇతి సంప్రార్థ్య ॥ మంత్రహీనం ..... తదస్తు తే ॥ అనయా (ధ్యాన) ఆవాహనాది షోడశోపచార పూజయా చ భగవతీ శ్రీగోమాతృ దేవతా సుప్రీణాతు ॥

॥ ఇతి గోపూజా సమాప్తా ॥



అన్న సమర్పణ విధిః

బ్రాహ్మణ భోజన సంకల్పః ॥ పరివిష్టమన్నం గాయత్రీ మంత్రేణ ప్రోక్ష్య ॥ నానాపాత్రస్థ మన్నం తస్మై తస్మై సంప్రదదే ॥

(బ్రాహ్మణులు అందరు తమ-తమ ఆసనములపై కూర్చున్న పిదప, భోజన పదార్థములు అన్నింటిని వడ్డించిన తర్వాత, వడ్డించిన పదార్థములను గాయత్రీ మంత్రముతో ప్రోక్షించవలెను. వేరువేరు పాత్రలలో వడ్డించిన అన్నాది పదార్థములన్నీ వారి వారికి సమర్పించినట్లుగా భావన చేయవలెను. క్రింద పేర్కొనిన మంత్రముతో త్యాగపూర్వక సమర్పణము చేయవలెను.)

ప్రజాపతే హిరణ్యగర్భః ప్రజాపతిస్త్రిష్టుప్ అన్న సమర్పణే వినియోగః ॥

ఓం ప్రజాపతే న త్వ దేతా న్యన్యో విశ్వాజాతాని పరితాబభూవ । యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తువయగ్గ్ స్యామపతయోరయీణామ్ ॥

శ్లో॥ ఏకోవిష్ణుర్ మహద్భూతం పృథగ్భూతాన్యనేకశః ।
త్రీన్‌లోకాన్ వ్యాప్య భూతాత్మా భుంక్తే విశ్వభుగవ్యయః ॥
అనేన బ్రాహ్మణ భోజనేన.... అముక.... దేవతా ప్రీయతాం న మమ ॥

శ్లో॥ నమో దేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమః ।
నమః ప్రకృత్యై భద్రాయై నియతాః ప్రణతాఃస్మతామ్ ॥
అనేన సువాసినీ భోజనేన ... అముక... దేవతా ప్రీయతాం న మమ ॥

ఓం తత్సత్ పరబ్రహ్మార్పణమస్తు ॥ విష్ణు ర్విష్ణు ర్విష్ణుః ॥

ఓం అన్నపతేన్నస్య నో దేహ్య నమీవస్య శుష్మిణః । ప్రప్రదాతారం తారిష ఊర్జం నో ధేహి ద్విపదే చతుష్పదే । యం తు న ద యో వర్షం తు పర్జన్యాః । సుపిప్పలా ఓషధయో భవంతు । అన్నవతా మోదనవతా మామిక్షవతాం । ఏషా ం రాజా భూయాసం । ఓదవ ముద్ బ్రువతే । పరమేష్ఠీవా ఏషః । యదోదనః । పరమామేవైన ం శ్రియం గమయతి ॥

హరః నమః పార్వతీపతయే! హర! హర! మహాదేవ!!

॥ ఇతి అన్నసమర్పణ విధిః ॥



భోజనాది శయనాంత విధి

భోజన విధి

కాళ్ళు, చేతులు శుభ్రముగా కడుగుకొని, నోరు బాగుగా పుక్కిలించి భోజనమునకు ఉపక్రమించవలెను. కుటుంబ సభ్యులందరితో కలిసి భోజనము చేయవలెను. "ఓం నమో భగవతే వాసుదేవాయ" అను మంత్రమును ఉచ్చరించుచూ నీటితో మనముందు అనగా పళ్ళెము (Plate) క్రింద నాలుగు అంగుళములు సమచతురస్రముగా మండలము చేయవలెను. దానిపై పళ్ళెము నుంచి భోజన పదార్థములను వడ్డించవలెను. కుడి ప్రక్కన త్రాగెడి మంచి నీటి పాత్రను ఉంచవలెను. భగవత్‌బుద్ధితో అన్నమునకు నమస్కరించి -

శ్లో॥ బ్రహ్మార్పణం బ్రహ్మ హవిర్ బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మ సమాధినా ॥
శ్లో॥ అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥
శ్లో॥ త్వదీయం వస్తు గోవింద తుభ్యమేవ సమర్పయే ।
గృహాణ సుముఖో భూత్వా ప్రసీద పరమేశ్వర ॥

అని పఠించి భగవంతునకు నివేదింపవలయును. అటు పిమ్మట ఈ క్రింది మంత్రమును పఠించుచు అన్నముపై నీటిని చల్లవలెను -

ఓం భూర్భువస్సువః । తత్స వితుర్వరేణ్యం భర్గో
దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥
(అని ఎడమ చేతి మధ్య వ్రేలిని పళ్ళెము అంచుపై ఉంచవలెను)
(ఉదయము) సత్యం త్వర్తేన (త్వా) పరిషించామి ॥

(రాత్రికి) ఋతం త్వా సత్యేన పరిషించామి ॥ అని పళ్ళెము చుట్టూరా నీటితో పరిషేచనము ప్రదక్షిణముగా చేయాలి. తదుపరి భోజనపాత్రకు దక్షిణముగా (మనకుకుడివైపున)పది లేదా ఐదు అంగుళముల దూరముగా అమంత్రకముగా జలమును ప్రోక్షించి అన్నము నుండి కొంచెము అన్నమును గైకొని-

1. ధర్మరాజాయ నమః	1. ఓం భూపతయే నమః
2. చిత్రగుప్తాయ నమః (లేదా)	2. ఓం భువనపతయే నమః
3. ప్రేతేభ్యో నమః	3. ఓం భూతానాం పతయే నమః[1]

1. చిత్రగుప్త బలిం దద్యాత్ న నిశి శ్రాద్ధకర్మణి ।
యదికుర్యాత్ సమూఢాత్మా రౌరవం నరకం వ్రజేత్ ॥
పితృపక్షే వ్యతీపాతే గయాయాం నిశి పర్వసు ।
తథా ప్రత్యాబ్దికే శ్రాద్ధే చిత్రగుప్త బలిం త్యజేత్ ॥ (ధర్మప్రవృత్తి)

రాత్రి భోజనమందును, శ్రాద్ధమందును, కర్త మరియు భోక్త చిత్రగుప్త బలులను పెట్టగూడదు మహాలయపక్షమందును, వ్యతీపాతమందును, గయయందును, రాత్రులయందు పంచపర్వములయందును, (సంవత్సర) శ్రాద్ధమందును చిత్రగుప్త బలులను ఉంచగూ

అని మూడు బలులను ప్రాగంతముగా అనగా పడమరనుండి తూర్పునకు ఉంచి, పరిషేచనము చేసి, చేతిని కడుగుకొనవలెను. ఆ తర్వాత ఆపోశనార్థము కుడి అరచేతిలో నీరు తీసికొని, ఎడమచేతి మధ్యమ, అనామికలను (నడిమి, ఉంగరము వేళ్ళను) పళ్ళెము పై నుంచి "అమృత మస్తు" అని అభిమంత్రించి, "ఓం అమృతో పస్తరణ మసి (స్వాహా ॥)" అను మంత్రముతో జలమును త్రాగవలెను. పిమ్మట బొటన వ్రేలుతో మధ్య, అనామిక వ్రేళ్ళను కలిపి నేతితో కలిపిన అన్నమును ఐదు మార్లు తీసికొని దిగువ మంత్రములతో ప్రాణాహుతులు నోటిలో వేసికొనవలెను. ఉదరములోనున్న అగ్ని(జఠరాగ్ని)కి ఆహుతిని వేయడం ఇందలి రహస్యం. ప్రాణాహుతులను నమలకుండా మ్రింగివేయాలి.

1. ఓం ప్రాణాయ స్వాహా ॥
2. ఓం అపానాయ స్వాహా ॥
3. ఓం వ్యానాయ స్వాహా ॥
4. ఓం ఉదానాయ స్వాహా ॥
5. ఓం సమానాయ స్వాహా ॥

ఆ తర్వాత ఎడమచేతి మధ్య, అనామిక వ్రేళ్ళను పళ్ళెము పై నుండి తీసి నీటితో శుభ్ర పరచి, నెమ్మదిగా పవిత్రమైన భావముతో, 'గోవింద' నామస్మరణతో ఆహారమును భుజింపవలెను. ఆహారమును బాగుగా నమలి మ్రింగవలెను.

తమ తండ్రి లేక జ్యేష్ఠ సోదరుడు జీవించి యున్నవారలు ప్రాణాహుతులు వేసికొని భోజనమును భుజింపవలెను. అయితే తండ్రి లేదా జ్యేష్ఠ సోదరుడు లేనివారలు భోజనానంతరము మిగిలిన అన్నము నుండి రేగుపండు ప్రమాణముగా కుడిచేత తీసుకొని దిగువన పేర్కొనిన మంత్రమును పఠించుచూ బలిస్థానము వద్ద పెట్టవలెను. పైన కొంత జలమును కూడా విడువవలెను-

అస్మత్కులే మృతా యే చ పితృలోక వివర్జితాః ।
భుంజంతు మమచోచ్ఛిష్టమ్ పాత్రాచ్చైవ బహిః క్షిపేత్ ॥ అని బలిస్థానము వద్ద అన్నము ముద్దను ఉంచవలెను.

ఆ తర్వాత కుడిచేతిలో నీరు తీసికొని "ఓం అమృతా పి ధానమసి స్వాహా ॥" అను మంత్రముతో సగము నీరు త్రాగవలెను. మిగిలిన సగము

నీటిని క్రింది మంత్రమును చదువుచు ఉచ్ఛిష్ట అన్నముపై (క్రిందకు) విడువ వలెను -

రౌరవేఽపుణ్యనిలయే పద్మార్బుద నివాసినామ్ ।
అర్థినాముదకం దత్తమ్ అక్షయ్యముపతిష్ఠతు ॥

అనంతరము నోరు, చేతులు, కాళ్ళు శుభ్రముగా కడుగుకొనవలెను. మంచినీటితో ఆచమనము చేయవలెను. నీటితడి కలిగిన రెండు అరచేతులను ఎనిమిది మార్లు గట్టిగా రాపిడి చేసి, రెండు కళ్ళను తుడుచు కొనవలెను. ఈ రకంగా మూడు మార్లు చేయవలెను. తద్వారా కంటిదోషములు దూరమగును.

తతః శతపదాని గత్వా॥ తదుపరి వంద అడుగులు నడువవలెను. అప్పుడు-

అగస్తిరగ్నిర్ బడబానలశ్చ భుక్తం మయాన్నం జరయంత్వశేషమ్ ।
సుఖం మమైతత్ పరిణామ సంభవం యచ్ఛం త్వరోగోర మమచాస్తు దేహః ॥

అగస్త్యం వైనతేయం చ శనిం చ బడబానలమ్ ।
అన్నస్య పరిణామార్థం స్మరేద్ భీమం చ పంచమమ్ ॥

ఇత్యుదరం పరిమృజ్య॥

- అని పఠించి ఉదరము(పొట్ట)ను అరచేతితో ముమ్మారు నిముర వలయును. ఆహారము చక్కగా జీర్ణము అగును.

భోజనానంతరము భగవంతునికి పూజలో సమర్పించిన తులసినిగానీ, తాంబూలమునుగానీ లేదా లవంగము, ఏలకు ఇత్యాదులలో ఏదో ఒకటి స్వీకరించి తినవలయును.[1]

